Purchased in 1916-17 from M.R.Ry. Kotrā Śyāmala Kāmaśāstri of Karapa, Cocanada taluk.

(*a*) సర్వకామదాపరిణయము.

SARVAKĀMADĀPARIṆAYAMU.

Fol. 1*a*-3*a*

A Prabandha describing the marriage of Goddess Sarvakāmada (?) The author is Śiṣṭu Kṛṣṇamūrtikavi.

Contains the first Āśvāsa complete, in which there is the description of a city named Vijayanagaram.

Beginning:

సీ. స్వర్ణస్ఫురద్గృహాభ్యర్ణనాకాగ్రావ
తీర్ణాప్సరస్తోమవర్ణకాంత
మిందిరాసుందరీమందిరాయితహర్మ్య
నందితాభికజనబృందరమ్య
మంతికప్రస్రవద్దంతిదానోదకా
చాంతిత్వరదళివిభ్రాంతిరుచిర
మండజాధిపమణీఖండప్రణోధికో
ద్దండశీతశాఖికాండభరిత(?)

మనిలఘూతపయోరుహావనమధూళి
కాప్రవాహామిళితతదాగతమధురర
సజలవిజయాకమయినవిజయనగరము
వెలయు వసుమతి నఖిలపూర్వితతి మించి.

End:

మ. ప్రతతం బయ్యె నయోధ్యభంగి రుచి నారామాచలాధీశసం
శ్రిత మై దైవతలోకరీతిఁ దగువాసిం జేర్చు నుద్యద్బుధా
తతధామాశ్రయ మాచుఁ గాశిగతి నుద్దామాకృతిం గాంచె నా
యతదుర్గాంచితరాజశేఖరయుతం బై యప్పురం బిద్ధరన్.

(వి-వి).—

అసంపూర్ణము. వ్రాఁత తిన్ననైనది కాదు. తప్పులు వలసినన్ని కలవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇది శిష్టుకృష్ణమూర్తికవికృతము. ప్రథమాశ్వాసములోని పురవర్ణనముమాత్ర మిందున్నది.

(*b*) చంద్రహాసోపాఖ్యానము (వచనము).

CANDRAHĀSÔPĀKHYĀNAMU (PROSE).

Fol. 4*a*—24*a*.

A prose work narrating the story of Candrahāsa, King of the Kuntala country. The author's name is not given, but he mentions the name of his Guru as Cannāpragaḍa Lakṣmīnarasaya.

Complete.

Beginning:

ఉ. శ్రీవనితాకుచాగ్రపరిసేవితవక్షుఁడు సర్వలోకసా
ఖ్యావహుఁ డార్తరక్షణపరాత్ముఁడు హాటకచేలుఁ డంబరీ
షావనశీలుఁ డున్మదనరాశనకాననసప్తకీలి మ
ద్భావమునన్ వసించుత కృపానిధి యాత్మకళత్రయుక్తుఁ డై.

క. సన్నుతిఁ జేసెద మద్గురుఁ
జన్నాప్రగడాన్వయాబ్ధిచంద్రు యశస్సం
పన్నుఁ డగులక్ష్మినర్సయ
సన్నాముని (నాదు)హృదయజలజాతమునన్.

* * * *

చ. అరమర లేక కోవిదుల కందఱకున్ బ్రణమిల్లి భక్తినే
ధరఁ గవిసార్వభౌమవినుతం బగుకుంతలదేశమందు దు
ర్భరభువిరతిణతిమతఁ బ్రస్తుతికెక్కినచంద్రహాసభూ
వరమణిసచ్చరిత్ర మది వ్రాసెద సద్వచనాత్మకంబు గాన్.

శ్రీమదనంతసకలభోగవిరాజితంబును, నశేషమంగళాంచితంబును గ
విగాయకాచార్యసూరిజాలప్రకాశితంబును, మందారపారిజాతాదిసుమని
కరసంభూతమధురఝరీవిక్రీడితచంచరీకబృందఝుంకారధ్వానభరితరమ్యో
పవనశోభితంబును, మహారజతమయహర్మ్యకాంతిచ్ఛటాధికకృతరత్న
గర్భాత్మజావాసబాంధవతేజంబును, బృందారకాధినాథపురస్ఫారవిలాస
హాసియు ఘనసారోదయస్థానంబునగు కేరళదేశంబు ధారమణీమణీశిరో
మణి యై వెలుంగొందుచుండె.

End:

అనివేఁడ నాదేవి యతనిభూతదయాపరత్వంబునకు మనంబున
నుప్పొంగి యమాత్య నందనసహితంబుగా బ్రతికించి చంద్రహాసుం
జూచి "పుత్రకా! సకలాశావిశదీకృతామలయశోధనుండ వై మనుము"
అని దీవించి యంతర్హితురా లయ్యెను.

అంత సకలజను లాభూపకులావతంసు ననేకవిధంబులం గొని
యాడిరి. దుష్టబుద్ధియు నల్లుని మత్యంబునకు (?) ‘కతవడి’(?) యాతని
కప్రియం బొనర్చుతలంపు మాని పాలునీరు గలసిన ట్లన్యోన్యమైత్రిఁ
గలిగియుండె.

(వి-వి.)—

సంపూర్ణము. కుంతలదేశాధీశుఁ డగుచంద్రహాసునిచరిత్ర మిందు
వచనరూపమునఁ గలదు. కవి ఎవరోగాని తాను చన్నాప్రగడలక్ష్మీ
నరసయ్యగారి శిష్యుఁడ నని మాత్రము చెప్పికొన్నాఁడు. ఇంతకన్న
మిక్కిలి తెలియ నాధారము లేదు.

(c) మాణిక్యాంబాశతకము.

MĀṆIKYĀMBĀŚATAKAMU.

Fol. 25a–28b

A centum of stanzas in the Sīsa metre in praise of Goddess Māṇikyāmba worshipped in the shrine of Bhīmēśvara at Dākṣārāma (Godavari district).

Breaks off in the 15th stanza.

Beginning:

సీ. శ్రీదక్షపురధామ శ్రీభీమశంకర
 వామభాగోన్నతవరసువర్ణ
మణిగణఖచితద్యుమణి రేజితసుపీఠ
 సంస్థితగిరిజాత సానుగీత
పురుహూతదిక్పైత్యపూజిత షణ్ముఖ
 హేరంబమాత మహేశభూత
కంజాతదళనేత్ర కామితఫలదాత
 మంజువాక్యవ్రాత మంత్రభూత
తావకీనకృపాదృష్టిఁ దనుపు మమ్ము
పాప మెడఁ జిమ్ము భర మిమ్ము భటుఁడఁ బమ్మి
శాంకరి మదంబ జగదంబ చండికాంబ
వరగుణకదంబ శ్రీదక్షవాటికాంబ. ౧.

End:

సీ. రావె కేసరివాహ . . . .
 రావె సంవృతమోహ రానిరీహ
రావె మహాకాళి రావె యోహారలోల
 రావె నేత్రవిశాల రాసుశీల
రావె బంభరవేణి రావెమారోజ్జీవ
 రావె భక్తాధీశి రా పరేశి
రావే మహాదేవి రావె మహాశివి
 రావేనమద్దేవి రావె . . .
. . . . ౧౫.

(ఐ-ఐ) —

అసమగ్రము. పదునెనిమిదిపద్యములు గలవు.

" శాంకరి మదంబ చండికాంబ ; వరగుణకదంబ శ్రీదక్షవాటికాంబ " యనుమకుటము గలయీసీసపద్యశతకమును రచియించినవారెవ్వరో పోల్చరాకున్నయది. ఇందు దాక్షారామభీమేశప్రియ యగునంబిక నుతింపఁబడినది.

R. No. 301

Paper, 8¾ × 7 inches. Fol. 69. Lines, 14 on a page. Mode of writing, fair but containing plenty of mistakes In good condition.

Purchased in 1916-17 from M.R.Ry. Kotrā Syāmala Kāmaśāstri of Karapa, Cocanada Taluk.

వీక్షారణ్యమాహాత్మ్యము.

VĪKSĀRAṆYAMĀHĀTMYAMU.

A Prabandha in three Āśvāsas describing the greatness and sanctity of Vīksāraṇya (Trivellore in the Chingleput district) which is said to be a place in the country lying near Kṣīravāhinī (the Pālār). The author is Śisṭu Kṛṣṇamūrti Kavi, son of Sarva śāstri. The work is dedicated to Sūra Tulasiṅga Śetti, son of Gaṅgama and Vīrāsāmi Se..i and grandson of Kṛṣṇama Setti. The ancestors of the patron are said to have lived at Saidapet.

Complete in th ee Āśvāsās, but contains many omissions in the text.

The scribe's name appearing on the fly-leaf of the MS is given in the Telugu extracts below.

Beginning:

శా. శ్రీరామాకృతి రుక్మిణీసతి ధరిత్రీమూర్తి సాత్రాజితీ
కారం బందని ప్రేమతో నిరుదెసం బాటించి సాకారశ్రుం
గారం బౌవసుదేవుపట్టి యొడుటం గన్పట్టి సూరాన్వయ
శ్రీరాజత్తులసింగసెట్టిఁ గరుణం జేపట్టి రక్షించుతన్.

వ. అని . . . యున్నసమయంబున.

సీ. శ్రీరమారమణీవిహారంపుబాట ధ
రావరారోహ మై రహి వహించు
తారహారపుఁబేట దనరు సైదాపేఁట
యందు సూరాన్వవాయాబ్ధి నత్రి
పట్టి యై కృష్ణమసెట్టి జనించె న
య్యధికుండు కనకమయందు సుజన
సేవి వీరాసామిసెట్టిని గాంచె న
య్యార్యుఁడు గంగమయందుఁ గనియె.
సుగుణమణులకుఁ గని యన సొబఁగు మిగులు
దనయుఁ దులసింగసెట్టి నయ్యనఘుఁ డిచటి
గౌతమీతీరదేశాధికారగరిమ
వచ్చి నను విని పిలిపించి పలికె నిట్లు.

క. అర్ణవవలయాంతరవి
స్తీర్ణవివిధవిషయవసుమతీపతిసంస
ద్వర్ణితకవితారససం
పూర్ణయశస్సాంద్ర కృష్ణమూర్తికవీంద్రా.

క. ఈమ మార్కండేయపురా
ణము నం గలకథలలో జనస్తుత మత్స్యో
త్తమ మగుపీఠౌరణ్యామ
హిమఁ దెనుఁగునఁ గృతి యొనర్చి యిమ్మది మాకున్.

వ. అని . . . తాంబూలంబు లొసంగిన .
యస్మహానుభావుం దీవించితి.

క. అతిలోకోన్నతదాన
వ్రతికిన్ దీనావనానురజ్యన్మతికిన్
కృతిజనసత్కృతిశ్రుతిస
మ్మతికిన్ దుళసింగకృతికి మహీధరధృతికిన్.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన పీఠారణ్యమాహాత్మ్యంబునకుం గథాక్రమం బెట్టిదనిన.

క. మునివరుఁ డగుమార్కండే
యునకుం బ్రణమిల్లి కౌరవోత్తముఁడన నిం
పొనరు సహస్రానీకుం
డనుజనపతి వినయ మెనయ ననియెం బ్రీతిన్.

* * * *

గీ. వినుము జననాథ నీప్రశ్నమునకు నుత్త
ర మగునితిహాస మొకటి పురాణసరణిఁ
బరఁగియున్నది మును దేవభాగశాలి
హోత్రసంవాదరూప మైయుండు నదియు.

End:

క. ఇది సుమ్ము శాలిహోత్రుని
యుదయమహామహిమయుక్తియోగమ్ము వినం
జదువ ముద మ్మగుఁ దత్సం
పద లొదవంజేయుఁ బరమపద మొసఁగుఁ దుదన్

క కృతధర్మసమర్థనసం
తతసముదితసద్యశస్సితపటావృతిభా
సితదిగ్వనితావితతీ
వితరణకృతితోషితాప్తవిబుధకవితతీ.

మత్తకోకిల.

ధీవరేణ్యసయుక్తిసూక్తినిధీగురుప్రతిమానిధీ
దారితాఘజనౌఘసన్నుతధర్మవీక్షణభారతీ
ధా . . . .

గద్యము. ద్వితీయాశ్వాసాంతమునఁ జూచునది.

ఇది శ్రీనిరవద్యహృద్యవిద్యానిషద్యాయమాన శిష్టజనాభిష్టుతశిష్టుకుల కలశజలధిచంద్ర సర్వశాస్త్రి సుధీంద్రతనయ సమధిగతనయ సకలకలా సమస్వార్తికృష్ణమూర్తిప్రణీతం బైనవీటారణ్యమాహాత్మ్యంబునం (ద్వితీయాశ్వాసము).

(వి-వి).—

సమగ్రము. మూఁడాశ్వాసములు. వ్రాఁత యంత చెడ్డది కాక పోయినను తప్పులకు లెక్క లేదు. శైథిల్యము లేదు కాని గ్రంథపాతములు మాత్రము తఱచుగాఁ గలవు.

ఈ ప్రబంధమున మార్కండేయపురాణోక్తపీటారణ్యమాహాత్మ్యము వర్ణింపఁబడినది. ఈ యరణ్య మగస్త్యాశ్రమమండలిక్షీరవాహాయను నదియొక్క ప్రాంతముల నున్నట్టు చెప్పఁబడినది. ఏతత్కర్త శిష్టు కృష్ణమూర్తి. ఈతనితండ్రి సర్వశాస్త్రి. ఈమాహాత్మ్యము గోదావరీమండలమున నధికారిగా నుండిన సూరకుళసింగసెట్టికిఁ గృతి యీఁబడినది. ఈ సెట్టిగారిపూర్వులు సైదాపేఁటలో నుండెడివారఁట. గంగమ వీరాసామిసెట్టు లీతని తలిదండ్రులు. తాత కృష్ణమసెట్టి.

గ్రంథాదిపత్రమున :—

“శ్రీకొట్ట లక్ష్మీనారాయణగారిశెలవుప్రకారము నడుకడలరెడ్డిపంతులువలన వ్రాయఁబడ్డది” అని కలదు.

R. No. 302

Paper. 10¾ × 9½ inches. Foll. 240. Lines, 20 on a page. Mode of writing, good but not free from errors. In good condition.

Transcribed in 1916–17 from a MS. of M. R. Ry. Tējōmūrtula Venkatappa Siddhānti Garu of Tuni, Godavari district

(a) శారీరము.

ŚARĪRAMU.

Fol. 1—169a.

A medical treatise compiled from various medical works such as Rasaratnākara, Vaidyacintāmaṇi, Nāḍītattvajnāna, etc., and dealing with diagnosis of diseases, their symptoms and characteristics, the method of treating them, the preparation of medicines, etc. Sanskṛt stanzas with and without Telugu meanings and Telugu verses are mingled together. The name of the author is not known.

Beginning:

శ్రీ శారీరం.

అతిపాక కటీహస్త ఆత్మస్సర్వగతాస్సదా
సదేవస్థూలసంప్రాప్తా కర్మపూర్వస్సయోనిజాః
షటాలకేషుసాధోనమృతౌ స్త్రీమృతముచ్యతే
స్త్రీముఖ్యాగర్భసంభూతవనాదగ్నిగివాతనో
గౌరీభవతిచాష్టాబ్దేనవాబ్దే రోహిణీతథా
సాకన్యాశుదశాబ్దేచ ద్వాదశాబ్దేరజస్వలా
మానేనోపచితంరక్తంధమనీభ్యామృతౌపునః
ర్మపుం(ర్మ)కృష్ణవిధంగంధంవాయుర్యోనిముఖేముదిత్
తతఃరాష్ప్రఃకుణాదేవకల్యాణంవ్యాయసంత్రిమన్
పర్ణేశకవేహస్తేవా పూజితబ్రహ్మచారిణీ
చతుర్థేఽహ్నితతస్నాతాశుక్లమాల్యాంబరాశుచిః
బ్రహ్మంబృహస్పతింవిష్ణుంసోమంసూర్యంతథాశివాన్
భగోదమిత్రవరుణావిరదందతుమేసుతమ్ ?
ఇచ్ఛంతిభర్తృసదృశం పుత్రంవశ్యేత్సుప్రగ ౦పతిః. [?]

* * * *

End:

రక్తబాడెలకు——

కన్యమామిడివేరుచెక్క, శొంఠి, మిరియాలు, జీలకర్ర యివి వెచ్చ జేసి కూడానూరి అటికె గాలవేసి ఆ అటికెలో మనుపు గేదెపెరుగు బోసి ఆవెనుక తోడనే మందుబోసి యిస్తే రక్తబాడెలు కట్టును.

మరిన్ని, తంగేడువేరిచెక్క కన్యవేప వేరిచెక్క ఆరెవేరిచెక్క, ఇవిప్రత్యేకాలు ఒక పలంలెఖ కలి మూడుఅడ్డలలో వేసి అడ్డెంటికి మరిగించి మానెటికి మరిగించి గేదె పెరుగుతో యిస్తే రక్తబాడె కట్టును పథ్యం గేదెపెరుగు అన్నం పెట్టేది.

వ్రాతతప్పువలన వాదకు లలుగక
తప్పు గలిగనేని తగినచోట
వలయునక్షరములు వర్ణించి పెట్టుడీ
సుకవులైనవారు సురుచిరముగ.

విషయసూచిక.

గ్రంథప్రారంభము.
పృథివ్యాపస్తేజోవాయురాకాశ గుణములు.
మూలాధ్యాయము.
వాతప్రకృతి.
శ్లేష్మప్రకృతి.
పిత్తప్రకృతి.
మరణనాడి.
జీవనాడి.
ప్రాణవిశేషము.
నాడీనిదానము.
నాడీస్థానము.
మృత్యునాడీప్రాణవిశేషము.
వాతనాడి.
పిత్తనాడి లక్షణము.
శ్లేష్మనాడీ లక్షణము.
వాతపిత్తనాడి.
పైత్యశ్లేష్మనాడి.
అజీర్ణనాడి.
సన్నిపాతనాడి.
స్పర్శలక్షణము.
రూపలక్షణము.
శబ్దలక్షణము.
నేత్రపరీక్ష.
మలపరీక్ష.
మూత్రపరీక్ష.
జిహ్వాపరీక్ష.
అజీర్ణలక్షణము.
జ్వరప్రభావము.
వాతజ్వరము.
పైత్యజ్వరలక్షణము.
వాతజ్వరనిదానము.
పైత్యజ్వరనిదానము.
శ్లేష్మజ్వరనిదానము.
వాతపిత్తజ్వరము.
వాత శ్లేష్మ జ్వరలక్షణము.
వాతపిత్త జ్వరలక్షణము.
వాతశ్లేష్మజ్వరము.
శ్లేష్మపిత్తజ్వరము.
భూతజ్వరము.
అజీర్ణజ్వరము.
అభిఘాతజ్వరము.
ఆహికజ్వరము.
ఆహికజ్వరముల పేళ్లు.
త్వగ్గతాది జ్వరముల పేళ్లు.
త్వగ్గతజ్వర లక్షణము.
అస్థిగతజ్వరము.
రక్తగతజ్వరము.
మాంసగతజ్వరము.
అంతర్గతజ్వరము.
వాతప్రకోపకాలము.
పైత్యప్రకోపకాలము.
శ్లేష్మప్రకోపకాలము.
త్రిదోషము కూడేలాగు.
త్రిదోషములు కూడిన సంధులగుణము.
సన్నిపాతములు పుట్టుకాలములు.
సన్నిపాతోత్పన్నము.
త్రయోదశ సన్నిపాతములు.
సంధిక సన్నినిదానము.

అంతక సన్నిపాతనిదానము.
రుద్గాహ సన్నిపాతనిదానము.
చిత్తవిభ్రమ సన్నిపాతనిదానము.
శీతాంగ సన్నిపాతనిదానము.
తాంద్రిక సన్నిపాతనిదానము.
కంఠకుబ్జ సన్నిపాతలక్షణము.
కర్ణిక సన్నిపాతలక్షణము.
భగ్ననేత్ర సన్నిపాతలక్షణము.
రక్తేష్టి సన్నిపాతనిదానము.
ప్రలాప సన్నిపాతనిదానము.
జిహ్వక సన్నిపాతనిదానము.
అభిన్యాస సన్నిపాతలక్షణము.
సాధ్యసన్నులు.
అసాధ్యసన్నులు.
సన్నిపాత సాధ్యాసాధ్యములు
సన్నిపాతదిన ప్రమాణము.
సంధిక సన్ని.
తాంద్రక సన్నిపాతము.
చిత్తవిభ్రమ సన్నిపాతము.
కర్ణిక సన్నిపాతము.
జిహ్వక సన్నిపాతము.
రుద్గాహ సన్నిపాతము.
అంతక సన్ని.
భగ్ననేత్ర సన్ని.
రక్తేష్టి సన్ని.
ప్రలాప సన్ని.
శీతాంగ సన్ని.

ఇతి శ్రీపార్వతీపుత్రనిత్యనాథవిరచితే రసరత్నాకరే సన్నిపాతనిదానం ప్రథమః (ఫు 35).

త్రయోదశ సన్నిపాతనిదానమ్.
అంతక సన్ని.
రుద్గాహ సన్ని.
చిత్తవిభ్రమ సన్ని.
శీతాంగ సన్ని.
తాంద్రిక సన్ని.
కంఠకుబ్జము.
కర్ణిక సన్ని.
భగ్ననేత్ర సన్ని.
రక్తేష్టి సన్ని.
ప్రలాప సన్ని.
జిహ్వక సన్ని.
అభిన్యాస సన్ని.
సప్తవిధదోషములు.
అపథ్యదోషములు.
జ్వరితునకు వర్జ్యములు.
అపథ్యదోషలక్షణము.
స్త్రీసంగమ దోషము.
విషమజ్వరదోషము.
విషమశీతము.
రక్తజిహ్వక.
పిత్తజిహ్వక.
కృష్ణజిహ్వక.
అతిసారనిదానము.
పిత్తాతిసారలక్షణము.
శ్లేష్మాతిసారలక్షణము.
జ్వరాతిసారలక్షణము.
దోషాతిసారము.
అసాధ్యాతిసారము.
రోగసాధ్యముల లక్షణము.

అసాధ్యరోగలక్షణము.
వైద్యహీనలక్షణము.
నాడిమెుఱుఁగరానివారు.
జ్వరమునకుదినచర్య.
జ్వరప్రమాణము.
అథర్వకాలము.
లంఘనక్రమము.
లంఘనవర్జ్యములు.

ఇతి శ్రీఅమరేశ్వరభట్టార్యక ప్రియతనూజ సకలవిద్యాధురీణభైష జ్యవిద్యాపారీణశ్రీ వల్లభేంద్ర విరచితే వైద్యచింతామణౌ నాడీజ్వరసన్నిపాతదోషాతిసారనిదానంనామ ప్రథమవిలాసః (పు 46).

సన్నిపాతనిదానము.
స్త్రీసన్నిపాతము.
వైద్యదోషము.
అపూజ్య వైద్యలక్షణము.
చికిత్సాలక్షణము.
మాత్రాప్రమాణము.
దత్తాత్రేయమతనాడీనిదానము.
దత్తాత్రేయమత నాడీలక్షణము.

ఇతి నాడీతత్త్వజ్ఞానే ద్వితీయాధ్యాయః (పు. 56)

స్వేదలక్షణము.
నష్టధాతులక్షణము.
మూత్రపరీక్ష.
తైలబిందు పరీక్ష
తైలబిందు దిశాపరీక్ష.
త్రయోదశ సన్నిపాత ప్రత్యేక చికిత్సలు.
సంధికసన్నికి చికిత్స.
స్వేదోపటాసార్థకము.
సన్నిపాతభూపము.
రసలక్షణము.
అంతకసన్నికి మృతసంజీవినీ రసము.
రుగ్దాహ సన్నికిచికిత్స.
రుగ్దాహసన్నికి కషాయము.
కామజ్వరచికిత్స.
భైరవఘుటిక.
చిత్తవిభ్రమ సన్నికి చికిత్స.
జయమంగళరసము.
శీతాంగసన్నికి ఆనందభైరవము.
తాంద్రికసన్ని.
కాలాగ్ని రుద్రరసము.
కంటకుబ్జసన్నికి చికిత్స.
సూచికాభరణము.
కర్ణికసన్నికి చికిత్స.
కర్ణికసన్నికి కషాయము.
భగ్ననేత్ర సన్నిచికిత్సాక్వాథము.
మార్తాండ భైరవరసము.
రక్తేష్ఠి సన్నిచికిత్స.
రసప్రకారము.
ప్రలాప సన్నిచికిత్స.
జిహ్వక సన్నిచికిత్స.
అభిన్యాస చికిత్స.
సర్వాంగ సుందరరసము.
సన్నిపాత నస్యము.
ఛర్దినిదాన చికిత్స.

వాతఛర్దినిదానము.
వాతఛర్దిచికిత్స.
పిత్తఛర్ది, తచ్చికిత్స.
శ్లేష్మఛర్దినిదానము.
సన్నిపాతఛర్ది.
సన్నిపాతఛర్ది చికిత్స.
భీభత్సఛర్ది.
హిక్కా-శ్వాస చికిత్స.
పురాణజ్వరకషాయము.
విషూచీనిదానము.
పిత్తవిషూచి.
శ్లేష్మ విషూచి.
బాలాతిసారచికిత్స.
అజీర్ణగుల్మచికిత్స.
సంధ్యజ్వరమురారిరసము.
రక్తప్రదరచికిత్స.
రక్తమేహమునకు.
నారికేళ లేహ్యము.
బాలచికిత్స.
మేహానిదానము.
ఇక్షుమేహము.
సాంద్రమేహము.
సురామేహము.
శుక్లమేహము.
శీతమేహము.
లాలామేహము.
బహుమూత్రనిదానము.
బహుమూత్రచికిత్స.
క్షారమేహము.
హారిద్రామేహము.
రక్తమేహము.
నీలమేహము.
వసామేహము.
మజ్జామేహము.
హాస్తిమేహము
పైత్యనిదానము.
పైత్యగుణము.
ఆమ్లపిత్తనిదానము.
వాతజ్వరనిదానము.
వాతకషాయము.
పర్పటీరసము.
పైత్యజ్వరనిదానము.
పైత్యజ్వరకషాయము.
శ్లేష్మజ్వరము (తచ్చికిత్స).
వాతపిత్తజ్వరనిదానము (తచ్చికిత్స)
కఫవాతజ్వరనిదానము.
కఫవాతజ్వరకషాయము.
శీతభంజకరసము.
పిత్తశ్లేష్మజ్వరచికిత్స.
త్రిదోషసారరసము.
చంద్రశేఖరరసము.
ఆమజ్వరనిదానము.
ఆమజ్వరకషాయము.
నిరామజ్వరము.
లంఘనప్రకారము.
లంఘనవర్జ్యములు.
జ్వరపాకము.
నవజ్వరవర్జ్యములు.
జ్వరోపద్రవము.
అతిసారనిదానము.
అతిసారకషాయము.
అతిసారచికిత్సలు.
కనకసుందరరసము.
పిత్తాతిసారము.

లోకేశ్వరరసము.
శ్లేష్మాతిసారనిదానము.
లంఘనము వేయవలసిన రోగములు.
త్రిదోషాతిసారము.
త్రిదోషచికిత్స.
రక్తాతిసారము (తచ్చికిత్స)
అసాధ్యాతిసారనిదానము.
చతుర్ముఖరసము.
జ్వరనిదానము.
నాడినిదానము.
మాసముల కసాధ్యములు.
సన్నిపాతనాడి.
లంఘనవర్జ్యులు.
ఉపసన్నిపాతనిదానము.
హరిద్రాప్రకారము.
కర్ణకవచము.
పాదపంకజము.
బృహతీలక్షణము.
తిక్తప్రకారము.
మేఘనాదప్రకారము.
కాలప్రవేశము.
రక్తోదరప్రకారము.
ధనుష్ప్రకారము.
చనుబాలకుచికిత్స.
శూలగజకేసరి.
బాలచికిత్స.
పంచాగ్నిచూర్ణము.
త్రిదోషస్థాననిర్ణయము.
చందనాదిచూర్ణము.
ఆరోగ్యస్నానవిధి.
పెద్దరోగమునకు.
జ్వరాదిలక్షణము.
తరుణారకము.
ఆమ్లపిత్తజ్వరము.
రక్తపైత్యజ్వరము.
ఉల్బణపైత్యజ్వరము.
సన్నిపాతగిరివజ్రాయుధరసము.
మేహములకు చికిత్స.
పుప్పిపంటికి చికిత్స.
అర్ధనారీశ్వరము.
మృతోత్థాపనరసము.
కాలాగ్నిరుద్రరసము.
తరుణారకము.
జోగినీరసము.
గోళావళీరసము.
జ్వరరాజేంద్రము.
గోళాచూళి.
నీలకంఠరసము.
కనకసుందరరసము.
ఆనందభైరవము.
హింగుళచూర్ణము.
సూచికాభరణము.
లఘుసూచికాభరణము.
కనకసూచికాభరణము.
వజ్రసూచికాభరణము.
సింహప్రతిపాలనము.
అఘోరాస్త్రరసము.
రససింధూరము.
సన్నిపాతకలకము.
పాపలకు చికిత్స.
శార్దూలహికకుచికిత్స.
అతిదాహమునకు చికిత్స.
ఛర్దికి చికిత్స.
బ్రహ్మాస్త్రరసము.

మహాజ్వరాంకుశము.
ఉబ్బసమునకు.
ప్రసూతిజ్వరకషాయము.
శంఖద్రావకము.
మూషకపాషాణశుద్ధి.
తామ్రశుద్ధి.
అమ్లపంచకము.
సంతర్ప(ణ)ము.
దేశవారము.
ప్రసూత్యతిసారమునకుచికిత్స.
యోగరాజగుగ్గులు.
నవగ్రహరసము.
విషమధాతువు.
అంతర్గతజ్వరధాతవు.
సప్తధాతువులమర్మనిదానము.
ప్రసన్ననాడి.
సంవత్సరాయుర్నాడి
ఏకాదశమాసాయుర్నాడి.
దశమాసాయుర్నాడి.
నవమాసాయుర్నాడి
సప్తమాసాయుర్నాడి.
షణ్మాసాయుర్నాడి.
పంచమాసాయుర్నాడి.
చతుర్మాసాయుర్నాడి
త్రిమాసాయుర్నాడి.
ద్విమాసాయుర్నాడి.
ఏకమాసాయుర్నాడి.
పక్షాయుర్నాడి.
దశదివసాయుర్నాడి.
పంచదివసాయుర్నాడి.
ఏకదివసాయుర్నాడి.
నాడీనిదానము.
పంచామృతయోగము.
అమృతబిందుకషాయము.
కండ్లకలకకు చికిత్స.
మనోహరచూర్ణము
షష్ట్యాదిచూర్ణము.
జ్వరములకుశు (సి)ద్ధక్రియ.
జ్వరప్రభావము.
గజచర్మమునకు
జ్వరాదిలక్షణము.
నవరత్నమారణము.
పంచబాణరసము.
నేత్రాంజనము.
శూలకు చికిత్స.
మహాశంఖపొట్టలి.
రాజరాజేశ్వరీఘృతము
అభ్రకానుపానములు.
శతావరీఘృతము.
హేమతారలకు.
కేటికటికి చికిత్స.
పాదలేపము.
మూత్రకృచ్ఛ్ర.
హరితాళభస్మము.
దుష్టవ్రణములకు చికిత్స.
ఆమపైత్యశూలకుచికిత్స.
చేతులుపుండుకు చికిత్స.
ఆభిరి విషమునకు చికిత్స.
ప్రసూతిక్వాథము.
రోమనాశనమునకు, మరల మొలచుటకు చికిత్స.
స్త్రీరజశ్శూలకు చికిత్స.
ఎండువాతమునకు చికిత్స.
హిక్కలకు చికిత్స.

మూలవ్యాధికి చికిత్స.
వెట్టిసన్నికాటుకు చికిత్స.
లోహప్రయోగము.
ధాత్రీలోహము.
లోహముమృదువగుటకు.
లోహభస్మము.
మశృతుశాంతి.
వాతరాక్షసము.
నాగార్జునరసము.
తరుణజ్వరాంకుశము.
శ్వేతకుష్ఠమునకు చికిత్స.
పెద్దరోగమునకు.
గ్రహణికవాటము.
పాణిబుడారసము.
గుల్మములకు చికిత్స.
మీగాళ్లుఅరకాళ్లుపగిలినందుకు చికిత్స.
రసశుద్ధి.
గంధకశుద్ధి.
నాభిశుద్ధి.
ఇంగిలికశుద్ధి.
హేమాంశీకనీలాంజనశుద్ధి.
తాళకశుద్ధి.
నేపాళశుద్ధి.
అయస్కాంతశుద్ధి.
శీరతుత్థశుద్ధి.

అభ్రకశుద్ధి.
సర్వలోహశుద్ధి.
తామ్రభస్మము.
నానావిధతామ్రభస్మశుద్ధి
తామ్రగుణము.
తామ్రభస్మవిధి.
సువర్ణభస్మము.
నాగభస్మము.
పాకహీననాగగుణము.
వంగభస్మము.
తారభస్మము
లోహభస్మశుద్ధులు
లోహభస్మము.
లోహగుణాధిక్యము.
లోహముమృదువగుటకు.
ఉక్కుభస్మము.
కాంతభస్మము.
మండూరము.
కాంతధృతి.
గంధకతైలము.
అభ్రకనవనీతము.
అభ్రకసింధూరము.
అశుద్ధాభ్రకగుణము.
అభ్రకవర్ణములు.
అభ్రకలక్షణములు.
శుద్ధమారణము.

అభ్రకప్రయోగము	...	పైత్యమునకు.
డిటో	...	జ్వరాతిసారమునకు.
డిటో	...	పైత్యజ్వరమునకు.
డిటో	...	ఎకిళ్లులకు.
డిటో	...	పైత్యమణంగుటకు.
డిటో	...	శ్లేష్మమునకు.

అభ్రక ప్రయోగము—శేషము ... వాతమునకు.
డిటో ... రక్తప్రమేహమునకు.
డిటో ... బహుమూత్రమునకు.
డిటో ... మూత్రకృచ్ఛ్రకు
డిటో ... క్షయకు
డిటో ... వీర్యవృద్ధికి.
డిటో ... వాంతికి.
డిటో ... మలగ్రహణికి.
డిటో ... అతిసారమునకు.
డిటో ... శీతవేకికి.
డిటో ... శీతజ్వరమునకు
డిటో ... శరీరము లెస్సగా నుండుటకు.

రసభస్మము.
పాదరసభస్మము.
రససిందూరము.
సౌభాగ్యరసము.
ప్రళయకాలరుద్రరసము.
బడబానలరసము.
అగ్నికుమారము.
ప్రాణేశ్వరరసము.
ప్రాణసంజీవనీరసము.
మృతసంజీవనీరసము
కాలకూటరసము.
కాలాగ్నిరుద్రరసము.
పంచవక్త్రరసము.
స్వచ్ఛందభైరవరసము.
సన్నిపాతభైరవము.
వాలుకాయంత్రలక్షణము.
కాలాగ్నిరుద్రరసము.
నాగార్జునరసము.
ప్రతాపమార్తాండరసము.
రాజచండేశ్వరరసము.
శీతాంశుకరసము.
చాతుర్థికబడబానలరసము.
చాతుర్థిక కషాయము.
నారాచరసము.
సన్నిపాత విధ్వంసరసము.
లోకోత్తరరసము.
వాంతికి చికిత్స.
దాహతృష్ణకు.
ఛర్దితృష్ణకు.
దుర్బలదేహులకు, గర్భిణీస్త్రీలకు కషాయము
సన్నిపాతములకునస్యము.
సన్నిపాతాంజనము.
నారాయణతైలము
చేయియెండినందుకు చికిత్స.
కణతికి చికిత్స.
కుమారీతైలము.
అశీతివాతములకు చికిత్స.
శిరోవాతములకు చికిత్స.
ఊడెడు వెండ్రుకలకు చికిత్స.

అర్ధావర్తమునకు చికిత్స.
అర్ధావభేదమునకు చికిత్స.
కూశ్మాండరసాయనము.
కుండల్యాదిలేహ్యము.
ఊర్ధ్వశ్వాసములకు.
పాలపాపజ్వరములకు చికిత్స.
రక్తపిత్తమునకు చికిత్స.
ధాత్ర్యాదిఘృతము.
శుక్లప్రవేహమునకు చికిత్స.
జలమేహమునకు చికిత్స.
పెద్దరోగమునకు చికిత్స.
కపాలవాతమునకు చికిత్స.
సంజీవినీరసము.
మూలవ్యాధికి చికిత్స.
కామిలకు వంగభస్మము.
తెల్లప్రమేహమునకు చికిత్స.
వత్సనాభిభేదములు.
వత్సనాభివర్ణములు.
రసయోగ్యాయోగ్యములైన నాభులు.
నాభి యెక్కించు విధము.
ఎలుక, వెఱ్ఱినక్కకుక్క, పాము, కాటులకు చికిత్స.
ఉదరగుల్మ చికిత్స.
పారుటకు మందు.
గ్రహణికి మందు.
తామ్రభస్మము.
వెండిభస్మము.
గర్భము నిలుచుటకు చికిత్స.
కాసరోగమునకు చికిత్స.
స్త్రీసంగదోషమునకు చికిత్స.
గళరోగములకు చికిత్స.
అగ్నిస్తంభన.
పైత్యపాండువుకు చికిత్స.
చిరుముడుకు చికిత్స.
ఎలుకకాటుకు చికిత్స.
గోసపుంటికి చికిత్స.
అంటునాలుకకు చికిత్స.
చెవిలో నొప్పికి, చెవుడుకు చికిత్స.
ఛర్దికి గంజికాచే లక్షణము.
పంచగుల్మములకు చికిత్స.
(పా) పారివేకికి చికిత్స.
పాండువుకు చికిత్స.
బలుపుకు చికిత్స.
శూలలకు చికిత్స.
కోరివాతమునకు చికిత్స.
పారివేకికి చికిత్స.
కుండేటి వెఱ్ఱికి చికిత్స.
రక్తకాసకు చికిత్స.
కడుపునొప్పికి చికిత్స.
వెఱ్ఱికుక్క నక్కలకాటులకు.
ఉగ్రపాండువుకు చికిత్స.
ఎండిపోయేపాపలకు చికిత్స.
వాతపుండ్లకు చికిత్స.
పెద్దరోగపు మచ్చలకు చికిత్స.
సర్వాంగవాతమునకు తైలము.
పెద్దరోగమునకు చికిత్స.
శోభలకు చికిత్స.
శ్లేష్మం తెగిపడుటకు చికిత్స.
పైత్యగుల్మమునకు చికిత్స.
కుష్టమచ్చలకు చికిత్స.
బహుమూత్రమునకు చికిత్స.
పురాణజ్వరతైలము.
చనువాలకు చికిత్స.

జ్వరాతిసారమునకు చికిత్స.
స్త్రీస్తన్నికి చికిత్స.
రక్తప్రమేయ రక్తగ్రహణులకు చికిత్స.
ఇంగిలీకరసము.
గర్భశూలలకు చికిత్స, ఒకటి మొదలు ఎనిమిది నెలలవఱకు.
హిక్కా-శ్వాసలకు చికిత్స.
హిక్కా-ఛర్దికి చికిత్స.
ఛర్దితృష్ణకు చికిత్స.
అమ్లశ్వాసపిత్త హృద్రోగములకు చికిత్స.
విరేచన కషాయము.
జ్వరాతిసారమునకు చికిత్స.
గంభీర వ్రణములకు చికిత్స.
శ్వాసకాసగుల్మోదరములకు చికిత్స.
చందనాదిచూర్ణము.
తలవెంట్రుకలకు కప్పు.
సర్వలోహమారణము.
త్రిదోషఛర్దికి చికిత్స
ఊర్ధ్వశ్వాసహిక్కా పీనసలకు చికిత్స.
గ్రహణికవాటము.
సౌభాగ్యహరీతకి.
గ్రంథ్యాదులు.
తామ్రపర్పటీరసము.
బృహత్తుకు చికిత్స.
ఒరబీజమునకు చికిత్స.
వెదురుపాముకు చికిత్స
క్షయగుల్మమునకు చికిత్స.
హరీతకీఘృతము.
సవాయికి చికిత్స.
పాగకు చికిత్స.
రసమెక్కినందుకు చికిత్స.
విళంగాదిచూర్ణము.
శార్దూలచూర్ణము.
శంఖాదిచూర్ణము.
స్త్రీలకు రక్తపొంజరకు చికిత్స.
పెనుగజ్జుకు.
ముట్టుకాక ఊరక కాచేరాతిశ.
ప్రతాప మార్తాండరసము.
అర్ధనారీశ్వరము.
స్వచ్ఛందభైరవము.
త్రిపురభైరవము.
వినోదవిద్యారసము.
ఇచ్ఛాభేదిరసము.
శీతలభేది.
జామున్నరకు జ్వరమువదలెడియోగము.
బ్రహ్మాస్త్ర రసము.
త్రైలోక్య సుందరరసము.
రక్తాతిసార కషాయము.
ఛర్దిజ్వరాతిసారమునకు చికిత్స.
లవణ ప్రభావతి.
సర్వశూల కషాయము.
అస్థిగతజ్వర కషాయము.
రాజచండీశ్వరరసము.
బహుమూత్ర చికిత్స.
తిమ్మిరివాతమునకు చికిత్స.
మూలవ్యాధికి చికిత్స.
మధుమేహమునకు చికిత్స.
శుక్లస్తంభమునకు చికిత్స.
స్త్రీవశ్యమునకు చికిత్స.
నిలుపుబలుపుకు చికిత్స.
పాశుపతాస్త్రరసము.

చనుకుదురుకు చికిత్స.
ఒడలుపుష్టికి చికిత్స.
తేలుమందు.
స్త్రీవశ్యము.
తాళకశుద్ధి.
తాళకభస్మము.
స్వర్ణభస్మము.
ఉక్కుభస్మము.
వంగ భస్మము.
ఇనుము భస్మము.
నేపాళశుద్ధి.
వీర్యవృద్ధి స్తంభన చికిత్స.
యోనిబిగువుకు చికిత్స
నెరతిరుగుటకు.
శీత భేదికి.
పాముమందులు.
ఉర్లుపాముకు మందు.
చరాచరవిషములకు మందు.
పొడకు అంజనము.
పెనుపొడకు మందు.
పొడపామువాపుకు మందు.
పొడకు నస్యము.
పెంజెరవిషమునకు మందు.
ఆదివారము కరచినపాముకుమందు
సోమవారము కరచినపాముకు మందు.
మంగళవారము కరచినపాముకు మందు.
బుధవారము కరచినపాముకు మందు.
గురువారము కరచినపాముకు మందు.
శుక్రవారము కరచినపాముకు మందు.
శనివారము కరచినపాముకు మందు.
స్థావరజంగమ విషములకు మందు.
విషముకక్కినవారికి మందు.
తేలుకు మందు.
ఎలుకకు మందు.
లోహసింధూరము మందు.
ఛర్దికి చికిత్స.
వాతఛర్దికి చికిత్స.
పైత్యఛర్దికి చికిత్స.
శ్లేష్మఛర్దికి చికిత్స.
దోషఛర్దికి చికిత్స.
సువర్ణమారణము.
పిప్పల్యాది ఘృతము.
శర్కరాది ఘృతము.
క్షుద్రాది లేహ్యము.
ఉల్లి లేహ్యము.
అష్టగుల్మ చూర్ణము.
నీలకంఠరసము.
స్త్రీసన్నికి చికిత్స.
హిరణ్యగర్భరసము.
మదనోద్రేకమునకు చికిత్స.
ఇచ్ఛాభేది రసము.
హిక్కలకుధూపము.
నారసింహరసము.
నాభిశుద్ధి.
కాలాతిసారములకు చికిత్స.
ప్రాతపుండ్లకు.
అభ్రకనవనీతవస్తువు.
ఆదివైద్యప్రభావము.

మదనసన్నిపాతమునకు చికిత్స.
కులికోడకు చికిత్స.
స్త్రీదోషమునకు చికిత్స.
ముఖశ్రీకి చికిత్స.
రక్తప్రమేహమునకు చికిత్స.
ఒడలివాపునకు చికిత్స.
శుక్లస్తంభనమునకు చికిత్స.
కప్పసానతీయువిధము.
బొమ్మైలుబ్రదుకని స్త్రీకి చికిత్స.
రక్తబాడెలకు చికిత్స.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాఁత చకరగా నున్నది. తప్పులు కలవు. క్రొత్తది.

ఇందు, రసరత్నాకరము, వైద్యచింతామణి, నాడీతత్త్వజ్ఞానము మొదలైన యనేకవైద్యగ్రంథములలోని రోగలక్షణములు, తత్తద్రోగనివారకములగు నౌషధయోగములు నేర్చి కూర్పఁబడినవి. సంస్కృత శ్లోకములు; తెనుఁగు తాత్పర్యము. కొన్నియెడలఁ దెనుఁగు పద్యములును గలవు. ఇట్టి సంకరవైద్యగ్రంథము నెవరుకూర్చిరో యెఱుఁగ రాదు.

(b) చికిత్సాసారసంగ్రహము.

CIKITSĀSĀRASAṄGRAHAMU.

Foll. 169b—240a.

A treatise in medicine consisting of Sanskrit stanzas with Telugu meaning and of Telugu prose without Sanskrit original. The name of the author is not given.

Incomplete.

Beginning:

శ్లో. సారమేవ సమాహృత్య చికిత్సితమహోదధేః,
క్రియతే బాలబోధార్థం చికిత్సాసారసంగ్రహః.

టీక. చికిత్స లనియెడి సముద్రమువల్లను సారమును బుచ్చుకొని బాలులకు దెలిసేటట్టుగాను చికిత్సాసారసంగ్రహము చెప్పబడ్డెను.

"తత్ర ప్రథమం హిత మాహారవిహారముచ్యతే"

ఆ చికిత్సాసారసంగ్రహమందు హితమైన యాహారవిహారములు చెప్పబడెను.

End:

రక్తప్రదరానకు :—

సురపొన్న ఛవ్వ తు ౧, మిరియాలు, తు ।, ఆవునేత వేడి చినా పంచదార శే । (పావుశేరు) వేసి తెన్న మర్దించి పూట ౧ కి ఉసిరిక కాయి చొప్పున పుచ్చుకునేది.

పథ్యం :—

పచ్చిపెసరపప్పు పెండలం ఆవునెయ్యి ఆవుమజ్జిగ పులుసు ఆట్రగడ్డ నెయ్యవు అన్నము పుచ్చుకునేది. మిగిలావేడి కారం మొదలయినవి మానేది. పాత ఉసిరికపచ్చడి పుచ్చుకోవచ్చును.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిది. తప్పులు కలవు. నూతనము గ్రంథపాత మొదటి కొడుద జూపట్టుచున్నయది. ఇందు సంస్కృత శ్లోకములను వానికి దెనుగు తాత్పర్యమును తెనుగునే కొన్ని యోపద యోగములును గలవు. ఎవరుకూర్చిరో చెప్పుట కాధారములు లేవు.

R No. 303.

Paper. $10\frac{1}{8} \times 9\frac{1}{4}$ inches. Fol. 62. Lines, 20 on a page. Mode of writing good but erroneous. In good condition.

Transcribed in 1916-17 from a manuscript of M.R.Ry. Lingam Veṅkaṭa Rao Gāru of Ramabhadrapuram, Vizagapatam district

ద్రౌపదీపరిణయము.

DRAUPADĪPARIṆAYAMU.

This Prabandha narrates the story of the marriage of Draupadī with the Pāṇḍavas. The author is Tirumalarāju Sūraparāju, son of Veṅkamāmba and Gaṅgarāju, and brother of Timmarāju and Sarvarāju of Dhanañjayagōtra. The author belonged to the kings of the lunar race and had five sons. His capital was Gaṅgarājapaṭṭaṇamu. The work was dedicated to the author's teacher Kāṇḍūri Vēṅkaṭācārya, son of Kṛṣṇamāmbika and Telgācārya of Bhāradvājagōtra, and a follower of Rāmānuja. The author's cousin brother Timmarāju is said to be a great poet.

Complete in four Āśvāsas. On the 74 th page of this manuscript, it is stated that some leaves were missing in the original manuscript from which this had been copied.

Beginning:

శా. శ్రీకాంతా స్తనమండలీకలిత కాశ్మీరాంగరాగార్పణ
ప్రాకట్యం బొకచోఁ బ్రపోత్తరపటప్రచ్ఛాదితత్వాణియు
స్త్రాకర్షం బొకచోఁ గపోలయుగళీకస్తూరికాపత్రికా
వ్యాకోచక్రియ రెంటఁ గాఁ గరయుగద్వంద్వాప్తసౌఖ్యాఢ్యుఁడై
మా కిచ్చుం హరి కాండురీగురుపదామందార్చనానందముల్.

*   *   *   *

ఉ. చెన్నుగ భారతాగమ మశేషము నాంధ్రకవిత్వలీలలన్
మున్ను ఘటించి భావికవిముఖ్యుల కాత్మవిధంపు . . జటం
. . గడించుచున్నయును దిక్కనకవీంద్రుని నెఱ్ఱప్రెగ్గడన్
వన్నెనజేతు మత్కృతికవార్యశుభోన్నతి విస్తరిల్లఁగన్.

శా. శ్రీనాథార్యునిఁ బోతరాజకవిఁ బేర్మిన్ సోమునిన్ భీమునిన్
ధీనిస్తంద్రు ననంతు భాస్కరు పచోధిన్ బెద్దయామాత్యుని
ల్యానందంబున ముక్కుతిమ్మనను రాధామాధవున్ మున్నుగా
నీనానావరఁ గల్గునాంధ్రకవితాహేవాధ్యులం గొల్చెదన్.

*   *   *   *

వ. అభీష్టదేవతాప్రార్థనంబును . . . . గావించి
యేనొకకృతి . . . తెనుఁగున రచియింపం బూనియున్న
సమయంబున.

చ. తిరుమలరాజవంశజలధిస్ఫుటచంద్రుఁడు రాజనీతివి
స్తరపరిశీలి చారుకవి(తా)కవి(ని)తోన్నతిమేదినీ (?)
వరుఁడె యటంచు బంధుబుధవర్ణన లొప్పఁగఁ జారుకీర్తివి
స్ఫురణఁ దెలంగునాకు నొకబుద్ధి జనించెను పుణ్యసంపదన్.

సీ. ఉభయవేదాంతవిఖ్యాతితార్థరహస్య
భావనుం డత్యంతపావనుండు
పరమార్థసుద్వయతిరుమంత్రజాపప్ర
(వ)ర్తనుం డతిశుద్ధకీర్తనుండు
అఖిలదివ్యప్రబంధానుసంధానధు
రంధరుం డార్జవామంధరుండు
సంశ్రితామానవిజ్ఞానదానకటాక్ష
వీక్షణుం డతిశుభలక్షణుండు

కలుషపరవాదిమండలావిలతమిస్ర
ఘస్రకరజాలవాక్ప్రకలితశాస్త్ర
బోధనాధాసుధాధికాపూర్ణశిష్య
జాలి కాండూరివేంకటాచార్యమౌళి.

ఉ. దేశికమౌళిరత్న మతిధీనిధి మానసపంకజాతసం
వేశిత ధ్వజారమ (సింధుజావర) నవీనపదద్వయభృంగవల్లభుం
డాశుభమూర్తి వైష్ణవకులాగ్రణి సద్గురుండై దయార్ద్రభ
వ్యాశయభాసురాశిషము లన్వహముం దయసేయుచుండఁగన్.

* * * *

వ. ఇట్లు . . . వెలయుచు మదీయక్రియమాణమానిత ప్రబంధంబు సఫలంబుగా నస్మదాచార్యవర్యాంకితంబు సేయందలంచి తదనుగ్రహంబు వడయుట్టై యున్నతాసనసుఖాసీనుం డైనయస్మహాత్ము పాదారవిందసమీపమ్మునం జేరి సవినయనిభృతుండ నై యిట్లంటి.

శా. స్వామీ తావకపాదపంకజయుగాత్తా(సక్తా)శ్రితశ్రేణి కా
సామర్థ్యంబు దురూహ్య మెట్లనిన యుష్మద్భూరికారుణ్యవి
శ్రామాహాత్మ్యంబున నే కదా యిపుడు మత్సామ్రాజ్యలక్ష్మీకవి
త్వామందోన్నతిసంప్రదాయగతిసంప్రాప్తంబు నైయొప్పెడున్.

* * * *

తరళ. తెనుఁగుపద్ధతి నే నెఱింగినతీరునం గృతి యొకటిం
గృతి రచింపఁగఁ బూని మీ కట పొల్పు మీఱఁగ నంకితం
బొనరఁ జేయఁగఁ గోరినాఁడఁ గృపోపశోభిత దీనికిన్
మొనయువేడ్కన్ ననుజ్ఞ యీవలె ముఖ్యమౌ గృతి యందుచేన్.

చ. అనవిని . . . .
. . . యిట్లనిరి . . . . ముమ్మరమ్ముగన్.

క. పరమోన్నతార్జునయశో
భరితుం డగునర్జునజనపతియన్వయమం
దిరవొందఁగ జనియించిన
నరవర నీ కీర్తిశోభనము లద్భుతమే.

వ. అదియునుంగాక భవదీయవంశసంజాతు లగుధరణీనేతలచరిత్రంబు లతివిచిత్రంబు లాకర్ణింపుము.

సీ. పాలమున్నీటిలోపల . . .

. . . . . .

. . . . రేలరాజు.

* * * *

క. జనమేజయజనపతి నా
తనివంశము వెలసె ధరణితలమునబహుధా
జనునుతకీర్తులచేతc
ధనంజయసుగోత్రమున నితాంతప్రతిభc.

వ. ఇవ్విధంబునc బ్రవర్తిల్లుచున్న యన్నరనాథునన్వయంబున.

సీ. ఏనరేంద్రునికీర్తినానాదిశాంగనా
చికురమల్లీదామనికరపాళి
. . . తిరుమలరాజవంశ
పద్మవనహేళి తిమ్మభూపాలమౌళి.

* * * *

క. ఆరాజునకును బుత్రులు
హారిబలుల్ తిమ్మరాజు నప్పలరాజుc
ధారాళఖడ్గధారా
వారితదుర్వారవైరివారులుగల్గిరి.

వ. అందు . . . . .

*

శా. ఆతిమ్మక్షితిపాలమౌళికిని దిమ్మావన్యధీశుcడుని
ఖ్యాతిc సూరపరాజు గంగధరణీకాంతుండు రంగన్నయన్
బ్రీతిం గల్గిరి నల్వు రాత్మజులు నారీకాంతులై రాజవి
ద్యాతంత్రుల్ తనువుల్వహించిన యుపాయానీక(మో)కాయనన్

* * * *

గీ. వారిలో నగ్రజుండు దుర్వారశౌర్య
శాలి లాలితనీతివిస్తారవిదుcడు
దండితారాతిరాజన్యమండలుండు
రాజనిభవైభవుcడు తిమ్మరాజు వెలయు.

సీ. ఆరాజు గనియె సింగావనీకాంతునిఁ
దిమ్మరాజేంద్రునతిప్రగల్భు
నందు సింగక్షితీశాగ్రణికిని గంగ
భూపతి తిమ్మభూభుజులు తనయు
లాగంగరాజు సింగాచలాధిపుఁ గాంచె
నిదిసింగధరణీతలేంద్రువంశ
మాతనియనుజన్ముఁడైనతిమ్మనృపాల
కునకును మువ్వురుకొమరులైరి
తిమ్మరాజును పెద్దధాత్రీవిభుండు
వేంకటమహీశుఁడును నన విపులయశులు
తిమ్మరాజాన్వవాయప్రదీప్తరాజ
లోక మీక్రియ నెగడె భూలోకమునను.

మ. తననామంబున గంగరాజపురినాఁ ద్రైలోక్యసౌభాగ్యమో
హనలక్ష్మీవిలసన్నికేతనతగణ్యప్రౌఢి జెన్నొంది పెం
పొనరంగా నిజరాజధానిగ సమగ్రోదారుఁడై వేడ్క నే
లె నిలామండలి గంగభూవిభుఁడు కేళీనిర్జితారాతియై.

శా. శ్రీరామాధరణీతలోదరులతోఁ జెన్నొందునమ్మాధవ
శ్రీరాజిల్లఁగ వేంకమాంబయును లక్ష్మీదేవియున్ వేడ్కఁ దే
వేరుల్గా నిజబాహుపీఠదృఢసంవేశావనీభారుఁడై
యారూఢోన్నతిఁ గాంచెఁ దిమ్మవిభుగంగాధీశుఁ డశ్రాంతమున్.

సీ. ఆమహీపతికి వెంకాంబికయందును
మువురుపుత్రులు జయోత్సవులు గల్గి
రతులసత్యప్రతిష్ఠాఢ్యవాక్ప్రతురాన
నాకృతి తిమ్మభూలోకనేత
విక్రమాన్నత్యనిర్విష్టబలిప్రాజ్య
రాజ్యుండు సర్వధరావిభుండు
ఆర్యానురంజనార్థాంగసంశోభియై
రాజిల్లు సూరపరాజమౌళి

యనఁగ . . . . .

. . . . . .

నమరుమూర్తిత్రయం బనా నమితగుణులు.

సీ. లావణ్యవతి యైనలచ్చమాంబికయందుఁ
దనయు లేవురు గల్గి రనఘయశులు
దుర్వారగర్వితాఖర్వారిపర్వత
గీర్వాణపతి పెద్దసార్వభౌముఁ
ర(డ)ంగభూలీలుండు రంగభూపాలుండు
అప్పలరాజు ధైర్యాద్రిరాజు
అతులితధృతిశాలి యైనవేంకటపతి
గురునందితవిహారిగోపశౌరి
యిట్టి వీరపురుసతులం దహీనమతుల
సుతుల నెనమండ్ర దిగ్గజోన్నతులఁ గాంచి
యష్టపుత్రకబహుధనావాప్తి వెలయు
జగతిఁ బాలించె గంగరాజన్య శౌరి.

ఉ. వారలయందుఁ దిమ్మనృపవర్యుని

సీ. ఈ తిమ్మరాజున కెనయ సింగమయందు
సార్వజ్ఞ్యనిధి పెద్దజగ్గరాజు
రమణీమణీరతిరాజు వేంకటరాజు
కాంతినిశారాజు గంగరాజు
వరకీర్తికాంతుండు నరసభూకాంతుండు
ప్రకటసద్గుణతతి రామనృపతి
మహనీయశౌర్యసంపన్నుండు సూరన్న
గుణరత్నవారాశి గోపశౌరి
ప్రకటరంగద్భుజాస్ఫూర్తి రంగనృపతి
యనఁగ నెనమండ్రుసుతులు రూపాభిరాము
లార్యసమ్మతు లకలుషహారిమతులు
విదళితారాతివీరు లభ్యుదితు లైరి.

వ. అందు.

ఉ. చకరాఁదనంబు . . . . .
. . . డలరున్ పెదజగ్గనృపాలుఁ డెంతయున్.

క. అతనికి సుతుఁడై వేంకట
పతి వితతనియతబాహార్జవని (?)
ర్జితవిమతనృపతి యింద్ర
ప్రతిముఁడు జనియించె నమితభాగ్యోన్నతుఁడై.

* * * *

క. ఈకరణి నాత్మఘనవం
శాకరము చెలంగ సత్యసంకల్పుఁడు ధ
ర్మైకరతి తిమ్మభూమీ
లోకాధిపుఁ డలరుఁ డన్న లోకము పొగడన్.

సీ. మాటలాడఁగ నేర్చు
. . . గంగరాజ
సర్వరాజు విలాసినీచారునయన
భాసురచకోరికాపూర్ణపర్వరాజు.

సీ. ఆసర్వభూజానికాత్మజుల్గల్గిరి
కృష్ణమ్మయందును . . . ఁయశులు
శాంతిదాంతిక్షమాశౌర్యధైర్యసుధీవి
వేకాధిధుర్యుండు వేంకటపతి
అసమానరాజవిద్యాపరిశ్రమకళా
భంగవైభవుఁ డైనగంగనృపతి
నిజరూపవైఖరీనిర్జితపంచాస్త్ర
రమణీయతరమూర్తి రామరాజు
. . . .
లగుచుమువ్వరగణ్యపుణ్యగుణఘనులు.

? క. ఆతిమ్మ(?) సర్వధ
రాతలవల్లభులకును గరము ననుజుఁడవై
ఖ్యాతగతిన్ సూరధరి
త్రీతలవల్లభ జనించితివి భాగ్యనిధీ.

ఉ. శ్రీయును భూమిదేవియు
. . . బోలిక నైననా
రాయణదేవివేడుక గలాంగనగా పరధర్మవైఖరుల్
వేయువిధంబుల న్వెలయ విశ్రుత . . సన్మతా.

ఉ. ఆరమణీయశీలవతియందు జనించిరి నీకు నందనుల్
పౌరుషశాలి వేంకటనృపాలుఁడు ధీరుఁడు రామచంద్రుఁడున్
హీరగుణావతారుఁ డగు వేంకటరామవిభుండు తిమ్మధా
త్రీరమణుండు నయ్యజగతీపతిపంచనయాంగవైఖరిన్.

* * * *

క. మీసవతితల్లి లక్ష్మీసు
వాసిని సుతు లేవురును నవాంచితశౌర్యుల్
వాసిగ వారలలోపల
భాసిల్లును పెద్దభూమిపాలుఁడు శ్రీలన్.

క. ఆపెద్దనృపాలునకును
దీపితశాత్రవవిఘాలదృఢశీలునకున్
రూపింపఁగ జినజగ్గ
క్ష్మాపతియును రాయనృపుఁడు గల్గిరి వేడ్కన్.

క. రంగన్న వారిజాక్షు
రంగన్నవమదనమూర్తి రాజిలు సిరులన్
శృంగారరసము తను వమ
రంగ న్నటియించులీల రాజోత్తముఁ డై.

ఉ. హారివిహారి యై పరఁగె నప్పలరాజు తదీయపుత్రులై
చారుయశుండు గంగనృపచంద్రుఁడు చారుమనోజ్ఞరూపవి
స్తారుఁడు పెద్దశౌరియును ధన్యతముల్ జనియించి రిర్వురున్
వారలశౌర్యవైభవము వర్ణన సేయ నశక్య మెంతయున్.

ఉ. వేంకటరాజశౌరికిని విశ్రుతకీర్తులు గల్గి రాత్మజుల్
పంకము మీఱ నిర్వు రతిపుణ్యుఁడు వేంకటరాజు శౌర్యని
శ్శంకుఁడు గంగరాజు నన సారరుచిన్ సరసీజబాంధవై
ణాంకులు నామహీశతిలకాన్వ(యరత్న)ములై ప్రశస్తిగన్(?).

క. గోపాలరాజు వైభవ
గోపాలుఁడు వెలయు రాజగోపాలకృపా
గోపాయితనిజసాంద్ర
శ్రీపరితోషితబుధప్రసిద్ధుండగుచున్.

* * * *

ఉ. ఏపున మీపురాతనమహీతలనాయకు లెల్ల రాజ్యల
క్ష్మీపరిణాహవైభవవిశేషవిలాసకళాసమస్తవి
ద్యాపటిమాభిరాములె కదా మఱి యందఱిలోన మిక్కిలిన్
మీపెదతండ్రిపుత్రకుఁ డమేయుఁడు తిమ్మనృపాలుఁడన్నిటన్.

క. అనుపమకవిత్వవిద్యా
ఘనతయు మహనీయరాజకార్యోన్నతియున్
వినుతశ్రీసామ్రాజ్యము
పెనుపుగ విలసిల్లుఁ దిమ్మపృథ్వీపతికిన్.

* * * *

వ. అనియిట్లు . . . నాశ్రీవేంకటాచార్యరత్నం బను
గ్రహించి నియోగించిన నేనును . . . నస్మదీయగురుచరణసర
సీరుహస్మరణపరిణాహంబు గావింపుచు నుపక్రాంతప్రబంధనిర్మాణంబునకుం
దొడంగితి.

సీ. గరిమభారద్వాజవర్యముని గోత్రవి
స్తారుఁడౌ కృష్ణమాచార్యమణికి
శ్రీపెరిందేవికిఁ జెల్మి లక్ష్మీకృష్ణ
మాంబికల్ భార్య లైనట్టి వేంక
టాచార్యమణియుఁ గృష్ణాంబికపతి తెల్గు
రాయదేశికుఁడును రమణఁ గల్గి
రాత్మజు లందుఁ డెల్లాచార్యవరునకు
ధృతిఁ గల్గె వేంకటదేశికమణి
సకలవిద్యాకళాపరిశ్రమవిశాలు
లుభయవేదాంతవిదులు దయోపశోభి
హృదయు లాశ్రితజనరక్షణేచ్ఛు లెపుడు
వరలుదురు మామకాచార్యవరులు గురులు.

క. శ్రీకరభారద్వాజ
ప్రాకటగోత్రునకు ఘనకృపాపాత్రునకున్
శ్రీకాండూరికులర
త్నాకరవిధునకును వేంకటాచార్యునకున్.

వ. సమర్పితంబుగా నాయొనర్పం బూనిన ద్రౌపదీపరిణయం బను మహాప్రబంధంబునకుం గథాక్రమం బెట్టదనిన.

చ. పరమమునీంద్ర నీవదనపద్మమునం జనియించుభారతా
పరిమితసత్కథామృతము బాగుగఁ గర్ణపుటాంజలిన్నిరం
తరమును గ్రోలఁ దీరదుగదా తనివైనను నందు ద్రౌపదీ
పరిణయలాలితోత్సవశుభంబు విసన్ మద యూరు సారెకున్.

*

End:

వ. అని వైశంపాయనుండు జనమేజయునకుం జెప్పె నని సూతుండు శౌనకాదిమహామునులకుం జెప్పియిట్లనియె.

క. ఎంబెరుమానారుకృపా
డంబరసంవర్ధితస్ఫుటశ్రీహరిపా
దాంబుజభక్తిసుధోదయ
శంబరరిపుతులితహరి చారుశరీరీ.

*   *   *   *

Colophon:

గద్యము. ఇది శ్రీమదిందిరాసుందరీసుందరసుందరచరణారవిందవందనామందానందభాగవతప్రసాదాసాదితసామ్రాజ్య కవితాభోజ ధనంజయగోత్రజలధిరాజ గంగరాజతనూజ తిరుమలరాజసూరపరాజప్రణీతంబైనద్రౌపదీపరిణయం బనుమహాప్రబంధంబునందు సర్వంబును జతుర్థాశ్వాసము.

(వి-వి.)—

సంపూర్ణము. నాల్గాశ్వాసములు. వ్రాఁత సొంపుగా నున్నది. తప్పులున్నవి. నూతనము. మూఁడవయాశ్వాసమునఁ బాతము గలదు.

ఇందు శ్రీమహాభారతమునందలి ద్రౌపదీస్వయంవరపర్వము ప్రబంధరూపమున వర్ణింపఁబడియున్నది. ఇయ్యది తిరుమలరాజుసూరపరాజుచే

రచియింపఁబడినది. ఇతనితండ్రి గంగరాజు ; తల్లి వేంకమాంబ ; తోఁబుట్టువులు తిమ్మరాజు, సర్వరాజు, వీరిది ధనంజయగోత్రము. చంద్రవంశీయరాజులఁట. ఈకవి కేగురు పుత్త్రులు గలరు వీరికి గంగరాజపట్టణము రాజధాని. ఈసూరపరాజు పెదతండ్రికుమారుఁ డగుతిమ్మరాజును గవిత్వమందసమానప్రతిభ గలవాఁడఁట. ఇది కాండూరి వేంకటాచార్యులకుఁగృతి సేయఁబడినది. ఏతద్గ్రంథకర్త యీయాచార్యునిశిష్యుఁడు. ఈ యాచార్యునికి భారద్వాజగోత్రుం డగు తెల్గాచార్యుఁడు తండ్రి. తల్లి కృష్ణాంబిక; ఇతఁడు విశిష్టాద్వైతి.

R. No. 304.

Paper 11 × 9⅝ inches. Foll. 30 Lines, 20 on a page. Mode of writing, good but incorrect In good condition.

Transcribed in 1916–17 from a manuscript of M.R.Ry. Jayanti Jōganna Gāru of Haṁsavaram, Tuni Taluk, Godavari District.

శ్రీరమణీమనోహరశతకము.

ŚRĪRAMAṆĪMANŌHARAŚATAKAMU.

Three hundred stanzas in praise of God Viṣṇu who is addressed in each stanza as "Śrī-ramaṇīmanōhara". They are herein proposed to be written by the author whose name is not given.

Incomplete, containing 276 stanzās.

Beginning:

ఉ. శ్రీరమణీయహృజ్జలజ సేవితము న్నిగమార్థపూరముం
భూరితరంగమంగళసభోధుని జెల్లనునాలవాలముం (?)
సారమరందవిస్ఫురితసారసముం భవదంఘ్రియుగ్మముం
గోరి భజింతు నెమ్మదిని గూరిమి శ్రీరమణీమనోహరా.

చ. శతకము నూఱుపద్యములసంఖ్యను జెప్పితి సత్కవీంద్రు లో
వితతగుణాఢ్య నామదికి వేడుక పుట్టి శతత్రయంబు బెం
పతులితభక్తిఁ జేసి ముద మాతిశయంబున నీకు నిత్తు (?)
నా వెత లివేగఁద్రుంచు మని వేఁడుదు శ్రీరమణీమనోహరా.

End :

ఉ. పుత్రులు లేనివారలకుఁ బుణ్యగతుల్ పడయంగ లే దనుౕ
బుత్రులు లేని శ్రీశుకులు పుణ్యగతు ల్పడయంగఁ జాల.డా
చిత్రము నీచరిత్రములు చెప్పఁగ నెవ్వఁడు నేర్చు నీదయే
పుత్రులుఁ బౌత్రులుౕ ధనముఁ బుణ్యము శ్రీరమణీమనోహరా.

(వి-వి.)—

అసమగ్రము. ౨౭౬ పద్యము లున్నవి. వ్రాఁత యందమైనది. తప్పులు కలవు. గ్రంథపాతము లేదు.

“శ్రీరమణీమనోహరా” యనుమకుటము గలవృత్తశతకత్రితయమును రచియింపసమకట్టినట్టి శతకకవి చెప్పికొన్నాఁడు. ఇతని పే రేదియో తెలియరాదు. ఇది విష్ణుస్తుతిరూపము.

R No. 305.

Paper. 10¾ × 9½ inches. Foll. 12 Lines, 20 on a page. Mode of writing, fair but not quite correct Good.

Transcribed in the year 1916-17 from a manuscript of M.R.Ry. Venkaṭāchalam, Bhaṭlapenumarti, Divi Taluk, Kistna District

(*a*) ధీరధీశతకము.

DHĪRADHĪSATAKAMU.

Foll. 1*a*—8*b*.

A centum of stanzas containing Rēphaprāsa addressed in praise of God Rāma by Mōḍukūri Śaṅkarakavi.

Complete.

Beginning :

చ. సరసనిధీవిధీశబలశాపననిత్యసమాగసన్నిధీ
స్థిరసుకధీప్రధీకృతవిచిత్రబలాఢ్యదయామహోదధీ
దురధ(రి)పధీదధీచనుతదుష్టనివర్తనకృష్ణనోరధీ
ధరశరధీరథీశనుతదాశరథీధరధీరధీరధీ.

* * *

చ. సురవినుతీరతీంద్రశతసుందరదివ్యశరీరదీధితీ
ధరణిపతీసతీపతితతారకనామసుమంత్రపద్ధతీ

చిరసుగతీశ్రుతీచరిత శ్రీమదనాఁత వైభవోన్నతీ
ధరశరధీరధీశ నుత దాశరథీ ధరధీరధీరధీ.

End :

చ. సురుచిరసత్పదార్థముఁ తత్వత్ప్రతిపాదిత స్తవో (?)
త్కరములు జెప్పినట్టిశతకంబు ప్రసిద్ధిగ మోదుకూరి శం
కరకవి వాంఛితంబు పొసఁగఁ గృపసేసి పరం బొసంగుమీ
ధరశరధీ . . . .

(వి-వి.)—

౧౦౦ పద్యములు సంపూర్ణముగానున్నవి. వ్రాఁతయొకతీరునను
న్నది. తప్పులు లేక పోలేదు. గ్రంథపాతము లేదు.

" ధరశరధీరధీశనుత దాశరథీధరధీరధీరధీ " యనుమకుటముగల
యీచంపకమాలావృత్త శతకము శ్రీ రామస్తుత్యాత్మకము. దీనిని మోదు
కూరిశంకరకవి చేసెను. ఇదియంతట రేఫప్రాసము గలిగియున్నది.

(*b*) పదపంచవింశతి.

PADAPAÑCAVĪMŚATI.

Foll. 9*a*—12*a*.

Twentyfive stanzas in praise of the lotus-like feet of Śri-Rāma, each stanza consisting of five feet instead of four, and containing at the end the words Mahāprabhū.

Complete.

Beginning :

ఉ. శ్రీకరమై సమస్తశుభచిహ్నలతోడ విజృంభమాణమై
మాకరసారసంబులసమానసరాగసరూపయుక్తమై
యీకరణిం బ్రకాశిలుమదిచ్ఛ యెఱింగినకన్నతండ్రి వీ
వోకరుణాసముద్ర నయవోత్సవ మొందెద నయ్య పూర్ణభా
గ్యాకర మైనయట్టిభవదంఘ్రులు చూపఁగదే మహాప్రభూ.

End :

ఉ. ఆముని సర్వధర్మఫల మాత్మను లెస్స పరిత్యజించుచుఁ
వేమఱు నెవ్వఁడే నితరవేల్పుల వేఁడక మిమ్ముఁ గొల్చువాఁ

డీమహిలోఁబవిత్రుఁ డతఁ డెంతదురాగతుఁడైన మోక్షమి
ష్వ్యానువార లిప్పుడు ప్రసన్నుల రైతిరి నమ్మవచ్చు మీ
దౌమును బౌరుషంబు భవదంఘ్రులు చూపఁగదే మహాప్రభూ.

(వి-వి.)—

సంపూర్ణము.

వ్రాఁతబాగుగనేయున్నది. తప్పులనుకలవు. పాతము లేదు.

"మహాప్రభూ" యనుమకుటము కల యీ యిరువదియైదుపంచపాదవృత్తములచే శ్రీరాముపాదపద్మములు వర్ణింపఁబడినవి. కవియెవ్వరో తెలియరాదు.

R. No. 306.

Paper. 11 × 9⅝ inches. Foll. 20. Lines, 20 on a page. Mode of writing, good but fairly correct. In good condition.

(*1*) భావసారసంగ్రహము.

BHĀVASĀRASAṄGRAHAMU.

Foll. 1*a*—14*a*

Transcribed in 1916-17 from the manuscript of M.R.Ry. Tējōmūrtula Rāmamūrti Gāru of Srīrāmapuram, Vizagapatam District.

An astrological treatise in Prabandha form dealing with the influences of planets in their various conditions and aspects. It is said to have been compiled from various astrological works. The topics dealt with are given in the introductory portion of the work extracted below.

Incomplete.

Beginning:

క. జామిత్రకుఁ డగు రవి కుల
భామినులకు బ్రతుకు కొరతపఱచును మిగులన్
గాముకునిఁ జేయు జాతకు
నీమహి శాస్త్రజ్ఞు లెల్ల నేర్పడఁ దెలియన్.

మ. అలరున్ సప్తమరాశిభార్గవుఁడు సప్తాశ్వాత్మజాలోకయు
క్తులచే నున్నఁ గులాంగనారతుఁడు మందుం డున్నఁ జంద్రాత్మజుం
డెలమిన్ గల్గఁ బరాంగనారతుఁడు దేవేశార్యుఁ డారూఢుఁడై
లలితం బౌనిపుణత్వ మిచ్చు జగతిన్ లక్షింప నశ్రాంతమున్.

వ. సమర్పణంబుగానాయొనర్పం బూనినభావసారసంగ్రహం బను జ్యోతిషగ్రంథంబునకుం బ్రారంభం బెట్టెదఁ గ సర్వంసహావిస్తృతంబులగు జ్యోతిషగ్రంథంబులనేకంబులుఁ గావునఁ దత్ఫలాఫలశోధనంబు దురవగాహం బగుటం జేసి యేకగ్రంథార్థగ్రహణసంతుష్టత్వంబు నన్యగ్రంథంబువిడిచి శుభాశుభనిర్దేశాభావం బని నిరసింతురు. తన్నిరసనంబు వాపుటకై స్వమతిపరిణామపర్యంతం బైనకృతప్రయత్నంబు నిర్దోషం బనితలంచి నానేర్చువిధంబుననేకగ్రంథార్థంబుల భూతలవ్యాప్తక (?)జాతకభుక్తిశుభాశుభంబు లేకీభవింపఁ జేసి యందు నిరూఢదృశ్యంబు లగుసకలభావఫలాఫలసంగ్రహణంబునఁ రచియింపం బూనినదిగావున భావసారసంగ్రహం బనునామాంకితం బిడి యందు సంక్షిప్తంబుగా రవ్యాదిగ్రహస్వక్షేత్ర నిర్ణయంబును దత్తిన్మహాదశాదిపరిమాణంబులును జరస్థిరద్విస్వభావోచ్చనీచమూలత్రికోణరాశినిర్ణయంబులును శుభగ్రహ క్రూరగ్రహనిర్ణయములును దత్తదవలోకనాదికంబులును సకల భావస్థ్యత్యాధిపత్యగ్రహశుభాశుభఫలంబులును మనుధనభ్రాతృవాహనపుత్రశత్రుకళత్రాయుర్భాగ్యరాజ్యలాభవ్యయభావఫలాఫలంబులును, మేషవృషభయుగ్మకుళీరమృగేంద్రాంగనాతులాళీసరీసృపశరాసననక్రకుంభమీన రాశిస్థభవయోగంబులును నిర్ణయించెద.

గీ. ఎత్తుఁబన్నె మొదలుగాఁ బరీక్షసేయు
వలతి మణిహేమమూల్యముల్ దెలియురాఢి
నభిరుచియు నిఘంటుముఖ్యజ్ఞతగల
యార్య లీకృతి యరయుట యస్తదిచ్ఛ.

End:

గీ. భాగ్యనాయకుఁ డష్టకభవనమునను
నున్న నాతనిదశలోన యోగహీన
మౌను దేవగురుఁడు భాగ్యపతి యగుచు
నష్టమంబున నున్నయోగంబు దెలియ.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత బాగుగానే యున్నది. తప్పులును గలవు. గ్రంథపాతము లేదు.

ఇది యొక జ్యోతిషఫలగ్రంథము. పద్యకావ్యము. రచయిత యెవ్వరో తెలియరాదు. విశేషవిషయముల నుదాహృతభాగమువలన నెఱుఁగనగును.

(b) ఖగోళస్వరూపము.

KHAGŌLASVARŪPAMU.

Foll. 15a—19b.

Transcribed in 1916-17 from a manuscript of M.R.Ry. Vādrēvu Vīranna Gāru of Pātakōta, Ramachandrapuram Taluk, Godavari District.

An astronomical treatise dealing with the relative position of the planets and the lunar mansions, the orbit of the earth, the conjunction of the planets &c The author is not known.

Incomplete

Beginning:

ఆధారకక్ష్యలు.

భూచక్రము రెండు ఆధారకక్ష్యలతోఁ జేరికొని యున్నది.

ఆకక్ష్యలలో నొకటి యూర్ధ్వాధోధ్రువల సంబధించి చక్రవాళపర్వతముయొక్క పూర్వపశ్చిమదిక్పార్శ్వములగుండా నిర్గమించి చేరియున్నది.

రెండవదియు నూర్ధ్వాధోధ్రువల సంబంధించి చక్రవాళపర్వతముయొక్క దక్షిణోత్తరపార్శ్వములగుండ నిర్గమించి చేరియున్నది.

విరక్తదేశమునఁబట్టి వ్యవహరించిరపక్షమందు ధ్రువలు దక్షిణోత్తరులౌటవల్ల నక్షత్రకక్ష్య పూర్వపశ్చిమాయత మాచున్నది. ఇదేతీరున నితరస్థలములయందు నూహింపదగ్గది.

End:

మేరువునకుఁ బశ్చిమదిశలో నున్న జనలోకమునందునుండు వృత్తము అంభోవతీపురము మేరువునకుఁ బశ్చిమదిగ్భాగమున నున్న యీ అంభోవతీపురము సనందనాదులకును, ఊర్ధ్వరేతస్కులకును రాజధాని. వరుణదేవుఁడు ప్రభువు. శీతోష్ణాదిద్వంద్వసహులకునుఁ బరస్త్రీవర్జితులకును యీలోకప్రాప్తి.

మేరువునకు వాయవ్యదిగ్భాగమునఁ దపోలోకమునందుండువృత్తము అంజనావతీపురము మేరువునకు వాయవ్యదిగ్భాగమున నున్నయీయంజనావతీపురమునకు వాయుదేవుఁ డధిపతి . . .

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత యంతగా బాగుగ నుండలేదు. తప్పులు కలవు. క్రొత్తది.

ఇందు ఆధారకక్ష్యలు స్వస్తికములు, నక్షత్రకక్ష్య, అహోరాత్ర వృత్తములు, క్రాంతి, పరమపక్రమము, భూగోళము, వ్యోమకక్ష్య, జ్యోతిశ్చక్రము మున్నగునాకాశగోళముయొక్క విషయములు చెప్పఁబడినవి. కర్త యెవ్వరో తెలియరాదు. విశేషములు తెలియరావు.

R. No **307**.

Paper. Size, 11 × $9\frac{7}{8}$ inches. Foll. 26 Lines, 20 on a page Mode of writing, good and not quite faulty. New.

Trascribed in 1916-17 from a manuscript of Srī Rāja Vatsavāya Vēnkatasūryanārāyana Rāju Gāru of Bhīmavarapukōta, Tuni Taluk, Godavari District.

(*a*) హరిశతకము.

HARIŚATAKAMU.

Foll. 1*a*—9*b*.

This is the same work as the one described under R. No. 269 (a) of the Triennial Catalogue of MSS., Volume II, Part III, with an additional stanza in the beginning.

Contains 102 stanzas of Kanda metre.

Beginning:

క. శ్రీకరముగఁ జెలువొందిన
సాకేతపురీశుఁ డైనజానకిపతినిఁ
జోకతోఁ గొల్చెద నే నో
పాకారినుత ప్రసన్న ఫణిశయన హరీ.

(వి.వి.)—

సంపూర్ణము. వ్రాఁత యొకతరబడిగా నున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యపాతములు లేవు.

ఇది కైఫి. క్యా. నెం. 269 న వర్ణితమైనదే. పారంబాటున నకలుడ ౮౯ వ పద్యము ప్రారంభపద్యముగా నుదాహరింపఁబడినది.

(b) కేశవశతకము.

KĒŚAVASATAKAMU.

Foll. 10a—20a.

Transcribed in 1916–17 from a manuscript of Srī Rāja Vatsavāya Rājagōpāla Rāju Gāru of Bhīmavarapukōta, Godāvari District.

Adidamu Sannyāsikavi, son of Narasimhakavi, composed a centum of stanzas in praise of God Kēśava as given below.

Complete in 101 stanzas.

Beginning:

ఉ. శ్రీరమణీముఖాబ్జసరసీరుహబాంధవ శక్రముఖ్యబృం
దారకవార్ధివార్ధిజ ముదంబున నిన్ను భజించెదన్ ననున్
గారవ మొప్పఁగన్ గరుణఁ గావుము భక్తసుఖప్రదాత యో
వారిరుహాయతేక్షణ కృపాయుతవీక్షణ కృష్ణ కేశవా.

*   *   *   *

End:

ఉ. మంగళ మబ్ధిజారమణ మంగళ మాతతవిస్ఫురద్దయా
మంగళ మవ్యయా పరమమంగళదివ్యచరిత్ర శ్రీహరీ
మంగళ తూర్యసేవ్య రవిమండలమండితదివ్యభూషణా
మంగళ మాదిదేవ జయమంగళ మోపరమేశ కేశవా.

ఉ. దాసజనప్రమోద యడిదమ్ముకులమ్మునఁ జందురుండు నా
భాసిలు నారసింహకవివర్యునిపుత్రుఁడ నీభటుండ స
న్న్యాసిసమాహ్వయుండ వికచాంబుజనేత్ర భవత్పదాంబుజా
వాసితమానసుండ నఘభంజన నన్గరుణింపు కేశవా.

(ఓ-వి.)—

సమగ్రము వ్రాఁతబాగుగానున్నది తప్పులంతగా లేవు శైథిల్యగ్రంథపాతములు లేవు. క్రొత్తది.

"కేశవా" యనుమకుటముగలిగి విష్ణుస్తుత్యాత్మకమైనయీశతకము నడిదముసన్న్యాసికవి రచియించెను. ఈతనితండ్రి నారసింహకవి. ఇందు ౧౦౭ పద్యము లున్నవి.

(c) రుద్రశతకము.

RUDRAŚATAKAMU.

Foll. 21a--26a.

Contains a centum of stanzās of Kanda metre in praise of God Śiva and having "Rudra" as Makuṭa was composed by Āḍidamu Sannyāsikavi, son of Narasiṁhakavi.

Complete.

Beginning:

క. శ్రీమద్గిరికన్యాసన
తామరసనరోజమిత్ర ధరణీధరస
ద్ధామ శరజ్జలదార్జున
వామాంగా భక్తదత్తభద్రా రుద్రా.

క. అక్షీణదయాసంయుత
వీక్షణ నిజచరణకమలవిన్యస్తమనః
ప్రక్షీణకలుషజనసం
రక్షణ ననుఁ బ్రోవ వేగ రమ్మా రుద్రా.

End:

క. సేవించితి నీపదములు
భావించితి దేవుఁడవని పరమాత్మక సం
భావించితి నినునామది
వేవేగమ వచ్చి కావు కృప నను రుద్రా.

క. ఆడిదము నృసింహకవి తన
యుఁడ సన్న్యాసి యనునాఖ్య యొప్పు నీభృ
త్యుఁడ నన్ను దయామతివై
పొడపక కరుణించుచుండు మీశ్వర రుద్రా.

(ఏ-ఏ.)—

సంపూర్ణము. వ్రాఁత యందము గానే యున్నది. తప్పులు లేవు. శైథిల్యపాతములు లేవు. క్రొత్తది.

ఇదియు నడిదముసన్న్యాసి కవి విరచితమే. ఈ కందపద్యశతకము "రుద్రా" యనుమకుటము గలిగి శివస్తుత్యాత్మకమైయున్నది.

R. No. 308. (In two volumes.)

Paper, 11 × 9¼ inches. Foll. 322. Lines, 20 on a page. Mode of writing, good and apparently correct. Good.

Transcribed in 1916–17 from the MS. of M.R.Ry. Kappagantula Rāmaśāstri of Cocanada.

(*a*) రామకృష్ణోపాఖ్యానము.

RĀMAKRṢNŌPĀKHYĀNAMU.

Foll. 1 *a*–71 *a*.

A Prabandha so composed that the stanzas may narrate at the same time the stories of Rāma and of Kṛṣna. The author is Śrīpāda Vēṅkaṭācalakavi, son of Laccama and Buccana of Kauśikagōtra and of Velnāṭi sect of Telugu Brahmins. The author in conjunction with his uncle Vāraṇāsi Lakṣmīpati (who is said to have been the author of a Telugu Rāmāyaṇa) wrote a commentary on the work. The author was a disciple of Jayanti Vēṅkaṭa-Rāma and appeared to have lived at the time of Pūsapāṭi Vijayarāma Gajapati of Vijayanagaram. The work was dedicated to God Varāhanṛsiṁha of Simhācalam.

Complete in three Āśvāsas.

Beginning:

శా. శ్రీలక్ష్మీలలనామణీసహితుఁడై సింహాచలేంద్రంబునన్
హేలం దంష్ట్రినృసింహరూపమునఁ దా నీరేడులోకంబులున్
బాలింపం భువి నుద్భవించినమహాభవ్యుండు భూదారసం
జ్ఞాలీలావహుఁ డాత్మభక్తు నను హర్షస్ఫూర్తితోఁ బ్రోచుతన్.

క. కొలుతుఁ గురుని జయంతిసు
కులకలశాంభోధిసోము గురుతరయోగా

స్థలితోగ్రతపస్స్వముఁ
విలసద్విద్యాభిరాము వేంకటరాముఁ.

మ. తలఁతుం బ్రాకృతసంస్కృతాంధ్రకవితాధారాసుధామాధురీ
కలనాభ్యంచితకుక్కుటేశ్వరలసత్కారుణ్యసంజాతపు
ష్కలశోభావిభవాభిరామనవశశ్వత్సారలీలాసము
జ్జ్వలకీర్త్యన్నతు వారణాసివరవంశశ్రేష్ఠు లక్ష్మీపతిన్.

సీ. మఱియుఁ దలంచి వేమాఱు నుతించెద
నమ్మేటి నస్మదీయప్రబంధ
సింధువు జనియించి చెలువొందుకవితావి
లాసిని నకలంకభాసమాన
వాణీనిచయహారవల్లులచేత న
లంకరించి సభాస్థలంబులందు
వెలయంగఁ జేసినవిద్వన్నుకుటరత్న
సంతతస్తవనీయచారుశీలు.

నాదికవివిరచితకావ్య మాది(ఱు)కాండ
ములకథఁ దెలుంగుబాసచే లలిఁ బ్రబంధ
మాదరముతోడఁ గూర్చిననాదుమేన
మామను సదాపరితమేగమామను మది.

సీ. ఆసేతుకాశీతలాంతరాఖ్యాతపం
డితనుతనిబిడనిర్నిద్రపూర్ణ
విద్యావిశేషాతిహృద్యుఁ డౌశ్రీపర
వస్తువంశ్యశ్రీనివాససుధికిఁ
బుత్రు లై సభలలోఁ బూజ్యత గలరు రా
మానుజాచార్య రంగాభిధాన
వైష్ణవాగ్రసరుల వరకీర్తిసందోహ
దినదినరాజితదిగ్విసరుల

మత్ప్రబంధచమత్క్రియామహిమలరసి
కడుఁ బ్రశంసించి యిందులోఁ గల్గుపద్య
మితతి కర్ణంబు లెస్సఁ గావించినసుమ
తిమణుల దినేశఘృణుల నుతింతు మదిని.

సీ. అప్పమాంబ సుభార్య యైన నెవ్వఁడు సదా
శివశివత్వంబునఁ దనరియుండె
సీతమ విపులాత్మజాత గా నెవ్వాని
జనకత్వ మెలమిగా జగతి నెగడె
గంగ దేవవ్రతోత్తుంగజనని గాఁగ
నెవ్వానివర్ధిత్వ మిలఁ దనర్చె
లక్ష్మీపతిసుతలలామ మై యెవ్వాఁడు
పృథులోత్తమాతతప్రీతిఁ గెడపె.
నతఁడు నలుగురు సహజులు నాఁడుఁబడుచు
లైదుగురు తోడ జనియింప నమలలీల
వెలయుశ్రీపాదకులమెల్ల నలరఁజేయు
మజ్జనకు బుచ్చనసుధీంద్రు మదిఁ దలంతు.

సీ. వరలుగ(శ్రీ)?భైరవవజ్ఝలజగ్గయ్య
కును గౌరమాంబకుఁ దనయుఁ డగుచుఁ
దమ్ముఁడై కొండయ దనరార బుచ్చివెం
కమను వరించి కొండయ్యఁ దమకు
బుత్రుఁగాఁ బడసి సత్పుత్రికాత్రయ మొప్ప
నలువురుతోఁ బుట్టువులు వెలయఁగ
రాజవిద్వత్సభారాజిలోపలఁ దన
యశము పెంపొప్పఁగాఁ బొసఁగఁ జేసి.
రాజ్యకార్యవిధానవిరాజమాన
రీతి వర్ణన కెక్కఁగా ఖ్యాతి వేంక
టాచల సమాఖ్యచే భువినలరుచున్న
నాదుమాతులు నెంచెద మోద మలర.

మ. ప్రకటశ్రీహరిచర్య రామకథయుం బ్రఖ్యాతిగా ధాత్రిలో

. . . .

శుకవాల్మీకుల నెంచెదన్ దదుభయాస్తోకార్థసంశ్లేషకై.

* * * *

ఉ. సూరకవీంద్రుఁ దేర్పఱచుచొప్పొకయించుక గాంచి నెమ్మదిన్
సూరిమి రామకృష్ణులఁ గనుంగొనఁగోరి తదీయసత్కథా

సారము జోడుసేసి యొకసత్కృతిఁ గూర్పఁగ సాహసించితిన్
ధీరవరేణ్యులార యిది తెల్లముగా దయ నాదరించుఁడీ.

* * * * *

క. అని యిట్లు దేవతావం
దన మొనరింపుచును సుకవితతి నెన్నినవె
నఱను దూఱి కుకవులను బ్రా
ర్థన సేయుచు నున్న నిష్టదైవత మంతన్.

ఉ. శ్రీమదశేషదేవమునిచిత్తనిరంతరవర్తి . . .
. . . .
. . . . సింహాసం
జ్ఞామహితావనీధ్రసదనస్థితసుందరమూర్తి కన్పడెన్.

* * * *

సీ. అతులవిద్వజ్జనప్రతతిపరస్పరా
స్తోకప్రసంగవిస్ఫూర్తికలిత
సభికానుకూలలాస్యప్రచారనటత్సు
తనుకరాభినయసంతతవిలసిత
శృంగారమండితప్రాంగణాంతరనవ
వరరత్నకీలితభర్మవేది
కాంతరముక్తామయప్రభాభాసిత
కనకదుకూలసంఘటితపీఠ

భాష్కోర్వ(సుర)శ్రీలలితపూసపాటివిజయ
రామగజపతి రాజాధిరాజబాహు
దండపాలితభూతలోద్దండసింహ
ధరణిధరరాజవాసి ప్రత్యక్ష మయ్యె.

గీ. అట్లు పొడకట్టినప్డు నత్యంతహర్ష
మునను దచ్చరణాంబుజంబులకు వొరగి
చేతులు మొగిడ్చికొనుచు నేఁ జెంత నున్న
తఱి వరాహనృసింహాభిధానఘనుఁడు.

సీ. శోభితాపస్తంబసూత్రుఁ గౌశికగోత్రు
శ్రితమిత్రు వెలనాటినుతచరిత్రు

శ్రీపాదసత్కులసింధుకుముదమిత్రు
లక్ష్మీపతిసుధీలలామపౌత్రు
బుచ్చనాభిఖ్యసుధ్యచ్చమాంబాపుత్రు
లలితలక్ష్మీపతిలక్ష్మణాఖ్య
సౌభ్రాత్రు సుకళత్రు జగదేకవిఖ్యాత
భైరవవజ్ఝలభవ్యవంశ్య
జగ్గయబుధేంద్రదౌహిత్రు సాధ్వి యైన
సీతమ సహోదరియుఁ గాఁగఁ జెలఁగుచున్న
వేంకటాచలకవిమిత్రు విపులపుత్రు
ననుఁ గని వచించె నాదరం బొనర నపుడు.

క. రూపవినయనతశోభా
దీపితుఁడు భవత్సహాజపతి సకలవిద్యా
వ్యాపారశాలి కొల్లూరు
గోపాలాభిఖ్యసుకవి గుణనిధి సుమ్మీ

* * *

క. ఇప్పుడు రెండర్థంబులఁ
జెప్పెడిశ్రీరామకృష్ణచిత్రకథఁ జే
నొప్పిద మైనప్రబంధముఁ
దప్పక కృతియొసఁగు మాకుఁ దనరుదు దానన్.

గీ. అనిన నాజన్మ పావనం బయ్యె ననుచు
నందులకు నియ్యకొంటి నే నాతఁడంబ
యాఘనుండు తిరోధానుఁ డయ్యె నస్మ
దీయవంశప్రశంస నే నిట్లు సేతు.

చ. . . . .
ప్రశమితమిత్రుఁడై . . . .
. . . . యా
కుశికసుతాగ్రజన్ముఁడు దగున్ భువి మాఱిటశర్వుఁడో యనన్.

క. ఆకౌశికుగోత్రమున న
నేకులు జనియించి వార లెలమి నగరనా
మాకలితకులసమాఖ్యలు
చేకొని రని చెప్ప నరిది శేషునకైనన్.

గీ. అట్లు కౌశికుసంతాన మలరియుండ
నందుఁ బొడమినమత్పూర్వబృందమునకు
వరకులాభిఖ్య శ్రీపాదవా రనంగ
నమరె నందు జనించెఁ దిమ్మాభిధుండు.

క. ఆతిమ్మన కుదయించెను
చేతోజసమానమూర్తి శ్రీశివతత్త్వం
బాతనిసొమ్మెయుండఁగ
ఖ్యాతిగ గంగాధరాఖ్యఘనుఁడు ధరిత్రిన్.

* * *

గీ. అతఁడు పాపమాంబ నలఘులీల వరించి
కాంచె నాకర్ణసుతునిఁ గవిసమాను
లలితలీల నలరులక్ష్మీపతిసమాఖ్యు
నిర్ధయశుని బుక్కన్నమృద్ధిఘనుని.

సీ. అమ్మత్పితామహుఁ డైన యా లక్ష్మీప
తిసమాఖ్యుఁడు వరించె ధృతి దలిర్ప
భైరవవఝ్ఝలభవ్యకులజ కొండ
యాభిఖ్యసుత గంగమాంబ నట్లు
లాయిర్వురకుఁ బుట్టె ననఘపుత్రకపంచ
కము పుత్రికాపంచకంబు వారి
పేర్వేఱఁ జెప్పెదఁ బేర్లు బాపన్న కొం
డన్న బుచ్చన్న కామయ్యఁ వెంక
టాఖ్యతనుజాగ్రణులు పాపమాంబసోద
మాంబ యచ్చమ వెంకప యచ్చపయును
మాఁతు లీరీతి సంత(త?)సఖ్యాతి సంత
తి దనరఁగ వారు ముదమునఁ బొదలి రవని.

క. అందగ్రజుఁ డగు బ్రహ్మన
నందనుఁ డాంధ్రసురభావ నన్నయ యన నిం
పొందెనుఁ దిమ్మయసంజ్ఞికఁ
డెందఁగ బహురాజకావ్య శేముషి దగఁగాఁ.

* * * *

సీ. వరలు నాబుచ్చనవర్యుఁడు భైరవ
వఝ్ఝలజగ్గయ్యవరకుమారి
నచ్చమాంబ వరించి యాత్మజులను గాంచె
నస్మదాదుల వేంకటాచలాఖ్య
లక్ష్మీపతిసమాఖ్యలక్ష్మణాభిఖ్యుల
నందన సీతమనామవతిని
కన్యకాదానంబు గావించెఁ గొల్లూరు
(గోపన్నసుధికి నకూర్చెఁడు నాత.)
దస్మదీయాభిధాన యానట్టియువతిఁ
దగ వివాహము నే నయి తనయుల నలు
వుర సుతల నైదుగురఁ గాంచి తురుగుణవతు
లైనవారలఁ దెల్పెద నాఖ్య లిటుల.

శా. ఘానాధానిశపూజ్యు లుత్తమగుణుల్ బుచ్చన్న గోపాలల
క్ష్మీనారాయణసంజ్ఞకుల్ సుజనతాశ్లేషుంకరాకారుఁడౌ
నానాగాయణుసత్కృపన్ గనువగావోభిఖ్యుఁ డచ్చమ్మసీ
తానామ్నీనరసాంబికాప్పములు సత్యస్వాంత కామన్నయన్.

గీ. ఈతెఱంగున మతురాలఁగాతకులప్ర
శంసఁ గావించి యింక నాజన్మపావ
నంబుగ వరాహనరసింహనామదేవు
నిలయ మగుశైలరాజము లలి నుతింతు.

* * * *

క. దరికిన్ సదరికి జితమరు
దరికిన్ సతతవినతజనతైకాదరికిన్
హరికిం ద్రావకరికి ముఖ
కిరికిన్ గుణభరికి సింహగిరినరహరికిన్.

క. అమలమతి నే నొసఁగెడు మ
హిమకాస్పద మైనరామకృష్ణోపాఖ్యా
నమను ప్రబంధమునకుఁ గథ
క్రమ మెటు లన వినుఁడు చెప్పఁగణఁగితి నెలమిన్.

క. ధరణి మధుర నాఁగ రమా
వరవైభవపురి యధోభు వనమియదవనీ
పురమణి నవకాంచనఘృణి
యరయఁగ సుమహిత యయోధ్య యనఁ దగి వెలయున్.

End:

మ. ఒక నారాయణ నామచోరకునిఁ గోసోద్దీప్తిమై నుచ్చరిం
చి కదా మోక్షము నొందె మానవుఁడు విశ్శేషంబుగా మానవుం
డకలంకోక్తుల రామకృష్ణుల లసద్వ్యాపార కావ్యంబు నో
పికచే విన్నను వ్రాసినన్ జదివినన్ వే చెందఁడే తత్ఫలన్.

* * * *

చతుర్విధకందము.

ధరధరణ సింహశైలసు
శరణా నిరుపమకటాక్ష చక్రీసరసా
కిరిమర్త్యసింహ సదమల
వరదా పురుహూత ముఖ్యవందితచరణా.

Colophon:

గద్యము.

ఉ శ్రీపద్మోద్భవ శంకర ప్రవిల సత్సింహాద్రిరాట్సేవక
శ్రీపాదాన్వయ వేంకటాచల కవి శ్రీమద్వచోగుంభితో
ర్వీపాలానిశపూజితాంధ్రకవితావిద్యాస్ఫురద్రామకృ
ష్ణోపాఖ్యానమునన్ దృతీయ మిది నా నొప్పారు నాశ్వాస మై.

(వి-వి)—

సంపూర్ణము. మూఁడాశ్వాసములు. వ్రాఁత తిన్ననిది. నిర్దుష్టము గానే యున్నది. నూతనము. పాతము లేదు.

రామాయణ భాగవతానుసారము లగు రామకృష్ణకథలు కలయ ద్వ్యర్థి కావ్యముగాఁ గూర్పఁబడినది. రచయిత శ్రీపాద వేంకటాచల కవి. కౌశికగోత్రుఁడు. తండ్రి బుచ్చన తల్లి యచ్చమాంబ. వెలనాటి వారు. ఇతని గురువు జగ్గు-తి వేంకటరామయ్య. ఇతని మేనమామ వారణాసి లక్ష్మీపతి ఆదికావ్యమను రామాయణమును దెలిఁగించుటయే కాక యే తద్గ్రంథవ్యాఖ్యారచనమున నీతనికిఁ దోడు పడెనఁట. ఈ గ్రంథము విజయనగరాధిపతి యగుపూసపాటి విజయరామగజపతి కాలమున రచింపఁబడినదిగాఁ జూపట్టుచున్నది. దీని నికర్త సింహాద్రి వరాహ నృసింహస్వామి కంకిత మొసంగెను. పూర్వాచార స్వప్న వృత్తాంతాదికము నీతఁడును మానినవాఁడు కాఁడు. ఈతని బావమఱఁదియును గలదఁట. ఇంకను నీకవి వంశాదికము మున్నగువిషయము లుదాహృతభాగము వలనఁ దెలియనగు.

(b) రామకృష్ణోపాఖ్యాన వ్యాఖ్యానము

RĀMAKṚṢṆŌPĀKHYĀNA VYĀKHYANAMU.

Fol. 71b-322b.

A commentary on the Prabandha described above by Śrīpāda Vēṅkaṭācalakavi (the author of the text) and his uncle Vāraṇāsi Lakṣmīpati as mentioned under the last sub-section It is written in colloquial language.

Complete.

Beginning :

శా. శ్రీగమ్యాంగు ఋరోముఖార్థతనులం జెల్వొప్పఁగా నిల్వ ని
స్తాగస్స్థాయదమేయ భాసురసముద్యల్లీల శృంగారచే
ష్టారాజద్రసరీతిఁ దన్పిన యఖండానందమూర్తిత్రయో
దారాజాఖ్య మనంగఁ జెల్లు పరతత్త్వంబుం బ్రశంసించెదన్.

క. ఇటు దేవతానమస్కృతి
పటుతరగతి సల్పి సుకవిఫణితిని గుకవి
స్ఫుటగతిఁ జెడుటఁ దెలిపి యం
తటను మదీయేష్టదైవతము నెన్నుతన్.

సీ. కటిబద్ధ విస్రస్తకనకాంబరముఁ దన
సవ్య హస్తంబున సంఘటించి

సింహగిరివాసి యానరసింహమూర్తి
యెదుటఁ బొడకట్టి నను జూచి యిట్టు లనియె.

శా. శ్రీపాదాన్వయ వేంకటాచలకవి శ్రీ మన్మదీయస్ఫుర
ద్వ్యాపారాంచితరాగలబ్ధ సుకవిత్వాత్యంతసద్రామకృ
ష్ణోపాఖ్యానము తేట తెల్లమిగ నీయుర్విం బ్రవర్తిల్ల న
ద్వ్యాపారు ల్దగ మెచ్చఁ జూసి యిటు తద్వ్యాఖ్యానముం జేయఁ [గా.

ఉ. తొల్లి కవీంద్రు లెల్లెడలఁ దోరపురీతిని గూర్చినట్టి కా
వ్యోల్లసదర్థమిద్ధరణి నొప్పగ మూల మొనర్చినట్టి వా
రెల్లను డీకఁ జేయు టరి దిండుల కన్యుల నెన్న నేల సం
తల్లలితుండు ధీరుఁ డగుమాతులుఁ డుండఁగ నీకుఁ దోడుగన్.

గీ. వారణాసి కులజుఁడు దుర్వారసరస
సాహితీపూర్ణుఁ డిల రామచరితఁ దెనుఁగు
బాసఁ గబ్బముఁ గూర్చిన ప్రౌఢసుకవి
లలిత లక్ష్మీపతి సమాఖ్య లక్షణుండు.

ఉ. సేయుము టీక యీ సుమతి చేర్పున నాకిటువొంచె దీన లో
కాయతకీర్తి గల్గి యలరారుచు నుండఁగ మామకీనచ
ర్యాయుత సత్కథావళుల నర్మిలిఁ గూర్చిన యీ నిబంధనం
బీయెడ మాకు సత్కృతిగ నిమ్ము మెలర్చెద వస్నిభంగులన్.

గీ. మున్నె మావంక చిత్తసమ్మోదగరిమ
ప్రబలఁగను మాకు మూలము రహిఁ దలిర్ప
కృతి యొసఁగి తనిబంధనం బిడిన మిగుల
శరధిరాతిర సంసర్గ సరణి గాదె.

ఉ. అని మదిలోన నాన్నృహరి యాడినరీతిఁ దలంచి యీ నిబం
ధన మిఁక సింహశైల సదనస్థితుఁ డైనవరాహమర్త్య సిం
హున కిడఁ బూనియున్నయెడ సూరిశిఖామణి నాదుమాతులుం
డును జనుదేర నాఘనునితో నిది తెల్పిన హర్షితాత్ముఁడై.

ఆ. కొన్నిదినముల కిటీకఁ గూర్త మదియు
సింహగిరి వాసి కిడుము నీచిత్తసరణి
నంకిత మటంచు సమర్పినట్టి టీక
ధీరు లరసిరి తెల్పెద వారి తెఱఁగు.

సీ. సరసశాస్త్ర విశేషసార విద్భిపర
వస్తురంగాచార్య వైష్ణవమణి
వైయాకరణశిరోవర రత్నసంజ్ఞ భా
గవతుల హరిశాస్త్రి ఘనుఁడు సుమతి
రమణీయ సంస్కృతాంధ్ర కవివర్యేందు ర్తి
వేంకటరామసద్విబుధుఁ డుదయ
సరససాహిత్యనిస్తంద్రపోశనపెద్ది
వేంకయ పండితోర్విసురాగ్ర
గణ్యుఁడును మఱి ముఖ్యసత్కవులుకొంద
ఱరసి నిర్దోష మని పరిక యప్పు డుభయ
కవి మనోరంజని యని యాఖ్య యిడి నట్టి
టీక యిది యన నొప్పారు లోకమునను.

శా. లక్ష్మీభ్యంచిత జిహ్వాగ్రహ సదాలాస్యన్మహా భారతీ
లక్ష్మీకుండును కామయాఖ్యసుధికిఁ లక్ష్యంబుకుఁ బుత్త్రిఁడౌ
లక్ష్మీపత్యభిరామ సూరికృప లీలం జేసి తర్పింతు సిం
హాద్రిశ్రాగ్ర్యనివాసి యా కిరినృసింహస్వామి కత్యంతముఁ.

క. భాసుర సింహధరాధర
వాసునకును శాతకుంభవర్ణ రుచిశుంభ
ద్వాసునకు సతతరక్షిత
దాసునకు రమావిలసితదరహాసునకుఁ.

వ. సభక్తికంబుగా నే సమర్పించిన శ్రీరామకృష్ణోపాఖ్యానంబు నకు సకలసుకవిజనానందంబుగా మదీయమాతులుండును వారణాసి సద్వంశజుం డగు లక్ష్మీపతిసుకవిసహాయంబున రచియించిన యుభయ కవిమనోరంజని యను నిబంధనంబునకుఁ గ్రమం బెట్టిదనిన.

క. ధరణి మధుర నాగరమా
వరవైభవపురి యధోభువనదివియదవనీ
పురమణి నవకాంచనఘృణి
యరయఁగ సుమహితయయోధ్య యనఁ దగి వెలయున్.

టీక. (రా) మధుర యిష్టమైనమువంటి, నాగ యేనుగుల యొక్క రమా సంపదయొక్క వరవైభవము గల, మధుర శబ్దము వైభవ విశేషణము. యద్వా, నాగర నగర సంబంధమైన మా లక్ష్మియొక్క వరవైభవముగలది. "స్వాదు ప్రియాతు మధుర విన్యమరః". అధోభువనదివియదవనీపురమణి పాతాళస్వర్గ మర్త్యపురములకెల్ల శ్రేష్ఠమైనది. నవకాంచన ఘృణి నూతన సువర్ణకాంతులు గలది. సుమహిత యగు, పురి, యయోధ్య యనునామమున, ధరణియందు తగి వెలయును.

యా. "యోద్ధుమశక్యా అయోధ్యా" ధరణియందు వెలయును ప్రకాశించును. కడమసమము. మధురశబ్దమునందలి ద్వితీయచతుర్థ వర్ణ సందేహముకు కావ్యదర్పణము చేసిన మహాకవి ప్రయోగము సంస్కృత రాఘవయాదవపాండవీయే "జయత్యుదారా మధురాజైత్ర పౌరవరాజికా సాకేతనామోదిత శ్రీర్హస్తినామాస్పదంపురీ".

End:

చ. విదిత మహాశరా శరధివిహ్వలమానవిశాలకాండ కాం
డదసమమూర్తి మూర్తిగుణదారిత శాంకరధన్వ ధన్వభూ
పదపరితోవికీర్ణపరిప-థివధూకుచహారహారశుం
భదతిసువర్ణ్యమానమహిమప్రకృతిప్రణుతాత్మనామకా.

క. గీర్వాణపాగ్నిపితృరా
ట్పూర్వామరవరుణగగనభూత్తరకకుభీ
ట్పూర్వజ్ఞాంబుజభవముఖ
సర్వామరపూజితాత్తచరణసరసిజా.

పంచచామరము—

కరీడ్ఘ దివ్యగార ఘోరకర్బురాతురాతురాసే
శ్వరాద్యనేకకర్బురోర్విజాప్రచండమారుతా

THE KUPPUSWAMI SASTRI
RESEARCH INSTITUTE,
84, R.H. ROAD, MADRAS-4.

వరాహ మర్త్య సింహరూపవర్ణ్యమానదేవరాట్
కరీంద్ర పూజితాత్మ పాదకంజ మానిరంజనా.

Colophon:

గద్య. ఇది శ్రీమదశేషమనీషా విశేష మనీషి హృదయంగమ గోపికా భుజంగమ మహాప్రసాద సంలబ్ధ చిత్రసరసకవితావ్యాతి పాత్ర కౌశిక గోత్ర పవిత్ర శ్రీపాద లక్ష్మీపతి సూరిపౌత్ర బుచ్చనార్య సత్పుత్ర, వేంకటాచల కవిమిత్ర ప్రణీతంబైన రామకృష్ణోపాఖ్యానంబను శ్లేష మహాప్రబంధంబునకు వారణాసి సద్వంశజుం డగు లక్ష్మీపతి సుకవి సహాయంబుగాఁ దద్వేంకటాచలకవి విరచితం బైన యుభయకవిమనోరంజని యను నీ ప్రబంధంబునందుఁ(?)దృతీయాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము.

పూర్వోదాహృత రామకృష్ణోపాఖ్యానమునకు నుభయకవి మనోరంజనియను టీక. శ్రీపాదవేంకటాచలకవియు, వారణాశి లక్ష్మీపతియుఁ గలసి రచియించిరి వాడుకభాషను వ్రాయ బడినది. విశేషములకుదాహృత భాగముం గనునది.

R. No. 309.

Paper. 11 × 9⅝ inches. Foll. 63. Lines, 20 on a page Mode of writing, good but fairly correct Good.

Transcribed in 1917-1918 from the manuscript of M.R.Ry Boddapāti Vēṅkatēśvara Rao Gāru of Rāmanapudi, Kistna district

కపిలగోసంవాదము.

KAPILAGŌSAṀVĀDAMU

This Prabandha deals with the principles of the Vēdānta as taught by Kapila to Sōmaraśmi who was in the form of a cow. The author is Koṇḍubhaṭṭu, son of Akkamāmba and Nṛsiṁhabhaṭṭāraka of Hārita-gōtra and disciple of Gōvindaguru. The work is dedicated to God Nṛsiṁha worshipped at Ahōbala.

Incomplete: contains the first three Āsvāsas.

Beginning:

శా. శ్రీమాద్యత్కుచకుంభసంభరితకాశ్మీరార్ద్ర(?)రేఖాసము
ద్దామశ్రీ విలసిల్లువక్షమున భక్తత్రాణ (త) మాత్మావన

ప్రేమంబై కనురాగసంపదను బ్రేరేపించి నందక (?) మో
దామోదస్థితిఁ జూరఁ గన్నడు నృసింహస్వామిఁ గీర్తించెదన్.

* * * *

వ. అని యిష్టదేవతాభివందనంబును . . . .
బ్రహ్మవిద్యం దెలుంగున విస్తరింపఁ (జేయం) దలంచి దీనికిఁ . . .
కపిలగోసంవాదం బనుపురాతనేతిహాసంబు నిదానంబు గావున జగద్విఖ్యా
తంబుగాఁ దాని రచియింప నారంభించి యేతత్ప్రబంధకన్యకామణికి నాథుం
డు . మదిష్టదేవుండును నహోబలనివాసుండును నగునృసింహ
దేవుండే యగు నని . . . . భావించి యిట్లని వితర్కించితి.

గీ. నీరధిఁ దరంగ లుదయమై నింగి కెగయు
నీరకణములు జనియించి నీటఁ గలయు
భాతిఁ దానైననే నూహఁ బల్కుపల్కు
లతని లోఁగూర్చి విమలుండ నగుచు నగుచు

వ. నిశ్చయించి యేతత్ప్రబంధంబునకు మూలాధారం బగు మదీ
యవంశావతారంబు వర్ణించెద.

క. హారితస నీంద్రుఁ డల
హరిపాదసరోజభక్తుఁ డనవరతతపః
పరిపూరితమనసక్తుం (?)
(?) డరివర్ణవిభక్తుఁ డనఁగ నలరు ధరిత్రిన్.

క. ఆ మునీంద్రుకులంబున
శ్రీమత్కోమరోశివంశశేఖరుఁ డగుచున్
ామావజ్ఝలుఁ డనఁగ సు
ధీమాన్యుం డుదయమయ్యెఁ దేజం బెసఁగన్.

శా. రామావజ్ఝలుఁ డాత్మసత్యవచనారంభప్రచారంబునన్
రామాధీశ్వరుఁడే యనంగఁ దనపేరన్ వంశ ముప్పొంగ ను
ద్దామప్రేమఁ జెలంగ వ్యాసముని ప్రత్యక్షంబునై సస్వర
(?) స్తోమంబీయనొసంగె సర్వజనసంస్తూయప్రభావంబునన్.

క. ఆ రామావజ్ఝలు సతి
శ్రీరంజిలులక్ష్మమాంబ సిరియే యనఁగా

భూరిగుణంబుల మెప్పి
ధారుణిలోనఁ బతివ్రతామణి యగుచున్.

క. ఆదంపతులకుఁ బుత్రుఁడు
శ్రీదయితసమాను డగుచుఁ జెలఁగెన్ సుగుణా
పాదియును వేంకటార్యుం
డాదరమణి (మన) సిద్దమాంబ యంగన గాఁగన్.

గీ. ఆవధూవరులకు సుతు లవని బెద్ద
కొండుభట్లయ్యయును జిన్నకొండుభట్లు
బాలకొండయ్యయును సుగుణాలవాలు
లగుచు మువ్వురు నుదయంబు నంది రందు.

ఉ. అనఘుఁడు బాలకొండసుగుణాకరుఁ డాగ్యనుతప్రచారుడై
వినయము సత్యమున్ ధృతియు విశ్రుతకీర్తియు నుల్లసిల్లఁగాఁ
దనరె ధరిత్రిఁ దత్సతి యుదారమతిన్ విలసిల్లె. దేజ మిం
పొనరఁగ నెల్లమాంబ భువనోన్నతసత్యగుణావలంబ యై.

గీ. వారలకు బుచ్చనార్యుఁ డవార్యధర్ముఁ
డైన పెదయెల్లవిభుఁ డంచితాభుఁడైన
చిన్నయెల్లయాఖ్యుండును జిన్నఘనుఁడు
వేంకటాఖ్యుండు గలిగిరి విబుధవరులు.

క. వారలలోపల సుగుణో
దారుఁడు చినయెల్లఘనుఁడు ధారుణిలోనన్
జేరంది సకలకార్యవి
శారదుఁడై సభల యందు జనవరు లెన్నన్.

క. చినయెల్ల విభునిభామిని
యనఘామలగుణకదంబ యగు యల్లాంబన్
వినుతింప ధర్మమార్గం
బనయముఁ దనయందె నిగడ గలరె ధరిత్రిన్.

సీ. ఆవధూవరులకు నన్నపూర్ణ్యుఁ డగుకొండ
భట్లయ్య సుగుణుండు పావయార్యు

దధికధర్మాచారుఁ డగుముసలవిభుండు
రమణీయభావుఁ డౌరమణఘనుఁడు
వివిధేతిహాసకోవిదుఁడు బాలవరుండు
సిరులఁ జెన్నొందు చెన్నవిభుఁడు
నిరతధర్మోద్ధారనిధి నరసాఖ్యుండు
కరిగిరి సురగిరికల్పు లగుచు
వీరిలోపల నాత్మవిచారపరుఁడు
సత్యవాక్యుండు బుధకోటిసన్నుతుండు
సరసకావ్యకవిత్వవిశారదుండు
నరసయాఖ్యుండు దనరు విస్ఫురణ మెఱయ.

• • • •

క. ఆసుగుణాంభోనిధిసతి
భాసురమతి యకరమాంబ పతిభక్తి మెయిన్
భాసిల్లె సద్గుణస్థితి
శ్రీసతికిన్ సాటి యగుచు సిరు లలరారన్.

ఉ. వారలకున్ నృసింహపదవారిజభక్తుఁడు కొండయాఖ్యుఁడున్
భూరిగుణుండు కృష్ణయయు భోగసురేశుఁడు సుబ్బయార్యుఁ డెం
తేరసికాత్ముఁ డైముసల యేంద్రుఁడుఁ బుట్టితి మేమునల్వు రిం
పారఁగ నేను నగ్రజుఁడ నంచితశాంతగుణప్రచారుఁడన్.

సీ. గోవిందగురువర్యపావనాంఘ్రిసరోజ
భక్తుండ ముక్తుండఁ బటుగ్యాక్తి
సరసకావ్యకవిత్వచాతుర్యకల్పనా
కలితుండ లలితుండ ఘనులలోన
సకలాత్మవిద్యావిచారానుసంధాన
సహితుండ హితుండ సభలయందు
నిఖిలార్యసమ్మతనీతినిర్మలలస
ద్వచనుండ రచనుండ వైద్యవిద్య
సత్యవాక్యాభిలాషుండ సర్వసుజన
సహాకృతాశేషసజ్జనసముదయుండ

వినయధుర్యుండ జనలోకవిశ్రుతుండఁ
గొండయాఖ్యుండ హారితసగోత్రజుండ.

క. నే నీకావ్యము సేయం
బూనితి నానందలీల పొసఁగఁగ మదిలో
శ్రీనారసింహదేవుని
మానక సన్నుతులు సేతు మత్కృతిపతిగాన్.

క. ధాతృసుఖనిఖిలసుఖభు
గ్వ్రాత మణీమకుటఘృణివిరాజితపదకం
జాతునకు నహోబలవి
ఖ్యాతనృసింహునకు నిత్యకల్యాణునకున్.

వ. నిత్యపరంపర మంగళాభివృద్ధిగా నాసమర్పింపంబూనిన యాత్మ
విద్యాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

* * * *

శా. శ్రీకాంతామణికింప్రియుండును దయాసింధుండు గోవిందుఁ డే
లోకానం గపిలావతారమున ముల్లోకార్చితుం డై సుధ
లోకేశుం డన సంచరించు నెడ నాలోకించెఁ దానొక్కగో
లోకగ్రామణి నుత్తమాకృతిని భూలోకోపకారిన్ వెసన్.

వ. కని యాగోవుం డాయంజని పరమహంసశ్రేష్ఠుండైన కపిలుం
డిట్లనియె.

* * * *

మ. అని యిట్లుంగిని బలుకుపలుకులను వేదాచారపారీణుఁడున్
వనవాసుం డగుసోమశర్మ కెలనన్ వర్తించువాఁ డై వినెన్
విని వేదంబులయుం దనాదరణ భావించె న్నిదేమంచు నీ
తనిఁ జర్చిం చెద నంచు గోముఖమునం దాఁజొచ్చె సూక్ష్మాకృతిన్.

* * * *

End:

క. ఈవిధమున మునివర్యుం
డావిప్రునితోడఁ బల్కె నని ధర్మజుతో
దేవనదీసూనుఁడు వినఁ
గా వింటి న్ననుచు మునులఁ గథకుఁడు తెలియన్.

క. వినిపించిన నమ్మనులు
విని సంతోషంబు నొంది విప్రుతభక్తిఁ
గొనియాడి వెండిసూతుని
గనుగొని సంప్రీతి నవలికథ వేఁడుటయు।

తురగగతి వృత్తము.—

ప్రకటదితిసుతజలధరగళదురుగక్తసిక్తనఖాంకురా
నికటమునిజనజననవరిహార నిర్వికల్పనిరామయా
సుకటివలయితసుకరమణిగణ శోభితాంచితమేఖలా
సకలసురవరమకుటవిరచిత చారుపాదుకపీఠికా.

Colophon:

గద్యము. ఇది శ్రీ నరసింహవరప్రసాదలబ్ధకవితావిచిత్ర హారితస గోత్రపవిత్ర నరసింహభట్టారక ప్రియతనూభవగోవిందగురుశిష్యబుధజన విధేయ కొండుభట్టునామధేయప్రణీతం బైనకపిలగోసంవాదం బను నధ్యాత్మప్రతిపాదకమహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

(వి-వి.)—

అసమగ్రము. మూఁడాశ్వాసములు మాత్ర మున్నవి. వ్రాఁత యొకతీరునఁ దప్పు లంతగా లేక యున్నది. గ్రంథపాతము లేదు. నూతనము. ఈ ప్రబంధమునఁ గపిలునకును, గోదేహముఁ బ్రవేశించిన సోమరశ్మి యను నొకబ్రాహ్మణునకును జరిగినయధ్యాత్మవాదము వర్ణింపఁ బడినది. నృసింహభట్టారకాత్మజుం డగుకొండుభట్టు దీనిని రచియించెను. ఇతఁడు హారితసగోత్రుఁడు. రామావఝ్ఝలఁ వంశమువాఁడు. గోవిందగురుశిష్యుఁడు. తల్లి యక్కమాంబ. ఈ గ్రంథము నీతఁడు మోబాలనృసింహస్వామికంకితము చేసెను.

R. No. 310.

Paper, 10⅜ × 9¾ inches. Foll. 183. Lines, 20 in a page. Mode of writing, not bad and not correct. Good.

Transcribed in 1916-17 from the MS. obtained through the Sub-magistrate of Kovvur, Kistna district.

విష్ణుపురాణము (వచనము).

VIṢṆUPURĀṆAMU (PROSE).

A prose rendering of the Sanskrit Viṣṇupurāṇa, by Tupākula Anantabhūpāla, son of Bhāgamāmba and Candragiri Kṛṣṇabhūpāla (a chieftain). The division into Aṁśas and Adhyāyas found in the original is retained in the translation.

Contains the first 3 Aṁśas only.

Beginning:

క. శ్రీతరుణీపాణిగ్రహ
కౌతూహలకేళిమథితకలశాంబునిధీ
శీతాంశువదన సజ్జన
చేతస్సంచారలోల శ్రీగోపాలా.

అవధరింపుము శ్రీమత్కల్యాణగుణసాంద్రుండు . . . . దొకనాఁడు ప్రాతఃకాలకర్తవ్యంబు లైన నిత్యసత్కర్మంబు లాచరించి సుఖాసీనుం డైయున్నయెడఁ దదీయప్రియశిష్యుం డైనమునీంద్రుం డమ్మహర్షికిఁ బ్రణామంబు (అభివాదనంబునుం) గావించి యిట్లని ప్రశ్నంబు గావించె.

గురువరేణ్యా! మీవలన సకలవేదంబులును వేదాంగంబులును సమస్త ధర్మశాస్త్రంబులును యథాక్రమంబుగా నధికరించితి. పరాశరసంయమీంద్రా! నీయనుగ్రహంబున జేసి మైత్రేయుం డితరుల నపేక్షింప (క) సకలశాస్త్రంబు లధికరించి ప్రాజ్ఞుం డయ్యె నని తత్త్వజ్ఞు లైనయార్యులు మిక్కుటంబుగాఁ బ్రశంసింపఁ బొగడ్త కెక్కితి . . . .

End:

వ్యర్థంబుగా జటాభారంబుఁ దాల్చియేనియు ముండితశిరస్కులేనియు నగుచు శౌచాచారంబులు మాని దేవతాదిసంతర్పణంబులు లేక భుజింపుచుఁ బితృపిండంబులకుఁ దోయప్రధానంబు లగు సత్కర్మంబులవలన సర్వేశ్వరుని నారాధించియే సకలశుభంబులు నొందవలయు నని యెఱుంగుము. ౧౮ వ యధ్యాయము.

Colophon:

గద్యము. ఇది శ్రీనందనందన వదనారవింద మత్తమధుకరాయమానచిత్త చతుర్విధకవితాసామ్రాజ్యభోజ చంద్రగిరి కృష్ణభూపాలక తనూజభాగమాంబాగర్భశుక్తిముక్తాఫల తుపాకుల యనంతభూపాలక ప్రణీతంబైన శ్రీవిష్ణుపురాణంబునఁ దృతీయాంశము.

(వి-వి.)--

మూఁడంశములుమాత్రము గలవు. వ్రాఁత యంతఛిన్నమైనదియు నిర్దుష్టమైనదియుఁ గాదు. గ్రంథపాతము లక్కడక్కడఁ గాన్పించుచున్నవి. క్రొత్తది.

ఇది సంస్కృతవిష్ణుపురాణమునకుఁ దెనుఁగు. దీనినిఁ దుపాకుల యనంతభూపాలుఁడాంధ్రీకరించెను. ఈతఁడు చంద్రగిరి కృష్ణభూపాలునిపుత్రుఁడు. ఇతనితల్లి భాగమాంబ. మూలమువలెనే యంశములుగను నధ్యాయములుగను విభాగింపఁబడియున్నది. ఇందీతనిగుఱించి తెలుపఁదగువిషయ ముదాహృతగద్యమునందలి దానికన్న వేరేమియు లేదు.

R. No. 311.

Paper. 10¼ × 8¼ inches. Foll. 18. Lines, 28 in a page. Mode of writing, not good and not correct Good.

Purchased in 1916-17 from M.R.Ry. P. Ādinārayaṇa Śāstrigaru of Madras.

JNĀNĀÑJANĒYAMU.

A Prabandha dealing with the Vēdānta philosophy. The author is Cējarla Rāmaya, son of Lakṣmāmba and Veṅkaṭrāmayya of Āṛuvēla sect of the Telugu Brahmins. The composition is erroneous and often ungrammatical.

Complete in 3 Āśvāsas.

Beginning:

చ. శ్రీమదఖండతేజ మగుచిన్మయమూర్తికి శేషశాయికిన్
గోమలనీలవర్ణునకుఁ గూరిమి సద్గురురాజచంద్రుకున్
నామది నేసవహ్నులను సుస్థితివెల్గెడిసా (?) రేణికిన్
నామదిలోన మ్రొక్కి కృతినాథునిఁగాఁ గయికొందు వేడ్కలన్.

* * *

వ. అనియు నిష్టదేవతాప్రార్థనంబును . . . . . .
గుండ్లపల్లివీరబ్రహ్మేంద్రకృపాప్రసాదితభావామృతపానంబునం జేసి .
. . . ఈకృతి రచియింపం బూని కించిత్కాలంబు మద్వంశం బభివర్ణించెద.

సీ. శ్రీకరంబైనట్టిచేజెర్లవంశజుఁ
డగునాఱువేలకులాబ్ధివిధుఁడు
హరితసగోత్రుఁ డాపస్తంబసూత్రుండు
కరుణాన్వితుఁడు కార్యఖడ్గవేది
యగుకొండనామాఖ్యుఁ డైనయామంత్రికి
సుతుపాపరాజనసుజనప్రో
డతనికి నందనుం డన నొప్పుచుండును
విష్ణుసేవాభక్తి వెలయుచుండు
మంత్రివరులకునెల్లను మేటి యగుచు
సకలకార్యంబులెల్లను సమతఁ జేయు
నుపమశాలియు పరఉపకారి యనియు
వెలయు వేంకటరామన్న యంద్రు బుధులు.

క. శ్రీవిష్ణువువక్షంబున
భావింపఁగ లక్ష్మియున్నపగిదిని దనకున్
శ్రీవెలయఁ బత్నిగాఁగను
నావేంకటలక్ష్మమ్మ యన నుతికెక్కెన్.

క. ఆదంపతులకుఁ బుట్టి
మేదినిలాపుత్రు లనఁగ మెఱయనలువురం
మోదగవారిలో నను (?)
శ్రీదయితునికరుణచేఁ గనిష్ఠుఁడ నేనున్.

క. శ్రీరామచంద్రకరుణా
కోరిన వేదాంతశాస్త్రగురుబోధితుఁడన్
శ్రీరామయోగచరితుఁడ
ధారుణి నేరామనామధరుఁడన్ వరుఁడన్.

క. గురుసేవావ్రతచర్యుఁడ
గురువాక్యాధిషితుఁడను గురిగలవాఁడన్
గురు . . కవివరుడను
గురుతరవేదాంతరంహావాసితుఁడన్.

క. యతిగణప్రాసంబులు నే
మతి నెఱుఁగను సుజనులార మతిసద్గురుని

గతి యనినమ్మినవారికి
యతిగణప్రాసంబు లెల్ల నెందుకుఁ దెలియన్.

* * * *

వ. ఇట్టిగ్రంథంబునకుఁ బ్రారంభం బెట్టిదనిన నైమిశారణ్యంబున శ్రీవిష్ణుక్షేత్రంబున నపవర్గకాంక్షితు లైనశౌనకాదిమహామునులును సూతునిచే సకలపురాణేతిహాసంబులు విని వేదాంతసారం బైనయోగశాస్త్రంబు వినఁ గోరి యతని కిట్లనిరి.

క. శ్రీరాజయోగమహిమల
ధారుణిలో జనులు మోక్షగతి గనిరనియన్
న్నారయఁ జెప్పఁగ విందుము
యేరీతినిసలుపవలయు నీయోగంబున్.

End:

వ. అనిరాజయోగసారం బైనవ్యాఖ్యానంబు సూతుండు సంక్షేపరూపంబుగాఁ జెప్పినశౌనకాదిమహామునులు విని సంతోషస్వాంతు లై పరమానందసముద్రంబునం దేలి అఖిలభూతకర్త యైనయీశ్వరుని గురించి . . . రింపుచు సూతుం గొనియాడి సుఖం బుండిరి ట్లు.

క. పరమాత్మ విశ్వరూపా
కరివరద ముకుంద యోగకల్పకభూజా
పరమాణురూపకారణ
గురుబ్రహ్మేంద్రమహాత్మ కోవిదవినుతా.

Colophon:

గద్యము. ఇది శ్రీరామబ్రహ్మేంద్రకరుణాప్రసాదలబ్ధ సరసకవిత్వగచనానిపుణహారితసగోత్ర చేజర్లవంశపయః పారావారపూర్ణిమాకువలయమిత్రాది వెంకట్రామయ్యా సుపుత్ర వెంకటలక్షుమాంబాగర్భశుక్తిముక్తాఫల సకలయోగిజనవిధేయ రామయ నామధేయప్రణీతంబైన జ్ఞానాంజనేయం బను యోగశాస్త్రంబునందు సర్వంబును తృతీయాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యంతబాగుఁగా లేదు. విర్దుష్టము కాదు. గ్రంథపాతము లేదు.

ఈ మూఁడాశ్వాసముల గ్రంథమున వేదాంతవిచారము చేయఁబడినది. చేజర్లరామయ చెప్పినాఁడు. ఇతఁడారువేలనియోగి. దీని నితఁ డధ్యాత్మపరబ్రహ్మమునకంకిత మొనరించెను. కవిత్వము లక్షణవిరుద్ధమై యపశబ్దభూయిష్ఠమైయున్నయది.

R. No. 312.

Paper. 10¾ × 9½ inches. Foll, 20. Lines, 7 in a page. Mode of writing, good but containing mistakes. Good.

Transcribed in 1916–17 from the MS. of M.R.Ry. Cintalapāṭi Vēṅkaṭaśāstrulugāru of Chintapalli, Gudivada taluk.

నాగరఖండము.

NĀGARAKHAṆḌAMU.

This is the same work as the one described under R. No. 294 *ante.*

The name of the scribe and the date of transcription of the MS. from which this was copied are given in the Telugu extract below as found at the end of the MS.

Complete in 5 Āśvāsas.

End:

మ. హనుమత్తేరు తనచక్రశూల నవలోహాభీతిపు(హా)స్తాకసూ
త్ర గవీనాననపంచక త్రిణయనోద్యన్మానదండంబులన్
ఘనబాహాదశకంబు శుద్ధకనకాంగంబున్ లసన్నేత్రవా
హన మొప్పంగను విశ్వకర్మ చనియెన్ హర్షాంతరంగంబుతోన్

* * * *

సీ. మును వసిష్ఠాదిమునులు స న్మోహమునను
దమతమనివాసములకు నంతయును జనిరి
శాశ్వతైశ్వర్యధుర్యుండు శంకరుండు
నద్రిసుత తాను జెన్నొందె హర్షమునను.

* * *

ఉత్సాహ —

ప్రాజ్ఞలోకకల్పభూజ భాగ్యరాజరాజ వి
శ్వజ్ఞగోత్రసత్పవిత్ర వైభవాదిగోత్ర భా
వజ్ఞమంత్రివర్గనిత్య వర్ణనీయసద్గుణా
శేజ్ఞరాజ్యపూజ్యకుండ ధిన్నయోగ్య శేఖరా.

Colophon:

గద్యము. ఇది శ్రీమద్దుర్గాదక్షిణామూర్తివరప్రసాదఫలితసారస్వత ధురారాజకవివరాయ్యంకి బాలసరస్వతీనామధేయప్రణీతంబైన శ్రీ స్కాందం బనుమహాపురాణంబునందు సనత్కుమారసంహితయను నాగరఖండంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

ఈ గ్రంథపుమాతృక కడపట " అక్షయనామ సంవత్సర పుష్య బ ౧౧ లు గురువారం కొమరవోలు రామలింగం విశ్వకర్మకు కొమరవోలు సుబ్బరాజు ఈ నాగరఖండము . . . . సంపూర్ణముగా వ్రాసి యివ్వడమయినది " అనియున్నట్టు లీగ్రంథాంతమున వ్రాయఁబడి యున్నది.

(వి-వి.)—

సమగ్రము. అయిదాశ్వాసములు వ్రాలందముగా నున్నవి. తప్పులున్నవి. పాఠము లేదు.

ఇది ట్రై. క్యా. ఆర్. నెం 294 రున వర్ణింపఁబడిన గ్రంథమే.

R. No. 313.

Paper. 11 × 9¾ inches. Foll. 41. Lines, 20 in a page. Mode of writing, fair and incorrect. Good.

Transcribed in 1916–17 from a manuscript of M.R.Ry Kañcarla Kuṭumba Rao garu of Krisṇāpuram, Kistna District.

అధ్యాత్మరామాయణము.

ADHYĀTMARĀMĀYAṆAMU.

A Telugu rendering, in the form of a Prabandha, of the Sanskrit work of this name (described under No. 2153 of the Des. Catalogue of Sanskrit Manuscripts, Vol. IV Part 1). The author is Kañcarla Śarabhanakavi, son of Narasamāmba and Ayyanāmātya of Ātrēyagōtra. One of the ancestors of this author was a village Karaṇa at Mēḍūru. Another named Rāmana is said to have received for the benefit of the Viṣṇu temple at Śrīkākula certian lands at Mēḍūru from Vīrasiraṅgarāya, who was under the patronage of Vīrapratāpadēvarāya, in Śaka 1361. The grandfather of the author is stated to have composed Kāśīkhaṇḍa in Telugu Dvipada verse. Rājēndrula Annamārādhya of Maudgalyagōtra was the Guru of the family to which the author belongs.

Breaks off in the Ayōdhyākāṇḍa.

Beginning:

ఉ. శ్రీకరు లబ్జధారణులు సింధుసముద్భవభూషితుల్ దయా
లోకను లార్యభక్తజనలోలులు నాదిమదంపతుల్ సురా
నీకమునీంద్రవందితులు నిత్యవిభూతు లుమామహేశ్వరుల్
మా కొనగూర్తురెగాత మసమానకవిత్వపటుత్వసంపదల్.

* * * *

సీ. కాళిదాసుని . . . .

. . . నన్నయభట్టునుసన్నుతించి
సొంపుగాఁ దిక్కనసోమయాజిని వేఁడి
భాస్కరు కవివరు భక్తిఁ గొల్చి
నవకవీంద్రుల శ్రీనాథకవిని బోత
రాజుఁ బింగళిసూరపరాజు నల్ల
సానిపెద్దనఁ దిమ్మన సరసరామ
లింగకవి రామభద్రుల లీలఁ దలఁతు.

* * * *

క. భవబంధముక్తికొఱకై
కవనము రచియింపఁ బూని కనుమూసినచో
నవకంజనేత్రుఁ డొకరుఁడు
చెవిలో నా కిట్లుపలికెఁ జిత్తం బలరన్.

"అధ్యాత్మరామాయణ మాంధ్రభాషయా
కురు ప్రకాశం భవబంధముక్తయే."

వ. అనంతరంబున మేలుకొంచి స్వప్నప్రకారంబు విచారించి శ్రీ
రామప్రసాదంబునఁ గావ్యసాకల్యం బగునని నిశ్చయించి యొకశుభ
ముహూర్తంబున మామకవంశావతారం బభివర్ణించెద.

* * * *

సీ. శోభితాపస్తంబసూత్రుఁ డాత్రేయస
గోత్రుఁడు కంచెల్లకులపవిత్రుఁ

దలరుమేడూరి సీమలమూలమున కెల్ల
స్థలకరణం బైనధన్యచరితుఁ
డిల సప్తసంతానములు నిల్పి ప్రఖ్యాతిఁ
గైకొని రాజిల్లె ఘనులు మెచ్చ
నిత్యాన్నదాననిర్ణిద్రవైభవసంప
దలు పెంపువాటింపఁ దనరుచట్టి

దానకర్ణుండు సత్యవ్రతానువర్తి
విబుధసంస్తూయమానార్హవితతకీర్తి
సరసవిశ్రుతమారన(రామన)శంభుమూర్తి
సరవి ముఖ్యుండు ధార్మికచక్రవర్తి.

క. గరిమతో నాతనిపుత్రులు
శరభన నాగన్న నాగసచివుం డనఁగా
ధరఁ బ్రఖ్యాతి వహించిరి
వరువడి మూర్తిత్రయంబు భాసిలుమాడ్కిన్.

గీ. వారుమువ్వురిలోపల వరగుణుండు
బుధనిదానుండు సద్బంధుపోషకుండు
మానితైశ్వర్యధుర్యుండు మహితయశుఁడు
మంత్రిమాత్రుండె శరభనామాత్యవరుఁడు.

క. అతనికులాంగన పాపమ
పతిభక్తి నరుంధ తనఁగ బ్రణుతివహించెన్
సతతాన్నదాననిపుణత
బ్రతియగుఁ దా నన్నపూర్ణ భావింపంగన్.

చ శరభనమంత్రిపాపమకు సత్సుతు లిర్వురు గల్గి రెంతయున్
వరగుణవంతు లుత్తములు భాగ్యధురంధరులార్యసన్నుతుల్
స్మరనిభసుందరుల్ ఘనులు మల్లన సింగన నాఁగ ధాత్రిలో
నిరతయశోవివర్ధనులు నీరదకర్ణవితీర్ణు లారయన్.

గీ. మానినీమణి గురువమ్మ మల్లమంత్రి
భార్యయైపతిభక్తినిపార్వతనఁగ
గౌరవంబున భూదేవికరణినొప్పి
శ్రీవి భాగ్యంబులను శచీదేవి యనఁగ.

క. సింగనమంత్రికులాంగన
రంగలరఁగ లచ్చమాంబ రహిఁ నుతికెక్కెన్
శృంగారకళాసేవిత
యంగజుతల్లనఁగ సిరుఁయందు నటించెన్.

వ. అరయఁగ మల్లమంత్రి గురువాంబికయందుఁ గుమారుఁ గాంచెఁ
. . . . . . నయ్యనమంత్రికుంజరున్.

* * * *

సీ. కృష్ణాపురంబునఁ గీర్తి నా(?)నందింప
మేడూరుపురమునఁ బ్రమదమలరఁ
నాగేశ్వరుని సురనాథు షూరఖండేశు
స్థిరబుద్ధితోడఁ బ్రతిష్ఠ చేసి
వనములు బావులు ఘనముగా వేయించె
మధురాపురముత్రోవ మనుజకోటి
కృష్ణవేణికిఁ జనఁ గృపనూఁది(రా)వులు
ప్రేమ నిల్పెను భక్తి వృద్ధిఁబొందఁ
గలితరచనలు కులెక్కుడుపలుకు లమర
శబ్దనాటకాలంకారసరణు లొప్పఁ
జెలువు మెఱయఁ గాశీఖండ మెలమి ద్విపదఁ
జేసెఁ గంచర్లయయ్యన శ్రీలు ప్రబల.

గీ. ఖ్యాతి నీరంకిలో రెండునూతు లొనరు
గరిమ నేయించె నన్నసత్త్రువు లునిచె
సరవి వడుగులు పెండ్లిండ్లు చాలఁ జేసె
కంచరల యయ్యనామాత్యకవివరుండు.

* * * *

గీ. అయ్యనామాత్యుఁ డుద్వాహ మయ్యెఁ దిరుమ(,)
లాంబ సద్గుణచారిణి యక్కమాంబ
యనఁగ నిద్దరిలోఁ జాల నతిశయిల్లె
నమితసద్గుణనికురుంబ యక్కమాంబ.

క. భారద్వాజసగోత్రుం
డారూఢిగమాగులూరియన్వయపాత్రుం
డారయ బాపనసచివుఁడు
? ధారుణి వర్ధిల్లె సుజనసంఘము మెచ్చన్.

క. బాపనమంత్రికుటుంబిని
యోపికతో లచ్చమాంబ యున్నతి గనియెన్
ప్రాపుగ బంధులు మెచ్చఁగ
సోపాయతభోగభాగ్యశుభములు మెఱయన్.

క. ఆతనిపుత్త్రుఁడు శరభన
భూతలమునఁ గీర్తిఁగాంచెఁ బుణ్యాత్మకుఁడై
ప్రీతిగఁ జిన్నమ తనకున్
ఖ్యాతిగ నిల్లాలు గాఁగ భాసురగుణుఁడై

క. శరభనతమ్ముఁడు శ్రీగిరి
యుగుతరమగు ప్రవణ మెఱయ నొప్పె ధరిత్రిన్
వరగుణవతి నాగమ తన
కిరువుగఁ గులకాంత యగుచు నెలమి వసింపన్.

క. శ్రీగిరికిని సోదరుఁడై
రాగిలె వీరప్రధాని ప్రాభవ మెసఁగన్
బాగుగ లచ్చమ తన కను
రాగముతోఁ బెండ్లికూఁతు రై వర్తిల్లన్.

గీ. బాపమంత్రీంద్రుఁ డొగిఁ గాంచెఁ బ్రబలి లచ్చ
మాంబయందును శరభనమంత్రివరుని
శ్రీగిరీంద్రుని వీరన శ్రేష్ఠగుణుని
నకరమాంబకు సోదరులైనవారి.

* * * *

చ. ప్రమదము మీఱ మల్లనయు భద్రయశోనిధి భద్రమంత్రియున్
క్రమమున నయ్యవారు మఱి నాగనమంత్రియు శ్రీగిరీంద్రుఁడున్
విమలగుణాఢ్యులున్ దనకు వే జనియించిరి యకరమాంబకున్
అమరపయోధికిం జనన మైనసురద్రుమపంచకం బనన్.

గీ. మల్లసచివునికులకాంత మహిని బ్రబలె
భాసురానూనసంపదల్ పరిఢవిల్ల
నిరుపమానందసద్గుణనీతి యగుచు
విభుమనఃపద్మరోలంబ వీరమాంబ.

* * * *

గీ. భద్రమంత్రిభార్య పతిభక్తిచే నొప్పెఁ
బద్మయనఁగ సుగుణస్త్రీయగుచుఁ
బరమభక్తితోడఁ బతిని హృత్పీఠిని
నిలిపి కొల్చిభావమలరుచుండె.

ఉ. భద్రనసోదరుండు . . . . .
. . . . . అయ్యవారు.

క. జ్ఞానామృతనిధి యద్వై
తానందసరస్వతులకు నతిమోదముతో
మానుగఁ బ్రియశిష్యుండై
ధీనుతి మనె నయ్యవారు తేజం బెసఁగన్.

క. ఇమ్ముగసింగసబాపకు
తిమ్మన పద్మనయు నరసధీమణి యనఁగా
సమ్మతితో నుదయించిరి
తిమ్మన యీమువ్వురందు స్థిరమతి యయ్యెన్

గీ. తిమ్మసచివుండు కేసమదేవియందుఁ
బుత్రులను గాంచె వంశ పవిత్రగుణుల
నరసనను సింగరయ్యను సరసుని చిన
నరసమంత్రిని నరసప్ప నరుదు మీఱ.

గీ. వారిమువ్వురితోఁబుట్టు వైననరస
మాంబ నతివేడ్కఁ గంచర్లయయ్యవారు
ప్రియము శోభిల్ల శుభ రీతిఁ బెండ్లియాడె
లోకు లెల్లను వినుతింపఁ బ్రాకటముగ.

ఉ. సాగరవేష్టితావని విశాలయశఃప్రభ లుల్లసిల్లఁగా
భోగములందు నింద్రుఁడన బుద్ధిసమగ్రత గీష్పతే యనన్
రాగిలె రాజపూజితుఁడు నాగవిభూషణపాదభక్తుఁడౌ
నాగనమంత్రి మంత్రికులనాథుఁడు భూరిదయాసముద్రుఁడై.

క. ఆనాగమంత్రికులసతి
భూనుతముగ గంగమాంబ పొలుపొందు ధరన్
సూనాస్త్రతల్లిమాడ్కిని
నానాసంపత్ప్రచారనయగుణమహిమన్.

క. నాగనకు సోదరుం డగు
శ్రీగిరిబహుభోగభాగ్యచిహ్నాలు మెఱయన్
ధీగరిమంబునఁ బ్రబలెను
బాగుగఁ బాపమ్మ తనకు భార్యై చెలఁగన్.

* * * *

క. వీరలతోఁ బుట్టువు లగు
నారీమణు లవని వెలసినారు గుణాఢ్యల్
మారుచు గురువమ గిరియును
మారునితలిఁబోలు సర్వమంగళ యనఁగాన్.

ఉ. కంచరలాన్వయాంబునిధికైరవబాంధవుఁ డయ్యవారికిన్
సంచితపుణ్యశీల నరసమ్మకుఁ బుత్రుఁడ రామభక్తుఁడన్
బంచశరారిపాదయుగభావనచేతఁ గవిత్వసంపదల్
గాంచినవాఁడ రామకథఁ గౌతుకవృత్తిని జెప్పఁబూనితిన్.

క. అగణితవిద్యావైభవ
సుగుణప్రావీణ్యుఁ డగుచు సూరిజనంబుల్
తగ నను భూషింపంగను
జగములఁ బ్రఖ్యాతిఁ గనినశరభాహ్వయుఁడన్.

క. అక్కమ లింగమ యచ్చమ
చక్కఁగఁ బాపమ్మ యనఁగ సరసగుణాఢ్యల్
మిక్కిలి నాతోఁ బుట్టువు
లక్కజముగఁ బ్రబలి రవని నతిసంపదలన్.

గీ. సంస్కృతాలెల్ల నాంధ్రభాషను రచించి
పంచి యధ్యాత్మరామాయణంబు నిలుపఁ
గవుల నేరమి గా దిల కరుణ నన్ను
ధన్యుఁ గావింపఁ దలఁచినతలఁపు గాని.

గీ. శింగరాకానిబోధితశివ కరుండు
. . . . . . రామకర్కాత్మపుత్రి
నెలయ మద్భార్యయయ్యెను వీరభద్రు
రాణి పేరిటిసతి పూర్ణరాజవదన.

సీ. శకవత్సరంబులు శశిఋతు గుణచంద్రు ౧౬
లగుక్రోధనాబ్దంబునందుభాద్ర
పదశుద్ధద్వాదశీభానువారంబున
భూపతివీరప్రతాపదేవ
రాయలకును (?)బుణ్యమాయతంబుగఁ గొండ
వలికెసనెడియలుకేమితెలిపి
ణంగుచువీరెనని(?) రంగరాయనిగారు
వీనా మొసంగిరి భూనుతముగ
నెలమి శ్రీకాకుళంబున వెలయు తెలుఁగు
వల్లభస్వామి కతిభక్తివర్ధిలంగ
సమతుపడిపిన్న తిరువడిఘములకున్న(?)
అంగరంగవైభవముల కమర మఱియు

క. రామానుజకూటంబున
కామీఁదట నృత్తగీత యాచకతతికిన్
దోమాలికకున్ భోగము
భామలకును నిత్యవాద్యపారీణులకున్

సీ. మేడూరిపాలములోడుర యప్పభో (?)
గాతి తేజస్వామ్యమలరునట్టి
స్థలకరణం బైనసత్యసంపన్నుఁడు
కంచర్ల రామనగారివశము
గా సర్వమాన్యముగనుమణ్ణుణటని
పాలుపొందఁ ఖండ్రెండుపుట్లు విత్తు (?)

లోఁగిఁబ్రాలుమేర బాగుగ నాచంద్ర
తారార్కమై(?)తనరుచుండు
(?)ననుచునిరాతిపైనలరుశాసనంబు
(?)బ్రఖ్యాతిజగతివిడుబమయ్యె
గజపతీశ్వరుఁ డేలెడుకాలమందు
నిష్ఠిమర్యాద వర్తిల్లెనెట్టణముగ.

క. కపిలేశ్వరపురిలింగము
విపరీతిగ నుదుటికన్ను విప్పినఁ జని తా
నువశాంతిగ నొనరించెను
జపమహిమను శరభరాజు సభ్యులు మెచ్చన్.

క. ఈరంకినిపొలిమేరకుఁ
గోరికతో శరభరాజు కోడును కలియన్
కూరిమితోడను(?)వే
మారును వేయించె ధర సుధీరత మెఱయన్.

గీ. పరమమౌద్గల్యగోత్రవిభ్రాజితుండు
రమణరాజేంద్రు లన్నమారాధ్యు లెలమి
వసుధకంచర్లవంశమువారికెల్ల
గురువులై చాలవిఖ్యాతిమహి(గరి)మ మెఱయ.

గీ కొండపల్లిని కొందఱు గొల్లపూడిఁ
(?)గొందఱుండిరికాత్యాయనితంజాపురందుఁగొంద
ఱెలమి వసియించి ప్రబలిరి చెలువు మిగుల
మీఱి కంచర్లవంశంబువారు ధరణి.

గీ. వసుధఁ గంచర్లవంశంబువారికెల్ల
నాయురారోగ్యభాగ్యంబు లతిశయిల్లఁ
బోసఁగ నిలువేల్పు దానౌచు భూరికరుణఁ
బ్రజలరక్షించు శ్రీవీరభద్రుఁ డెపుడు.

క. . . . .
. . నయోధ్యనిలయశ్రీరామునకున్

వ. సంప్రీతిగా శ్రీమదధ్యాత్మరామాయణమాహాత్మ్యంబు రచియించి తదనంతరంబున శ్రీమదధ్యాత్మరామాయణంబు రచియించెద నందు శ్రీమదధ్యాత్మరామాయణమాహాత్మ్యంబునకుఁ గథాక్రమంబెట్టిదనిన.

గీ. అఖిలలోకచరుఁడు హరిపరభక్తుఁడు
పరహితార్థలోకపావనుండు
నయగుణాఢ్యుఁ డైననారదుఁ డొకనాఁడు
సత్యలోకమునకు సంభ్రమమున.

Colophon.

ఇది శ్రీభవానీశంకరప్రసాదలబ్ధకవితాచాతుర్య శ్రీమదాత్రేయసగోత్ర కంచర్లఅయ్యనామాత్యపుత్ర సకలవిబుధవిధేయ శరభననామధేయప్రణీతంబైన శ్రీమదుమామహేశ్వరసంవాదంబును, విశ్వామిత్రప్రోక్తంబును సకలపురాణసమ్మతంబును నగు శ్రీమదధ్యాత్మరామాయణంబునందు బాలకాండము సంపూర్ణము.

End:

చ. విమలవిచార ధీర బలవిక్రమశాలివి నిన్నెఱుంగుదుర్
సమయము గాదు సుమ్ము రఘుసత్తమ దృశ్యము లైనయట్టి రా
జ్యములు శరీరముల్ నిజము లైనఁ బ్రయాసము మేలు గాక దుః
ఖములకు మూలమై ధ్రువము గా దిది గానఁ బ్రయాసమేటికిన్.

* * * *

(వి-వి.)—

మొదటినుండి యయోధ్యాకాండమునఁ గొంతవఱకున్నది. వ్రాత యొకవిధముగానున్నది తప్పుతడక. శైథిల్యపాతములు కానరావు.

కంచర్లశరభనకవి యీయధ్యాత్మరామాయణమును రచియించెను. ఇతని తలిదండ్రులు నరసమాంబ అయ్యనామాత్యుడు; ఆత్రేయసగోత్రులు; ఆపస్తంబసూత్రులు. వీరిమూలపురుషుఁడు రామన మేడూరిస్థలకరణముగా నుండెనఁట. ఈశరభనతాత కాశీఖండమును ద్విపదకావ్యముగా రచియించెను. సప్తసంతానాదులొనరించెను. ఈకంచెర్లవారు కొండపల్లె గొల్లపూఁడి తంజావూరు మొదలగుస్థలముల వసించుచుండిరఁట. మాద్గల్య

గోత్రీయుఁ డైన రాజేంద్రులయన్నమారాధ్యులీవంశము వారికెల్ల గురువఁట. వీరియిలువేల్పు శ్రీవీరభద్రుఁడు. ఈకవి తన వంశస్థుఁడగు రామనవశమున వీరసిరంగరాయ(?) లనునాతఁడు వీరప్రతాపదేవరాయల పేర శా॥శ ౧౩౬౧ వ సంవత్సరమున శ్రీకాకుళాంధ్రవిష్ణువునకు షోడశోపచారపూజాదుల జరుపుటకుఁగా బంద్రెండుపుట్లవిత్తనాలపట్టుభూమిని మాన్యముగా నిచ్చియుండినట్లు చెప్పికొనుచున్నాఁడు. ఇందుకు శిలాశాసనమును గలదఁట. ఈ సందర్భమును దెలుపు పద్యములు దోషములతో సందిగ్ధార్థములుగానున్నవి. ఇంకనునీకవివంశీయులచేతఁ జేయఁబడిన ఘనకార్యములు నుదాహృతభాగము వలనఁ దెలియనగు. ఏతత్కవి దీనిని శ్రీరామున కుఁగృతియిచ్చెను.

R. No. 314.

Paper. Size, $10\frac{3}{4} \times 9\frac{1}{2}$ inches. Foll. 74. Lines, 20 on a page. Mode of writing, good but containing mistakes. Good.

Transcribed in the year 1916-17 from the MS of M.R.Ry Krōvi Dakṣiṇāmūrti Garu of Chintakunṭapalemu, Masulipatam.

విజ్ఞానేశ్వరీయము.

VIJÑĀNĒŚVARĪYAMU

A rendering into Telugu prose of the Sanskrit work on Dharma-Śāstra, Vijñānēśvarīya—Vyavahārakāṇḍa. It is divided into 24 sections. The name of the Telugu author is not known.

Contains only the Vyavahārakāṇḍa consisting of the Pūrva and the Uttarā Bhāgas.

The name of the scribe and the date of transcription are given in the Telugu extract, as found at the end of the original MS.

Beginning:

వ. రాజైనవాడు క్రోధము లోభము లేక విద్వాంసులైనబ్రాహ్మణులతోఁగూడుకొని ధర్మశాస్త్రక్రమాన వ్యవహారాలు పరామర్శింపవలెను. అందుల తప్పువచ్చినట్టాయెనా రాజునకు . . . ణులకు పనిలేదు. నేరము లేనివారిని దండించినా నేరము గలవారినిదండించకున్నా రాజుకపకీర్తిన్ని నరకమున్ను ధర్మశాస్త్రమునకు విరోధము లేనప్పుడు దేశాదిసమయధర్మములున్ను ధర్మశాస్త్రసమ్మత మనంబడును. వేదశాస్త్రములువచ్చి ధర్మజ్ఞులై శత్రుమిత్రులయందు సమముగా నుండువార్లను సభకు పిన్నపెద్దలను సేయవలయును.

End :

రాజైనా అన్యాయముచేతను దండుగ పుచ్చుకొక పున్నట్టాయెనా బ్రాహ్మలతో దెలియఁజెప్పి పుచ్చుకొనినదండుగకు ముప్పైఅంతలు వరుణ దేవుని కని పలుకరించి తీసి బ్రాహ్మణులకు యియ్యవలెను. దండుగ పుచ్చుకొన్నంతసొమ్ము వానికియ్యవలెను. విజ్ఞానేశ్వరీయము రెండోఅధ్యాయములోను ఉత్తరార్ధమాయెను.

ఈ అధ్యాయమందుప్రకారణాలవరుస.

౧. వ్యవహారమాతృకాప్రకరణము.
౨. భుక్తిలక్షణము.
౩. నిక్షేపహరణము.
౪. సాక్షిప్రకరణము.
౫. లేఖ్యలక్షణము.
దివ్యస్వరూపకథనము,
౭ దాయవిభాగము.
౮. సీమావివాదము.
౯. స్వామిపాలనవివాదము.
౧౦ అస్వామివిక్రయము.
౧౧. దత్తాప్రదానికము.
౧౨. క్రీత్వానుశయము.
౧౩. అభ్యుపేత్యాశుశ్రూష
౧౪. సంవిద్వ్యతిక్రమము.
౧౫. వేతనాదానము.
౧౬ ద్యూతసమాహ్వాయము.
౧౭ వాక్పారుష్యము.
౧౮ దండపారుష్యము
౧౯. సాహసము.
౨౦. విక్రియాసంప్రదాయము.
౨౧. సంభూయాసముత్థానము.
౨౨. స్తేయప్రకరణము.
౨౩. సంగ్రహణము.
౨౪. ప్రకీర్ణసమితి.

Colophon:

ఇవి యిరువదినాలుగు. వ్యవహారకాండము సంపూర్ణము.

"తారణనామసంవత్సర భాద్రపద శుద్ధ ౫ శుక్రవారమువరకు వేమూరి గోపాలసోమయాజులు విజ్ఞానేశ్వరము వ్యవహారకాండ ౨౪ ప్రకరణాలు మాతృకలా వున్నక్రమాన సంపూర్ణంగా వ్రాసెను" అని యున్నది.

(వి-పి.)—

ఇందు వ్యవహారకాండము మాత్ర మున్నది. వ్రాఁత బాగుగా నున్నది. తప్పులుకలవు. క్రొత్తది.

ఇది విజ్ఞానేశ్వరీయమందలి వ్యవహారకాండమునకుఁ దెలుఁగువచనము దీని నెవరు చేసిరో తెలియరాదు. ఇరువదినాల్గు ప్రకరణములుగ భాగింపఁబడియున్నది.

R. No. 315.

Paper. Size, 10¾ × 9½ inches. Foll. 88. Lines, 20 on a page. Mode of writing, settled but not free from mistakes. Good.

Transcribed in 1916-17 from a manuscript of M.R.Ry. Dēvata Raṅganāyakulu gāru of Bhimavarapukota, Tuni taluk, Gōdavari district.

నలచరిత్రము (ద్విపద)

NALACARITRAMU (Dvipada).

Same work as that described under R. No. 115 *ante*. The author is Cakrapuri Rāghavakavi, son of Tiruveṅgaḷārya.

Complete in two Bhāgas (Pūrva and Uttara).

Beginning:—

శ్రీరంగసదళాత్ము స్థిరకృపాకటాత్ము(?)
వాసవస్తుతభాషు వరభక్తపోషుఁ
బగమదయాకల్పుఁ బన్నగతల్పుఁ
గగిరాజవరదుఁ గౌస్తుభమణిహారు

నిరుపమజయు . . నిత్యకళ్యాణుఁ
గరుణామహోల్లాసు ఘటికాద్రివాసు
. . . . . . సన్నుతిచేసి
యురవొంద భూతపురీశు యతీశు

చిరకీర్తిగాంభీర్యు శ్రీభాష్యకార్యు
. . . .
కందర్పసంకాశుఁ గరుణావిశేషుఁ
గందాళగురుచంద్రు ఘనదయాసాంద్రు
. . . .
నరపుణ్యచారిత్రు వాధూలగోత్రు
దుగత(?)ర్యు దొడ్డయాచార్యు
మఱివకసేవించి మఱి ప్రస్తుతించి
. . . .
భారతకథలోనఁ బంచమవేద
సారం బనఁగఁ గీర్తి సాధించెఁ గాన

వార్తగా నలచక్రవర్తిచరిత్రఁ
గీర్తించి హరికి నంకితముగాఁ ద్విపదఁ
గావింతు . . . . . .
. . . .
పరమపావనుఁ డైనపాండునందనుఁడు
ధరయెల్లఁ గపటజూదంబున నోడి

* * * *

End:—(of the Purvabhāga).

వినుతవాక్యంబుల వెలయంగఁ జెప్ప
ననుచు వాధృస(వాధూళ)గోత్రాబ్ధిచంద్రుండు(?)
చిరకీర్తివంతుఁ డాశ్రితహితోదయుఁడు
కరుణాపయోనిధి కందాళ దొడ్డ
యాచార్యునకు శిష్యుఁ డైనట్టివిష్ణుఁ
డాచారతత్పరుం డతిదయాకరుఁడు
పొలుపు మీఱినవక్రపురి దొడ్డఘనుఁడు
వలనొప్ప నతనికి వరమూర్తితనయుఁ
డకలంకమానసుం డతిపుణ్యయుతుఁడు
సకలవైష్ణవపాదసంసేవకుండు
రంగనామాత్యుఁడు రాజపూజితుఁడు
సంగీతసాహిత్యచతురమానసుఁడు
సరసత సత్కవీశ్వరగు(రకు)లాధీశుఁ
డరయంగ నాతని కరయ సోదరుఁడు
దనరిన సకలవిద్యాప్రవీణుండు
జనలోకహితుఁడు సజ్జనలోకహితుఁడు
తిరువేంగళార్యుండు ధీరాగ్రగణ్యుఁ
డరయ నాతనిపుత్రుఁ డబ్ధిగంభీరుఁ
డమలమానసుఁడు విద్యావిశారదుఁడు
రమణనె వరకవి రాఘవాహ్వయుఁడు.
నరహరిఘటికాద్రినాథుని పేరఁ
బిరువడి నేనాంధ)భాషలు వెలయ
నవనిలోఁ గవిరాజు లైనట్టిసరస
కవుల సత్కృప నాకుఁ గలుగఁగ జేసి

యలవడి యానలోపాఖ్యాన మేను
బొలుపొందఁ జెప్పితిఁ బూర్వభాగంబు
రచియించి శ్రీహరి కర్పణచేసి
వినుతి కెక్కి తి రామవిభుకరుణచేత.
ధర్మమార్గంబున ధరణి పాలించె
ధర్మజ యని బృహదశ్వుండు సెప్పి(ప్పె)
శ్రీరంగరాజ యాశ్రితకల్పభూజ
నీరజదళనేత్ర నిత్యచారిత్ర
వాస్తేంద్రసంరక్ష యమరారిశిక్ష
కౌస్తుభాంచితవక్ష కాలేయరక్ష
రంగనాయకరాజ రాజార్కతేజ
రంగు మెఱుంగుభారత పురాణమున
బన్నుగా నారణ్యపర్వంబునందు
వన్నెగా నలచక్రవర్తిచరిత్ర
వినిన వ్రాసిన జదివినను జేర్కొనిన
శని పీడ వారలఁ జేరంగ వెఱచు
కమనీయ ధర్మార్థకామము ల్గలిగి
కమలాయతాక్షుని కరుణఁ జెన్నొంది
తలకొని యాచంద్రతారార్కముగను
వెలసి కీర్తుల నభివృద్ధిబొందెదరు.

(వి-వి.)—

సంపూర్ణము. (పూర్వోత్తరభాగములు.) వ్రాఁత కుదిరికయైనది. తప్పులు కుప్ప. నూతనము.

ఈ ద్విపద నలచరిత్రమును చక్రపురి రాఘవకవి రచియించెను. ఇతఁడు వైష్ణవుఁడు. ఇతని తండ్రి తిరువేంగళార్యుఁడు. వీరు కందాళ దొడ్డయాచార్యుని శిష్యులు. ఈయాచార్యుడు వాధూల గోత్రజుఁడు. ఇది ఘటికాద్రినాథున కంకిత మీఁబడినది. ఇది త్రై. క్యా. నెం 145 రున వర్ణింపఁబడినదియే యైనను దీనఁ జాల భేదము గూపట్టుచున్నది. ఇం దుదాహరింపఁబడిన భాగము విశేషములం దెలుపఁగలదు.

R No. 316.

Paper. 10¼ × 9⅛ inches. Fol. 32. Lines, 20 on a page. Mode of writing, fair and incorrect. In good condition.

Transcribed in the year 1916-17 from the MS. of M.R.Ry. Kāśīnātha Bhairavamūrti Ayya Garu of Elakurru, Kistna district.

భక్తానంద కల్పద్రుమము.

BHAKTĀNANDA KALPADRUMAMU.

Topics relating to astrology, palmistry, etc., are here discussed in the form of a dialogue between Bṛhaspati and Himavanta. The author is Bāpirāju. The composition is not faultless. The work was dedicated to Oṭla Subbanna.

Breaks off in the 2nd Āśvāsa.

Beginning:

క. శ్రీమన్మతజనసమ్మత
భాషాపతితుల్యవేత్త ప్రౌఢధురీణా
భూషణయుగపాండురవా
స్తోష్మతిసమవైభ వోట్లసుబ్బనవర్యా.

మ. అనుచుం బాపకవీంద్రు కల్పకము భక్తానందకల్పద్రుమం
బను ప్రాబంధము(జేసె నందు(గథలు న్యాయంబుగా నీవు మా
కును దెల్పు మ్మని కోకిదు(డడుగ లోకుల్మెచ్చ గానూ విదుం
డును దెల్పంగ(దలంచె(బుట్టుమొదలు న్గూర్చి న్వచోగ్గాథమై.

Colophon:

గద్య. ఇది శ్రీమదంబాదేవ కాళీవరప్రసాదలబ్ధసకల జనమతసన్మత స్తుతవిహాయిత ధౌరేయ నిరంతరోద్గాధార్థ సౌందర్యతాత్పర్యమాధుర్య శబ్దగుంభనాలంకార ప్రేమానుగుణ్యప్రకటనటననానాదేశాన్విత భాషాకవితాంధ్ర గీర్వాణఘుటికాశత గ్రంథకల్పకవిద్వజ్జనాహ్లాదకర పాకనాటిశ్రేష్ట పరాశరగోత్రశివ పూజాధురంధర వట్రువాం ప్రసనిగోరాగిరత్నాకర శశాంక పరమపాతివ్రతతుల్యచ్ఛమాంబాధ వేశ్వరపద్మప్రాణాబ్ధిసుధాకర దివాకరరాజ శేషాచలానులావతి వేంకమాంబాసుత బాపిరాజప్రణీతంబైన భక్తానందకల్పద్రుమంబను ప్రబంధంబునందు(ప్రథమాశ్వాసము.

End:

సీ. మీభావణమునకంటె మించు పలుకుల చెలిఁ
జూడరా ధ్వనియందు శుకములార
మీచదువులకంటెను మించి చదివిన చెలి
నగుబడె సరణికి రికములార(?)
మీస్వరత్వమా మేలయినయట్టియా
యతివె నెరుగర పరభృతములార
మీదునడ సమానమేలుతరుణీమణిఁ
గనర విధాత వాహనములార
గనర మిముబోలు జనులు కోకంబులార
అనుచు యీలాగు సతికిన్నె పాడలుచూను(?).

(వి-వి.)—

అసమగ్రము. ద్వితీయాశ్వాసమున కొంతవఱకుఁ గలదు. వ్రాత సామాన్యము. తప్పులకు మేరయే లేదు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇయ్యది బృహస్పతికి హిమవంతునికినైన సంవాదము. ఇందు జ్యోతి స్సాముద్రికాది శాస్త్ర విషయములు చిన్న కథలుగఁ జర్చింపఁబడినవి. దీని రచయిత పాకనాటి నియోగి యగు బాపిరాజు. కవిత్వము దుష్టము. దీనినీతఁడు ఒట్ల సబ్బన్న కంకిత మొసంగెను.

R. No. **317**.

Paper. 11 × 9½ inches. Foll. 64. Lines, 20 on a page. Mode of writing, good but containing mistakes. In good condition.

Transcribed in the year 1916-17 from the MS. of M.R.Ry. Paṇḍitārādhya Vīrēśaliṅgam Garu of Mummadivaram, Amalāpuram taluk, Godavari district.

వీరశైవదీక్షాబోధ (ద్విపద).

VĪRAŚAIVADĪKṢĀBŌDHA (DVIPADA).

A treatise in Vīraśaiva religion dealing with the initiation into the principles thereof. It is in the form of a dialogue between the Guru and the pupil. The author is Piḍuparti Basavana, son of Mallamāmba and Ramaṇaya. The work is based on the Kanarese work of Keriya Padmarasu who first wrote the work in Sanskrit. The work was dedicated to Vīrabhūpati, son of Timmabhūpati. The author states that

he was the disciple's disciple of Pālkuriki Sōmanātha's (the author of Basava Purāṇa) disciple's disciple. At the end of the Telugu extract there is a stanza in the Kanda metre in which is mentioned the name of the scribe.

Complete in three Āśvasas.

Beginning :

శ్రీగురులింగంబు ద(చి)న్మయాంగంబు
యోగాంతరంగంబు యోగిసంగంబు
దూతదుస్సంగంబు దోషభంగంబు
వీతాభిషంగంబు వేదరంగంబు

*   *   *   *

తగఁ గడపిన పండితస్వామిఁ గొలిచి
బసవపురాణాది బహుకృతుల్ సెప్పి
వసుమతి వీరశైవ . . . .
. . . . బొగడి.

చిన్న ప్రాయమునఁ జెప్పితి శివకథలు
. . . గా నూతనోక్తులను
గాల మాసన్నంబు గాకటమున్నె
లాలిత కావ్యకళా ప్రౌఢి పేర్మి
. . . .
సకలాగమ పురాణసమ్మత మైన
యొకశివకథ యుఁక నొనరింపవలయు
వాఁయార శివకథ వర్ధనార్థ(?)

ఉన్నతంబుగను నేనూహించుతటిని
రాజశిఖామణి రాజమాన్యుండు

*   *   *   *

. . శివపాదభక్తిసంబంధ
బాంధవాశ్రిత మిత్రపాలనశాలి.

*   *   *   *

వీరశైవాచార విమలవర్తనుఁడు

జైత్రుఁడై సత్కృపాసాంద్రవిశాల
నేత్రుఁడై చనుతిమ్మనృపవరేణ్యుండు.
ఆతిమ్మ నృపతికి ననుఁగునందనులు

అందగ్రజుఁడు బాంధవాశ్రితసుకవి
మందారభూజ మమందప్రతాపి.

*　　　　*　　　　*

రాజశేఖరుఁ డగురాజశేఖరుఁడు

*　　　　*　　　　*

వినుతి కెక్కినయట్టి వీరభూవరుఁడు.

కుంభిని వెలసిన గుర్వభూవిభుఁడు

*　　　　*　　　　*

వారిలో వీరభూవరుఁడు తిమ్మేంద్రు
గారాపుపట్టి సంగతి నీతిపట్టి

*　　　　*　　　　*

సరవితోఁ గాలంబు జరపుచు నుండు.
అంతటఁ గర్ణాట మందుండి భక్తి
మంతుండు శైవాగమపురాణవేది
పరమసద్గురు చెన్నబసవేశ
. . . . తకాయుండు పుట్టి

*　　　　*　　　　*

మతవీరశైవ ధర్మప్రచారుండు
ననఘభక్తిజ్ఞాని యభినవచెన్న
బసవేశుఁ డగుచెన్నబసవేశ్వరుండు
పొదలు శివస్థానముల శివజ్ఞాన
విదుల మహాత్ముల శిక్షించుకొనుచుఁ
గ్రచ్చర వీరభూకాంతుఁ డున్నెడకు
వచ్చినఁ బ్రణమిల్లి . . . .

సతతంబు వారిచే శైవశాస్త్రములు
నతిభక్తి వినుచుండి యట్లొకనాఁడు.
శైవదీక్షాబోధఁ జదివి యర్థాను
భావం బెఱింగింపఁ బరిణామమొంది
యెలమి నీకృతి ముక్తి కిడినసోపాన
మలయట్ల పర్యాయములు చెప్ప నొప్పు
నిది శివా(ను)భవైక హేతువుజ్ఞాన
పదవికి నిచ్చెన భక్తికిఁ ద్రోవ
తెలుఁగున నిట్టిభక్తివిధానచరిత
వెలయఁగ నెన్నఁడు విన మిది యాంధ్ర
కృతి యైన నెల్లవారికి భక్తియుక్తి
మతిఁ దోఁచు నుత్తరమార్గంబుఁ దెలియఁ
దెలుఁగుకవిత్వంబుఁ దేటగాఁ జెప్ప
బలియుండు పిడుపర్తిబసవనాహ్వయుఁడు
వారిచేఁ జెప్పింపవలయు నీచరిత
మారూఢి ద్విపదగా నని తలపోసి
వీరవాణా(ణ)తుమ(మా) విభుతిమ్మశౌరి
వీరభూపాలుండు వేడ్క దైవార
ధీనిధి పిడుపర్తి రమణయ్యకును
మానిని మల్లమాంబకుఁ దనూభవుని
పరమమాహేశ్వరపదసేవనైక
పరతంత్రుఁ బిడుపర్తిబసవనాహ్వయుని
ననుఁ బిలిపించి సన్మానంబు చేసి
వినయంబుతో భూతివిద్య మర్పించి
కృతిదీక్షబోధ కేగియపద్మరసువు
రతిఁ గన్నడంబున రగడఁ గావించెఁ
దెలుఁగున నాకృతి ద్విపదగా మీరు
నలవరింపుఁడు మాకు నభిమతం బనిన
నతిసంతసమున మిన్నందినా కావ్య
చతురత నేఁడుగా సఫలత నొందె
భావింప నాజిహ్వ పావనం బయ్యె
భావశుద్ధుఁడు కెరియపద్మరసు తొల్లి

యకలంక వేద వేదాంత సిద్ధాంత
సకలాగమగ్రంథజాలము ల్గూర్చి
సరవిఁ గావించె దీక్షావిధానంబు
గరిమ నాసంస్కృతగ్రంథార్థ మెల్ల
వారికిఁ దెలియంగ వశము గాదనుచు
బోరున నయ్యర్థములు కన్నడమున
వెరవార రగడఁ గావించె గ్రంథములు
వరుస సాత్త్వులు గాఁగ వ్రాసిచూపుచును
జరిపిన బహుశాస్త్రసారంబుగాని
నరులు చేసినకల్పనాకృతి గాదు.

* * *

కావున నిట్టిదీక్షాబోధ కవిత
గావేడ్కఁ దెనుఁగునఁ గావింపఁ గంటి
వీరబాణుని తిమ్మవిభువీరనృపతి
కోరికయును సమకూర్పంగఁ గంటి
. బాజులుదేవరప్రసాదంబు
నతిశయంబుగ నాకు నబ్బినట్లయ్యె.
నని కృతి నీగీతి నంగీకరించి
ననిచినమతి మహానందీశు నిలిపి
చెలఁగి దీక్షాబోధఁ జెప్పఁ బూనితిని
. . చారిత్రవిధ మెట్టి దనిన,
శ్రీవాస నిజరూప భక్తికలాప (?)

* * *

సర్వశ్రేయాధుర్య సజ్జనవర్య
పార్వతీనందన ప్రతిమానకదన
వీరబాణునితిమ్మవిభునికుమార
వీరమహోద్ధార విమలవిహార
భువి నాకరపుణ్యంబు పూర్వజన్మార్జి
తవిశేషమున నాకింత వివేక మొదవ

End:

అని సదానందాత్ముఁ డైనశివ్వనకుఁ
దననిర్మలప్రసాదముఁ గృప సేసి

యనుపమలింగతత్వామృతవార్ధి
ననుదినంబును నోలలార్చ శిష్యుండు
నతిభక్తి గురునాథు నంఘ్రిపద్మములు
ప్రతిముహూర్తంబును భజియింపుచుండె
నని యిట్లు కెఱియ(పద్మ)రుసు పురాణ
విను తాగమగ్రంథతతుల సాక్షి
గా లిఖియించి దీక్షావిధానంబు
గావించి రగడగాఁ గన్నడభాష
ల(న)ప్పరమార్థంబులను భవుఁ దెలిపి
చెప్పంగ ద్విపదఁ జేసితిని నేనిట్లు
శ్రీవరాంబనపాద సేవాధురీణ(?).

*　　*　　*　　*

Colophon :

ఇది పాలకురికిసోమేశ్వరారాధ్య
ుండు
సకలమహేశాంఘ్రిజలజషట్పదుఁడు
సకరశైవాగమసూక్ష్మార్థవేది
సవిమలత్రివిధప్రసాదసుఖాను
భవపూర్తి పిడుపర్తిబసవనాహ్వయుఁడు
రచియింపశైవపురాణతంత్రమునఁ
(బ్రచురమై భక్తి) సభాయోగ్యమైన
ఘనతరశైవదీక్షాబోధయందు
ననుపమంబగుఁ దృతీయాశ్వాసమయ్యె

వ్రాయసకాని పద్యము :—

క శివభక్తులు మతి మెచ్చఁగ
శివరహస్యగ్రంథ మిపుడు చేలిఖియించి
సువిధానంపత్రిణామయ
కవిరళమతి నొసగె చెన్నయాహ్వయుఁడెలమిన్.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాఁత బాగుగానున్నది. తప్పులు కలవు. గ్రంథ
పాతము లున్నవి. నూతనము.

పిడుపర్తిబసవన చేసిన యీద్విపదకావ్యమున శైవవేదాంతము గురుశివ్యసంవాదరూపమునఁ బ్రతిపాదింపఁబడినది. మూఁడాశ్వాసములుగ విభజింపఁబడినది మల్లమాంబారమణయ్యలకుఁ గొమరుఁడగునీకవి కెరియ(?)పద్మరసు కర్ణాటకభాషయందు రచియించిన గగళగ్రంథమునుబట్టి దీనిని రచియించెను పద్మరసు సంస్కృతమునఁ దొలుత రచియించి, పిమ్మటఁ గన్నడించెను. ఈబసవన పాల్కురికి సోమనాథునిశిష్య, శిష్య ప్రశిష్యుఁడనని చెప్పుకొన్నాఁడు. ఈ గ్రంథము వీరభూపతి కంకిత మీఁబడినది ఇతనితండ్రి తిమ్మభూపతి ఈ కవి చెన్నబసవపురాణ కర్తకాఁడు.

R. No **318**

Paper. 13 × 8⅝ inches. Foll. 27. Lines, 24 on a page. Mode of writing, good but full of mistakes. In good condition.

Transcribed in the year 1916-17 from a MS. of M.R.Ry. Vāḍrēvu Vīranna of Patakōta, Rāmachandrapuram taluk

ఆంధ్రకౌముది.

ĀNDHRAKAUMUDI.

This is the same work and of the same extent as the one described under R. No. 124(*b*) but the stanzas containing the author's name, etc., are not found

(వి-వి.)—

మొదటినుండి క్రియాప్రకరణంబునఁ గొంతవఱకుఁ గలదు.

వ్రాఁత లెస్సఁగానున్నది. తప్పులు పెక్కు గలవు. గ్రంథపాత శైథిల్యరహితము.

ఈగ్రంథమే త్రై. క్యా. నెం 124 (*b*) రున సంపూర్ణముగా వర్ణింపఁబడియున్నది. ఇందుఁ గర్తృనామాదులం దెలుపు శ్లోకములు మాత్రము లేవు.

R. No. **319**.

Paper. 10¾ × 9¼ inches. Foll. 26. Mode of writing, fair but full of mistakes. In good condition.

Transcribed in the year 1916-17 from a MS. of M.R.Ry. Venkatachalam garu of Bhatlapenumarti, Divi taluk, Kistna district.

క్షేత్రగణితము.

KṢĒTRAGAṆITAMU.

Same work as that described under R No. 393 (*b*) of the Sanskrit part of the Triennial Catalogue of MSS. Vol I, Part 3, wherein see for the beginning. There are differences in reading, arrangement of matter, and manner of treatment The name of the author is not known.

Contains the chapter on Geometry incomplete. Foll. 20 to 26 contain Telugu stanzas relating to the solution of arithmetical problems based on rule-of-three etc.

Beginning:

See R. No. 398 (*b*), Sanskrit Part of the Triennial Catalogue of MSS.

End:

పాదచ్ఛాయఘటికానిర్ణయము.

శ్లో॥ నవత్యష్టపదాదేకానాడికాతత్ర ఉచ్యతే
పంచార్ధచత్వారింశద్ద్వే అష్టావింశత్త్రియస్తథా
ఏకోనవింశచ్చత్వారిచతుర్దశ్యాంతుపంచకమ్
దశార్ధేనాడికాషట్చ అష్టకేసప్తనాడికాః
షట్పదేచాష్టకంవింద్యాచ్చతుర్థేనవసప్తకమ్ ?
త్రింశార్ధేదశకంవింద్యాద్ద్వ్యర్ధ ఏకాదశ స్తథా
ఏకత్రిపాదేద్వాదశకంపాదమేకంత్రయోదశ
చతుర్దశ్యర్ధపాదేచశూన్యేపంచదశస్మృతాః॥

తాత్పర్యము

98 అడుగులు వకఘడియ ; $45\frac{1}{2}$ అడుగులకు రెండు ఘడియలు ; 28 అడుగులకు మూడుఘడియలు ; 19 అడుగులకు నాలుగు ఘడియలు ; 14 అడుగులకు అయిదు ఘడియలు ; $10\frac{1}{2}$ అడుగులకు ఆరు ఘడియలు ; 9 అడుగులకు యేడు ఘడియలు ; 6 అడుగులకు యెనిమిది ఘడియలు ; $4\frac{1}{2}$ అడుగులకు తొమ్మిది ఘడియలు ; 3 అడుగులకు పది ఘడియలు ; 2 అడుగులకు పదకుండు ఘడియలు ; $1\frac{1}{2}$ అడుగులకు పదిరెండు ఘడియలు ; 1 అడుగుకు పదమూడు ఘడియలు ; అర అడుగుకు పదునాలు ఘడియలు ; శూన్యఛ్ఛాయ అయితే పదిహేను ఘడియ లని తెలుసుకునేది.

(బి-బి)—

అసమగ్రము. వ్రాఁత సామాన్యము. తప్పులు లేకపోలేదు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇది(సంస్కృతభాగము) త్రై. క్యా. నెం 393 (b) రున వర్ణింపఁబడినదే. ఇందు ఖాతగణితము లేదు. వివిధస్వరూపక్షేత్రమానవిధులును ఆయా క్షేత్రములయొక్క స్వరూపవిన్యాసమును, అంకవిన్యాసమును, ఇంకను గణితసంబంధములగు కొన్ని యితరవిషయములును గలవు. కవిపేరింకను దెలియరాదు. 39 వ పత్రమునుండి "మావుల లెక్క" యనుశీర్షికతోఁ త్రైరాశిక విషయముం దెలుపు నొకసీసమాలిక 50 వ పత్రము వఱకున్నది. కర్త తెలియరాఁడు.

R. No. 320

Paper. $10\frac{3}{8}$ × 9 inches. Foll. 74. Lines, 20 on a page. Mode of writing, fair but incorrect. In good condition.

Restored in the year 1916-17 from a MS. of the Library.

(a) కామకళానిధి.

KĀMAKAḶĀNIDHI.

Foll. 1a—58b.

A treatise in erotics based on the Sanskrit works in this subject: by Nellūri Śivarāma Kavi, son of Sūramāmba and Vīrarāghava Kavi, the author of the Yādavarāghavapāṇḍavīyamu. The author was a disciple of Nivṛtti Śēsācalarṣi. The work was dedicated to Jayasiṁha, grandson of Ēkōji, who was the step-brother of Śivāji of the Bhōsala family and the ruler of the Cōḷa country. Śivāji is said to have conquered the Delhi Emperor and received the title Chatrapati. Ēkōji is stated to have defeated the kings that ruled the country lying to the south of the Narmada, to have set free the Pāṇḍya king from the yoke of the Mysore Raja, and to have ruled the Chōḷa country.

Complete in three Āsvāsas.

Beginning:

శా. శ్రీగౌరీసతి పెండ్లివేళ స్వశిగస్సీమంతచంద్రాంతరో
ద్యోగాత్మాకృతి యన్యకాంత యని తా నూహింప రత్నాంకురా

(?)భోగశ్రీశుభకాధృతిన్ మఱుఁగుగాఁ బూనించు దేవుండు ని
త్యాగారస్థితిఁ బ్రోచుఁగాత జయసింహస్వామి నెల్లప్పుడున్.

* * * *

మ. సకలాంధ్రోక్తుల కాంధ్రపాణిని యనన్ శాస్త్రంబుఁగల్పించిత
తృకృతిప్రత్యయనిర్ణయంబుకొఱకై భాష్యంబుఁ గావించి దే
శికుఁడై రాజులచేతఁ బూజ గొను నా శేషాచలర్షిన్ నిష్ప
త్తికులస్వామిని మద్గురున్ గొలుతు భక్తిన్ మానసాబ్జంబునన్.

క. ఆదిమకవులన్ వాల్మీ
క్యాదుల నాంధ్రు లగునన్నయాదుల మదిలోఁ
బాదుకొలిపి యధునాతను
లై తనరినబుధులఁ దలఁతు నతిమోదమునన్.

* * * *

వ. అని యిష్టదేవతావందనంబును . . గావించి . .
. . నొకకృప్రబంధంబు రచియింపవలయు నని నిశ్చయించియున్న
సమయంబున.

సీ. ఒకవంక . . . . .

నిండుకొలు వుండ జయసింహమండలేంద్రుఁ
డాశ్రితుం డగునన్నుఁ గాంచి యాదరమున.

చ. హితుఁడవు పాకనాట నుతికెక్కిన నెల్లురి వంశజాతుఁడీ
వతులిత సాహితీ పటిమ యాదవరాఘవ పాండవీయమన్
గృతి గల వీరరాఘవకవీంద్రుసుతుండవు కొద్దివాఁడవే
తతమతి సంస్కృతాంధ్రకవితానిరతా శివరామ సత్కవీ.

క. హితమతిఁ బండితపామర
మతమై పురుషార్థమై సమ . . .
. . . . పన్
జతురత రచియింపవలయు సరసులు మెచ్చన్.

వ. అని సగౌరవంబుగా . . . . కర్పూర తాంబూలంబుఁ
బెట్టినఁ బట్టి సకల జనులకు నావశ్యకం బయినపురుషార్థంబు కామశా

స్త్రం బడియును బహుమతంబుల సంకీర్ణం బగుటను గీర్వాణ భాషామయం బగుటను సర్వ సాధారణంబుగాదు కావున నది త్రిలింగభాషా రచితంబైనఁ దేటర్పై యుక్కలికాలంబున కనురాగసౌహార్దకరంబై గ్రాహ్యంబై సంరక్షణీయంబై యొప్పు . . . యీ కృతికిం బ్రారంభించితి. ఏతదాదియందుఁ దదీయ వంశావతారం బభివర్ణించెద.

సీ. అఖిల జగత్స్రష్ట . . . . . .
నతఁడు పొగడొందు . . . .
. . . . భాస్కరుండు

క. వానికి నిక్ష్వాకుఁడు . . .

క. ఆయిక్ష్వాకు కులంబున
శ్రీయుతులు దిలీప రఘు . . .

. . ఉదయ మంది రతుల ప్రౌఢిన్.

గీ. వారి కులమునఁ గలిగె నవార్యబలుఁడు
భోసలాభిధధాత్రీ ప్రభుం డతండు
హితమతిని హాట దేశంబు నేలుచును య
శంబు దిక్కుల నించె భాస్వరవిభూతి.

గీ. అతని పేరిట నా భాస్కరాన్వయంబు
భోసలకులం బనంగను పొగడు గనియె
నతనికిఁ బురోహితుఁడు గాధిసుతుఁడు గాన
ధాత్రి నతనికిఁ గౌశిక గోత్ర మమరు.

మ. అలగోత్రంబున సంభవించి . .
. . . .
. . . మాలోజి భూ
తలనాథుండు విరాజిలెన్ సకలవిద్యాభోజుఁడై యుద్ధరన్

* * * *

గీ. అమ్మహారాజు తనకు నర్ధాంగ లక్ష్మి
యగు నుమాదేవియందు శాహాక్షితీశుఁ
గనియె . . . . . .

* * * *

గీ. తనదు భుజశక్తియును శౌర్యధైర్యమహిమఁ
గాంచి ఢిల్లీశ్వరుఁడు సంతసించి చెలిమి
నాప్తుడై మహారాజ విఖ్యాతి నొసఁగ
స్థిరతరవిభూతిచేతఁ బ్రసిద్ధిఁ గనియె.

క. అలఘునుఁడు గుహుఁడు శుభలీ
లల వల్లిదేవసేనలఁ బరిణయమై
వెలయుగతి జిజాదేవిని
దులజాదేవిని ముదంబుతో వరియించెన్.

గీ. అల జిజాదేవియందు మహానుభావుఁ
డగు శివాజీనృపాలు వీరాధివీరుఁ
డైన శంభోజిరాజు నుదారవీల
నిద్దరఁ గుమారులను గాంచె నెసకమెసఁగ.

క. తులజాంబిక యగు రెండవ
లలనామణియందుఁ గనియె లాలితవిభవో
జ్జ్వలు నేకోజి మహీవిభుఁ
గలశాంబుధి పూర్ణచంద్రుఁ గాంచినమాడ్కిన్.

క. వారలలో నగ్రజుఁ డగు
సారమతి శివాజి (గజ) చంద్రుఁడు ఖాహా
ధారకరవాలధారా
దారితముఖరతురుష్కతతియై వెలసెన్.

మ. అతఁ డుద్వేల భుజాబలాఢ్యుఁడు తురుష్కాధీశుఁ డౌ పాదుశా
నతిశౌర్యాప్తిఁ దృణీకరించి బహుదేశాధ్యక్షులం గూర్చి సం
తతధాటీగతి హస్తిపట్టణముపై దండెత్తి పోరాడి ని
ర్జిత ఢిల్లీశ సమాఖ్యఁ జెందె నృపతిశ్రేణుల్ ప్రశంసింపఁగన్.

సీ. ఏవీరు తేజోదినేశున కవురంగ
జేబుపాచ్ఛా ఘూకశిశుక మయ్యె
నేవీరు సాయకాహికిఁ గ్రూరపారసీ
కకులంబు మూషికప్రకర మయ్యె

నేరాజు హయకోటి పోరాడ గోలకొం
డ బిజాపురంబులు తావు లయ్యె.

. . . .

ఎవ్వఁడేకాతపత్రమై యొసఁగ ధరణి
నేలుచును "ఛత్రపతి" యన మేలుగాంచె
. . . . శివాజి భూపాలకుండు.

* * * *

క. ఆవీరున కనుజుఁడు . . .
. . . . సేకోజి
క్ష్మావిభుఁడు . . . .

సీ. పారసీకారట్ట బాహ్లీకరాజానేయ
ఘోట్టాణ ధట్టముల్ గొలిచి నడువ
దండెత్తి నర్మదా దక్షిణావనిసీమఁ
గల భూపతుల నెల్లఁ గలఁచివైచి
చేరి కర్ణాటకక్షితి బెంగుళూరిలో
నిలిచి వింధ్యాచల తలమునందు
సతుల పంచద్రవిడాధీశ జయకృతా
క్షరపంక్తితో జయస్తంభము సలిపె(నిచి ?).

మరియు మైసూరి బలముచే మగ్నుఁడైన
పాండ్యరాజును రక్షించి ప్రబలుఁ డగుచుఁ
జోళరాజ్యంబుఁ గైకొని యేలుచుండె
రమ్యగుణశాలి యేకభూపాలమౌళి.

క. మానితగుణ సైభాయియు
యగునానుబాయి దీపాంబ లనఁ
శ్రీ నీలాభూరమణులఁ
(బోని) వధూమణుల నితఁడు మువుర వరించెఁ.

* * * *

క. ఆనరనాయకమణి విన
యానత యగుదీపమాంబయందుఁ గనెయశో

మానితుల మువురు తనయుల
శ్రీనిధుల గళావిశేష శేషుల నెంమిగా.

సీ. సకలదిగ్రాజన్య సన్నుతచరితుఁడై
ప్రౌఢిఁ గాంచిన శాహరాజవిభుఁడు
భామినీ నూతన పంచబాణాకృతిఁ
బొలుపొందు శరభోజ భూమిరమణుఁ
డనియతజాతయాయాతి యై బహురాజ్య (?)
సంపదఁ దగు తుళజ ప్రభుండు
సుమ్మూర్తుల వితాన మూర్ధన్యులై కళా
భోజులై భాస్కరతేజు లగుచుఁ
దనమదికి నింపు నింప సంతత విభూతి
న్యాయమార్గంబుఁ దప్ప కమేయమహిమఁ
జోళరాజ్యంబుఁ బాలించె శుభచరిత్రుఁ
డేక భూపాలఘనుఁడు వివేకధనుఁడు.

సీ. సుందరాకృతి యైన సుందరాంబాయియు
మాన్య యారాజకుమారబాయి
శుభతరచారిత్ర సుకుమారబాయియు
బాల యామోహన బాయిదేవి
రమణీయశీల యారామకుమారాంబ
లలితలక్షణ యగు లక్ష్మిబాయి
అనుపమతర భార్య యైన రాధాదేవి
సతి . . సద్గుణనిధి.
వీర లెనమంద్రు యాదవవిభుని యష్ట
మహిషుల వితానఁ దను నతి మహిమఁ గొలువ
విబుధ జనముల పాలిటి వేల్పనంగ
జగతి వర్ధిల్లుఁ దుళజరాజన్యవిభుఁడు.

సీ. అలయు . . బాయియందు సద్గుణనిధి
జనపాలమణి హరిశ్చంద్ర విభుని

ధర్మైకవసతి రాధాబాయియందు నృ
సింహవిక్రము జయసింహావిభుని
రమణీయ చరిత యగు రాజకుమారాంబ
యందు శేకోజి ధరాధినాథు
వరరూప యగును మాబాయియందు గుణాఢ్యుఁ
డైన ప్రతాపసింగావనీంద్రుఁ.

గాంచి నాల్గు భుజమ్ముల ఘనతఁ గాంచు
శ్రీమహావిష్ణు కైవడిఁ జెలఁగునపుడు
సేతుపతి గర్వహరణ ప్రసిద్ధకీర్తి
చారుతరమూర్తి తుళజరాట్చక్రవర్తి.

క. ఆరాకొమరులయందు

. . . హరిశ్చంద్ర ధ
రారమణుఁడు సూర్యవంశరత్నం బనఁగన్.

* * * *

క. ఆయన కనుఁజుడు .
. . . .
. జయసింహరాజధీరుఁడు వెలయున్
. . . .

* * * *

క. పంచద్రవిడావని తల
పంచజనాధీశ మత్తవారణ పటలీ
పంచాననబిరుదునకు వి
పంచీవాదన కళాప్రపంచజ్ఞునకున్.

* * *

క. అతుల ప్రతాప విభవో
న్నతికిన్ . . .

. . జయసింహ వసుమతీతలపతికిన్.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నా యొనర్పం బూనిన కామకళానిధి యను కామశాస్త్రంబునకుఁ బ్రారంభం బెట్టి దనిన.

గీ. వెలయు నఖిలభువనముల కధీశ్వరుండైన
కమలనాభునాభికమలమందు
సంభవించి బ్రహ్మసర్గంబునకు నధి
ష్ఠాత యయ్యెఁ బంచసాయకుండు.

End:

క. కాముకులకుఁ బ్రీతికరం
బై ముఖ్యమై భోగయోగ్యమై యీకృతి
. . . చంద్రతారక
మై మెఱయు త్రిలింగసుకవు లభినుతి సేయన్.

* * * *

మాలిని.

సలలితగుణజాలా సత్కళానందలోలా
విలసితబహులీలా విస్ఫురద్దానశీలా
అలఘుమతివిశాలా హారికీర్త్యాలవాలా
చలితవిమతసాలా సత్యవాక్యానుకూలా.

Colophon:

ఇది శ్రీగురుచరణారవిందమిళిందాయమానమానస నెల్లూరి వీరరాఘవామాత్యతనూభవ సూరమాంబాకుమార సంస్కృతాంధ్ర సాహిత్యసామ్రాజ్య సార్వభౌమ శివరామ నామ ప్రణీతంబైన కామకళానిధి యను కామశాస్త్రంబునందుఁ జతుర్థాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. నాల్గాశ్వాసములు. వ్రాఁత బాగుగనే యున్నది. తప్పులు మెండుగాఁ గలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతము లచ్చటచ్చట కలవు.

ఇది కొక్కోక రతిరహస్యము ననుసరించి నెల్లూరి శివరామ కవి యొనరించిన కళాశాస్త్రము. ఇతని తండ్రి యాదవరాఘవపాండవీయ కృతికర్త యగు వీరరాఘవ కవి. తల్లి సూరమాంబ. వీరు పాకనాటివారు. ఈ కవి నివృత్తి శేషాచలఋషి శిష్యుఁడు. ఈ గ్రంథము నీతఁడు శివాజి సవతి తమ్ముఁ డనుమఁడును జోళదేశమున కధిపతియు నగు జయసింహుని కంకితమొసంగెను. ఈ శివాజి ఢిల్లి పాచ్ఛా

మున్నగువారిని జయించి 'ఛత్రపతి' యను బిరుదము నందెను. ఈ జయసింహుని తాత ఏకోజి నర్మదానదికి దక్షిణపు వైపునఁ గల రాజుల నందఱను జయించెను. మైసూరివారి బారిఁ బడిన పాండ్యరాజును గాపాడెను. చోళరాజ్యము నాక్రమించుకొని యేలెను. ఈ రాజులు భోసల వంశమువారు. శేషించిన విషయము లుదాహృతభాగమువలనఁ గాన నగును.

(b) రతిరహస్యము.

RATIRAHASYAMU.

Foll. 58b—74a.

This is the same work as those described under R. Nos 6 and 152 *ante*. The author, Erranakavi, was the son of Kūcanāmātya and bore the titles of Aṣṭabhāṣākavitāpravīṇa and Navaghanṭāsuratrāṇa. The work was dedicated to Mallanamantri, son of Bhairava and Lakkamamba and the disciple of Tirumala Tiruvēngaḷācārya.

Incomplete. Contains the first Āśvāsa, with only the Ṣaṣṭhyantas in the introduction.

Beginning:

ఉ. శ్రీయును సత్యభామయును భజింపఁగ రాధికకుం బ్రమోదముం
జేయుచు గోపకామినులచిక్కని చన్నులఁబేరురంబునన్
రాయఁగఁ గౌఁగిలించి రతిరాజుఁ గృతార్థునిఁ జేయు గోపికా
నాయకుఁ డేలు గావుత భైరయ (వ) మల్లధీమణిన్. (?)

* * * *

క. తిరుమల తిరువేంగళగురు
పరమ కృపాలబ్ధ విభవ భావోత్తునకున్
. . . .

క. శ్రీచండలాంబవరకరు
ణాచరితునకు . . .

క. లకాంబా నందనునకు

. . . మల్లధీమంతునకున్.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన కొక్కోకం బనురతిరహస్యకళాశాస్త్రంబునకుం గథాసూత్రం బెట్టిదనిన.

క. శ్రీవైశ్యదత్త కౌతుక
భావిత కొక్కోకసత్ప్రబంధనిగుంభ
ప్రావీణ్యాధిపకల్పక
భావాక్యము తెలుఁగుతెఱఁగు లరయఁగవలయుఁ.

End:

మాలిని. తిరుమలగురుసేవా దృష్టభావస్వభావా
పరహితనిజభావా భామినీస్మర్యహావా
వరవితరణసేవా పార్థివశ్రీస్వభావా
నిరుపమగుణశౌర్యా నీతినిత్యప్రభావా.

Colophon:

ఇదిశ్రీమదష్టభాషాకవితాప్రవీణనవఖండ (ఘంట) సురత్రాణ, కూచనామాత్యపుత్ర యెల్లయనామధేయప్రణీతంబైన రతిరహస్యం బనుకొక్కోకకళాశాస్త్రంబు నందు ఇష్టదేవతాప్రార్థనంబును గృతిప తివంశవర్ణనంబును, స్త్రీజాతులును, గళాస్థానంబులును, దినభోగక్రమం బులును, వాతపైత్యశ్లేష్మప్రకృతులును, షణ్ణవద్వాదశాంగుళభేదంబులు ను, దేశసాత్మ్యంబులును, ఆలింగన నఖదంతక్షతాదిబాహ్యసురతోపచారం బులు నన్నది ప్రథమాశ్వాసము —

(వి-వి.)—

అసమగ్రము. ప్రథమాశ్వాసముమాత్రము. వ్రాఁత మంచిదే కాని తప్పులు చాలఁగలవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఏతద్రచయిత ఎల్లయ. కూచనామాత్యులపుత్రుఁడు. "అష్టభాషా కవితాప్రవీణ" "నవఘంటాసురత్రాణ" అనుబిరుదములు కలవాఁడు. ఈ గ్రంథము భైరవమల్లమంత్రికిఁ గృతియొసఁగఁబడినది ఈ మల్లమంత్రి లకొంట కొడుకు. తిరుమల తిరువేంగళాచార్యునిశిష్యుఁడు. ష ష్ఠ్యంతములుతప్ప తక్కినయవతరణికాభాగ మిందు లేదు. ఈ గ్రంథము పైస్త్రీ. క్యా. నె 6, 152 రుల వర్ణింపఁబడినదియే.

R. No. 321.

Paper. 10¾ × 9½ inches. Foll. 174. Lines, 20 on a page. Mode of writing, good and apparently correct. Condition, good.

Transcribed in the year 1916-17 from a MS of M.R.Ry. Cilukūri Sēsagiri Rao Garu of Kōṭipalli, Ramachandrapuram Taluk, Godavari District.

భగవద్గీత-సాంధ్రవ్యాఖ్యానము.

BHAGAVADGĪTA WITH TELUGU MEANING.

The Telugu commentary is said to have been written by Yōgīndrasūri and follows the Dvaita Vēdānta system of Ānandatīrtha

Incomplete; contains 1 to 17 Adhyāyas.

Beginning:

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః
మామకాః పాండవాశ్చైవ కిమకుర్వత సంజయ.

వ్యాఖ్యాతృశ్లోకాః.—

"గుణగణనిలయం పతిం రమాయాః
జగదఘదహనంచవాసపిశునమ్ (?)
మునికులతిలకంచ పూర్ణబోధం
గురు మపి పరమం గురుం చ వందే.

ఆనందభగవత్పాదాచార్యనిర్మితం (?)
వ్యాఖ్యాశ్చ భగవద్గీతాభాష్యం తత్కరుణాబలాత్
దేవం నారాయణం నత్వా సర్వోపనిషదర్చితమ్
పరిపూర్ణం గురుం చాపి గీతార్థం వక్ష్యేమి వేదతః" ?

టీక. హేసంజయ ధర్మక్షేత్రే = సకలసాధనంబై సాధుజనోపాసనపరమపవిత్రంబై శ్రీలక్ష్మీనారాయణవాసస్థానంబైన, కురుక్షేత్రే = కురుక్షేత్రమందు, సమవేతాః = కూడియున్నవంటి, యుయుత్సవః = కయ్యంబునకియ్యకొన్నవంటి, మామకాః = దుర్యోధనప్రముఖాస్మత్పుత్రశతంబును, పాండవాః = పాండునుహీపాలకపుత్రులైదుగురున్ను, కిం = ఏమి, అకుర్వత = చేసిరి.

End:

అశ్రద్ధయా హుతం దత్తం తప స్తప్తం కృతంచ యత్
అస దిత్యుచ్యతే పార్థ న చ తత్ప్రేత్య నో ఇహ.

టీక. హే పార్థ = ఓ అర్జున, అశ్రద్ధయా = భక్తిరాహిత్యంబుచేతను, హుతం = హుతముచేయునది, దత్తం = ఇయ్యబడ్డది, యత్ = ఏది,

తపః = తపస్సు, తప్తం = చేయబడ్డది, యత్ కృతం = ఇదికాక యే యేది అశ్రద్ధచేత చేయబడ్డమువంటిది అది, అసత్ ఇతి = అసత్తని ; ఉచ్యతే = చెప్పబడును. తత్ అది, ప్రేత్య = పొంది పరలోకసాధనంబు లేదేకదా, నో ఇహ = ఈలోకమందుసుఖంబు లేదు, అదినిమిత్తానను నిష్కామ్యంబు గాసత్వగుణంబాశ్రయించి శ్రీకృష్ణార్పణబుద్ధిగా క్షత్రియకులోచితం బైనయుద్ధమనియెడికర్మంబు చేసి మదనుగ్రహపాత్రుడవు కమ్మని నరునకు హరి యెరింగించిన వృత్తాంతంబు యధ్యాయార్థము. హరిః ఓంతత్సత్.

Colophon:

ఇతి శ్రీమహాభారతే శతసాహస్రసంహితాయాం వైయాసిక్యాం శ్రీభీష్మపర్వణి భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే యోగీంద్రసూరి విరచితాంధ్రభాషాటీకాయాం శ్రద్ధాత్రయవిభాగయోగోనామ సప్తదశోధ్యాయః.

(వి-వి.)—

పదునేడు అధ్యాయములు కలవు. వ్రాంత బాగుగా నున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇది భగవద్గీతకుఁ బ్రతిపదాంధ్రటీక. దీనిని యోగీంద్రసూరి యనునాతఁడు రచియించెను. ఈ టీక యానందభగవత్పాదాచార్యవ్యాఖ్యానము ననుసరించి వ్రాయఁబడినదఁట. ఇంతకన్ననధిక మింకేమియుఁ దెలియరాదు.

R. No. **322.**

Paper. 10½ × 8½ inches. Foll. 22. Lines, 18 on a page. Mode of writing, good but containing mistakes. Condition, good.

Transcribed in 1916-17 from a manuscript of M.R.Ry, Tāḍēpalli Gurumūrti Garu of Jonnāḍa, Ramachandrapuram taluk, Godavari district.

సంతానగోపాలశతకము.

SANTĀNAGŌPĀLAŚATAKAMU.

A centum of stanzas in Sīsa metre, in praise of God Santānagōpāla worshipped at Ellore, and dedicated to him. The author is Tippābhaṭla Vēṅkaṭaśivakavi, son of Liṅgāmbika and Varadasūri, and grand son of Sūrārya of Kauṇḍinyagōtra. Sanskrit notes called Sañjīvanī explaining certain words and added by the author are also found herein.

Complete (102 stanzas).

Beginning:

శ్రీగమ్యవ్యాదయానుసార సారసపత్ర
 నేత్ర నేత్రత్రయస్తోత్రమహిమ
హిమగిరివసుగిగ్యహీనకనద్ధీర
 ధీరజనోద్ధార ధారణాస
నాది యోగాంగక్రియావిచింతితపాద
 పాదలగ్నానంతవేదబృంద
బృందారకోచ్చయార్పితసప్తసంతాన
 సంతానతరుసమ సమరభీమ
భీమ శత్రువినాశ నాగమదేభ
తుండసన్నిభకౌశలదోర్విలాస
సరసదరహాస యేలూరిపురనివాస
గోపికాలోల సంతానగోపబాల.

ఏషాం పద్యానా మవసానే ప్రయోజితా స్సాంతశబ్దాః అపురూప (?) కోశేషు స్థితా అత ఏవ వ్యుత్పన్నాః వ్యుత్పన్నానాం స్ఫుటీకరణార్థం మయాస్పష్టం యథాభవతితథావిలిఖ్యంతేతద్యథా :—దోర్విలాసో నామ భుజలీలా. అదంతః పుంసి. ఇతి నానార్థరత్నమాలా.

End:

సీ. సౌరిది నాపస్తంబసూత్రుఁడఁ గౌండిన్య
 గోత్రుఁడ సూరార్యపౌత్రుఁడ వర
దావ్వనసూరి లింగాంబికాపుత్రుఁడఁ
 గామసూర్యనుజుఁడ రామయాహ్వ
నకుఁ గోనయాభిధునకును బూర్వజుఁడఁ (వి)
 ప్పాభట్లవంశ్యుఁడ పంచవింశ
దబ్దవయస్కుఁడ నఖిలవేదాంతాది
 సతర్కళాచతురుఁడ సంస్కృతాంధ్ర
భాషణవిశేషశబ్దగుంభనకవిత్వ
రసికుఁడ సుధీయుతుఁడ వేంకటశివకవిని
జెప్పితిని నీదుశతక మాశ్రితనివాస
సరసదరహాస ౧౦౧

నివాసో నామగృహః. అదంతః పుం సీత్యమరః.

సీ. . . . .

మాసత్త్వయనవర్షమాహితోత్స
వాదులు సల్పుపద్మాన్వయాంబుధిచంద్రుఁ
డవు వేంకటనరసింహప్పరావు
బహాదరుతోఁ జెప్పి బాగుగ నీకునే
సంకింతంబుగ . . . .
. . . . పాలిక
. చోవ్పున భూమి నాసోమసూర్య
తారకంబుగ నిప్పించి దయను జూడు
మయ్య పునరుదయోద్ధృతానంతదాస
సరసదరహాస . . . . .

Colophon :

దాసోనామభక్తః అదంతః పుం సీత్యమరః.
ఇతి తిప్పాభట్ల వేంకటశివసూరి
విరచితాయాం సంజీవనీసమాఖ్యా
యాం సంతానగోపాలశ . . .

(వి-వి.)—

సంపూర్ణము, (౧౦౨ పద్యములు). వ్రాఁత యందముగానే యున్నది. తప్పులును గలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతము కొంత కాన్పించుచున్నది.

ఇది ఏలూరిలోనుండుసంతానగోపాలున కంకితము సేయఁబడినది. "సరసదరహాస యేలూరిపురనివాస గోపికాలోల సంతానగోపబాల" యను మకుటముగల సీసపద్యశతకము. కృష్ణస్తుత్యాత్మకము.

తిప్పాభట్లవేంకటశివకవి యీశతకమును రచించెను. ఈతఁడు లింగాంబికావరదసూరుల పుత్రుఁడు. కౌండిన్యగోత్రుఁడు. ఈతనితాత సూరార్యుఁడఁట.

ఈతఁడే యీ గ్రంథమునకు 'సంజీవని' యనునామముగల యొక సంస్కృతటిప్పణిని రచియించెను. అదియు నిందుఁ గలదు.

R. No. 323.

Paper. $10\frac{5}{8} \times$ [illegible] **inches. Foll 18. Lines, 20 on a page. Mode of writing, fair but not quite free from mistakes. Condition, good.**

Transcribed in the year 1916-17 from a MS. of M.R.Ry. Susarla Subrahmaṇya Cayanulu garu of Maṇdapēta, Ramachandrapuram taluk, Godavari district.

శ్రీ గుణరత్నకోశము.

ŚRĪGUṆARĀTNĀKŌŚAMU.

A rendering into Telugu stanzas of the Sanskrit work Srīguṇaratnakōśa of Parāśarabhaṭṭa (which is in praise of Goddess Lakṣmī). The author is Susarla Subrahmaṇyakavi, son of Mahālakṣmi and Pāpayasōmayāji of Śālāvatagōtra (belonging to the Viśvāmitra family), and disciple of Brahmavajva, Rāma and Lakṣmaṇa. The work was dedicated at the instance of Punnamarāju Rāmacandra to God Harihara of Māṇḍvayāpura (Mandapēta) near Dākṣārāma (which is stated to be the residence of the author).

Incomplete, containing 48 stanzas besides the prefatory portion.

Beginning:

ఉ. శ్రీవిధివిష్ణుశంకరుల సేవకరక్షకులై మహాత్ములన్
గోవనితేందిరాద్రిజలఁ గూడి యలౌకికు లయ్యు లోకవి
ద్యావిభవంబుఁ జూపిన గుణాకరులన్ త్రిజగత్కుటుంబులన్
భావమునం దలంచెద నభంగురభక్తి నభీష్టసిద్ధికిన్.

శా. శ్రౌతస్మార్తములన్ ప్రయోగసరణీచాతుర్యయుక్తిన్ బుధ
వ్రాతం బెన్నఁగఁ జెప్పి యాజుషమహాగ్రంథత్రయిన్ లక్షణో
పేతస్ఫీతపదక్రమంబు లొగి నేర్పెన్ ధాత్రి సర్వేశ్వర
ఖ్యాతిన్ మించినయజ్వ మజ్జనకుఁ డయ్యార్యున్ ప్రశంసించెన్.

చ. తొలుతఁ ద్రిభాష్యరత్నమును దొమ్మిదిశిక్షలు వానిభాష్యముల్
బలుసరవాస్యపద్ధతులఁ బాఠము చెప్పియు నాదుమానసం
బలర జటావఘానవిధ మంతయు నాకు దయార్ద్రదృష్టిచేఁ
దెలిపినబ్రహ్మయజ్వవిబుధేంద్రునిపాదము లేను గొల్చెదన్.

క. అవ్యయతత్త్వజ్ఞానసు
ద్రవ్యముగాఁ గలుగు రామలక్ష్మణబుధులన్
కావ్యాలంకృతినాటక
భవ్యవ్యాకరణగురుల భావింతు మదిన్.

శా. శ్రీమద్రాజమహేంద్రనామనగరీశ్రీదుర్గగర్వస్థితా
సామాన్యస్ఫురమాణదక్షపురపశ్చాద్భాగతుల్యానదీ
గ్రామణ్యంతికపూర్వదిక్ప్రథితతీరప్రాంతవిద్యోతిత
శ్రీమాండవ్యపురీవరం బలరె ధాత్రీనూతనస్వర్గమై.

ఉ. ఆపురినుండు . . . .

క. విస్మయకరచరితశ్రౌ
తస్మార్తాచారనిరత తత్పురవరగా
మాస్మృతిదోషవ్యాపా
త్యస్మద్వంశావతార మదియెట్లన్నన్.

క. ఆ గాధిపట్టివంశ
శ్రీగరిమకు హేతువగుచుఁ జెలువొంది తపః
ప్రాగల్భ్యముక్తసంస్కృతి
రాగుఁడు శాలావతర్షి రంజిలె జగతిన్.

సీ. శాలావతసగోత్ర సంభవుఁడై వేద
వేదాంగములు బాల్యవేళ నేర్చి
. . . వ్యాఘ్రేశ్వరసోమయాజి
(వసుధ) వర్ధిల్లె సుసరలాన్వయమునందు.

మ. ధర వ్యాఘ్రేశ్వరసోమయాజి సుతరత్నంబై సుసర్లాన్వయా
బ్ధిరమాసోదరుఁడై సమగ్రతరవిద్యాబ్ధి (?) భా
స్వరసర్వేశ్వరసోమయాజి తనరెన్ సర్వజ్ఞుఁడై భాగ్యబం
ధురుఁడై వందితసత్కవీంద్రజనతా స్తోతవ్యధీశాలియై.

క. తలిదండ్రు లతని బాల్యపుఁ
బలుకులు విని ప్రేమఁజిన్నపాపఁడ యనుచున్
బిలిచిరి పిలిచిన నీఘనుఁ
డలరెన్ బాపయ్యసోమయాజియనంగన్.

సీ-గీ. . . . పాపయ్యసోమయాజివరుపత్ని
యై పరమసాధ్వి యనఁగ విఖ్యాతిఁ బూనె
సురుచిదీవి మహాలక్ష్మిసోమిదేవి

క. సుతుఁడను వారికి శాలా
వతగోత్రుఁడ సుసరలాన్వవాయోద్భవుఁడన్
హితుఁడను కవిబుధులకు నే
ధృతసుబ్రహ్మణ్యనామధేయుఁడ జగతిన్.

* * * *

క. ఒకనాఁడు శ్రీజనార్దను
నకు శ్రీమదగస్త్యదేవునకు నగుసేవల్
ప్రకటముగ జరగువేళన్
సకలప్రజ కూడినట్టిసభ నిటునడిచెన్.

* * * *

వ. ఇట్లు ప్రశంసించి యనంతరంబ సభాగతుండనైన నన్నవలోకించి.

క. ఎన్నఁగ భాషాద్వయమున
నున్నతకవితాసమృద్ధి నొనరితి వని నన్
బున్నమరాజకులీనుఁడు
సన్నుతచర్యుఁడు రామచంద్రుం డనియెన్.

వ అది యెట్లనిన.

ఉ. శ్రీగుణరత్నకోశ మను చెల్వగుసంస్కృతపద్యకావ్యమున్
భోగిశయాన రంగపతిపుత్రపరాశరభట్టరార్యు లే
లాగునఁ జేసి రట్లుప్రబలంబున నాంధ్రము సేయుఁడీ మహా
భోగము భాగ్యమున్ యశము పుత్రసమృద్ధియు మీకు నయ్యెడున్.

వ. ఇట్లు ప్రార్థించి తాంబూలం బొసంగిన . . . . .
నిజతల్పంబున నిమీలితాక్షుండనై యున్న సమయంబున.

సీ-గీ. . . . .
హరిహరాత్మకుఁ డైనట్టి పరమపురుషుఁ
డొకఁడునాయందుఁ దనప్రేమ ప్రకటముగను

దర్శనం బిచ్చె నాజగత్పతిని జూచి
సన్నుతించితినిట్లు హర్షంబుమిగుల.

సీ. . . . .
మాండవ్యపురధామ మానితస్థేమ ఖం
డితరిపుతోమ గాండీవిసోమ

మ. నుతిగావించిన . . . . . .
. . శ్రీగుణరత్నకోశమదియాంధ్రంబొప్పఁగాఁ జేయుమా.

మ. అని యంతర్హితుఁడైన . . . .
. . . నాంధ్రరీతి నొనరింపం బూనితిన్ ధీరతన్.

క. హరిహరభావైక్యవిభా
స్వరమూర్తికి మానిచిత్తవృత్తికి వాగీ
శ్వరనుతకీర్తికి నరిదర
కరవిస్ఫూర్తికి నిరస్తగహనార్తి కొగిన్.

వ. సద్భక్తి సమర్పితంబు సేయఁ దలంచి.

క. ధీరపరాశరభట్టర
సూరివతంసప్రబంధసూక్త్యర్థముచే
నేరచియింపఁగఁ బూనుమ
హారమ్యాంధ్రప్రబంధ మది యెట్లంటే.

శ్లో. శ్రియై సమస్తచిదచిద్విధానవ్యసనం హరేః
అంగీకారిభి రాలోకై స్సార్థయంత్యై కృతోంజలిః.

క. రంగేశాఖిలచిదచి
త్సంగతసుజగద్విధివ్యసనమును నిజదృ
ష్ట్యంగీకారముచేత ను
సాంగముగాఁ జేయుసిరికి సాంజలియగుదున్.

End:

శ్లో. యది మనుజతిరశ్చాం లీలయా తుల్యవృత్తే
రనుజను రనురూపా దేవి నావాతరిష్యః

అసరస మభవిష్య స్సర్మనాథస్య మాత
ర్దరదళదరవిందోదంతకాంతాయతాక్షి!

పద్యము.

మ. నరతిర్యక్ప్రమవృత్తి లీలఁ గని నీనాథుండు జన్మింపఁ ద
ద్వరజన్మంబుల కానురూప్యముగఁ బద్మా నీవు జన్మింపవే
నిరసాపేతము తత్కథాతూవాలసముస్మేషంబు కించిద్దళ
త్సరసీజాంతరకాంతదీర్ఘనయనద్వంద్వా మదంబా సిరీ!

(వి-వి.)—

అసమగ్రము. (నలువది యొనిమిది పద్యములు. వాని మూలశ్లోకములు). వ్రాఁత యంతమంచిది కాదు. తప్పులు లేకపోలేదు శైథిల్యపాతములు లేవు.

ఇది సంస్కృతమునఁ బరాశరభట్టరువారిచే రచియింపబడిన శ్రీగుణరత్నకోశమునకు సుసర్లసుబ్రహ్మణ్యకవిగారి యాంధ్రీకరణము. సంస్కృతశ్లోకములు, వానికి సరియగు నాంధ్రపద్యములు. మహాలక్ష్మికిఁ బాపయ్య సోమయాజులకుఁ బుత్రుఁ డగునీకవి శాలావతగోత్రుఁడు, శాలావతుఁడు కుశికవంశములోనివాఁడట. పున్నమరాజు రామచంద్రుఁ డనువాని ప్రోత్సాహమున దీని నీతఁడు తెల్గించెను. ఈకవి రాజమహేంద్రవరమువద్దనుండు దాక్షారామసమీపమున మాండవ్యపురి (మండపేట.)? యందుండెడివాఁడు. ఆ మాండవ్యపురమునందు నెలకొన్న హరిహరసాథున కీ గ్రంథ మంకితము సేయఁబడినది. ఈతని గురువులు బ్రహ్మయజ్వ, రామలక్ష్మణులు అనువారు.

R. No 324.

Paper. 10⅝ × 9½ inches. Foll. 51. Lines, 20 in a page. Mode of writing, not good and not correct. Good.

Restored in 1914–15 from a MS. of the Library

ఔషధయోగములు.

AUṢADHAYŌGAMULU.

Gives a number of medical prescriptions both in Sanskrit and in Telugu.

Incomplete.

Beginning :

వెర్రికి.

బ్రొమ్మకచ్చెరుదుంపల దెచ్చి పైపెచ్చు దీసి రోట వేసి కుమ్మి రసం దీసి ఆరసంలో పచ్చిపోకంత్త నవాకు జిలకర పచ్చిపోకంత ముద్ద కలిపేది అంతా అరకాలెడుచేసేది. ప్రొద్దుప్రొద్దున అరసోలెడుసిరసం రెండుప్రొద్దులు యిచ్చేది. యీ అవుషుదాన పైత్యవెఱ్ఱి మానును.

End :

ఆవెనుక రసంపోసి కలిపి దంచేది. లేహం రసం కలియను దంచి అరచేతిలో కడిగి చూడగాను రసం యేమాత్రం కనిపిస్తేను మల్లా దంచి కడిగితె రసం కనిపించకుంటే చాలించేది. ఇందులో నిమ్మపంటిరసం యింతని . . . . గొట్టుపికర్రలంతేసి వుండలు చేసి కలివంటకం తినేది. పల్పువంటకం.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత బాగైనదికాదు. తప్పు లున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు కలవు.

ఇందు వివిధము లగునౌషధయోగములు గలవు. తెనుఁగుపద్యములు కొన్ని సంస్కృతశ్లోకములు కొన్ని విడిమాటలు చాలవఱకును గలవు. కూర్పరి యెవ్వరో.

R. No. **325**.

Paper. 10¾ × 9½ inches. Foll. 146. Lines, 20 in a page. Mode of writing, fair but not quite free from mistakes. Good.

Transcribed in 1916-17 from a MS. of M.R.Ry. Īraṅki Veṅkaṭa Raogāru of Annavaram, Tuni taluk, Gōdāvari district.

చంపూరామాయణము.

CAMPŪRĀMĀYAṆAMU

A Telugu rendering of Bhōja's Campū-Rāmāyaṇa (Sanskrit) by Bulusu Sītārāmakavi, son of Viśvēśvarayājva of Gautamasagōtra. The work was dedicated to Sirigāmpurapu Vīrarāghava and Bhāgana Pantulu of Bhāradvājagōtra.

Complete.

Beginning:

శా. శ్రీమద్విష్ణుఁ డనంతమూర్తి ధృతలక్ష్మీలక్షణుం డాత్మవి
ద్యామూలస్థితవిష్టపత్రితయముఖ్యప్రాణనాథుండు బల్
ప్రేమన్ శ్రీసిరిగాంపురాన్వయుల నుగ్వీదేవతాచంద్రులన్
శ్రీమంతుం డగు వీరరాఘవఘనున్ శ్రీభాగనన్ బ్రోవుతన్.

* * * *

క. అని యివ్విధమున బలుకే
వన లాసఁగుచు నున్నహితుని ధర గౌతమగో
త్రుని ననుసీతారామునిఁ
గనుఁగొని యొకనాఁడు మదిని గౌతుక మలరన్.

* * * *

క. . . . .
శ్రీగరిమ వీరరాఘవ
భాగనపండితులు గురుతఁ బల్కెడి కరుణన్.
. . . .

క. శింజిగురువంటికవనము
రంజిలు నీవదనతామరసమున వాణీ
మంజీరయుగళమంజుల
శింజితములప్రోఁత బులుసుసీతారామా.

చ. కులుకుమ్మధూర్తిగుంభనలఁ గోమలతం గనుపట్టు తేనియ
ల్వెలువడుభోజచంపు రఘువీరునివృత్తముఁ జెప్ప రెవ్వరున్
దెలుఁగున మున్నవీశ్వరులు నీ వది సేవధిగాఁ దలంచి మి
కిలి సరసంబుగాఁగఁ దెనిఁగింపు మటంచు బహూకరింపఁగన్.

గీ. తగుదుఁ దగ నటంచుఁ దలఁచక బాహులే
యప్రసాదగరిమ నట్లచేయ
నియ్యకొంటిఁ దతక్ర్యతీశ్వరవంశప్ర
శంస సేతుఁ దొలుతఁ జతురగతిని.

సీ. సర్వకూటస్థుఁ డౌచతురాస్యుఁ డేకాస్యుఁ
డైభగద్వాజసమాఖ్యుఁ దనరి
యేమహాన్వయరాజ మిరవొందఁగఁ బవిత్ర
గోత్రర్షి యయ్యె నెకుడుఁప్రకాశ

రేలుఁబగ శ్లోకరీతిగా నుండని
 పుండరీకఘుకన్నఁ బొసఁగుచున్నఁ
దనుచు నేయింటఁ బ్రియంబున సిరి గాఁపు
 రము సేయు సిరిగాంపురపుగృహాఖ్యఁ

దనరెె నట్టిమహాసురోత్తమకులాధి
నాయకుం డగుకోనేటిరాయఁడలరు
వేంకటనృసింహుఁ డను పేరు వేలుకలిగి
యతనిసతి లక్ష్మియను పేర నతిశయిల్లు.

క. ఆయిర్వురకును దిరుమల
రాయఁడు జనియించె జెలువురాయఁ డతనికిఁ
బ్రేయసి భాగీరథయనఁ
గాయజరిపురాణివగిది ఘనకీర్తిఁదగెఁ.

గీ. అట్టిదంపతులకుఁ బుత్రు లవతరించి
రౌర శ్రీవేంకటాచలనారసింహు
లనఁగ వేదాద్రిసుబ్బరాయాఖ్యులనఁగ
ధాత మోములభాతి వేదములరీతి.

ఉ. వారలతోడఁ బుట్టి రనవద్యచరిత్రలు లక్ష్మణాంబయుం
 దీరగుబుచ్చమాంబికయుఁ దిర్మలనా ముగు రం

వసంతతిలకము.

ఆవేంకటాచలసమాఖ్యుఁడు ముప్పవార
శ్రీవంశచంద్రనరసింహతనూజలక్ష్మీ
దేవీకరాబ్జము విధిం గొని సర్వధర్మ
శ్రీవర్ధమానుఁ డయిచెందె ననంతకీర్తిఁ.

గీ. అట్టిలక్ష్మ(మ్మ)కును జోగమాంబయనఁగఁ
దనరు నామాంతరం బట్టిధర్మపత్ని
యందు సంతతిఁ గనె వేంకటాద్రినాథుఁ
డద్రినాథుఁడు మేనకయందుఁ బోలె.

వ. అట్టిసంతానంబును.

* * *

సీ. నరసమ్మ యననగ్రనందన యైపుట్టె
నాయమతోడ డాయంగ వీర
రాఘవపండితగ్రామణి జనియించె
నమ్మేటితోడ డాయంగఁ బుట్టె
భాగన్నపంతులప్పండితేంద్రునితోడ
నవతరించెను నాగమాంబతోడ
నందుమతత్కృతిపతులు

. . . . వృద్ధిఁ బొంది
రాశ్రితావనపరతంత్రులై చెలంగి.

గీ. వీరరాఘవుండు వేంకటలక్ష్మివి
భుండు సర్వధర్మములు రచింప
భాగనార్యుఁ డౌర బాగు సావిత్రివి
భుండు తదనుమతమె పూని నడచె.

క. బలరామకృష్ణులకు నె
చ్చెలి యగునర్జునుఁడువోలె సింగితపుమహా
కులజుఁడు వేంకటరాయం
డెలమిని గొల్వంగ నుండు రిర్వురు వారల్.

క. వాగీశజనకశాంతుల
కాగతసత్కీర్తిపూరితాశాంతులకున్
శ్రీగురుకువీరరాఘవ
భాగనపంతులకు సత్ప్రభావంతులకున్.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నా తెనిఁగింపంబూనిన చంపూరామాయణప్రకారం బెట్టిదనిన—

ఉ. శ్రీనిగమద్రుమార్గమునఁ జెల్వగుపల్లవ మంతరాయశై
లానిమిషేంద్రహేతి లసదంబుజడంబరచౌర్యనిఘ్న మీ

శౌనసుతాంఘ్రియుగ్మము ప్రసన్నత మీఱఁగ మాకు సంతత
శ్రీ నిడుఁ గాత వేల్పోకనిఁ జేరి భజింపక యుండునట్లుగన్.

End:

మ. విజయు ల్లక్ష్ములు గొల్వఁ బ్రేమమున నుర్వీపుత్రితో నమ్మహా
భుజుఁ డారీతిఁ బురంబుఁ జొచ్చియు విజాప్త శ్రేష్ఠకసీపుత్రుఁడ
రర్జుఁడు స్మన్నగువార లాజ్ఞఁగొని సత్కారంబు గా నిండ్ల కేఁ
గ జగం బేలుచు దీర్ఘకాల మతిసౌఖ్యం బొందె సత్కీర్తిచేన్.

*   *   *   *

నర్కటకము.

పరమదయాకరా విగతపంక గుణాభరణా
నిరుపమదానదర్పితవనీపక సాధుమతీ
గరుడగజాధిరూఢపదకంజమధువ్రత స
త్పురుషవరేణ్య దివ్యమణిభూషణకాంతియుతా.

Colophon:

ఇది శ్రీబులుసు వీరేశ్వరయజ్వకుమార కుమారచరణారవిందవందనా నందసందీపితాంధ్రగీర్వాణకవిత్వాభిరామసీతారామప్రణీతంబైన చంపూరామాయణం బనుమహాప్రబంధంబునందు యుద్ధకాండంబు సర్వంబు షష్ఠాశ్వాసము.

"ధరణీసురపుంగవుఁ డగు
శిరిగాంపుర వంశవార్ధిశీతాంశునకున్
చిరకాలంబు వచింపగఁ
జరవేగమ వ్రాసెఁ జంపుసంపూర్ణముగన్.

అనియు—

విశ్వావసు జ్యేష్ఠ బ 30 లు సరిర్ బుల్సు సీతారామశాస్త్రుల్లగారి వ్రాసినప్రతినున్నక్రమంగాను రావర్తివెంకన్న వ్రాసెను."

అనియునీగ్రంథముయొకర్తుదను గలదు.

(వి-వి.)—

సంపూర్ణము వ్రాఁత యంతమేలైనది కాదు. తప్పులు లేకపో లేదు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఈ చంపూరామాయణాంధ్రీకరణము బులుసుసీతారామకవిచేఁ జేయఁబడినది. ఇతనితండ్రి విశ్వేశ్వరయజ్వ. వీరు గౌతమసగోత్రులు. దీని నీతండు సిరిగాంపురపువీరరాఘవభాగనార్యులకుఁ గృతియొసంగెను. వీరు భారద్వాజసగోత్రులు.

R. No. 326.

Paper. 10⅞ × 9⅛ inches. Foll. 10. Lines, 20 in a page. Mode of writing, fair but erroneous. Good.

Transcribed in 1916-17 from a MS. of M.R.Ry. Nāgam Veṅkannadoragāru, Chēmavaram, Tuni, Gōdāvari district.

ఆంధ్రపాండవగీత.

ANDHRAPĀṆḌAVAGĪTA.

A Telugu rendering of the Sanskrit work, Pāṇḍavagītā, which is in praise of Śrī-Kṛṣṇa. The author is stated to be the son of Mantravādi Vēṅkaṭapati. The work was dedicated to God Kastūri Raṅga, worshipped at Srirangam.

Complete.

Beginning:

క. శ్రీరంగనాయికాకుచ
సారంగమదానుషంగచంచద్వక్షో
దాధృతరథాంగా (?)
కారుణ్యయుతాంతరంగ కస్తురిరంగా.

క. అవధారు దేవ భువిఁ బాం
డవగీతలు సంస్కృతంబునందానివై(?)
భవముల తెల్పఁగ నవి నే
వివరించెద నాంధ్రభాష విశదము గాఁగన్.

End:

ఉ. మంగళ ముల్లసద్గరుడమండితకేతన విష్ణురూప స
న్మంగళ మంబుజాక్ష రిపుమర్దన యోమధుసూదనా జయ
న్మంగళ మిందిరానయనమత్తచకోరసుధాకరాశుభ
న్మంగళ మయ్య నీకు వినుమా ఘనమా ననుఁ గాచు కీర్తితన్.

చ. పటుతరవాగ్విలాసమున పాండవగీతలు సంస్కృతార్థము
న్నటులఁ దెనుంగుబాస వెలయన్ రచియించితి మంత్రవాదివేం
కటపతికూర్మినందనుఁడఁ గస్తురిరంగ కవేరజానదీ
తటమున రంగనాథుఁ డగుదానవవైరికి నంకితంబుగన్.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యంత తిన్ననిది కాదు. తప్పులు కలవు. శైథిల్యపాతములు లేవు.

ఇదిసంస్కృతపాండవగీతలకు సరియైనతెనుఁగు. మంత్రవాది వేంకటపతిపుత్రుఁడఁట రచయిత. శ్రీరంగమునందలి కస్తురిరంగనికిఁ గృతి యీఁబడినది.

R. No. 327.

Paper. $10\frac{5}{8} \times 9\frac{1}{2}$ inches. Foll. 16. Lines, 20 in page. Mode of writing, fair but incorrect. Good.

(*a*) స్త్రీవర్ణనము.

STRĪVARṆANAMU.

Foll. 1*a*—7*a*.

Transcribed in 1916-17 from a MS. of M.R.Ry. Vāḍrēvu Vīrannagāru of Pātakōṭa, Rāmachandrapuram taluk, Gōdāvari district.

Stanzas describing the beauty of a woman from head to foot, and compiled from works like the Āmuktamālyada, the Vasucaritra, etc.

Complete.

Beginning:

(కేశవర్ణనము)

శా. హేమాభాంగవిభాధరారుణిమవక్త్రేందుప్రభాశ్రీలఁ ద
ద్భామారత్నము పొందదయ్యె మును దత్తద్వర్ణయుక్తాఖ్యలన్
శ్యామాత్వఁ బలిగర్వధూర్వహకచచ్ఛాయాచ్ఛటం గాంచె నాఁ
గా ము న్నర్వి శిరఃప్రధాన మనువాక్యం బెమ్మెయిన్ దప్పునే.

End :

(పాదముల వర్ణన)

* * * *

ఉ. భామపదద్వయం బడుగుఁ బాయక కొల్చుసరోజరేఖలన్
శ్రీ మెఱయన్ భజించి మధుజృంభణచేమొనచూపుపల్లవ
స్తోమము సౌకుమార్యమును శోభయుఁ గైకొనఁ బోలుఁ గానిచోఁ
గోమలతారుణత్వములు కోల్పడునే యివి నాఁడునాఁటికిన్.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యంత తిన్ననైనది కాదు. తప్పులు కలవు. శైథిల్యపాతములు కాన్పింపవు.

ఇందుఁ గేశాదిపాదపర్యంతము క్రమముగ స్త్రీవర్ణనము చేయఁబడినది. ఆవర్ణనములు ప్రసిద్ధము లగువసుచరిత్ర ఆముక్తమాల్యద మొదలగు ప్రబంధములనుండి కైకొనఁబడినవి. కూర్చినవా రెవ్వరో తెలియరాదు.

(*b*) సభాపతిలక్షణము.

SABHĀPATILAKṢAṆAMU.

Foll. 9*a*—16*a*. Fol. 8 is blank.

Transcribed in 1916–17 from a MS. of M.R Ry. Dēvarakoṇḍa Veṅkaṭarāmayyagāru of Kapileswarapuram, Gōdāvari district.

Gives the qualities necessary in a president of councils (royal darbars).

Complete.

Beginning :

క. శ్రీరమ్యుఁడు సంతతశ్రీ
గారుఁడు రాజాన్వయప్రకాశుఁడు సతతా
నూధుఁడు సకలకళా(?)
పారాయణుఁ డనఁగ నాసభాపతియొప్పున్.

క. తరుణుం డై నవరత్నా
భరణుం డై గంధపుష్పపరిమళయుతుఁ డై

పరనారీవర్జితుఁడై
బరఁగినవాఁ డమరు నాసభాపతి యనఁగన్.

వ. ఇట్లు కొలువున్న సభాపతిలక్షణం బఖిలజగదుత్పత్తిహేతుం డైన బ్రహ్మదేవునివామదక్షిణభుజంబులం దుద్భవం బైన . . . . పరీక్షిన్న రేంద్రుం డొక్కనాఁడు కొలువున్నయెడ నారదుం డరుగుదెంచిన . . . . .

End:

బ్రహ్మప్రతిష్ఠ వనప్రతిష్ఠ దేవప్రతిష్ఠలు సేయుచుఁ బరిభ్రష్టరాజ్యంబులు నిలుపుటయు నిదియాదిగాఁగల్గుధర్మప్రవర్తనలతెఱంగెఱింగి పాపంబులం బొరయక రాజ్యంబు సేయునతఁడుసభాపతి యనంబరఁగును.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యంత మేలైనది కాదు. తప్పు లున్నవి. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇందువచనరూపమున సభాపతి(రాజు) యగువానికివలయుగుణములు, లక్షణములు వర్ణింపఁబడినవి. రచయితయెవ్వఁడో గుర్తింపరాదు.

R. No. 328.

Paper. 10¾ × 9½ inches. Foll. 130. Lines, 20 in a page. Mode of writing, fair but not correct Good

Restored in 1916-17 from the Library MS. described under R. No. 202A

చిత్రభారతము.

CITRABHĀRATAMU.

Same work as the one described under R. No. 202 ante.

Incomplete.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత యంత మేలైనది కాదు. తప్పులుకలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములుకలవు.

ఇది ఆర్. నెం 202 దున వర్ణింపఁబడినది.

R. No. **329**.

Paper. 10¾ × 9⅝ inches. Foll. 50. Lines, 20 in a page. Mode of writing, good but not correct. Good.

Transcribed in 1916–17 from the MS. of M.R.Ry. Jayanti Jōgannagāru, Hamsavaram, Tuni taluk, Gōdāvari district.

నృసింహగణితము (సమూలము).

NṚSIMHAGAṆITAMU (WITH TEXT)

A treatise in astronomy explaining the rules for the preparation of Hindu almanacs. Sanskrit stanzas are herein given with word-for-word Telugu meaning.

Beginning:

షష్టి(౬౦)ఘ్నశశికర(౨౧)(?)వ్యపగతసంవత్సరేణ సమ్మిశ్రమ్
నవగగనాబ్ధి (౪౯)సమేతం-శకనృపకాలం విజానీయాత్.

టీక. అ ౬౦ పెట్టుకొని ౨౧టగుణించి ప్రభవాదిగతసంవత్సరాలు కలియఁగూడి అందులోను (౪౦౯) ఇవి కలియగూడితేను శకవర్షాలు అవును.

End:

ఇంకను షడశీతిముఖాలు తెచ్చే అందుకు.

శ్లో. మిథునేష్టాదశ(౧౮)చైవకన్యాయాంతుచతుర్దశ(౧౪)
ధనుష్షడ్వింశతి(౬)శ్చైవ మీనే ద్వావింశతి(౩౨)స్స్మృ
[తమ్.

టీక. అని సూర్యుఁడు మిథునకన్యధనుర్మీనాలయందు వుండగాను షడశీతులు వుండును. ఇందుకు ధ్రువాలు మిథునం ౨-౧౮-౦-౦. స్ఫుటసూర్యుడు యీరాశిభాగలకు సామ్యమయినప్పుడు షడశీతి పుట్టును. కన్యకు ౫-౧౪-౦-౦ ధనస్సుకు ౨౬-౦-౦ మీనమందు ౧౧-౨౨-౦-౦ యివిధ్రువాలు యీరాసులయందు సూర్యుడు వుండగాను యీ ధ్రువాలకు స్ఫుటసూర్యుండు సామ్యమయినప్పుడు గ్రహంలోధ్రువంతీసి అయినా ధ్రువంలో గ్రహంతీసి అయినా సంస్కరించి గతయేష్యాలుయెరింగి లిప్తలుచేసి సూర్యగతిసవర్ణంచాత పాలు లబ్ధంఘడియలు ఆ శేషం ౬౦ టగుణించి యీగతిసవర్ణంచేతనే పాలులబ్ధంవిఘడియలు. యివిగతప్యాలుయెఱింగి అహర్గలో ధనఋణాలు చేస్తేను ఆవారంనాడుఅన్ని

ఘడియావిఘడియలప్పుడు షడశీతిముఖాలు అవును. ఈ క్రమాన యాటానుఁనాలుగుసంక్రాంతులయందును షడశీతిముఖాలు తెచ్చివ్రాసుకు నేది.

ఇది శ్రీప్రతిభాగగ్రహారత్నమాలకు తెలుగుటీకబాలబోధగాను ఆచంద్రతారార్కమైవుండేటట్టుగాను వ్రాశినారము.

కల్యాదిద్యుగణంవల్ల మధ్యగ్రహాలు తెచ్చే అందుకు ద్యుగణంమూడు ప్రతులుపెట్టి గతులచేత గుణించి క్రిందిప్రతి౬౦ంట పాలులబ్ధం నడిమిప్రతిలోఁగూడి ఆప్రతి౬౦ంటపాలులబ్ధం ఆమీఁది ప్రతిలోగూడి అది౬౦ంటపాలు శేషంభాగలు. ఆలబ్ధం ౩౦ట పాలుగొంటేను శేషంరాసులు మునుపటి మూడుప్రతులు శేషాలున్నూ లిప్తావిలిప్తాపరలు అవును. ఈ క్రమానమధ్యగ్రహాలకు రాశిభాగలిప్తావిలిప్తాపరలు తెచ్చుకు నేది.

(వి-వి.)—

ఇది సమగ్రమో యసమగ్రమో గుర్తింపరాదు. వ్రాఁత బాగుగా లేదు. తప్పులు కలవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇందు జ్యోతిషసిద్ధాంత గణితము ప్రతిపాదింపఁబడినది. సంస్కృత శ్లోకములును వానికిఁ దెన్గుదండాన్వయమును గలదు. ఇందలి గణితము పంచాంగము గుణించుట కనుకూల మయినదిగాను నున్నది.

ఇందలిమూలమునకుఁ "బ్రతిభాగగ్రహరత్నమాల" యనునామాంతరమును జూపట్టెడిని. ఈ యాంధ్రార్థమును వ్రాసినవా రెవ్వరో తెలియరాదు.

R. No. 330.

Paper. 10¾ × 9⅛ inches. Foll 11. Lines, 20 in a page. Mode of writing, fair but not quite correct Good.

Transcribed in 1916-17 from a MS. of M.R.Ry. Nandūri Jōgayya Rājugāru of Pennmāka, Gōdāvari district.

లలితాస్తోత్రము.

LALITĀSTŌTRAMU.

A centum of stanzas (in Sīsa metre) composed in praise of Goddess Lalitādēvi: probably by Śiṣṭu Sarva Śāstri.

Contains sixty-nine stanzas.

సీ. శ్రీమదాగమసమాశ్రితపరబ్రహ్మాంబ
విపులచిదానందవిలసనంబ
ఫలపరిపూర్ణసకలతంత్రసారంబ
చారుతరాననచంద్రబింబ
జితమహీమండలాకృతిభాసురనితంబ
నియతభక్తావననిర్విలంబ
లలితనిజోత్సంగలాలితహేరంబ
కబరీనివేశితఘనకదంబ

శయకృతవిస్మాపనతరకుశేశయవిడంబ
మానితాత్మీయకేళీకాధీనసాంబ
యధరజితబింబశ్రీనగరావలంబ
పదనమద్దేవమునికదంబ లలితాంబ.

End :

సీ. రాయంచగమి మోయ రాణించుతలఁపుమా
నికపువిమానంబు నీటుమీఱ
నెక్కి మిక్కుటమగుచక్కదనమ్మున
సురసతీసౌందర్యగరిమ లెల్ల
పారిమాండల్యము భజియింప వాహ్యాళి
కరుగుచో నడుత్రోవ నమరవరుల
మొఱ యాలకించి సమ్మోదము నిండించి
వారల విడిదలఁ జేరఁజేసి

వాసికెక్కినదాన వీవే సితాంశు
శేఖరోత్సంగసంగభాసితనితంబ
యధరజితబింబ శ్రీనగరావలంబ
పదనమద్దేవమునికదంబ లలితాంబ.

"శో॥ భకృత్ సం॥ శ్రావణ బహుళ ౫ పంచమీ (శిష్టుసర్వశాస్త్రులు ప్రణీతం)" అని గ్రంథాంతమున నున్నది.

(వి-వి.)—

౬౯ పద్యములుమాత్ర మున్నవి. వ్రాత యొకతీరుననున్నది. నిర్దుష్టముగాదు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఈ సీసపద్యశతకము అధరజితబింబ . . . . . లలితాంబ యనుమకుటముఁ గలిగి లలితాస్తుత్యాత్మకమైయున్నది. పతద్రచయిత శిష్టుసర్వశాస్త్రిలని విలేఖఁడు వ్రాసినాఁడు.

R. No. 331.

Paper. 10⅜ × 9¼ inches. Foll. 32. Lines, 32 in a page. Mode of writing, fair but not quite correct. Good.

Transcribed in 1916-17 from a MS. of M.R Ry. Pullela Sūrayya-gāru of Indupalli, Gōdāvari district.

Fol. 1 contains some Sanskrit and Telugu stanzas relating to the preparation of certain medicines.

కేశవరాయచరిత్రము.

KĒŚAVARĀYACARITRAMU.

Foll. 2*a*—32*b*.

A treatise describing the various acts of worshipful honors shown to God Kēśavarāya worshipped in the shrine at Indupalli. The author is Pullela Vīrabhadra Sōmayāji. Songs in Sanskrit and Telugu languages are given with their tunes.

Complete.

Beginning:

ఓం దేవదేవోత్తమా దేవతాసార్వభౌమా అఖిలాండకోటిబ్రహ్మాండ నాయకా వేదవేదాంతవేద్యా పురాణపురుషోత్తమా శ్రీమదిందుపల్లి కేశవ రాయ నిత్యమహోత్సవధూపసేవాప్రియ ధూపసేవా మవధారయ.

నాట రాగః.

శ్లో. కర్పూరాగరుపాటీరదివ్యగంధసమన్వితమ్ ।
ధూపం గృహాణ లోకేశ శ్రియా సహ భువా సహ ॥
శ్రీమత్కేశవరాయ త్వం చందనాగరు సంయుతమ్ ।
ధూపం గృహాణ లక్ష్మీశ శ్రీభూసహిత కేశవ ॥
ఏతేన దేవస్య ధూపం దత్వా
అనంతరం సాకం దేవాలయస్య త్రిప్రదక్షిణంకుర్యాత్.

ఆటతాళః.

పల్లవి. శ్రీకేశవంభజే శ్రీకేశవంభజే శ్రీకేశవంభజే శ్రీకేశవం
క్షీరాబ్ధిజాధవం శ్రీకే॥ జితసర్వదానవమ్ శ్రీకే॥
తామరసలోచనం శ్రీకే॥ తారుణ్యభాజనమ్ శ్రీకే॥
నీలాభకుంతలం శ్రీకే॥ నీరధరకోమలం శ్రీకే॥
స్వర్ణాచలాంబరం శ్రీకే॥ స్మరకోటిసుందరమ్ శ్రీకే॥
శృంగారనిలయం శ్రీకే॥ సంగీతతోషణమ్ శ్రీకే॥
యిందుపల్లీశ్వరం శ్రీకే॥ శ్రీవీరభద్రేశ్వరమ్ శ్రీకే॥

* * * * *

సురట రాగః.

పల్లవి. వందనం విభో ॥
వందనం తే వనజనాభ వందనంజగదీశ్వర
వందనమిందుపల్లినివాస కేశవరాయభో

. . . .

సుబుధపుల్లైలవీరభద్రసోమయాజివరప్రద
రభసవికసితరాజవదనరాజరాజసుఖప్రద ॥ వందనంవిభో॥

End:

ముఖారి రాగః, ఆటతాళః.

పల్లవి. విజయ విజయ విజయ ॥
విజయకేశవరాయ విబుధపూజితకాయ
సుజనసందోహగేయ సుందరహేమసిచయ
సరసిజభవనుత సంతోషితాబ్ధిజాత
కరుణాసరసపూరిత కమనీయమనోమిళిత ॥ విజయ॥
నందారుమునివరబృందారకమందార
చందనకాశ్మీరచర్చితవామోంతర ॥ విజయ॥
కోటిమన్మథాకారకోమలచికుర
కోటిమన్మథాకారకుందాభదంతహార ॥ విజయ॥
పరమపుల్లైలవీరభద్రసోమపవర
వరదమంజుమంజీరవర్తులతారహార ॥ విజయ॥
ఇందీవరసంకాశ ఇందు(పు?)పల్లీశ
ఇందిరాప్రాణేశ ఇంద్రనీలాభకేశ ॥ విజయ ॥

* * * * *

"విక్రమనామసంవత్సర శ్రావణశుద్ధ ౧ పాడ్యమి స్థిరవారముసరికి పుల్లెలరామయ్య యీ కేశవరాయచరిత్ర సంపూర్ణముగా వ్రాసుకొనెను" అని యీగ్రంథపుమాతృకయం దున్నట్లుల నీ గ్రంథాంతమున వ్రాయఁబడియున్నది.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కఁగా నున్నది. నిర్దుష్టము కాదు. గ్రంథపాతములు లేవు.

ఇందు ధూపాదిగా దేవాలయములయందుజరుగు నుపచారములు వర్ణింపఁబడినవి. సంస్కృతాంధ్రగీతములును శ్లోకములును రాగతాళనిర్ణయముతోఁడఁ గలవు. ఇందుపల్లియందు నెలకొన్న కేశవరాయస్వామి కొనియాడఁబడియున్నాఁడు. కవి పుల్లెలవీరభద్రసోమయాజియఁట. గ్రంథాదిని 1-2 పుటలయందు అశ్వగంధలేహ్యము రసాయనము చేయు విధానము చెప్పఁబడియున్నది.

R. No. 332.

Paper. 8¼ × 6¾ inches. Foll. 4. Lines, 16 in a page. Mode of writing, good and apparently correct. Fair.

Presented in 1916-17 by M R.Ry. Paṇḍitārādhyula Vīrēśaliṅgam Garu of Mummaḍivaram, Amalāpuram taluk, Godavari district.

భవానీశతకము.

BHAVĀNĪŚATAKAMU.

A centum of stanzas in the Kanda metre in praise of Goddess Bhavāni composed probably by Paṇḍitārādhyula Vīrēśaliṅgam Garu (owner of the MS.) whose name is noted on the fly-leaf of the MS. thus:—"Bhavānīśatakamu by Paṇḍitārādhyula Vīrēśaliṅgam, Mummaḍivaram station".

Contains fifty stanzas.

Beginning:

క. శ్రీకరదివ్యపదాబ్జా
పాకారిప్రముఖదేవపంక్తిస్తుత్యా
(లోకేశ ?)నూతరాణీ
చేకొనుము మదీయకవిత శివిని భవానీ ౧

క. పలుమఱు నీపాదంబులఁ
గొలుతును నాకోర్కె లిమ్ము గురుతరకరుణా
జలనిధి వై వసియింపుము
తెలియఁగ నాయెడఁదతమ్మివిరిని భవాని ౧

End:

క. ఎన్నివిధంబుల వేఁడినఁ
గన్నడ చేసెదవుగాని కరుణింపవు నీ
కన్నమఱి వేల్పు లేయెడ
నున్నారా తెల్పు మందు నొకని భవాని ౧౦

(వి-వి.)—

౩౦ చేఁబడిపద్యము లున్నవి. వ్రాఁతబాగుగా నున్నది. తప్పు లును లేవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

భవానీస్తుత్యాత్మక మగునీకందపద్యశతకమును రచియించినవా రె వ్వరైనది గ్రంథమునఁగాన్పింపకున్నను ముఖపత్రమున నాంగ్లభాషయం దు పండితారాధ్యుల వీరేశలింగ మని వ్రాయఁబడియున్నది.

R. No. 333.

Paper. 8¼ × 6¾ inches. Foll. 18. Lines, 12 in a page. Mode of writing, good and apparently correct. In fair condition.

Presented in 1916-17 by M.R.Ry Paṇḍitārādhyula Vīrēśaliṅgam Garu of Mummaḍivaram, Amalāpuram taluk, Godavari district.

రాజరాజేశ్వరీశతకము.

RĀJARĀJĒŚVARĪŚATAKAMU.

A centum of stanzas in Śardūla and Mattēbha metres composed in praise of Goddess Ambika (Rājarājēśvari). The authorship of the work is attributed to Paṇḍitārādhyula Vīrēśaliṅgam Garu (the owner of the MS.) in the statement found on the fly-leaf of the MS.

Complete.

Beginning:

1. శ్రీమత్పద్మభవాదినిర్జరశిరశ్శ్రేణీకిరీటాగ్రభా
గామూల్యాఖిల రత్నకాంతినికరవ్యాకీర్ణపాదద్వయా.

సామోదస్ఫూర్తవిరోధిరాజగమనా శశ్వచ్చిదానందినీ
క్షేమారోగ్యసుఖప్రదాననిపుణా శ్రీరాజరాజేశ్వరీ !

End:

108. జననీ ! యీశతకంబుఁ జేసితి నమస్కారంబుఁ గావించి నీ
కు నివేదించితిఁ జిత్తగింపుము శిశూక్తుల్ తల్లి విన్నట్లు త
ప్పినఁ దప్పెన్నక సాధు లట్లకొని తృప్తిన్ జెందఁ ది కారుణ్యదృ
ష్టిని నన్ జూచినఁ జాలు పూజితసురీ శ్రీరాజరాజేశ్వరీ.

(వి-వి.)—

సంపూర్ణము. ౧౦౮ పద్యము లున్నవి. వ్రాఁతయందమైనది. తప్పులు నంతగా నుండునట్లు తోఁపదు. గ్రంథపాతము లేదు. శైథిల్యమును కాన్పింపదు.

“ శ్రీరాజరాజేశ్వరీ ” యను మకుటముగల యీశతక మందికం బొగడుచున్నయది. రచయిత యెవ్వఁడో యిందుఁ గానరాకున్ననుఁ దొలిపుటపై నాంగ్లభాషను “ పండితారాధ్యుల వీరేశలింగముగారిచే రచియింపఁబడియె ” నను నర్థము వచ్చునటుల వ్రాయఁబడియున్నది.

R. No. **334.**

Paper. 8⅜ × 6⅝ inches. Foll. 8. Lines, 15 in a page. Mode of writing, good but not correct. In good condition.

Presented in 1916-17 by M.R.Ry. Paṇḍitārādhyula Vīrēśaliṅgam Garu of Mummaḍivaram, Amalāpuram taluk, Godavari district.

శనైశ్చరస్తవనక్షత్రమాల.

ŚANAIŚCARASTĀVANAKṢATRAMĀLA.

Containing twenty-seven stanzas praising God Śanaiścara (the presiding deity of the planet Saturn). This also appears to be the work of Vīrēśaliṅgam Garu (owner) as is stated on the title-page of the MS.

Complete.

Beginning:

1. శా. శ్రీమత్పంకజబంధుపుత్ర నిజపత్నీవానురాగాశ్రిత
స్తోమావతుర్భృదబ్జపత్త్ర మునిరాట్ప్రోతవ్యచారిత్ర ను

గ్రామాశ్వప్రతిమానగాత్ర దురితోద్యద్వల్లికాదాత్ర నీ
వే ముఖ్యుండవు వేల్పులందుఁ గరుణన్ వీక్షింపు ఛాయాసుతా!

End:

27. మ. భవదీయాఖ్యాసమంకితంబు లగునీపద్యంబులన్ భక్తితో
నెవరైనన్ బఠియించి రేని బహు . . నిష్టార్థసంసిద్ధిఁ జే
యవలెన్ వారికి సంతతంబు విపులవ్యాజానుకంపంబుతో
దివిజప్రార్థితభక్తలోకసురధాత్రీజాత ఛాయాసుతా!

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత బాగుగానే యున్నది. తప్పు లున్నవి. శైథిల్యగ్రంథపాతములు లేవు.

శనైశ్చరస్తోత్ర మగు నీ యిరువదేడు పద్యములను సైతము పండితారాధ్యుల వీరేశలింగముగారు రచియించినట్లు యాంగ్లభాషను దొలికాగితముపై వ్రాయఁబడియున్నది.

R. No. **335.**

Paper. 8⅜ × 6¼ inches. Foll. 17 Lines, 22 in a page. Mode of writing, fair but not quite correct. In fair condition.

Presented in 1916-17 by M.R.Ry. Paṇḍitārādhyula Vīrēśaliṅgam Garu of Mummaḍivaram, Amalāpuram taluk, Godavari district.

విఘ్నేశ్వరచరిత్రము.

VIGHNEŚVARACARITRAMU.

This is the same work as the one described under R. No. 65 ante.

Wants the beginning and the end.

(వి-వి.)—

తుదమొదళ్లు లేవు. వ్రాఁత చక్కఁగా లేదు. తప్పులు లేవు. గ్రంథపాతములు కాన్పింపవు. శిథిలము. ఇది త్రై-క్యా. ఆర్. నెం **65** రున వర్ణితమైన గ్రంథమే.

R. No. 336.

Paper. 10¾ × 9½ inches. Foll. 119. Lines, 20 in a page. Mode of writing, good but not correct. In good condition.

Transcribed in 1916–17 from a MS. of M.R.Ry. M. Ramakrishnakavi Garu, M.A., Special Assistant to the Curator, Government Oriental MSS. Library, Madras.

నలచరిత్రము.

NALACARITRAMU

A Prabandha describing the story of Nala and his wife Damayanti up to their re-union after banishment to the forest. The author is Siripragaḍa Dharmapuri, son of Vēṅkaṭāmba and Tippaya of Haritagōtra and disciple of Ācci Varadārya. The work was dedicated to God Vēṅkaṭācalapati at the instance of his maternal uncle Tumurugōṭi Dharmapuri. They are said to have been the residents of the country of Indurtisīma.

Complete in six Āśvāsas

Beginning.

* * * *

క. సుకరముగ నేలు మమ్ముర
తుకవృత్తిన్ శంఖచక్రశార్ఙ్గగదానం
దకములు హరికరసంస్థా
నకములు సంశ్రితవితానవకల్పకముల్.

సీ. పవైష్ణవశ్రేష్ఠుఁ . . .
. . . .
నతఁడు సత్యవచోవైభవాభిరాముఁ
డైనశ్రీరంగగురుసూనుఁ డాచ్చివరద
యార్యుఁ డస్మద్గురుం డమ్మహానుభావు
నాత్మలో నిల్పి వందనం బాచరింతు.

* * * *

ఉ. . . . .
నన్నయభట్టు నెఱ్ఱకవిధానుని(!) దిక్కనసోమయాజి ము
న్నెన్నఁగ నైషధంబుఁ దెనుఁ గేర్పడఁ జేసినయట్టి ధన్యులన్.

వ అని యభీష్టదేవతాప్రార్థనంబును . . . . గావించి సరసవచనరచనాసమర్థుండనైయుండి యే నొక్కప్రబంధం బొనరింపఁ గృతప్రారంభుండనైతి నందు మద్వంశక్రమంబు వర్ణించెద.

సీ. సురుచిరాపస్తంబసూత్రవర్ధిష్ణుండు
హారితగోత్రపవిత్రుఁ డైతనాఖ్యుఁ
డతనికూర్మివధూటి యగుకొండమాంబకుఁ
గొడుకులు నమ్మనకొండనార్యు
లను నామములఁ దగి రందుఁ గొండనకుఁ బ
ద్మక్కకు సుతు లార్వు రాఢ్యుఁ డెల్ల
నామాత్యవరుఁ డైతయప్రభుండును గొండ
ధీమణి తిప్పమంత్రియును బ్రెగడ
ఘనుఁడు సిద్ధన నాఁగఁ బ్రఖ్యాతు లైన
వారిలో వజ్జనకుఁ దత్యుదారగరిమ
వెలసె సిరిప్రెగ్గడాన్వయతిలకుఁడగుచు
దృఢయశోహారి కొండయతిప్పశౌరి.

గీ. ఆతఁడుదాస్తంభగిరినరహరినివాస
మైనయిందుర్తిసీమలో నమరి సిరులఁ
గలిమిఁ జెలువొందు నిడుకుడె నెలవుగాఁగ
నిలిచి వర్తిల్లునతని వర్ణింపఁ దరమె.

గీ. అతఁడు లోహితగోత్రాఢ్యుఁ డైనతుమురు
గోటితిమ్మయకును నీతికోవిదయగు
వేంగళాంబకుఁ బుత్రియై వెలయు వేంక
టాంబ నురుపుణ్యశీలఁ గల్యాణ మయ్యె.

క. అనువుగ నియ్యిరువురు నం
దనులం గని రతులమతుల నలువుర మము ధ
ర్మన నరసన రంగన తి
మ్మన . . శ్రుతిచతుష్టయము విధమమరఁగ.

క. అందగ్రజుండ నేను ము
కుందపదధ్యానపరతగురుకవితాళీ
లం దనరి బుధులసభఁ బ్రియ
మంది వెలసినాఁడ ధర్మనామాత్యుండన్.

* * * *

సీ. తనరు నేఘనుప్రపితామహుం డన లోహి
తసగోత్రుఁడగు పుల్లదండనాథుఁ
డెసఁగు నేఘనుతాతయసదృశోన్నతిఁబుట్ట
మాంబాధవుఁడు తిమ్మనాహ్వయుండు
పెనిచె నేఘనుతండ్రి తనకీర్తిలత లాశ
లంటఁ బెంపగుఁ దిమ్మయప్రభుండు
వెలయు నేఘనుతల్లి విమలపతివ్రత
వివిధసద్గుణశీల వేంగళాంబ

యతఁడు తుమురుగోటవంశాబ్ధివిధుఁడు
సతతపేరూరికేశవస్వామ్యధీన
మానసస్థితిఁబరఁగు నామేనమామ
మతిని గురుసన్నిభుఁడుధర్మమంత్రివిభుఁడు.

క. . . . . . . ధర్మనరత్నా
సనమునఁ గూర్చుండి ప్రియం
బెనయఁగ ననుఁ జేరఁ బిలిచి యిట్లని పలికెన్.

చ. విను మనఘాత్మ ధర్మసుకవీ భవదీయవచోవిలాసముల్
ఘనకవిహృద్విలాసములు గావె చమత్కృతి మీఱ నీవు నే
ర్చినగతి నిప్డు దానలచరిత్రము వేంకటశైలరాణ్ణివా
సునకు సమర్పణంబుగను శోభనలీల రచింపు పెంపుగన్.

వ. అనినఁ . దలపోసి సంతోషంబు ముప్పిరిగొనఁ బులకాంకితశరీ
రుండ నైయుండి యేతత్ప్రబంధంబు రచియింపఁ బూనితి నికార్వ్యకన్యా

రత్నంబున కవీశ్వరుం డైనశ్రీవేంకటేశ్వరుని వంశావతారంబభివర్ణించెద.

క. అక్షీణకృపాన్వితశుభ
లక్షణలక్ష్మీవధూట్యలంకారలస
ద్వక్షునకును విలసితప
ద్మాక్షునకును వేంకటాచలాధ్యక్షునకున్.

వ. సమర్పణంబుగా నాయొనర్పంబూనిన నలచరిత్రం బనుమహా ప్రబంధంబునకుఁ గథాప్రారంభం బెట్టిదనిన.

End :

సీ. సంధ్యాద్యనుష్ఠానచతురక్రియలచేత
సంతతాక్షరసమాచరణచేత
నంబుజోదరుపదాబ్జారాధనముచేతఁ
దత్కథాశ్రవణతత్పరతచేతఁ
గమనీయవైభవకైంకర్యములచేత
గురుజనవిద్వత్ప్రగోష్ఠిచేత
సతతాభిధేయపూజావిధానముచేత
సకలార్థదానప్రశస్తిచేత
నిఖిలశాస్త్రార్థనిర్ణయనిరతిచేత
విహితసజ్జనసంసర్గమహిమచేత
నెడపకానందములఁ బ్రొద్దుఁ గడపుచుండు
రాజమణి యైననలధరారమణుఁ డెపుడు.

మాలిని. సరసిజదళనేత్రా శాతకుంభోరువేత్రా
నిరతగిరిశమిత్రా నిర్జరాస్యాబ్జమిత్రా
పరమగుణపవిత్రా పాపవల్లీలవిత్రా
పరివృతరిపుగోత్రా పాణిపద్మాప్తగోత్రా.

Colophon :

ఇదిశ్రీమదాంచివరదగురుచరణాభ్యాసనగసనావికాస తిరుమలగిరివేంకటేశ్వరవరప్రసాదలబ్ధకవితావిలాస హారితగోత్ర సిరిప్రెగడ తిప్పన

మనీషిపుత్ర సుజనవిధేయ ధర్మపురినామధేయ ప్రణీతంబైన నలచరిత్రంబు నందు షష్ఠాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. ఆఱాశ్వాసములు. వ్రాఁత బాగుగానే యున్నది. తప్పులు మెండు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు కూపట్టుచున్నవి. తొలిపద్యములు కొన్ని కానరావు.

ఇందు నలునికథ యంతయు వర్ణింప బడినది. కృతికర్త యగుసిరి ప్రెగడధర్మపురి హారితసగోత్రులగు వేంకటాంబాతిప్పయలకుఁ బుత్రుఁడు. ఆచ్చివరదార్యులశిష్యుఁడు. వీరు ఇందుర్తిసీమలోనివారఁట. తనమేనమామ యగుతుమురుగోటి ధర్మపురి యనునాతని ప్రోత్సాహమున నీకవి వేంకటాచలపతిని గృతిస్వామిని జేసెను. ఇందు వేంకటాచలమాహాత్మ్యము పైతము వర్ణింపఁబడినది.

R. No. 337.

Paper. 10¾ × 9⅝ inches. Foll. 133. Lines, 20 in a page. Mode of writing, fair but full of mistakes. Good

Transcribed from a MS. of M.R.Ry. Tejōmūrtula Veṅkaṭappa Siddhānti Garu of Tuni, Godavari district.

(*a*) సిద్ధాంతసారము.

SIDDHĀNTASĀRAMU.

Foll. 1*a*—8*b*.

A treatise in Sanskrit stanzas with Telugu meaning, dealing with the determination of the time of commencement of the day, the month, etc. The names of the author and of the commentator are not known.

Incomplete.

Beginning :

వారప్రవృత్తికి నిర్ణయము.

వారప్రవృత్తికి సూర్యసిద్ధాంతమందు అర్ధరాత్రియందు వారప్రవేశము.

సూర్యసిద్ధాంతవచనము.

శ్లో. వారప్రవృత్తిః ప్రాగ్దేశే క్షపార్ధేఽభ్యధికే భవేత్ ।
తద్దేశాంతరనాడీభిః పశ్చాదూనే వినిర్దిశేత్ ॥

ఇందుకుటీక నిశ్వర్ధము.

దేశాంతరవిఘడియలు 30 నిశ్వర్ధం మీద 30 విఘడియలకు భూరేఖకు తూర్పున వారప్రవృత్తి.

End :

శ్లో. శిలాతలేన సంశుద్ధే వజ్రలేపే దివాసమే।
ఇష్టశంక్వంగులైర్విష్టైస్సమమండలమాలిఖేత్॥

తన్మధ్యే స్థాపయేచ్ఛంఖ(కు)ం కల్ప్యం చ ద్వాదశాంగుళమ్।
తన్మధ్యే తిమినా రేఖా చక్రే పూర్వాపరాభిధాః॥

(వి-వి.)—

గ్రంథ మెంతయున్నదో ? వ్రాఁతబాగుగా నున్నను తప్పులు చాలఁగలవు. శైథిల్యపాతములు లేవు.

వారప్రవృత్తి, సంక్రాంతినిర్ణయము మున్నగువిషయములు గలయీ జ్యోతిశ్శాస్త్రగ్రంథమున సంస్కృతమూలముఁ దెనుఁగుటీకయును గలవు. టీకాకారు లెవ్వరో తెలిరాదు.

(b) లఘుమానసగణితము (సటీకము).

LAGHUMĀNASAGAṆITAMU (WITH TELUGU MEANING)

Foll. 9*a*—46*b*.

The text consisting of Sanskrit stanzas is the same as that described under No. 13475 of the Descriptive Catalogu of Sanskrit MSS., Vol. XXIV. The Telugu commentary was written in Śaka 1617 by Ayyalu sōmayāji Bālaya, son of Rāmacandra Bhaṭṭa and Accama of Kauṇḍinyagōtra. He calls the text by the name of Grahaṇa and the commentary by Daivajñamanōllāsa.

Contains four Adhyāyas.

Beginning:

రవిచంద్రగ్రహణాలకు తెలుగుటీక.

శ్లో. శ్రీవేంకటాచలావాసం శ్రీనిజాం(శాం)సభుజాంతరమ్।
వందారుజనమందారం వందే కమపి సుందరమ్॥

టీక. శ్రీవెంకటేశ్వరులకు నమస్కరించి గ్రహణశాస్త్రము తెలుగుచాయబూనినవాడను అయ్యలుసోమయాజికులసంభవుం డైనరామచంద్రభట్లుగారికిన్ని అచ్చమకున్ను వరపుత్రుండబాల(య)యనువాఁడను కౌండిన్యసగోత్రోద్భవుండను నేను ఈ గ్రహణశాస్త్రనకు తెలుగుటీక సేయఁబూని ఈటీక చేసినవత్సరమాసదినవారలగ్నమున్నూ చెప్పంబడెను.

శ్లో. సప్తైకర్క్షశశాంకవత్సరమితే శాకే యువాబ్దే చిరా
దాషాఢే బహులే దశే గురుదినే స్త్రీబాలరాశ్యోదయే
శ్రీమత్య(మాన)య్యలుసోమయాజికులజశ్రీరామచంద్రాత్మజః
బాలాఖ్యో గ్రహణాఖ్యగ్రంథరచనాం వక్ష్యేంధ్రభాషాత్మికామ్ ॥

టీక. యువసంవత్సరమందు నిజఆషాఢబహుళదశమి గురువారము నాఁడు కన్యాలగ్నమందు ఈగ్రంథము తెలుగుచేయబూనినాఁడను.

* * * *

శ్లో. ప్రకాశాదిత్యవతాఖ్యతో భారద్వాజో ద్విజోత్తమః।
లఘుపూర్వం స్ఫుటోపాయం వక్ష్యేఽహం లఘుమానసమ్ ॥

End:

శ్లో. గ్రాసభేదా దశవిధా మోక్షభేదాస్తథా దశ।
న శక్తా వీక్షితుం దేవాః కింపునః ప్రాకృతా జనాః॥

టీక. ఈచంద్రసూర్యగ్రహణభేదాలు పట్టేలాగు 10 విధాలు. విడిచేలాగు 10 విధాలు. ఇవి తెలియను దేవతలకైనను శక్యంగాదనంగాను ప్రాకృతజనులకుయేమిచెప్పవలెను.

* * * *

Colophon:

ఇతి శ్రీమంజులాచార్యస్య కృతౌ లఘుమానసే సూర్యగ్రహణాధికారశ్చతుర్థః।

ఇతి శ్రీఅయ్యలుసోమయాజికులపారావారసంజనితకౌండిన్యసగోత్రపవిత్ర శ్రీరామచంద్రార్యపుత్రబాలయప్రణీతం దైవజ్ఞమనోల్లాసంబను తెలుంగుటీకయందు సూర్యగ్రహణాధ్యాయము నాల్గవది.

(వి-వి.)—

నాల్గు అధ్యాయములు. వ్రాఁత బాగుగనేయున్నది. తప్పులున్నవి.

ఇది మంజులాచార్యవిరచితమైన లఘుమానస మను సంస్కృత గ్రంథమునకు అయ్యలుసోమయాజిబాలయచే రచియింపఁబడిన తెలుఁగుటీక. ఈతఁడు కౌండిన్యసగోత్రుఁడు. రామచంద్రార్యునిపుత్రుఁడు. తల్లి అచ్చమ. ఈటీకకు దైవజ్ఞమనోల్లాస మని పేరు. అధ్యాయక్రమము:—

1. మధ్యగ్రహాధ్యాయము.
2. స్ఫుటగ్రహాధ్యాయము.

3. చంద్రగ్రహణాధ్యాయము.
4. సూర్యగ్రహణాధ్యాయము.

Foll. 46*b*—47*a*.

"త్రైరాశికం దెచ్చే సూత్రము" అను శీర్షికతోఁ గొన్ని శ్లోకములును వానికిఁ దెలుఁగు టీకయుఁ గలదు.

(*c*) సిద్ధాంతసారము, సటీకము.

SIDDHĀNTASĀRAMU, (WITH TELUGU MEANING)

Foll. 47*b*—67*a*.

A treatise in Sanskrit dealing with the determination of the time of solar and lunar eclipses in accordance with the Sūryasiddhānta and the Laghumānasa. The Telugu commentary herein added was written by Marla Appaya, son of Pērubhaṭṭa of Kauṇḍinyagōtra.

Complete.

రాశ్యాత్మకగణితాలను సూర్యచంద్రగ్రహణాలు తెచ్చేటందుకు.

గ్రహణయోగం కలిగినపర్వంనాడు రవిచంద్రరాహులను స్ఫుటాలు చేసేది. రాహువును మానసానకు సామ్యమైనట్టుచేసే సంస్కారము,

శ్లో. వస్విందునేత్రకళికాః (౨౧౮)షష్టిర్లిప్తా(౩౬)స్త్విష్టకలోనితాః
మానసాఖ్యసమంచైవ సిద్ధాంతసా(?)రముచ్యతే॥

సూర్యసిద్ధాంతము మొదలుగాఁగల తంత్రగణితాలను రాహువును దెచ్చి భాగలలోను 3౦ లిప్తలలోను ౩౮ విలిప్తలలోను ౩౬ తీసివేస్తేమానస రాహువుకుసామ్యమైయుండును.

End:

ఆద్యంతపుణ్యకాలానకు.

గ్రాసానకు వగినస్థిత్యర్థ ద్విగుణిస్తే అనగా ౨ గుణిస్తేను ఆద్యంత కాలము అవును. ఈరీతిని శాస్త్రసమ్మతిగాను సిద్ధాంతసారమందు సూర్యచంద్రగ్రహణాలు తెచ్చివ్రాసేది.

Colophon (on fol. 62*b*):—

ఇతి, శ్రీమర్లవంశపారావారసంజనితకౌండిన్యసగోత్రపవిత్రశ్రీపేరుభట్టారకపుత్రఅప్పయనామధేయప్రణీతంబైన సూర్యసిద్ధాంతసజనితతంత్రగణితవిధాంలఘుమానసానుగుణ్యస్య సూర్యగ్రహణాంధ్రటీకామూలం (?)సంపూర్ణమ్.

(వి-వి.)—

గ్రంథపరిమాణ మెంతయో తెలియదు.

ఇందును సంస్కృతశ్లోకములు వానికి మర్లఅప్పయ వ్రాసిన తెలుఁగు టీకయుఁ గలదు. సూర్యచంద్రగ్రహణసంబంధ మయినవిషయము చెప్పఁబడినది.

ఈ గ్రంథాంతమున—

" స్వస్తిశ్రీకాళయుక్తినామసంవత్సరనిజశ్రావణశుద్ధ ౭ సప్తమిశని వారంవరుక సిద్ధాంతసారము పుస్తకము గ్రహణాలు తెచ్చేటందుకు బాలబోధగాను తేలికగాను మర్లఅప్పయచేసినగ్రంథం తేజోమూర్తుల పేరుసోమయాజులుతనకుగుణించుకొనేటందుకవ్రాసికొనెను "

అనియున్నది.

(*d*) ग्रहचन्द्रिकागणितम्.

GRAHACANDRIKĀGAṆITAM.

Foll. 67*b*—76*b*.

By Ākhaṇḍala Pērājyōsyalu. See the Sanskrit part of the Triennial Catalogue, Vol. III.

(*e*) గ్రహచంద్రికాగణితము.

GRAHACANDRIKĀGAṆITAMU.

Foll. 77*a*—133*a*. Fol. 133*b* is left blank.

A Telugu commentary on the work described under (*d*) above. The commentator is Marla Appaya.

Complete

Beginning:

గ్రహచంద్రికగణితానకు తెలుగుటీక.

శకాబ్దాలలోను ౧౪౧౨ తీస్తేను గ్రహచంద్రికగణితకరణాబ్దాలు అవును.

కరణాబ్దాలు అనగాను అన్ని యేండ్లక్రిందట యీగణితం పుట్టింది. అని యెరింగేది. ఈకరణాబ్దాలు ౧౨ ట గుణించి చైత్రాదిగతమాసాలు కూడి అది౨ప్రతులు పెట్టి క్రిందిప్రతి ౩౦ (ట)గుణించి అందులోను మరిన్ని ౬౦౦ కలయగూడి ౫౯౭౬ట పాలుగొన్నలబ్ధం ప్రతిమీదిప్రతిలోను గూడి ఆప్రతి౩౦టగుణించి శుక్లప్రతిపదాదితిథులు గూడి అది ౩ ప్రతులు పెట్టి ౩౦ వప్రతి ౬౪ట పాలులబ్ధం నడిమిప్రతిలో కూడి అంధులోను మరిన్ని ౩౮ కలియగూడి ఆప్రతి ౬౭టపాలుగొన్నలబ్ధం ఆమీదిప్రతిలోను తీస్తేను ఆశేషం ద్యుగణం అవును.

End:

ఇతి కుజాదీనాం శీఘ్రపదకాని సమాప్తాని.

* * * *

Colophon:

శ్రీకాళయుక్తినామసంవత్సరే దక్షిణాయనే వర్షఋతౌ నిజశ్రావణ మాసే అసితపక్షే ద్వాదశ్యాం . . . శుక్రే కర్కటకరాశౌ ధను ర్లగ్నే సూర్యోదయాదిద్వావింశద్ఘటికానాముపరి త్రయోవింశద్ఘటికా నాం మధ్యే . . . . అఖండలపేరాజ్యోస్యరచితగహచంద్రికాగణిత సాంప్రదాయరహస్యే . . . . తస్య ఆంధ్రటీకాయాం మల్ల అప్పన్నరచనస్య తేజోమూర్తులవేంకటార్యకుమారస్య పేరుసోమయా జినా రచితమిదమ్.

(వి.-వి).—

ఇది ఆర్ నె 337(*d*) రున గలఅఖండలపేరాజ్యోస్యకృత మకు గ్రహచంద్రికాగణితమునకు మల్లఅప్పన్నగారు వ్రాసిన తెలుగువివర ణము. తిథ్యాదిగ్రహణాంతముగలగణితము, వర్షధ్రువగుణకోపకారము, దినగతిపదకములు,స్ఫుటపదకములుమున్నగువిషయము లిందుగలవు. పేరు భట్టుకుమారుఁ డగునీయప్పన్న రచియించినయొకశ్లోక మీక్రిందితీరున 67*b* వ పత్రమునందు.

శ్రీమల్లవంశకలశాంబుధికౌస్తుభేన
శ్రీపేరుభట్టతనయేన విరాజితేన।
సాధీయ(మ)తామభిమతావ్యయధీమతేయం
బోధాయ సర్వధరణీసురపండితానామ్।

R. No. 338.

Paper. 10¾ × 9¾ inches. Foll. 64. Lines, 20 in a page. Mode of writing, good but incorrect. In good condition.

Transcribed in the year 1916–17 from a MS. of M.R.Ry. Maciraju Rāmaswāmi Gāru, Tōtaguṇṭa, Tanuku taluk, Godavari district.

(*a*) మల్లారిచరిత్రము.

MALLĀRICARITRAMU.

Foll. 1*a*—24*b*.

The fragmentary portion contained in this MS. deals with the story of Paraśurāma in the form of a Prabandha.

Wants the beginning and the end.

Beginning:

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన మల్లారిచరిత్రం బనుశృంగారప్రబంధంబునకుం గథాక్రమం బెట్టిదనిన.

* * * *

ఉ. వింటి భవత్కటాక్షమున విశ్రుతదేవచరిత్రముల్ జగ
త్కంటకదైత్యదానవులదారుణకర్మము లెల్లధర్మముల్
వింటిని పూర్వరాజులపవిత్రచరిత్రము లాలకించితిన్
తొంటికథావిధానములతో విన నాగిరిరాజుసత్కథల్.

End:

శా. ఆమాట ల్విని సిద్ధిరాజు మదిలో నత్యంతమున్ గుంది తం
ద్రీ మత్ప్రాణభయంబుఁ బాపుటకు నై నిర్నిద్రజాగ్రత్ప్రతా
పామోఘవ్రతవంశగౌరవములున్ వ్యర్థంబుగాఁ జేయఁగా
నీమార్గంబున బుద్ధి చెప్పఁగలనా వృద్ధత్వసంప్రాప్తిచేన్.

స్రగ్ధరా.

వైకుంఠాంశోద్భవుం డైవరలు నతఁడు దు
ర్వారశౌర్యోగ్రుఁ డంచున్
నీకున్ భీతోక్తు లాడన్ నియతమె తలఁపన్
నీరజాతాక్షుకన్నన్
శ్రీకంఠుం డల్పుఁడే తచ్ఛివగురువరసం
సిద్ధయోగానిప్రఖ్యాత
శ్లోకోత్కృష్టుండ వీవై . . .

(వి-వి).—

కృతి మొదలు లేదు. ఆశ్వాసవిభాగము లేదు. వ్రాఁత తిన్నగది. తప్పులున్నవి.

అల్పముగా నున్న యీగ్రంథభాగమునఁ బరశురామవృత్తాంతము కొంత కలదు. గ్రంథకర్త యెవరో తెలియదు.

(*b*) మల్లారిచరిత్రము.

MALLĀRICARITRAMU.

Foll. 25*a*—64*a*. Fol. 64*b* is blank.

This poem consisting of stanzas of Dvipada and Mañjari metres gives an account of the kings that descended from Karṇa, who was born to a Ṛṣi from his ear. It is stated that the Dvipada work was written formerly by Mariganṭi Vēṅkaṭācārya and that Erramilli Pērarājakavi enlarged it at the instance of Gōḍē Jānakayyamma, wife of Sūryaprakāśa Rao, by adding verses of Mañjarī metre. An ancestor of this prince is said to have obtained kingdom through the grace of God Mallāri (Malahara).

Incomplete, containing the Āśvāsas 1 to 4.

Beginning:

శ్రీనివాసం బైన శ్రీగోడెవంశ
కలశవారిధిసుధాకరుఁడు గాంభీర్య
వీర్యధైర్యస్థైర్యవిశ్రుతౌదార్య
కలితసాహసశౌర్యఘనతరైశ్వర్య
యుతుఁ డురుసత్కృపాయుతుఁడు సూర్యప్ర
కాశరాయఁడుఁ దానఘనుఁ డని జగతిఁ
బ్రణుతికెక్కిన మేటిప్రభువున కెలమి
సద్ధర్మపత్ని యై సరసాంతరంగ
పరమపాతివ్రత్యభవ్యగుణశీల

* * * *

అలరినశ్రీజానకయ్యగా రెలమి
రహి నెఱ్ఱమల్లిపేర్రాజును నన్నుఁ
దమయాశ్రితులలోనఁ దద్దయు నెపుడు
గారవించుచు నుంటఁ గరుణచే నిట్లు
తెలియఁ జేయించిరి విలసితం బైన
స్కాందపురాణసంగత మయియుండు
మల్లారిచరిత మిమ్మహిమీఁద వెలసి
ద్విపదకావ్యంబుగాఁ దేటపడంగఁ
నకార్వ్య మందొప్పునతిశయం బైన
కర్ణకులీనులఘనచరిత్రంబు
అది మతుర్లాచారమంతయు నుండు
గ్రంథంబు గావునఁ గడిమి మీఱంగ
మున్నున్నపుస్తకమునఁ జాలఁ[illegible]

లున్నవి కావున నన్నియు మీరు
సవరించుటే కాదు సరసంబు గాఁగ
మఱికొన్నిపట్టుల నరసి రచింప
వలసినగ్రంథంబుఁ దెలియఁజేసెదను
అదియును రచియించి ముదమున మీరు
వ్రాసి యొప్పింపఁగ వలయు నటంచు
నీరీతిఁ దెలియఁజేయించినపిదప
సంతసమంది యాసాధ్వీలలామ
సెలవునొప్పున నేను చిత్తంబులోన
మదభీష్టదైవంబుఁ గుదురుగ నిలిపి
పూనితి నకర్థఁ బోఁడిమి మీఱ
దిద్ది లిఖింపంగఁ దీరుగా నిపుడు
శ్రీరమ్యధవళాంగ శ్రీశంభులింగ
చారుతరాపాంగ సదయాంతరంగ
అవధరింపుము బాదరాయణమునికి
సవిశేషమతి శరజన్ముఁ డిట్లనియెఁ
కృతయుగంబునమున్ను గిరిరా జనంగ
మతిమంతుఁ డాసక్తి మల్లారిఁ గొలిచి
యతనిసత్కృపచేత నతులితైశ్వర్య
యుతవైశ్రవణుఁడయి యుర్వి వర్ధిల్లె.

End:

వనిచిన నప్పుడు పరశురాముండు
ఒతివయ్యుఁ దానును నానంద మొప్పఁ
దాతకుఁ బ్రణమిల్లి తనరారువేడ్క
వందిమాగధులు శైవాగముల్ సేయ
ఘనరథారూఢుఁ డైకల్యాణవిభవ
మలరఁగఁ జతురంగబలములు గొలువ
మాహురిపురి కేఁగె మహిఁ గర్ణకులుల
ఈరీతి సిరి మీఱి యిం పలరంగఁ
చిరకాల మవనిలోఁ జెల్వునఁ గీర్తి
చెందియుండెడి మీఁదఁ జెల్వుగవృద్ధిఁ
బొఁదమన్నా రనిపాల్పగ నూతుఁ.

డెలమితో శౌనకాదులకుఁ దెల్పంగ
విని ముదమందుచు వేడుక నవలి
కథఁ దెల్పు మని సూతుఁ గని పలికి రంత
ఈరీతి వివిధలోకేశుని పేర
హీరప్రకాశ గౌరీశుని పేర
రమణీయవృషభతురంగుని పేరఁ
బ్రముదితసదయాంతరంగుని పేరఁ
జారులక్ష్మీనాథసాయకు పేర

*

గురులీలమఱిగంటికులపవిత్రుండు
సరసుఁడౌ వేంకటాచార్యుండు ఘనుఁడు
ద్రావిడగీర్వాణ . . . . .
వివరించి చెప్పెను విశ్వంబునందు
సారససంగీత సాహిత్యగరిమ
ధారుణిలోఁ బ్రసిద్ధముగమల్లారి
చరితంబునందుఁ . . . ప్రౌఢి
నరుదందఁగాఁ జతుర్థాశ్వాస మిదియు.

గ్రంథాంతమునఁ విలేఖకుని పేరును, కాలమును, దెలుపు

"సీ. గగనేభనగభూమిద(1780)గు శాలివాహన
శకమునఁ బింగళసంజ్ఞవత్స
గమ్మునఁ దగు కార్తికమ్మున శుక్లప
క్షమునఁద్ర . . . .
. . . . . . శ్రీగోడె
సూర్యప్రకాశరాయార్యవర్యు
జాయాశిరోమణిజానకయ్య యనుజ్ఞ
కుప్పిలి . . . ఖ్యుండు ప్రేమ
నోజమైనెల్లమిల్లిపేరరాజసుకవి
వ్రాయుమాతృకఁ జూచి మల్లారిచరిత
. . . . గల్గెనా వానిఁ బండి
తోత్తములు చూచి సవరింపుఁ డొప్పు మీఱ."

అను పద్యముగలదు.

(వి-వి.)—

అసమగ్రము. మొదటి నాల్గాశ్వాసములు కలవు. వ్రాఁత మంచిది. తప్పులు దిద్దఁబడినవి. గ్రంథపాతములు కలవు.

అకరుడకరుడ మంజరివృత్తముకలిసినయీద్విపదకావ్యమును మఱిగంటి వేంకటాచార్యుఁడు రచియించినాఁడు. గోడె సూర్యప్రకాశరాయలభార్యయగుజానకయ్యమ్మగారియాజ్ఞచొప్పున ఎట్టిమిల్లి పేరరాజకవి అకరుడకరుడ సంస్కరించి పెంచికూర్చినట్లు తాను చెప్పికొన్నాఁడు. ద్విపదభాగము వేంకటాచార్యులదియును మంజరీభాగము పేరరాజకవిదియును గావచ్చును. ఇందు గర్ణకులీను లగురాజులవంశానుచరిత్రము వర్ణింపఁబడినది. నెం 338 (a) రున వర్ణింపఁబడిన గ్రంథ మిదేకథావృత్తాంతమునకుఁ బద్యప్రబంధరచనము.

R. No. 339.

Paper. 10⅝ × 7¾ inches. Foll. 58. Lines, 20 on a page. Mode of writing, good but not quite erroneous. In good condition.

(a) ధర్మగుప్తాభ్యుదయము.

DHARMAGUPTĀBHYUDAYAMU.

Foll. 1a—43b. Foll. 44 is left blank.

Transcribed in the year 1916-17 from a MS. of M.R.Ry Ivaṭūri Nāgabhūṣaṇam Pantulu Gāru of Masulipatam, Kistna district.

This Prabandha narrates the story of Dharmagupta who obtained salvation by observing the Sōmavāravrata. The author of the work is Kāśīnāthuni Vīrārādhya, a descendant of Śrīpatipaṇḍitārādhya, and he dedicates it to God Mallikārjuna worshipped at Śrīśaila. Another work of the author is Bhadrāyuścaritra.

Breaks off in the second Āśvāsa.

Beginning :

వ. అని యిష్టదేవతా ప్రార్థనంబును బ్రమథగణస్తోత్రంబును సుకవికీర్తనంబును, కుకవిపరిహాసౌన్నత్యంబును . . . శ్రీమద్ధర్మగుప్తాభ్యుదయంబను పురాణేతిహాసంబు రచియించి శ్రీమద్భ్రమరాంబాహృత్కమలకర్ణికానిష్యందమరందబిందుసందోహాస్వాదనేందిందిరాయమాణమానసుండగు శ్రీగిరిమల్లికార్జునదేవునకు సమర్పించెద మద్వంశ

ప్రభావంబుమున్ను భద్రాయుశ్చరిత్రంబున సవిస్తరంబుగాఁ జెప్పంబడి యె, నైన నదియెట్లనిన :—

మ. అరయన్ నిష్కళసంజ్ఞుఁడై పరశివాఖ్యన్నామరూప క్రియా
కరమాయాతిగుఁడై యదిక్స్థలమహాకాలాపరిచ్ఛేద్యుఁడై
స్ఫురణారూపచిదాఖ్యశక్తిమయుఁ డొప్పన్ సచ్చిదానందభా
స్వరసంస్ఫూర్తి వెలుంగుచున్ శ్రుతిశిరోవాగ్వేద్యుఁ డాద్యుం డొగిన్.

క. పొందొనరఁగ నప్పరశివ .
బిందుక్షోభమునఁ బొడమెఁ బృథుతరనాదం
బం దుదయించెను బిందువు
బిందువున సదాశివుఁడు పెంపుగఁ బుట్టెన్.

సీ. తనరఁ బంచబ్రహ్మ మనువిగ్రహంబు దగు
నా సదాశివునకు నైదుముఖము
లొనరునీశానాఖ్య మూర్ధ్వవక్త్రము తత్పు
రుషము ప్రాఙ్ముఖముతీరుగ నఘోర
మట దక్షిణాననం బగువామదేవాఖ్య
ముత్తరాస్యం బన నొప్ప మఱియుఁ
బశ్చిమవదనంబు పరగు సద్యోజాత
మనునామములతోడ నలరుచుండు.
దశభుజంబులు గలిగి నేత్రత్రయంబు
చంద్రరేఖావతంసంబు సాంద్రకృత్య
పంచకాధీశతయుఁ గల్గి బైందవాఖ్య
మూర్తి యగునా సదాశివుముఖములందు.

చ. నలువురు వీరశైవగురునాథులు పుట్టిరి

* * * *

మ. ఇద్ధద్వాపరదేశికుల్ కలి . . . . ధీసానువై రేవణా
సిద్ధోద్యన్మరుళీశరామగురురాట్పండితారాధ్యాహ్వయుల్
సద్ధీమంతులు నల్వు రుత్తరశివాచారుల్ స్వశిష్యావళీ
బుద్ధాఖండశివస్వయాంబ్ధశమి . . . . .

* * * *

వ. తత్క్రమంబున వేర్వేఱ వివరిం . . .

సీ. . . . . నా
సీనుండు రేవణాసిద్ధగురుఁడు

గురుతరాత్రేయసగోత్రుండు ఋగ్వేది
    శాంతేశ్వరేష్టప్రశస్తమూర్తి
ధరుఁడు యతీశ్వరుం డురుకవిప్రథమాఖ్య
    . . . . దేశికుం డమృతసిద్ధి
. . సిద్ధుఁడుసిద్ధవటవాసి
    రహిఁభరద్వాజగోత్రప్రసిద్ధుఁ

గీ. డొగి యజుర్వేది సిద్ధాసనోజ్జ్వలుండు
దనరఁగపిలాఖ్యమల్లికార్జునచిదర్చ
యజనసద్యోగివనవిహారాశ్రమాఢ్యుఁ
డవని రెండవదేశికుం డగుచు నలరె.

సీ. గురుఁడు తృతీయుఁ డేకోరాముఁ డొగి బ్రహ్మ
    చర్యాశ్రమస్థుండు సామవేది
సాంఖ్యాయనసగోత్రజనుఁడు భద్రాసనా
    వేశుండు భోగమల్లేశమూర్తి
యోగిసద్ధ్యానగమ్యుం డుత్తరద్వార
    మాహేశ్వరస్థాయి మఱియుఁ బండి
తుఁడు గృహాస్థాశ్రమస్థుండు బాలబ్రహ్మ
    సంజ్ఞేశ్వరస్థాని సౌమ్యపేరి
చెన్నమల్లేశచిన్మూర్తి శిష్టయోగ
పరుఁడుకాశ్యపగోత్రసద్భావభావి
విమలచరితుఁ డథర్వణవేది యనఁగ
గరిమ నాలవదేశికాఖ్యను మెలంగి.

సీ. తత్త్వమసీతి . . . పండితగురుండు

* * * *

గీ. అరయఁ దత్పండితేంద్రనిజాంశభూతి
భవులు శ్రీపతిమంచనపండితులును
మల్లికార్జునపండితుఁ డెల్లజనులు
వినుతు లొనరింప వెలసి రుర్వీతలమున

గీ. అంత శ్రీపతి పండితాన్వయవరంప
రోద్భవుండయ్యె లింగనాఖ్యుం డతండ
నంతనాముని గనియె నయ్యనఘమూర్తి
కాశినాథాహ్వయునిఁ జిత్ప్రకాశుఁ గాంచె.

సీ. శ్రీకాశినాథదేశికచక్రవర్తికి
హరపంచముఖతుల్యు లగుచు సుతులు
సోమేశయుగళంబు సొంపొందు లింగయ్య
బసవన్నయును కోటి పల్లివిభుఁడు
ననఁగ నేవురు గల్గి రందగ్రజుం డగు
సోమేశ్వరుఁడు గాంచె సుతుల ముగురఁ
గాశినాథుండును ఘనతమ్మ నార్యుఁడుఁ
బండితుండు ననంగ భవ్యమతుల
గరిమ తోడుత వారిలోఁ గాశినాథ
దేశికాగ్రణి చిద్రూపదివ్యమూర్తి
షట్స్థలబ్రహ్మవిద్యావిశారదుండు
సర్వతంత్రస్వతంత్రధీశక్తియుతుఁడు

శా. కాశీనాథకటాక్షసంభవలసత్కల్యాణచారిత్రు లా
వేశామానచిదర్కమగ్నవరదృగ్విశ్రాంతిసంధాను లా
కాశోద్భాసిశరీరు లంచితశుభాగారుల్ సదాప్రాప్తయో
గాశాకీర్తు లనంతగౌతమగురుల్ హంసాత్మకుల్ పావనుల్

సీ. గీ. అతఁడు శ్రీపతిపండితాన్వయపయోధి
పూర్ణిమైణాంకుఁ డనఘుఁ డపూర్వచరితుఁ
డగ్రజుఁడుఁ గౌతమునకు ననంతగురుఁడు
జగదుదద్వైతసిద్ధాంతచక్రవర్తి

గీ. అయ్యనంతాఖ్యగురునకు నరయమల్లి
కార్జునుం డమ్మహాత్మున కాత్మజుండు
లింగనార్యుం డతండు సల్లీల మెఱయఁ
గాంచె శ్రీకాశినాథు నఖండయశుని.

క. ఆకాశినాథ గురునకుఁ
బ్రాకటనిగమాగమార్థపారంగతులై

జోకఁ బుట్టిరి విమలశు
భాకారు లనంతగౌతమాఖ్యులు ప్రీతిఁ.

సీ. వారిలో గౌతమవరునకు శరభాఖ్యుఁ
డయ్యయు (లు) ననుపుత్త్రు లనఘమతులు
శరభేశ్వరుఁడు గాంచె సరసాఖ్యు నాగన్న
యతనికి శరభాఖ్యుఁ డమరఁబుట్టె
నాశరభన్నకుఁ గాశినాథాదులు
సంభవించిరి మహాసభ్యు లగుచు
నతని తమ్ముం డైన యయ్యప్పకును వీర
భద్రుఁ డాఘనునకు భవ్యమతులు

తనర నాగేశుఁ డయ్యసదాశివుండు
దురితహరుఁ డైన చంద్రశేఖరుఁడు బుచ్చ
నాఖ్యుఁడును బుట్టి కాశినాథాన్వయప్ర
కాశులై పులివర్తి నివేశు లైరి.

గీ. కాశినాథునిసుతుఁ డగుగౌతమాగ్ర
జుం డగు ననంతునకు గౌతముండు పుట్టె
నతనికి జనించె గౌతముఁ డగ్రతనుఁడు
వీరశైవాబ్ధి విధుఁ డన వెలసె దిశల

గీ. చితకళారూపసంసిద్ధిఁ జెలఁగుఁగౌత
మాహ్వయుఁడు బాచమాంబికయందు సుతుల
గనె ననంతుఁడు చంద్రశేఖరుఁడు వీర
భద్రుఁడును గౌతముఁడు ననుభవ్యమతుల

గీ. అరయ నందులఁ జంద్రశేఖరుఁ డఘోర
మూర్తివరుఁ గనె శరభాఖ్యముఖ్యుఁ డతని
కాత్మజుం డయ్యె నాదేశికాగ్రణికిని
వీరమహాదిపుత్రులు వెలసి రెలమి

* * * *

గీ. తనర గౌతమవర్యు పుత్త్రద్వయంబు
వీరభద్రుండు గౌతమవిభుఁడు ననగఁ

నంద త్రివిధప్రసాదభోగావధాన
మహిమ శిష్యుల కిడె గౌతమప్రభుండు !

శా. అందగ్రోద్భవవీరభద్రుఁడు మదీయాచార్యుఁడై యొప్పె.

*   *   *   *

క. ఏవంవిధశివసద్భశ
స్తావక బుధముఖ్యజాల దానామృతశి
ష్యావన ధౌరంధర్యసు
భావాఖ్యాత గల్గు వీరభద్రేశునకున్.

గీ. ప్రణవసురశాఖికిని నాల్గుఫలము మెదవు
సరణి వీరేశగౌతమచంద్రశేఖ
రులును శ్రీకాశిహస్తీశ్వరుండు ననఁగ
వెలసితిమి మేము బుధజనుల్ వినుతి సేయ.

శా. అం దేనగ్రజవీరభద్రుఁడను నిత్యానందబృందాధ్యుఁడన్
కందస్థానరవీందుయోగజ చిదాక్రాంతాంతరంగుండ న
స్పందశ్రీగిరి మల్లికార్జున కృతిస్వామి ప్రయుక్తోక్తి లిం
పందన్ గూర్చుచు ధర్మగుప్తచరితం బారూఢి వర్ణించెదన్.

క. ఆత్రేయస గోత్ర ద్విజ
షాఃతాపస్తంబసూత్ర పటుయాజుషశా
ఖాత్రయ్యధ్యయనుఁడ (స
ఛ్ఛా) త్రాధ్యాపకుఁడ వీరశైవగురుండన్.

Colophon:

ఇది శ్రీమచ్ఛ్రీపతిపండితేంద్రాన్వయపయఃపారావారసుధాకర శ్రీగిరి భ్రమరాంబామల్లికార్జున కృపాలబ్ధ కవితాప్రబుద్ధ శ్రీకాశీనాథ వీరారాధ్యపుత్ర సుకవిమిత్ర వీరదేశిక ప్రణీతం బైన ధర్మగుప్తాభ్యుదయంబను మహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

(వి-వి.)—

అసమగ్రము. రెండవ యాశ్వాసము ముగియలేదు. వ్రాఁత తిన్ననిది. తప్పులు సరిచూడఁబడినవి. అకఠా-దకఠా-డ గ్రంథపాతములు కలవు.

శ్రీపతి పండితారాధ్యుని వంశపరంపరలోని వాఁడగు కాశీనాథుని వీరారాధ్యుఁ డీగ్రంథమును శ్రీశైల మల్లికార్జునస్వామి కంకితముగా రచించినాఁడు. గ్రంథ మెన్ని యాశ్వాసములో తెలియదు. ఇందు ధర్మగుప్తుని చరిత్రము వర్ణింపఁబడినది. ఈ కవి భద్రాయుశ్చరిత్రమును గూడ రచియించెను.

End:

మ. సతి దాఁబుట్టినయింటనుండి విభుఁ గాంచన్ వచ్చుచోఁ గట్ల మం
చితలీలన్ గొనివచ్చురీతిఁ దటినుల్ శ్రీమీఱ పూజావళీ
సతతానందఫలప్రసూనలతికాసందోహముం దెచ్చె భూ
ర్యతులోత్తుంగతరంగభంగకలనన్ హర్షంబుతో వార్ధికిన్.

మ. ధరణీ నీకమృతంబు గావలయు నంతన్ బట్టు మం చాపయో
ధరగోరత్నము పల్కు మిక్కిలికి సాంద్రం బంచు భూతాశ్వవై
ఖరిగా నిండి తటాకదీర్ఘికల వేగన్ మించి పాఱెన్ పరి
స్ఫురణన్ వారిదవారి వారినిధికై పుంఖానుపుంఖక్రియన్.

గీ. పొన్నపువ్వులలోలతల్ పుట్టి మింట
దవులఁ బ్రాకినగతి వర్షధార లుదక
ము.

(*b*) రాధామాధవవిలాసము.

RĀDHĀMĀDHAVAVILĀSAMU.

Foll. 45*a*–57*b*.

Transcribed in the year 1916-17 from a MS. of M.R.Ry. C. Jōgayya Śāstrulu Garu of Piṭhāpuram, Godavari district.

A Prabandha describing the sports of Rādhā and Mādhava (Kṛṣṇa) by Velidiṇḍla Vēṅkaṭapati, son of Tiruvēṅkaṭācārya.

Incomplete, containing the first Āśvāsa only.

Beginning:

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన రాధామాధవ విలాసం బను శృంగార మహా ప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

End:

ఉ. కూరిమిఁ గొన్ని నాళ్లటుల గోపసుతుండు చెలంగుచుండి యే
మేర తలంపునం బడెనొ మెల్లనె రాధను నిద్రవుచ్చి దా
వారుల కెల్లఁ దెల్పియును రాతిరి వేకువజాము వేళ న
క్రూరుని వెంబడిన్ మధురకున్ జని వేడుక నుండె నయ్యెడన్.

Colophon:

ఇది శ్రీమద్వేణుగోపాలవరప్రసాదలబ్ధశృంగారకవిత్వవైభవవెలిదిండ్ల తిరువేంగళాచార్యతనూభవ విద్వజ్జనవిధేయ వేంకటపతినామధేయ ప్రణీతంబైన రాధామాధవ విలాసం బను శృంగారప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

(వి-వి.)—

అసమగ్రము. కృత్యవతరణిక లేదు. ఒకటి యాశ్వాసము మాత్ర మున్నది. వ్రాత తిన్ననిది. తప్పులు కలవు.

వెలిదిండ్ల తిరువేంగళాచార్యుని పుత్రుఁడగు వేంకటపతి దీనిని రచియించెను. రాధామాధవుల శృంగారవిహారము ఇందు వర్ణింపఁబడినది.

Fol. 58.

శృంగార సీసపద్యములు రెండు కలవు.

R. No. **340**

Paper. 10¼ × 9¾ inches. Foll. 47. Lines, 20 in a page. Mode of writing, good but fairly correct. In good condition.

కాళిందీ పరిణయము.

KĀḶINDĪPARIṆAYAMU.

Transcribed in the year 1916–17 from a MS. of M.R.Ry. Mañcirāju Rāmaswāmi Gāru of Tōṭagunṭa, Tuni Taluk.

A Prabandha narrating the story of the marriage of Kṛṣṇa with Kālindī by Dontirāju Accaya, son of Mallaya of Śāṇḍilyagōtra. The work was dedicated to Pērūri Veṅkayya, a Kōmaṭi by caste. Owing to the presence of many omissions in the MS. the genealogy of the author is not made out.

Breaks off in the third Āśvāsa.

Beginning:

చ. . . . . . . నిచ్చెడు ప్రోడపేర్మిని
లక్షడ సిరు లిచ్చుఁగాత కృతికర్తకు వేంకయ కిమ్ము మీఱఁగన్.

వ. అని యిష్టదేవతా ప్రార్థనంబును . . . .
శ్రీమదుదకాలగోత్ర పవిత్రుండును కృష్ణమవైశ్యశిఖామణి పౌత్రుండును వీరయార్య పుత్రుండును సూర . . . . . గంగమాంబాశుక్తి ముక్తాఫలుం డును శ్రీవేంకటాద్రి నాయకవరప్రసాదసంజాతుండును నగు వేంకయనామధేయుండు.

సీ. గీ. వఱలు శ్రీతేటగుంట సత్పురనివాసుఁ
డరయఁ బేరూరి వర(?)వంశాంబురాశి
పూర్ణచంద్రుండు సజ్జన పోషకుండు
నురుగుణాఢ్యుండు (వేంకయ) యొకఁడు నాఁడు.

మ. ననులక్ష్మీరమణాంఘ్రిపంకరుహచింతాసక్త శాండిల్యస
ద్ఘనగోత్రాఢ్యువు దొంతిరాజ వరసంతా . . . (మ)
ల్లన మంత్ర్యాత్మజు నచ్చనాఖ్యకవిఁ బిల్వం బంచియాస్థానవా
సునిఁ గావించి మనోహరామలవచస్స్ఫూర్తిన్ బ్రశంసింపుచున్.

శా. శ్రీకృష్ణుం డెనమంత్రునాయికలఁ బేర్మిం బెండ్లియై . . . .
లోకోత్కృష్ట మహాప్రభావమహిమ న్మన్నండె నంచున్ బుధుల్
సాకల్యంబుగఁ జెప్ప వింటి నిపుఁ డిచ్చన్ జేయు కాళిందిక
న్యాకల్యాణ వివాహసత్కృతి సముద్యద్భవ్యరమ్యాకృతిన్.

Colophon:

ఇది శ్రీమదిందిరాసుందరీహృదయారవిందమిళిందగోవిందచరణార విందమకరందసమాస్వాదనేందిందిరాయామాణమానసోపేతలలితకవితా సరసకవితావిచిత్ర శాండిల్యగోత్రపవిత్ర దొంతిరాజాన్వయాంభోధి కల్హారమిత్రమల్లయామాత్యపుత్ర సుజనవిధేయ అచ్చనకవి నామధేయ ప్రణీతంబైన కాళిందీపరిణయం బను శృంగారప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

End:

క. వచ్చిన బాలామణిఁ గని
నెచ్చెలు లానందకలిత నిజమానస లై
మచ్చిక ముచ్చట లాడఁగ
నచ్చటికి సుభద్ర వచ్చి . . . .

(వి. వి.)—

మూఁడవ యాశ్వాసమునఁ గొంతవఱకుఁ గలదు. వ్రాఁత చక్కనిది. తప్పులు దిద్దఁబడినవి గ్రంథపాతములు హెచ్చు.

ఈ శృంగార ప్రబంధ మెన్ని యాశ్వాసములుగలదో తెలియదు. గ్రంథకర్త దొంతిరాజు అచ్చయ. మల్లయ కుమారుఁడు. పేరూరి వెంకయ యనుకోమటి కంకిత మీఁబడినది. గ్రంథపాతములు మెండుగా నుండుటచేఁ గృతిపతి వంశావళి యుదాహరింప రాదయ్యె.

R. No. **341.**

Paper. $10\frac{1}{8} \times 9\frac{1}{8}$ inches Foll. 56. Lines, 20 on a page. Mode of writing, fair and fairly correct. In good condition.

(*a*) శృంగారమంజరి.

ŚṚṄGĀRAMAÑJARI.

Foll. 11*b*—37*b*.

Restored in the year 1916-17 from a MS. of the Library.

A Telugu rendering of a Sanskrit work dealing with the characteristics of the hero and the heroine of a Kāvya along with illustrations thereof. The author is Bālakṛṣṇakavi of Baudhakālarasagōtra.

Wants the beginning and the end. Contains a few Āśvāsas irregularly arranged. The date given by the scribe is noted below.

Beginning:

సీ. స్వాధీనపతి(తాని)జాధీశువశునిఁగా
మెలఁపఁగా నేర్చినమీననయన
వాసకసజ్జిక వరునిరాకకు మేను
నిల్లుశృంగారించునిందువదన
రమణుండు వేళకు రాకున్నఁ దపియించు
మును విరహోత్కంఠ యనులతాంగి

వరకాంతఁ బొందినపతిచిహ్నములు చూచి
వగచు ఖండిత యనువనజగంధి.

గీ. ధవుని నెడబాసి ప్రోషిత తత్తరించు
నలరుఁ గలహాంతరితనాథునడ . .
వినకు(సుఁగు) పతి నిచ్చఁ గానక విప్రలబ్ధ
వెరవ దభిసారికాఖ్య గ్రుమ్మరువ . .

End:

సాక్షాద్దర్శనము.—

ఉ. సుందరియొకర్తుసుందరుఁడు చూడుర్తులకుం బొడకట్టి యట్టె నా
డెందముఁ గొంచుఁబోయెఁ బ్రకటింపఁగ నూఁకొనుపేరెఱుంగ న
య్యందపునవ్వు మోముఁ గనినప్పటినుండియు రోమహర్షముం
జెందెడుఁజూడుమీ . . . సేయుచునున్నదియే మొయత్నముల్.

* * * *

ఖడ్గబంధము.—

పూజితాజితాజిరంగపుణ్యపూరుషాజరా
రాజరాజపుత్రకోపరహితభవ్యమూర్తినా
నాజగత్సమేతగర్భనవ్యదివ్యసుందరా
రాజరాఘవేశదేవరాజినిత్యపారణా.

Colophon:

ఇది శ్రీమదనగోపాలకృపాలబ్ధకవితావిచిత్రబౌధకాలరసగోత్రపవి
త్రబాలకృష్ణకవి ప్రణీతం బైన శృంగారమంజరియందు నవమోల్లాసము.

గ్రంథాంతమున :—"ఈ గ్రంథము ప్లవ సంవత్సర శ్రావణశుద్ధ ౧
శుక్రవారంనాడు కొల్లూరు నాగప్ప సంపూర్ణంగా వ్రాసెను" అని
యున్నది.

(వి-వి.)—

అసమగ్రము. గ్రంథారంభము లేదు. ఉల్లాసము లన్నియుఁ
గ్రమముగా లేవు. వ్రాఁత తిన్ననిది. తప్పులు గ్రంథపాతములు కలవు.

ఇందు శృంగారనాయికానాయకలక్షణములు సోదాహరణముగాఁ
దెలుపఁబడినవి. దేని కేది యాంధ్రీకరణమో తెలియదు. గ్రంథకర్త
బాలకృష్ణకవి. అతనినిగూర్చి విశేషములు తెలియరావు.

ఈ గ్రంథమునకుఁ బూర్వము Foll. 1a—2a వఱకు నాయికానాయకలక్షణములను వివరించుసంస్కృతశ్లోకములు, Foll. 2b—11b వఱకు కావ్యాలంకారచూడామణిలోని కొన్నిపద్యములు వ్రాయఁబడినవి.

(b) శృంగారమంజరి.

ŚṚNGĀRAMAÑJARI.

Foll. 38a—56a. Fol. 56b is left blank.

Restored in the year 1916–17 from a MS. of the Library.

A treatise in Sanskrit similar to the above, written by Parvata vardhana, son of Raṅgamā and Appana of Nandavara sect. He lived in the court of the king sākamūri Raṅgapa, son of Mādana. The Sanskrit text is accompanied by a Telugu rendering made by Idulapalli Bhavānīśaṅkara. Further particulars about him have been given under R. No. 42 *ante*. The Telugu author gives some additional information about his contemporary poets which is found in the extracts below.

Complete.

Beginning:

ఉ. శ్రీవరముఖ్యనిర్జర కిరీటసమంచిత నూత్నరత్నశో
భావృత పాదపంకజుఁ డహార్యసుతాకరకంకణాంకిత
గ్రీవుఁడు భోగిభూషణుఁడు శ్రీగిరినాయకుఁ డింపు మీఱ నా
భావమునందు దాపుగొని భద్రము లెప్పుడు నిచ్చుఁగావుత౯.

క. అనిశము భక్తి భజించెద
నొనరఁగ వివటూరికులపయోనిధిహిమధా
ముని సద్గుణగణమణిధా
ముని మునినిభు శంభులింగము౯ గురుమూర్తి౯.

* * * *

సీ. కొంచెపు . . . మనోభయంకరు
గెలిచె విద్యావాదవిలాసమున
సద్గురు కృపకల్మిఁ జదువకయే సర్వ
శాస్త్రపాండిత్యంబు సంగ్రహించె

నయమొప్పఁ బిన్నటనాఁటనుండియునాంధ్ర
గీర్వాణభాషలఁ గృతు లొనర్చెఁ
బ్రౌఢి శ్రీవిష్ణుపురాణాదికములు సు
ధీవినుతంబుగఁ దెనుఁగుఁ జేసె
నతని వర్ణింతు సేతుకాశ్యంతరాళ
సూరివరనుత చాతుర్య మేరుధైర్య
లలిత వెణుతురుపలికులకలశజలధి
సూర్య మోహాన వేంకటసుకవివర్య

సీ. అభియాతిమానవప్రభువహాళిమణిఘృణి
రాజినీరాజితరాజితాంఘ్రి
నీ రేరుహుండైన శ్రీరాపుమాధవ
రాయశౌరికి నతిప్రౌఢరీతి
వాసవదత్తాదిభాసురకృతు లనే
కము లొనరించి తత్కరుణచేత
హారకేయూరాగ్రహారవిస్ఫారతు
రంగముల్ రంగుమీఱంగ నంది
సకలసుకవీశ్వరాంభోజనికరహేళి
యై యలరు వకరాలంకౌణ్వవాయకలశ
జలధిశశి వీరభద్రు మత్ప్రభు నుతించి
తదనుమతిఁ గృతిఁ యొనరింతు ముదముతోడ

* * * *

క. పూర్వము కర్ణాటకుఁ డగు
పర్వతవర్ధనుఁడు తత్ప్రబంధమొనర్చెన్
గీర్వాణభాష నది నే
నుర్వరఁ దెలిఁగింతు సుకవు లొగి నగు ననఁగన్

End:

శ్లో. ప్రాప్త శ్శ్లోకమురీంద్రమాదనసుత శ్రీరంగపేంద్రో స్వభాం(౦)
చంద్రో రుద్రశిరో యథా హరిభుజా మధ్యం యథా కౌస్తుభః
శ్రీమన్నందవరాన్వయోఽప్పనసుత శ్రీరంగమానందనో
య స్తత్పర్వతవర్ధనేన రచితా శృంగారమంజర్యసౌ.

కవీశ్వరుఁడు నిజాన్వయజననీజనకులనున్ను, ప్రభువునున్ను, తన మాహాత్మ్యమునున్ను ఉగ్గడించుచున్నాఁడు.

సీ. హారియురంబునఁ దిరం బగుకౌస్తుభమువోలె
హరుశిరంబున సుధాకరుఁడువోలె
ధరశాకమూరి మాదనసుత శ్రీరంగ
రాజ సభాస్థలిఁ బ్రబలువాఁడు
స్థిరతరం బగునందవరపురాన్వయుఁ డప్ప
యకు రంగమాంబకు నాత్త జాతుఁ
డరయఁ బర్వతవర్ధనాహ్వయసుకవి శృం
గారమంజరి యనుకావ్య మెలమి
సకలకలుషహారంబుగా సంస్కృతమున
హరిచరిత్రంబు శృంగారసరణిఁ జెప్పె
నదియు నేనేర్పు తెలుఁగున నాంధ్రభావఁ
గబ్బ మిరవుగఁ జేసితిఁ గవులు పొగడ.

మాలినీ. సరిదధిపనిషంగా చంద్రఖండోత్తమాంగా
వరసురగిరిచాపా వార్ధిజాధీశరోపా
సురపతినుతిపాత్రా సోమసూర్యాగ్నినేత్రా
పురదనుజవినాశా భూరిహాలాహలాశా.

Colophon:

ఇది శ్రీమద్గురుకరుణాతిశయలబ్ధకవితావైభవ ఈఁదులపల్లి శంకర మంత్రితనూభవ సుధీజనవిధేయ భవానీశనామధేయప్రణీతం బైనశృంగారమంజరియనుధ్వనిప్రధానశృంగారకావ్యంబుసర్వంబునేకాశ్వాసము.

(వి-వి) —

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పులు దిద్దఁబడినవి. శైథిల్యగ్రంథపాతములు లేవు.

నందవరవంశ్యుఁ డైనపర్వతవర్ధనకవి సంస్కృతమున రచియించిన గ్రంథమున కిది యీదులపల్లి భవానీశకవిచేఁ జేయఁబడినతెలుఁగుసేఁత. ఆపర్వతవర్ధనకవి శాకమూరిరంగపేంద్రునిసభలో నుండువాఁడఁట.

భవానీశకవినిగూర్చి ఆశ్. 3 42 రునఁ జూచునది. మఱికొన్నివిశేషము లుదాహృతపద్యములవలనఁ దెలియునది. ఇందు శృంగారనాయికానాయక లక్షణములు సోదాహరణముగాఁ దెలుపఁబడినవి. మూలశ్లోకములుగూడ నిందుఁగలవు.

R. No. 342.

Paper. 10¾ × 10 inches. Foll, 167. Lines, 20 in a page. Mode of writing, fair but incorrect. In good condition.

Transcribed in the year 1916–17 from a MS. of M.R.Ry Vīrēśalingam Garu of Batchupēta, Masulipatam, Kistna district.

పరతత్త్వప్రకాశిక.

PARATATTVAPRAKĀŚIKA.

A treatise in Advaitavēdānta in the form of a Prabandha written by Penumacca Buccirāju, son of Subbamāmba and Vēṅkaṭapati of Dhanañjayagōtra. He was a Ksatriya by caste.

Complete in eight Āśvāsas.

Beginning :

శా. శ్రీలం బెంపొదవం బ్రసన్నకరుణాదృష్టిన్ విలోకించుచున్
తాలోలాక్షి నిజాంకపీఠమునఁ బ్రత్యక్షంబుగా నెప్పుడున్
దా లో కోరుగలవంటకుప్పయన నిత్యశ్రీల రంజిల్లును
శా . . . .

గీ. శ్రీకరంబు నై ధాత్రిఁ బ్రసిద్ధి కెక్కు
శ్రీజనార్దనదేవుండు సిరిని గూడి
యనిశ మిచ్చట నున్కిప ట్టగుటవలనఁ
గర్త . . . .

వ.* అందు.

శా. . . . .
క్షేమం బొప్పెనుమచ్చవంశమునఁ బృథ్వీయుక్తుఁడై సంతత
ప్రామాణ్యంబున వేంకటాచలపతిప్రఖ్యాతనామంబుచేఁ
గామించెన్ ధనంజయప్రకటుమై . . . .

సీ. ఆరాజవర్యుని కనుకూలపత్నియై
తనరువసిష్ఠగోత్రప్రభూత
రహిఁ గాధిరాజు పేరమసద్గుణసమేత
సుజనసన్నుతనిత్యశుభచరిత
వారల కుదయించి వసుధఁ బెంపొందిరి
పుత్రులు మువ్వురు పుణ్యమతులు
అందగ్రజుఁడు వీరయశుఁ డైనజోగిరా
జాఖ్యుఁడాఘనునకు ననుజుఁ డగుచు
నలరుఁబేర్రాజనంగ విఖ్యాతి వెలయ
ధరణి విలసిల్లె వారల కిరువురకును
సోదరుఁడు సత్యవిజ్ఞానశోభితుండు
జగతి శ్రీవేంకటాచలపతిసుతుండు

* * * *

క. కలిదిండిరంగభూవరు
సలలిత సత్పుత్రి సుజనసన్నుతసాధ్విన్

. . . .

సీ-గీ. . . . .
ఘనతఁ దగి యస్మదీయజనని ధరిత్రి
సురుచిరంబుగ భాసిల్లు సుబ్బమాంబ.

మత్తకోకిల.—ఆవధూవరులందు నుద్భవమైతి మిమ్మహిఁ మేము స
ద్భావుకంబుగ బుచ్చిరాజనిపల్కి వేంకటరాజనన్
పావనంబుగరామరాజనఁ బ్రస్ఫుటంబుగ రంగరా
డ్భావితంబుగ నీక్రమంబున భద్రమై చెలువొందుచున్.

గీ. భువిని నల్వురందు బుచ్చిరాజాఖ్యచేఁ
బెద్దవాఁడ నగుచుఁ బెద్దలకును
భృత్యభావ మలరఁ బెంపొందఁ గంటిని
వసుధ నాదుభాగ్యవశత చెలఁగ.

End:

మాలిని. అభవవిభవశోభా పాటలాంభోజనాభా
శుభగుణసముదాయా శుద్ధబోధానుమేయా

త్రిభువనపరిపాలా దేవకార్యానుకూలా
సభయవికృతిదూరా జానకీచిత్తచోరా.

Colophon:

ఇది శ్రీరామచంద్రకరుణావిలసితోదయలలితకవిత్వవిద్యావిలాస యోగిజనమనోల్లాసవిజ్ఞానవిభవవిచిత్ర ధనంజయగోత్రపవిత్ర పెనుమచ్చవంశక్షీరపారావారపరిపూర్ణసుధాకరబుధజనవిధేయ బుచ్చిరాజనామధేయప్రణీతంబైనశ్రీపరతత్త్వప్రకాశిక యనువేదాంతప్రబంధంబునందు (బరీక్షిన్నరేంద్రుండు విదేహముక్తింగూడిపరతత్త్వసుధానందప్రాప్తింబొందినచందంబున్నది) సర్వంబు నష్టమాశ్వాసము సంపూర్ణము.

(వి-వి.)—

సమగ్రము. ఎనిమిదాశ్వాసములు. వ్రాఁత చక్కనిది. తప్పులున్నవి. గ్రంథపాతములు మిక్కిలి కలవు

ఇది యద్వైతవేదాంతమును బ్రతిపాదించు గ్రంథము. దీనిని పెనుమచ్చ బుచ్చిరాజు రచియించెను. ఇతఁడు క్షత్రియుఁడు. ధనంజయగోత్రుఁడు. వేంకటపతిసుబ్బమాంబల కుమారుఁడు. గ్రంథము శ్రీరామాంకితము.

R. No. 343.

Palm-leaf. 14¾ × 1⅜ inches. Foll. 22. Lines, 6 in a page. Mode of writing, fair but containing mistakes. In fair condition.

Presented in the year 1916–17 by M.R.Ry. Chandrabhatla Jōgayya Śastri Garu, Pithāpuram, Gōdāvari district.

రాధామాధవవిలాసము.

RĀDHĀMĀDHAVAVILĀSAMU.

Foll. 1*a*—16*b*.

This is the same work as the one described under R. No. 339 (*b*) *ante*.

Incomplete, containing the first Aśvāsa.

(వి-వి.)—

అసమగ్రము. ప్రథమాశ్వాసము మాత్రము వ్రాఁత యొకతీరుగానున్నది. తప్పులున్నవి. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నెం. 339 (b) రున వర్ణింపఁబడిన గ్రంథమే.

Foll. 17*a*-22*b* పత్రములలోఁ గొన్ని కట్టుపద్యములు కలవు.

R. No. 344.

Palm-leaf. 16¾ × 1⅜ inches. Foll. 58. Lines, 8 in a page. Mode of writing, settled and fairly correct. In good condition.

Presented in the year 1917-18 by M.R.Ry. W. Rāmayya Garu of Chintalapūḍi, Kistna district.

(a) విక్రమార్క చరిత్రము.

VIKRAMĀRKACARITRAMU.

Foll. 1a—54b.

This is a Telugu rendering in prose of the Sanskit work Dvātriṁśat-sālabhañjika or Vikramārkacaritra described under Nos. 12207-12209 of the Descriptive Catalogue of Sanskrit MSS., Vol. XXI. By Yādavārya, son of Bāpanāmātya of Bhāradvājagōtra.

Complete in two parts.

The name of the scribe and the date of transcription are given in the Telugu extracts below :—

Beginning:

క. శ్రీనారాయణ మాధవ
నానాజనవినుతదివ్యనామా నంతా
భానుకులవర్య విష్వ
క్సేనస్తుత భద్రశైలసీతారామా.

అవధరింపుము శ్రీకంఠు డంబికతో కైలాసగిరియందు ప్రమథగణములు గొలువంగాఁగొలువున్నవేళను పార్వతీదేవి పరమేశ్వరునకు మ్రొక్కి దేవదేవోత్తమా దేవతాసార్వభౌమా వింతలుదొంతరలు గావించేది వొకపుణ్యకథ ఆనతియ్యవలె ననంగా.

* * *

సీ. వెలఁది నీవడిగినవిక్రమాదిత్యుని
జనకుఁ డౌచంద్రగుప్తునిచరిత్ర
మానుపూర్వికముగ నాభోజభూపాలు
కథ శాలివాహనువిధము నాతఁ
డావిక్రమార్కు నడీవితుఁ గావింప
నతఁ డెక్కినట్టిసింహాసనంబు
నెక్క భోజుఁడుపూన నొక్కొక్క ప్రతిమదా
మొక్కొక్క దినమున నొక్కకథయుఁ
గాఁగ నారాజు సాహసత్యాగములను
చతురమతు లయి వినిపించి కుతుక మొనరఁ

దొల్లి నీశాపమునఁ దల్లడిల్లుచున్న
బొమ్మ లరుదెంచె నీసమ్ముఖమ్ము చేర.

End:

విక్రమార్కునిచరిత్ర మంబికకు ఆనుపూర్విగా వినిపించగావిని ఆమె సంతోషించి వరుణి పూజించి సేవ గావించెను.

మాలిని. కువలయదళనేత్రా కుంభినీజాకళత్రా
భవధురణవిదూరా భక్తహృద్యావతారా
సవనకరణపాలా సచ్చిదానందలోలా
పవనజనురగాథా భద్రశైలాధినాథా.

Colophon:

ఇది శ్రీమద్భారద్వాజ గోత్ర పవిత్ర బాపనామాత్యపుత్ర సరసగుణ ధుర్యయాదవార్యప్రణీతంబైన విక్రమార్కచరిత్రంబునం దుత్తరభాగము సంపూర్ణము.

గ్రంథాంతమున

"ఆనందనామసంవత్సర చైత్రశుద్ధ ౧౦ బుధవారంవరకు ఉపాధ్యాయుల వెంకటనర్సు విక్రమార్కచరిత్రంబునం దుత్తరభాగము సంపూర్ణంగా వ్రాయనాయను"

అని యున్నది.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాఁతచక్కనిది. శైథిల్యగ్రంథపాతములు లేవు.

బాపనామాత్యుని పుత్రుఁడగు యాదవార్యుఁడు ద్వాత్రింశత్సాలభంజికల కథలనిట్లు వచనరూపమున రచియించెను. కథారంభములందా యాకథాసంగ్రహముగా నొక్కొక్కసీసపద్యమునుగూడఁగూర్చినాఁడు.

(*b*) నాగేంద్రమోక్షదండకము.

NAGENDRAMOKSADANDAKAMU.

Foll. 55a—57a.

A poem in the Daṇḍaka metre narrating the story of the Gajēndramōkṣa. The name of the author is not known.

Complete.

Beginning:

శ్రీరామచంద్రుఁడా సుధాకీర్తిసాంద్రుఁడా దినాధీశవంశాబ్ధిచంద్రుఁడా ధరాధీశలోకైకకోదండహస్తుఁడా ప్రశస్తుఁడా.

End:

శ్రీరామచంద్రాకృతిఁ జంద్రకీర్తిఁ బ్రకాశింప సీతామహాదేవి తోఁ గూడి రాజ్యంబుఁ బాలింపుచుఁ మమ్ము రక్షింపుచున్నట్టిదేవాది దేవా నమస్తే నమస్తే నమః.

టి-టి.)—

సంపూర్ణము. ఇందు గజేంద్రవిమోచన కథ వర్ణింపఁబడినది. కర్త యెవ్వరో తెలియరాదు.

(*c*) సూర్యదండకము.

SŪRYADAṆḌAKAMU.

Foll. 57*b*—58*a*. Fol. 58*b* is left blank.

A poem written in the Daṇḍaka metre, in praise of the Sun. The author's name is not known.

Complete.

Beginning:

శ్రీ సూర్యనారాయణా వేదపారాయణా లోకరక్షామణీ దైవచూడామణీ ఆర్తరక్షా నమో పాపశిక్షా నమో.

End:

ముంగొంగుబంగారు తంగేటిజున్నై తపంబుల్ ఫలించుఁ మహాదైవరాయా నమస్తే నమస్తేనమః.

(టి-టి.)—

ఇది సూర్యస్తుత్యాత్మకము. రచయితయెవ్వరో తెలియరాదు.

R. No. 345.

Paper. 8 × 6½ inches. Foll. 17. Lines, 16 in a page. Mode of writing, bad but correct. In good condition.

Presented in 1917–18 by M.R.Ry. Kovela Śobhanādri Ācāryulu Garu of Taṇuku.

తిరుమంగయాళ్వారుచరిత్రము.

TIRUMAṄGAYĀḶVĀRUCARITRAMU.

A poem in the Yakṣagāna form giving an account of the life of Tirumaṅgaiyāḷvār, a Śrī-vaiṣṇava saint. By Kōvela Tiruvēṅgaḷadāsa, who dedicated the work to God Nṛsiṁha worshipped at Śōbhanādri in the Kistna district.

Complete.

Beginning:

ఉ. శ్రీకర మానిమానసవశీకర శోభనశైలపాద్విశ
ద్భ్రీకర సాధుపోషణసుధీకర సంభృతశంఖచక్ర చా
మీకరచేల సద్గుణసమీకరణా ప్రణతార్తిహారి ర
త్నాకరజాముఖోత్పలసుధాకర శ్రీనృహరీ దయాకరా!

End:

ద్విపద. శ్రీరంగనాథుని ప్రియపుత్త్రులైన
శ్రీగంగతిరుమల శ్రీభట్టరార్య
గురువరశిష్యుండకోవెలాన్వయుండ
వర వేంకటాచార్యవరుని పౌత్త్రుడను
గురువరనరసింహగురునందనుండ
తిరువేంగళాచార్యదివ్యాహ్వయుండ
శ్రీమాధవుని పేర శ్రీహరి పేర
సారెకు శోభనాచలపతి పేర

* * * *

Colophon;

ఇది శ్రీశోభనాచలలక్ష్మీనృసింహ వరప్రసాదలబ్ధకవితావిలాస కోవె లతిరువేంగళదాసప్రణీతంబైన తిరుమంగయాళ్వారుచరిత్రం బను శృంగారనాటక గేయప్రబంధంబునందు సర్వంబు నేకాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిదికాదు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

పన్నిద్దరాళ్వారులలోని తిరుమంగయాళ్వార్ల చరిత్రము యక్షగా నముగాఁ గోవెల తిరువేంగళ..సను వైష్ణవుఁడు శోభనాద్రి నృసింహ స్వామిపేర రచియించినాఁడు.

R. No 346.

Palm-leaf. 16 × 1½ inches. Foll. 76. Lines, 10 in a page. Mode of writing, fair and apparently correct. In fair condition.

Presented in 1917-18 by M.R.Ry. Vaḍlamannāṭi Veṅkaṭarāmayya Garu of Masulipatam.

రాధామాధవము.

RĀDHĀMĀDHAVAMU.

A Prabandha describing the story of the love between Rādhā and Mādhava The author is Cintalapūḍi Yallayya, son of Kāmanārya and grandson of Kṛṣṇabhaṭṭāraka of Śrīvatsagōtra. King Kṛṣṇadēvarāya of Vijayanagar is stated to have conferred on him the title Rādhāmādhava. The author may be the same as the Rādhāmādhavakavi that composed, according to tradition, difficult stanzas as required by Peddanāmātya of the court of Kṛṣṇadēvarāya. The author refers to Jayadēva as the author of the Rādhāmādhava which is perhaps different from the Gītagōvinda. The work is dedicated to God Rādhākṛṣṇa. For further particulars about the author vide the next number, where his other work Tārakabrahmarājīya is described.

Complete in five Āśvāsas.

Beginning:

శా. శ్రీలావణ్యరసాధిదేవతలు నాఁ జెన్నొందు రాధాదిగో
పాలస్త్రీలఁ బదాఱువేల వివిధప్రాయంబులం గూడి బృం
దాలీలావన కేళి సల్పుతరుణీతత్త్వజ్ఞుఁ గందర్పగో
పాలస్వామి మదీయచిత్తవికచాబ్జస్థాయిఁ గావించెదన్

చ. పసగలనీకుచద్వయము పాటిఁగ జేయు మదీయకుంభముల్
పసలఁగనన్నమాడిరి మదసక్తమధువ్రతఝుంకృతిస్తుతుల్
పొసఁగఁగఁడాసి మత్తకరిపోతము లభ్రనదీజలం బనన్
బిసిఁడిగలంతులం దిడఁ గృపం గొని మెచ్చుసిరిం దలంచెదన్.

క. నుతియింతు వాగ్విశేష
స్థితి రాధామాధవంబు చెప్పినవిద్యా
చతురాననుఁ నీలాచల
పతిహితు జయదేవు సుకవిపంచప్రదరున్

సీ. వాణీవధూపాణివీణాకలక్వాణ
కలితవచస్స్ఫూర్తిఁ గాళిదాసు
భారతీమంజుమంజీరఝుళంఝుళ
శబ్దవాఙ్మాధురి సార్వభౌము
శారదాహస్తకంజాతకీరాంగనా
గంభీరవాక్ప్రౌఢిఁ గవిమయూరు
భాషాబలోపరిపరిమళకలకల
తాటంకినినాదోక్తిగరిమ మాఘు
నమృతధారాళవాచాలవిమలవాక్య
గతుల నన్నయభట్టుఁ దిక్కనకవీంద్రు
సన్నుతింతు నశేషభాషావిశేష
కావ్యరచనాధురీణుల భవ్యమతుల.

క. నానావిధనటనటదీ
శానశిరస్సరిదభంగసలిలోర్మిఘటా
మానధ్వనిమృదుమధురవ
చోనిధిశివదాసుఁ గొలుతు సుకవిశశాంకున్

శా. నూనాస్త్రీప్రమదామదస్ఫురితవక్షోజాతకాఠిన్యమున్
మానం జాలువచోవిలాసముల నేర్పుల్ చూపి కర్ణాటక
క్ష్మానాథేంద్రుసభం గవిత్వవిజయోత్సాహంబుఁ గైకొన్నమా
శ్రీనాథుం గవిసార్వభౌముఁ గొలుతున్ సేవాంజలుల్ గీల్కొనన్

* * * *

క. బోధించియి[చుని?]ష్టదైవము
రాధాసతిఁ గూడి(డు?)సౌమ్యరమ్యాకృతి వ్యా
త్సాధమునఁ దోఁచి కృష్ణుఁడు
రాధామాధవముఁ జెప్పరా యనివలెన్

సీ. శ్రీవత్సలాంఛన శ్రీముఖాంబుజమున
శ్రీవత్సమునికులశేఖరుండు
ప్రభవించె నామహాభాగువంశాంభోధి
దివ్యరత్నంబులఁ దెలుఁగు మీఱఁ
బుట్టి రనేకులు పురుషార్థపరులైన
వారు వారలలోన వంశకర్త
వర్ణితసత్కీర్తి శ్రీవల్లభుఁ డొప్పారె
నతనికి శ్రీకృష్ణుఁ డవతరించె
నతనియందుఁ గామనార్యుండు జన్మించె
నతని కేనులచ్చమాంబయందు
జననమైతి నెల్లసత్కవిచంద్రుండ
సరసహితచకోరసంఘ మలర.

శా. రాధామాధవ మచ్యుతాంకితముగాఁ బ్రౌఢక్రియం జెప్పిత
న్మాధుర్యంబునఁ గృష్ణరాయవిభుఁ గర్ణాటేశు మెచ్చించి, నా
నాధాతృప్రతిమానసత్కవులలోనన్ భూమణిశ్రేణితో
రాధామాధవనామ మందినజగత్ప్రఖ్యాతచారిత్రుఁడన్.

* * * *

క. అంకురితరతికళావ్యా
త్పంకజగోపీకపోలపాళీకేళీ
కుంకుమరేఖారచనా
హంకారనిశాతకరరుహాంకూరునకున్.

End:

క. అనిశుకమునిమాళిరచిం
చిన, శ్రీకృష్ణునకుఁ జెప్పెఁ జింతలపూఁడె
ల్లన రాధామాధవ మి
ట్లనుపమమధురముగ నాశశాంకార్కముగన్.

మాలిని. కనకపటపటీరా కంధరశ్రీశరీరా
మునిహృదయవిహారా మోహనిర్మగ్నదూరా
సనయగుణవిచారా సర్వవేదాంతసారా
మనసిజజయధారా మానినీచిత్తచోరా.

Colophon:

ఇది శ్రీమన్మదనగోపాలచరణకమలసేవాధురీణ సత్కళాపారీణ కృష్ణభట్టారకపౌత్ర చింతలపూఁడికామయప్రభుసుపుత్త్ర సుకవివర్య రా

థామాధవయెల్లనార్యప్రణీతంబైన రాధామాధవం బనుశృంగారప్రబంధం బునందుఁ బంచమాశ్వాసము.

ఉ. సంతతభావశుద్ధియుతసంస్థితియుం గనయక్రియాపరి
శ్రాంతియు సర్వలక్షణవిచారతయుం ఫలియించె, రాధికా
కాంతుఁడు ప్రాణవల్లభుఁడు గావునఁ బావనమూర్తియైన యీ
చింతలపూఁడియెల్లకవిశేఖరుకోమలకావ్యకన్యకుం.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతజీలుగైయస్పష్టముగా నున్నది. తప్పులున్నవి. శైథిల్యమంతగా లేదు. గ్రంథపాతములు లేవు.

అయిదాశ్వాసముల యీశృంగారప్రబంధమున రాధామాధవుల శృంగారచరిత్రము వర్ణింపఁబడినది. సంస్కృతమున జయదేవకవి "రాధామాధవము" రచియించిన ట్లిందుఁ బేర్కొనఁబడుటచే దాని కిది యనువాదముగాఁ దోఁచుచున్నది. జయదేవుఁడుగీతగోవిందముగాక రాధామాధవ మనిపేరొక గ్రంథమునుగూడ రచించెనేమో! శ్రీవత్సగోత్రుఁడును, కృష్ణభట్టారకపౌత్త్రుఁడును, కామనార్యునిపుత్త్రుఁడును నగు చింతలపూఁడి యెల్లకవి దీనిని రాధాకృష్ణాంకితముగ రచియించినాఁడు. ఈ గ్రంథరచనమునకు మెచ్చి కర్ణాటేశ్వరుఁడగు శ్రీకృష్ణదేవరాయ లీ కవికి భూషణాది సత్కారముతో రాధామాధవుఁడను బిరుదనామమిచ్చె నట! "నగరు, తొగరు, తగరు, పగరు, అనుపదములు పాదాదులం దునిల్పి రామాయణభారతభాగవతార్థములు వచ్చునట్లు పద్యములర చింపఁ బెద్దనామాత్యుఁడు సమస్యయీయఁగా, శ్రీకృష్ణరాయలసభలో మూఁడుపద్యములుచెప్పి సత్కరింపఁబడినట్లు తెలియఁబడెడురాధామా ధవుఁ డీతఁడేకావలయును. తారకబ్రహ్మరాజీయ మనుకృతి మఱియొక టి యీతనిదికలదు. ఈ కవినిగూర్చి మఱికొన్నివిశేషములు తద్గ్రంథ విషయవివరణమునఁ జూచునది.

R. No. 347.

Palm-leaf. 14¾ × 1½ inches. Foll. 108. Lines, 5 in a page. Mode of writing, good but incorrect. In injured condition.

Purchased in 1917–1918 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Garu of Vizagapatam.

తారకబ్రహ్మరాజీయము.

TĀRAKABRAHMARĀJĪYAMU.

Foll. 1*a*—98*b*.

This Telugu Prabandha is a rendering of the Sanskrit work Rāmatārakabrāhmarājīya of Nārāyaṇāśramin of Prayāga. The author is Rādhāmādhavakavi, the same as that of the work described under the last number. The name Yellaya is not given in this work. The work was dedicated to Śrī-Rāma at the instance of Nañjaya Timmarasu, a minister in the court of Acyutadēvarāya, brother of Kṛṣṇa Dēvarāya. Timmarasu asked the poet to do so with a view to please the king, who had resolved to dedicate every year a work to God Vēṅkaṭēśa as a literary flower offering. Particulars about Timmarasu are found in the introduction extracted below.

Breaks off in the 4th Āśvāsa.

Foll. 99 *a*—108 *b* contains certain stanzas of the 18th Āśvāsa of Nirvacanottararāmāyaṇa.

Beginning:

శా. శ్రీరాజీవదళాక్షుఁ గౌస్తుభమణీసింహాసనం బెక్కి య
రారూఢస్ఫుటదీప్తియుక్తుఁబలెన సాంపారనభోమండలా
కారశ్రీవిలసిల్లువిష్ణుఁడు జగత్కల్యాణచారిత్రగం
భీరుఁ నంజయతిమ్మమంత్రివరు లక్ష్మీయుక్తునిం జేయుతన్.

ఉ. భారతకావ్యహార మొకభాగమునన్నయభట్టుగూర్చె ము
క్తారమణీయవాక్యములఁ దక్కిన భాగముసోమయాజి పెం
పారనొనర్చె రెంటిఁగలయన్ శివదాసుఁడు మధ్యనాయక
శ్రీరచియించె శారదధరింపఁ గవిప్రియకీర్తిమించఁగన్.

* * * *

వ. అగియఖిమతదేవతా . . . . శ్రీరామబ్రహ్మతారకరాజీయంబు పరమభాగవతోత్తముండు ప్రయాగక్షేత్రవాసి నారాయణాశ్రములను మహాయతీశ్వరుండు సంస్కృతంబునరచియించె నది తెలుంగున సకల జనులకుం దెలియునట్లుగా . . . సమయంబున.

చ. తిరుపతిగెల్చి పాండ్యనరదేవుని పట్టముగట్టయుత్కలే
శ్వరుఁ గరుణించి క్రమ్మొకనసవాయిక్కిఁదా సభయంబొసంగి పెం

పరుదుగఁ గీర్తిచేకొనిన యచ్యుతరాయల మంత్రిరత్నమై
తిరముగనున్న నంజవిభుతిమ్మరసుందగుఁ బ్రస్తుతింపఁగన్.

* * * *

ఉ. వేదపురాణశాస్త్రముఖవిద్యలకెల్ల గురుండు బ్రహ్మవి
ద్యాదృఢబుద్ధి నేర్పులిపులన్నియు వ్రాయ, సమస్తదేశభా
షాదులెఱుంగు స్వామిహితమైన ప్రయోజన మాచరించు నా
నాదిశలం బ్రసిద్ధుఁడగు నంజయతిమ్మనిఁ బోలరెవ్వరున్.

వ. అమ్మహామహీశ్వరుం డొకనాఁడు చతుస్సముద్రముద్రితమధ్యమాభువనసింహాసనాధీశ్వరుండగు నచ్యుతదేవరాయల కొలువుచేసివచ్చి నిజనివాసభాసురచంద్రశాలా ప్రాంగణ మణిమంటపంబున విజయనగర రాజధానింగల బంధువర్గంబును విద్వత్కవీంద్రులును వందిమాగధగాయకవారకామినీనికరంబును సముచితప్రకారంబున సేవింప సుఖగోష్ఠిం బ్రవర్తింపుచు నిజస్వామియగు నచ్యుతదేవరాయలు ప్రతిసంవత్సరంబు శ్రీ వేంకటేశ్వరునకు సత్కావ్యప్రబంధపుష్పాంజలి సమర్పించుచుఁ గీర్తిసుకృతంబులు నిర్వహించుకొనుచున్నవాఁడు తదనుమతంబున నవ్విభునకు నాకు నభ్యుదయపరంపరాభివృద్ధియుఁ జతుర్విధపురుషార్థసిద్ధియు గలుగునట్లుగా నా యిష్టదైవంబగు శ్రీరామవిభునకు నంకితంబుగా నొక్క పుణ్యప్రబంధంబు చెప్పింపవలయునని సుహృజ్జనంబులతో.

* * * *

క. రాధారుణాధరోరుప
యోధరకాశ్మీరపరమ (రసర) సోదయకవితా
మాధుర్యధుర్యు నన్నుం
రాధామాధవుని సుకవిరత్నముఁ బిలిచెన్.

* * * *

ఉ. నావుడు నీకు నంకిత మొనర్పఁదలంచినవాఁడ బంధుసం
భావన నీకు నిష్టముగ బ్రహ్మమయుం డగు రామభద్రధా
త్రీవరమౌళి కంకితమిదే యొనరించి . . . వైఁడికిన్
దావి ఘటిల్లె నేమియనసంజ యతిమ్మ వివేకభూషణా

* * * *

వ. . . . . . శ్రీరామమంత్ర సిద్ధుండగు నమ్మహాప్రధాన
శేఖరునభినందించి.

సీ. కాశ్యపగోత్రదుగ్ధపయోధిచంద్రుఁడై
భాగ్యలక్షణములఁ బ్రభవమొంది
రాయభారపరంపరాక్రమాగతమైన
నిజమంత్రకులము వర్ణితముసేయ
సకలదిగ్దేశరాజప్రధానుల కెల్ల
నాధారమయ్యె సింహాసనమునఁ
దనకు నేలిన మహీధవునకు సత్కీర్తి
తనర సామ్రాజ్య తంత్రంబునడపె.
నుభయకులపావనుండును నిజ[?]కులోచి
తక్రియాచార నిరతుఁ డుదారగుణుఁడు
విప్రబాంధవవాంఛి తార్థప్రదుండు
విట్టలేశ్వరనిభమూర్తి [వట్టమరుని?].

క. ఆరాయమంత్రిమణికిని
నారీమణి తిప్పమాంబ . . . .

క. ఆశుభదంపతులకు గుణ
రాశి తపఃఫలముపోలెఁ బ్రభవించె యశ
శ్శ్రీశశినంజరుసుసురా
ధీశగురుప్రతిభవాఁడు తేజంబలరన్.

* * * *

ఉ. నంజరసయ్యమంత్రికులనాయకుఁ డుత్తమసాధ్వితిప్పమా
కంజదళాయతాక్షి శుభకారిణి శ్రీసతిఁ బెండ్లియాడు శ్రీ
కంజదళాక్షుఁడుంబలె జగంబులు ప్రస్తుతిసేయ బాంధవుల్
రంజిలభాగ్యసంపద నిరంతరమున్ గొనసాగుచుండఁగన్.

* * * *

శా. ఆతిప్పాంబకు నంజమంత్రికి సముద్యత్కీర్తిధుర్యుల్ సుఖా
న్వితుల్ తిమ్మరుసయ్యనంకవరుసున్ వేదాంతవేత్తల్ మహీ
జానా రాముల కాత్మజుల్ కుశలవుల్ జన్మించిన ట్లుత్కట
ప్రీతిన్ బుట్టిరి తల్లిదండ్రుల కతిప్రేమంబు సంధిల్లఁగన్.

* * * *

క. శృంగారవతీమణి పు
ణ్యాంగన నంజరుసుతిమ్మనార్యుని సతియం[గా?]

లింగాంబిక యంబికకైన
మంగళసూత్రప్రభావ మానధనములన్.

ఉ. ఆహరిణాక్షియందు సుగుణాఢ్యుఁడు తిమ్మరుసయ్యగాంచెఁ దే
జోహరి సత్కృపాహరి విశుద్ధయశోహరి నిత్యభోగల
క్ష్మీహరి నంజమంత్రిని సమిద్ధకులాంబునిధీంద్రచంద్రునిన్
మోహనపుష్పసాయకసముజ్జ్వలరూప విశాలవైభవున్.

* * * *

వ. అని కులస్థానపౌరుషంబులు విజయనగరసింహాసనంబునఁ బ్రసిద్ధంబులై యున్నవి. సర్వలక్షణగుణ సంపన్నుండ విట్టిమహానుభావుండవుని వానతిచ్చినట్ల నీయభిమతదైవంబగు శ్రీరామచంద్రులకు సీతారక బ్రహ్మరాజం బంకితంబు చేసెద.

Colophon:

ఇది శ్రీమదనగోపాల చరణకమల సేవాధురీణ సకలకళాపారీణ కృష్ణభట్టారక పౌత్త్రచింతలపూఁడికామయప్రభుసుపుత్త్రి శుద్ధసారస్వత విభవరాధామాధవ ప్రణీతంబైన శ్రీరామతారకబ్రహ్మరాజం బను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

End:

చ. పవడపు మోవినీనగవుపల్లవభాగతుషారవారిబిం
దువుగతి నున్నసీవరిది తోయపు ముత్తియమున్ గరంబడ(?)
ద్దివియఁగనీప్రకోష్ఠరుచినింపుచు నుచ్చితపండటంటివా
భవదుచితోక్తి సత్క్రియలు పాయున నామది తోయజేక్షణా.

(వి-వి.)—

అసమగ్రము. మొదటినుండి నాల్గవ యాస్వాసమునఁ గొంత దాఁక,గలదు. వ్రాఁత తిన్ననిది తప్పు లున్నవి. శైథిల్యము హెచ్చు. గ్రంథపాతము లంతగా లేవు.

ప్రయాగక్షేత్రవాసి యగునారాయణాశ్రమి యను యతీశ్వరుఁడు సంస్కృతమున రచియించిన రామతారకబ్రహ్మరాజీయమను వేదాంత గ్రంథమున కీగ్రంథము తెలుఁగు. నాల్గాశ్వాసములకు మించి గ్రంథము

కలదేమో తెలియదు. చింతలపూఁడి రాధామాధవకవి దీనికిఁ గర్త. రాధామాధవ మనుశ్శృంగారప్రబంధము రచియించుటచే శ్రీకృష్ణదేవరాయలీ కవికి బిరుదనామము నొసఁగెను. ఈతనితొల్లిటి పేరు ఎల్లయ. ఈ కవిని గూర్చి నెం 346 రున చూచునది. విద్యానగ రాధీశ్వరుఁడగు నచ్యుతదేవరాయలమంత్రి నంజయతిమ్మరుసుప్రేరణమున నీతఁడీకృతిని శ్రీరామున కంకితము చేసినాఁడు. ఈ తిమ్మరుసు వంశమునపూర్వులు గూడ విద్యానగర సింహాసనాధీశ్వరుల కొల్వున నున్నవారే. విద్యానగ రాధీశ్వరుఁడగు నచ్యుతరాయలు ప్రతివత్సరమును వేంకటేశ్వరస్వామికి సత్కావ్యప్రబంధపుష్పాంజలి సమర్పించువాఁడు గావున నా ప్రభువునకును దనకును నభ్యుదయసిద్ధికై యీ ప్రబంధమును రామాంకితము సేయుమని యొకనాఁ డచ్యుతరాయల కొల్వు చేసి వచ్చి విద్యానగరమున నిజనివాసమున నంజయ తిమ్మరుసు కోరినట్లీకవి చెప్పుకొన్నాఁడు. నంజయ తిమ్మరుసు వంశవృత్తాంతము మొదలగు నది యుదాహృత గ్రంథభాగమును బట్టి యెఱుఁగునది.

ఈ గ్రంథము ముగిసిన తర్వాత 99a-108b ఆకులన నిర్వచనోత్తర రామాయణము మొదటి యాశ్వాసమున గొంతభాగము వ్రాయఁబడి యున్నది.

R. No. 348.

Paper. 9¾ × 7½ inches. Foll. 16. Lines, 25 in a page. Mode of writing, fair but not quite incorrect. Good.

Presented in the year 1917-1918 by M.R.Ry. Śri Rāja Kandukūri Śivaprasādabhūṣaṇa Rāo Garu, Zamindar, Narasāpuram, Kistna district.

అష్టావక్రగీతలు.

ASṬĀVAKRAGĪTALU.

This is the same work as the one described under R. No. 196 ante.

Incomplete.

(వి-వి.)—

అసంపూర్ణము. వ్రాఁత తిన్ననిది. తప్పులు కలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఆర్ నెం 196 రున వర్ణితమైన గ్రంథమే.

R No. 349.

Paper. 8¾ × 6¼ inches. Foll. 106. Lines, 24 on a page. Mode of writing, fair but contains plenty of mistakes.

The first leaf of the MS. is not found. In fair condition.

Presented in the year 1917-18 by M.R.Ry. Vāsireḍḍi Chandramallīśāvaraprasada Bahadur Gāru, Zamindar of Muktyala, Kistna district.

భిషక్సుధార్ణవము.

BHIṢAKSUDHĀRṆAVAMU

A treatise in medicine dealing with the feeling of the pulse, the symptoms of diseases, the preparation of medicines, etc., by Kambhamupāṭi, Vēṅkaṭabhaṭṭa, son of Rāmanna of Haritagōtra.

Breaks off in the ninth Āśvāsa.

Beginning:

క. మాలని రజకుని బోయను
దాలిమి లేకున్న గ్రామ్యదైవార్చకునిఁ
లాలించి వైద్యమడిగినఁ
గాలుని పశమగును రోగి కళవళ మేలా

గీ. ఆశఁ బొందినయెడ నాదరించకపోవ
వేళయొఱఁగకున్న వెఁటువడిన
లేమిఁబడిననాఁడు తామసమతిస్థైన
సరవివైద్యదోష సప్తకంబు.

గీ. రోగియుండునింట బాగుగా వైద్యుండు
కుడువ నిద్రవోవఁ గోరనేని
వెజ్జురోగికిఁబగ వెజ్జకునారోగి
మృత్యువనఁగఁ బరగుఁ బ్రీతిఁ లేక.

Colophon:

ఇది శ్రీమదఘోరాస్త్రివరప్రసాదాసాదితకవితాధురీణ సకలవిద్యాప్రవీణ హారితసగోత్రపవిత్రాపస్తంబసూత్రకంభముపాటి రామనామాత్యసుపుత్త్రి కవితావైద్యసముద్ర వేంకటభట్టప్రణీతంబైన భిషక్సుధార్ణవంబను మహాప్రబంధంబునందు.

End:

గీ. కలిగణంబువలన పులుసు గారము చెందు
జ్వరమువారి పైత్యవాంతులణఁచు

దాహమేహహిక్కా తాపంబు లణచును
సారిది మాంద్యమేహాశూల లట్లు

క. ఆయుర్వేదం బెఱిగిన
నాయువునీరోగగుణము నమరునుధరలో.

(వి-వి.)—

అసమగ్రము. మొదటి కాగితము పోయినది. మొదటినుండి తొమ్మిదవ యాశ్వాసమునం గొంతదాఁకనున్నది. వ్రాఁత యొకతీరుగా నున్నది. తప్పు లధికము. శైథిల్యమంతగా లేదు. గ్రంథపాతములు హెచ్చు.

ఇది వైద్య గ్రంథము. ఇందునాడీ నిదానము రోగనిదానము ఔషధ యోగములు మొదలగు విషయములు వివరింప బడినవి. గ్రంథకర్త కంభముపాటి వేంకటభట్టు. రామన్నకొడుకు. హరిత గోత్రుఁడు.

R. No. 350.

Paper. 8 × 6 inches. Foll. 59. Lines, 20 in a page. Mode of writing fair but not quite incorrect. In good condition.

Presented in 1917-18 by Śri Rājā Kandukūri Śivaprasāda Bhūṣaṇa Rao gāru, Zamīndar, Narasāpuram, Kistna district.

(a) వైజయంతీవిలాసము.

VAIJAYANTIVILĀSAMU.

Foll. 1a—37b. Fol. 38 is left blank.

A Prabandha describing the story of Toṇḍaraḍippoḍiyāḻyār, a Tamilian Śrī-Vaiṣṇava saint, by Sāraṅgu Tammaya. As the introductory portion is wanting in this manuscript, no extracts are given here.

Incomplete, wants the beginning.

(ఏ-బి.)—

గ్రంథారంభమున నాల్గుకాగితములు లేవు కడమగ్రంథం మెల్లఁ గలదు. వ్రాఁత చిన్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు

ఇది సారంగుతమ్మయకృతమగు వైజయంతీవిలాసము. ఇందుఁ దొండరడిప్పొడి యాళ్వార్ల చరిత్రము వర్ణింపఁబడినది. గ్రంథావతరణిక యీ పుస్తకమున లేదు గావున నాద్యంతభాగములును, చరిత్రోపయుక్తాంశములును నిక్కడ నుదాహరింపరాదయ్యెను

(b) వీరభద్రదండకము.

VĪRABHADRADAṆḌAKAMU.

Foll. 39*a*—46*a*. Fol. 46*b* is left blank.

A poem in the Daṇḍaka metre, apparently in imitation of the Bhōginīdaṇḍaka of Pōtarāzu, by Velvari Śambhumantri This work relates to God Vīrabhadra worshipped at Murmuḷḷa.

Complete.

Beginning:

శ్రీభద్రకాళీసమంచత్కుచద్వంద్వవిస్ఫారపాటీరకాశ్మీరకస్తూరికాపంకాంకితోరోమహాహారశౌరభ్య నానావిశేషుండు శేషోజ్జ్వలన్మస్తకస్తోకమాణిక్య నీరాజమానేంద్ర నీలాకృతిశ్శ్రీవిభ—

End:

లాలించి యానందవారాశిఁ దేలించి మేలెంచి మోదించి కోరుకల్ ప్రసాదించి తన్మాత నుద్యద్ధనవ్రాతగా నాజ్ఞగావించి ముర్ముళ్లనామాంకితంబైన యప్పట్టణంబందు నేభద్రకాళీమహాదేవియుం దాను నన్యోన్యసల్లాపగోష్ఠీ విశేషంబులన్ శాశ్వతైశ్వర్యలీలాఢ్యులై దుష్టశిక్షాప్రభేదంబులన్ శిష్టరక్షావినోదంబులన్ బ్రొద్దుపుచ్చుచున్ సిచ్చలున్ సత్ప్రభల్ హెచ్చ శ్రీవెల్వరీవంశపాథోధిచంద్రుండ దయాసాంద్రు నుద్యత్కృపాసాంద్రు నాత్మేశసేవామహాత్మ్యాహునావన్నమంత్రీంద్ర సత్పుత్రుఁడౌ శంభుమంత్రీంద్రుఁ దీర్ఘాయురారోగ్య సౌభాగ్యసంపన్నుఁగా సత్కృపాదృష్టినీక్షించుచున్ బట్టసాద్రీశుఁడౌ వీరభద్రుండె తానై యనూనైకవిఖ్యాతివర్తిం దిదెఁ దచ్ఛంకరాంగీకృతిస్వీకృతంబై విచిత్రీకృతంబైన యీ దండకంబుండు, నాచంద్రతారార్కమై.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత తిన్ననిది. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

భోగినీదండకముం బోలిన యీ శృంగార దండకము మూర్తుల్లి యనుపురమున నెలకొన్నవీరభద్రునిపేర వెల్వరి శంభుమంత్రిచే రచియింపఁబడినది.

(c) వేమనపద్యములు.

VĒMANAPADYAMULU.

Foll. 47*a* –59*b*.

A collection of Vēmana's verses relating to Nīti and Vēdānta.

Contains 347 stanzas

Beginning:

ఆ. శ్రీకరంబుగ వేమన్న చెప్పినట్టి
పద్యముల నెప్పుడేనియుఁ బఠనసేయు
నట్టిపురుషుఁడు మనముచే నిట్టిదనుచు
చెప్పరానట్టివస్తువు చేరు వేమ.

* * * *

End:

ఆ. జన్మకాలమందు జందెము మెడ లేదు
తల్లి మేన లేదు తనకు లేదు
తల్లి శూద్రురాలు తానెట్లు బ్రాహ్మఁడో
విశ్వదాభిరామ వినుర వేమ.

(వి-వి.)—

౩౪౭ పద్యము లున్నవి. వ్రాఁతచక్కనిది. తప్పు లంతగా లేవు.

నీతి, వేదాంతబోధకము లయినయీపద్యములు వేమనయోగిరచియించినవి.

R. No. 351.

Paper 6⅜ × 1⅛ inches. Foll 41. Lines, 24 in a page. Mode of writing, fair but not quite correct. In good condition.

Presented in the year 1917–18 by MR.Ry. Tōlēṭi Dakṣiṇāmūrti Garu of Neggipāḍi, Tanuku taluk, Kistna district.

(a) హనుమత్పంచవింశతి.

HANUMATPAÑCAVIṀŚATI.

Foll. 1a—6a.

This is the same work as the one described under R. No. 276(d) ante.

Incomplete. The first two stanzas are wanting.

(వి-వి.)—

తొలి రెండుపద్యములు లేవు. వ్రాఁత యొకతీరుగా నున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నె 276(d) రున వర్ణింపఁబడిన గ్రంథమే.

(b) ఆంజనేయదండకము.

ĀÑJANĒYADAṆḌAKAMU.

Foll 6b—19b.

A poem in the Daṇḍaka metre, written in praise of Āñjanēya, the monkey-warrior of the Rāmāyāṇa, by Vāsudēvakavi, son of Jaṅganāmātya.

Complete

Beginning:

శ్రీరామనామామృతాస్వాదలీలావిలాసస్ఫురద్వజ్ర సంకాశ దేదీప్య గాత్రా లసద్బాలభానుప్రభాశోభితాలిప్తసంరక్తనేత్రా జగత్ప్రాణపుత్రా మునిస్తోత్రపాత్రా సుచారిత్ర నీసుస్థిరానందసౌజన్యసత్కీర్తిసత్యవ్రతానేక సుజ్ఞానమును బ్రస్తుతింపంగ నేనెంత కారుణ్యవంతా

End:

చమత్కారభాషావిశేషంబులన్ దండకారూఢిఁ గావించె నార్వేలవంశాబ్ధిచంద్రుండు మీకీర్తిచేఁజెల్మి చేకూరఁ (బ్రసిద్ధి)గా నెన్నికై నట్టి యాజంగనామాత్యపుత్రుండు సామీరికారుణ్యలబ్ధానుసారుండు విద్వజ్జనామోదసేవాధురీణుం డసాధారణప్రజ్ఞచే వాసుదేవుండు సద్భక్తితోడన్ హనూమంతు పేరన్ సమర్పించె నీదండకం బుర్విలో మానవుల్ వ్రాసి వాచించినన్ విన్న సర్వంకషప్రజ్ఞచే మించి . . . శ్రీరామదాసా మహానందలీలావిలాసా జయోల్లాస దేవా నమస్తే నమస్తే నమః.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాఁత యొకతీరుగా నున్నది. తప్పు లున్నవి.

ఆంజనేయస్తుతిరూప మగునీదండకమును జంగనామాత్యునిపుత్త్రుఁడగువాసుదేవకవి రచియించెను.

(c) తులసీదళమాహాత్మ్యము.

TULASĪDAḶAMĀHĀTMYAMU.

Foll. 21*a*—36*a*. Fol. 20 is left blank.

A small Prabandha extolling the greatness of the Tulasī plant by an illustrative story; by Narasimhārya, son of Sītamba and Lakṣmaṇa of Kāśyapagōtra

Incomplete with many omissions.

Beginning:

శా. శ్రీరామాయ నమోనమో శ్రితజనశ్రేయఃప్రదాత్రే స్ఫుర
న్నీరేజాయతలోచనాయ పలభుఙ్నేత్రోఘవిధ్వంసినే
కారుణ్యాంబుధయే తపాదవనితాకష్టాపనోదక్రియా
పారీణాయ నమ స్సదా యనుచు లో భావించి సేవింతెదన్.

సీ. గీ. అనఘుఁ డాతఁడు సర్వశాస్త్రార్థవేది
సంస్కృతాంధ్రకవిత్వవిచక్షణుండు
కాశ్యపాన్వయవార్ధిరాకామృగాంకుఁ
డనఁగ లక్ష్మణగురువర్యుఁ డలరుచుండు.

*ఉ. ఆకరుణాంబురాశికిఁ బ్రియం బొనగూర్చుచునుండఁ బత్నియై
. . . . నిజ్జగతిఁ బేతయై సీతాంబనన్. (?)

గీ. అమ్మహాత్ముల కాత్మజు లగుచు సుమతు
లఘుగుణశాలి వేంకటాచార్యు లనఁగ
నారసింహార్యుఁ డనఁ గృష్ణనామకుండు
ననఁగ వెలయుదు రార్యసేవార్థు లగుచు.

ఉ. వారల కగ్రజుండు . . . .
ధారుణి వేంకటార్యుఁ . . . . . .

వ. అవ్వుణా నలార్థికి ననుజుండు నయిననరసింహాభిధుండ నయిన నేను . . . . భగవత్కథాప్రతిపాదకంబుగాఁ దులసీదళమాహాత్మ్యం బనుగ్రంథంబు రచియింపంబూనితి. తత్కథాప్రసంగం బెట్టనిన.

End;

వ. అని మఱియు సత్యభామను గనుఁగొని నాయనుమతి మహావ్రతంబు సలిపితివి. నీపుణ్యవశంబున సాంగంబయ్యెఁగాన నీవును రుక్మిణియు సకలసౌభాగ్యంబులుగల్గి వృద్ధిఁగాంతురుఁగాక యని యాశీర్వదించి కృష్ణు నాలోకించి యిట్లనిస్తుతియించె.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత యొకతీరుగా నున్నది. తప్పులు పెక్కులు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు మెండుగాఁ గలవు.

దీనిని గార్గ్యపసగోత్రుఁ డగునరసింహార్యుఁడు రచియించెను. ఈతఁడు లక్ష్మణగురు సీతాంబలకుఁ బుత్రుఁడు. ఇందుఁ దులసీదళమాహాత్మ్యము వర్ణింపఁబడినది.

(*d*) నృసింహదండకము.

NṚSIMHADAṆḌAKAMU.

Foll. 36*a*—37*b*.

This is a poem in the Daṇḍaka metre composed in praise of Narasiṁha (fourth of the ten incarnations of Viṣṇu). The author's name is not known

Incomplete.

Beginning:

శ్రీమన్మహేంద్రాదిబృందారకానందసంధాయకా శత్రుదైత్యార్తిసంధాయకా మానిరాత్మానసాంభోజవాసా యహోబల శ్రీనివాసా.

End:

సుజ్ఞానదం బైనయజ్ఞోపవీతంబునుం దాల్చి మూఁ వామనాకారి వై శిశుకర్ణుండు గాఁడంచు భిక్షుండవై యాబలిం బట్టి శిక్షించి దేవేంద్రు రక్షించితీవేగదా.

(బి-బి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు మెండుగా లేవు. శైథిల్యగ్రంథపాతములు కలవు.

నృసింహస్తుత్యాత్మక మయినయీదండకమును రచియించినవా రెవ్వరో గుర్తింపరాదు.

Foll. 38a—40a. ఒకశృంగారగీతము కలదు. Foll. 40b—41 are left blank.

R No. 352.

Paper. 6¼ × 4 inches. Foll. 80. Lines, 18 in a page. Mode of writing fair but containing mistakes. In a fair condition.

Presented in the year 1917-18 by M.R.Ry. Tōlēṭi Dakiṣṇāmūrti Gāru of Neggipūḍi, Taṇuku taluk, Kistna district.

(a) గణనాథాభ్యుదయము.

GAṆANĀṬHĀBHYUDAYAMU.

Foll. 1a—29a.

A Prabandha describing the incidents that led to the curse pronounced on the moon for having jeered at the size of Gaṇēśa's belly. This story is usually read on the fourth day of the bright fortnight in the month of Bhādrapada. The author is Cāṇāsi Vēṅkaṭarāmaya.

Complete.

Beginning:

క. శ్రీమహితగుణధామా
భూమిసుతాకుముదసోమ భూపలలామా
రామా జగదభిరామా
కామారిస్తుత్యనామ కలుషవిరామా.

వ. అవధరింపు మభ్యుదయపరంపరాభివృద్ధిగా నారచియింపంబూనిన గణనాథాభ్యుదయంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన పరీక్షన్నరేంద్రునకు శుకయోగీంద్రుం డిట్లనియె

End:

మాలిని. దశరథకులదీపా దైత్యసంహారచాపా
శశిధరనుతరూపా తూలితాశేషపాపా

విశదశుభకటాక్షా విద్విషద్దాహకాక్షా
దశముఖకృత ధారుణీముఖ్యభూపా.

Colophon:

ఇది శ్రీమద్గౌతమగోత్రపవిత్ర చాణాశిలక్ష్మీనృసింహార్యతనూభవ వేంకటరామ నామధేయప్రణీతంబైన గణనాథాభ్యుదయంబునందు సతీదేవి వలన గణనాథు . . . ఈకథలు వ్రాసిన చదివిన జనుల భాద్రపదశుద్ధచవితిని జంద్రుని జూచిన నిందలు లేక శుభంబులు పొందుదురని శ్రీకృష్ణుండానతిచ్చెను యనును, శ్రీశుకులు భారతప్రభావంబు చెప్పిన పరీక్షిన్నరేంద్రునిం గొనియాడి యీచరిత్రంబు వ్రాసినచదివిన జనులకు శుభంబు చేకూరు నని శ్రీశుకులానతిచ్చిన కథలును గల యేకాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతతిన్ననిది. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

భాద్రపదశుద్ధచతుర్థినాఁడు చదువఁబడు, గణనాథోపాఖ్యానకథ యేకాశ్వాసప్రబంధముగా నిట్లు చాణాశి వేంకటరామయ రచియించినాఁడు.

Foll. 29*b*—45*a* లలోఁ గొన్ని భక్తి వేదాంతవిషయికము లగు గీతములును, గొన్ని చిల్లరపద్యములును, గలవు.

(*b*) నీలాపనిందానివారణము.

NĪLĀPANINDĀNIVĀRAṆAMU.

Foll. 45*b*—59*a*.

A Prabandha narrating the story of the Śyamantaka gem as relating to Śrī-Kṛṣṇa; by Nṛsiṁha, son of Varadācārya.

Complete.

Beginning:

క. శ్రీకాకుత్స్థకులాంబుధి
రాకానిశాకరధామ రాజలలామా
స్వాకార విజితకామా
శ్రీకంఠధనుర్విరామ సీతారామా!

గీ. అవధరింపుము శౌనకాద్యఖిలమునులు
సూతుఁ గనుఁగొని హర్షసమేతులగుచు
పుణ్యతమమైన విష్ణ్వధిపునిచరిత్ర
తెలియఁజెప్పుము మాకని పలుకుటయును.

End:

మత్తకోకిల.—జానకీప్రియ వార్ధిబంధనసంయమీశ్వరపాల స
న్మాననీయ దశాస్యభంజన మంజుభాషణ ధర్మసం
ధానతత్పరదీనరక్షణ భవ్యదివ్యతరోల్లస
ద్గానతర్పితభూమిదేవవితాన రామ దయానిధీ.

Colophon:

ఇది శ్రీ కాశికాన్వయ సంభూత వరదాచార్యతనూజాత సంతతా
రాధితశౌరి నృసింహసూరివిరచితం జైననీలాపనిందానివారణం బనుప్రబం
ధంబునందు సర్వంబు నేకాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము
గ్రంథపాతములు లేవు.

శమంతకోపాఖ్యానమునే వరదాచార్యుల కుమారుఁడగు నృసింహ
సూరి యేకాశ్వాసప్రబంధముగా నిట్లు రచియించినాడు. నెం 352 (a)
రు గలది వేఱు. ఇది వేఱు.

(*c*) పంచాయుధావినాభావసంబంధదశావతారస్తవము.

PANCAYUDHAVINABHAVASAMBANDHADAŚĀVATĀ-RASTAVAMU.

Foll 60*b*—63*b*. Fol. 59*b* and 60*a* are left blank.

These 12 stanzas in the Sīsa metre praising the ten incarnations of Viṣṇu were composed by Kāśīcarla Lakṣmaṇakavi in such a way that the names of the five weapons of Viṣṇu might appear in each stanza.

Complete.

Beginning:

సీ. శ్రీకరంబై సుప్రసిద్ధమై నాణ్యమై
తనరు వైకుంఠభవనము నందు
బ్రహ్మాదిసురులెల్లఁ బ్రస్తుతింపఁగఁ జెలు
వొందుచున్నట్లు నాయందుఁగరుణ

THE KUPPUSWAMY SASTRI
RESEARCH INSTITUTE,
84, R. H. ROAD, MADRAS-4.

నుంచి స్వప్నమునఁగాన్పించి కాశీచర్ల
    లక్ష్మణ నీవు సలక్షణముగ
మత్స్యకచ్ఛపముఖమద్దశలీలావ
    తారముల్ పెంచి పద్యములుగాఁగఁ
బంచాయుధావినాభావసంబంధము
    గాఁ గూర్చుమన్న మేల్కొని ముదమున

నీపదాబ్జములకు మ్రొక్కి నేర్చినట్లు
పంచపదసీసముల రచియించినాఁడఁ
గృష్ణ! వైకుంఠనాథ లక్ష్మీసనాథ
రక్షణపరాయణుండ నారాయణుండ.

End:

సీ. శ్రీహరీ నీవిట్లు చేసినచర్యల
    భక్తిచే నెవ్వరైనఁ బఠనసేయ
ధర్మార్థకామముల్ దయచేసి తుదమోక్ష
    మొసఁగుదువందురు యోగివరులు
ప్రత్యక్షముగను స్వప్నమున నా కగపడి
    దశయవతారపద్యముల ధరను
రచియించు మని నరుల్ వ్రాయ వినినఁ జది
    విన భవంబులఁ బాపి ఘనులఁ జేసి

యిహపరసుఖంబు లిచ్చెద నిచ్చ నంటి
వహహ నీవాక్యములు చాలకస్పృతభవ (!)
కృష్ణవైకుంఠ . . . . . .

(వి-వి.)—

సమగ్రము. పండ్రెండు పద్యములు. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. గ్రంథపాతములు లేవు.

"కృష్ణ వైకుంఠనాథ! లక్ష్మీసనాథ! రక్షణపరాయణుండ! నారాయణుండ" అను మకుటముగల యీ దశావతారస్తవమును గాశీచర్ల లక్ష్మణ కవిరచియించినాడు. ఇందొక్కొక్క పద్యమునను బంచాయుధనామములను జేర్చియున్నాఁడు.

(*d*) పంచపదసీసమాలికాదశావతార స్తవము.

PAÑCAPADASĪSAMĀLIKĀDAŚĀVATĀRASTAVAMU.

Foll. 64*a*—67*a*.

A short poem consisting of 12 stanzas in Sīsa metre and of five lines each and in praise of the ten incarnations of Viṣṇu. The author Kāśicerla Lakṣmaṇakavi states that he was informed in a dream of the superiority of his own work (described under the last sub-section) to the similar eulogistic poem composed by Diṭṭakavi Prakāśakavi.

Complete.

Beginning:

సీ. శ్రీరమాధవ భవత్సేవ చేయుమనుండఁ
  గలలోనఁ గనుపించి కరుణించి
పంచాయుధావినాభావసంబంధద
  శావతార స్తవ మవధరించి
మును దిట్టకవి ప్రకాశునిచే విరచితమై
  యున్న పద్యంబులకన్న మించి
యున్నవి యివియని మన్నించి వాటిని
  బంచపదలనియు బహుపదలని
యును నిరువిధముల నుచితంబుగాఁ గూర్చు
  మన విని కూర్చితి నట్లు కాశి
చెర్ల లక్ష్మణుఁడను దరిఁ జేర్చి ప్రోవు
దీనులను గావ హరి నీవె దిక్కు గావె
కృష్ణ ! వైకుంఠనాథ ! లక్ష్మీసనాథ !

End:

సీ. అఖిలాండకోటిబ్రహ్మాండనాయక మీరు
  స్వప్నమందున నాకుఁ జెప్పినట్లు
దలఁచి మున్నీమీఁద గలమత్స్యకూర్మాది
  దశయవతారపద్యముల నిట్లు
మహిఁ బంచపదసీసమాలికలఁగఁ గూర్చి
  నాఁడ నాకర్ణింపు నళిననాభ
మును భగీరథుఁడు గంగను దెచ్చి పితరులఁ
  దరియింపఁ జేసిన దానివలన

నితరు లాతనివశే నీప్సితములఁ జెంది
తమతమపితృదేవతలఁ దగింపఁ
జేసికొన్నట్టునర్త్రీవు కాశిచెర్ల
లక్ష్మణుండను దీనసంరక్షణ హారి.

(వి-వి.)—

సమగ్రము. పండ్రెండు పద్యములు. వ్రాఁత తిన్ననిది. తప్పు లు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఆర్ నె 352 (౦) రున వర్ణింపఁబడిన దశావతార స్తవపద్యము లంద లివిషయమే పంచపదసీసములుగా నా కాశిచెర్ల లక్ష్మణకవిచేత నే యిట్లు పెంపొందింపఁబడినది.

(౨) బహుపదసీసమాలికలు.

BAHUPADASĪSAMĀLIKALU.

Foll. 67a--72a.

Similar to the above and by the same author The stanzas here consist of more than five lines.

Complete, containing 12 stanzas.

Beginning:

సీ. శ్రీశ నీవనయంబు శృంగారమున శంఖ
చక్రగదాఖడ్గశార్ఙ్గములను
ధరియించికొనియొ మత్స్యముఖదశావతా
రములను దాల్చి యాక్రమమునెల్లఁ
బ్రత్యక్షముగను స్వప్నమునందుఁ జూపింప
నానందమొంద నే నావిధముగఁ
బంచాయుధావినా భావసంబంధద
శావతార స్తవ మనెడిపంచ (పదసీసములు)
బహుపదములఁగనుబరఁగఁజేయు మనంగఁ
బ్రథమమందునఁ బంచపదలఁ జేసి
పిదపనిట్టులబహుపదసీసమాలిక
ల్గావించినాఁడ నేఁ గాశిచెర్ల

లక్ష్మణాఖ్యుఁడ నుపలక్షించు (?)
మఖిలలోకాధార హరి ముకుంద
యుష్మదీయచరిత్రముల్ యోగ్యులైన
వినుతిసేయంగ లేరు నే వేఁడఁగలనె
కృష్ణ! . . . .

End:

సీ. పద్మనాభ హరీ స్వపాంచజన్యరథాంగ
శార్ఙ్గగదాఖడ్గసంయుతముగ
నీవు ధరిత్రి జనించినమత్స్యాది
యవతారముల నెంచి యర్థ్యముగను
పాదపంచకసీసపద్యముల్నేగూర్చి
చదువంగ విని నీవు సంతసించి
మునుదిట్టకవిప్రకాశునిచే విరచితమై
యున్నపద్యంబులకన్నవన్నె
గలిగియున్నవి యివి కాశీచయనుల ల
క్ష్మణకవి యని నాదుకలను జెప్పి
యాపద్యములను నట్లయిదైదుపదములు
గాఁ బహుపదములుగా ద్విగతుల
రచియింపుమని సాదరముగ మీరానతి
నిచ్చిన మేలర్థిని యెచ్చి కూర్చి
నాఁడనీపద్యముల్ వేడుకగా నేన
రులుపఠించిన విన్న రూఢిగాఁగ
నైహికఫలముల నాముష్మికమునిచ్చి
దేవ నన్మీదివ్య దేహమందు
నైక్యమును జేసికొనుమ యిట్లయినమేలు
చాలుజన్మంబు లింకెత్తఁజాలఁ బ్రోవు.

(వి-వి.)—

సంపూర్ణము. పంద్రెండు పద్యములు. వ్రాఁత తిన్ననిది. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు. కడచిన ఆర్ నె 352 (c), (d) రుల క్రింద వర్ణింపఁబడిన విషయమే దత్కర్తయగు లక్ష్మణకవిచే బహుపదసీసములుగాఁ బెంపొందింపఁబడినది.

Foll. 73*b*—80*b*.

"కామమ్మ కథ" యను గ్రంథమునందలి కొంతభాగము కలదు.

R. No. 353.

Paper. 8 × 6¼ inches. Foll. 120. Lines, 21 on a page. Mode of writing, fair but full of errors. In good condition.

Presented in the year 1917-18 by M.R.Ry. Tōlēṭi Dakṣiṇāmūrti Gāru of Neggipūḍi, Taṇuku taluk, Kistna district.

చిత్రభారతము.

CITRABHĀRATAMU.

This Prabandha in eight Āśvāsas narrates the story of the Pāṇḍavas as related in the Mahābhārata with an eye to poetical excellence in the form of composition. The author is Caṛigoṇḍa Dharmana, son of Timmanāmātya of Kauṇḍinyagōtra and disciple of Bhaṭṭaparāśaraprabhu Raṅgaguru. The author had the title Śatalēkhinīsuratrāṇa which shows his skill in composition. The work was dedicated to Yenumulapalli Peddāmātya, son of Mādana, and minister of Cittāmbu Khan. The author mentions frequently God Nṛsiṁha worshipped at Dharmapuri. Peddanāmātya's younger brother, Timmana, is stated to have constructed a temple to Lakṣmīśvara and a Gōpura (tower) in front of the temple of Pāñcālēśvara at Ōrjanṭi (Warrangal).

Contains the Āśvāsas 1 to 5 complete and each of the Āśvāsas 6 to 8 incomplete.

Beginning:

శా. శ్రీలక్ష్మీకుచపారిజాతకలికాశ్లిష్టోరువక్షుండు దే
వాలీన్మౌళిమణిప్రభారుచిరపాదాంభోజుఁ డుద్యద్దయా
లీలం ధర్మపురీశ్వరుండు గుణశాలిన్ మాధవా (దయా)ంభోనిధి
ప్రాలేయద్యుతిఁ బెద్దనప్రభు సమగ్రశ్రీయుతుం జేయుతన్.

సీ.-గీ. అతఁ డింగిహిందు లాటకర్ణాటభోట
ఘూటకరహాటపాండ్యపానాటగౌళ
చోళమళయాళరాజస౦స్తూయమాన
మానధనుఁడైనచిత్తాంబుఖానవిభుఁడు.

శా. ఆరాజేంద్రశిఖావతంసనిజబాహాయత్తవిశ్వంభరా
ధారేయుండు విరోధిమంత్రిముఖముద్రాదక్షుఁ డుద్యద్దయా
పారీణుండు వటీగతారకసుధాపాణింధమశ్రీయశో
హారుం డెన్మలవల్లిమాదవిభుపెద్దామాత్యుఁ డుల్లాసియై.

సీ. లలిత శాస్త్రాగమాలంకారనాటకా
    భ్యాసనదక్షవిద్వజ్జనంబు
లత్యంత మధుర వాక్యప్రౌఢి కావ్యని
    ర్మాణబంధుర కవిగ్రామణులును
శ్రవణసమ్మోదసంజననకారణహృద్య
    గానవిద్యాభిజ్ఞగాయకులును
దత్తిలభరతమతంగాదిమునికృత
    నాట్యకళాప్రౌఢినర్తకులును
బంధువులు సోదరులు హితుల్ భామినులును
వందిమాగధవరులు గొల్వఁగ వినూత్న
చంద్రకాంతశిలానద్ధసౌధరత్న
పీఠికాసీనుఁడై మనఃప్రేమమీఱ.

సీ. కౌండిన్యగోత్రదుగ్ధసముద్రచంద్రుఁ డా
    పస్తంబసూత్రు శోభనగరిష్ఠు
సర్వవిద్యాభిజ్ఞ చతిగొండ తిమ్మనా
    మాత్యాగ్రణికి . . మాధవునకుఁ
గూరిమినందను (నతిశాంతు) ? నారాయణధ్యాన
    తత్పరు శ్రీరంగధామసదృశ
భట్టవరాశరప్రభురంగగురుపాద
    నీరేజబంభరు నిర్మలాత్ము
ధర్మనామ్నాయు సతకవితాధురీణు
దాంతు శతలేఖనీసురత్రాణబిరుద
కలితు నను వేడ్కఁ బిలిపించి . .
తేనియలు చిలుక నిట్లని యానతిచ్చె.

మ. శతలేఖన్యవధానపద్యరచనాసంధాసురత్రాణచి
హ్నితనామా చతిగొండధర్మసుకవీ నీవాగ్విలాసంబులా
శితికంఠోజ్జ్వలజూటకోటరకుటీశీతాంశురేఖాసుధా
న్వితగంగాకనకాబ్జనిర్ఝరరసావిర్భూతమాధుర్యముల్.

గీ. కావున విచిత్రగతి నలంకారసరణి
మీఱ రసములు చిప్పిలి మెచ్చు లొసఁగఁ

తెనుఁగు గావింపు న్నాపేర ననఘసుకవి
ధీరు లరుదందఁగాఁ జిత్రభారతంబు.

* * * *

వ. . . . . మద్విరచితకావ్యకన్యకాకరమంగళసూత్రాయమానం బగుతదీయవంశక్రమం బభివర్ణించెద.

సీ-గీ. . . . కశ్యపబ్రహ్మ వెలసె.

క. ఆమునికులదుగ్ధాంబుధి
సోముఁడు భువనప్రపూర్ణశుదయశశ్శ్రీ)
కాముఁడు పద్మాక్షీజన
కాముఁడు చెన్నప్రధానఘనుఁ డుదయించెన్.

చ. ధరపయి (నిండొక ?) జన్నమంత్రివనితామణి కాంచనమాంబకున్
సురుచిరకీర్తి నారయ విశుద్ధయశోనిధిలంకరాజుశ్రీ
హరిచరణారవిందయుగళార్చనశీలుఁడు వల్లభన్న సు
స్థిరమతి సింగమంత్రియు నృసింహవరంబునఁ బుట్టి రున్నతిన్.

క. అందగ్రజుండు నరహరి
కుందేందు సమానకీర్తి గుణవతిలకాఖ్యం
బందగ నుద్యావాంబై
నందితసుజనుల మువ్వురుతనయులం గనియెన్.

వ. వారెవ్వరనిన.

ఉ. ధీరుఁడు సింగమంత్రియు సుధీజనవర్యుఁడు ధర్మరాజు
లక్ష్మీరమణీశపాదసరసీరుహభక్తుఁడు తిమ్మనార్యుడున్
ధారుణి నుల్లసిల్లిరి వదాన్యగుణంబుల నందు సర్వథా
శ్రీరమణస్తుతుం డనఁగఁ దిమ్మనమంత్రి చెలంగె నున్నతిన్.

క. చెన్నుగ నాతిమ్మనయ
మ్మన్నమునఁ గనియె రూపమదనుల గుణసం ?
పన్నిధుల సత్యుదారుల
నన్నయమంత్రీంద్రు వేంకటార్యునిఁ బ్రేమన్.

వ. అందు.

63

క. అన్నయ్య యర్థికోటికి
నన్నియును సమస్తవాంఛితార్థప్రదుఁడై
మున్నీటి లేని సంపద
మున్నీటితెలుంగుసర్ల సమున్నతిఁ దనరెన్.

ఉ. అన్నుమానీయకీర్తికిఁ బ్రియంబగుతమ్ముఁడు వెంగళన్న రూ
పమ్మున దానసంపదల బాహుబలంబున రూఢిమించఁగా
నెమ్మిని లజ్జ నొందుదురు నీరజసంభవుఁ డాసినట్టిపెం
దమ్ముఁడు సాగరాత్మభవతమ్ముఁడు ధర్మతనూజుతమ్ముఁడున్.

గీ. తజ్జనకపూర్వజుం డగుధర్మరాజు
ధర్మపదమున విహరించుధర్మరాజు
శ్రీరమాధీశపాదరాజీవభక్తుఁ
డై తనర్చెను శుకయోగియట్లు జగతి.

వ. అందగ్రజుండు.

చ. నరహరిమంత్రిసింగఁడు దినంబును విప్రులకోర్కు లీయఁ ద
ద్గురుతరకీర్తి మించి సురకోటుల నద్భుతమందఁజేయఁగాఁ
బోరిపోరి కల్పకంబు లుడివోయెను . . . . చం
దురుఁడును గందె సాగరము తోడనె భంగమునొందె సిగ్గునన్.

క. ఆమంత్రికులవరేణ్యుని
భామామణి సింగమాంబ పరహితసుగుణ
స్తోమావలంబ కనియెన్
హేమాచలధైర్యయుతుల నిరువురుసుతులన్.

సీ. గీ. . . . .
వారినారయ మాదయగారినలరి.

శా. వందారువ్రజదోషమేఘపవనున్ వారాశిగాంభీర్యు నా
నందాత్మున్ హరిపాదభక్తు నిఖిలామ్నాయజ్ఞు విశ్వంభరా
మందారక్షితిజాతమున్ నిగమసన్మార్గప్రతిష్ఠాపకున్
కందాళాఖ్యగురున్ వివేకనిధి లోకఖ్యాతు వర్ణింపుచున్

క. ఆదేశికపదకమలము
లాదరమున హృదయవీధి ననవరతంబున్
మోదమున నిలిపి శ్రీలల
నాద . . . భక్తియుతులు నారనయు మాధవుఁడున్

వ. అందు.

సీ. . . . .

శ్రీయుతుఁడు సింగమంత్రినారాయణుండు

గీ. కోరియాతఁడు శ్రీవత్సగోత్రజాతుఁ
డైనయుప్పలనారయయతివసింగ
సానికాంచినచెన్నాఖ్యచంద్రవదనఁ
బరిణయం బయ్యె సంతోషభరితుఁ డగుచు.

* * * *

కం. ఆజంపతులకుఁ గలిగిరి
తేజోవిభవమున విమలదీధితి భాస్వ
ద్రాజులు వైభవనిర్జర
రాజులు నరసింగవిభుఁడు రంగప్రభుఁడున్.

*

ఉ. వారలలోన నగ్రజుఁ డవారితశౌర్యధురంధరుండు ది
గ్వారణదంతసంకలితకమ్రయశోవిభవుండు దీనమం
దారుఁడు సంగరస్థలవిదారితశాత్రవుఁ డంగనామనో
హారుఁడు నారసింహసచివాగ్రణి మించు వసుంధరా

సీ. గీ. . . . .

బ్రహ్మవంశాంబునిధిరాజు రంగరాజు.

కం. ఏతజ్జనకానుజుఁ డగు
నాతతనయశాలి మాధవార్యుఁడు పుణ్యో
పేతగుణంబుల వెలయు ధ
రాతలకల్ప మని సుకవిరాజులు పొగడన్.

* * *

గీ. అతఁడు కౌశికగోత్రవిఖ్యాతుఁ డనఁగఁ
దనరు గొబ్బూరిలకరామ ధర్మపత్ని
చెన్నసానమ్మ గన్న రాజీవపత్ర
నేత్రఁ గృష్ణాఖ్యఁ బెండ్లాడె నిండుప్రేమ.

* * *

క. ఆలేమ గనియెఁ గీర్తి
శ్రీలలనావరుల రూపరేఖావిజిత

ప్రాలేయాంశుల|విద్యా
నాళీకోద్భవుల సుతుల నలువుర వారల్

సీ. సిద్ధబుద్ధిప్రభాజితకార్యజీవన కుం(?)
భీనసకులరాజు పెద్దిరాజు
నానావిధోపాయనయకళా(వి)జ్ఞాన త
ర్జితవైరినృపమంత్రి సింగమంత్రి
యమృతధారాళనానార్థసంపద్వచ
స్థితిరమావరు నయ్యతిరుమలయ్య
యఖిలభూదేవతాహ్లాదకారణసము
ద్యమపుణ్యసంచారుఁ డన్నగారు
ననఁగ శ్రీహరిభుజముల యనువుదోఁప
మానవత్వంబుఁ బొందునంభోనిధాన
ములన మహిమయు గాంభీర్యమును దలిర్ప
మీఱుదురు సర్వలక్షణోదారులందు.

* * * *

మ. అలఘుప్రాభవుఁడైన మాదవిభుతిమ్మామాత్యముఖ్యుండు లే
(?)న(ల)గూడన్ రజితాచలంబుగతి లక్ష్మీశాలయంబర్థి ని
శ్చలభక్తిన్ విలసిల్లఁ జేసి మఱి పాంచాలీశ్వరప్రాంగణ
స్థలిఁ గట్టించె సువర్ణకుంభవిలసత్సౌధంబు నోర్గంటిలోఁ.

* * * *

సీ. గీ. తనరు (అతఁడు) చిత్తాంబుఖానదయాత్తహేమ
చామరాందోళికార్జునఛత్రవీటి
కాకగంక కళాచి భృంగారుకాది
రాజచిహ్నాంచితుఁడు సింగరాజు భువిని.

* * * *

సీ. గీ. మించి చిత్తాంబుఖానభూమీమహేంద్ర
సకలసామ్రాజ్యలక్ష్మీవిశారదుండు
భాగ్యసంపన్నుఁ డెనుములపల్లిమాద
మంత్రిశేఖరు పెద్దనామాత్యవరుఁడు.

* * * *

సీ. గీ. పాలవెల్లికి నల్లుఁడైపరగినట్టి
యాదిదేవుండు సర్వంసహావధూటిఁ

పెండ్లియాడినవిధమునఁ బెద్దమంత్రి
లక్ష్మిఁ బరిణయ మయ్యె నుల్లాస మెసఁగ.

గీ. తమ్ములెల్లను దను నిధానంబుఁగాఁగ
దైవమును దేశికుండుఁ గా దాతగాఁగ
నాత్మఁ దలపోసి సేవ సేయంగ మెఱయు
నీదృశగుణాఢ్యుఁ డైనమంత్రీంద్రునకును

* * * *

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన చిత్రభారతం బనుమహాపురాణంబునకుం బ్రారంభం బెట్టిదనిన.

Colophon:

ఇదిశ్రీమత్కౌండిన్యగోత్రపవిత్రసకలవిద్యాపారీణ శతఘంటసురత్రాణ సుకవిజనవిధేయధర్మయనామధేయప్రణీతంబైన చిత్రభారతంబను పురాణంబునందుఁ బంచమాశ్వాసము.

End:

సీ. యుద్ధసంగ్రామస్థలోద్ధవుం డుద్ధవుం
డుగ్రసేనుండగునుగ్రసేను
డభియాతిరాజ మహాక్రూరుఁ డక్రూరుఁ
డరితమోనిచయోద్యదరుణుఁ డరుణుఁ
డతులితధీరతా కృతవర్మ కృతవర్మ
కాంచనమణిమయాంగదుఁడు గదుఁడు
ధారుణిసమరైకతానుండు చేకితా
నుం డాస్యజితపుష్కరుండు పుష్క
రుండును శుకుండు దీప్తిమంతుండు భాను
విందుఁడు సునందనుండును వేదవాహుఁ
డును బృహద్భానుఁడును వృకుండును రథంబు
లెక్కి చని రనికి ధరణి గ్రక్కఱిలఁగ.

వ. మఱియు భానుదేవుండును, సారణుండును శ్రుతదేవుండును వరూథియుఁ జిత్రబర్హియునాదిగాఁగల . . . .

అంతనిరంతరదానధారాగంధలుబ్ధపుష్పంధయఝుంకారబధిరితదిక్తటంబులై చలితఘంటాఘణఘణ . . . . .

(వి-వి.)—

అసంపూర్ణము. ౫ ఆశ్వాసములు, నిండుగను, ౬, ౭, ౮ ఆశ్వాసము లరకొఱలుగ నున్నవి. ౮ వ అశ్వాసము ౫, ౬ ఆశ్వాసములకునడుమ నున్నది. వ్రాఁత తిన్ననిది కాదు. తప్పులుకుప్పలు. శైథిల్య లేదు.

ఈ రసవత్ప్రబంధము చఱిగొండ ధర్మనకవి రచించినది. భారత కథ యిందు వర్ణింపఁబడినది. ఇది "చిత్ర భారత" మను సంస్కృత గ్రంథమునకుఁ దెలుఁగుసేఁతగాఁ దోఁచుచున్నది. ఈ ధర్మన, కౌండిన్యగోత్రుఁడు, తిమ్మనామాత్యుని కొడుకు - 'భట్టపరాశరప్రభురంగగురు' శిష్యుఁడు. శతలేఖినీసురత్రాణుఁడను బిరుదు పేరఁగలవాఁడు. ఎమ్మలపల్లి మాదన కుమారుఁడగు పెద్దామాత్యునకీకృతి యంకితముసేయఁబడినది. ఈ పెద్దామాత్యుఁడు చిత్తాంబుఖాన్ ప్రభునకుమంత్రిగాఁ దెలియవచ్చుచున్నాఁడు. ఈ ఖాన్ ఎక్కడిరాజో తెలియదు. ధర్మపురీశ్వరుఁడగు నరసింహస్వామి యిందుఁ దఱచుగాఁ బేర్కొనఁబడుటచే గృతికర్తయుఁ గృతిపతియు నాధర్మపురి ప్రాంతములవారుగాఁ దోఁచుచున్నారు. ధర్మపురి నైజాం రాజ్యమున గోదావరిచేరువ నున్నది. మఱియుఁ గృతిపతి తమ్ముఁడగు తిన్నామాత్యుఁడు, ఓజ్జంటిలో (ఓర్గంటిలో ?) లక్ష్మీశ్వరాలయమును, పాంచాలీశ్వర ప్రాంగణమున (పాండవుల గుడి ?) సువర్ణ కుంభములతో గోపురమును, గట్టించెనట. విశేషము లుదాహృత పద్యములంబట్టి యెఱుఁగునది.

R. No. 354.

Palm-leaf. 11¾ × 1½ inches. Foll. 12. Lines, 8 in a page. Mode of writing, good and correct. Fair.

Presented in the year 1917–18 by Śrī Rāja Vāsireḍḍi Chandramaḷu Iśvaraprasāda Bahadur, Zamindar of Mutyāla, Kistna district.

పరమశివస్తవరాజము.

PARAMAŚIVASTAVARĀJAMU.

A hymn of 114 stanzas of different metres and in praise of God Śiva as the supreme deity.

Complete.

Beginning :

శా. శ్రీకంఠుఁ డు గిరిజామనోహరు మునిశ్రేణీసమారాధ్యు వి
శ్వాకారుం ఫణిభూషణుం డఖిలభూతావాసు గంగాధరుం
నాకాధీశముఖామరార్చితు జగన్నాథుం దయాసాగరుం
శ్రీకాంతాప్రియుఁ జంద్రశేఖరుఁ బరుం సేవింతు నెల్లప్పుడుం

శా. దేవారాధ్యుల నీశ్వరేశ్వరుల మధ్యేమానసాసీనులం
భావాతీతమహాప్రభావుల మునీంద్రధ్యేయులం భక్తిమ
త్సేవాప్రీతుల వాగగమ్య విలసద్దివ్యాంగ సౌందర్యులం
దేవత్రాణుల సంస్తుతింతు గిరిజాదేవీ మహాదేవులం.

End :

క. పరమశివస్తవ రాజము
పరమ శివప్రియముగాఁగఁ బఠియించినయా
పరమ శివపాదభక్తులు
పరమశివైక్యప్రసిద్ధిఁ బడయుదురు తుదిం

క. పరమ శివస్తవరాజము
తిరముగనాచంద్రవసుమతీతారాది
కరిరివరసాగరకులగిరి
తరణికమై వెలయుఁగాత ధరణీతలమునం.

(వి-వి.)—

సమగ్రము. 108 పద్యములు. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్య మించుక కలదు.

శివపారమ్యప్రతిపాదకమగునీస్తోత్రగ్రంథమునకుఁ గర్త యెవ్వరో !

R. No. 355.

Palm-leaf. 17 × 1¼ inches. Foll. 122. Lines, 5 or 6 in a page. Mode of writing, good and apparently correct. Good.

Presented in the year 1917-18 by M.R.Ry. Vaḍlamannāṭi Vēṅkaṭarāmayya Gāru, Masulipatam, Kistna district.

భారతము.

BHĀRATAMU.

By Tikkanasōmayāji. Same work as the one described under R. No. 163 of the Descriptive Catalogue of Telugu MSS., Volume I.

The name of the scribe and the date of transcription are given below as found at the end of the manuscript.

Contains the Aśvamēdha and the Āśramavāsa Parvams.

(బి-బి.)—

అశ్వమేధాశ్రమవాస పర్వములు. వ్రాఁత తిన్ననిది. తప్పు లంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది డి. క్యా. నెం. 163 రున వర్ణింపఁబడిన గ్రంథమే.

గ్రంథాంతమున.—

“నందన సంవత్సర మాఘ బ॥ ౧౦ ధిషణవారం సరికి ముత్తులపాటి గుర్రాజు కుమారుడు అంకరాజు . . . . వ్రాసెను” అని యున్నది.

R. No. 356.

Palm-leaf. $16\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Foll. 101. Lines, 5 in a page. Mode of writing, fair and not quite correct. In fair condition.

Presented in the year 1917-18 by M.R.Ry. Nandirāju Calapati Rao Gāru of Ellore, Kistna district.

భోజరాజు కథలు.

BHŌJARĀJUKATHALU.

This is a prose version of the stories connected with Bhōjarāja as dealt with in Anantāmātya's Bhōjarājīya.

Complete but imperfect.

Beginning :

క. శ్రీనాగీనయనచకో
రానంద సుధాంశుబింబ హారిదశ్వసహ
స్రానత తేజో నిర్జర
సేనాసంసేవ్యమానశ్రీనరసింహా.

వ. అవధరింపుము

క. సూత్రకథ భోజరాజుచ
రిత్రం బానడుమ భక్తనృపనీతికథల్ ।

చిత్రకథ లయి తలిర్పఁగ
శ్రోతృసుఖముగా నొనర్పఁ జొప్పడియుండున్

వ. ఆ కథ యెలాగంటేను

క. మహితసముజ్జ్వలతేజుఁడు
(?)విహితాచారైకరతుఁడు పూర్వరహితా
శ్వాశ్వపాలుడు బహురాజ్యదక్షుఁడు
మహిఁ దనకాంభోజరాజు మహిఁ గడు నొప్పెన్.

ఇటువంటి కాంభోజరాజు అతి భీకరమైన పరాక్రమముగల్గి తన దేశమందు "యథా రాజా తథా ప్రజా" అనే న్యాయముతప్పకుండా నడువ కట్టడి చేసి ప్రజలకలిమి అసూయలేక రాజ్యం చేస్తూవుండెను.

End:

సిద్ధుడు తిరిగి తపస్సుకు బోయె ననిదత్తా . . . మహుఁడుసం . . . . ఆయన కృపవల్ల వైకుంఠప్రాప్తుఁడాయెను.

గ్రంథాంతమున.—

"విరోధికృతినామసంవత్సర ఆషాఢ బ. సోమవారంరోజు వరుక . . . . . భోజరాజుచరిత్ర కొండూరినందప్ప సంపూర్ణంగా . . . వ్రాసుకొనెను" అని యున్నది.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాఁత యంతతిన్ననిదికాదు. తప్పులు లేకపోలేదు శైథిల్యముకలదు. గ్రంథపాతములు మెండు.

ఈ భోజరాజకథల నిట్లు వచనముగ రచియించినవారెవ్వరో తెలియరాదు. అచ్చటచ్చట నందతామాత్యుని భోజరాజీయములోని పద్యములు సైతము చేర్పఁబడియున్నవి.

R. No. 357.

Palm-leaf. 15 × 1½ inches. Foll. 38. Lines, 7 or 8 in a page. Mode of writing, bad and erroneous. In fair condition.

Presented in the year 1917-18 by M.R.Ry. Kōvela Śōbhanādri Ācāryulu Garu of Tanuku, Kistna district.

రామాయణకీర్తనలు.

RĀMĀYAṆAKĪRTANALU.

The story of the Rāmāyaṇa written in the form of songs by Rāghavadāsa. It was dedicated to God Nṛsimha worshipped at Śōbhanādri.

Complete.

Beginning:

శ్లో. శ్రీమత్సమస్తార్థయశఃప్రదేన
ప్రశస్తశస్త్రాకరసత్కథేన
శ్రీరాఘవార్యప్రణుతేనరామ
రామాయణేనాథసముత్ప్రసీద.

మ. పరమానందకరంబునున్ సకలసంపచ్ఛ్రీదమున్ శ్రావ్యసు
స్వరతంత్రీలయయుక్తమున్ సతతశిష్టప్రాప్యమున్ రమ్యమున్
నరసంబున్ బరతత్త్వమున్ సుగుణపుంజర్యంబైనమీసత్కథల్
విరచింతున్ గృపచేఁ గనుంగొనుము నిర్విఘ్నంబుగా రాఘవా!

నాటరాగం, ఆదితాళము.

రామా జగదభిరామా రవిశశధామా దురితస్తోమవిరామా, శ్రీమను కులవార్ధిసోమ సూర్యాన్వయశిఖామణి దైవతగ్రామణి, ధీమణి ; రామా యణకథ రమ్యకీర్తనల ప్రేమ మెనర్చి యర్పించెద గొనుమిదె॥ రామా॥

వాసుదేవ రాఘవదాసదేవశోభన వాసశ్రీశోభనాద్రివాస విలాసా రామా.

End:

మధ్యమావతి, త్రిపుటతాళం.

కోదండపాణిధృతసత్కృపాణి, కోదండపాణి ; వేదండశుండబాహా దండచండీశ కోదండవిచ్ఛేదనాదండితాఘాఘ ; కోదండ.

* * * *

భండనాంతరభీమా శోభనశైల మండనపూర్ణకామా, కుండలిశయన హృన్మండలస్థితసుగుణకాండరాఘవదాసాఖండవరప్రద॥

నిండారుముదముమీ మదికోరుకలు పండగరుణచేర, దండియౌయుద్ధ కాండంబునుబూల దండగాఁగఁగొనుదండము పెట్టెద, కోదండపాణి-ధృత సత్కృపాణి.

(వి-వి.)—

సమగ్రము. శైథిల్యము గ్రంథపాతములు లేవు. వ్రాఁత తిన్న నిది. తప్పులు లేవు.

ఇది శోభనాద్రినృసింహస్వామి కంకితముగా రఘువరదా సనుకవి రచియించిన గేయ రామాయణము. శోభనాచలము కృష్ణామండలమున నున్నది.

R. No. 358.

Palm-leaf. 13¾ × 1½ inches. Foll. 118. Lines, 7 in a page. Mode of writing, illegible but fairly correct. Fair.

Presented in the year 1917-18 by M R.Ry. Kalidindi Narasimha-rāju Gāru of Mogalturru, Narsāpuram taluk, Kistna district.

రుక్మిణీపరిణయము.

RUKMIṆĪPARIṆAYAMU.

This Prabandha gives an account of the marriage of Rukmiṇī with Śrīkṛṣṇa. In the introduction, Kopparti Narasanna states that he composed this work with the assistance of Rāvūri Sañjīvirāyakavi, and that he founded the village of Madanagōpālapura with a temple dedicated to Madanagōpālasvāmi near Kōḍūr on the Kṛṣṇa river in the Koṇḍapalli country. Narasanna was the son of Accama and Gōpanna of Bhāradvājagōtra and Kātyāyanasūtra. Sañjivirāyakavi was the son of Guruvakavi of Śāṅkhyāyanagōtra and belongs to the Hanumakoṇḍa section of the Prathamaśākhā (Vājasanēyasaṁhitā). He is said to have written Vīranārāyaṇaśataka and other works. The work is said to have been composed in Śaka 1709, Parābhava. Reference is made in it to Atharvaṇācārya as the author of Vikṛtivivēka.

Complete in five Āśvāsas.

Beginning:

శా. . . . .

ఖర్వంగా మ్మున నేకదంతుఁడగుచుఁ భాసిల్లు హేరంబునిన్
నిర్విఘ్నంబు మదీయ సత్కృతికిఁగా నేఁ గొల్తు నశ్రాంతముం.

సీ. క్షమనాంధ్రశబ్దశాసనబిరుదాంకుఁ బు
గన్నకళాధుర్యు నన్నయార్యు
బ్రాబంధపరమేశ్వరత్వాంకుఁ గవ్యబ్రు
డవిని నెఱ్ఱాప్రెగ్గడాఖ్యకవిని
ఖాత్రితోభయకవిమిత్రతాంకతగన్న
స్తుతిభాజి దిక్కనసోమయాజి
వికృతివివేకకృద్విబుధతగనుతప
శ్చరుని నథర్వణాచార్యవరుని.

సీ. ఆంధ్రకవితాపితామహత్వాంకధారిఁ
బెండెరముగన్న యలసాని పెద్దనూరి
నభినుతించెద వైకృతిఖ్యాతకవుల
నఖిలలక్షణకవుల నే నహరహంబు.

వ. ఇట్లుమదీయస్వప్నంబున సాక్షాత్కరించి నీవు ప్రయోజనంబున సంచారంబు సల్పుకొండపల్లి మండలంబునఁ గృష్ణవేణీ నద్యుత్తరభాగసార్ధయోజనస్థలంబునఁ గోడూరనియెడుగ్రామంబు దక్షిణజాంగలస్థలంబున నొక్క నీలప్రస్థరాంతరంబున వెలయుప్రతిమా రూపంబుగలయాంజనేయుండను మదీయానుజ్ఞ నాస్థలంబున మదన గోపాలపురంబను నగరంబుఁగట్టించి యందు మదనగోపాలమూర్తిప్రతిష్ఠగావింపుము. అద్దేవునకునంకితంబుగా నొక్క దివ్యప్రబంధంబు మదనగోపాలచరిత్రంబనునామంబున రుక్మిణీపరిణయ కథానుబంధబంధురంబుగా నొక్కసుకవిసింధురసాహాయ్యానుగ్రహంబునరచియించుమని పలికిన నతని యాదేశంబు మదీయమనంబున సంతోషాతిశయంబు . . . . మఱియుఁదదీయస్థలంబునఁ దటాకకూపంబులు నూతనంబుగా సంఘటించి పురంబునిర్మించి తదుక్తకావ్యంబు రచింపసమకట్టితిత్సహాయంబునకు నొక్క మహాకవిసందర్శనంబపేక్షించియున్న సమయంబున నొక్కనాఁడు.

సీ. శ్రీకృష్ణపదయుగాశ్రితుఁడు సాంఖ్యాయన
గోత్రుఁడు రఘుపతిపౌత్రుఁడు గురు
వకవీంద్రపెద్దమాంబాపుత్రుఁడు రఘునా
థునకుఁబూర్వజుఁడు మృత్యుంజయునకు

నుజుఁడు రావూరివంశజుఁడు హనుమకొండ
 సంజ్ఞనుగలయాదిశాఖను వెల
సినవాఁడు జాతకసిద్ధాంతముఖకళా
 చతురుండు నుభయభాషావిశేష
రసగుణాలంకృతికవిత్వరాజితుఁడు వి
రచితబహుకావ్యవీరనారాయణాది
శతకదండకసంస్కృత సరసపద్య
గేయపదుఁ డైనసంజీవరాయసుకవి.

వ. అమ్మహాను భావుండును మదీయభాగ్యంబునంజనుదెంచి దర్శనంబిచ్చినతనికి జాంబూనదాంబరాభరణంబులొసంగి బహూకరించి లిఖితత్సహాయాను గ్రహంబునఁ బ్రబంధారంభంబుగయికొన్నవాఁడనై మద్వంశ ప్రకారం బభివర్ణించెద:—

* * * *

గీ. ఆభరద్వాజగోత్రంబునందు నవని
 సంభవించిరి రామలక్ష్మణులఁబోలి
 రామధీమణి నరసింహనామఘనులు
 సుభగు లిరువురు రామకృష్ణులవిధమున.

* * * *

సీ. గురుతరాంతర్వేదినరసింహమూర్తికిఁ
 గోవెలల్ కట్టించెఁ గొమరుమిగుల
 భావనారాయణస్వామికిఁ గల్పించె
 వరగేహములు సర్పవరమునందు
 రహిమీఱవిశ్వాసరాయపురంబను
 నగ్రహారముఁ జేసె [నధికలీల?]
 నాయగ్రహారంబునందును దిగువయా
 తిరుపతిగావించెనరహరికిని
 గరిమ నరసాపురస్థలధరణిఁ శోడఁ
 గాల్వ(?)సీమకుఁ దాస్థలకరణ మగుచు
 ఘనతఁ దనరె సీతారామపురమునందు
 రమ్యగుణహారి కొప్పర్తిరామశౌరి

క. సీతారామపురంబును
ఖ్యాతిగఁగొప్పర్తియనెడుగ్రామమునకు వి
స్ఫీతస్థావరికత్వవి
భూతిని రామాఖ్యమంత్రి భువిఁ బెంపెఁదనరుఁ.

రామ మంత్రి తమ్ముఁడు నరసింహామంత్రికి వీరమంత్రిపుట్టెను. అతనికి రామన్న పోచన్న కొడుకులు. రామన్నకు వీరన్న నరసన్నలు పుత్రులు. ఈ వీరన్నకు నరసన్న కొడుకు ఈ నరసన్నకు వీరన్న వెంకన్న రఘుపతి తిరుమలప్పయ్యలు కొడుకులు. ఈ రఘుపతికి గోపన కొడుకు :—

సీ. కొప్పర్తివంశాబ్ధికువలయమిత్రుండు
మిత్రుండుశాత్రవవ్ర[పు?]త్రతతికి[?]
విద్వద్గజేంద్రభారద్వాజగోత్రుండు
గోత్రుండుశ్రితపాళిగోపనమున
అగ్రశాఖీయకాత్యాయనసూత్రుండు
సూత్రుండుగుణమణిస్తోమమునకు
సాహసౌదార్యాదిసద్గుణచైత్రుండు
చైత్రుండువిఖ్యాతసచివవనికి
బొల్లప్రెగ్గడవంశభ వెల్లనార్య
లింగమాంబాతనూజాచ్చమాంగనాక
ళత్రుఁడై నిజవంశపవిత్రుఁడైమదీయ(?)
జనకుఁడలరారె గోపన్నసచివమౌళి.

క. ఆగోపనామాత్యమహా
భోగికినాయచ్చమకును బుత్రుఁడవిద్యా
భాగుఁడఁ జింతుమదనమ
హాగోపాలకృతి నరసనాఖ్యుఁడ నీకుఁ.

* * * *

వ. సమర్పితంబుగా నాయొనర్పంబూనిన మదనగోపాలచరిత్రం బను రుక్మిణీపరిణయాఖ్యాన ప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

End :

క. ఈ తీరునఁ బారిక్షిత
నేతను శుకయోగి రుక్మిణీకల్యాణ

ఖ్యాతకథఁ దెలిపి పరమ
ప్రీతునిఁ గావించె నమృతపేశలత గనన్.

*

మాలిని. దళితనిగమచోరా దైవకూర్మావతారా
నలహరుచిశరీరా నారసింహావతారా(?)
ప్రళయితబలిసారా రామరామావతారా
బలహలధరవీరా బౌద్ధకల్క్యవతారా.

Colophon :

సీ. శకమజఖర్షీందుసంఖ్యనుదగుపరా
భవరాధపూర్ణిమాభానుతిథికిఁ
బరిపూర్ణ రుక్మిణీపరిణయమనెడుప్ర
బంధంబుమదనగోపాలచరిత
భారతరణమందుఁబార్థునకాప్తుఁడై
కృష్ణదేవుఁడు నిర్వహించినట్లు
రావూరిసంజీవిరాయసోభయభావ
ఘనకవి నిర్వాహకంబుసేయఁ
జెప్పి యీకృతి నీకునర్పించ(?) గంటి
నుభయకవులకుఁ గైవల్య మొదవఁగోరి
నరసకొప్పర్తిగోపన్నసచివసుతుఁడ
భువినినరసింహనామకకవిని నేను

మ. ఇదిగోప లక్ష్మపావలబ్ధకవితాహేలాకథాభాసురా
స్పదకొప్పర్తికులీనగోపనసుధీసత్పుత్రనర్యాఖ్యస
ద్గదితంబైతగురుక్మిణీపరిణయాఖ్యంబౌప్రబంధంబునం
దుదితాశ్వాసముపాల్పు నైదవదియై యుర్వీన్ బుధస్తుత్యమై.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత జిలుగుగానున్నది. తప్పు లంతగా శైథిల్య మక్కడక్కడఁ గలదు. గ్రంథపాతము లల్పముగాఁ గలవు.

మదనగోపాలచరిత్రమను నామాంతరముగల యీ రుక్మిణీపరిణయ మయిదాశ్వాసములు గల శృంగారప్రబంధము. దీనికిఁ గర్త కొప్పర్తి నరసనయని యిందుఁగలదు. ఈ నరసన కాత్యాయనసూత్రుఁడు. భారద్వాజగోత్రుఁడు. గోపన్నకును అచ్చమకును కుమారుఁడు. కొండపల్లి మండలమునఁ గృష్ణానదికి సార్ధయోజనదూరమునఁ గల కోడూరు

గ్రామము దక్షిణదిక్కు పొలమున శిలాప్రతిమగానున్న యాంజనేయమూర్తికలలోఁ బ్రత్యక్షమైనట్లును దదాజ్ఞానుసారముగా నాస్థలమునమదనగోపాలపురమను గ్రామమును గట్టించి తటాక కూపాదులు కల్పించి మదనగోపాలమూర్తి ప్రతిష్ఠచేసి, తదంకితముగా నీప్రబంధమునుగూడ రావూరి సంజీవరాయకవిసహాయానుగ్రహమునఁదాను రచియించినట్లును నీతడు చెప్పుకొన్నాఁడు. ఈతనివంశమునఁ బూర్వుఁడగుకొప్పర్తి రామన యంతర్వేదినరసింహస్వామికిని, సర్పవరమున భావనారాయణస్వామికిని గోపెలలుకట్టించెనట! విశ్వాసరాయపురమను నగ్రహారమును గల్పించి యచ్చట దిగువ తిరుపతి కల్పించెనట. సీతారామాపురమున నివసించెనట! ఈ ప్రబంధము నురచింప నీకొప్పర్తి నరసన్నకు సహాయమై యనుగ్రహించిన రావూరి సంజీవిరాయకవి సాంఖ్యాయనగోత్రుఁడు. హనుమకొండ ప్రథమశాఖా బ్రాహ్మణుఁడు. గురువకవికుమారుఁడు. వీరనారాయణశతకాది బహుగ్రంథములను రచియించినవాఁడనియిందుఁగలదు. సంజీవిరాయకవియే రచియించి యీ ప్రబంధమును గొప్పర్తి నరసన్న పేరఁ బ్రకటించెనని వాడుకకలదు. శాలివాహన శకము 1709 యగు పరాభవ సంవత్సర వైశాఖపూర్ణిమాభానువారము నాఁటికీప్రబంధము ముగింపబడినదట! ఆంధ్రకవిప్రశంసలో నాధర్వణాచార్యుఁడు వికృతివివేక కర్తగా నిందుఁ బేర్కొఁబడినాఁడు.

R. No. **359**.

Palm-leaf. $18\frac{3}{8} \times 1\frac{1}{2}$ inches Foll. 158. Lines, 7 or 8 in a page. Mode of writing, fair but not free from mistakes. Slightly injured.

Presented in the year 1917–18 by M.R.Ry. Sammatam Nāgaliṅgam Gāru of Narsāpuram, Kistna district.

బసవపురాణము.

BASAVAPURĀṆAMU.

This work gives in the form of a Prabandha an account of Basava as contained in Pālkuriki Sōmanātha's Dvipada work of this name. The author is Mahādēvakavi, son of Śambhuliṅgārādhya connected with the line of pontiffs headed by Śrīpati Paṇḍitārādhya. The work was dedicated to God Mallikārjuna worshipped at Vijayavāṭika (Bezwada).

Contains the first Āśvāsa (wanting in the beginning) and the Āśvāsas 2 to 7 complete. Many leaves are wanting in the middle.

Beginning:

వ. భాగుండ వగుచు నగణ్యప్రామాణ్యలావణ్యతారుణ్యకారుణ్యధురీణుండవై కోటిసూర్యప్రకాశమానుండ వై . . . . మిమ్ముఁ దలంచి ప్రణుతించి ప్రార్థించి పూజించి నమస్కరించెద.

గీ. అనుచు నిబ్బంగి వినుతించునట్టివిబుధ
సంయమీంద్రునికరుణాసత్కటాక్ష
దృష్టిఁ జూచుచు హరుఁ డుమాదేవితోడ
నపుడు గనుసన్న చేసిన నా భవాని

శా. నానాలోకవిహార నారదమునీంద్రా ! నీవు సద్భక్తి సం
ధానాంతఃకరణంబుతో నిచటి కేధాత్రీతలాశ్చర్యముల్
ఆనందంబుగఁ జూచి వచ్చి తివు డాయావార్త లుద్యన్మతిన్
జా (నొంగన్) . వినుతింపుమన్నఁదదనుజ్ఞాయోగసంపన్నుఁడై.

End:

క. అనువుగ బసవపురాణం
బెససినమతి నెవ్వఁడైన నిలఁ దమయింటన్
బనిపూని యునిచె నేనియు
ఘనముగ నిహముం బరంబుఁ గలుగు సులభతన్.

క. శ్రీమజ్జయవాటీపుర
ధామ గ్రావాధిరాజతనయావిలస
ద్వామాంగ మల్లికార్జున
నామప్రఖ్యాతకీర్తి నానామూర్తీ.

* * * *

Colophon:

గద్య . . ఇదిశ్రీమద్విజయవాటికామల్లేశ్వరకరుణా ప్రసిద్ధలబ్ధకవితాధురీణ శ్రీపతిపండితారాధ్య సింహాసనారూఢజగన్నిరూఢ సంప్రదాయార్ణవపూర్ణరాకాసుధాకర మహాదేవారాధ్యపౌత్ర శంభులింగారాధ్యపుత్ర శివ భక్తజనవిధేయ మహాదేవనామధేయసత్కవిప్రణీతంబగు బసవ పురాణంబునందు బసవేశ్వరుండు శివనాగుమయ్యను సేవించుటఁ గని విప్రులు గూడి యంత్యజునిఁ గలసెనని బిజ్జలునికిఁ జెప్పుటయు . .

* * * * * అనంతరంబు మర్త్యంబునఁ గీర్త్యన్వితుం డగుచు నున్నభక్తగణంబులందఱుబసవేశ్వరునిమహత్త్వంబుఁజెప్పికొనుచుఁ బరమశివానందభరితులైయుండుటయు నన్నది సర్వంబును సప్తమాశ్వాసము.

(వి-వి.)—

అసంపూర్ణము. ప్రథమాశ్వాసమునఁ గొంతభాగమునుండి సప్తమాశ్వాసాంతమువఱకు నున్నది. అందందుఁబెకుపత్రములు కాన్పింపవు. వ్రాఁత యొకతీరున నున్నది. నిర్దుష్టము కాదు. శైథిల్యము కలదు.

ఇది మహాదేవకవికృత పద్యాత్మకబసవపురాణము. కవి మహాదేవారాధ్యుని పౌత్త్రుఁడు; శంభులింగారాధ్యుని పుత్రుఁడు. ఇది విజయవాటి (బెజవాడ)యందలిమల్లికార్జునస్వామికిఁగృతిగానీఁబడినది. ఇందలి గద్యమునుబట్టి శ్రీపతిపండితారాధ్యసింహాసనారూఢుఁ డీకవియే యని నిర్ణయింపరాకున్నది. కృత్యాది పద్యములు లేమిచే విశేషించి తెలుపరాదయ్యెను.

R. No. **360**.

Palm-leaf. 14 × 1½ inches. Foll. 42. Lines, 7 on a page. Mode of writing, good and correct In fair condition.

Presented in 1917-18 by M.R.Ry. Prērēpa Subbayya Gāru of P•kōru, Tanuku taluk, Kistna district.

(a) శంకరవిజయము.

ŚANKARAVIJAYAMU.

Foll. 1*a*—19*b*.

The author of this poetical work is not known. As the MS. contains a small portion of the work, full particulars are not given here.

Incomplete with neither the beginning nor the end. Only the end of the second Āśvāsa is found.

Beginning:

క. శ్రీచిదచిదీశభేదవి
వేచనజనసింహాసింహావిదళనపాండి

తోయచితశరభమృగాయిత
వాచంయమివర్య సత్యవాక్చాతుర్యా.

వ. అవధరింపుము శ్రీమహానందమునీంద్రుం డమ్మహాసిద్ధులతో నవ్వలికథ యిట్లని చెప్పందొడంగెను.

End:

స్రగ్ధర. భ్రాంతావిద్యాబ్ధిమగ్నభ్రమదమితపరబ్రహ్మరూపప్రపంచా
త్యంతో(?)ద్ధారవారాహకనదధికదంష్ట్రాఘణాభాయమాన
స్వాంతస్వాంతాప్రధానాంచదనవధిజగజ్జన్మహేతుత్వవాది
ధ్వాంతాక్రాంతాఖిలాంతో త్కృత్సవదవిశదమార్తాండదేదీప్యమా
[నా !

Colophon:

ఇది శ్రీశంకరాచార్యవిజయంబునందు ద్వితీయాశ్వాసము.

(వి-వి.)—

అసమగ్రము. మొదలు లేదు. రెండవయాశ్వాసము ముగింపు కలదు. వ్రాంత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము లేదు.

ఈ శంకరాచార్యవిజయమునకుఁ గర్త యెవ్వరో తెలియదు. ఇది యాద్యంతములు లేని యేకదేశమే యగుటచే నేమియు నిక్కడఁ దెలుపరాదయ్యె.

(b, रतिरहस्यम्.

RATIRAHASYAM.

Foll. 20a—42b.

By Kokkōka Paṇḍita. See the Sanskrit part of the Triennial Catalogue of MSS.

R. No. 361.

Palm-leaf. 17⅜ × 1½ inches. Foll. 82. Lines, 7 on a page. Mode of writing, fair but incorrect. Injured.

Presented in the year 1917-18 by Śrī Rāja Vāsireḍḍi Candramauḷīśvara Prasāda Bahadur Gāru, Zamindar of Muktyāla, Kistna district.

బసవవిజయము.

BASAVAVIJAYAMU.

This Prabandha gives an account of Basavēśvara and of some Jaṅgamas as having been narrated by Śivadēvayōgi to Kākatīya Pratāparudradēva. The story is apparently based on Pālkuriki Sōmanārādhya's Dvipada work The author is Tummalapalli Nāgabhūṣaṇakavi, son of Tripurāntaka of Haritasagōtra He resided at Guḍivāda.

Contains three Āśvāsās.

Beginning:

ఉ. శ్రీగురుమూర్తిపాదములు చిత్తములోనఁదలంచి భక్తితో
నాగమవేదతత్త్వవిదుఁడగ్రవరేణ్యుఁడు శివ్వటూరిశ్రీ
భోగవిశేషధీరగుణ పూర్ణుఁడు నాశ్రిత భక్తవత్సలుం
డీగురుమల్లునిన్ భజనమేను ససంభ్రమలీలఁజేసెదన్.

సీ. . . . . . .

బసవనిమహిమంబు పాలుకూరి సోమన్న
కర్ణామృతముగాఁగఁ గలియుగమున
వర్ణించి చెప్పెను వరుసతో వెలయించి
భక్తులునానంద పదవినొంద
నాంధ్రదేశమునందున నమరియున్న
ప్రాభవంబైన గుడివాడ పట్టణమునఁ
బ్రబలమైనట్టి తుమ్మలపల్లివంశ
సంభవుండను నాగభూషణుఁడనంగ

గీ. బసవవిజయంబు రచియింతుఁ బద్యకావ్య
ముగను కవివరుల్ మెచ్చియు మోదమందఁ
జిన్నపెద్దలు వినియును ప్రీతిఁ జేయ
భువిని ప్రఖ్యాత మౌనట్లు పొందుపఱచి.

End:

వ. అని శివదేవుండు నాప్రతాపరుద్రునకు బసవన్నమాహాత్మ్యం బువినిపించిన సతండును విని సంతసిల్లి శివదేవునకు వివిధాంబరంబులును, వివిధవస్తువులును, ప్రతాపరుద్రుం డొసంగి యతని సంతుష్టుంజేసి సుఖంబుండిరి.

* * * *

Colophon:

ఇది శ్రీ మన్మహామల్లేశ్వరవరప్రసాదలబ్ధ దివ్యసౌరభవట్న్వల జ్ఞాన వర్య వేద సదాచార జంగమలింగైక్యాపస్తంబసూత్రహారితసగోత్రో

ద్భవ తుమ్మలపల్లి వంశాబ్ధిసుధాకర త్రిపురాంతక వరపుత్ర నాగభూషణ నామధేయప్రణీతంబైన బసవవిజయంబను మహాపురాణంబునందు బిజ్జల రాజచరిత్రంబును గురుజకాళవ్వచరిత్రంబును . . . చోరశంక రుండు సత్యశంకరుండై గురునియందైక్యంబగుటయునన్నది తృతీయా శ్వాసము.

(వి-వి.)—

మూఁడాశ్వాసములు సమగ్రముగా నున్నవి. శైథిల్యము కలదు గ్రంథపాతములు కలవు వ్రాఁత యంత నంచిదిగాదు. తప్పులున్నవి.

శివదేవయోగి కాకతీయప్రతాపరుద్రదేవునకుఁ జెప్పినట్లు బసవే శ్వరుని చరిత్రము ప్రధానముగాఁ జేసికొని మఱికొందఱు జంగమారా ధ్యుల చరిత్రములుకూడఁజేర్చి యీ ప్రబంధమును దుమ్మలపల్లి నాగభూ షణకవి రచియించెను. పాల్కురికి సోమనారాధ్యుఁడు రచియించిన ద్విపద బసవపురాణమే దీనికి మాతృకగాఁ దోఁచెడిని. కవి హారితస గోత్రుఁడు. కృష్ణామండలమందలి గుడివాడపురమందుండినవాఁడు.

R. No. 362.

Palm-leaf. 17 × $1\frac{1}{4}$ inches. Foll 51. Lines, 6 or 7 on a page. Mode of writing, good and correct. In good condition.

Presented in the year 1917-18 by M.R.Ry. P. Vēdāntācariar of Vijayarāyi, Kistna district.

హంసవింశతి కథలు. (వచనము)

HAMSAVIMSATIKATHALU (PROSE)

A collection of twenty stories said to have been related by a Hamsa (swan) to the wife of a merchant who was absent from home. They point out her difficulties involved in going astray, and they are similar to the stories in the Sanskrit work Śukasaptatikathā.

Complete.

Beginning:

భూమండలంబున "నిషధ" అనునొక పట్టణంబు గలదు. అదివేద వేత్తలు అయినవిప్రోత్తములచేతను శౌర్యధుర్యులైనరాజన్యులచేతను మహాభాగ్యవంతులైనవైశ్యులచేత ధర్మచింతయు భూసురభక్తియు

గలశూద్రులచేతను వొప్పియుండును. ఆపురంబున యిందువనుచక్ర వర్తియేలుచుండును.

End:

గాన భూవిభుండు పురుషు లన్యసతులం గోరుట పాతకం బని తలంచి యయ్యింతిపై నున్నమనంబుబోఁగొట్టి యథోచితమార్గంబున నుండెను. అని పురోహితుండగుప్రత్యుత్పన్నమతిహంసవింశతికథలు ఎఱింగించిన నలరాజమహాళి విని మనంబున మెచ్చుకొని యతనికి సకల బహుమానంబు లిచ్చి సుఖంబుననుండెను.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాఁత చక్కనిది. తప్పులు లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

దీనిని వచనముగ రచియించినవా రెవ్వరో తెలియరాదు.

R. No. 363.

Palm-leaf. 15¼ × 1¼. inches. Foll. 20. Lines, 7 or 8 on a page. Mode of writing, fair but not correct In fair condition.

Presented in the year 1917-18 by M.R.Ry, Prērēpa Subbayya Gāru of Pēkēru, Tanuku taluk, Kistna district.

జాతకపద్ధతి, సటీకము.

JĀTAKAPADDHATI WITH TELUGU MEANING.

A Sanskrit treatise in astrology dealing with horoscopy, accompanied by Telugu meaning for the stanzas. The authors of the text and of the Telugu Ṭīkā are not known.

Wants the beginning and the end.

Beginning:

. . . . జ్యం లగ్నలిప్తలుచేసి ౨౮౦౦ విన్యాలుగొన్నలబ్ధం పోగాను చిక్కిన శేషం ౩౦౦ పాలుగొంటేను సామాన్యలగ్నాయుర్వర్షాదిలవును. లగ్నచంద్రసూర్యులకంటె లగ్నం బలం గలది అయినా లగ్నరాసులు తుడిచి భాగాలు లిప్తలు వేసి ౩౦౦ పాలుగొనంగా వచ్చినవి వర్షాది. సామాన్యలగ్నోద్దేశో లగ్నోదేశో ననుండచ్చి ననుండచ్చిన వర్షాధిలోను కలయగూడగాను లగ్నాయుర్దాయమౌను.

శ్లో. లగ్నార్కయో రర్కశశాంకయోశ్చ.

* * * *

End :

తాభ్యా. ఆ మహాదశాంతర్దశా విదశోపదశలవల్లను సంవత్సరమాసదినరాత్రిము . . . . తల్పాలు చెప్పందగినదికాన.

శ్లో. జన్మకాలకలిలియాతవత్సరో
? త్పన్నమధ్యమరవాసమండలే
నిక్షిపే దథ నిజాధికా స్వమా
మానరఘుటివినాడికాః ?
తాదృశో భవతిభాస్కరాయరా
మధ్యమోపరదసాయః.

(వి.వి.)—

తుద మొదళ్లు లేవు. వ్రాఁత యొకతీరుగానున్నది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇదియొక జ్యోతిష గ్రంథము. ఇందు జాతకభావము చెప్పఁబడినది. సంస్కృత శ్లోకములు; వానికిఁదెల్గు టీక ; తప్పులకుప్ప.

R. No. 364.

Palm-leaf. 10 × 1⅜ inches. Foll. 116. Lines, 7 or 8 on a page. Mode of writing, bad and incorrect. In fair condition.

Presented in the year 1917-18 by M.R.Ry. Sōmañci Subbanna Śāstri Gāru of Pōkēru, Taṇuku taluk, Kistna district.

నలచరిత్రము (ద్విపద).

NALACARITRAMU (DVIPADA),

This is the same work as the one described under R. Nos. 145 and 315 ante. The author is Cakrapuri Rāghavakavi.

Complete.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాఁత రోఁత. తప్పులు మెండు. శైథిల్యమించుక కలదు. గ్రంథపాతము లేదు.

ఇది మై. క్యా. ఆర్. నెం 145, 315 రుల వర్ణింపఁబడినగ్రంథమే.

R. No 365.

Palm-leaf. 15¼ × 1⅛ inches Foll. 17. Lines, 5 on a page. Mode of writing, fair but incorrect. Injured. Many leaves are not found.

Presented in 1917-18 by M.R.Ry, Sātulūri Sōbhanādri Āchāryulu Gāru of Tanuku, Kistna district.

(*a*) బలరామశతకము.

BALARĀMAŚATAKAMU.

Foll. 1*a*–13*a*. Fol. 13*b* is left blank.

This is the same work as the one described under R No 228 (*b*) ante. The author is Subhadrārya, disciple of Prativādibhīkara Rāghavadēśika.

Contains 49 stanzas.

Beginning:

సీ. శ్రీకోరుకొండనృసింహుల సేవించి
భద్రాద్రిరాములఁ బ్రస్తుతించి
శ్రీరంగనాయకశ్రీపాదముల మ్రొక్కి
కాంచివరదరాజకథఁ దలంచి
రామానుజాచార్యరమ్యాంఘ్రులను బట్టి
భక్తి నైడాధూరివరదుఁగొల్చి
సకలభాగవతాంఘ్రిసలిలంబుఁ జేకొని
శ్రీరమాపాదాబ్జసేవఁ జేసి
పీరశృంగారరసధునీవిశదసీస
పద్యశతకంబు నీపాదపద్మమందుఁ
జేర్చి పూజింతు నన్నురక్షింపుమయ్య
రేవతీకామ బలరామ రిపువిరామ.

సీ. నిఖిలోపనిషదర్థనిపుణపారాశరి
ఘనతర్కశాస్త్రజ్ఞగౌతముండు
పటుమహాభాష్యార్థపదవీపతంజలి
కైయటగ్రంథారఖండనుండు
గాదాధరగ్రంథఖండనచతురుండు
మీమాంసకౌఘజైమినిగురుండు
కపిలమునివ్యాసగాఢైకతార
(?) కఠినగీష్పతిగ్రంథకరణచతురుఁ

డట్టిప్రతివాదిభీకరాఖ్యాన్వవాయ
శరధిచంద్రుని రాఘవగురుని మదిని
దలఁచి సేవించి వినుతింతు దాస్యమొప్ప
రేవతీ . . . .

సీ. ప్రతివాదిభీకరాప్రతిమవంశాంబుధి
చంద్రరాఘవదేశికేంద్రసాంద్ర
కరుణాకటాక్షావగతతర్క వేదాంత
సిద్ధాంతపద్ధతిస్థేమయుతుఁడ
బాల్యకాలాభ్యాసఫలితాంధ్రగీర్వాణ
కవితామనోహారకల్పనుండ
సాధుభర[ద్వాజ?]సంతతిజాతుండ
శ్రీమసుభద్రార్యనామధరుఁడ
నామహృదయాబ్జకర్ణికావేదినిల్చి
విదితవివిధోపమోత్ప్రేక్షవిమల(?)
పద్యశతకంబుఁ జెప్పించుహృద్యముగను
రేవతీకామ

End:

సీ. గీ. మురళి బలభద్రునధరంబు ముట్టిమ్రోసె
ఎంతగయ్యాళియవికాంతలెల్లఁ బలుక
బ్రహ్మగాంధర్వగీతంబుఁ బాడితీవు
రేవతీకామ బలరామ రిపువిరామ.

(వి-వి.)—

అసమగ్రము. దాదాపు 40 పద్యములున్నవి. వ్రాఁత యంతతిన్ననిది కాదు. తప్పు లున్నవి. శైథిల్యమించుకకలదు. నడుమనడుమఁగొన్ని యాకులు కాన్పింపవు.

ఈశతకమును రచియించిన యతఁడు ప్రతివాదిభీకరరాఘవదేశికుని శిష్యుఁ డగుసుభద్రార్యుఁడు.

(b) నృసింహశతకము.
NṚSIMHAŚATAKAMU.

Foll. 14*a*—17*a*. Fol. 17*b* is left blank.

In praise of God Nṛsiṁha worshipped at Kōrkoṇḍa.
Contains 32 stanzas.

Beginning:

మ. అసుహృత్సంవిదనీకభీకరనఖోయాతాంఘ్రికంజాతరూ
ఢసదంగుష్ఠనఖాగ్రనిర్దళదజాండస్రస్తగంగాధునీ
రసపూతాఖిలలోకలోకవిలసత్ప్రోద్యోతనాలోకభూ
ర్యసమశ్లోకసుకోరుకొండనరసింహాదైవసింహాహరీ.

End:

మ. పరమాకాశనివాసవాసవశిలావర్ణాపణోదక్రియా
కరుణోన్మేషకనిష్ఠకాగ్రఘటితగ్రావాతపత్రార్జితా?
మరణాభీరమనోవిలాసకరసామర్థ్యానుమేయాప్రమే
యగసోల్లాససుకోరుకొండనరసింహాదైవసింహాహరీ.

(వి-వి.)—

నృసింహాస్తుత్యాత్మక మైనయీశతకమునకు రచయిత యెవ్వరో తెలియరాదు. ఇందు 32 మత్తపదగ్రస్తమత్తేభవిక్రీడితవృత్తము లున్నవి.

ఇందుఁ స్తుతింపఁబడిననృసింహస్వామి కోరుకొండయందు నెలకొని యుండువాఁడు.

R. No. 366.

Palm-leaf. 16¾ × 1⅝ inches. Foll. 65. Lines, 8 on a page. Mode of writing, fair but not quite correct Injured.

Presented in 1917–18 by Śri Rāja Vāsireḍḍi Candramauḷīśvara Prasāda Bahadur Gāru, Zamindar of Muktyāla, Kistna district.

ముహ్వార్తవైభవము.

MUVVĀRTAVAIBHAVAMU.

A treatise in Śrī-Vaiṣṇava religion dealing specially with the various manifestations of Godhead as expressed by Śrī-Vaiṣṇavas in the formula Para, Vyūha, Vibhava, Antāryami and Arcāvatāra. The author is Gōvardhana Anantakavi, son of Vēṅkaṭarāya and disciple of Vēṅkaṭakṛṣṇa. The work was written in the year Ānanda, 1716 Śaka (expired). He mentions Saumyajāmātṛmuni and Paravastu Lakṣmaṇamunīndra.

Complete in three Āśvāsās.

Beginning:

ద్వి. శ్రీహరికమలాకుచిరకృపాదక
కూహకజనశిక . . .

End:

ముద్రికాళ్వారులుముదమునసంసక్తి
తద్రావిడాంధ్రవిద్యాప్రభావముల
నివ్వసుమతిసర్వహితకృతంబుగను
మువ్వార్తలతెలుంగుమోక్షార్థులకును
దయచేసి రనిచెప్పి తర్వాత జ్ఞాన
మయగమనస్థితిమతియు నిల్లనియె
ప్రకటింప మహిని ధర్మజవిక్రమార్క
శకములు జరుగఁగా శాలివాహనుని
యదనుశకంబుసహస్రమేనూట (?)
పదునాలుసముమలేర్పడఁజన్న వెనుక
నానందసంవత్సరాశ్వీజమునను
సానందమనమునసంపూర్ణముగను

* * * *

Colophon:

గద్యయితిశ్రీజగన్మంగళార్థ
విద్యావిశేషప్రవీణస్వరూప
కౌశలతెన్నరంగంపొన్నడిప్ర
భాశుంభదాకారపరవస్తునిస్తు
లాక్షీణకరుణాకటాక్షలబ్ధక్ష
ణేక్షణవేంకటకృష్ణార్యచరణ
కమలమిళిందవేంకటరాయపుత్రి
విమలగోవర్ధనవిఖ్యాతవంశ
శ్రీనిరుపమగుణాంచితయనంతాభి
ధానకవిప్రణీతంబైనయట్టి
ప్రతిలేనిమువ్వార్త వైభవంబందు
చతురత్వవిభవాదిషట్కళాకృతులు
పదములునవశతోపరిడెబ్బదెనిమి
దదిసర్వమునుతృతీయాశ్వాసమయ్యె.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతయంతమంచిదికాదు. శైథిల్యము మిక్కిలి. గ్రంథపాతములు కలవు.

పరవ్యూహవిభవాద్యవతారవర్ణనపూర్వకముగా విశిష్టాద్వైతమతస్వరూపమును దెలుపునీగ్రంథము శాలివాహనశకము 1716 అగునానంద సంవత్సరమున గోవర్ధనవంశ్యుఁడగు ననంతకవిరచియించినది. ఈతనితండ్రి వేంకటరాయుఁడు.

R. No. 367.

Palm-leaf. 12¼ × 1⅜ inches Foll. 30. Lines, 7 on a page. Mode of writing, fair and apparently correct. In good condition.

Presented in 1917–18 by M.R.Ry. Sōmanchi Subbanna Śāstri Gāru of Pēkēru, Tanuku taluk, Kistna district.

కురంగేశశతకము.

KURAṄGĒŚAŚATAKAMU.

A centum of stanzas in the Sīsa metre composed by Prērēpa Lakṣmaṇārya, son of Purusōttama, in praise of God Kuraṅgēśa (Śiva) worshipped in the shrine at Kōraṅgi at the instance of Pragaḍapāṭi Subbarāya, a resident of Kōraṅgi in the Gōdāvari country.

Contains 105 stanzas.

Beginning:

సీ. శ్రీదేశికోత్తముఁ జిత్తమ్ముతో నిడి
హరిహరబ్రహ్మాదిసురులఁ బొగడి
మౌనుల వేఁడి సుజ్ఞానులఁ గొనియాడి
కాళిదాసాదిసత్కవులఁ బాడి
సకలచరాచరాత్మకమైనవిశ్వంబు
పేర్వాడి నాద్వైతభీతి విడి
సకలంబు నీయందు సకలంబుతో నీవు
గూడియున్నవిధంబు జూడఁ దెలిసి

సీసశతకంబుఁ జెప్పెదఁ జిత్తగింపు
భువనమందార కోరంగిపురవిహార
భావభవభంగ భక్తహృత్పద్మభృంగ
శ్రీశివార్ధాంగ యోకురంగేశలింగ.

సీ. శ్రీమదాంధ్రక్షమాసీమంతినీముఖ
మ్మునఁగఁ జేకే రనుఘనపురమ్ము

గలదు వసిష్ఠావగాపూతమై యందు
నెందుఁబేరొందున్న బాలేందుధరుని
నర్చించుపురుషోత్తమాఖ్యుఁడై ప్రేరేవ
వంశవర్ధనుఁ డన వసుధ వెలసె
నామహాత్మునిఁ బుత్త్రుఁడగు లక్ష్మణార్యుఁ డఁ
గోరంగియనుపురి న్గోరుచలరఁ
బ్రగడపాటికులంబునఁ బ్రబలుచున్న
సుబ్బరాయనిప్రార్థన సుస్థిరముగఁ
జేసి నీమీఁదఁ బద్యముల్ చెప్పినాఁడ
శ్రీశివార్ధాంగ యోకురంగేశలింగ.

End:

సీ. వరహంసఖగపతివాహనప్రముఖగీ
ర్వాణులు సంతోషవార్ధిఁ దేల
భారతీముఖదివ్యభామినులు లేతెంచి
పార్వతీదేవిని బలసికొలువ
బాణుండు మొదలగుప్రమథు లత్యంత సం
తుష్టాంతరంగులై స్తుతులుచేయ
హిమవత్ప్రభృతిబంధుహితజనంబులు ప్రీతి
సలుపుచుఁ దమలోన సందడింప
సర్వమంగళతోఁ గూడి సంతసమున
నందివాహనమెక్కియమందగతిని
బరమకైలాసపురిఁ జేరి ప్రబలితౌర
భువనమందార కోరంగిపురవిహార
భావభవభంగ భక్తవ్రాతపద్మభృంగ
శ్రీశివార్ధాంగ యోకురంగేశలింగ.

(వి-వి.)—

అసమగ్రము. ౧౦౫ పద్యములున్నవి. వ్రాఁత యొకతీరుగా నున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యగ్రంథపాఠములు లేవు.

'కురంగేశలింగ' యనుమకుటముగల శివస్తుత్యాత్మక మైనయీసీసపద్యశతకమును ప్రేరేపపురుషోత్తమునిపుత్త్రుఁడగులక్ష్మణార్యుఁడు రచించెను. ఈకురంగేశ్వరుఁడుకోరంగియందు వెలసినదైవము. దీని నీకవి కోరంగియందలిప్రగడపాటి సుబ్బరాయనిప్రార్థనపై రచియించెనఁట.

R. No. 368.

Palm-leaf. 16¼ × 1½ inches. Foll. 51. Lines, 7 on a page. Mode of writing, good and erroneous. Much injured.

Presented in the year 1917–18 by Śrī Rāja Vāsireḍḍi Candramaulīśvara Prasāda Bahadur Gāru, Zamindar of Muktyāla, Kistna district.

శ్రీశైలస్థలరహస్యవివరణము.
ŚRĪŚAILASTHALARAHASYAVIVARAṆAMU.

A work explaining in colloquial language the greatness of the Śrīśaila hill in the Kurnool district. It gives a description of the various sacred rivers, tanks, ponds, trees, temples, saints, etc., abounding on the hill.

Wants the beginning and the end.

Beginning :

. . . . . . శ్రీపర్వతమహిమ నాకు సవిస్తారంగా కృప చేసి కృతార్థురాలినిచేసి రక్షింపుమా . . . . . ర్వతికి శివుఁడు చెప్పఁదొడంగెను. శ్రీ మల్లికార్జున దేవరకు దక్షిణదిక్కున రెండు పర్వల . . . . ర్థనచేసేది. మంత్రం హ్రాం హ్రూం హ్రీం హ్రౌం భగవతే నమః అని 25000 జపం చేయఁగాను ఆ భగవతివచ్చి అవి అన్నీ దూరయిచ్చును. అవి బయలు వెళ్లేటందుకు శలవు ఇచ్చును.

End :

మరిన్నీ ఆ చెరువువెనుక ఒక చెలిమెగలదు. అందులోను విద్రుమలతలు గలుగఁగలవు. అవి కార్తిక పౌర్ణమినాడు . . . ఆ చెరువునిండా అలుముకొని పారును.

(వి-వి.)—

అసమగ్రము. ఒకప్రక్క నెలుకకొటుచేనైన శైథిల్యము గలదు. గ్రంథపాతములు పెక్కులు. వ్రాఁత తిన్ననిది.

కర్నూలుమండలమందున్న శ్రీశైలమాహాత్మ్యమును, నక్కడి తీర్థక్షేత్రాదుల వివరణమును, వాని మాహాత్మ్యాదులను, నిందుఁ దెలుపఁబడినవి. వ్యావహారిక వచనము.

R. No. 369.

Palm-leaf. 14⅝ × 1⅛ inches. Foll. 67. Lines, 5 on a page. Mode of writing, good and fairly correct. In fair condition.

Presented in the year 1917–18 by Śrī Rāja Kandukūri Śivaprasāda Bhūṣaṇa Rao Bahadur Garu, Zamindar of Narasāpuram, Kistna district.

(*a*) సుభాషితరత్నావళి.

SUBHĀṢITARATNĀVAḶI.

Foll. 1*a*—49*b*.

This is the same work as the one described under R. No. 187 *ante.* but without the Sanskrit stanzas. By Enugu Lakṣmaṇakavi.

Complete in three Āśvāsas.

(వి-వి.)—

సమగ్రము. మూఁడాశ్వాసములు. వ్రాఁత తిన్ననిది. తప్పు లంతగా లేవు. శైథిల్య మంతగా లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది త్రై. క్వా. ఆర్. నెం 187 రున వర్ణింపఁబడిన గ్రంథమే. ఇందు మూలశ్లోకములు లేవు.

(*b*) చాణక్యశతకము.

CĀṆAKYAŚATAKAMU.

Foll. 50*a*—60*b*.

A Telugu rendering in verse of the Sanskrit work Cāṇakyanīti-śataka

Contains 95 stanzas.

Beginning:

క. నానాశాస్త్రములందు న
నూనం బగురాజనీతి యుక్తక్రమమా
చాణక్యంబును జెప్పద
దీని సకలబీజ మని మదిం గనుఁడు బుధుల్.

క. మనుజుఁడు నేశాస్త్రముఁ జది
వినఁ బండితుఁ డౌనా దాని వీను లలరఁగా
మునుపటిచాణక్యంబున
ఘనమూలం బైనశాస్త్రగరిమ రచింతుఁ.

End:

క. లాలనమున బహుదోషము
పోలఁగఁ దాడనముచేత బుద్ధులు గల్గున్
మేలుగ శిష్యునిఁ బుత్రునిఁ
దాళిమితో యత్నములన దండింపవలెన్.

(వి-వి.)—

౯౫ పద్యము లున్నవి. వ్రాఁత యందమైనది. అంత నిర్దుష్టము కాదు. శైథిల్యపాతములు లేవు.

ఇది చాణక్యనీతిశతకమునకుఁ దెనుఁగు. కర్త యెవ్వరో తెలియదు.

(*c*) రాజనీతివిషయము.

RĀJANĪTIVIṢAYAMU

Foll. 61*a*—67*b*.

Herein a king while preparing to set out on a hunting expedition advises his son as to how the administration should be carried on in his absence. The names of the work of which this forms a portion and of its author are not given.

Beginning:

చ. తనయుని మోముఁ జూచి ప్రమదంబున నిట్లను నీవు భూమి పా
లన మొనరింపు మే నడవులన్ గజసింహలులాయఖడ్గసం
హనన మొనర్చి క్రమ్మర రయంబున విక్రమరేఖ మీఱఁగన్

. . . .

క. నరనాయకుండు నీతి
స్ఫురణన్ ధర యేలెనేని సురపతికరుణన్
జనియించు నీతిశూన్యతఁ
దిరిగిన సిరులందుఁ బాసి దీనత నొందున్.

End:

గీ. అనుచు బుద్ధి చెప్పి యవనీశ్వరుఁడు కుమా
రకుని నునిచి యాటవికులఁ జూచి
సాధనములు పూని చనుదెండు నావెంట
విపినములకు వేగ వెడలవలయు.

గీ. వందుకొను టగ్ని దేవార్థివర్గమునకు
ధర్మపత్నీరతంబు సంతానమునకు
జీవితము ధర్మమునకు నార్జించుధనము
యాగయాత్రల కనుట గృహస్థవృత్తి.

(వి-వి.)—

రాజనీతిబోధకములగు కొన్ని పద్యములు. ఒకరాజు తాను వేఁటాడఁబోవునపుడు తన పుత్త్రునకుఁ బోధించుపట్టునందలివి. కర్త ఎవ్వరో తెలియదు.

R. No. 370.

Palm-leaf. 17¾ × 1½ inches. Foll. 168. Lines, 9 or 10 on a page. Mode of writing, good and apparently correct. In fair condition.

Presented in the year 1917–18 by M.R.Ry. Vadḷamannāṭi Veṅkaṭarāmayya Gāru, Masulipatam, Kistna district.

భాగవతము.

BHĀGAVATAMU.

By Bammera Pōtanāmātya. This is the same work as the one described under No. 36 of the Descriptive Catalogue of Telugu MSS., Vol. I.

Contains the Skandhas 1 to 4.

(వి.వి.)—

అసంపూర్ణము. మొదటి నాల్గుస్కంధములు సంపూర్ణముగాఁ గలవు. వ్రాఁతయందమైనది. తప్పు లంతగా లేవు. శైథిల్యమించుక కలదు.

ఇది క్యా. నెం 36 రున వర్ణింపఁబడిన గ్రంథమే.

R. No. 371.

Palm-leaf. 18½ × 1½ inches. Foll. 266. Lines, 8 or 9 on a page. Mode of writing, beautiful and correct. In fair condition.

Presented in the year 1917–18 by M.R.Ry. Vadḷamannāṭi Veṅkaṭarāmayya Gāru, Masulipatam, Kistna district.

భాస్కరరామాయణము.

BHĀSKARARĀMĀYAṆAMU.

This is the same work as the one described under No. 138 of the Descriptive Catalogue of the Telugu MSS., Vol. I. By Bhāskara, etc. The date of transcription and the name of the scribe are noted below.

Complete.

(వి.వి.)—

సంపూర్ణము. వ్రాఁత సుందరమైనది. తప్పులు లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది డి. క్యా. నెం 138 రున వర్ణింపఁబడిన గ్రంథమే.

గ్రంథాంతమున—"వృషనామ సంవత్సర ఫాల్గుణ శు ౧౧ ఆదిత్యవారం వడ్లమన్నాటి వెంకయ్యగారికి నందూరి పల్లయ్య భాస్కర రామాయణము వ్రాసియిచ్చెను" అని యున్నది.

R. No. 372.

Palm-leaf. 17 × 1¼ inches. Foll 182. Lines, 6 on a page. Mode of writing, fair but not quite correct. In injured condition. Leaves are arranged in disorder

Presented in the year 1917-18 by M.R.Ry. Vaḍlamannāṭi Vēnkaṭarāmayya Gāru, Masulipatam, Kistna district.

భాగవతము.

BHĀGAVATAMU.

This is the same work as the one described under No. 36 of the Descriptive Catalogue of Telugu MSS., Vol. I. By Pōtanāmātya.

Contains the Pūrvabhāga of the tenth Skandha incomplete.

(వి.వి.)—

దశమస్కంధపూర్వభాగమేని సమగ్రముగ లేదు. వ్రాఁత యొక తీరున నున్నది. తప్పులును గలవు. శైథిల్యముకలదు. పత్రములు తారుమారుగ నున్నవి. గ్రంథపాతములుండవచ్చును.

ఇది డి. క్యా. నె 36 రున వర్ణింపఁబడిన గ్రంథమే.

R. No. 373.

Palm-leaf. 18 × 1¼ inches. Foll. 157. Lines, 5 on a page. Mode of writing, good and apparently correct. In fairly good condition.

Presented in the year 1917-18 by M.R.Ry. Vaḍlamannāṭi Vēnkaṭarāmayya Gāru, Masulipatam, Kistna district.

(*a*) భాగవతము.

BHĀGAVATAMU.

Foll. 1*a*—143*b*.

Same work as the one described under Nos. 36 and 37 of the Descriptive Catalogue of Telugu MSS., Vol. I. By Gaṅgana and Siṅgana.

Contains the Skandhās 5 and 6.

(వి-వి.)—

ఐదాఱుస్కంధములు. వ్రాఁత యందమైనది. తప్పు లంతగా లేవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇది డి. క్యా. నె 36, 37 రుల వర్ణితమైన గ్రంథమే.

(*b*) భారతము.

BHĀRATAMU.

Foll. 144*a*—157*a*. Foll. 157b is left blank.

Same work as the one described under No. 163 of the Descriptive Catalogue of Telugu MSS., Vol. I. By Tikkana Sōmayāji.

Contains a portion of the Bhīṣmaparva from its beginning.

(వి-వి.)—

భీష్మపర్వాదిఁ గొంతయున్నది. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇది డి. క్యా. నెం 163 రున వర్ణింపఁబడినదియే.

R. No. 374.

Palm-leaf. 16½ × 1¼ inches. Foll. 217. Lines, 7 on a page. Mode of writing, good and apparently correct. In fair condition.

Presented in the year 1917–18 by M.R.Ry. Vaḍlamannāṭi Vēnkaṭarāmayya Gāru, Masulipatam, Kistna district.

భారతము.

BHĀRATAMU.

Same work as the one described under No. 163 of the Descriptive Catalogue of Telugu MSS., Vol. I. By Tikkana Sōmayāji.

The name of the scribe and the date of transcription are given below as found at the end of the MS. and composed in the Śīsa metre.

Contains the Śāntiparva complete.

(వి-వి.)—

శాంతి పర్వము మాత్రము. వ్రాంత తిన్ననిది. తప్పులట్టె లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు. ఇది డి. క్యా నెం163 రున వర్ణింపఁబడినదే.

గ్రంథాంతమున:—

"సీ. అవనిలో పల ఖరహాయనంబునఁ జైత్రబహుళ
సప్తమి మిహిరవాసరముసరికి
వనర నూతులపాటి వంశాబ్ధిసోముండు
హరిరామభజనుండు వరఘనుండు
గురువనమంత్రికిఁ గొమరొప్పు తనయుండు
శంకరాజాఖ్యుఁడైయవనిఁ బరగు
భారతంబందున సారవంతంబైన
శాంతి పర్వంబు సంభ్రాంతితోడ
లిఖియించి . . . . . .
రాముకర్పించె . . . ."
అని యున్నది.

R. No. 375.

Palm-leaf. $16\frac{1}{4} \times 1\frac{5}{8}$ inches. Foll. 265 Lines, 7 on a page. Mode of writing, good and fairly correct. In good condition.

Presented in the year 1917-18 by M.R.Ry. Vaḍlamannāṭi Vēṅkaṭarāmayya Gāru, Masulipatam, Kistna district

భారతము.

BHĀRATAMU.

Same work as the one described under No 163 of the Descriptive Catalogue of Telugu MSS, Vol. I. By Tikkana Sōmayāji.

The name of the scribe and the date of transcription are extracted below as found at the end of the MS.

Contains the Virāta and the Udyōga Parvas.

(వి-ళి.)—

విరాటోద్యోగ పర్వము లున్నవి. వ్రాంత యందముగానున్నది. తప్పులు మెండుగా లేవు. శైథిల్య గ్రంథపాతములు కాన్పింపవు. ఇది డి. క్యా. నె 163 రున వర్ణింపఁబడిన గ్రంథమే.

పింగళనామ సంవత్సర ఆశ్వీజశు 3 స్థిరవారం వరకు రావు పంతులుగారి మాతృక క్రమంగాను వడ్లమన్నేటి వెంకయ్యగారు ఖాసాకుc బెదురుకోట బాబూ విరాట పర్వమున్ను, వుద్యోగ పర్వమున్ను విస్సా వెంకయ్య దస్తూరీని వ్రాయించిరి.

R. No. 376.

Palm-leaf. 17¼ × 1⅝ inches. Foll. 100. Lines, 7 on a page. Mode of writing, fair and correct In fair condition.

Purchased in 1917-18 from the President, Sarasvati Club, Vijayarāyi, Kistna district

తిరువాయ్మొళ్ళిటీక.

TIRUVĀYMOLIṬĪKA.

Gives the word for word Telugu meaning for the Tamil Śrī-Vaiṣṇava work, Tiruvāymoli of Śāthakōpayati. The commentator's name is not known.

Contains the first Śataka incomplete.

Beginning:

తోళ్ మాటి, భుజాలు మలువుకొని, అడియై, తిరువడికళ్లను, ఉళ్లం తేటి, మనశ్శుద్ధి కలిగి, ఈరిల్, అంతము లేనటువంటి, ఐశ్వర్యవ్యావృత్తి అత్తు వ్యర్థపదము, ఇళపత్తిరు వేళ్లం ఇరుఇరుమై, పెరుమై, ఉత్పన్ననవశస్వాభ్యమెస్టు, బృందావనమెస్టు నపుంసకనిర్దేశం, వనముకె నిర్దేశం, స్త్రీలింగమైనపుంసకం చేసినాడు తత్త్వంకళై, చిదచిదీశ్వరతత్త్వాలను, కూట్టరవిలె సంసర్గమందు, అటివిలె జ్ఞానమందు.

End:

. . . . వళర్తు = వృద్ధి బొందించి, కండుకోల్ = చూచుకొమ్మి ఇష్టపుకరవనోటు, నేడు ప్రవేశించినవానితోcగూడ, నిస్తు నిస్తు, తడబడివున్నాడు. మద్రుకర సాకల్యంగాను, మిటుకుర క్లేశపడి, తరుం ఇచ్చును, చొన్న వైత్తె = సాలోక్యసారూప్య సామీప్యసాయుజ్యాలను, సారూప్యం అష్టగుణావిర్భావం ఆయ్.

అసమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులు లేవు. గ్రంథ పాతేములు లేవు.

ఇది శఠకోపయతి రచియించిన తిరువాయ్మొళ్ళి ప్రథమ శతకమునకుc బ్రతి పదాంధ్రటీక - ఎవరు చేసినదో.

R. No. 377.

Palm-leaf. 17¾ × 1⅝ inches. Foll. 318. Lines, 6 or 7 on a page. Mode of writing, fair but not quite correct. Much injured. Many pages are torn and broken.

Presented in 1917-18 by M.R.Ry. Vaḍlamannāṭi Vēṇkaṭaramayya Gāru of Masulipatam, Kistna district.

(*a*) భారతము.

BHĀRATAMU.

Foll. 1*a*—308*b*.

Same work as the one described under No. 163 of the Descriptive Catalogue of Telugu MSS., Vol. I. By Tikkana Sōmayāji.

Contains the Śāntiparvamu.

(వి.వి.)—

శాంతిపర్వము. వ్రాంత యొక తీరుననున్నది. శిద్ధుష్టము కాదు. శైథిల్యమధికముగా నున్నది. గ్రంథపాతములు కలవు. పత్రములు తాఱుమాఱుగా నున్నవి. ఇది డి. క్యా. నె 163 రున వర్ణింపఁబడిన గ్రంథమే.

(*b*) భాగవతము.

BHĀGAVATAMU.

Foll. 309*a*-318*b*.

This is the same work as the one described under No. 36 of the Descriptive Catalogue of Telugu MSS., Vol. I. By Bammera Pōtana.

A fragmentary portion of the seventh Skandha.

(వి-వి.)—

సప్తమస్కంధాంతభాగము. పత్రములు తారుమారు తప్పులున్నవి శైథిల్యాదులు లేవు. ఇది డి. నె 36 రుల వర్ణింపఁబడిన గ్రంథమే.

R. No. 378.

Palm-leaf. 17 × 1⅝ inches. Foll. 69. Lines, 8 on a page. Mode of writing fair but correct. Fair with slight omissions.

Presented in the year 1917-18 by M.R.Ry. Vaḍlamannāṭi Veṅkaṭarāmayya Gāru of Masulipatam, Kistna district.

విశ్వగుణాదర్శము.

VIŚVAGUṆĀDARŚAMU.

Herein Tirumala Bukkapaṭṭaṇam Cinatātācārya, son of Vēṅkaṭācārya and grandson of Śrīnivāsācārya of Śaṭhamarṣaṇagōtra rendered into Telugu Prabandha, the Sanskrit work of this name, written by Araśānipālai Vēṇkaṭācārya. The Telugu author was an inhabitant of Ciṭṭāpuram and dedicated the work to God Rāma worshipped at Cilakalūrpēṭa, at the instance of Vaḍlamannāṭi Vēṅkaṭayajvan. The author's ancestor Pāñcālatātācārya is said to have been the preceptor of king Kṛṣṇadēvarāya and received the grant of a village named Bukkapaṭṭaṇa, south of the Pennār.

Complete.

Beginning:

ఉ. శ్రీ తనదివ్యవీక్షణవిశేషముల న్నిజ కాంతఁ దెల్ప సం
ప్రీతి నిసృష్టి చేసి విహరింపఁగ నా సతి కిచ్చినట్టి వి
ఖ్యాతుఁడు రామనామ హరి యాత్మకళాఢ్య గుణాళిచే నసం
ఖ్యాతుని వేంకటాధ్వరి నహర్నిశముం దయ నేలుఁగావుతన్.

సీ. శఠమర్షణాన్వయశరధిశశాంకుఁడౌ
తిరుమలనంబియన్ బరమపురుషు
నన్వయంబునఁ బుట్టి యలకృష్ణరాయల
కాచార్యులై యతఁ డభిమతముగ
నిచ్చినయూళ్లలో నింపుగాఁ బ్రవహించు
పెన్నదక్షిణమునఁ బెంపుగనిన
బుక్కపట్టణ మనుపురమున నిజగృహ
దేవాలయాదుల ధృతి రచించి
యడరుపాంచాలతాతార్యునన్వయమునఁ
బ్రభవమొందిన తాతార్య పౌత్రులు మఱి
శ్రీనివాసార్యపుత్త్రులై చెలఁగు వేంక
టార్యులకుఁ దిర్మలాంబకు నలఘులీల!

క. తనయుఁడనై చిట్టాపుర
మునకధిపతి నగుచు సుకవిముఖ్యులు పొగడన్

జినతాతయార్య సంజ్ఞను
దనరినిజంబగుభవంబు ధన్యత చెందన్.

క. ప్రకృతిచేనొకరుసుకృతిని వికృతిచేసి
ప్రకృతమందున నేనొకరుసుకృతికివ్వ
దలఁప దానిని ననుకూలధర్ముఁడైన
సుకృతిదొరకమి నేమది వికృతిగొంది.

* * *

సీ. గీ. అట్టిరామానుగుణగుణుఁడైనకతన
రామచంద్రప్రతిష్ఠాభి రాముఁడగుచు
సారతరమైనశ్రీచిలకలూరిపేట
వల్లమన్నాటివేంకటాధ్వరియెసంగె.

చ. అలఘుగుణాభిరాముఁ డగునాత డు మున్నసురద్విపేణ్ణిర
ర్గళనిగళంబనేకృతినిగారవ మొప్పరచింపఁజేసి కే
వల శుభవస్త్రవిత్తములవారిగ నిచ్చినదాతగానమ
మ్ముల మగలన్ నిజేప్సితము పూర్ణ మొనర్పఁగఁ బిల్వనంపుటన్.

* * * *

క. మునుపాకకృతిమాశ్రీరా
మునిపేరనొనర్చి మాకు మోదంబొనరిం
చినముఖ్యాశ్రితు లింకొక
ఘనకృతి తెనిఁగించవలయుఁ గౌతుకమొప్పన్.

End:

క. శ్రీచిలకలూరిపాటి
శ్రీచిత్తసరోమరాళసేవితభక్త
ప్రాచుర్య వేంకటాధ్వరి
రోచిష్ణుహృదబ్జ మత్తరోలంబవరా.

Colophon:

ఇది శ్రీమత్తిరుమల బుక్కపట్టణకుల జలధిజైవాతృక శ్రీనివాసార్య పౌత్త్ర వేంకటార్య పుత్రమృదుమధురకవితా చమత్కారధుర్యచినతాతార్యకవివర్య ప్రణీతంబైనశ్రీవల్లమన్నాటివంశపయః పారావార రాకాసుధాకరవేంకటసోమయాజి నిష్ఠాప్రతిష్ఠాపిత చిలకలూరిపాటి మహాపురీ విరాజమాన సీతాలక్ష్మణసమేతశ్రీరామ . . . మర్పితకుసుమాయ

మానంబైన విశ్వగుణాదర్శంబను మహాప్రబంధంబునందు సర్వంబు నేకాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతయంత తిన్నదిగాదు. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములల్పముగాఁ గలవు.

శ్లేషయమకచక్రవర్తి అరిశాణఫాల వేంకటాధ్వరిరచియించిన విశ్వగుణాదర్శమను చంపూ కావ్యమునకిది తెలిఁగింపు. తిరుమల బుక్కపట్టణ వంశ్యుఁడగు చినతాతాచార్యులీకృతికిఁ గర్త. తానుతిరుమలనంబివంశము వాఁడనియుఁ గృష్ణరాయలకు గురువులై యాయనచేఁ బెన్న దక్షిణమున నీయఁబడిన బుక్కపట్టణమను నగ్రహారమునఁ దనపూర్వులుండిరనియు నీతఁడు చెప్పికొన్నాఁడు. వడ్లమన్నాటి వేంకటయజ్వ ప్రేరణమున నీకృతినిచిలకలూరిపేట శ్రీరామునకంకితము చేసినాఁడు. ఇంతకుముందు గూడనాకకృతిని వేంకటయజ్వ ప్రేరణమున నీకవిరచియించెనట. ఈ కవి తాను చిట్టాపురమను గ్రామమునకు నధిపతినని చెప్పుకొన్నాఁడు.

R. No. 379.

Palm-leaf. 17⅜+1⅜ inches. Foll. 269 Lines, 6 on a page. Mode of writing, good but not quite correct. In good condition.

Presented in the year 1917-18 by M R Ry. Vaḍlamannāṭi Vēṅkaṭa rāmayya Gāru of Masulipatam, Kistna district.

పద్మపురాణము (ఉత్తరఖండము.)

PADMAPURĀṆAMU (UTTARAKHAṆḌAMU.)

By Maḍiki S'ṅganārya This is the same work as the one described under No. 18 of the Descriptive Catalogue of Telugu MSS, Vol. I.

The date of transcription and the name of the scribe are given below as found at the end of the MS.

Complete.

సంపూర్ణము. వ్రాఁత యందమయినది. నిర్దుష్టము కాదు. శైథిల్య గ్రంథపాతములు లేవు. ఇది. డి. క్యా. నె 18 రున వర్ణింపఁబడిన గ్రంథమే

చివర "శ్లో భక్షకృతుసవ్వత్సరఫాల్గుణ బ ౧౪ ఆదివారం వడ్లమన్నాడ వెంకట సోమయాజులుగారికి నూతలపాటి వెంకట నారాయణప్ప . . . . . వ్రాసి యిచ్చేను" అనియున్నది.

R. No. 380.

Palm-leaf. Size, 17 × 1¼ inches. Foll. 249. Lines, 6 on a page. Mode of writing, good and correct. In good condition.

Presented in the year 1917-18 by M.R.Ry. Vaḍlamannāṭi Vēṅkaṭa-rāmayya Gāru, Masulipatam, Kistna district.

బృహన్నారదీయము.

BṚHANNĀRADĪYAMU.

By Krottalaṅka Mṛtyuñjayakavi. Same work as the one described under R. No. 86 *ante*.

The date of transcription and the name of the scribe are given below as noted at the end of the MS.

Complete.

(బి-బి.)—

సంపూర్ణము. వ్రాఁతయందమైనది. తప్పులు లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది ట్రై. క్యా. ఆర్. నెం 86 రున వర్ణింపఁబడినగ్రంథమే.

"ఖర సంవత్సర మార్గశిర శు ౧౦ బుధవారము రోజున వడ్లమన్నాటి వెంకన్నగారికి నూతులపాటి అంకరాజు . . . వ్రాసి . . యిచ్చెను."

అని గ్రంథాంతమున నున్నది.

R. No. 381.

Palm-leaf. Size, 17¼ × 1¼ inches. Foll. 248. Lines, 6 on a page. Mode of writing, good and fairly correct. In good condition.

Presented in the year 1917-18 by M.R.Ry. Vaḍlamannāṭi Vēṅkaṭa-rāmayya Gāru, Masulipatam, Kistna district.

భారతము.

BHĀRATAMU.

By Tikkana Sōmayāji. This is the same work as the one described under No. 163 of the Descriptive Catalogue of Telugu MSS., Vol. I.

Contains the Bhīṣma and the Drōṇa Parvas,

(వి-వి.)—

భీష్మద్రోణ పర్వములు. వ్రాఁత యందమైనది. తప్పులు నంత గా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది డి. క్యా. నెం 163 రున వర్ణింపఁబడిన గ్రంథమే.

R. No. 382.

Palm-leaf. Size, 18¾ × 1½ inches. Foll. 160. Lines, 6 on a page. Mode of writing, fair and correct. In fair condition.

Presented in the year 1917–18 by M.R.Ry. Vaḍlamannāṭi Vēṅkaṭarāmayya Gāru, Masulipatam, Kistna district.

భారతము.

BHĀRATAMU.

By Tikkana Sōmayāji. This is the same work as the one described under No. 163 of the Descriptive Catalogue of Telugu MSS., Vol. I.

Contains the Ānuśāsanika Parva.

(వి-వి.)—

అనుశాసనిక పర్వము. వ్రాఁత యొక తీరున నున్నది. గ్రంథ పాతములు లేవు. శైథిల్యము నంతగా లేదు.

ఇది డి. క్యా. నెం 163 రున వర్ణింపఁబడినదే.

R. No. 383.

Palm-leaf. Size, 18 × 1½ inches. Foll. 250. Lines, 7 on a page. Mode of writing, fair and fairly correct. In fair condition. The first fol. of the MS. is broken.

Presented in the year 1917–18 by M.R.Ry. Vaḍlamannāṭi Vēṅkaṭarāmayya Gāru, Masulipatam, Kistna district.

భారతము

BHĀRATAMU

By Nannayabhaṭṭāraka and Erṟāpragaḍa. This is the same work as the one described under No. 163 of the Descriptive Catalogue of Telugu MSS., Vol. I.

Contains the Āraṇyaparva.

The name of the scribe and the date of transcription are given below as found at the end of the MS.

(వి-వి.)--

ఆరణ్యపర్వము. వ్రాఁత యొక్క తగబడిగా నున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము కలదు. తొలిపత్రము విరిగిపోయినది.

ఇది డి. క్యా. నెం 163 రున వర్ణింపఁబడిన గ్రంథమే.

గ్రంథాంతమున "పార్థివ నామ సంవత్సర చైత్ర సుద్ధ ౨ గురు వారం సరికి . . . కొట్టాలపల్లి లింగరాజు ప్రతిక్రిమానుకు . . . . బెహారా భ్రమరయ వ్రాసెను." అనియున్నది.

R. No. 384.

Palm-leaf. Size, 13¾ × 1½ inches. Foll. 396. Lines, 6 on a page. Mode of writing, fair but not quite correct. Fair.

Presented in the year 1917-18 by M R Ry Vaḍlamannāṭi Vēṅkata-rāmayya Gāru, Masulipatam, Kistna district

ఉత్తరరామాయణము.

UTTARARĀMĀYAṆAMU.

By Kaṅkanṭi Pāparāju. This is the same work as the one described under R. No. 137 *ante*.

Complete.

The name of the scribe and the date of transcription are found at the end of the MS. as extracted below.

(వి-వి)—

సంపూర్ణము. వ్రాఁత యొక్క తీరున నున్నది. నిర్దుష్టముకాదు. గ్రంథపాతములు లేవు. శైథిల్య మించుక కలదు.

ఇది త్రై. క్యా. ఆర్. నెం 137 రున వర్ణింపఁబడిన గ్రంథము.

"ప్రమాదీచ నామ సంవత్సర చైత్ర శు ౧ వరకు వుత్తరరామాయణం తాడికొండ బుచ్చన ప్రతిమాచి ఆలూరి . . . భద్రాచలం . . . వ్రాసుకొనెను" అని గ్రంథాంతమున నున్నది.

R. No. 385.

Palm-leaf. Size, 17¼ × 1⅜ inches. Foll. 250. Lines, 7 on a page. Mode of writing, fair and correct. In a fairly good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Mallampalli Subrahmaṇyam Gāru, Ellore, Kistna district.

హాలాస్యమాహాత్మ్యము.

HĀLĀSYAMĀHĀTMYAMU.

A Telugu rendering in Prabandha form of the Sanskrit work Hālāsyamāhātmya which describes the 64 sports of God Śiva worshipped as Hālāsyanātha at Madura. The author is Mallamapalli Buccikavi, son of Vīrārādhya. He studied under Attalūri Pāpaya, who was probably the same as the author of the Basavapurāṇa. The author's spiritual master was Pērayaliṅga.

Complete in six Āśvāsas.

Beginning:

శా. శ్రీ తారాద్రినివాసునిన్ బశుపతిన్ శ్రీకంధరున్ శంకరున్
శీతాంశుద్యుతి మౌళిభక్తవరదున్ శీతాద్రిజాతాధవున్
ఖ్యాతామర్త్యధునీశిరస్కు సభవుం గారుణ్య పాథోనిధిన్
జేతోవీధి నిరంతరంబు . . . . . మ్మహాభక్తిచేన్.

* * * *

క. శ్రీ సంగమేశ సాంద్రద
యాసాగర పూర్ణచంద్రు నసదృశభక్తా
వాసమనో మందిరునిన్
నాసత్యాకారు బసవనాముం దలంతున్.

క. పిన తండ్రియు దీక్షాగురుం
డును మద్రక్షాభిలాషుండును నై దయచే
ననిశము ననుం జేపట్టిన
ఘనుం బేరయలింగగురునిం గాంతున్ గొలుతున్.

గీ. రహిం బురాణేతిహాససూత్రములు చెప్పి
నట్టి వ్యాసుని నీలకంఠాఖ్యు శైవ
భాష్య కర్తను హరదత్త పండితేంద్రుం
బ్రస్తుతించెదం గావ్య సంపత్తికొఱకు.

మ. గుహు నంశంబునఁ బుట్టి యన్యమతులం గోల్పుచ్చి శంభుండె పా
పహరుం డవ్యయుఁ డాద్యుఁ డీశుఁడు పరబ్రహ్మంబు యజ్ఞేశ్వరుం
డు హరిస్థుం డని పెక్కు గ్రంథములఁ బ్రౌఢు ల్మెచ్చఁగాఁ బ
[ల్కు స
న్మహు నయ్యప్పయ దీక్షితుం దలఁచెదన్ మత్కావ్యసంసిద్ధికిన్.

క. శివకర భృంగీశాంశో
ద్భవుఁ డై యన్యనుతి మాని భవశైవనుతుల్
కవు లెన్నఁగ విరచించుట
నవనము పాల్కురికి సోమనాథు నెనర్తున్.

వ. అని యిష్టదేవతావందనంబును . . . హాలాస్యమాహాత్మ్యంబు తెలుంగున రచియింపం బూనితి మద్వంశావతారం బెట్టిదనిన.

క. హారితుఁడు శివయోగ కళా
భరితుఁడు విశ్వేశపాదపద్మసమర్చా
చరితుఁడు పాటిత దుస్తర
దురితుఁడు గలఁ డొక్క మాని ధూర్జటి కాశిన్.

క. అలవిశ్వేశ్వరు కరుణన్
గలుగుట విశ్వేశుఁ డనెడు ఘననామమునన్
బిలుచుచుఁ బెనుచుచుఁ దా నా
స్థలమునఁ గొన్నాళ్లు నిలిచి తనచిత్తమునన్.

సీ. శ్రీశైలనాథు దర్శించువాంఛ జనింపఁ
గొడుకుతోఁ గాశి వెల్వడి యెడ నెడ
శ్రీదక్షవాటికా శ్రీపట్టి సామరే
శ్వరముఖ్య శంకరస్థలులుగనుచు
శిఖరదర్శనమునఁ జింతితార్థప్రద
శీలమౌ సిరిగిరిఁ జేరి మల్లి
కార్జున దేవసమర్చ గావింపుచు
నచటఁ గొన్నిదినంబు లక్కుమార

గీ. యుక్తముగనుండె నంతట నొక్కనాఁడు
తన్నగంబునఁ గలగుహాల్ దరులు నదులు

కుండములు గోపురంబులుఁ గుడులుఁ జిత్ర
వనపురంబులు గాంచుచు వచ్చివచ్చి.

* * * *

క. గురుపట్ట బద్ధునొనరిచి
హరపాద ధ్యాన నిష్ఠ హరితుఁడుదా శ్రీ
గిరినుండి రంత విశ్వే
శ్వరుఁడు తదాజ్ఞ మెయి శిష్యవర్గము గొలువన్.

క. శ్రీశిఖరి వెడలి పాపవి
నాశక కృష్ణాతటాంగణప్రథితము నా
గేశస్థానము దక్షిణ
కాశి యనం బేరుగన్న కడలిపురంబున్.

ఉ. ధాత్రులుఁ దానుఁ జొచ్చి యొక భూసురునింటవసించి దుర్జనా
మిత్రుఁడతండు తత్పురి సమీపమునంగల దేశ్యులం దయా
పాత్రులఁ జేసి శైవమత పద్ధతిఁ దీక్ష లొసంగి యంతస
ద్గోత్రభవన్వరించి కొడుకుంగనియెన్ గమలాప్తసన్నిభున్.

క. ఈకరణింగని నిజగురుఁ
డేకోరాముఁడగుకతన నిడెనన్నామం
బాకాంతమీఱఁ బదపడి
యాకొమరుఁడు పల్లినాథుఁ డను సుతుఁగనియెన్.

సీ. అప్పల్లినాథాఖ్యుఁ డాఖేటరతుఁడైన
యాదేశనృపతి సైన్యములు గ్రీష్మ
కాలాతపాతిరేకంబున క్షుత్పిపా
సార్తులైజీవమాత్రావశిష్టు
లైనవారలఁ గాంచి యాత్మతపః ప్రభా
వమున మాసరమూరి వచ్చుకుల్య
గల్పించి తెప్పిరఁగాఁ జేసి యలరాజు
ప్రార్థన మల్లమపల్లియ నెడు.

న్రగహారంబుఁ బడసి తానందుఁ ద్యాగ
భోగముల నొందియుండి యంభోజవదన
భాగ్యశాలిని సుగుణసంపత్ప్రపూర్ణ
నొకకన్యక నుద్వాహమయ్యె నెలమి.

వ. అట్లు వివాహంబై సాధ్వీమణియగు నక్కులాంబయం దష్టమూర్తి సమానంబగు కుమారాష్టకంబుఁ బడసెఁ దత్కుమారాష్టక వంశంబు వెల్లుచు విస్తరిల్లి మల్లమపల్ల్యగ్రహారంబునం బూర్వంబు వసియించుటంజేసి గ్రామనామంబు మల్లమపల్లి వారనఁ బ్రసిద్ధిగాంచె నందగ్రజుండు వీరారాధ్య వంశంబున.

క. గౌరారాధ్యుఁడు మహిమో
దారుం డుదయించె నతని తనయుండయ్యెన్
శ్రీరామదేశికుఁడు జగ
దారాధ్యుం డతని సూనుఁడై భాసిల్లెన్.

క. నయవిజ్ఞగదారాధ్యత
నయుఁడై పెంపొందె వీరన యతఁడు మృత్యుం
జయగురుని వీరబసవ
న్నయను సుతుల భోగలింగనాముం గనియెన్.

క. ఆముగ్గురిలో నగ్రజుఁ
డౌ మృత్యుంజయుఁడు సంతతావిత శిష్యుం
డామోదితబంధుఁడు భ
గ్గామల తత్త్వజ్ఞుఁడగుచు నచలం బ్రబలెన్.

గీ. అనుగుణరాశి కనుజన్ముఁడైనయట్టి
వీరబసవాహ్వయుండంతరారివిజయు
డాగమజ్ఞుండు రాజయోగావధాని
యగుచువన్నియగాంచె ననంతయందు.

సీ. ఆయన యనుజన్ముఁడగు భోగలింగాఖ్యుఁ.

* * * *

గీ. అతనియన్న మృత్యుంజయుం డతులకీర్తి
నమరు వీరాఖ్యుఁ బార్వతీశాఖ్యలింగ
నామకోమా మహేశ్వరనామబసవ
నామసుత పంచకముఁ గాంచి భూమిలోన.

సీ. వారిలోఁ బెద్దయై వరలు వీరారాధ్యుఁ
డసముల శరభన్న నయ్యగురుస
మాఖ్యునాగాఖ్యు బుచ్చన్నను శ్రీవీర
నాముఁ బేరయలింగనామధేయు

శ్రీ శైలపతిఁగనిసిరులొందె నయ్యాత్మ
జలతోన నైదవ సూనుఁ డైన
వీరదేశికుఁడు సాధ్వీరత్నమగునట్టి
నందమ్మ యను పత్నియందు వేడ్క.

దుష్టజనభూధరపవిని దురితతిమిర
రవిని శివభక్తి జితపునర్భవినిఁ జిత్త
భవన నందతగ తహాతసవిని బుచ్చి
కవిని ననుఁగని సౌఖ్యంబుగనియె భువిని.

End :

మణివిభూషణము.

సానుమతర్కనకనిర్మిత చారునికేతనా
ఘృనిభాన్య వృషఖేంద్రసమంచిత కేతనా
దాని రాక్షసదురంతమదప్ర ?
దానవాహితముఖాఖిలదైవతశాసకా.

Colophon :

ఇది శ్రీమదత్తలూరి పాపయారాధ్య ప్రసాదలబ్ధ కవితావాగ్వి భవవీరారాధ్య తనూభవ శ్రీపేరయ లింగగురుదత్త శివలింగధర బుచ్చికవి ప్రణీతంబైన హాలాస్య మాహాత్మ్యంబునందుసర్వంబు షష్ఠాశ్వాసము.

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

మధురాఖండ మనునామాంతరముగలహాలాస్యమాహాత్మ్య మను సంస్కృతగ్రంథమున కిది తెలుఁగుసేఁత. ఆఱాశ్వాసములు. ఇందు దక్షిణమధురానగరమున నెలకొన్న హాలాస్యనాథుని యఱువదినాలుగు లీలలు వర్ణింపఁబడినవి. గ్రంథకర్త మల్లమపల్లి బుచ్చికవి. ఆరాధ్య బ్రాహ్మణుఁడు. వీరారాధ్యుని కుమారుఁడు. పేరయలింగమునొద్ద శైవ దీక్ష గొన్నవాఁడు. అత్తలూరి పాపయ శిష్యుఁడు. చెన్న బసవపురాణము రచించిన యత్తలూరి పాపకవి యీతఁడే కాఁబోలును.

R. No. 386.

Palm-leaf. Size, $16\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Foll. 233. Lines, 6 on a page. Mode of writing, good and correct. In good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

విష్ణుపురాణము.

VIṢṆUPURĀṆAMU.

A Telugu rendering in the Prabandha form of the Sanskrit Viṣṇu Pūrāṇa by Kalidiṇḍi Bhāvanārāyaṇa, son of Vēṅkaṭādri and Sūramāmba of Sālaṅkāyana Gōtra and Āpastambasūtra. The author was the disciple of Kandāḷa Śrīraṅgācārya. He had written previously Puruṣōttamakhaṇḍa and it is to God Puruṣōttama worshipped at Pūri that the work under notice was dedicated. Rāmakṛṣṇabhaṭṭu, a Gōsāyin of Pūri is praised herein by the author.

Contains the first four Āśvāsas.

Beginning :

శా. శ్రీనీలాచలశృంగభాగమున సంశ్లిష్యత్సుభద్రాలతా
వా మెలర్ప నాశ్రితమనోవాంఛావిధానావధా
నానూనంబగుపూరుషోత్తమసుపర్వానీకహస్వామి మా
కానందప్రదకామితార్థఫలవర్గావాప్తిఁగావించుతన్.

* * * *

తే. గీ. గాంగవాధూల గోత్రసాగరశశాంక
భావనాచార్య తనయుఁడై ప్రబలునపర
హరిని కందాళ శ్రీరంగగురుని మద్గు
రుని భజింతు నభీష్టార్థరూఢికొఱకు.

* * * *

సీ. సమధికస్ఫూర్తిఁ గృష్ణాగౌతమీమధ్య
దేశంబునకు భవ్యతిలకమగుచుఁ
బొగడొందు కలిదిండి పురమునకధిపతి
సుగుణుఁడాపస్తంబసూత్రుఁడతఁడు
డసమసాలంకాయన సగోత్రుఁ డుడవిరా
చయమంత్రి వెలయు నయ్యలఘుమతికి
తనయుండు మంత్రిరాజనఘుఁడాతఁడుగాంచె
విమలచారిత్రుని వేంకటాద్రి
నమ్మహాత్మునకును సూరమాంబికకును
నందనుఁడఁబూరుషోత్తమనాథపాద
వందనానంద మహిత జీవాతుజీవ
నాథ్యుఁడను భావనారాయణాభిధుఁడను.

గీ. ఘనత శ్రీపురుషోత్తమ ఖండమాంధ్ర
నవ్యపదబంధములఁ బ్రబంధంబు చేసి
యొన్నఁగలదైవమైయున్న వెన్నముద్ద
ముద్దుకృష్ణునకంకితంబుగ నొనర్చి.

వ. మఱియు నొకపురాణంబు తెనుంగు చేసి శ్రీజగన్నాథునకు సమర్పింపవలయునని తలంచి.

* * * *

మ. దినముల్ శ్రీపురుషోత్తమాధిపతికిన్ దేదీప్యమానప్రసూ
ననవోద్యద్వనమాలికాఫలవిమానంబుల్ సమగ్రంబులై
తనరన్ దోఁటలు క్షేత్రరాజమునఁ జెంతన్నిల్పియప్పద్మలో
చనుఁడే తానగు రామకృష్ణ భటుగోసాయిన్ బ్రశంసించెదన్.

క. కృతి శ్రీ విష్ణుపురాణము
కృతికి నధీశ్వరుఁడు నీలగిరిపతి కవితా
మతిదాత్రి శ్రీసుభద్రా
సతి యహహా! మదీయభాగ్యము సఫలము గాదే!

End:

వనమయూరము. భాసురమణీవిసరబద్ధమహితోద్య
చ్ఛ్రీసహిత సౌధఘనశృంగనిహితార్య
ద్ధ్వసిరుచిదీపితనభః కకుబిలాంతా
హాసరుచిరానన సుధాంశురుచికాంతా.

Colophon:

ఇది శ్రీసుభద్రాకరుణాకటాక్షవీక్షాలబ్ధకవిత్వతత్త్వపవిత్ర వేంకటామాత్యపుత్ర కందాళ శ్రీరంగాచార్యకృపాపాత్ర సజ్జనమిత్ర శ్రీహరిగురుచరణారవిందవందనపరాయణ కలిదిండి భావనారాయణ ప్రణీతంబయిన శ్రీ విష్ణుపురాణంబునందు మనువంశావతారంబున . . . . . పృథివీగీతలు ననుకథలంగల చతుర్థాంశంబునందుఁ జతురాశ్వాసము.
గ్రంథాంతమందిట్లున్నది :—

"ప్లవనామసంవత్సర నిజఫాల్గున శు 3 సోమవారం రోజు సరిగా . . . . కందాళం అప్పడు వ్రాసి విన్నకోట జగ్గన్నకు అత్యంత స్నేహపూర్వకంగా యిచ్చెను."

అసమగ్రము (నాలుగంశములు-నాల్గాశ్వాసములు) వ్రాఁతతిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

సంస్కృత విష్ణుపురాణమున కిది తెలిఁగిఁపు. కలిదిండి భావనారాయణకవి దీనికిఁ గర్త. వేంకటాద్రికిని సూరమాంబకును కుమారుఁడు. ఆపస్తంబ సూత్రుడు. సాలంకాయన సగోత్రుఁడు. కందాళ శ్రీరంగాచార్యుల శిష్యుఁడు. తెనాలి యన్నయ తన సుదక్షిణాపరిణయమునఁ గూడని శ్రీరంగాచార్యుల నుతించినాఁడు. ఇంతకుఁ బూర్వ మీకవి పురుషోత్తమఖండమును దెలిఁగించినాడు. ఈ గ్రంథమును గూడ నా పురుషోత్తమ క్షేత్రమున నెలకొన్న జగన్నాథస్వామి కే సమర్పించినాఁడు. ఇందు జగన్నాథ క్షేత్రము నున్న రామకృష్ణభటు గోసాయియను భక్తుని ప్రశంసకలదు.

R. No. 387.

Palm-leaf. 13 × 1⅜ inches. Foll. 127. Lines, 5 on a page. Mode of writing, fair and correct. Much injured. Some leaves in the beginning and some in the end are broken.

Purchased in the year 1917–18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

శంకరవిజయము.

ŚAṄKARAVIJAYAMU

This Prabandha was rendered into Telugu from the Sanskrit work of this name written by Ānandagiri. The author is Rāpāka Lakṣmīpati, son of Liṅganārya of Parāśaragōtra.

Complete.

Beginning:

క. అదిగావున సుదతీమణి
మదనాహతఘూర్ణమానమానస యగుచుఁ
హృదయేశు నూర్ధ్వతావను
ముదమునఁ దగఁజేరఁ బోయిముందఱనిలిచెఁ

గీ. దానిభావంబుగని యూర్ధ్వతాపనుండు
దా పతివ్రతయయ్యు నేతద్విధంబు
పూనె నిది దృఢనిశ్చయజ్ఞానమాన
యని మనంబున రోసి యిట్లనియె నపుడు.

గీ. నియమవిఘ్నంబు సమకూడె నీకతనను
నీరజానన ఘనశాపనియతిఁ బూని

మనుజయోనిఁ జనింపు మీవని శపించి
యూర్ధ్వతాపసుఁ డరుగ నయ్యెవిధ యపుడు.

Colophon:

శ్రీమద్రామచంద్రసాంద్రకరుణాకటాక్షవీక్షణప్రసాదప్రాప్త కవితా విలాస భాసురపరాశరగోత్ర పాత్రలింగనార్య పుత్త్ర లక్ష్మణార్యప్రణీతం బైన శ్రీ మచ్ఛంకరాచార్య (చరిత్రం) బనుమహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

End:

సీ. శంకరాచార్యులు సకలశిష్యులు గొల్వఁ
బవమాన దిశను వైభవసమేత
పదముమల్లాభిఖ్య పట్టణంబును జేరఁ
జని యేకవింశతిదినము లచట
వసియించి తద్విప్రవరులఁ గన్గొని భవ
దాచారవిధి యేమియనిన విప్రు
లందఱు నమ్రులై యాచార్య మద్వంశ
జాతమహానేత . . . . త్త
గీ. వినుము మల్లారి పరమేశ్వరునిచరిత్ర
దేవతారాధ్యుఁ డతడు మూర్తిభవించి
భువన జననావనక్షయంబుల . . . చు
వెలయునప్పు . . . . త్తమెపుడు.

అతిశిథిలము. సమగ్రమయినను, ఆదిని బదియు, నంతమున నిర్వదియుఁ బత్రములు తునాతునకలయి పోయినవి. గ్రంథపాతములు మిక్కిలి. వ్రాఁతలిన్ననిది. తప్పులు లేవు.

ఆనందగిరికృత శంకరవిజయమునుబట్టి రాపాక లక్ష్మీపతికవి తెలుఁగున నీనాల్గాశ్వాసముల ప్రబంధమును రచియించినాఁడు. ఈతఁడు లింగనార్యుని పుత్త్రుఁడు. పరాశరగోత్రుఁడు. అతిశిథిలమయియున్న యీ ప్రతినుండి యింతకన్న నెక్కువ యెఱుఁగరాదయ్యె.

R. No. 388.

Palm-leaf. Size, $17\frac{1}{2} \times 1\frac{3}{4}$ inches. Foll. 311. Lines, 7 on a page. Mode of writing, fair and fairly correct. In a fairly good condition.

Presented in the year 1917-18 by M.R.Ry. Vaḍlamannāṭi Vēṅkaṭaramayya Gāru of Masulipatam, Kistna district.

భాగవతము.

BHĀGAVATAMU.

By Pōtana. Same work as the one described under No. 36 of the Descriptive Catalogue of Telugu MSS., Vol. I.

Contains the Skandhas VIII and X complete and VII in complete.

(వి-పి.)—

దశమాష్టమస్కంధములు సమగ్రముగను సప్తమస్కంధ మసమగ్రముగను గలవు. వ్రాఁత యొకతీరుగా నున్నది. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు. ఇది డి. క్యా. నె 36 రున వర్ణింపఁబడిన గ్రంథమే.

R. No. 389.

Palm-leaf. 16¾ × 1⅜ inches. Foll. 148. Lines, 8 on a page. Mode of writing, good but not quite correct. In a bad condition. All leaves are worm-eaten; many leaves in the beginning and in the end are broken and torn.

Purchased in the year 1917–18 from M.R.Ry. Mallampalli Subrahmaṇyam Gāru, Ellore, Kistna district.

చెన్నబసవపురాణము.

CENNABASAVAPURĀṆAMU.

By Attalūri Pāpakavi. The work is not described here as the MS. is in a much injured condition.

(వి-వి.)—

అతిశిథిలము. వ్రాఁతమంచిది. గ్రంథపాతములు పెక్కులు.

ఇది యత్తలూరి పాపకవి రచియించిన చెన్న బసవపురాణము. ఆద్యంతభాగము లతిశిథిలములగుటచే యీ గ్రంథమును గూర్చి యిక్కడ వివరింపరాదయ్యె.

R. No. 390.

Palm-leaf. 17 × 1¼ inches. Foll. 264. Lines, 5 or 6 on a page. Mode of writing, fair but not quite correct. In good condition.

Presented in the year 1917–18 by M.R.Ry. Vaḍlamannāṭi Veṅkaṭarāmayya Gāru, Masulipatam, Kistna district.

భారతము.

BHĀRATAMU.

This is the same work as the one described under No. 163 of the Descriptive Catalogue of the Telugu MSS., Vol. I. By Tikkanasōmayāji.

Contains the Karṇa, Śalya, Sauptika, and Strī Parvas.

(బి-బి.)—

కర్ణ, శల్య, సౌప్తిక, స్త్రీపర్వములు కలవు. వ్రాఁత యందమయి నదికాదు. తప్పు లంతగా లేవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇది డి. క్యా. నెం. 163 రున వర్ణింపఁబడిన గ్రంథమే.

R. No. 391.

Palm-leaf. 15¼ × 1¾ inches. Foll. 261. Lines, 7 or 8 on a page. Mode of writing, good and fairly correct. In good condition.

Presented in the year 1917--18 by M.R.Ry. Vaḍlamannāṭi Vēṅkaṭarāmayya Gāru of Masulipatam, Kistna district.

భారతము.

BHĀRATAMU.

This is the same work as the one described under No. 163 of the Descriptive Catalogue of the Telugu MSS., Vol. I. By Nannayabhaṭṭāraka.

The name of the scribe and the date of transcription are given below as found at the end of the MS.

Contains the Ādi and Sabhā Parvas.

(బి-బి.)—

ఆదిసభాపర్వములు కలవు. వ్రాఁత బాగుగనున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది డి. క్యా. నెం. 163 రున వర్ణింపఁబడిన గ్రంథమే.

కడపట.—“ పింగళనామ సం॥ మాఖ శు ౫ ఆ॥ వడ్లమన్నాటి వెంకట్రయ్యగారు, ఆదిపర్వ సభాపర్వాలు విస్సా వెంకట్రయ్యచాత వ్రాయించిరి” అనియున్నది.

R. No. 392.

Palm-leaf. 16¾ × 1½ inches. Foll. 226. Lines, 6 on a page. Mode of writing, not quite good and incorrect. In good condition.

Purchased in the year 1917–18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

వైద్యవిషయము.

VAIDYAVIṢAYAMU.

A treatise in medicine containing Sanskrit stanzas with Telugu meaning and other Telugu passages.

Beginning:

వైద్యశాస్త్రాల పేళ్లు.—

రసార్ణవం వాహటంచ పారిజాతం చ కౌముదీ
నాగార్జునం చ కాపాలీ దామోదరమతం తథా
రససారం సిద్ధసారం సూతరాజంచ టంకణమ్
కళ్యాణభేషజం కల్పం సూత్రస్థానంచ సంగ్రహమ్
కపాలి బిందునాదంచ గుణచింతామణిం తథా(?)
శారీరం వీరభద్రంచ వైద్యదీపకమేవచ
సోమనాథంమహాశాస్త్రం నందినాథం తథైవచ
భీమనాథం వైద్యనాథం ధన్వంత్రి చ మదాశ్వికా (?)

చాతుర్థిక జ్వరానకు తర్పణం చేసేమంత్రం.—

యోఽసౌ సరస్వతీతీరే అపుత్రో బ్రాహ్మణో హతః
చాతుర్థిక వినాశాయ ఇదమస్తుతిలోదకమ్.

శొంఠిశుద్ధి.—

శుంఠీని స్త్వక్కృతంచాథ శిలాక్షారం విలేపయేత్
నిశి పేదాత పాయాంచ సమ్యక్ఛుద్ధిర్భవేద్ధ్రువమ్.

శొంఠిమీద పొరగీసి రాసున్నంపూసి యెండబెట్టను శుద్ధియగును.

End:

చెవులో కురుపుకు.—

చెవులో కుర్పు అయినా పూరికెచేశినా (?) చెవులో నీళ్లుబడ్డ నొప్పి అయినా అందుకు మందు. ములుగోరంట ఆకు తెచ్చి నల్చి ముమ్మాటు చెవులో పోస్తే మట్టుపడును.

(వి-వి.)—

గ్రంథ మెంతకలదో తెలియదు. వ్రాఁత యంత మంచిదికాదు. ము లేదు.

ఇం దనేక వైద్యగ్రంథములనుండి వివిధ విధౌషధములు, వానిఁ జేయు రీతులు, ఓషధులు, వానిగుణములు, రోగలక్షణములు, తత్తద్రోగనివారకౌషధములు మున్నగునవి చెప్పబడినవి. సంస్కృతశ్లోకములు. వానికిఁ దెలుఁగు టీక, కొన్ని విడిమాటలును గలవు. కూర్పరి యెవ్వరో ?

R. No. 393.

Palm-leaf. 17¾ × 1¼ inches. Foll. 175. Lines, 6 on a page. Mode of writing, good but not quite correct. Injured.

Purchased in the year 1917–18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(*a*) వీరభద్రవిజయము.

VĪRABHADRAVIJAYAMU.

Foll. 1*a*—90*a*. Fol. 90*b* is left blank.

This is the same work as the one described under R. No. 282 (*a*) *ante*. By Bammera Pōtana.

The name of the scribe and the date of transcription are given below as found at the end of the MS.

Complete.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యమట్టె లేదు. గ్రంథపాతములు లేవు.

ఈ గ్రంథమును గూర్చి త్రై. క్యా. ఆర్. నెం 282 (*a*) రు చూచునది. ఈ ప్రతియందు, "భాగవత ప్రబంధమతిభాసురతఁ రచియించి దక్ష—" ఇత్యాది పద్యము లేదు.

గ్రంథాంతమునఁ బ్రతిలేఖకుఁ డిట్లు వ్రాసికొన్నాఁడు. "విశ్వావసు సంవత్సర మార్గశిర శు ౧ ఆదివారం రోజు జాముప్రొద్దుసరికి విస్సలు శివన్నగారి వీరభద్రవిజయం ప్రతిలోవున్న క్రమంగాను, బంకా వియ్యన్న శ్రీరామార్పణంగా వ్రాసెను.

(b) భల్లాణచరిత్రము.

BHALLĀṆACARITRAMU.

Foll. 91a—153b.

A Prabandha describing how Bhallāṇa, a royal saint of the Sindhukaṭaka country, maintained his vow of liberality even by a gift of his wife to one who afterwards turned out to be no other than God Śiva in disguise. The author is Mallavarapu Vālēśvara, son of Virūpākṣa of Gautamagōtra, and disciple of Ivvaṭūri Rāmanārādhya. The author resided at Mallavaram in the Vinnakōṭa country.

Complete in five Āśvāsas.

Beginning:

మ. శ్రీమదుమామహేశ్వరుల సిద్ధచరిత్రులనీలపాండురో
ద్దామతనుప్రకాశులను ధన్యులసత్కరుణార్ద్రచిత్తులన్
సోమకళావతంసుల విశుద్ధకులీనులసార్వకాలిక
క్షేమములనాదిదంపతులఁ గీర్తనచేసెద నిష్టసిద్ధికిన్.

* * * *

సీ. అనఁ బాడఁ జదువఁ జెప్పను నేర్చు సర్వజ్ఞ
భోజుండు మాతాత పోతురాజు
బహుపురాణజ్ఞుండు బాంధవాశ్రితకల్ప
భూజంబు మాతండ్రిపోలుమంత్రి
పరమశాంతుఁడు కృపాపాథోధి మాపిన
తండ్రి విరూపాక్షదండనాథుఁ
డఖిలవిద్యానిధి యర్థార్థితతిఁ బ్రోచు
దాత మత్సుతుఁడు సదాశివుండు
ప వితరణంపవరకవితావిశేష
వరదుఁడను బాకనాటింటివాఁడ శుద్ధ
శైవుఁడను గౌతమసగోత్రసంభవుండ
నెంచఁదగుమల్లవరపువాలేశ్వరుఁడను.

End:

క. ఈకథ యెవ్వరుచదివినఁ
వైకొన్నను విన్నఁ గోరికను వ్రాసినవా

రేకాలముశంభునికృప
నాకల్పముగందురీప్సితార్థములుమహిన్.

తోటకము.—అంబరకేశదిగంబరరూపా
శంబరవైరివిశంకటకోపా
త్ర్యంబకశంకరహైమవతీశా
యంబుధితూణసదాద్రినివేశా !

Colophon:

ఇది శ్రీమదివ్వటూరి రామనారాధ్యగురుచరణసరసీరుహషట్పదాయమాన సరసకవితాచాతుర్య విద్యాసంధాన పరమమాహేశ్వరపతిమల్లవరపురాధ్యక్ష గౌతమసగోత్రపవిత్ర పోలయామాత్యపుత్త్రసంతతానంద విధేయ వాలేశ్వరనామధేయ ప్రణీతంబైన భల్లాణచరిత్రం బనుమహాప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము.

గ్రంథాంతమున విలేఖకుఁ డిట్లు వ్రాసికొన్నాఁడు.—"పరాభవనామసంవత్సర జ్యేష్ఠబహుళసప్తమీజయవారం పగలు జాముప్రొద్దుసరికి . . పురుజాంకోనేటి కాశీపతికుమారుడు వీరయ్య సాంబశివార్పితంగాను వ్రాసుకొనెను."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు కలవు.

సింధుకటకాధీశ్వరుఁడగు భల్లాణుఁ డనురాజు కథ యిందు వర్ణితము. వీరశైవారాధకుఁడగు నారాజు జంగము లడిగినదెల్ల నిచ్చువాఁడై యొకనాఁడు శివుఁడే జంగమవేషమునవచ్చి పతివ్రతయగు స్త్రీనిఁగోరఁగాఁ దనభార్యనే యొసఁగెనట! ఆ శైవవ్రతదీక్షకు మెచ్చి శివుఁడు నిజరూపమునఁ బ్రత్యక్షమై యాదంపతులకు మోక్షమొసఁగెను :—ఈ కథను మల్లవరపు వాలేశ్వరుఁడను కవి యైదాశ్వాసముల ప్రబంధముగాఁ గూర్చినాఁడు. ఈతఁడు చిన్నకోటసీమలోని మల్లవరమునందున్నవాఁడు. గౌతమగోత్రుఁడు. విరూపాక్షుని కుమారుఁడు. ఇవ్వటూరి రామనారాధ్యుని శిష్యుఁడు.

(c) వీరశైవదీక్షాబోధ.

VĪRAŚAIVADĪKṢĀBŌDHA.

Foll. 154a--167b.

This deals with the rules prescribed for the followers of Vīraśaiva religion. It is apparently the translation of a Sanskrit work.

Complete.

Foll. 168a—175b. Contains a fragmentary portion of the Nītiśataka. of Bhartṛhari's Subhāsita, translated by Ēnugu Lakṣmaṇakavi.

Beginning:

యథామృగపతిందృష్ట్వా తథాభీతోవనేమృగః,
అదీక్షితార్చ్చయోర్లింగం తథాభీతోమహేశ్వరః.

సింహమును జూచి యేనుగ భీతిచెందినట్లుగాబలెనే, లింగమూర్తి అదీక్షితుఁడై తన్నుపూజించవచ్చిన వానినిజూచి భీతుఁడై వానికి వెరచును.

End:

. . ప్రణవం, ద్వయం, దేహత్రయం హృదిస్తోత్రం, త్వక్, నేత్రం, జిహ్వ, ఘ్రాణం, ఈ ఆరు అంగాలు, ఈ ఆరు అంగాలలో ఒకొ్కకటి . . గురులింగప్రసాదమే కోరుతూవున్నాము.

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. శైథిల్యము కలదు. గ్రంథపాతములు గలవు.

వీరశైవదీక్షాబోధ మను శైవాచారవిధులను దెలుపు సంస్కృతగ్రంథమునకుఁదెలుఁగు తాత్పర్యము.

గ్రంథాంతమునఁ బదియాకులలో ఏనుఁగు లక్ష్మణకవి రచించిన భర్తృహరిసుభాషిత పద్యములు కొన్ని గలవు.

R. No. 394.

Palm-leaf. 15¼ × 1¼ inches. Foll. 11. Lines, 5 on a page. Mode of writing, good and correct. The last leafs broken.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Garu of Vizagapatam.

మగటపల్లి కామయశతకము.

MAGAṬAPALLI KĀMAYAŚATAKAMU

A centum of stanzas in the Kanda metre eulogizing one Magaṭapalli Kāmayya (a Kōmaṭi) son of Veṅkanna. The author of the work is not known.

Contains 12 stanzas.

Beginning :

క. శ్రీమద్గిరీంద్రకన్యా
కోమలకుచలిప్తగంధ గురువక్షుండా
సోముఁడు నీకిచ్చు సదా
కామితములు మగటపల్లి కామయచంద్రా!

క. సిరియురమునఁ భూనీలలు
పరిసరములఁ గొలువ జిలువపాన్పున జలధి
న్నైజయురమాధీశుఁడు నిన్
కరుణించును మగటపల్లి కామయచంద్రా!

End:

క. శ్రీరామలింగమూర్తికృ
పారసమునఁ బాలుపొంగభంగిని బువ్వుల్
చేరెత్తినట్లువర్ధిలు
గారవమున మగటపల్లి కామయచంద్రా!

క. చెరువు గుడి తోఁట బావియు
ధరఁబుట్టినశించు స్థిరత దాల్చును దిరమై
పరగుఁగదా పద్యము హిను
కరునివలెన్ మగటపల్లి కామయచంద్రా!

(తె-వి.)—

౧౦౨ పద్యములున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. కడపట నొకపత్రమున కొంత తునిగిపోయినది. అక్కడ గ్రంథపాత మున్నది.

మగటపల్లి వెంకన్నపుత్త్రుఁడగు కామయ్య (కోమటి ?) పై నీతిప్రధానముగా నిట్లు శతకమును రచియించిన వారెవ్వరో తెలియరాదు.

R. No. 395.

Palm-leaf. 16¼ × 1¼ inches. Foll. 22. Lines, 6 on a page. Mode of writing, good and correct. In good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

హయలక్షణవిలాసము.

HAYALAKṢAṆAVILĀSAMU.

Same work as the one described under R. No. 105 (*a*) *ante*; but there is considerable addition in matter and also much difference, and the whole is differently arranged under Adhikāras and not as Āśvāsas. The author is Manumanci Bhaṭṭāraka.

Contains the Adhikāras 1 to 3 complete, but without the introduction. The date of transcription and the name of the scribe are given below as found in the MS.

Beginning:

క. శ్రీజన్మసరసరాజ
రాజీవసమాననయవిరాజీవునకున్
రాజకులదుగ్ధవారిధి
రాజునకుఁ గుమారకంపరాజునకెలమిన్.

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాచెప్పంబూనిన హయలక్షణ విలాసం బనుకృతిప్రకారం బెట్టిదనిన, నశ్వప్రశంసయు నావర్తలక్షణం బును, దశక్షేత్రవిభాగంబును, వయోజ్ఞానంబును, వర్ణలక్షణంబును, అశ్వ లక్షణంబును, గండలక్షణంబును, పుండ్రలక్షణంబును, నిధానలక్షణంబును, చికిత్సయును, లవణవిధియును, నుదకవిధియును, ఘాసఘాసప్రకారం బులు క్రమంబునం జెప్పెదు ముందల నశ్వప్రశంస యెట్టిదనిన.

ఉ. అంబుధివేష్టితావనియు నాజిజయంబు మహాయశఃప్రతా
పంబులు నిత్యలక్ష్మియు నపారసుఖంబు నమందదానధ
ర్మంబులు వైభవోదయసమగ్రముదంబులుగల్గి యొప్పు
వాహంబులు చాలఁగల్గు వసుధాధిపుఁడెప్పుడు నింద్రతుల్యుఁడై.

End:

మ. చెలువంబై హలశంఖచక్రకలశ శ్రీవృక్షఖండేంమఖ
ధ్వలతాష్టాపదవేదికాంకుశపతాకావజ్రకూర్మగదా

కలితాతర్పణ తారనీల శుభదాకారంబు లై యొప్పవా
జిలలాటస్థలినున్నఁ బొల్లుపతికిఁ జేకూరునిష్టార్థముల్.

* * * *

స్రగ్ధర. స్వర్ధేన్వౌదార్యధైర్యాచలకవిరచనాస్ఫారకీర్తికృపాణీ
నిర్ధూతారిప్రతాపా నిఖిలజననుతా నిత్యభాషావిశేషా
స్వర్ధాహీపుత్రచండప్రకట రిపుమహీపాల వాః సైన్యరాజీ
(?) మూర్ధాసుత్తాంగిభారా ముదితకవివరా మూర్తిలక్ష్మీకుమారా !

Colophon:

ఇది సకలసుకవిజనవినుత సంస్తూయమాన కవితాచాతురీధురీణ నిఖిలభాషాప్రవీణ భైరవాచార్యపుత్ర మసుమంచిభట్ట ప్రణీతంబైన తురంగ (హయలక్షణ) విలాసంబను కృతియందు . . . నన్నది తృతీయాధికారము.

గ్రంథాంతమున.—

"శుక్లనామసంవత్సరం పుష్య శు గురువారం రోజు అశ్వశాస్త్రం వ్రాశేవు వెంకాజీ . . వ్రాయనయినది" అని యున్నది.

(వి-వి.)—

మూఁడధికారములున్నవి. వ్రాఁత యందమైనది. తప్పులు లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది డిస్క్రి. క్యా. ఆర్ నె 105 (a) రున వర్ణింపబడిన గ్రంథమే. అది యాశ్వాసములుగ విభజింపఁబడినది. ఇది యధికారములుగ విభజింపఁబడినది. విషయము, పద్యములు నందున్నక్రమమున నిందు లేవు. అందుఁ గొన్ని విషయములు పద్యము లధికముగ నున్నవి. ఇందు మఱి కొన్ని యధికముగ నున్నవి. ఏకకర్తృకములయ్యు నిట్లు భిన్నరూపముల నుండుటకుఁ గారణము తెలియరాకున్నయది.

R. No. 396.

Palm-leaf. 12¼ × 1⅜ inches. Foll. 37. Lines, 6 on a page. Mode of writing, good and correct. In good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Garu of Vizagapatam.

(a) శ్రీకాళహస్తీశ్వరశతకము.

ŚRĪKĀLAHASTĪŚVARAŚATAKAMU.

Foll. 1a—19b.

A centum of stanzas in praise of God Śrīkālahastīśvara worshipped in the shrine at Kālahasti. The authorship is traditionally attributed to Dhūrjaṭikavi who also wrote Śrīkāḷahastimāhātmya. Some of the stanzas contained in this MS. are not found in the printed editions of this work.

Contains 128 stanzas.

Beginning:

శా. శ్రీవిద్యుత్కలితాజవంజవమహాజీమూతపాతాంబుధా
రావేశంబునమన్మనోబ్జసముదీర్ణత్వంబుగోల్పోయితిఁ
దేవేనీకరుణాశరత్సమయమింతేచాలుసద్భావనా
సేవన్దామరతంపరైమనియెదన్ శ్రీకాళహస్తీశ్వరా.

End:

మ. శ్రుతులభ్యాసముసేయనీ స్మృతులుసంశోధింపనీ శాస్త్రసం
గతిగండూషముసేయనీ నిఖిలమంత్రజ్ఞానిగానీ నితాం
తతపోనిష్ఠఁజరింపనీ కలుగదద్వైతప్రమోదంబు వ
ర్జితసంసారియు కానివానికిఁ దుదిన్ శ్రీకాళహస్తీశ్వరా.

గ్రంధాంతమం దిట్లున్నది.—

"వెణుతురుపల్లి పార్వతీశం పుప్పల అప్పయ్యకు యీశతకం వ్రాశి యిచ్చెను. కీలకనామ సం॥ మాఘ శు బుధవారం."

(వి-వి)—

128 పద్యములున్నవి. వ్రాంత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

కాళహస్తిమాహాత్మ్యకర్తయగు ధూర్జటికవి రచియించినట్లు చెప్పఁబడునీశతకము, శ్రీకాళహస్తీశ్వరస్తుతిరూపమై లోకనీతులతో నిండియున్నది. ఇప్పటికి ముద్రితమగువానికంటె నెక్కుడుగా నిందు మఱికొన్ని పద్యములు గలవు.

(b) రామప్రభుశతకము.

RĀMAPRABHUŚATAKAMU.

Foll. 20a—37b.

This is the same work as the one described under R. N. 179 ante. Complete in 111 stanzas.

(వి-వి.)—

సంపూర్ణము. నూటపదకొండు పద్యములు. వ్రాఁత చిన్నదిది. తప్పులు లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది రై. క్యా. నెం. 179 రున వర్ణింపఁబడిన గ్రంథమే. ఇదియును 'వెణుతురుపల్లి పార్వతీశం' వ్రాసినదే.

R. No. 397.

Palm-leaf. $12\frac{7}{8} \times 1\frac{1}{8}$ inches. Foll. 12. Lines, 5 on a page. Mode of writing, good but incorrect. In good condition.

Purchased in the year 1917–18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam

భద్రాచలధామశతకము.

BHADRĀCALADHĀMAŚATAKAMU.

A centum of stanzas in Kanda metre with 'ల' Prāsa eulogizing God Rāma worshipped in the shrine at Bhadrādri. The author is Prayāga Kāmēśvarakavi.

Contains 102 stanzas.

Beginning :

క. మొలనూలుపైఁడిగంటలు
గలుగల్లనఁ గౌశికునిమఖము గాచుటకై
విలుపూనిచనవెభద్రా
చలధామా ! రామ ! నీలజలదశ్యామా.

క. తొలుత దాటకవక్షః
పలలముధరమీఁదరాల్చి పనుపవె యమరా
ణ్ణిలయముచెంతకు భద్రా
చలధామా ! రామ ! నీలజలదశ్యామా

End ;

క. స్థిరమతిఁబయాగకామే
శ్వరకృతలప్రాసకంద శతకము నరుతె

వ్వరు సదిబి రేనివారికి
సరవిఁ సిరులీర భద్రశైలవిహారా.

క. సీతాసమేతశుభగిరి
నేతా శ్రితపారిజాత నిగమనుతగుణ
వ్రాతా మీకర్పితమా
గాత . . శతక మఖిలకవిసమ్మతమై.

(వి-వి.)—

సమగ్రము వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు.

"భద్రాచలధామా రామ నీలజలదశ్యామా" యను మకుటముతో "ల" ప్రాసముగా నీ శతకమును బ్రయాగ కామేశ్వరకవి రచియించెను. ఇది భద్రాద్రి రామస్తుత్యాత్మకము.

R. No. **398**.

Palm-leaf. 14 × $1\frac{5}{8}$ inches. Foll. 18. Lines, 6 or 7 on a page. Mode of writing, fair but incorrect. Much injured. Leaves are broken.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

మురుమల్లశతకము.

MURUMAḶḶAŚATAKAMU.

Foll. 1—6*b*.

As the leaves of this book are much injured, a description of the work is not given here.

(వి-వి.)—

పత్రములు సగముతునిఁగిపోయినందున నిట నీగ్రంథముఁ గూర్చి యేమియుఁ దెలుపఁగాడమ్యె.

Foll. 7*a*—18*b* contain a number of stanzas selected from various works.

పెకుర చాటు పద్యములు, భల్లిరకగివేల్పుశతకములోని కొన్నిపద్యములున్నవి.

మచ్చునకొక పద్యము 17 వ పత్రమునుండి యుదాహరింపఁబడినది.

సీ. భుజియించి శతపదంబులు ద్రొక్కుచున్నను
నయముతో సింహాసనాన నున్న
హారగంధప్రసూనాదు లలరుచున్నఁ
జెలఁగి తాంబూలంబు. జేయుచున్నఁ
గప్పురబంతి నాఘ్రాణింపుచున్నను
సుముఖుఁడై యద్దంబుఁజూచుచున్నఁ
జతురత నడిదంబు జళిపించుచున్నను
నలవేళఁ బురవీథు లరుగుచున్న
మందహాసంబు మోమున మలయుచున్న
వేశ్యకాంతలు నిరుగడఁ వెలయుచున్న
ముద్దుకొమరుండు తొడలపైమురియుచున్న (?)
రాజు కా వేళఁ జెప్పంగవచ్చు మనవి.

R. No. 399.

Palm-leaf. 16 × 1¼ inches. Foll. 17. Lines, 6 on a page. Mode of writing, fair and fairly correct. Much injured.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(*a*) కవిసంశయవిచ్ఛేదము.

KAVISAMŚAYAVICCHĒDAMU

Foll. 1*b*—12*b*.

A treatise in poetics by Adidamu Sūrakavi who also wrote Āndhra nāmaśēsa, (R. No. 4 (*b*) ante), and Rāmaliṅgēśvaraśataka (R. No. 64 ante).

Incomplete.

(వి-వి.)—

మిక్కిలి శిథిలము. గ్రంథపాతము లెక్కువ. వ్రాఁత యంత మంచిదికాదు. తప్పులు లేవు.

అడిదము సూరకవికృతమగు కవిసంశయవిచ్ఛేద మను లక్షణ గ్రంథము. ఈ ప్రతి మిక్కిలి శిథిలమగుటచే పద్యములుదాహరింపరాలేదు.

(*b*) ఆంధ్రభాషారత్నాకరము.

ĀNDHRABHĀṢĀRATNĀKARAMU.

Foll. 13*a*—16*a*. Fol. 16*b* is left blank.

This lexicography, of which only the third Āśvāsa is given here, is Paiḍipāṭi Lakṣmaṇakavi and is similar in nature but different from the Āndhranāmasaṅgraha of the same author described under R. No. 4(*a*) ante. The father's name given here is Amaranāmātya and not Ēkāmramantri.

Contains the third Āśvasa alone

Beginning:

క. కడిమియనగ వడియనఁదగు
నాడికంబన వేగ ననుటకొన రొనవరినా
బుడమిని జక్కఁగననుటకుఁ
దొడకెనన జెలఁగెనంట తోరమగుఘుగ.

గీ. అడరె నలరె నగెడు నుడుగులన్ని తెనుఁగు
ఖాస . . . చటపబలియున్న (?)
నన్ని యొప్పిదఁబులయ్యె నఁటకుఁ జెల్లు
వెలయు తెల్ల తేజిగలుగురాజ !

గీ. సరవిపొసఁగుచుండెఁ జక్కఁగానుండెను
జెలఁగె వేడ్కనుండె వెలయుచుండె
ననుచు నిట్లు పెక్కులై చాలఁదగువలుక
లన్ని యొప్పుచుండె ననుటకొప్పు.

End:

క. కెన్నాఁగను జెన్నాఁగను
వన్నెఁగఁ గట్టెలఁపు పేరుకొలునాఁబొన్నా
నెన్నఁగ బంగరుపేరగుఁ
జెన్నగ మలయూలితోటి చెలఁగెడుమేటి !

Colophon:

ఇది శ్రీమదుమామహేశ్వరవరప్రసాదలబ్ధకవిత్వవైభవ అమరనామాత్యపుత్త్రపైడిపాటి లక్ష్మణకవిప్రణీతంబైన యాంధ్రభాషారత్నాకరంబునందుఁ దృతీయాశ్వాసము.

(వి.వి.)—

మూఁడవయాశ్వాసము మాత్రమున్నది. వ్రాఁత చిక్కగానున్నది. శైథిల్యము కలదు. గ్రంథపాతము లున్నవి.

ఇది పైడిపాటి లక్ష్మణకవి రచియించిన యాంధ్రభాషారత్నాకర మందలి తృతీయాశ్వాస మని యీగ్రంథగద్యము తెలుపుచున్నది. పైడిపాటి లక్ష్మణకవిరచన మాంధ్రనామసంగ్రహ మను నిఘంటువు సుప్రసిద్ధమైనది. దానికి దీనికి సంబంధమున్నట్టుతోఁపదు. ఆంధ్రనామ సంగ్రహమున లక్ష్మణకవి యేకామ్రమంత్రి కుమారుఁ డని యున్నది. ఇం దు అమరన కుమారుఁ డని యున్నది. రెండు గ్రంథములందును గర్త పేరు పైడిపాటి లక్ష్మణకవియే యని కలదు. ఇందుఁగొన్ని యచ్చతెనుఁగుఁ పదముల కర్థము తెలుపఁబడినది. ఈ గ్రంథము నాంధ్రనామసంగ్రహ మును బోలినదే.

R. No. 400.

Palm-leaf. 14¾ × 1½ inches. Foll. 18. Lines, 4 on a page. Mode of writing, bad and incorrect. In fair condition.

Purchased in the year 1917–18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

హరిశ్చంద్రకథ.

HARIŚCANDRAKATHA.

A poem describing the story of Hariścandra. The author's name is not known.

Incomplete.

Beginning :

క. శ్రీజానకీమనోహర
పూజితభక్తానుమోద పురుషోత్తమ ది
గ్రాజనుతపదసరోజా
రాజితతేజోవిశాల రామనృపాలా.

వ. అవధరింపుము గాధేయుండు ప్రతినగావించి హరిశ్చంద్రుని సత్యంబుదప్పించెనని, తద్రాజ్యధనధాన్యాగారసహితంబుగాఁగొనియత నింగానకుందోలెనని కుంభసంభవుం డానతిచ్చిన విని రఘునాథుం డేమ నుచున్నాఁడు—

గీ. ఓమునీశచంద్ర తామరసాప్తవం
శాధినాథుఁ డైనయానృపాలు
నార్తునెట్లుచేసె నాహరిశ్చంద్రుండు
సత్యమెట్లు నిలుపఁజాలెఁ జెపుమ.

End :

సీ. విరజాజి లేవేళ్ళ దురిమెడు వేనలి
ముడివిప్పి జడలుగా మురియఁ జేసి
గురుతరలలితదుకూలముల్ దొలఁగించి
కాషాయవల్కలాంశుకములు గట్టి
మణిమయమకుటభూషణములు దొలఁగించి
యక్షమాలికలు నెయ్యమునఁ దాల్చి
శ్రీచందనము వగ చిల్కెడు మేన భ
స్మపరాగముదాల్చి యేపుమిగిలి
రాజయోగిరీతి రాజవర్యుం డేఁగ
సతియుసుతుఁడు నట్ల చనిరి తోడఁ
జూచి పౌరులెల్ల శోకార్తులై యిట్టి
కారణంబు చేసెఁగా విధాత.

క. సర్వంబొసఁగితి వపుడో
యుర్వీశ్వర యాగధనము నొగి మాకిడకే
గర్వమున నూరకుంటివి
గర్వులు . . . . .

(వి.వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము లేదు.

హరిశ్చంద్రకథ. పద్య ప్రబంధము. రచియించినవారెవ్వరో ?

R. No. 401.

Palm-leaf. 13¼ × 1½ inches. Foll. 9. Lines, 6 on a page. Mode of writing, good and correct. Much injured.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam

రామశతకము.

RĀMAŚATAKAMU

A centum of stanzas in Kanda metre composed in praise of Rāma, by Sārepāka Vēṅkaṭakavi

Complete in 101 stanzas.

Beginning:

క. శ్రీమన్నామ పయోద
శ్యామ మహీపుత్రీకాహ్రదంబుజతేజో
ధామ కృతభక్తలోక
క్షేమ ధరాధిపలలామ సీతారామా.

క. భూవిబుధుఁడ నభివందిత
కోవిదుఁడను సారెపాకకులసంభవుఁడన్
శ్రీవేంకటాఖ్యుఁడను . . . .
. . . . నిన్నువినుతిచేసెద రామా.

End:

క. ఈశతకము నతిభక్తిన్
వ్రాసినఁజదివినను వినినవారికిఁగోర్కుల్
వేసమకూటును . . . .
వాసుఁడ వగునీదు సత్కృపను రఘురామా.

వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

సారెపాక వేంకటాఖ్యుఁడు శ్రీరామస్తుత్యాత్మకమయిన యీ కందపద్యశతకమును రచియించినాఁడు.

R. No. 402.

Palm leaf. 16½ × 1⅛ inches. Foll 16. Lines, 5 on a page. Mode of writing, good but containing mistakes. In fair condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

కాళహస్తిసాంబశివశతకము.

KĀḶAHASTISĀMBAŚIVAŚATAKAMU.

This is the same work as the one described under R. No. 242 (*b*) ante. By Bāṇāla Vīraśarbhēndra.

Contains 103 stanzas.

103 పద్యములున్నవి. వ్రాఁత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నెం 242 (*b*) ని వర్ణింపఁబడినదే.

R. No. **403.**

Palm-leaf. 13¼ × 1½ inches. Foll. 14. Lines, 7 on a page. Mode of writing, fair but incorrect In fairly good condition.

Purchased in the year 1917–18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

వరాహ నరసింహశతకము.

VARĀHA NARASIṀHAŚATAKAMU.

A centum of stanzas in the Sīsa metre addressed in praise of God Varāha Nṛsiṁhasvāmi worshipped at Simhācalam The author's name is not known.

Contains 101 stanzas.

Beginning:

సీ. శ్రీలక్ష్మివల్లభు చిత్తంబు రంజిల్ల
నతనితోఁ దగుమాట లాడరమ్మ
కాయంబు లొకటై కలసియుండెడివేళ
నలుక లేమిటి కని యడుగరమ్మ
ఓర్వఁజాలని యట్టియువిద లేమన్నను
చెవిఁ బెట్టవల దని చెప్పరమ్మ
నన్నెడబాసిది న్యాయంబుగాదని
చెల్లబో విన్నపముసేయరమ్మ(?)
దానితోఁ గూడి నాపొందుఁ దలఁచఁడమ్మ
చెలులఁ జేపట్టి నన్నెడచేసెనమ్మ
అతివ నీ వేగి నేఁడు సింహాద్రినున్న
వరహానరసింహుఁ దేగదే వారిజాక్షి

End:

సీ. సింహాద్రిరాయని సీసశతకమును
జదివిన నిహపరసౌఖ్య మేల
యాలించివినువారి కఖిలసంపదలును
గామితార్థంబులు గలుగుచుండు

భక్తిచే నెవ్వరు పద్యంబు లేప్రొద్దు
  నుతియింప గ్రహగండగతులు దప్పు
శ్రీహరిచరితను జిహ్వనుజదివిన
  సిరులిచ్చులక్ష్మీనృసింహమూర్తి

వసుధలోఁగలఁచు నేజాతివారికైనఁ
గరుణ వర్ధిల్లుదురు యెల్లకాలమునను
అతివ నీ వేఁగి నేఁడు సింహాద్రిమున్న
వరహనరసింహుఁ దేగదే వారిజాక్షి.

(వి-వి.)—

౧౦౧ పద్యములున్నవి. వ్రాఁత యంత తిన్ననిదికాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఈసీసపద్యశతకమున సింహాద్రివరాహనృసింహస్వామి పేరుపెట్టి విప్రలంభశృంగారము వర్ణింపఁబడియున్నది కవిపేరు తెలియదు.

R. No. 404.

Palm-leaf. 10¾ × 1¼ inches. Foll. 9 Lines, 7 on a page. Mode of writing, fair but incorrect In fairly good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Garu of Vizagapatam

గొలివెకన్నమనాయశతకము.

GOLIVEKANNAMANĀYAŚATAKAMU.

A centum of stanzas in the Kanda metre eulogizing one Golive Kannamanāyaḍu. The name of the author of this work is not known.

At the end of the MS. there are eight Kanda stanzas in praise of Golive Śitamanāyaḍu and Pēramanāyadu.

Contains 100 stanzas.

Beginning :

క. శ్రీమేఘోపమదేహుఁడు
భూమీతనయామనోబ్జఫుల్లుఁడు శ్రీరా
మీమహితమందిరాంతర
కాముం డైవెలుఁగు గొలివెకన్నమనాయా.

End:

క. తా నిచ్చినఁ బరు లిచ్చిన నే
నేనాఁడును ఘాత కూడ దెవ్వరికైనన్
మానితము గాదు మిక్కిలి
కానీనసమాన గొలివెకన్నమనాయా.

(వి-వి).—

సంపూర్ణము. ౧౦౦ పద్యములు. వ్రాఁత యంత తిన్ననిది కాదు. తప్పులు కలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఈకందపద్యశతకమున గొలివెకన్నమనాయఁడు పొగడఁబడియు యున్నాఁడు. కర్త యెవ్వరో తెలియరాదు.

గ్రంథాంతమున గొలివె సీతమనాయఁడు, గొలివె పేరమనాయఁడు చెరినాల్గు కందములఁ గొనియాడఁబడియున్నారు.

R. No. 405.

Palm-leaf. 10¼ × 1⅜ inches. Foll. 19. Lines, 5 on a page. Mode of writing, fair but containing mistakes. Slightly injured. Some leaves here and there are missing.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Garu of Vizagapatam.

వికృతివివేకము.

VIKRTIVIVĒKAMU

A treatise written in Sanskrit stanzas of Anuṣṭhup metre and dealing with the grammar of the Telugu language under five chapters viz., 1 Samjñā, 2 Sandhi 3 Śabda, 4 Samāsa, and 5 Kriyā. According to the colophon the author is Atharvaṇācārya. Quotations are found herein from Daṇḍin's Kāvyādarśa and mention is made of previous grammarians, viz., Hari, Sṛṅgārabhuṣaṇa, Viṣṇuśarman, Śrīkavi, Kaviśikhāmani, Śauri. There are 273 stanzas in this MS., but in another MS of the Library there are 222 stanzas without division into Pariochēdas.

Contains 5 Paricchēdas.

Beginning:

శ్లో. తదల్పమపి నోపేక్ష్యం కావ్యే దుష్టం కథంచన
స్యాద్వపు స్సుందరమపి శ్విత్రేణైకేన దుర్భగమ్

గౌ ర్గౌః కామదుఘా సమ్యక్ప్రయుక్తాస్మ ర్యతే బుధైః
దుష్ప్రయుక్తా పున ర్గోత్వం ప్రయోక్తు స్సైవ శంసతి.

End :

యథాప్రసిద్ధి సర్వత్ర శబ్దానాం కల్పనా మతా
ధాతో రర్థాంతరే వృత్తే ర్ధాత్వర్థే నోపసంగ్రహాత్
ప్రసిద్ధే రవివక్షాతః కర్మణో ౾ కర్మికా క్రియా ।
. . ప్రమాణ మకలంకస్య పూజ్యపాదస్య లక్షణమ్.

Colophon :

ఇది శ్రీమదథర్వణాచార్యవిరచితే వికృతివివేకకృతౌ క్రియాపరిచ్ఛేదః.
శ్లోకసంఖ్య. 273.

గ్రంథాంతమం దిట్లుకలదు—

"శ్రీవేదమూర్తులయిన సిట్టలసూరిశాస్త్రులుగారికి వడ్డాది కామయ్యవ్రాసియివ్వడమయినది. కాళయుక్తినామ సంవత్సరం మాఘు 8 శనివరుకు"

(వి-వి).—

సమగ్రము కాని సమాసపరిచ్ఛేదముతుద నొకపత్రము పోయినది. క్రొంతలిన్నది. తప్పులున్నవి. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు.

అథర్వణాచార్యుఁడు రచియించినట్టు త్రిలింగశబ్దానుశాసనమని, వికృతివివేకమని (అథర్వణకారికలు) రెండాంధ్రవ్యాకరణములు సంస్కృతమునఁ గలవు. అందిది వికృతివివేక మనఁబడునది. ఇది సంజ్ఞా సంధి, శబ్ద, సమాస, క్రియాపరిచ్ఛేదములని యయిదుప్రకరణములు గలది. ఇం దాచార్యదండికృత కావ్యాదర్శమునుండి కొన్నిశ్లోకములుఁ గైకొనఁబడినవి. ఈప్రతిలో రెండువందల డెబ్బదిమూఁడు కారికలున్నవి. మఱియొక ప్రతిలో నింతకంటెఁదక్కువగాఁ 222 కారికలు కానవచ్చుచున్నవి. ఇం దున్నట్టు ప్రకరణవిభాగమందుఁ గానరాదు. ఈవికృతివివేకమున హరి, శృంగారభూషణుఁడు, విష్ణుశర్మ, శ్రీకవి, కవిశిఖామణి, శౌరి, యను వైయాకరణుల పేళ్లు స్మరింపఁబడినవి. గ్రంథముముగిసినతర్వాతఁ "ప్రమాణమకలంకస్య పూజ్యపాదస్య లక్షణమ్" అనియున్నదికాని యీవాక్యము గ్రంథాంతర్గముగా లేదు. ఈయథర్వణాచార్యునిగూర్చి యేమిఁయుఁ దెలియరాదు.

లక్షణగ్రంథములం దథర్వణాచార్యునిభారతమందలివిగాఁ గొన్ని పద్యములు గానవచ్చుచున్నవి.

R No. **406**.

Palm-leaf $16\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Foll. 55. Lines, 3 or 4 on a page. Mode of writing, fair but contains plenty of mistakes. Much injured.

Purchased in the year 1917–18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

యతికులరాజచంద్రశతకము.

YATIKULARĀJACANDRAŚATAKAMU.

A centum of stanzas in the Sīsa metre composed in praise of Rāmānujācārya, the chief exponent of the Viśiṣṭādvaita philosophy The author's name is not known

Contains 100 stanzas.

Beginning:

సీ. శ్రీకరా ఓంప్రణవాకరా ప్రయుణద(?)
యాకారాద్వయకళాకారమూర్తి
పంచ . . . .
పంచార్థసిద్ధికరావంచమూర్తి
యష్టాక్షరీసార యష్టప్రణవాకార
యష్టత్రయాధార యష్టమూర్తి
మంత్రముద్ధార తిరుద్వయాధికార (?)
చరమశ్లోకాధారచరమమూర్తి
జీవపరమాత్మజీవితజీ . . ర్తి
శేషి శేషవి శేషాది శేషమూర్తి
ప్రణవసింహాసనాదిప్రపత్తిమూర్తి
రామసోదర యతికులరాజచంద్ర (?)

End:

సీ. రహస్యత్రయార్థంబురతీకత్వంబును
అర్థపంచకజ్ఞానమమరఁగాను
తత్త్వత్రయార్థంబుధర్మధర్మంబు ?
శ్రీవచనభూషణస్థితియుగు . .
. ర్గ ఆళ్వారుచరితముల్
అంకించినవృత్తియు అతిశయంబు
పరమునిహామును రెంటఁబట్టివిడువును డెలియ
నాత్మలోగురుఁడుండియాగతిచ్చె
రామసో . . . . . . ను
చదివితెలిసిన మోక్షంబుసంభవించు

నాత్మ నశియించిచెడిపోరు అధముల్లైన
రామసోదర యతికులరాజచంద్ర. (?)

(వి-వి).—

109 సీసపద్యము లున్నవి. వ్రాcతయంత తిన్ననిది కాదు. తప్పు లత్యధికము. పత్రములన్నియు నొక యోరcగొంత కునిcగిపోయినవి.

“ రామసోదర యతికులరాజచంద్ర ” యనుమకుటముగల యీసీస పద్యశతకమున విశిష్టాద్వైతమతస్థాపకులగు రామానుజులవారు స్తుతింపcబడిరి. కర్తయెవ్వరో తెలియరాదు.

గ్రంథాంతమున నాలుగయిదుపత్రములలోc గొన్ని గీతములున్నవి.

R No. 407.

Palm-leaf. 17 × 1¼ inches. Foll. 43. Lines, 7 on a page. Mode of writing, good and correct. In fairly good condition.

Purchased in the year 1917-18 from M R Ry Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

గోపాలలీలాసుధాలహరి.

GŌPĀLALĪLĀSUDHĀLAHARI.

This Prabandha in three Āśvāsas is said to be based on PrayāgaVēṅkaṭādri's work Gōpikāvastrāpahāra in the Dvipada metre, and describe Lord Kṛṣṇa's sports with the Gōpīs (the shepherdesses) The author is Prayāga Kāmēśvarakavi, son of Sarvēśvara of Kauśikagōtra The work is dedicated to Śri-Rāma worshipped at Rāmatīrtham near Vizianagaram. The author's other work is Sudantāpariṇaya. For further particulars about Vēṅkaṭādri see Telugu extracts below.

Complete

Beginning.

శా. శ్రీసీతాస్తనజాతరూపగిరులన్ జెన్నొందిపీతాంబర
శ్రీసౌదామనిగాcగ రాఘవమహాజీమూతమంఘ్రిద్వయీ
దాసవ్రాతమభీష్టసస్యములపైదాక్షిణ్యనిర్నిద్రపీ
యూషాసారంబులుచల్లిచల్లి నను నిత్యానందునిం జేయుతన్.

* * * *

క. మనువుసుదంతాపరిణయ
మనుకృతిభద్రాద్రిరాముcడగురామునకి

చ్చినగతి నీకృతి తన కిం
పున నిమ్మనిరామతీర్థపురరాముఁ డర్థి.

* * * *

సీ. శ్రీధరేంద్రస్వామిచేఁ జతుర్దశ విద్య
లభ్యసించిన వినయాన్వితుండు
ప్రత్యక్షమై చోరభయముమాన్చిన రామ
లక్ష్మణుల నుతించులక్షణాఢ్యుఁ
డారోహణావరోహణముగా నొకసారె
వినిపారసీ వచించినఘనుండు
మెచ్చి ఢిల్లీశ్వరుం డిచ్చిన వచ్చల
పల్లకీగొనినకృపాసమగ్రుఁ
డగుప్రయాగవేంకటాద్రీంద్రకృతగోపి
కాంశుకాపహార మనెడిద్విపద
కావ్య మేను బద్యకావ్యంబనల్పక
ల్పనలఁ జేయఁ దలఁచి భక్తి నతని.

End:

గీ. కోరిక పల్లవింప గోపికావస్త్రాప
హారకావ్య మెవ్వఁడైనఁ జదువ
వ్రాయ వినఁగ నతఁడు వరపుత్త్రపౌత్త్రాభి
వృద్ధినొంది ముక్తివెలఁది నెనయు

వృత్తవిశేషము. వరవిచక్షణా వన్యభక్షణా
సరసరక్షణా చారుపీక్షణా
గురుజపక్షణా కుజనశిక్షణా
దురితమోక్షణా తోయజేక్షణా.

Colophon:

ఇది శ్రీరామచంద్రకరుణారసాప్లుతహృదయాలవాలసంజాతభక్తిలతావేల్లితానల్పకల్పనాప్రసూనసమంచితకవితాశచీప్రియ ప్రయాగనారసింహపౌత్త్ర, సర్వేశ్వరపుత్త్ర, కౌశికగోత్రపవిత్రనిఖిలసుధీజనవిధేయకామేశ్వరనామధేయ ప్రణీతంబైనగోపాలలీలాసుధాలహరియను శృంగారప్రబంధంబునందు సర్వంబును దృతీయాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ప్రయాగ వేంకటాద్రియను కవిరచియించిన గోపికావస్త్రాపహార మను ద్విపదకృతినిబట్టి ప్రయాగ కామేశ్వరకవి గోపాలలీలాసుధాలహరి యనుపేర నిమూఁడాశ్వాసముల ప్రబంధమును రచియించినాఁడు. ఈ కవి కౌశికగోత్రుఁడు; సర్వేశ్వరునిపుత్త్రుఁడు. ఈకృతి విశాఖపట్టణ మండలమందలి రామతీర్థమునవెలసిన శ్రీరామున కంకితముసేయఁబడినది. సుదంతాపరిణయమనుపేర వేఱొకకృతినీతఁడింతకుముందు రచియించెనట. ప్రయాగవేంకటాద్రికవిసామర్థ్యాదు లుదాహృతపద్యమునఁజూచునది.

R. No 408

Palm-leaf. 14 × 1⅛ inches. Foll. 16. Lines, 5 on a page. Mode of writing fair but incorrect. Much injured.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam

రాఘవశతకము.

RĀGHAVAŚATAKAMU.

A centum of stanzas composed in praise of God Rāma worshipped in the shrine at Vēnkaṭarāmapuri; by Mēḍūri Kṛṣṇadāsa.

Contains 116 stanzas.

Beginning:

ఉ. శ్రీకరమైనసత్కవులఁ జిత్తమునం దలపోసి వ్యాసవా
ల్మీకుల కాత్మ్రమెుక్కి శుభలీలరమామణిఁ బూజచేసి వాక్
చీఫ్రికరమిచ్చువాణిని బ్రసిద్ధిగ నెమ్మదిలోన నిల్పి ద
ర్పకరనాథునిం గొలుతు వేంకటరామపురీశ రాఘవా.

* * * *

End:

ఉ. ఆరయనత్రిగోత్రుఁడుమహాత్ముఁడు శ్రీవిఘునాహ్వయుండు మే
డూరికులోద్భవుండుసుగుణోజ్జ్వలుఁడాతిరువేంగళార్యకుఁ
గారవమైనపుత్త్రకునిఁ గంజదళేక్షణుఁ గృష్ణదాసునిఁ
వేఁడదలంచ కేలిలిరి వేంకటరామపురీశ రాఘవా!

ఉ. ఉత్పలచంపకంబు లన నొప్పగుమాటపదాలుఃపద్యముల్
ఉత్పలచంపకాఖ్యకుసుమోజ్జ్వలమాలికగా ధరించుఁడీ

తత్పరతన్ ద్వితీయనిజదాసునిఁగా నను(జూచి వేడ్క భూ
భృత్పరతత్త్వరూపహరి వేంకటరామపురీశ రాఘవా !

సమగ్రము. ౧౧౬ పద్యములున్నవి. వ్రాఁత తిన్ననిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములునున్నవి.

'వేంకటరామపురీశరాఘవా' యను మకుటముగల యీ శతకము మేడూరి కృష్ణదాసు రచియించినది. శ్రీరామస్తుత్యాత్మకము.

R. No. 409.

Palm-leaf. 13⅜ × 1¼ inches. Foll. 160. Lines, 5 on a page. Mode of writing, good but incorrect. In good condition.

Purchased in the year 1917-18 from M.R Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

మాఘమాహాత్మ్యము.

MĀGHAMĀHĀTMYAMU.

A Telugu rendering in the Prabandha form of the Sanskrit Māghamāhātmya contained in the Vāyu Purāna and describing the greatness and sanctity of the Māgha month (February-March) The author Oḍdepūḍi Peddakavi, son of Pēramāmba and Vēnkaṭamantri of Kāśyapa-gōtra. He was a Karaṇa of the Oḍḍepūdi village He dedicated the work to Dāsari Cina Ganga Vibhu of Kamma sect and disciple of Maddāli Tirumalācārya. The patron lived at Purusōttamapaṭṭana built by the king Vīrapurusōttama Gajapati, who reigned at Cuttack; and he is said to have been honoured by Bāhubalīndra and Hariścandra.

Contains 1 to 5 Āśvāsas except colophon and a few stanzas at the end of the fifth Āśvāsa.

Beginning :

శా. శ్రీలింపొందఁగ నాల్గుహస్తముల లక్ష్మీదేవినుం జెక్కులన్
బాలిండ్లన్ సవినోదలీలమకరీపత్రావళుల్ వ్రాయుశా
బాలంకారుఁడు శోభనాచలనృసింహస్వామి సద్ధర్మసం
శీలున్ దాసరిచిన్నగంగవిభు దాక్షిణ్యంబునన్ బ్రోవుతన్.

వ. . . . . . కొండపల్లికిం బ్రాగ్భాగంబున నున్నతత్స్థలంబునఁ గటకసింహాసనాధీశ్వర వీరశ్రీపురుషోత్తమగజపతినిర్మితంబును

. . . . . పురుషోత్తమనామపట్టణంబునఁ బరిపూర్ణకరుణాసముద్రుండును జౌదరిపట్టభద్రుండును గమ్మవంశపారావారచంద్రుండును . . . . శ్రీమన్మారుట్లగోత్రపవిత్రుండును, సూరివర్ణితచరిత్రుండును, మద్దాలి తిరుమలాచార్యశిష్యుండును గలితవైదుష్యుండును . . . అగు దాసరిగంగ చినగంగనాహ్వయుండు సముచితవర్తనంబునం బ్రవర్తిల్లుచు నొకనాఁడు :—

*   *   *   *

చ. వినతసమస్తభూభుజుని వేంకటమంత్రికిఁ బేరమాంబకుం
దనయునిఁ బుణ్యవర్తనుని దానగుణాన్వితు నారసింహప
ద్వనరుహచంచరీకు ననివార్యవచోరచనావిశారదుం
దనిచినయొడ్డెపూఁడిపురనాథునిఁ బెద్దకవీంద్రచంద్రునిన్.

*   *   *   *

వ. . . . వాయుపురాణంబుత్తమం బనియార్యజనంబులెన్నుదురు తదీయఖండత్రయంబులో మాఘమాహాత్మ్యఖండంబు పయఃపారావారమథనంబుననుదయంబగు సుధారసంబుపోలిక హరిభక్తిహేతుకంబును సకలజనవర్ణితంబును నై యొప్పు నప్పుణ్యకథ యాంధ్రభాషానిరూఢి నొకకృతిచమత్కృతిగా రచింపుమని కర్పూరతాంబూలంబులును .

ఉ. పంకజగర్భదారకటిభాగవిభాసితభర్మమేఖలా
కింకిణికావిరావములఁ గేరి తదీయకరాగ్రవిస్ఫుర
త్కంకణనిక్వణాంకవినదంబు నగున్ జినయొడ్డెపూఁడిమా
వేంకటమంత్రిపెద్దనకవీశవిలాసవచోనిగుంభనల్.

*   *   *   *

వ. అని శ్రీమద్వరాహగిరి వేంకటలక్ష్మీనృసింహులం దలంచి తదనుగ్రహంబుననిరఘుండనై కృతార్థతం జెందితి. నేతత్ప్రబంధభర్తయగు గంగనివంశావతారం బభివర్ణించెద.

చ. హరిపదసంభవుల్ బుధహితాతిశయుల్ కమలాశ్రయుల్ శుభా
చరులును బుణ్యజీవనులు సత్పథవర్తులు లోకపావనుల్
సరసకవివ్రజాస్పదులు చారుగభీరులునై వియన్నదీ
స్థిరగతులైనవారి నుతిచేసెదఁ గమ్మకులాగ్రగణ్యులన్.

క. ఆకమ్మవంశమున నుగు
ణాకరుఁ డగునాగధీరుఁడరిసముదయహృ
ద్భీకరుఁ డుదయించి ధరన్
శ్రీకాంతునికరుణచేత సిద్ధివహించెన్.

చ. అతనికిఁ దిమ్మనేఁడుదయమైె శుభసంయుతు నాగధన్య శా
శ్వతయశుఁ గాంచె నావినయశాలికి సూరమకున్ జనించి రు
న్నతమతి గంగయప్రభుఁడు నాగనతిమ్మయ మొల్లనాఖ్యలన్
జతురగుణాభిరాములయి సన్నుతికెక్కెడువారలోపలన్.

క. గంగాధరశరసుర ?
పుంగవపత్త్రిశిపవనుభుగినయశ (?)
స్సంగతివిలసిల్లుచుఁ బెద
గంగనధరఁబ్రబలు దానగౌరవలీలన్.

క. భూసురబంధుహితత్రా
ణాసక్తుఁడుధర నిరతుఁ డరిధరణీభృ
ద్వాసవుఁడు ప్రజ్ఞఁదనరెను
దాసరిపెదగంగఘనునిఁ దరమే పొగడన్.

గీ. అట్టి పెదగంగవిభునియర్ధాంగలక్ష్మి
యకక్రమకు నుదయించి పెంపలరి రవని
నాగినేఁడును జినగంగనప్రభుండు
రామకృష్ణులరీతి సుత్రామనిభుఁడు.

క. శ్రీగలిగివిదితసంతత
భోగకళారూఢిఁ దనరి భూపలయమునన్
సాగరగభీరుఁడనఁగా
నాగన విలసిల్లు మేరునగధృతివెలయన్.

వ. తదీయానుజుండు.

సీ. సహకారపనసకేసరనింబజంబీర
సరళాదిభూరుహోత్కరమునిల్పె
నిఖిలజీవాధారనిమ్నపుష్కరమైన
చెరువుచేయించెనచ్ఛెలువుగాఁగఁ

జతురదేవాగారశార్ఙ్గకోదండప్ర
తిష్ఠాసమాసుఁ దేజరిల్లె
నుర్వీసురశ్రేణి కుపనయనోద్వాహ
వస్త్రప్రదాఢ్యుఁడై వాస్తు (సి?) కేశ-
నారయనమీతెఁ బురుషోత్తమాభిదాన
పట్టణస్థిరచౌదరి పట్టభద్రుఁ
డనుపమోదారనియతవర్తనుఁడు మాన
ధనుఁడు దాసరి చినగంగ ఘనయశుండు.

ఉ. సాంద్రయశోధనుండు హరిశౌర్యుఁడు బాహుబలేంద్రుఁ డాహరి
శ్చంద్రమహీతలేశుఁడు భృశంబుగ సత్యవచో ? నొసంగఁగా
చంద్రసుగంధపుష్పఘనసంకుమదాంబరరత్నరాజిని
స్తంద్రశుభోక్తిఁ గైకొనియె దాసరిగంగన లోకమెన్నఁగన్.

*

చ. హరిచరణాంబుజాతభజనాత్మకుఁడై తనరారునట్టి దా
సరిచినగంగధీరుసతి చారుగుణాన్వితమల్లమాంబ సు
సిరబహుభోగసంపదలచే నలరన్ నిరతాన్నదానత
త్పరనిజచిత్తయై నిఖిలబాంధుగణంబులు సన్నుతింపఁగన్.

క. ఆమల్లమాంబకనియెన్
సోమనిభునిబాసఘునుని సొబ్బనఁ బ్రకట
శ్రీమహితునినంకన్నను
ధీమఁతుని నకర-ధీరుఁ దేజోఘనులన్.

వ. వారిలోన.

చ. వినయగుణాభిరాముఁ డరివీరభయంకరమూర్తి మిత్రస
జ్జనపరిగతుణుఁడు హరిశౌర్యుఁడు దానకళానిరూఢవ
ర్తనుఁ డనఁగా ధరం బ్రబలుదాసరిగంగనకూర్మినందనుం
డనఁదగుబాపినేఁడు కమలాక్షపదాంబుజమత్తభృంగమై.

క. జనవినుతుఁడైన దాసరి
చినగంగనసొబ్బినేని స్థిరతరకీర్తుల్
ఘనవాహన ఘనదాహన
ఖనదీచంద్రార్కతుహినకరులహాసించున్.

క. పంకజలోచనభక్తుఁడు
బొంకఁడు కలలోననైన భూజనసుతని
శ్శంకబిరుదాంక దాసరి
యంకనఁ బ్రణుతింతురుర్వి నార్యజనంబుల్.

క. చక్కెరవిల్తునికన్నను
జక్కనివాఁడతులదాన సద్గుణములఁ బెం
పెక్కినవాఁడిల దాసరి
యక్కనఁ బ్రణుతింపఁదగుజనాధిప సభలన్.

గీ. ఇట్టినల్వురఁబుత్త్రుల నెలమిరామ
లక్ష్మణభరతశత్రుఘ్నుల మహనీయ
గుణులఁబొంది విధేయులై కొలువనిచ్చ?
సిరులు చినగంగనవహించి ధరణిఁ బ్రబలె.

Colophon:

ఇది శ్రీమద్వరాహగిరి లక్ష్మీనృసింహావరప్రసాదలబ్ధసారస్వతవిచిత్రాపస్తంబసూత్ర కాశ్యపగోత్రపవిత్ర ఒడ్డెపూఁడి వేంకటమంత్రిపుత్త్ర సకలసుకవిజనవిధేయ పెద్దయనామధేయప్రణీతం బైనవాయుపురాణం బునందు మాఘమాహాత్మ్యం బనుమహాప్రబంధంబున . . . చతుర్థాశ్వాసము.

End:

క. నిమియనురాజుమహాధ్వర
మమరఁగఁజేయంగ సురసుఁ డష్టావింశ
త్పురుషులకీ మహిమముఁ దె
ల్పె పొల్పుగను మునీశ్వరుఁడగు శాండిల్యుండున్.(?)

(వి-వి.)—

సంపూర్ణము. ఐదాశ్వాసములు. పంచమాశ్వాసము కడపటి పద్యములును, గద్యమును లేవు. వ్రాఁత తిన్ననిది· తప్పులు గలవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇది వాయుపురాణాంతర్గతమాఘమాహాత్మ్యమునకు నొడ్డెపూఁడి పెద్దకవి యాంధ్రీకరణము. ఈ పెద్దకవి వేంకటమంత్రికిని, బేరమాంబకును బుత్త్రుఁడు. కాశ్యపసగోత్రుఁడు. ఒడ్డెపూఁడికి నధిపతి (కరణము)యఁట. దీని నీతఁడు దాసరి చినగంగవిభునకుఁ గృతిచేసెను.

ఈ గంగవిభుఁడు కమ్మకులజుఁడు. చౌదరి పట్టభద్రుఁడు. మద్దాలి తిరుమలాచార్యుని శిష్యుఁడు. బెజవాడ సమీపముననున్న కొండపల్లికిఁ దూర్పుననుండెడి పురుషోత్తమపట్టణముననుండెడివాఁడు. ఈ పట్టణము కటకసింహాసనాధిపతియగు వీరపురుషోత్తమగజపతిచే నాతని పేరఁ గట్టింపఁబడెనఁట. మఱియు నీకృతిపతిని బాహుబలేంద్రుఁడు - హరిశ్చంద్రుఁడు సన్మానించినట్లు తెలియవచ్చుచున్నది. ఈ బాహుబలేంద్ర హరిశ్చంద్రనామములుగల యాంధ్రరాజులుండినట్లు తెలియవచ్చుచున్నది. విశేషాంశములను దాహృతపద్యములవలన నెఱుఁగనగును.

R. No. 410.

Palm-leaf. 13⅜ × 1¼ inches. Foll. 7. Lines, 5 in a page. Mode of writing, fair but incorrect In fair condition.

Purchased in the year 1917–18 from M R.Ry Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

అంతర్వేదినృసింహశతకము.

ANTARVĒDINṚSIṀHAŚATAKAMU.

A centum of stanzas (Sīsa metre) in praise of God Nṛsiṃha, who is worshipped in the shrine at Antarvēdi (Godavari district). The author's name is not known.

Complete.

Beginning:

సీ. శ్రీరమారమణీమణీరమ్యవక్షోజ
కుంకుమాగరుఘుమాఘుమితహృదయ
కరుణాకటాక్షవీక్షణ సుధారసబిందు
బృందనందచ్చిదానంద నిచయ
ప్రణతపద్మజభవ ప్రముఖమూర్ధన్య స
న్మణిరుచిప్రచురకోమలపదాబ్జ
బహువిధబ్రహ్మాండ భాండమండితదివ్య
రోమకూపకలాప రుచిరచాప
నిగమసంచార నిత్యసన్నిహిత శూర
దళితరిపుజాల సంతతోద్ధరణశీల
విమలరవిభాస యంతరవేదివాస
భవ్యగుణధామ నరసింహభవవిరామ

End:

సీ-గీ. పాంచియున్నావు తురకలఁ బొందుతు ననుచు
బాకు మొలఁజెకిగ్గి యిది యొకర్గి బంటుఁ దనమె
విమలరవిభాస . . . .

(వి-వి.)—

అసమగ్రము. 25 పద్యము లున్నవి. వ్రాఁత యంతమంచిది కాదు. తప్పులు కలవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇది నృసింహస్తుత్యాత్మకమగు సీసపద్యశతకము ఈ నృసింహ స్వామి యంతర్వేదియందు నెలకొనియుండెడివాఁడఁట. కర్త ఎవ్వరో తెలియరాదు.

R No. **411**.

Palm-leaf. 12×1 inches. Foll. 260. Lines, 5 in a page. Mode of writing good and apparently correct. In good condition.

Purchased in the year 1917–18 from M.R Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(*a*) వరాహపురాణము.

VARĀHAPURĀṆAMU.

Foll. 1*a*—207*a*. 207*b* is left blank.

This Prabandha is a Telugu rendering of the former part of the Sanskrit Varāhapurāṇa by Haribhaṭṭa, son of Rāmavidvanmaṇi. He bore the title Aṣṭaghaṇṭāvadhāna. The work was dedicated to Kolipāka Yarrayamantri of Kambammeṭṭu. The patron was the son of Gaṅgāmba and Sarvaya and disciple of Tirumala Nārāyaṇaguru. The other works of the author are Matsyapurāṇa (Telugu), the 11th and the 12th Skandhas of the Telugu Bhāgavata and probably the Ratirahasya (Sanskrit).

Complete in five Āśvāsas.

Beginning:

శా. శ్రీకాంతాకుచహారకౌస్తుభమణిశ్రీ లాత్మవక్షస్స్థల
వ్యాకీర్ణత్వమునొంది చూపఱకు నుద్యద్గంధగాత్రీరచ
ర్యాకారంబు భజింప మించినసరోజాక్షుండు రక్షించుఁదై
ర్యాకల్పుం గొలిపాకసర్వవిభుయెఱ్ఱామాత్యచూడామణిన్.

సీ. గీ. నరనుతాంధ్రవచోధుర్యు నన్నపార్యు
సూక్తిమణిరాజిఁ దిక్కనసోమయాజి
మతిసురాచార్యు నెఱ్ఱనామాత్యవర్యు
ప్రౌఢిఁ దలఁచెద సాహిత్యరూఢి మెఱయ.

* * * *

సీ. వరుణదిగ్వీధి నేపురమునఁ బ్రవహించెఁ
బావనసలిలసంపన్న పెన్న[మున్న?]
దీపించె నేపురి గోపికామానసా
స్పదవర్తి చెన్నగోపాలమూర్తి
భాసిల్లె నేపీటఁ బ్రహ్లాదభక్తివి
శ్రాణి కొండనృసింహ శార్ఙ్గపాణి
ఏ పట్టణంబునఁ జూపట్టె హితపద్మ
హేళి వీరేశబాలేందుమౌళి.

చతురచతురంగబలరత్న సౌధయూథ
సాలగోపురతోరణ సకలవర్ణ
సౌరవారాంగనా జనప్రముఖవస్తు
మేదురంబట్టి కంబముమెట్టపురము.

గీ. ఆంధ్రమండలగిరిదుర్గహారలతకు
విమలనాయకరత్నభావము భజించి
యున్నతోన్నతశైలసంపన్నమగుచు
సకలపుటభేదనముల నెన్నికకు నెక్క.

వ. ఇవ్విధంబునం జూపట్టుచు విద్వేషిహృదయఘట్టనంబగు నమ్మహా పట్టణంబున నలకరణికాగ్రగణ్యుండై.

* * * *

మ. అమృతప్రాయవచోవిశేషరచనాహంభావపుంభావ వా
గ్రమణీమూర్తివి వేదశాస్త్రవివిధగ్రంథార్థనిర్ణీతి నే
కముఖబ్రహ్మవు యాజుషప్రకటశాఖాధర్మధుర్యుండవ
ర్యమతేజుండవు రాఘవార్యహరిభట్టా సత్కవిగ్రామణీ.

గీ. అష్టఘంటాభిదాన[వధాన?] విశిష్టబిరుద
నీవు రచియింపఁదలఁచిన నిరుపమార్థ

రమ్య మగునీ వరాహపురాణకావ్య
మంకితముసేయు నాపేర నభిమతముగ. *

* * * *

క. వారలలోపల నగ్రజుఁ
డైరాజిలు జెన్నసైనికాగ్రణి యకాల్పా
కారమణియందుఁ గనియె మ
హారసికుల బసవవిభు ననంతామాత్యున్.

చ. సురుచిరలీలఁ జెన్నవిభుసోదరుఁడైన యనంతమంత్రిశే
ఖరుఁడు దిశాంగనాకబరికాతతులన్ నిజకీర్తిమంజరీ
పరిమళభాసురంబులుగ భక్తి నొనర్చుచు గంగమాంబికం
బరిణయమయ్యె శంకరుఁడు పార్వతిఁబోలెఁ బ్రమోదమానుఁడై.

వ. తదనుసంభవుండు.

శా. నించెంగీర్తులు పద్మజాండమున మన్నించెంగవిశ్రేణి నా
లించెన్ విష్ణుపురాణసంహితలఁ బాలించెన్ ధరాకాంత నీ
క్షించెన్ లోపలనంబుజోదరుని రక్షించెన్ సుధీబంధులన్
మించెన్ మంత్రుల సర్వయప్రభుఁడు నిర్మించెం బ్రతాపార్జనన్.

శా. రంగచ్చక్రపయోధరన్ గమలవక్త్రన్ బంధుజీవాధరన్
శృంగారోరురసాన్వితన్ గువలయాక్షిన్ జంచరీకాలకన్
గంగాంబన్ వరియించె నాసచివలోకస్వామి వారాశిశే
వంగళ్యాణగుణావళీమణిగణవ్యాసంగగంభీరుఁడై.

క. ఆరమణీరమణులకుఁగు
మారులుజనియించిరనుపమానులు ఘనులై
ధారుణిఁ బొడమిన సాక్షా
త్సారసభవశివఫణీంద్రశయనులనంగన్.

* * * *

ఉ. చిత్రచరిత్రుఁ డాసచివశేఖరుసోదరుఁ డెఱ్ఱమంత్రి సౌ
భ్రాత్రధురంధరుండుహరిభక్తిసమేతుఁడు మారమాంబ లో

* కశ్యపగోత్రమున నెఱ్ఱమంత్రిపుట్టెను, అతనిభార్య మల్లమాంబ, వీరికి నల్వురు కొడుకులు—చెన్న విభుఁడు, అనంత మంత్రి, సర్వఘనుఁడు, రామశౌరి.

కత్రయవర్ణనీయగుణకాంతఁ బతివ్రత నన్నమంత్రిరా
ట్పుత్త్రికఁ బెండ్లియాడె సిరిఁబొల్పుగఁ గైకొను శౌరికైవడిన్.

శా. ఆసాధ్వీమణియందు నెల్లవిభుఁ డార్యానందసంధాయి సు
శ్రీసంపన్నుల భూసురోత్తమకృతాశీర్వాదసంవర్ధితో
ల్లాసోత్సాహచిరాయురున్నతులఁ గళ్యాణాత్ములం గాంచె వి
ద్యాసంపూర్ణుల వేదమంత్రిపుననంతామాత్యకందర్పులన్.

(తదనుజుండు తిప్పన.)

* * * *

ఉ. పేరలపిన్నతండ్రి ధరవిశ్రుతిగాంచినరామమంత్రిమం
దారుఁడు చంద్రచందనసుధాకరకుందమరాళమల్లికా
హారపటీరహీరసముదంచితకీర్తియుతుండు వీరమాం
బారమణీమణిం బరమభాగ్యవతిన్ వరియించెఁ గూరిమిన్.

గీ. ఆవధూటియందు నామంత్రివరునకు
నుదయమంది రర్థి సదయమతులు
హేమశైలధీరుఁ డెల్లమంత్రీంద్రుఁడు
పంచబాణనిభుఁడు పంచవిభుఁడు.

వ. ఇవ్విధంబున లోకోత్తరగుణ రత్నోదారంబగు కశ్యపగోత్ర పారావారంబునఁ గొలిపాకసర్వయప్రభుగంగాంబికాగర్భశుక్తిమౌక్తికంబులగు తనూభవులు మువ్వురలోనఁ గృతినాయకుండును రూపరేఖావిజితపంచసాయకుండునగు నెల్లయమంత్రిసార్వభౌముని త్రిభువనపవిత్రంబగు చరిత్రం బెట్టిదనిన.

* *

క. తిరుమలనారాయణ గురు
చరణాబ్జధ్యానమధురసస్థిరమతిష
ట్ఫురణునకు ఫలితకృష్ణ
స్మరణునకునరాతిమంత్రి మదహరణునకున్.

క. శ్రీమహితస్తంభాచల
నామసముద్ధామపట్టణస్థల గణక
గ్రామణికి బంధుహితర
త్నామణికిఁ గవీంద్రపంకజనభోమణికిన్.

End:

మ. కపటస్వాంతులుగాక యెవ్వరిల నాకాంక్షించి యేతద్వరా
హపురాణంబున నాదిఖండచరితం బాద్యంతమున్ విందురా
నిపుణుల్ గాంతురు పుత్రపౌత్రధనవాణీసంపదాయుష్యముము
ఖ్యపదార్థోదితసౌఖ్యవృత్తియుఁదుదిన్ గైవల్యసంప్రాప్తియున్.

మాలిని.

శతమఖసమభోగా సాధురక్షానురాగా
సతతహరిసపర్యా సక్తసంతానధుర్యా
వితరణగుణధామా విస్ఫురత్కీర్తిసీమా
హితజనసురభూజా యెఱ్ఱయామాత్యరాజా!

Colophon:

ఇది శ్రీహనుమత్కరుణాప్రసాదాసాదిత సారస్వత నిరాతంకచంద్ర నామాంక రామవిద్వన్మణితనూజాత అష్టఘంటావధాన పరమేశ్వర బిరుద విఖ్యాత హరిభట్టప్రణీతంబైన వరాహపురాణంబునం గైవల్యఖండంబను పూర్వభాగంబునందు . . . . . . పంచమాశ్వాసము సంపూర్ణము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

కైవల్యఖండ మను పేరుగల వరాహపురాణపుఁ బూర్వభాగమున కిది తెలిఁగింపు. అయిదాశ్వాసములు గలది. కర్త హరిభట్టారకుఁడు. రామవిద్వన్మణి కుమారుఁడు. అష్టఘంటావధాన బిరుదముగలవాఁడు. గద్యమందున్న చంద్రనామాంక పదము నర్థమేమో! తెలుఁగున, మాత్స్య పురాణము భాగవతైకాదశద్వాదశస్కంధములు నీతని కృతులు గలవు. శృంగారదీపిక, రతిరహస్యము, సను నామములతో సంస్కృతభాషనుగల కామశాస్త్రగ్రంథగద్య మీతని గద్యముతోఁ గొంత పోలుచున్నది. ఆ గద్యమిది "ఇది సర్వవిద్యానవద్యసహజసారస్వత చంద్రనామాంక రామవిద్వన్మణికుమార హరిహరనామకవి విరచితాయాం శృంగారదీపికాయాం రతిరహస్యే." ఈ వరాహపురాణము కంబము మెట్టపురమునకుఁ గరణముగానున్న కొలిపాక యెఱ్ఱయమంత్రి కంకితము చేయఁబడినది.

ఈ యెఱ్ఱయమంత్రి కశ్యపగోత్రుఁడు. సర్వయప్రభుసంగాంబల పుత్త్రుఁడు తిరుమలనారాయణగురు శిష్యుఁడు. వీరి వంశవృత్తాంత ముదాహృత పద్యములఁ జూచునది.

వారాహ పురాణమును, దుళువ వీరనరసింహరాయల (కృష్ణదేవ రాయల తండ్రి) కంకితముగా నందిమల్లయ ఘంటసింగయ అను కవులు గూడఁ దెలిఁగించి యున్నారు.

(*b*) రాధామాధవవిలాసము.

RĀDHĀMĀDHAVAVILĀSAMU.

Foll. 208*a*—260*a*. Foll. 260 (*b*) is left blank

This is the same work as the one described under R No 343 *ante*. By Velidindla Vēnkatapatı.

The name of the scribe and the date of transcription are noted below as found at the end of the MS.

Complete.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చకఁగానిది. తప్పు లంతగా లేవు. శైథిల్య గ్రంథ పాతములు లేవు.

ఇది ప్రై. క్యా. ఆర్. నెం 343 రున వర్ణింపబడిన గ్రంథమే.

గ్రంథాంతమున—"పార్థివ సం॥ భాద్రపద బ ౯ శుక్రవారం సరికి కొడుకుళ్ల వెంకట సోమయాజులు . . వ్రాసుకొనెను" అని యున్నది.

R. No. 412.

Palm-leaf 15½ × 1¼ inches. Foll 47 Lines, 5 on a page. Mode of writing, good and correct. In good condition.

Purchased in the year 1917–18 from M.R Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

రుద్రాక్షమాహాత్మ్యము.

RUDRĀKṢAMĀHĀTMYAMU.

This Telugu Prabandha describes the sanctity of the Rudrākṣa bead worn in the neck by Saivites. The work was composed by Amalāpurapu Sannyāsikavi son of Kāśana of potter caste and was dedicated to God Pañcamukhēśvara worshipped in a shrine on the bank of the river Vēgavati near Sālūru (Vizagapatam district). The author was the disciple of Kaṭṭamūri Kāmēśvarārya.

Complete in three Āśvāsās.

Beginning:

శా. శ్రీమద్భూధరవల్లభప్రియసుతా చేతోభిరామున్ గుణో
ద్దామున్ సోము జటాభరార్పితసుధాధామున్ బృహన్నాము ని
ష్కామున్ నిస్తులపాదభక్తపటలీకల్పద్రుమారాము సు
త్రామారాతివిరాముఁ గోటిఖరరుద్ధామున్ బ్రశంసించెదన్.

క. కళ్యాణగుణోద్దామున్
కళ్యాణాన్వయలలాముఁ గళ్యాణకుభృ
త్తుల్యోజ్జ్వలధీరున్ సా
కల్యతఁ ద్రిపురారిదేశికప్రభు నెంతున్.

క. శ్రీకట్టమూరికులర
త్నాకరరాకాశశాంకు నభినవపుణ్య
శ్లోకున్ మద్విద్యాప్రదు
శ్రీకామేశ్వరగురున్ భజించెద నిపున్.

క. చారుకులాలకులాలం
కారున్ గౌరీశ్వరాంఘ్రికమలమిళిందా
కారున్ నిరహంకారు ను
దారున్ మజ్జనకుఁ గాశనాఖ్యు నుతింతున్.

* * *

గీ. శ్రీమదమలాపురాన్వయగ్రామణి యనఁ
గుంభకారకులంబున సంభవించె
మల్లికార్జుననాముఁడు మల్లికార్జు
నామలయశోభిరాముఁ డీయవనియందు.

గీ. ఆమహామహునకునంకమ్మయనెడు ప
యోజపత్రనయన కుద్భవించె
వసుధ న్యాయమార్గవర్తి నారాయణ
మూర్తి చంద్రికాభకీర్తి యగుచు.

క. ఆసూరివర్యులకు ల
క్ష్మీసతికుదయించి రుర్విఁ గేవలకరుణో
ల్లాసులు మల్లనకాశన . .

క. అందగ్రజుండు దుదారుఁడు
మందరధీరుఁ డఖిలార్థిమందారుఁడు బా
లేందుకళాధర పూజా
మందానందాంతరుండుమల్లన నెమ్మిన్.

మ. ఇలలోఁ బెంకెకులామృతాంబునిధి తారేశుఁ డనానొప్పు ని
శ్చల కామేశ్వరనామధీమణికి శ్రీచల్లాంబకున్ బుత్త్రికా
తిలకంబైన సుభద్రికాఖ్యయుతసాధ్వీన్ బెండ్లియాడంగ న
చ్చెలిభక్తిన్ నిజభర్తతో ననుగమించెన్ బెద్దలౌరా యనన్.

క. పెనుగుదిటి వంశపావనుఁ
డనఁదగు లింగనకుఁ బాపమాంబికకు నిలన్
దనయ యగు గంగమాంబిక
యనుసతి నివరించెఁ గాశనాహ్వయుఁ డెలమిన్.

గీ. ఆవధూవరులకును నిజాత్మభవులు
ముగురుతనయులు నల్వురిమ్ముగ జనించి
రందులోఁ బూర్వజుండు చిన్నయ్యతదను
జుండు సోమాఖ్యుఁడాతనిసోదరుండు.

క. ఫాలాక్షచరణసేవా
లాలసుఁడన్ గన్నమాకళత్త్రాన్వితుఁడన్
లాలితసుగుణనికాయో
ద్వేలుఁడ సన్న్యాసి నామధేయోజ్జ్వలుఁడన్.

సీ. పొన్నమండకులాబ్ధిపూర్ణేందుఁ డగు గుర
వయ్యకు నంకమయను సతికిని
దనుజన్ములిర్వురు జనియించి రుర్విలో
పలవినాయక వీరభద్రులనఁగ
గంగాధరయ్య శ్రీకరశరభయ్యయు
నాదయాకరులలో నగ్రజుండు
గంగాధగయ్య నన్నుంగ నెమహాదమ
లాపురీవంశప్రదీప సద్గు
ణాఢ్యసన్న్యాసిసుకవి రుద్రాక్షఫలమ
హాత్మ్య మింపుగఁబద్యకావ్యమురచింపు

మనియనుజ్ఞయొసంగఁదదాజ్ఞఁ బూని
చెప్పఁదొడఁగితి నేముక్తి సిద్ధికొఱకు.

క. భూలోకనాకమనఁదగు
సాలూరు పురోపకంఠసద్వేగవతీ
కూలోద్యానవనాంతర
ఖేలనరతుఁ బంచముఖుని గిరిధరసఖునిన్.

క. కృతిపతినొనరిచి ప్రాసవి
రతిగణనియమంబు లెఱుఁగ రక్షింపు ముమా
పతి యంచు వేఁడి ముదమునఁ
జతురత్వమెలర్పఁ జేతుషష్ఠ్యంతంబుల్.

End:

మాలినీ. అమృతకరకిరీటా యార్యదీనారకూటా
సమధికవృషఘోటాస్స్వర్ణదీసిక్తజూటా
కమలభవకరోటా గాఢపశ్యల్లలాటా
సమరజితనిశాటా జాంబవత్కాలకూటా.

Colophon:

ఇది శ్రీమత్పంచముఖేశ్వరచరణారవింద నిష్యందన్మరందధారాభి నందితేందిందిరాయమాణమానసవైభవ కాశనాఖ్యతనూభవ శ్రీమదమలాపురాన్వయపయఃపయోధిరాకాసుధాకర సమస్తగుణాకర సకలసుకవిజనవిధేయసన్న్యాసినామధేయవిరచితంబైనరుద్రాక్షఫల మాహాత్మ్యం బను శైవకథయందుఁ దృతీయాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

కుమ్మరకులమువాఁడగు నమలాపురపు సన్న్యాసికవి మూఁడాశ్వాసముల యీగ్రంథమునకుఁ గర్త. రుద్రాక్ష మాహాత్మ్యమిందు వర్ణింపఁబడినది. సాలూరు పురము దగ్గఱ వేగవతీనదీతీరమున వెలసిన పంచముఖేశ్వరస్వామి కిది సమర్పింపఁబడినది. సాలూరు విశాఖపట్టణమండలమందున్నది. ఈ కవి కట్టమూరి కామేశ్వరార్యుని శిష్యుఁడు; ఈ తని వంశవృత్తాంతము దాహృతపద్యములఁ బట్టి యెఱుఁగునది.

R. No. 413.

Palm-leaf. 15⅝ × 1⅛ inches. Foll. 31. Lines, 6 on a page. Mode of writing, good but contains plenty of mistakes. In fairly good condition.

Purchased in the year 1917-18 from M R Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

సిరియాళచరిత్రము.

SIRIYĀLACARITRAMU.

A Prabandha narrating the story of the Tamil Śaiva saint Śiruttoṇḍanāyanār (vide a Dvipada work under R No. 278 *ante*). The author of the work is Gaṅkipāṭi Tammaya.

Complete in three Āśvāsas

Beginning:

ఉ. శ్రీనగమందిరుండనుజశిక్షు మహోన్నతుఁ బార్వతీశ్వరున్
భానుమహోగ్రదీప్తనతభక్తగృహాంగణపారిజాతమున్.

*   *   *   *

సీ. శివకవీశ్వరులను జిత్తంబునం గొల్చి
నందిశో (?) మేశు నమస్కరించి
పిడుపర్తి బసవన్నఁగడఁ బ్రస్తుతులుచేసి
తత్పుత్త్రు సోమయ్యఁదలఁచితలఁచి
బాణమయూరులఁబ్రస్ఫుటాంజలిచేసి
కాళిదాసాదులఁగాంక్షచేసి
శ్రీహర్షమఖువసు సేవించి పూజించి
వాల్మీకులకుఁ జేసివందనంబు
పూనికొలిచెదబమ్మెర పోతవిభుని.

End:

దేవదేవమునీంద్రవందిత ద్విరదచర్మవిచేలనా
భావజాంతక త్రిపురభంజనభక్తమానసరంజనా
జీవితేశ్వర భూతనాయక సింధుతూణగిరీశ్వరా
కోవిదస్తుతవృజినదూరిత కోటిసూర్యప్రకాశితా.

Colophon:

ఇది శ్రీమద్గురుసిద్ధవీరేశ్వరవర ప్రసాదలబ్ధ కవితాసామ్రాజ్య ధురంధర ఘనయశోబంధుర సమధిక వీరశైవాచారనిదాన గంకిపాటి

లింగనామాత్యపుత్త్రితమ్మయనామధేయ ప్రణీతంబైన సిరియాళ చరిత్రంబన్నకావ్యంబున సర్వంబును దృతీయాశ్వాసము.

(ఖ-ఖ.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు మెండు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

సిరియాళచరిత్రమను నీమూఁడాశ్వాసముల నీరసప్రబంధము గరికెపాటి తమ్మయకవిచే రచియింపఁబడినది. చిఱుతొండఁడను వీరశైవుని చరిత్రమిందు వర్ణింపఁబడినది. ఆర్. నె 278 రున వర్ణింపబడినది. వేఱు. ఇది వేఱు.

R No. **414**.

Palm-leaf. 16¼ × 1⅜ inches. Foll. 178. Lines, 6 or 7 on a page. Mode of writing, good and fairly correct. In an injured condition. Many leaves are broken here and there.

Purchased in the year 1917-18 from M.R.Ry Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

రాఘవపాండవయాదవీయము, సటీకము.

RĀGHAVAPĀNḌAVAYĀDAVĪYAMU WITH COMMENTARY.

The stories of Rāma, the Pāndavas, and Śrī-kṛṣṇa are narrated in this Prabandha wherein the stanzas and the passages are so written as to give three different meanings so as to suit the context of each of the three stories. The author is Ayyagāri Vīrabhadra, son of Sōmanārādhya of Kauṇḍinyasagōtra.

Complete in three Āśvāsas.

Beginning:

శా. శ్రీమచ్ఛైలసుతాపయోధరతటీ శ్రీచందనార్ద్రీకృతో
దారోరస్థ్సము భూషణాయిత పాతాళంబుశార్ఙ్గిస్వయం
భూమాణిక్యకిరీటరాజితపదాంభోజాతయుగ్మంబును
త్రామాదిత్రిప తత్త్వము పరబ్రహ్మంబు భావించెదన్.

ఉ. హారికిరీంద్రవిగ్రహవిహారికి నాశ్రితబృందదుఃఖసం
హారికి ధూతదేహనివహారికిఁ గౌస్తుభసంజ్వలన్మణీ

హారికిహస్తపద్మగమహారికి సాగరబాలికామనో
హారికి వాహనత్పణపహారికి శౌరికిఁ గేలుమోడ్చెదన్.

* * * *

సీ. కౌండిన్యగోత్రరాకానిశాకరుఁడౌచు
బహుయామములు రవిబద్ధుఁజేసి
యొప్పారుశివదేవయోగియు మొదలైన
యారాధ్యులుదయించి రకురలమున
గౌరనారాధ్యుండు మీఱె నాతనికివి
శ్వేశ్వరుండుదయించె నెలమినతని
కుదయించె సుతుఁడు మృత్యుంజయుం డతనికి
సోమన్నయుదయించె సుగుణశాలి
యతనికాత్మజులగుచుఁ జల్లమ్మయందు
నీవు రామేశ్వరుం డుదయించినారు
నీవుమత్కృత్తుఁడవుగాన నిఖిలశుభము
లొసఁగెద భవత్ప్రబంధంబు నొసఁగు మాకు.

* * * *

క. నేటుఁగబాటిలు బత్తుల
గాటపుమదుల నెదుతమ్మిగమిఁ ద్రిమ్మఱుబ
త్తేటికి నీటగుదోసము
మీటించెడి కొండపీటిమేటికిబత్తిన్.

వ. అంకితంబుగా నారచియింపంబూనిన రాఘవయాదవపాండవీయంబను మహాప్రబంధంబునకుఁ గథాక్రమంబెట్టిదనిన.

End:

(సుగంధి). పక్కజక్కనెక్కచొక్క బల్లిదుండుతూపుగాఁ
జొక్కమైన పుడమియల్లు చొక్కటంపుఁదేరుగా
నిక్కుఁజెవుల వాపురౌతు నెలవుకొండవిల్లుగా
ముక్కటికలరక్క సులను మోదినట్టిపోటరీ.

Colophon:

ఇది శ్రీమదుమా రమణీరమణ రమణీయకరుణా కటాక్షవీక్షణ లబ్ధకించిద్గీర్వాణాంధ్రవిద్యాపరిచయ అయ్యగార్యన్వయ కౌండిన్యసగోత్రపవిత్ర సోమనారాధ్య పుత్త్రసుజనవిధేయ వీరభద్రనామధేయ ప్రణీ

తంబైన రాఘవపాండవయాదవీయంబను మహాప్రబంధంబునందు సర్వంబును దృతీయాశ్వాసము.

సమగ్రము. వ్రాంత చక్కనిది. తప్పులు లేవు. శైథిల్యము మిక్కిలి. గ్రంథపాతములుండును.

రాఘవ పాండవ యాదవీయమను నీత్ర్యర్థిప్రబంధమున రామ, పాండవ, శ్రీకృష్ణచరిత్రలు ప్రసంగించి వర్ణింపఁబడినవి. కౌండిన్యగోత్రుఁడగునయ్యగారి వీరభద్రకవి కర్త. ఈతఁడు సోమనారాధ్యుని కొడుకు. ఇందుఁ బద్యములకుఁ డిప్పణికూడ వ్రాయఁబడినది. ఈ టిప్పణికూడ గ్రంథకర్తృకృతమే కావచ్చును.

R. No. **415**.

Palm-leaf. $15\frac{5}{8} \times 1\frac{3}{8}$ inches. Foll 100. Lines, 5 or 6 on a page. Mode of writing, fair but fairly correct. In injured condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu gāru of Vizagapatam.

తత్త్వసంగ్రహరామాయణము.

TATTVASAṄGRAHARĀMĀYAṆAMU.

This Prabandha was rendered into Telugu from Sanskrit by Ākoṇḍi Vēṅkaṭakavi, son of Jagannāthabudha of Āśvalāyanasūtra.

Contains the Sundarakāṇḍa only.

Beginning:

క. శ్రీమజ్జాంబవతీయువ
తీమణి మణితస్వనశ్రుతిప్రోద్గతభూ
ర్యామోదవికసదురుకరు
ణామాధ్వీభరితహృద్వనజహారికృష్ణా.

గీ. అవధరింపుము శౌనకాద్యఖిలమౌని
జనులకాసూతుఁ డిటుదెల్పె శర్వుఁజూచి
యనిలసుతుఁడంతఁ దానేమియాచరించెఁ
దెల్పుమని గౌరివేఁడ నద్దేవుఁడనియె.

End:

మాలిని. హరిహయసుతమోదార్థాదరాత్తప్రతోదా
పరపరిభవభేదాపాదనాస్త్రప్రభేదా

వరబుధనుతివాదాస్వాదనోద్య ద్వినోదా
హరిముఖసవనాదాహ్లాదనాత్మప్రసాదా.

Colophon:

ఇది శ్రీమదాశ్వలాయన సూత్రా (?) త్రపవిత్ర శ్రీమదాకొండి వంశార్ణవపూర్ణిమాత్రేయ సూరిజనగేయ శ్రీమజ్జగన్నాథనామధేయ విద్వత్సుతబుధవితతహిత శ్రీరామభద్రకృపారసాస్వాదితఘనకవిచంద్ర కళానిధాన శ్రీవేంకటాభిధాన ప్రణీతంబైన శ్రీమత్తత్త్వసంగ్రహరామాయణంబున సుందరకాండంబు నేకాశ్వాసము.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదికాదు. తప్పులు లేవు. శైథిల్య మెక్కువ కలదు. గ్రంథపాతములుండును.

సంస్కృతమున నున్న తత్త్వసంగ్రహరామాయణమునకు కొండి వేంకటకవి చేసిన తెలుఁగుసేఁతలోనిది సుందరకాండమాత్రము. కవి ఆశ్వలాయనసూత్రుఁడు. జగన్నాథబుధుని కుమారుఁడు.

R. No. 416.

Palm-leaf. 17¼ × 1⅜ inches. Foll. 312. Lines, 6 or 7 on a page. Mode of writing, good and fairly correct. In fair condition.

Purchased in the year 1917–18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu gāru of Vizagapatam.

నారదీయపురాణము.

NĀRADĪYAPURĀṆAMU.

A translation into Telugu Prabandha of the Sanskrit Upapurāṇa of this name, by Allāḍa Narasiṁhakavi, son of Cennayāmātya of Kaśyapagōtra and disciple of Kañcarla Koṇḍamācārya, whose ancestor, Kēśavācārya, is spoken of as having propogated the Rāmānujamata at Ēkaśilānagara. The author speaks highly of Śrīvaisṇava religion.

Complete in eight Āśvāsas.

Beginning:

శా. శ్రీమైనుండుయువాంబుదంబు యమునాసింధూర్మిగా హార్ద్రమై
ఖ్యామింజెంది నిజాప్తబంధువయియొప్పంగేకిభవ్యాంగముల్

దాశార్థి ధరియించెనోయన శిఖోత్తంసత(ల)లాంఛనుండై
శ్యామాత్యంతమనోజ్ఞమూర్తి యగుకృష్ణస్వామి నన్నేలుతన్.

* * * *

సీ. లక్ష్మీసమాఖ్యయాలలనచే గృహమేధి
భావంబుచేఁజాలఁ బ్రబలినాఁడ
కలితవైభవులు సింగన్నయనంతుండు
నాదిగాఁ బుత్త్రుల నందినాఁడ
శోభితాపస్తంబ సూత్రపవిత్రకీ
ర్తిస్ఫూర్తిచేత వర్తిల్లినాఁడ
అఖిలవైష్ణవరహస్యార్థోపదేశంబు
లనుపమభక్తిమై నందినాఁడ
గీ. నందనందనపూజ నానందవార్థి
నోలలాడుచు సద్గోష్ఠి నున్నవాఁడ
సూరిమాన్యుఁడ నల్లాడ నారసింహ
నామకుఁడ సంతతగురు ప్రణామకుండ.

సీ. ఏదేశికాగ్రేశుఁ డిద్ధబుద్ధిస్ఫూర్తి
బ్రహ్మరాక్షసులశాపం బడంచె
ఏదేశికోత్తముం డెదిరించి గెలిచిన
శక్తికిఁ జక్రాంకశక్తి యొసఁగె
ఏదేశికాధ్యక్షుఁ డేకశిలాపురి
నిజమతం బంతయు నిర్వహించె
ఏదేశికశ్రేష్ఠుఁ డాదియై రామాను
జాచార్యవిజయ ధ్వజాంకమయ్యె
నతఁడు వైష్ణవ పీఠసింహాసనస్థుఁ
డుభయవేదాంతవిద్యా మహోన్నతుండు
శుద్ధసాత్త్వికధర్మప్రసిద్ధ కీర్తి
శాలి కంచర్ల కేశవాచార్యమౌళి.

End:

మాలిని. కుముదహితకులేశా కోటిసూర్యప్రకాశా
విమలకమలనేత్రా విస్ఫురన్నీలగాత్రా
భ్రమరచికురజాలా భక్తచిత్తాబ్జఖేలా
సమదఖలవిదారీ సర్వలోకాప(ర్తి)హారీ ![కోపకారీ ?]

Colophon:

ఇది శ్రీమత్కంచర్లకొండమాచార్య పాదారవిందమిళిందాయమాన చెన్నయామాత్యపుత్త్రకశ్యపగోత్రపవిత్ర శ్రీమదల్లాడనారసింహప్రణీతం బైననారదీయపురాణంబునందు సర్వంబు నష్టమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

సంస్కృతమునఁగల నారదీయమను నుపపురాణమున కిది తెలుఁగు. అల్లాడ నరసింహాకవి దీనికిఁ గర్త. ఈతఁడు చెన్నయామాత్యుని కొడుకు. కశ్యప గోత్రుఁడు. కంచర్ల కొండమాచార్యుల శిష్యుఁడు. వైష్ణవమతాభిమాని. ఈ కొండమాచార్యుని వంశకర్త కేశవాచార్యుఁడు ఏకశిలానగరమున వైష్ణవమతమును వ్యాప్తపఱిచినాఁడట.

R. No. 417.

Palm-leaf. $14\frac{1}{2} \times 1\frac{5}{8}$ inches. Foll, 38. Lines, 6 on a page. Mode of writing, fair but not correct. In fairly good condition. Many leaves are not found.

Purchased in the year 1917-18 from M R.Ry, Niḍadavōlu Sundaram pantulu gāru of Vizagapatam.

చిత్రాంగదవిలాసము.

CITRĀṄGADAVILĀSAMU.

A composition in the Yakṣagāna form narrating the story of the prince Dharmāṅgada who was born as a serpent but subsequently assumed the human form by the endeavours of his wife. The author is Ayyagārı Vīrana.

Breaks off in the 3rd Āśvāsa.

Beginning:

క. శ్రీకాశీవ్యాదయేశ ది
వాకరకోటిప్రకాశ వాసవనుత భ
క్తాకరసుగుణాకర శశి
శేఖర హర భవవినాశ శ్రీవిశ్వేశా!

వ. అని యిష్టదేవతాప్రార్థనంబుచేసి.

గ్జితనిజధామం బగుటన్
ప్రతిపత్తి విశేషమగుచుఁ బాటిలుననుచున్.

ఉ. చేయరె తొల్లి సత్కవు లశేషపురాణములుం దెలుంగునన్
[దీ]నియితిహాస మెందు రచియింపమి తావక పుణ్యమెంత యా
మ్నాయ చతుష్కసారము సనాతనగారుడ సంహితాశతా
ధ్యాయి తెనుంగు సేయనాకఁ దర్హుఁడె నేఁటికవీంద్రకోటిలోన్.

మ. హరిదాసక్షితిపాలశేఖరుఁడు కృష్ణాంబాసతీరత్నముల్
చిరకాలంబు రమేశుఁగూర్చి రహిఁ బూజింపంగఁ బూర్వార్జిత
స్థిరపుణ్యంబిది నీస్వరూపమయి మించెం గాన యీభాగ్యమి
ద్ధరపై నన్యులకేలకల్గు వరదేంద్రా! దానచింతామణీ!

* * * *

మ. తెలుఁగుంబిజ్జలరాజశేఖరునికీర్తిస్తోత్రగాథావళుల్
తలమే యెన్నఁగఁ గల్గె రంగవిభుఁ డేతద్వంశవిస్తారుఁడై
బలవత్సంగర రంగభీమధరణీపాలావళీసింహుఁడై
లలనానంగకళాతిశాసహానఖలత్ఖడ్గ బాహాగ్రుఁడై.

క. ఆరంగవిభునితనయుఁడు
శ్రీరంగాధీశ్వరాంశ సిద్ధాకృతియై
శ్రీరంగదైవభవుఁడై
శ్రీరంగప్రభుఁడు వెలసె స్థిరశౌర్యమునన్.

క. ఆకట్టరంగవిభునకు
నాకద్రుమపంచకంబనఁగ గుణరత్న
శ్రీకరనీరాకరమహి
మాకరులై వెలసిరేవురాత్మజులెందున్.

సీ. ఛత్రాతిపైనాలయెత్రా యొలిచెఁ గట్ట
క్షత్రాజనుచరిపుల్ కంపమెసఁగ
ఉద్ధిరాజులలోన నద్దిరాపేరెందుఁ
బెద్దిరాజుకునన్న పద్దువెలయ
శరదాగమారూఢ శరదాభినుతకీర్తి
హరిదాసరాజశేఖరుఁ డనంగ
రఘునాథతేజోని రఘుసాధితారాతి
రఘునాథరాజన్న రవణమెసఁగ

ఇచ్చి రాకున్నఁ బిలిపించి యిచ్చురాజు
లచ్చిరాజని యర్థిజాలంబు పొగడఁ
గట్టరంగేశ గర్భముక్తాఫలములు
గలిగి రేవురువారిలో నలఘుయశుఁడు.

Colophon:

ఇది శ్రీవేంకటేశ్వరవరప్రసాదాసాదితచాటుధారాసిరాఘాటసగస చతుర్విధచతురకవిత్వరచనాచమత్కారసకలవిద్వజ్జనాధారకట్టహరిదాసరాజగర్భాబ్ధిచంద్రవరదరాజేంద్రప్రణీతంబైన గారుడపురాణశతాధ్యాయి శ్రీరంగమాహాత్మ్యంబను మహాప్రబంధంబునందు సర్వంబును దశమాశ్వాసము సంపూర్ణము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది కాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

శ్రీరంగమాహాత్మ్య మను పేరి యీ పదియాశ్వాసముల రసవత్ప్రబంధము గరుడపురాణమందలి శతాధ్యాయి శ్రీరంగమాహాత్మ్యమునకుఁ దెలిఁగింపు. కర్తకట్ట వరదరాజను క్షత్రియుఁడు. హరిదాసరాజునకును గృష్ణాంబకును గుమారుఁడు. కరికాల చోడఁడు, తెలుంగుబిజ్జలుఁడు తమ వంశమున పూర్వులని యీతఁడు చెప్పుకొన్నాఁడు. ఈ కవి యింతకుముందు పరమభాగవతచరిత్ర మనుప్రబంధమును రచియించెనఁట! వీరి వంశవృత్తాంతాదిక ముదాహృతపద్యములఁబట్టి యెఱుఁగనగు నది.

R. No. 419.

Palm-leaf. Size, 13¾ × 1¼ inches. Foll 25. Lines, 6 on a page. Mode of writing, good but fairly correct. In good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu gāru of Vizagapatam.

ఇల్లమనాయకేంద్రశతకము.

ILLAMANĀYAKĒNDRAŚATAKAMU.

A centum of stanzas in Sīsa metre invoking on one Ciḍi Illamanāyaka, the blessings of Śrī Kṛṣṇa whose erotic sports are incidentally described in the first four lines of each stanza. The poem is composed of sweet little Telugu words but the name of the author is not known.

Complete.

Beginning :

సీ. సిరులపై కమ్ములసిరులఁ బిసాళించు
జిడ్డు సంద్రము పుట్టుదొడ్డ కెంపు
కన్నులసింగాణి సాన్నినిఁ గన్నకెం
దలిరుటాకుం బోఁడిగల వెడంద
బొమ్ము నీలపుతాలు తమ్మి కెంపులమాని
కాలుపచ్చల పుల్గురాలు మూల
రాలుగీలు కొలుపు మేలిమి బంగరు
సందికడెములఁ బెంపొందు నలుబు
జములు ధరియించి దేవకీసతికిఁ బొడము
చిన్ని కృష్ణుఁడు నీకిడు సిరులగములు
అరికరి మృగేంద్ర ! చీడికులాబ్ధి చంద్ర !
నవ్యగుణసాంద్ర ! యిల్లమనాయకేంద్ర !

End ;

సీ. అంభోజనీపగీరంభణక్రియ చేతఁ
గొఱలుచునుండెడు కువలయారి
కుణదానితంబినీమణిసుఖవారాశి
నోలాడుచున్న మహాత్ములారి
సకలగీర్వాణ సంచార విభ్రాజిత
సానుకులాచలసంచయంబు
వివిధపయోరాశి వేష్టితనవఖండ
మండితమగు మహీమండలంబు.
నెంతగాలంబు సుస్థితి నిరవునొందు
నంతగాలంబు నీకృతియలరుగాత
నరికరి మృగేంద్ర! చీడికులాబ్ధిచంద్ర !
నవ్యగుణసాంద్ర ! యిల్లమనాయకేంద్ర ! ౧౩౩.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది శ్రీకృష్ణుని శృంగార విలాసవర్ణనపూర్వకముగా, చీడియిల్లమ నాయకుని యాశీర్వచనమై ముగియు సీసపద్యముల శతకము. చకరాని తెలుఁగుఁబలుకులచే హృద్యమయిన యీ శతకమునకుఁ గర్తయెవ్వరో తెలియదు.

R. No. 420.

Palm-leaf. Size, 15 × 1⅝ inches. Foll. 9. Lines, 8 on a page. Mode of writing, fair and fairly correct. In good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram pantulu gāru of Vizagapatam.

కందుల చినవెంకన్నశతకము.

KANDULA CINAVEṆKANNAŚATAKAMU.

A centum of stanzas (Kanda metre) eulogizing one Kandula Cinavenkanna of Bērisetti caste, composed by Rēgulagaḍḍa Sāmbaśivakavi, son of Jōgāmba and Gōpana.

Complete in 103 stanzas.

Beginning:

క. శ్రీ గౌరీవాఙ్నాథుల
కేగణపతి యిష్టసిద్ధులిచ్చిమని పెనో
యాగణపతి మీకీవుత
వేగరిమఁ గందులచిన వేంకన్నార్యా!

End:

క. శ్రీరమణచరణవినత
శ్రీరేగులగడ్డ సాంబశివ కృతకృతి యా
తారార్కముగఁ జెలఁగుఁదగ
ధీరతగాను కందుల చిన వేంకన్నార్యా!

క. ధీగుగు హిత సాంబశివుఁడ
రేగులగడ్డాన్వయుండ శ్రీమజ్జోగాం
బాగోపనకూఁడఁజేసితి
వేగృతిగాను కందుల చినవేంకన్నార్యా!

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

"కందుల చిన వేంకన్నార్యా" యను మకుటముతో ముగియు నీ కందపద్య శతకము నీతిస్తుత్యాత్మకము. కర్త రేగులగడ్డ సాంబశివ కవి. జోగాంబాగోపనల కొడుకు. ఈ కందుల చిన వెంకన్న బేరిసెట్టియఁట!

R. No. 421.

Palm-leaf. Size, 14⅝ × 1⅜ inches. Foll. 55. Lines, 8 on a page. Mode of writing, fair but correct. In good condition.

Purchased in 1917–18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu gāru of Vizagapatam.

రాఘవచరిత్రము.

RĀGHAVACARITRAMU.

A poem describing the story of the King Raghu of the solar dynasty, by Kavirāyani Rāmabhadrakavi. It is based on the portion of Kālidāsa's Raghuvaṁsa dealing with this narrative.

Complete in 3 Āśvāsas.

Beginning:

ఉ. శ్రీకరుణార్ద్రసైకపరచిత్తుఁడు పల్లవకోమలాత్ముఁడు
ల్లోకనమత్వికోత్సవకరుండు సుమోజ్జ్వలవాసనాగుణ
శ్రీకమనీయమూర్తియు వశీకృతలోకుఁడతిప్రవృద్ధనా
ళీకదయుండు మాధవుఁడలీనశుభాంకురదాయి గావుతన్.

క. స్థాణునకు నిఖిలభూత
స్థాణునకుపచారవిధి సమాదరపరగీ
ర్వాణునకు మునిసులభని
ర్వాణునకుఁ గృతాదిదానవత్రాణునకున్.

End:

చ. అని విజయంబుఁ గైకొని ప్రియాన్వితుఁడై యరుదెంచినట్టి నం
దనుఁ గని గారవించి ప్రమదంబున నాత్మకుటుంబభారమా
తని పయి నిల్పి మోక్షపదతత్పరుఁడయ్యె రఘుక్షితీశుఁడా
య్యనకులధుర్యుఁ డబ్బిన గృహంబున నిల్తురె సూర్యవంశజుల్.

మాలిని.

పురదనుజవిదారీ పూతగంగాంబుధారీ
సరసగుణవిహారీ శైలజాచిత్తహారీ
శరనిధిసునిషంగా శాంతమార్గానుషంగా
కరకలితకురంగా గర్వహీనాంతరంగా.

Colophon:

ఇది శ్రీమత్పార్వతీపరమేశ్వర వరప్రసాదాసాదిత కవితాభిరామ భద్రకవిరాయని రామభద్రకవి ప్రణీతంబైన రాఘవచరిత్రంబను మహా ప్రబంధంబునందు సర్వంబును ద్వితీయాశ్వాసము.

(వి-వి.)—

సంపూర్ణము. మూడాశ్వాసములు. వ్రాత యొక తీరున నున్నది. తప్పులు లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఈ ప్రౌఢ ప్రబంధమును కవిరాయని రామభద్రకవి రచియించెను. ఇందు రఘు మహారాజు వృత్తాంతము వర్ణింపబడినది.

R No. 422.

Palm-leaf Size, 15¾ × 1½ inches. Foll. 32 Lines, 6 on a page. Mode of writing, fair but incorrect In fairly good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niadadavōlu Sundaram pantulu gāru of Vizagapatam.

సోమవారవ్రతమాహాత్మ్యము (ద్విపద).

SŌMAVĀRAVRATAMĀHĀTMYAMU (DVIPADA).

This is the same work as the one described under R No. 242 (*n*) *ante.*

Complete.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాత యొక తీరుననున్నది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతము లంతగా లేవు.

ఇది ట్రై. క్యా. ఆర్. నెం 242 (*n*) రున వర్ణింపబడినదే. కర్త యెవ్వరో తెలియరాదు.

R. No. 423.

Palm-leaf. Size, 17 × 1½ inches. Foll. 51. Lines, 8 on a page. Mode of writing, fair but incorrect. In injured condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu garu of Vizagapatam.

లక్ష్యసారము.

LAKṢYASĀRAMU.

A treatise in Yōga and Vēdānta dealing with the nature and characteristics of the various kinds of Yōga, such as, Sāṅkhya, Tāraka, Amanaska, Rājayōga, etc, and of Samādhisiddhi, etc. The author is Rāja, son of Kōṭannamantri of Parāśaragōtra and disciple of Prativādibhayaṅkara Vēdāntacinmaya.

Complete in 2 Āśvasas.

Beginning:

సీ. నీలమేఘమువంటి నిర్మలతనువు పై
భసితాంగరాగంబు ప్రబలువాని
కాంచన ప్రభగల్గు ఘనజటాభారంబు
. . . తోమలయువాని
రూఢిరెకిర్యయు వెల్గురుద్రాక్షహారముల్
కంఠధామంబునఁ గల్గువాని
నాదబిందు కళాంతనవ్య దివ్యప్రభ
నిలయంబుతాన యైని . . . వాని.

గీ. పరమహంసస్వరూపుఁ బ్రఖ్యాతయశుని
నారదానుగ్రహము నొందినట్టి ఘనుని
శ్రీ గురుస్వామియైన శ్రీచిన్మయులను
బరమభక్తితో సతతంబుఁ బ్రణుతిచేతు.

వ. మఱియు ;

End:

మాలిని :—

అమలకమలనేత్రా! అంబుదశ్యామగాత్రా
విమలఘనచరిత్రా విశ్వమాతాకళత్రా
అమితగుణపవిత్రా ఆర్యసద్బృందస్తోత్రా.

Colophon.

ఇది శ్రీరామచంద్రవరప్రసాదలబ్ధకవిత్వరచన సుకవిజనబుధారాధనచిత్తపరాశర గోత్రపవిత్ర శ్రీమత్ప్రతివాది భయంకర వేదాంత చిన్మయగురు పదధ్యానపారీణ కోటన్నమంత్రితమాభవ రాజనామాంకితప్రణీతంబైన లక్ష్యసారంబను శ్రీ వేదాంత ప్రబంధంబునందు ధర్మ

రాజునకు నారదుండు జ్ఞానభక్తి వైరాగ్యయుక్తంబైన పూర్ణకుంభకధ్యాన యోగసమాధి లక్షణంబులన్నియును నెఱింగించుటయును హృదయగ్రంథి విచ్ఛేదనంబునన్నది సర్వంబును ద్వితీయాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. తప్పులున్నవి. శైథిల్యము మిక్కిలి. గ్రంథపాతములున్నవి. గ్రంథారంభము నాల్గు మూఁడాకులు మిక్కిలి తునిగిపోయినవి.

లక్ష్యసారమను పేరుగల యీ వేదాంత గ్రంథమున సాంఖ్యతారకా మనస్క రాజయోగ సాధన లక్షణములు సమాధిసిద్ధి మొదలగు యోగ వేదాంత విషయములు ప్రతిపాదింపఁబడినవి. కర్త రాజన్న. కోటన్న మంత్రికొడుకు. వేదాంత చిన్మయగురుని శిష్యుఁడు.

R. No. 424.

Palm-leaf. 13¼ × 1⅛ inches. Foll. 44 Lines, 6 on a page. Mode of writing, good and correct. In good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam

ర్మగోచరిత్రము.

DHARMAGŌCARITRAMU.

A Prabandha in a single Āśvāsa narrating the story of how a cow seized by a tiger kept its word to return after milking its calf and how they all obtained salvation. The author is Saṅkhula Cōḍaya, son of Śankarāmba. He salutes God Viśvanātha worshipped in the shrine at Narasipura, which may probably be the same as Narasipaṭṭaṇa in the Vizagapatam district.

Complete.

Beginning:

ఉ. శ్రీనగజాను ధారనము చేఁదగు దుర్విషశోష జిహ్వాకిం
పైనరుచుల్ రచింప ననలాక్షశిఖోష్ణము నెంచి మించి గం
గానదితుంపరల్ గురియఁ గాంతలచేఁ దనుతాప మోర్చు మే
ఘానిధి విశ్వనాథుఁడు సదామధురోక్తిఘటించుమత్కృతిన్.

అని కృతి . . . గావించి స్కాందపురాణంబున శంకర సంహితయందు ఉమామహేశ్వరసంవాదంబున గోప్రసంగంబునందు నాకర్ణయితిహాసంబు ధర్మగోచరిత్రనామంబున సూక్ష్మంబుగా రచియించెదఁ దత్కథావిధానం బెట్టిదనిన.

End:

మాలిని. విధివిధునుతిపాత్రా విద్వదంభోజమిత్రా
విధువిధికరభూషా విశ్వమాయావిశేషా
మధుమధురచిదర్థా మర్దితారాతిమూర్ధా
బుధవిబుధనుతాంహా భూరిదేవాఘసింహా.

Colophon:

ఇది శ్రీవిశ్వనాథదయోదయ లలితకవితాలతావితానస్ఫుటవాక్కుసుమమంజరీరంజిత కావ్యదివ్యాంగనాచికురనికర ప్రకటీకృత మధుకరాయమానమానస శంకరాంబాగర్భక్షీరపారావార సముత్పన్నసుధానిధాన శంఖులచోడయాఖ్యసత్కవీంద్రప్రణీతంబైన ధర్మగోచరిత్రమను నిర్మలపుణ్యప్రబంధంబునందు సర్వంబు నేకాశ్వాసము.

గ్రంథాంతమం దిట్లున్నది.—

"మన్మథసం॥ పుష్య బ 3 శుక్రవారం పగలు పదిగంటల ప్రొద్దెక్కేసరికి ప్రతిలోనున్న క్రమంగాను శంఖుల చోడయ్యా మనవడు నందీశ్వరాఖ్యునిచే సంపూర్ణంగా వ్రాయఁబడ మైన దీపుస్తకము."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

గోవ్యాఘ్రచరిత్రమను ప్రసిదకథయే ధర్మగోచరిత్ర మను పేర శంఖుల చోడయ యనుకవిచే నేకాశ్వాస ప్రబంధముగా రచియింపఁబడినది. ఒక గోవు పెద్దపులికిఁ జిక్కి సత్యమాహాత్మ్యముచే ముక్తినిబొందుట యిందలి కథాసారము. కవినిగూర్చి విశేషములు తెలియరావు. నరసిపురపు విశ్వనాథదేవుని స్తుతించినాఁడు. నరసిపురమనఁగా నరసీపట్టణ మగునేమో.!

R. No. 425.

Palm-leaf. 9⅜ × 1¼ inches. Foll. 89. Lines, 5 on a page. Mode of writing, fair but incorrect. In injured condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

గౌరీకల్యాణము.
GAURĪKALYĀṆAMU.

This Prabandha describes the marriage of Pārvati and Paramēśvara and the incidents leading thereto. It was composed by Maṅgaḷapalli Sūryanārāyaṇa, son of Vēṅkaṭēśvara of Hāritagōtra.

Complete in three Āśvasas but without the prefatory portion.

Beginning :

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నారచియింపంబూనిన గౌరీకల్యాణంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

మ. అమరస్త్రీజనగానఘూర్ణితదరీవ్యాప్తేందుకాంతస్రవ
త్కమనీయామలవారియుక్తదివిషద్గంగా సమాలోకన
ప్రమదాయాతమరుద్విమానయుత శుంభచ్ఛృంగసంఘంబుతో
హిమవంతుం డలరారు నుత్తరదిశం బృథ్వీధరాధీశుఁడై.

ఉ. ఆనగరాజుకూటములనంటుచు నేఁగెడు తారకాళి పం
చాననపోతశాతనఖరాగ్రహతద్విపకుంభనిర్గతం
బైన విశుద్ధమౌక్తికసమాజముగాఁ దలపోసి చెంచురా
చానలు చేరనేఁగ నవి చాగిన నివ్వరపోదు రచ్చరల్.

End :

క. నీతిజితాశన సంగర
భూతేశ వధూకదంబ పుష్పాస్త్రరిపు
క్ష్మాతలనాథ కిరీటమ
శీతల్లజకేసరాఘునిదితపదాబ్జా.

భుజంగప్రయాతము.

సురాధీశ సద్భోగ శుభ్రాంశుకీర్తి
సరోజాతసంభూతసామ్యారుబుద్ధీ
కురంగేక్షణా మారకోటిప్రకల్పా
దరీసంచరద్వైరిధాత్రీతలేశా.

Colophon:

ఇది శ్రీమదిష్టదేవతావరప్రసాదలబ్ధోభయ . . . . .
కవితాచాతురీధురీణాంతఃకరణమంగళపల్లివంశపయః . . . .
హారితసగోత్రాభరణ వేంకటేశ్వరతనూభవసూర్యనారాయణ.

(వి-వి.)—

కృత్యవతరణిక లేదు. వ్రాఁత తిన్ననిది. శైథిల్యము మిక్కిలి. గ్రంథపాతము లనేకముగా నున్నవి.

గౌరీపరిణయమను నీ మూఁడాశ్వాసముల ప్రబంధమునఁ బార్వతీ పరమేశ్వరుల వివాహకథ వర్ణింపఁబడినది. గ్రంథకర్త మంగళపల్లి సూర్యనారాయణుఁడు. వేంకటేశ్వరుని కుమారుఁడు. హారితసగోత్రుఁడు.

R No. 426

Palm-leaf 14¼ × 1⅛ inches Foll. 21. Lines, 6 on a page. Mode of writing, fair and correct. In injured condition.

Purchased in the year 1917-18 from M R Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam

ఐరావతచరిత్రము.

AIRĀVATACARITRAMU

A literary composition in the Yakṣagāna form narrating the same ory as is contained in the Airāvatacaritra described under R. No. 119 *ante*. The author is Daruvūri Appalācārya, son of Raṅgārya of Ātrēyagōtra. For further particulars about the author, see extracts given below.

Complete.

Beginning:

క. శ్రీసింహాచలవాసుం
డాసరసిజభవభవాఖిలామరవినుతుం
డాసరసిజాలయావిభుఁ
డాసర్వేశ్వరుఁడు హరిదయం బ్రోచు మముఁ

సౌరాష్ట్రి - దరువు త్రిపుట.

శరణు శరణు హరి!
శరణు శ్రీకమలామనోహర శరణు హరిగిరిమందిరా

శరణు నారదముఖమునీశ్వర హంసావళిభాస్కరా! శర॥ శర॥
పరమపూరుష పద్మలోచన పద్మనాభ జనార్దనా,
వరద దామోదర సుదర్శనధర ధరాధర శ్రీధరా! శర॥ శర॥

* * * * *

ద్విపద. శ్రీలకు నెలవయి చెన్నొందుచున్న
పాలమున్నీటికిఁ బ్రతియగుచున్న
యాత్రేయగోత్రంబు నందుద్భవించె
చిత్రంబుగా శ్రీనృసింహార్యమౌళి
యానవ్యగుణనిధి కాత్మజులైరి
శ్రీనివాసార్యులు శ్రీజగన్నాథ
వేంగళసుందర వినుతనామముల
సంగతి నొప్పెడు సద్గుణశాలు
లందు శ్రీశ్రీనివాసార్యశేఖరుని
సుందరియగుచును సొబగొందుచున్న
నరసమ్మగర్భంబు నను జన్మమొంది
నిరుపమగుణముల నెగడుచునున్న
నరసింహగురువరునకుఁ దమ్ములగుచు
మతిజగన్నాథార్యమౌళికి నగ్ర
జన్ములౌ రంగార్యజనశేఖరునకు
సన్మతి రంగాంబ సతియయ్యె మతియు
శ్రీమాధవుఁడమాడిరిఁ జెలఁగుచునున్న
యామహాత్ముల కగ్రపుత్రుండు
రహి శ్రీనివాసార్య రంగార్యులనఁగ
సహజన్ములరయ లక్ష్మణనామధేయుఁ
డును సర్వజనులు వేడుక నప్పలార్యు
లనఁగఁ బేర్కొనువాఁడ నాహరి పేరఁ గృతులు
దేవభాషను గొన్ని తెలుఁగున గొన్ని
ప్రావీణ్యమునఁ జేసి భక్తి నర్పించి
యనుదినియనిమతి నూహాతో నిప్పు
డొనరించు నైరావణోత్తమచరిత
మను నామమున నొప్పునది యక్షగాన
మొనర శ్రీనరహరి కొసఁగఁ దలంచి.

End:

క. దరువూరి యప్పలార్యుం
డరుదుగ నైరావణవ్రతాఖ్యానము తా
విరచించెను గురుభక్తికి
నిరవుగ నేతేటి పార్వతీ . . . .

Colophon:

వ. . . . . హయగ్రీవనిర్హేతుక కటాక్షలబ్ధో
భయభాషాకవిత్వ చాతుర్యోదార్యసకలకవిమిత్రాత్రేయగోత్రపవిత్ర
శ్రీనివాసా . . . . విధేయ దరువూర్యప్పలాచార్యనామధే
యప్రణీతంబగు నైరావత చరిత్రం బను యక్షగానం . . . .

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులు లేవు శైథిల్యము హెచ్చు.
గ్రంథపాతములున్నవి

పై. ఆర్. నెం 119 రున వర్ణితమగు గ్రంథమునందలి కథయే యక్షగానరూపమున దరువూరి అప్పలాచార్యకవి యిట్లు రచియించినాడు. కవి గూర్చి యుదాహృత గ్రంథభాగమునఁ జూచునది.

R. No. 427.

Paper. 10⅝ × 8⅛ inches. Foll 21. Lines, 20 on a page Mode of writing, good but in correct. In good condition.

Transcribed in the year 1917–18 from M R.Ry. Mantri Veṅkaṭasānnayya Gāru of Ākipūḍi, Kistna district.

వచనవిచిత్రరామాయణము.

VACANAVICITRARĀMĀYAṆAMU

This is the same work as the one described under R. No. 218 *ante.*

Incomplete. Contains the portion wanting in the MS. described under the above noted number

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథ పాతములు లేవు.

ఇది పై. ప్యా. ఆర్. నెం 218 రున వర్ణితమైన గ్రంథమున లేని ప్రారంభభాగము.

R. No. 428.

Palm-leaf. 14¼ × 1¼ inches. Foll. 150. Lines, 7 or 8 on a page. Mode of writing, fair and fairly correct. In fairly good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

సంకల్పసూర్యోదయము.

SAṄKALPASŪRYŌDAYAMU.

A Telugu rendering in the form of a Prabandha of the Sanskrit drama, Saṅkalpasūryōdaya of Vēdāntadēśika, which is an allegorical work in support of the Viśiṣṭādvaitavēdānta, like Kṛṣṇamiśrás Prabōdhacandrōdaya. The author is Rāyadappa Raṅgārāya, son of Subbamāmba and Annārāya. He bears the title Sarvajña The reading of this MS. in regard to the portion dealing with the acquisition of kingdom by the royal author varies from that found in the printed edition.

Contains ten Āśvāsas.

Beginning:

ఉ. శ్రీ తనయంకమందున వసించి మెఱుంగుతెఱంగు చూపవి
ద్యోతితశార్ఙ్గ మింద్రధనురున్నతిఁ బూనమునీంద్రచాతక
వ్రాతములం గృపాలలితవర్షమునన్ ముదమందఁ జేయుజీ
మూతసమానచారుతరమూర్తి ముకుందుఁడు మమ్ముఁ బ్రోవుతన్.

* * * *

శా. కందాళాన్వయదుగ్ధవారినిధిరాకాచంద్రునిన్ సంతతా
నందోపేతుని వేంకటాఖ్యుని రమానాథాంఘ్రిభక్తాగ్రణిన్
మందారేందుసమానకీర్తిధను నస్మద్దేశికాగ్రణ్యునిన్
గందర్పోజ్జ్వలసుందరాకృతిని వేడ్కన్ సన్నుతింతున్ మదిన్.

సీ. బహుసంస్కృతాంధ్రప్రబంధనిర్మాణవి
చక్షణుం డతిశుభలక్షణుండు
స్కంధత్రయాన్విత జ్యోతిషజ్ఞానవి
భ్రాజితుం డవనీశపూజితుండు
సత్యయుతాఖిలజనసన్నుతప్రియ
భాషణుండు దయావిభూషణుండు
కోటికలపూఁడిసత్కులపయోరాశిసు
ధాకరుం డుచితగుణాకరుండు

మైథిలీవల్లభాంఘ్రి తామరసభృంగ
రాయమాణసమగ్రాంతరంగుఁ డగుచు
నెఱు వేంకటకృష్ణాహితాగ్ని మత్పు
రోహితుని సన్నుతింతు సద్రూఢమతిని.

శా. తర్కవ్యాకరణాగమాంతముఖశాస్త్రద్రవ్యవిజ్ఞానబా
లార్కచ్ఛాటిత కామలోభమద మోహక్రోధమాత్సర్యసం
పర్కున్ శ్రీగరిమెళ్లవంశజుని దీప్యత్సుబ్బయాభిజ్ఞునిన్
గోర్కిన్ మత్కృతికిన్ సహాయుఁడగుటన్ గూర్మిన్ దలంతున్ [మహిన్.

*   *   *   *

గీ. వారిలోపల యనపోతవసుమతీశుఁ
డాదిరాజులతో సమమైనవాఁడు
శత్రుభూపాలకుల నెల్ల సంహరించి
రణము మడిపెను సంగ్రామరంగమునను

గీ. తర్కలంబున నుదయించె ధైర్యశౌర్య
వైభవైశ్వర్యగాంభీర్య వర్ణనీయుఁ
డగుచు సర్వజ్ఞనృపుఁడుభాగ్యాతిశయము
నం జయించును నిర్జరనాథుసేన.

*   *   *   *

మ. హరిపాదోద్భవులైన వెల్మదొరలత్యంతప్రతాపాఢ్యులా
దొరలం దెన్నఁగ రావువారు బలవంతుల్ మేటి సర్వజ్ఞభూ
వరుఁడా రావుకులీనులం దతనిసద్వంశంబునం బుట్టు స
త్పురుషు లాకరణజన్ములంచు గుణవంతుల్ మెత్తు రెల్లప్పుడున్

క. లింగపరంగేంద్రుండా
వంశమునఁ బుట్టి ప్రబలవైరినృపాలో
త్తుంగోత్తమాంగములఁ జర
ణాంగుష్ఠము మోపి ధరణి నతఁ డేలుకొనెన్

క. తనరాజధాని బొబ్బిలి
యను నగరముఁ జేసికొని సమగ్రబలమునన్
జనులను బాలించెను రిపు
మనుజేంద్రు లుపాయనము సమర్పణ సేయన్

శా. కొట్టెం బస్తగుడేశ ముత్కళుల నాక్రోశింపఁగాఁజేసెఁ జే
పట్టెన్ ఖర్బరభూమిపాలకులసామ్రాజ్యంబు సౌరాష్ట్రులన్
గట్టెన్ మత్తగజాంఘ్రులన్ లఘుగిపుత్త్రౌభర్తలన్ గారలన్
బెట్టెన్ లింగపరంగరాయఁ డతనిన్ బృధ్వీపతుల్ మెచ్చరే *

* * * *

మ. సహజిల్ వేఁకటవేంగళక్షితిపతుల్ శత్రుక్షమాభర్తలన్
గుహలందూఱఁగఁ జేయఁగా నెలమితో గోపాలకృష్ణేంద్రుఁ డీ
మహియేలెన్ నలకార్తవీర్యసగరక్ష్మాజాధిపానంగరం
తిహారిశ్చంద్రభగీరథప్రముఖ ధాత్రీభర్తలన్ బోలుచున్.

క. గోపాల కృష్ణగంగో
ర్వీపతికిఁ గుమారుఁడగుచు వేంకటరాయ(రంగ)
క్ష్మాపాలుఁడు బొబ్బిలిలో
నేపునను వసించి రాజ్యమేలెఁ జతురుఁడై.

క. ఆవేంకటరంగధరి
త్రీవిభుఁడు సమగ్రదివ్యదేశంబులకున్

* ఈ లింగపరాయని తదనంతరమున
వెంగళరాయభూపతియు,
నతని తర్వాతను
శ్రీరంగపతియు,
నాపిమ్మట
వేంకటవిభుఁడు,
నాపైని
జనార్దన రంగభూరమణుఁడు,
నాతని వెనుక
రాయిడప్పయు,
నటుపిమ్మట
గోపాలరాయఁడును రాజ్యము నేలిరి.

ఆతనికి గోపాలకృష్ణరంగోర్వీపతి, వేంకటవిభుఁడు, వెంగళరాయఁడునను ముగ్వురు పుత్రులు.

బోవఁగఁ దదీయరాజ్య
శ్రీవిభవము లాక్రమించిరి విమతనృపతుల్.

గీ. వెలమవారు కొండ తెలమి మీఁదఁ ద్రివ
ద్దికిని నప్పుడేగుదెంచి పలికి
రనఘపద్మనాయకాధారమగు రాజ్య
మన్య లాక్రమించి రన్నరాయ.

ఉ. నీజనకుండు జోగిధరణీపతి వైరివసుంధరేంద్రులన్
దేజమణంగఁ జేసె; భవదీయపితామహుఁ డన్నరాయ వి
భ్రాజితసౌమ్యుఁడై రిపునృపాలకులన్ జతురంగయుక్తుఁడై
యాజి జయించి గైకొనె సమగ్రగతిన్ యిలమండలాదులన్.

* * * *

ఉ. తావకసోదరుం డచలధైర్యుఁడు వేంకటరాయఁ డొకఁడే
చేవదలిర్పఁగా సమరసీమఁ గృపాణముఁ గేలఁ బూనిదం
తావళముఖ్యవైరిబలదర్ప మణంపఁగ నోపు నుర్వి నా
నావనిపాలకుల్ కలియుగార్జునుఁ డంచు నుతింతు రాతనిన్.

ఉ. నీపినతమ్ముఁ డౌచు ధరణిం దనరారెడు కృష్ణరాయధా
త్రీపతి సంగరంబున నుదీర్ణగతిన్ వసియింప దేవసే
నాపతియైనమానసమునం జలియించును దక్కినట్టివా
రోపుదురే రణంబున సముద్ధతితో నెదిరించి మార్కొనన్

సీ. గీ. కడిమి నితఁ డేయటంచు నిన్గంటి వేంక
టావనీశుండు తన పుత్రియైననుబ్బ
మాంబికను నీకొసంగెఁ బయఃపయోధి
చక్రపాణికి లచ్చి నొసంగినట్లు.

శా. నీ వాసాధ్విని బెండ్లియాడి హితులు న్ప్రేమంబునం జెందఁగా
దీవిన్ గంటివి రాయఁడప్ప యను పట్టిన్ దద్ధరాభర్త పా
రావారావృతమేదినీభరము దోర్దండంబునన్ బూను మే
ధావుల్మెచ్చనటంచుఁ బల్కుదు రిలన్ దైవజ్ఞచూడామణుల్.

ఉ. దైవబలంబు దోర్బలము ధర్మబలంబుఁ జమూబలంబు సే
నావరమంత్రిసోదరజనద్రవిణాదిబలంబు లెల్ల ను
ర్వీవలయంబునం గలిగి వేంకటరంగనరేంద్రు రాజ్యల
క్ష్మీవిభవంబు శాత్రవులు చేకొన నూరక యుండఁ బాడియే.

క. మీయయ్యయైన యన్నా
రాయుఁడు తద్బంధువచనరచనల విని య
న్యాయపరులైన రిపుభూ
నాయకులజయించెఁ దక్షిణంబున ననిలోన్.

మ. రిపులంబాఱఁగఁదోలి బొబ్బిలిధరిత్రీనాథునిన్ గ్రమ్మఱన్
నృపతుల్మెచ్చఁగఁ దత్పురిన్నిలిపెఁ బెంపేపార మీతండ్రి నే
రుపుతో వేంకటరంగభూవిభుఁ డపుత్రుండై హాయస్యందన
ద్విపవిత్తాదులతోడ మీకొసఁగె మైత్రిన్ రాజ్యమాత్మీయమున్

* * * *

ఉ. ఖేచరసన్నుతారిభయ కృన్మహనీయ విలాసవిభ్రముల్
యాచకరక్షకు ల్దశరథాత్మజతుల్యు లనం జెలంగు శ్వే
తాచలరంగభూపతి జనార్దనరాయనిసీతరామచం
ద్రోచితనాము వేంకటనృపోత్తముఁ గంటివి లోకులెన్నఁగన్

వ అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన సంకల్ప
సూర్యోదయం బను వేదాంతనాటకంబు నకుఁ గథాక్రమం బెట్టిదనిన.

End :

చ. అనఘులు బ్రహ్మవిద్య ననయంబుపఠింతురు గాత యిద్ధరి
త్రిని బగిపూర్ణధర్మ ముగరిమ్మగతిన్ వసియించుఁగాత యొ
య్యనమురవైరివాగ్విషయుఁడై కరుణాంబుధియైసువక్తయై
వినఁదగువాఁడునైమదిని వేమఱుఁబ్రీతిఁ జెలంగుఁగావుతన్.

మాలినీ. నరకహర మురారీ నారదస్తోత్రపాత్రా
నరసఖ యదునాథా నందగోపాలపుత్రా
సురవరవరదాస్త్రీ సుందరీస్తుత్యగాత్రా
పరమపురుష దైత్యప్రాణవల్లీలవిత్రా.

Colophon:

ఇది శ్రీవేణుగోపాలకరుణాకటాక్షవీక్షణపరిలబ్ధసకలసామ్రాజ్యవిరా
జమాన రావువంశకలశపారావారపరిపూర్ణచంద్ర సమాన, నిఖిలశాస్త్రే
వ్యాసనాసముదితవిజ్ఞాన, శ్రీ అన్నారాయ పుత్ర సుబ్బమాంబికాగర్భ

శుక్తిముక్తాఫలోపమాన రాయరాహుత్తద్వేశ్యాభుజంగసర్వజ్ఞాది మహాబిరుదాధేయ సమరవిదళితామిత్ర రాజాధిరాజమహారాజ తేజోనిధి మహారాజ శ్రీరాయడప్పరంగారాయనామధేయప్రణీతంబైన సంకల్పసూర్యోదయం బను వేదాంతనాటకంబునందు నిశ్శ్రేయసలాభంబను దశమాశ్వాసము.

(బి-బి.) —

సమగ్రము (పదియాశ్వాసములు). ప్రాతఁ యొకతీరుననున్నది. తప్పు లంతగా లేవు శైథిల్య గ్రంథపాతములు లేవు.

అద్వైతవేదాంత ప్రతిపాదకముగాఁ గృష్ణమిశ్రుఁడు ప్రబోధచంద్రోదయ నాటకమును రచియించినట్లు విశిష్టాద్వైత వేదాంత ప్రతిపాదకముగా వేదాంతదేశికులు రచియించిన సంకల్పసూర్యోదయ నాటకమున కిది ప్రబంధ రూపముగు తెలుఁగుసేఁత. రచయిత శ్రీరాయడప్ప రంగారావు. ఇతఁడు బొబ్బిలి నేలిన ప్రభువు. అన్నారాయనికిని సుబ్బమాంబకును బుత్త్రుఁడు. రాయరాహుత్తద్వేశ్యాభుజంగసర్వజ్ఞేత్యాదిబిరుదములుగలవాఁడు. ఈ బొబ్బిలిరాజ్య మితనికి వేంకటరంగవిభునిచే నభిమానపూర్వకముగ నొసఁగఁబడియెనఁట. సుప్రసిద్ధవీరుఁడగు గోపాలకృష్ణరంగారాయలకుఁ బుత్త్రుఁడగు నీవేంకటరంగరాయలు తీర్థయాత్ర చేయఁ బోయినపుడు రాజ్యము శత్రువులపాలైపోఁగా నాతనిబంధువును కృతికర్త తండ్రియునగు నన్నారాయఁడా శత్రురాజులం బాఱఁదోలి మరల నారాజ్యము నాతనికైవసమొనరించినట్లును, తర్వాత నాతఁ డపుత్రకుఁ డౌటచేత నీకృతిపతికి రాజ్యము నొసఁగినట్లును దెలియవచ్చుచున్నది. ముద్రితప్రతులయందుఁ బైయట్లుగాక వేంకటరంగవిభుఁ డీకృతికర్తను దత్తపుత్త్రునిగా గ్రహించెనని మార్పఁబడియున్నది. అందే కృతికర్త వంశాదివిషయకమగు పద్యములును ఆశ్వాసాంతగద్యములును వారి యభిప్రాయానుగుణముగ మార్పఁబడినవి. ముద్రితగ్రంథమునందుఁ గృతికర్త తాతతండ్రులవృత్తాంతము పట్టుననే భేదముచూపట్టుచున్నది. తత్పూర్వులవిషయమున నంతగా భేదము చూపట్టదు.

ఈ గ్రంథకరణమునం దీకవికి గరిమెళ్ల సుబ్బయ్య యను నాతఁడు తోడుపడెనఁట. ఈ కవి కందాళ వేంకటార్యుని శిష్యుఁడు. కొటికలపూఁడి వేంకటకృష్ణసోమయాజి యాతని పురోహితుఁడు. విశేషముల నుదాహృతభాగమునం గాంచునది.

R. No. 429.

Palm-leaf. 12¾ × 1¼ inches. Foll. 41. Lines, 6 on a page. Mode of writing, good but incorrect. In good condition.

Purchased in the year 1917-18 from M R Ry Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

భామకలాపము.

BHĀMAKALĀPAMU.

A kind of literary composition intended to be sung in accompaniment to gesticular representations It deals with the love pangs of Satyabhāma caused by separation from her lord, Kṛṣṇa.

Complete

Beginning:

శా. శ్రీవిఘ్నేశ్వరపాదపద్మముల నే సేవించి నాయాత్మలోఁ
భావింతుం బరమేష్ఠి నచ్యుతుని సద్బాలేందుమౌళిం దగన్
శ్రీవాగ్రాణి రమన్ హిమాచలసుతన్ శ్రీలొంద మేల్సన్నుతుల్
గావింతుంగృతికర్తఁ బ్రోచుటకు నాకావ్యార్థ మీడేర్పఁగన్.

త్రిపుట, దరువు.

అంబుజాసనురాణి హరిరాణిగొలువాగా, అంబావో.
తుంబురునారదాదులు హెచ్చిపాడేరు, అంబావో.

End:

సీ. అంతరంగంబైన సంతోషమకట
బాహ్యంబులికట భాసురాంగి
సంగీతసాహిత్యసల్లాపమకట
మటుమాయలికట మందయాన
మురిపెంబుగలముద్దు మోహాంబులకట
కోపంబులికట కోమలాంగి
సరసంబుసమరతుల్ జరుపుటలకట
జాలంబులికట జలజగంధి
ఇంతకపటంబుననుఁ జేసె నెమ్మెకాఁడు
వేడుకలుమీఱి యదితాను నేకమయ్యె
మానినీ వినుమీ యిఁకమాటలేల
అకటరుక్మిణియింటికి నరుగుమనవె!

నారాయణాచ్యుతానంత కృష్ణముకుంద కందర్పజనక మంగళమునీకు
మాధవగోవింద మధుసూదనోపేంద్ర కరిరాజవరద మంగళమునీకు
గోపాలజనపాల గోపాంగనాలోల కరుణాలవాల మంగళమునీకు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

భామకలాప మను పేరుగల యీ పీఠిభాగవతమున సత్యభామావిరహము వర్ణింపఁబడినది. కర్తపేరు తెలియదు.

R No. 430

Palm-leaf. 17½ × 1⅛ inches. Foll 44. Lines, 5 on a page. Mode of writing, good and fairly correct. In fairly good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(*a*) ఆంధ్రనామసంగ్రహము.

ANDHRANAMASAṄGRAHAMU.

Foll. 1*a*—29*a* Fol. 291(*b*) is left blank.

This is the same work as the one described under R. No. 4 (*a*) *ante*.

By Paiḍipāṭi Lakṣmaṇakavi.

Complete.

(వి.వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. శైథిల్య మించుకకలదు.

ఇది ఆర్ నెం 4 (*a*) లోన వర్ణితమైనదే.

(*b*) ఆంధ్రనామశేషము.

ĀNDHRANĀMAŚEṢAMU.

Foll. 30*a*—37*b*.

By Aḍidamu Sūrakavi. This is the same work as the one described under R. No. 4(*b*) *ante*.

Complete.

(వి.వి.)—

సమగ్రము. వ్రాఁత చిన్నవిది. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్ నెం 4 (b) రున వర్ణితమైనదే.

(c) ఆంధ్రభాషారత్నాకరము.

ĀNDHRABHĀṢĀRATNĀKARAMU.

Foll. 38*a*—44*b*.

This is the same work as the one described under R No. 39 (*b*) *ante*. By Paidipāṭi Laksmanakavi.

Contains the third Āśvāsa only.

(వి-వి)—

మూఁడవయాశ్వాసముమాత్రమున్నది. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్ నెం 399(*b*) రున వర్ణితమైనదే; కాని యీ రెంటను గద్యము కొంత భేదించుచున్నది. ఇందు గద్య మిట్లున్నది.

"ఇది శ్రీమదుమామహేశ్వర వరలబ్ధకవిత్వవైభవ పైడిపాటి యేకామ్రమంత్రితనూభవ లక్ష్మణకవిప్రణీతంబైన యాంధ్రభాషారత్నాకరంబను నైఘంటికశాస్త్రంబునందు సర్వమును దృతీయాశ్వాసము.

R. No. 431

Palm leaf $11\frac{5}{8} \times 1\frac{1}{8}$ inches. Foll. 44. Lines, 5 on a page. Mode of writing, good and fairly correct. In injured condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu garu of Vizagapatam.

(*a*) రామతీర్థ శ్రీరామసేవ

RĀMATĪRTHAŚRĪRĀMASĒVA.

Foll. 1*a*—14*b*.

Songs composed by Gōgulapāṭi Kūrmanāthakavi and addressed to God Śrī-Rāma worshipped at Rāmatīrtha, a village near Vizianagram (Vizagapatam district). These songs were intended to be sung during the performance of various acts of formal worship.

Incomplete.

Beginning :

సౌరాష్ట్రరాగం. త్రిపుటతాళం.

శరణుశరణుమహా!

శరణుశరణు అహల్యాపావన శరణు దశరథనందనా
శరణు తాటకప్రాణహరణా శరణు సీతావల్లభా!
సకలసురగణ యక్షకిన్నరసేవితపదపంకజా
నిఖిలమునిగణవనసరోరుహానిలయ మాగమగోచరా!

End.

రేగుప్తిరాగం, త్రిపుటతాళం.

మగువానిన్నేదనమ్మినదిరా నామాటన్గైకొననీరాగదరా
తగవుమాలియింతదయఁజూడవైతివే మగువాబోధించేరామదనజనకనిన్ను.
ఎన్నాడు లేనిదియేమీ మా, కన్నెపైఁగోపము లేమీ
మన్నించిమాటాడవేమీ, ఐతి మాలినదయఁజూడవేమి
ఇన్నాళ్లూ రా . తీర్థశ:ననినుఁబాసివున్నాది గాదురయెన్నిచెప్పినగాని—

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత చిన్ననిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములుగలవు.

ఇందు శ్రీరామతీర్థమున వెలసిన రామదేవునిమీఁద గోఁగులపాటి కూర్మనాథ కవిచేఁ జెప్పఁబడిన పాటలు గలవు. ఇవి యా దేవుని యుత్సవకాలమందుఁ బాడుదురు.

(*b*) లక్ష్మీనారాయణ సంవాదము.

LAKṢMĪNĀRĀYAṆASAṀVĀDAMU.

Foll. 15*a*—44*b*.

A Prabandha narrating the life incidents of Tirumaṅgaiyāḷvār, a Tamil Vaiṣṇava saint, by Gōgulapāṭi Kūrmanāthakavi, son of Buccanāmātya and disciple of Tirumala Peddinṭi Sampatkumāra Vēṅkaṭācārya The work was dedicated to God Śrī-Rāma worshipped at Rāmatīrtha (Vizagapatam district).

Breaks off in the second Āśvāsa.

Beginning:

క. అతులితపదరేణుధురీ
కృతగౌతమమహానిసుందరీపాషాణా
కృతికింగృతికృతనిజకథ
కృతికిఁ శ్రీరామతీర్థగిరిరఘుపతికిఁ.

వ. సమర్పితంబుగా నా యొనర్పంబూనిన లక్ష్మీనారాయణసంవాదంబను మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

Colophon:

ఇది శ్రీమన్నారాయణచరణదాస్యపవిత్ర గోఁగులపాటి బుచ్చనామాత్యపుత్త్ర శ్రీతిరుమలపెద్దింటి సంపత్కుమార వేంకటాచార్య దేశికానుగ్రహసనాథ శ్రీకూర్మనాథప్రణీతంబైన లక్ష్మీనారాయణసంవాదం బను మహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము

End:

సీ. అనమద్ధివిజవిజ్ఞానముద్రితహృద్వి
తానముత్సంధానతే నమోస్తు
దీనకారుణ్య మాన్యవృ
త్తేనధామజితేనతే నమోస్తు
మేనమోహితదైత్యసేనమోహితభక్త
ధీనమోదితపాపతే నమోస్తు
మాననిస్తులమానిమానసస్తు

(వి-వి.)—

అసమగ్రము. తొలియాశ్వాసము, మలియాశ్వాసమునకుఁ గొంత వఱకుఁ గలదు. వ్రాఁత తిన్ననిది. శైథిల్యముకలదు. గ్రంథపాతములును గలవు

తిరుమంగయాళ్వారు చరిత్రమే, లక్ష్మీనారాయణ సంవాద మను పేర గోఁగులపాటి కూర్మనాథుఁడను కవిచేఁ బ్రబంధరూపమున రచియింపఁబడినది. కవి బుచ్చనామాత్యుని కొడుకు. తిరుమలపెద్దింటి సంపత్కుమార వేంకటాచార్యుని శిష్యుఁడు.

R. No. 432.

Palm-leaf. 16¼ × 1¼ and 17¼ × 1¼ inches. Foll. 184. Lines, 5 or 6 on a page. Mode of writing, fair but incorrect. In fairly good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

రామరసామృతసింధురామాయణము.

RĀMARASĀMṚTASINDHURĀMĀYAṆAMU.

This is a Prabandha, based on the Telugu prose version made by Banṭupalli Rāmaya of the Rāmāyaṇa written in the Oriya language. The author of the Telugu Prabandha is Gaṇḍrēṭi Guravaya, son of Narasiṁhadāsāmātya of Kāśyapagōtra. He belongs to the caste called Srṣṭikaraṇa.

Breaks off in the Yuddhakāṇḍa

Beginning :

క. శ్రీరుక్మిణీమనోహర
నీరజనాభాదర సురారినికరహరప్రలం (?)
భారిన భాభారవిమలాం
భోరాశిగభీరనిఖిలభువనాధారా.

క. రామరసామృతమను నొక
రామాయణ కావ్యసుకథ రచియింతు భవి
త్రామృతము చెందు కొలకునుభ
నామకనిపేరను నర్పణం బొనరింతున్.

* * * *

క. ఇకరథపూర్వమునంచు ను
దకరనుదిశరనవచించె దగనోధ్రము గా
నొకరధరణీసుపద్యం
డకరథ తెలుగునను వచనముయ్యె ధరిత్రిన్.

గీ. అట్టివచనకావ్య మలరారవచియించె
జిత్రగుప్తవంశశేఖరుండు
ధరను బంటుపల్లి రామయామాత్యుండు
గురుగుణుండు సృష్టికరణవరుడు.

* * * *

సీ. పూర్వతపస్సుగాంబోలును ఫలియించె
నే మొక్కో మామకాదృష్టరేఖ
యెంతనిపొగడు దిదేయరిదియొ నాదు
జన్మమిన్నాళ్లకు సఫలమయ్యె
ననఘమారామరసామృతసింధువ
నే యొకసుకథారామాయణంబు

గలదది గ్రంథంబు గావింతునాకుఁదోఁ
చినరీతి నిటుల నెమ్మనములోన
బుద్ధిపుట్టించె శ్రీరామమూర్తి తనదు
పాదపద్మంబు నమ్మినభక్తజనుని
పైనిగరుణారసం బనల్పంబుగాక [?]
నుల్లమందున నిండుగానుండుఁగాదె.

Colophon:

ఇది శ్రీరామకృష్ణపాదారవిందమకరందపుష్పంధయ పార్వతీవరప్రసన్న చిత్రగుప్తకులశేఖర కాశ్యపసగోత్ర గండ్రేటిసోమనాథపౌత్త్రి నరసింహాదాసామాత్యపుత్త్రి గురవయనామధేయప్రణీతంబైన రామరసామృతసింధురామాయణంబునందు సుందరకాండ సంపూర్ణము.

End:

క. కాచెఁ బాలుండై మా
రీచుమదమణఁచి సుబాహు వృజినస్వాంతుల్
వేచగిపి గాధిసుతమఖ
మాచంద్రార్కముగ నాతఁడానందింపన్.

(వి-వి.)—

మొదటినుండి యుద్ధకాండమునఁ గొంతవఱకుఁగలదు. వ్రాఁత యొక తరబడిగానున్నది తప్పులు గలవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు గలవు

రామరసామృతసింధువను పేరుగల యీ రామాయణమును, ఓఢ్రభాషలో నొకబ్రాహ్మణుఁడు వ్రాసిన గ్రంథమునుబట్టి బంటుపల్లి రామయ యను సృష్టికరణము తెలుఁగున రచియించిన వచనగ్రంథమును జూచి గండ్రేటి గురవయ యనుకవి రచియించినాఁడు. ఈతఁడును సృష్టికరణమే. కాశ్యపగోత్రుఁడు. నరసింహదాసామాత్యుని కొడుకు.

R. No. 433.

Palm-leaf. $14\frac{3}{8} \times 1\frac{1}{8}$ inches. Foll 15. Lines, 6 on a page. Mode of writing, not good and not quite correct. In fairly good condition

Purchased in the year 1917–18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam

వేణుగోపాలశతకము.

VĒṆUGŌPĀLAŚATAKAMU.

A centum of eulogistic stanzas in the Sīsa metre addressed to God Vēṇugōpāla, worshipped in the shrine at Bobbili The author is Janārdana Raṅgārāya, a former Rāja of Bobbili

Contains the first 55 stanzas only.

Beginning.:

సీ. సిరులవెలుంగుబొబ్బిలిపురవరమునఁ
బరగు శ్వేతాచలపతి నరవర
మందిరోత్తరభాగమందుఁ జెన్నొందుకుం
దనపుఁగప్పులసొంపుతళుకులొలుకు
పకిఱాపచ్చకంబములనీలపుఱాల
మేలిగోడలఁజాల మికుఱటంపు
బేడామినుమొనలు బెనఁగుననుకడాని
గుమ్మముల్ గల గోపురంబులునలు
గవనులవెలయఁజెలఁగు మంగళతగాల
యమునరుక్మిణి సత్యభామాదిమదవ
తులుగొలువ నిల్చునీకు నతులుసలిపెద
భవ్యగుణజాల వేణుగోపాలబాల!

End:

సీ. ముంజేతమురుగులు మురిడీలు వెలుఁగదం
డలబాజుబందులు డంబుమీఱ
చాలమేల్ముత్యంపు చౌకట్లు దనర శి
రంబునమణికిరీటం బెసంగ
నఱుతబంగరు చంద్రహారముల్ తులకింపఁ
గౌనచెవి బావిలీ మినుకులీన
మొలఁగుందనపునిగ్గు మొలత్రాడు చెలువొంద
వ్రేళ్లను రత్నముద్రికలు చెలఁగ
రమణ నేతెంచు నీయొయ్యారంబుఁ జూడ
ముద్దుగులఱంగ దేవిడివద్ద నిలుచు
నతనుయుద్ధంబునకు యోధయైనరాధ
భవ్యగుణజాల వేణుగోపాలబాల!

(ఖ-వి.)—

అసమగ్రము. ఏబదియైదుపద్యములున్నవి. వ్రాఁత మంచిది కాదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు కలవు.

"భవ్యగుణజాల వేణుగోపాలబాల" అను మకుటముగల యీ సీసపద్యముల శతకమున బొబ్బిలిపురమున రాజప్రాసాదమున కుత్తర దిక్కున వెలసిన వేణుగోపాలమూర్తి స్తుతియింపఁబడినాఁడు. కర్త బొబ్బిలిపాలకుఁ డగుజనార్దన రంగారాయప్రభుఁడు.

R. No. 434

Palm-leaf. 11 × 1¼ inches. Foll. 51. Lines, 5 or 6 on a page. Mode of writing, bad but correct. In fairly good condition.

Purchased in the year 1917-18 from M R Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam

(*a*) భల్లాణదండకము.

BHALLĀṆADAṆḌAKAMU.

Foll 1*a*—32*b*.

A poem describing the story of King Bhallāṇa composed in the Daṇḍaka metre by Nadiminti Rāmajōgi, son of Lakṣmīnṛsiṁha. Reference may be made to R. No 280 *ante* for the story herein described

Complete.

Beginning:

దండకము శ్రీజానకీమానసాంభోజభానూ నవశ్యామశోభావరాభూతనీలాంబుదస్తోమభామామనఃకామకామాంతకస్తుత్యభాస్వద్గుణారామ రామాభిరామా మహావీరకోదండరామా సముద్దామసంగ్రామరంగస్ఫురద్భీమనానేర్చు చందంబునన్ నైమిశారణ్య :—

End:

నీయిష్టసంసిద్ధిగావింతు లెమ్మంచునాలోకనాథుండు శ్రీమల్లమాచల్లమాంబాసమేతంబుగాఁగన్ రథారూఢుఁగావించి భల్లాణభూపాలుఁడోడొంచురంభానటీనాట్యముల్ మీఱఁగా దుందుభిధ్వానముల్ మ్రోయఁగా నాత్మకైలాసముంజేర్చి భృంగీశ్వరాదిష్టవర్గంబులో నొకరింగాఁ గటాక్షించి సర్వప్రపంచావళీరక్షణాక్షీణదాక్షిణ్యదీక్షాత్ముఁడైయుండె దా

ఝాయణీప్రాణనాథుండు శ్రీమద్వ్యసద్వ్యాన్వయోత్పన్న కౌండిన్యగోత్రాఢ్య
లక్ష్మీనృసింహాత్మభూరామయోగిప్రణీతైనదుస్తుంగభల్లాణరాడ్దండకంబొప్ప
నాచంద్రతారార్కమై శ్రోతృగాత్రప్రజాంచత్సుభోదర్కమై శ్రీమతే
వీరకోదండరామాయ పట్టాభిరామాయతుభ్యం నమస్తే నమస్తే నమః॥

ఉ. రాణదలిర్పఁజెప్పిరఘురామున కంకితమిచ్చినాఁడ భ
ల్లాణచరిత్రదండక మలక్ష్యముసేయఁగఁబోక యాంధ్రగీ
ర్వాణరసజ్ఞులైనకవివల్లభులార పరీక్షసేయుఁడ
క్షీణపదార్థగర్భరససిద్ధమదీయకవిత్వతత్త్వమున్.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిదిగాదు. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఈ భల్లాణదండకము, నడిమింటి రామయోగికవిచే రచియింపఁబడినది ఇతఁడు లక్ష్మీనృసింహుని కుమారుడు. ఇంకవి కథకు టై్రి. క్యా. ఆర్. నెం. 280 చూచునది.

(*b*) భద్రాద్రిరామదండకము.

BHADRĀDRIRĀMADAṆḌAKAMU

Foll 33*a*—48*b*

This is a poem in the Daṇḍaka metre composed in praise of God Śrī Rāma worshipped in the shrine at Bhadrācalamu. The author's name is not known

Complete.

Beginning:

దండకము. శ్రీజానకీచిత్తకాసారసంచారహంసా రఘూత్తంస ఘోరాసురధ్వంస కాకుత్స్థవంశాబ్ధిరాకాసుధాధామ నీలాంబుదశ్యామదివ్యాఙ్గసంగ్రామసంధానలీలాలసల్లాఘవా రాఘవా రామభద్రాజగద్భద్ర :—

End:

ఓదేవ నీవుంగృపాంభోధివింగాననాకుం బునర్జన్మమింతేనివారించి మీపాదపంకేరుహధ్యానసేవన్ గృపన్ మించిరక్షింపుమో రామధారాధర శ్యామశైత్యేంద్రవ్యాఘ్రమ సద్భక్తహృత్పద్మదామాయ భద్రాచలక్షేమధామాయ శ్రీరామదాసేశనామా నమస్తే నమస్తే నమః॥

(వి-వి.)—

సమగ్రము వ్రాఁత మంచిది కాదు. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

భద్రాద్రిరామస్తుత్యాత్మకమైన యీశతకమునకుఁ గర్త యెవ్వరో తెలియరాదు.

(c) రామదండకము.

RĀMADAṆḌAKAMU

Foll. 49a—51b.

A poem in the Daṇḍaka metre praising Śrī Rāma The author's name is not known.

Complete.

Beginning :

శ్రీరామరామా త్రిలోకాభిరామా పరంధామనిష్కామసంపూర్ణకామా భూమీంద్రాంతరంగాబ్ధిసోమా సద్దివ్యనామా విరాజద్గుణస్తోమ ... త్ప్రకాశస్వరూపంబు వాచ్యంబు చింత్యంబు నంతంబు—

End ;

నిర్గుణబ్రహ్మమాత్రుండవై యొప్పు నీదివ్యతత్త్వంబు నీసంభృతాంచత్కటాక్షంబు చేతన్ గనుంగొంటి దేవా నమస్తే నమస్తే నమః॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది కాదు. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

శ్రీరామస్తుత్యాత్మక మగు నీదండకమునకుఁ గర్త తెలియరాదు.

R. No. 435.

Palm-leaf. 18½ × 1½ inches. Foll. 380. Lines, 6 or 7 on a page. Mode of writing, good but not correct. In fairly good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

లక్ష్మణవిజయము.

LAKṢMAṆAVIJAYAMU.

A poetical work describing the story of the Rāmāyaṇa and composed by Beharā Rāmakṛṣṇakavi, son of Bairāgi of Bhāradvāja gōtra

and a disciple of Tirukkacci Rāghavācārya He belongs to the Sṛṣṭikaraṇa class. This poet is also the author of the Nalacaritra, the Dharmāṅgacaritra, and the Jagannāthacaritra.

Complete in 8 Āśvāsas.

Beginning :

ఉ. శ్రీకళ్యాణధురీణు రావణశిరశ్ఛేదాస్త్రపారీణుఁ బు
ణ్యాకల్పోన్నతకౌశికాధ్వరతపోవ్యాపారనిర్వాణుఁ గం
శేకాలోజ్జ్వలచాపనిర్దళదకుంఠీభూతబిభ్రాణు సు
శ్లోకున్ శ్రీకరనారదాదిమునిసంస్తుత్యాంఘ్రిత్రాణునిన్.

* * * *

ఉ. కుప్పలిసూర్మనాగ్రణిసుకోవిదు దాశరథిన్ సుధీమణిన్
అప్పలనార్యచంద్రువరహాలునృసింహులు నన్నయార్యున
య్యప్పనుకృష్ణజగ్గయల నాయతకీర్తిధురీణులైధరన్
మెప్పగు మేనమామల మనీషివరేణ్యుల నెంచి మ్రొక్కెదన్.

* * * *

చ. కనులకు నొప్పివచ్చి కృతిగ్రంథము వ్రాయఁగ నడ్డమాటచే
తను వెతనొంద నుజ్జనని దన్పఁగ స్వప్నములోమదగ్రజా
తనుగొనివచ్చినాయన మృతస్థితురాలిది దీనినీకృతిన్
ఘనమతినుంచుమంచుఁ బలుకన్ విని మ్రొక్కి ఘటించితిగతిన్.

క. ఆతల్లి తన కుమారిక
తోతాండవకృష్ణదుగ్ధతోయధిశయనా
సీతాపతిరాఘవయని
గీతమ్ములు పాడి తానదృశ్యతనొందెన్.

* * * *

క. ఈతమ్ములు విద్యార్థులు
భూతలమునరామకృష్ణపూతాహ్వయవి
ఖ్యాతుండను సూరిజనో
పేతుండను శౌరికరుణవీతాఘుండన్.

క. కరిపతి హరిపతి నరపతి
వరకార్యధురంధర ప్రవర్తకులై యి
ద్ధరణిఁ బ్రసిద్ధిం గాంచిన
కరణమ్ములలోన సృష్టికరణకులజుఁడన్.

క. నల ధర్మాంగ జగన్నా
థుల దివ్యచరిత్రలసితధూర్జటి శ్రీరా
ములకృతులిచ్చి రచించితి
నలువుగఁ జెప్పెదను లక్ష్మణవిజయ మొప్పన్.

క. శ్రీలక్ష్మణవిజయము గో
పాలవరేణ్యానకొసంగి భవబంధకముల్
దూలించెదనని ప్రజ్ఞా
శీలత విహరింతు శుభములం బొడగాంతున్.

సీ. వీభూతి రేఖలు శోభనకరమ్ముగా
ఫాలభాగంబుపైఁ బ్రస్ఫురింప
భద్రముద్రిత దివ్యరుద్రాక్షమాలికల్
గళసీమ నొకవింతఁ గదలుచుండ
తనుభూతివిస్ఫూర్తి ధాతుసుందరరుచుల్
పండువెన్నెలకాంతి నిండి వెలుఁగ
వ్యాకోచనవనళినీకషాయద్యుతుల్
సొంపారు కనుదోయి నింపుఁగులుక

శ్రీమహాదేవమూర్తి వేంచేసి నేను
గన్నమున నొకనాఁడు రే తెల్లవారఁ బరుండఁ
గదుపుకొన్న సహస్రకోవిదులు నీకు
సాటిగారంచుఁ దానదృశ్యత్వమొందె.

Colophon:

ఇది శ్రీమత్సర్వమంగళా దేవతావరప్రసాదలబ్ధకవితావిశారద శ్రీమ త్తిరుకచ్చి రాఘవాచార్య దేశికచరణదాస్యపవిత్ర శ్రీమద్భారద్వాజగోత్రో ద్భవ చంద్రశేఖరపౌత్త్ర బైరాగిపుత్త్ర విద్వజ్జనవిధేయ రామకృష్ణ నామధేయప్రణీతంబైన శ్రీలక్ష్మణవిజయం బను మహాకావ్యంబునం దష్ట మాశ్వాసము సర్వము సంపూర్ణము.

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యమంత గా లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది జెహూరా రామకృష్ణకవి రచియించిన లక్ష్మణవిజయమను నెన్మి దాశ్వాసముల ప్రబంధము. రామాయణకథయే యిందలి యితివృత్తము. ఈ కవి తిరుకచ్చి రాఘవాచార్యుని శిష్యుఁడు. భారద్వాజ గోత్రుఁడు. బైరాగి కొమారుఁడు. సృష్టికరణము. ఇంతకుముందీతఁడు నల, ధర్మాంగద, జగన్నాథచరిత్రములను రచియించినాఁడట!

R No. 436.

Palm-leaf. 17⅝ × 1¼ inches. Foll. 156. Lines, 6 on a page Mode of writing, good and correct. In good condition.

Purchased in the year 1917-18 from M.R Ry Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam

శేషధర్మములు.

SĒṢADHARMAMULU.

By Venuturupalli Viśvanāthakavi This is the same work as the one described under R No, 78 *ante*.

Wants the first Āśvāsa and a few stanzas in the beginning of the second Āśvāsa

(వి-వి.)—

గ్రంథారంభమున ముప్పది పత్రములు పోయినవి. తక్కిన గ్రంథ మెల్లఁగలదు. వ్రాఁత మంచిది. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది ట్రై. క్యా. ఆర్. ని 78 రున వర్ణింపఁబడినదే

R. No. 437.

Palm-leaf. 15½ × 1⅝ inches. Foll 250. Lines, 5 or 6 on a page. Mode of writing, good (by two different scribes) and fairly correct. Four leaves are broken in the beginning. In injured condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

సురతాణీపరిణయము.

SURATĀṆĪPARIṆAYAMU.

A Prabandha describing the incidents that led to the marriage of a foster-daughter of the Sultan at Delhi with God Raṅganātha of Śrīraṅgam. The author is Vāraṇāsi Acyutarāmakavi, son of Yerrama

SASTRI
RESEARCH INSTITUTE,
84, R. H. ROAD, MADRAS-4.

and Narasiṁhakavi of Bhāradvājagōtra ; and he states that the work was composed with the assistance of Daruvūri Appalācarya and at the instance of Mariṅgaṇṭi Bhaṭṭar Rāmānujācārya, who was the author of a number of works like Gaṇacaturthyupākhyāna. The work was dedicated to God Varāha-Nṛsiṁhasvāmi worshipped at Siṁhācalam. The date of composition of the work is given as Śaka 1716 The MS. under notice was written by Daruvūri Appalācarya

Complete in 6 Āśvāsas

Beginning :

సీ.గీ. అతఁడు గుణశాలి రిపువనవితతకీలి
భవ్యమతిగంటిభట్టరన్వయసుధోర్మి
మాలి తారామనోహారిమహిత విద్వ
దబ్జగణ హేళి ! రామానుజార్యమౌళి.

క. వేడుక మీఱఁగ నతఁడొక
నాఁడు దమకు వాసమైన సచ్ఛ్రీగు
జ్యా?డాగ్రహారమునఁ గవి
రాడాప్తులతోడ సభ నురంజిలి కరుణన్.

సీ. సురుచిరాపస్తంబసూత్రు భరద్వాజ
గోత్రు విద్వత్కవికోటిమిత్రు
ఘనవారణాసి సాంబనపౌత్రు నరసింహ
సుకవికి నెల్లమాంబకు సుపుత్త్రు
రహిమీఱు నెనమంద్రరామయోగికిని దౌ
హిత్రు సద్గుణనుతిపాత్రు నుతన
యుండయి తగు రామయోగికగ్రజుఁ గవి
నచ్యుతరామాఖ్యు నలరు నన్నుఁ
బ్రియము మీఱఁగ బిలిపించి పెద్దయును బ
హూకరించి కృపారసము . . . నిట్లు
పలికె గాంభీర్యమృదువచః పటిమ మెఱయ
సచటికవివరులానందమంది వినఁగ.

శా. శ్రీరామాంఘ్రిసరోజ భక్తిగుణ వర్ధిష్ణుండ వ ణవా
క్పూరాపూరితసత్కవిత్వసరసాంభోరాశి వార్యానుసే
వారంభుండవు మాకు శిష్యుఁడవు నీవన్నింట విన్నాణివౌ
రా రాయచ్యుతరామనామసుకవీంద్రా సాంద్ర తేజోనిధీ.

చ. మునుపు సమస్త సత్కవివిభుల్ రచియించి రనేక కావ్యముల్
వెనుకను నేను జెప్పితిఁ బవిత్రముగా మఱికొన్ని యిప్పుడీ
వనువుగ నొక్క కావ్యము రసాంచితవృత్తిరచించి శ్రీవరా
హానగరమ్యగేంద్రు పేరను సమర్పణసేయుము మేలుసేకుఱున్

క. అరయఁగనదిపురతానీ
పరిణయమన యక్షగానపద్ధతిగాను
న్విరచింపంబడె నిప్పుడు
విరచింపుము గద్యపద్యవిశ్రుతకృతిగాన్.

గీ. ఎనయఁగానిట్లు పలుకటయేరచింప
నేరకయుఁగాదు నీకృతి నేర్పు మేఱ
తెలియుటకుఁగానినరసి హా దేవుకరుణ
నెనయరచియింపు గురుకట్నమిదియుగాఁగ.

గీ. ఇటులునిన్నుఁ బ్రబంధము నెంచి చేయు
మనుచుఁ జెప్ప [illegible] పేర్మి సేయక సహాయ
మగుచునుండుదు దీనికివారిగిరీశుఁ
డైనకిరి నరహరి కర్త యగుటఁజేసి.

* * * *

సీ. అనిపలికి యేధీరునర్మిలితాత ద
యా లిశ్రీనివాసార్యమౌళి
యేనూగితండ్రి నానాసుగుణామృతాం
భోరాశిరంగార్యపుణ్యమూర్తి
యేకపీంద్రునితల్లి లోకాభినుతపతి
వ్రతగుణనికురుంబ రంగమాంబ
యేపండితుని తమ్ము తిలమిని శ్రీనివా
సార్య బుచ్చార్య రంగార్య లక్ష్మ
ణార్యులాత్రేయగోత్రజు లట్టిగుణయు
తుండు దరువూరియప్పలార్యుండు తోడు
పడఁగనే తత్ప్రబంధంబు పద్యకావ్య
ముగరచింపఁ గడంగితి ముదముమీఱ.

End:

ఉ. ఈయితిహాస మెవ్వరు పఠించిన వ్రాసినవిన్నవారికిన్
శ్రీయనమేయకీర్తి శుభసిద్ధియు దారతనూజవృద్ధిని

ద్వ్యయుతబుద్ధి మోతుమున నుదారత(గోరినయట్లొసంగడే
శ్రీయుతు(డైన రంగ(డు ధరిత్రిని సత్కరుణార్ద్రచిత్తుడై.

* * * *

Colophon:

ఇది శ్రీజానకీరమణ చరణారవిందనిష్యంద మరందపానకందళితానందస్వాంతసరోజ శ్రీనృసింహకవిరాజ తనూజ భరద్వాజసగోత్ర పవిత్ర సాంబనార్యపౌత్త్ర సకలసుకవిజనమిత్ర మతింగంటిభట్టరు రామానుజాచార్య గురుకరుణాకటాక్ష లబ్ధసరసకవిత్వ భాగధేయవారణాసి యచ్చుతరామనామధేయ ప్రణీతంబైన సురతాణీపరిణయంబను శృంగారరసప్రధానమగు ప్రబంధంబునందు సర్వమును షష్ఠాశ్వాసము.

క. పదుమూ(డుమూర్లపయినే(
బది తొమ్మిదియయ్యె గద్యపద్యమ్ములు దీ
న(దగుగథాశ్వాసములకు
మదనజనక భక్తజనకమలయమజనకా.

మ. విరచింపంబడె నీప్రబంధము జగద్విఖ్యాతిగారామచం
ద్రరమే పశాలివాహన శకాబ్దాళీ రసాగతుమా
ధరచంద్రాంచిత సంఖ్యకాంతర రసన్మానోన్నతానందవ
త్సరసత్కార్తిక శుక్లసప్తమిని భాస్వత్సౌరివారమ్మున౯.

క. శుభని భావాఖ్య వత్సర జ్యేష్ఠశుక్ల
పక్షమున ద్వాదశీ గురువాసరంబు
సరిగిసురతాణి కన్యకాపరిణయంబు
నానర దరువూరియప్పలార్యు(డు లిఖించె.

(వి-వి.)—

సమగ్రముకాని గ్రంథారంభమున నాల్గయిదు పత్రములు తునిగి పోయినవి. వ్రాత మంచిది. తప్పులు లేవు.

సురతాణీ పరిణయమను నీయాఱాశ్వాసముల ప్రబంధమున శ్రీరంగనాథు(డు తురుష్క కన్యకావల్లభు(డగుకథ వర్ణింపబడినది. గ్రంథకర్త వారణాసి యచ్చుతరామకవి. భారద్వాజగోత్రు(డు. ఎఱ్ఱమకును నరసింహకవికిని గొడుకు. ఏనమంద్రరామయోగికి దౌహిత్రు(డు. ఈ గ్రంథమురచించుటలో దరువూరి యప్పలాచార్యు(డీకవికి(దోడు

పడినాఁడట! తన గురువగు మతింగఁటి భట్టరు రామానుజాచార్యుని ప్రేరణచే నీకృతిని కవిరచియించి వరాహగిరి నృసింహస్వామి కంకితము చేసినాఁడు. ఆ రామానుజాచార్యుఁడు గణచతుర్థ్యవ్యాఖ్యానాది ప్రబంధములరచియించినాఁడట! —ఈ గ్రంథము శాలివాహనశకము 1776 అగు నానందసంవత్సరమున రచింపఁబడెను. కృతిరచనమునఁ గవికిఁ దోడ్పడిన దరువూరి యప్పలాచార్యుఁడే యీ ప్రతినివ్రాసినాఁడు. విశేషము లుదాహృతభాగములఁబట్టి గుర్తించునది. రామానుజాచార్యుని వంశవర్ణితము గల గ్రంథభాగము శిథిలముగానుండుటచే నుదాహరింపలేదు.

R. No. 438.

Palm-leaf. 11¾ × 1⅛ inches. Foll 152. Lines, 5 or 6 in a page. Mode of writing, good but not quite correct. In injured condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

పారిజాతము.

PĀRIJĀTAMU.

A Yaksagāna describing the story of the bringing of the tree called Pārijāta from the heaven to the earth by Śri-Krisna; by Burijāla Lakṣmīnārāyaṇadāsa son of Nāgayāmātya of Kāśyapagōtra and a disciple of Tirumala Tātācārya. This was composed at the instance of Pālakoṇḍa Rāmabhadranrpati.

Complete.

Beginning:

శ్రీకరంబుగఁ జంద్రశేఖరుపుత్త్రు
నేకదంతుని షడినిష్ట సిద్ధులకు
నీకృతి నిర్విఘ్నమే పారఁజేయ
లోకైకవంద్యుమేలుగ భజియించి
నారాయణునకుఁ బ్రణామంబొనర్చి
క్షీరాబ్ధితనయను జింతనసల్పి
ధాతకు భక్తి వందనముగావించి
భూతేశు నాత్మలోఁ బొలుపొంద వేఁడి
వారిజభవురాణివాక్కునవేఁడి

నాకు దోఁచినరీతి నరులకింపొందఁ
పారిజాతంబు సద్భక్తిరచించి
పేరుగాథరణిలోఁ బెంపొందగాను.

* * * *

సీ. శ్రీవేంకటేశ్వరు సేవించి గణనాథు
పాదపద్మములకుఁ బ్రణతిచేసి
వ్యాసవాల్మీకుల కతిభక్తినతిసల్పి
కాళిదాసాదిసత్కవులవేఁడి
సకలవిద్వజ్జనసమితిని నుతియించి
తిరుమలవంశప్రదీపకుఁడగు
తాతార్యగురునకుఁ జేతులుజోడించి
ధరలోనఁ బారిజాతంబు వెలయ
పద్యగద్యద్విపదపదభరితముగను
వరుసరచియింతుఁ బరిజాలవంశజుఁడను
పాపయామాత్యపౌత్త్రుండఁ బరగనాగ
యాగ్రణికనంతమాంబకునగసుతుఁడ

క. శ్రీరంగబల్లెదులక్ష్మీ
నారాయణదాసుఁడనెడు నామమువాఁడన్
దేరా కాశ్యపగోత్రుఁడ
ధీరులు మెచ్చంగ నీకృతినిరచియింతున్.

గీ. పాలకొండాన్వయుఁడు రామభద్రనృపతి
నన్నుఁదగినట్టి సంభావనలను దనిపి
కృష్ణునకుఁ బారిజాతమంకిత మొనర్చి
చెప్పుమన యక్షగానమేఁ జేసితిట్లు.

End:

మాలిని. విలసితపటుచాపా విశ్వవిఖ్యాతరూపా
కలితగుణవిచారా కామినీచిత్తచోరా
సలలితఘనకీర్తీ సంతతానందమూర్తీ
జలజనయనశౌరీ సాధులోకోపకారీ.

Colophon:

ఇది శ్రీమద్రమారమణిమణీనాథపాదారవిందసన్నిళింద శ్రీవేంకటేశ్వరవరప్రసాదలబ్ధకవిత్వవైభవ కాశ్యపగోత్రోద్భవ పాపయరాజ

పౌత్త్రి నాగయామాత్యపుత్త్రి లక్ష్మీనారాయణదాస ప్రణీతంబైన పారిజాతంబను యక్షగాన ప్రబంధంబునందు సర్వంబు నేకాశ్వాసము.

(వి.-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

శ్రీకృష్ణుని పారిజాతాపహరణకథను దిరుమల తాతాచార్యుల శిష్యుఁడును, కాశ్యపగోత్రుఁడును, నాగయామాత్యపుత్త్రుఁడును, నగు బురిజాల లక్ష్మీనారాయణదాసుఁడు యక్షగానముగా రచియించినాఁడు. పాలకొండ రామభద్రనృపతి యీతని నీగ్రంథమును రచియింపనుత్సాహ పెట్టినాఁడట.

R No. 439.

Palm-leaf. 14¼ × 1⅛ inches. Foll 21. Lines, 5 on a page. Mode of writing, fair but incorrect. In injured condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam

చాంపేయశతకము.

CĀMPĒYAŚATAKAMU.

A centum of stanzas in the Sīsa metre composed in praise of Śrī-Kṛṣṇa worshipped at Campakāraṇya; by Godavarti Appalācāryadāsa.

Complete in 109 stanzas.

Beginning;

సీ. శ్రీలచే నలరారు చిఁదంబు చక్రంబు
గదఖడ్గధనువులు కరములందు
ఘనతర శ్రీవత్సవనమాలికలు లచ్చి
తోఁబుట్టురతనంబు తోరమైన
యురమున మెఱయంగ నురుకిరీటాంగద
హారకాంచీకంకణాంగుళీయ
మంజీరకింకిణుల్ మహితత త్థ్వాన
ములనొప్పనతిజగన్మోహనముగ
దేవకీగర్భమునఁబుట్టి తేజరిల్లు
నట్టినినుఁగొల్తు నందుని యనుఁగుఁబట్టి

వరగుణాధార చాంపేయవనవిహార
బాలగోపాల రాధికాకేళిలోల.

End:

సీ. తర్కవైశేషికోదర్కపాతంజల
 వైయాసికీతంత్రవాగ్విశేష
పరిచయసాహిత్యపాండిత్యమిసుమంత
 గలుగఁజేసితివని గర్వమంది
కోకిలికిశబ్దముల్ కొన్నిదొంతరపెట్టి
 తద్దివ్యనామాంకితముగ గరపి
అలగొడవర్తియప్పలాచార్యదాసుఁడు
 పద్యశతకమొనర్చి పాదయుగళి ?
దార్చెఁ గైకొనియాచంద్రతారకముగ
బ్రబలఁజేయుము ధరణి శుభప్రచార
వరగుణాధార చాంపేయవనవిహార
బాలగోపాల రాధికాకేళిలోల 106

(వి -వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిదికాదు. తప్పులు మెండు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

"వరగుణాధార .... కేళిలోల" అనుమకుటముగలిగి చంపకారణ్యక్షేత్రవాసియగు బాలగోపాలస్తుత్యాత్మకమయిన యీసీసపద్యశతకము గొడవర్తి అప్పలాచార్యదాసుఁడు రచియించినాఁడు.

R. No. **440**.

Palm-leaf. 13¼ × 1 inches. Foll 49. Lines, 5 on a page. Mode of writing, good and correct. In good condition.

Purchased in the year 1917-18 from M R Ry, Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

సుకుమారీపరిణయము.

SUKUMĀRĪPARIṆAYAMU.

A Yakṣagāna describing the story of the marriage of Nārada with Sukumārī, daughter of king Sṛñjaya; by Pōḍūri Veṅkaṭadāsakavi.

A small portion is wanting in the end.

Beginning:

ఉ. శ్రీధర మందరోద్ధర వశీకృతశంకర సిద్ధయక్షవి
ద్యాధరవైనతేయవిబుధస్తుతనామ దినేంద్రధామగో
త్రాధర ధీర దుర్ధరితదారుకఘోరకుఠార చిత్రర
మ్యాధికవేంకటాచలవిహార కృపాకర వేంకటేశ్వరా !

భైరవిరాగం-ఆటతాళము

వేంకటేశ తేననమోనమో, వేంకటేశ శ్రీవేంకటాగనివేశ, పంకజలోచన, పాపవిమోచన, దీనజనావన నానాసురార్చన దానవభంజన దాసహృద్రంజన మంజులభాషణ మణిమయభూషణ రంజితాశ్రితగణ రక్షితవారణ.

End:

వరాళిరాగం, ఆదితాళం.

ఎంతోభాగ్యముమాకు ఋషిగుల్లుడౌట, ఎంతోపుణ్యముమాకు, ఎంతోభాగ్యము మాకు చింతలెల్లనుబాసె సంతతమత్యంతసంతోషమాయెను.

మున్నునేఁజేసినపుణ్యములెట్టివో అన్నియుఁజేకూడెనవనీసురేశ్వర.

మాన్యముగాను మాకన్యనుమానికిఁగన్యాదానముసేయఁగలిగె ధన్యాత్మక. ఎంతో.

విశ్వములో వేంకటేశ్వరకవినేలువిశ్వాధ్యుఁడగు వేంకటేశ్వరు కరుణను.

(వి-వి.)—

గ్రంథాంత మల్పభాగము లేదు. వ్రాఁతతిన్నఁగానున్నది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

సుకుమారియనుపేరుగల సృంజయరాజకుమారిని నారదమౌనివివాహమాడుకథయక్షగానముగాఁ బోడూరి వేంకటదాసకవిచే రచియింపఁబడినది.

R No. 441.

Palm-leaf. 16½ × 1⅝ inches. Foll. 166. Lines, 6 on a page. Mode of writing, good and correct. In a fairly good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(*a*) పృథుచరిత్రము.

PṚTHUCARITRAMU.

Foll. 1*a*—108*a*. Fol. 108 *b* is left blank.

By Paṭṭameṭṭa Sarasvati Sōmayāji. This is the same work as the one described under No. 569 of the Descriptive Catalogue of Telugu MSS., Vol. I.

Breaks off in the fourth Āśvāsa.

(వి-వి.)

అసమగ్రము. మొదటినుండి చతుర్థాశ్వాసమునందుండాక గలదు. వ్రాంత మంచిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది డి. క్యా. నెం 569 రున వర్ణింపబడిన గ్రంథమే.

(*b*) భారతము.

BHĀRATAMU.

Foll. 109*a*—156*a*.

By Tikkana Sōmayāji. This is the same work as the one described under No. 163 of the Descriptive Catalogue of Telugu MSS., Vol. I

Incomplete. Contains the Strīparva.

(వి-వి.)—

స్త్రీపర్వమాత్రమున్నది వ్రాంత మిక్కిలి మేలయినది. దోషములు లేవు. మంచిమంచి పాఠము లిందుఁగానవచ్చుచున్నది. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది డి. క్యా నెం 163 రు చూచునది.

R. No. **442.**

Palm-leaf. 17 × 1¼ inches. Foll. 302. Lines, 6 on a page. Mode of writing, good and correct. In good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

వచనవిచిత్రరామాయణము.

VACANAVICITRARĀMĀYAṆAMU.

This is the same work as the one described under R. No. 218 *ante*. By Gōpināthakavi.

Complete.

(ఓ-ఓ.)—

సమగ్రము. వ్రాత యందమైనది. తప్పులు లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది త్రై. క్యా. ఆర్. నె 218 రున వర్ణింపఁబడినది.

R. No. 443.

Palm leaf. 14 × $1\frac{3}{8}$ inches. Foll. 77. Lines, 6 on a page. Mode of writing, good and correct. In good condition.

Purchased in the year 1917-18 from M R Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam

కాళిందీకల్యాణము.

KALINDĪKALYĀNAMU.

A Prabandha describing the story of Śrī Krṣṇa's marriage with Kāḷindī, one of his eight chief consorts. The author of the work is Tumnrāḍa Pāpakavi, son of Buccana of Bhāradvājagōtra. The work was composed at the instance of king Sannyāsi. A stanza given in the extract below mentions the names of his father, brothers, etc., but no information about his country is found therein.

Complete in 3 Āsvāsās.

Beginning:

ఉ. శ్రీసంయుక్తకృపారసార్ద్రవిమలాక్షిద్వంద్వసంపీకచే
నానుగ్రీవవిభీషణుల్ మహితరాజ్యారూఢులం జేయుసీ
తాసౌభాగ్యవతీకళత్రుఁడు దశరథాంజాతనేత్రుండు స
న్న్యాసిక్ష్మాపతికామితప్రదుఁడు మత్కృంతెప్పితం బీవుతన్.

* * * *

సీ. పరాజుతాతబలాలి సింహాంకుఁడై
భాసిల్లె దిసల సన్న్యాసినృపతి
పమహీపుని తండ్రి రామచంద్రావని
పాలుండు సత్కీర్తి లోలుఁడలరు

పసామితల్లి సీతాసోమిదేవినాఁ
బరఁగుగుణంబుల భవ్యసాధ్వి
పభర్త పినతండ్రు లెసఁగిరిపొరుకుం
బునభోజభూపతి బుచ్చినృపతి
పజనేశ్వరు ననుజన్ము లెలమినరస
రాజ కృష్ణావనీశ్వర రామభద్ర
భూపకూర్మేంద్ర సన్న్యాసి భూమినాథు
లలరుచుండుదు రట్టి సన్యాసి విభుఁడు.

* * * *

శా. శ్రీరామాంఘ్రిసరోరుహద్వితయ సంసేవాపరస్వాంతునిన్
భారద్వాజమునీంద్రగోత్రుఁ బ్రథితాపస్తంబసూత్రున్ ఘనున్
సూరీంద్రుం డుమురాడ బుచ్చనత నూజన్ బాపనాఖ్యున్ ననున్
జేరంబిల్చి సుధామయోక్తుల వచించెం బ్రీతిసంధిల్లఁగన్.

End:

పద్మనాభము.

గాకేందు బింబాస్య పాకారిముఖ్యామరవ్రాతభీమాసురక్షేపబాణా
కాకాసురత్రాణ సాకేతగేహా యుగప్రస్ఫురద్బాహుసందీప్తదేహా
యాకాశరత్నప్రకాశా సురేశా మహాదేవబాణాసనధ్వంసదక్షా
త్మాకన్యకాలింగితాంగా సువృత్తంగ సన్న్యాసిరాణ్మానసాంభోజభృంగా.

Colophon:

ఇది శ్రీరామచంద్రకరుణాకటాక్ష లబ్ధోభయభాషా కవితావిచిత్ర భారద్వాజగోత్రపవిత్ర బుచ్చనార్యపుత్త్ర పాపనకవిప్రణీతంబైన కాళిందీకల్యాణంబను శృంగారప్రబంధంబునందు సర్వంబును దృతీయాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము వ్రాఁత మంచిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

కాళిందీకల్యాణమను పేరుగల యీ మూఁడాశ్వాసముల శృంగార ప్రబంధమున శ్రీకృష్ణుఁడు కాళిందిని పెండ్లాడుకథ వర్ణింపఁబడినది. గ్రంథకర్త ఉమురాడ పాపకవి. భారద్వాజగోత్రుఁడు. బుచ్చనకొడుకు. సన్న్యాసిరాజుప్రేరేపణమున రచియించెను. ఈ సన్న్యాసిరాజునుగూర్చి యుదాహృతపద్యమునఁ జూచునది.

R. No. 444.

Palm-leaf. 13⅜ × 1 inches. Foll. 219. Lines, 7 on a page. Mode of writing, good and correct. In good condition.

Purchased in the year 1917-18 from M.R Ry. Nidadavōlu Sundaram Pantulu gāru of Vizagapatam.

బృహన్నారదీయము.

BṚHANNĀRADĪYAMU.

By Krottalaṅka Mṛtyuñjayakavi. This is the same work as the one described under R. No. 86 *ante.*

Complete.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది ట్రై. క్యా. ఆర్. నెం. 86 రున వర్ణితమే.

R. No. 445.

Paper. $9\frac{1}{4} \times 6\frac{1}{2}$ inches. Foll. 189. Lines, 22 on a page. Mode of writing, good and correct In good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizāgapatam

లలితాంబోపాఖ్యానము.

LALITĀMBŌPĀKHYĀNAMU.

A Telugu poetical rendering of the Lalitōpākhyāna occurring in the Sanskrit Brahmāṇḍapurāṇa; by Ātukūri Pāpayakavi, son of Ādimūrtikavi of Parāśaragōtra and Apastambasūtra. This work was dedicated to God Amarēśvara (a form of Siva) worshipped in the shrine at Dhānyavāṭi (Amarāvaṭi), Guntūr district

Complete in seven Āśvāsas.

Beginning:

శా. శ్రీగౌరీస్తనభద్రకుంభయుగళశ్రీగంధకస్తూరికా
సౌగంధ్యాన్వితచారువక్షుఁడు సుధాసాగభకారుణ్య వి
భాగోపాయితసర్వలోకుఁడు రమాచంద్రాన్యవాటీపురీం
ద్రాగారుం డమరేశ్వరుండు మము నిత్యంబుఁ గృపం బ్రోవుత

క. ముఖ్యంబగు బ్రహ్మాండా
ఖ్యపురాణంబులోనఁ బెంపొంది జగ
త్ప్రఖ్యాతము లలితాంబో
పాఖ్యానము వెలయు సరసపండిత సభలన్.

గీ. అయ్యుపాఖ్యాన రాజంబు నాంధ్రభాష
సుప్రబంధంబుగాఁ జేసి సూరిజనము
మదిముదము నొందఁజేయుదు సదయహృదయ
సాంబశివకరుణాకటాక్షంబువలన.

End:

హంసగమనము:—

పరిపాలితసురపాలక ప్రమథాధిప కరుణా
పరిపూరితనయనాంబుజ ప్రకటీకృతమహిమా
గిరిజాధిపగిరికార్ముక గిరి భృద్వర సుగుణా
కర భాస్వరశరదోపమగళ వారిధిశరధీ.

Colophon:

ఇది భవానీశంకర కరుణాకటాక్ష వీక్షాసుధారసాసారప్రసారణ సులబ్ధకవితావైభవాపస్తంబ సూత్రపరాశరగోత్ర విలసదాతుకూరివంశ సంభవ అయ్యనామాత్యపౌత్ర ఆదిమూర్తినామసత్కవిపుత్త్ర సకలసుకవిజనవిధేయ పాపయ నామధేయ ప్రణీతంబైన లలితాంబోపాఖ్యానంబునందు సప్తమాశ్వాసము.

(వి-వి.)—

ఏడాశ్వాసములు మాత్రము గలవు. వ్రాఁత మంచిది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

బ్రహ్మాండపురాణాంతర్గతమగు లలితాంబోపాఖ్యానమను సంస్కృత గ్రంథమున కిది తెలుఁగుసేఁత. కర్త ఆతుకూరి పాపయకవి. ఆదిమూర్తికవి కొడుకు.

R. No. **446.**

Palm-leaf. 18 × 1½ inches. Foll. 53. Lines, 8 on a page. Mode of writing, fair and correct. In fairly good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

ప్రబోధచంద్రోదయము.

PRABŌDHACANDRŌDAYAMU

By Nandi Mallayya and Ghanta Siṅgaya This is the same work as the one described under R.No 50 *ante.*

Complete.

(ఓ-ఓ.)—

సమగ్రము. వ్రాఁతయంత మంచిది కాదు. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది ట్రై. క్యా. ఆర్. నెం 50 రున వర్ణితమైన గ్రంథమే.

R. No. **447.**

Palm-leaf. 16¼ × 1¼ inches. Foll. 27. Lines, 5 or 6 on a page. Mode of writing, fair but contains mistakes. In fairly good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(*a*) గోవ్యాఘ్రచరిత్రము.

GŌVYĀGHRACARITRAMU.

Foll. 1*a*--5*b*.

This is the same work as the one described under **R. No. 59(*b*)** *ante.*

Complete.

(ఓ-ఓ.)—

సమగ్రము. వ్రాఁతతిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది ట్రై. క్యా. ఆర్. నె 59 రున వర్ణితమే.

(*b*) కృష్ణమాచార్యసంకీర్తనము.

KṚṢṆAMĀCARYASAṄKĪRTANAMU.

Foll. 6*a*—8*a* Fol 8*b* is left blank.

Same work as that described under R. No. 206(*a*) *ante*.

Contains the portion describing the greatness of the Tulasi plant.

Beginning:

దేవా కృష్ణమాచార్యులు వోరుగంటిలో పతివ్రతా గృహంబున కేఁగిన ఆ యింటి బ్రాహ్మణుఁడు దండప్రణామంబుచేసి స్వామీ మీరు విజయంచేసుట నా గృహంబు పావనఁబాయెను. మేమూ కృతార్థుల మైతిమి. మాయింట ఆరగించి మమ్ముల రక్షించుమని విన్నపంబుచేసిన కృష్ణమాచార్యులు ఏమనుచున్నారు.

End:

ఈ దివ్య నామస్మరణ యెవరు వ్రాసినా యెవరు చదివినా యెవరు విన్నా గోసహస్రదానంబులు చేసిన ఫలంబుగలుగును పితృపితామహు లు విష్ణుసాయుజ్యంబుగాంతురు సకల దోషములున్నూ సర్వత్రా జేసిన పాపములున్ను నివారణమై ఆపదలు తొలగును.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథ పాతనులు లేవు.

ఇది త్రై. క్యా.ఆర్. నె 206-(*a*) రు వర్ణితమగు గ్రంథమున నొక భాగమగును. ఇందు తులసీమాహాత్మ్యము వర్ణింపఁబడినది.

(*c*) గొడుగులవచనము.

GOḌUGULAVACANAMU.

Foll. 9*a*—16*b*.

Prose passages written in colloquial language and narrating that portion of the story of the Rāmāyaṇa, wherein Rāvaṇa holds a council of his ministers just previous to the declaration by him of war with Rāma. The name given to the work is not understood.

Complete.

Beginning:

శ్లో. శతయోజన విస్తీర్ణం శతయోజన మున్నతమ్
. . . . . . రావణేనాభిరక్షితమ్.

అన్నాడు గనక అటువంటి లంకాపురీపట్నం యెటువలె నుండెనం టేను అరువదియోజనముల విస్తీర్ణమున్ను నూరు యోజనఁబుల నిడు

వున్న యెనిమిదికోట్ల వాకళ్లున్ను అరవైకోట్ల గోడబార్లున్ను ముప్పై కోట్ల రచ్చకూటములున్ను.

End:

రానివారెల్లా మన విభీషణుపోయినత్రోవను పొమ్మనుచు వుత్తర గోపురంబు డిగ్గి రథంబుయెక్కి అంతఃపురంబునకు జనుచు తన మంత్రుల బిలిపించి లంక పదిలంబని అప్పగించి మందోదరింగాంచి యీ వృత్తాంతం బంతయు నెఱిగించి చెక్కిటచెయిచేర్చి ఆ రామచంద్రుల గుణపౌరుషం బులు గొనియాడుచు చింతింపుచుండెనయ్యవసరంబున.

ఈకథ వ్రాసిన చదివినవారికి భవరోగంబులు దొలంగి వైకుంఠపద విని బొందగలరు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చెడ్డదికాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథ పాతములు లేవు.

రావణుఁడు యుద్ధమునకుఁ బూర్వము, తన మంత్రులతో యుద్ధవి షయ మాలోచించుట మొదలగు కథాంశముగల యీ వచన భాగమేదో వచనరూపముననున్న రామాయణమందలిది కాఁదగును. ఈ భాగము నకు గొడుగులవచన మని పేరు. ఈ పేరి కర్థమేమో !

(*d*) భారత సావిత్రి.

BHĀRATA SĀVITRI.

Foll. 17*a*—23*b*.

A Telugu prose rendering of the Sanskrit Bhārata-Sāvitri. It is said to occur in the Bhāratasaṅgraha and gives a summary of the story of the Mahābhārata. The author's name is not known.

Complete.

Beginning:

క. శ్రీజానకీమనోహర
పూజితచరణారవింద పూర్ణానందా
రాజితరవికులవికసిత
రాజీవదళాయతాక్ష రంగద్వసా.

వ. అవధరింపుము ధర్మరాజు ద్వారకానగరంబుననున్న శ్రీకృష్ణదేవునిఁ బిలిపించి కౌరవులకు మాకు సంధిచేయవలెనని ప్రార్థించి రాయబారంబును వసుదేవుండు హస్తినాపురంబునకు జనునప్పుడు [?] కృపద్రోణగాంగేయాశ్వత్థామ కర్ణాదియోధులును, దుర్యోధనుండు లోనుగాఁగల కురుకుమార వర్గంబులుం జనుదెంచి యవ్వసుదేవనందనుంగాంచి భేరీమృదంగాదితూర్యఘోషంబులు చెలంగ రాజమందిరంబునకుఁ జనుదెంచి పేరోలగంబుననున్న సమయంబున దుర్యోధనుండు దుష్టచతుష్టయంబునంగూడి.

End:

ఇది భారత సంగ్రహంబున భారతసావిత్రియనంబరగు నెవ్వరేనియు ప్రాతఃకాలంబున . . . . . . స్వర్ణమాలికాలంకృతంబులైన వేయిధేనువులు సత్పాత్రంబుగా దానంబుచేసిన ఫలంబు గలుగునని వ్యాసవచనంబు గలదు. విన్నవారలు వ్రాసినవారలు పఠియించినవారు సకలైశ్వర్యాలు భోగంబు లనుభవించి పుత్త్రపౌత్రాభివృద్ధిజెంది యనంతరంబున విష్ణుసాయుజ్యంబు గల్గి సుఖంబునం బొందియుందురు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చెడ్డదికాదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

సంస్కృతమునఁ గల భారతసావిత్రి కిది తెలుఁగువచనము. భారతసంగ్రహమందలిదట. భారతసావిత్రి కర్త యెవ్వరో తెలియదు.

(*e*) రామనవరత్నములు.

RĀMANAVARATNAMULU.

Foll. 24 *a*—25*b*.

Nine stanzas (including the concluding stanza) in the Sīsa metre composed in praise of Śrī Rāma. The author's name is not given.

Complete.

Beginning:

సీ. శ్రీ జానకీదేవి చెలువుగా వామాంక
తలమున ముద్దులుగులుకుచుండ
నగ్రభాగంబున నాంజనేయుఁడు నిల్చి
పాదంబు లొత్తుచు భక్తినెఱప

వెనుక నెమ్మనమున వినయుండై దనరారు
సౌమిత్రిమార్తికచ్ఛత్రమూన
నుభయపార్శ్వంబుల నొదిగి వింజామరల్
భరతశత్రుఘ్నులు పట్టికొలువ.
దండసుగ్రీవుండు విభీషణుండు నంగ
దుండు జాంబవదాదులునుండఁదల్లి
చల్లగావచ్చి చూడఁగా నల్లనికళ
లలరు వినుగొల్తు . . . పట్టాభిరామ.

End ;

సీ. శ్రీరామలక్ష్మణు పేర నంకితమ్మలై
నవపద్యనామ సుందరమ్ములైన
నవపద్య నవకమే నరుఁడైన భక్తితో
వ్రాసినఁజదివిన వరుసతోడ
సంగ్రహించిన విన్న సకల ఫలంబులు
శ్రీరాములిచ్చును సిద్ధమెప్పు
డాయురారోగ్యంబు లైశ్వర్యములు గల్గు
నిష్టసంసిద్ధియు నెల్లవేళ
ప్రతిదినంబును మానక పరమభక్తి
వినెడి పురుషుండు ధర సర్వజనులలోన
నుత్తమోత్తములగు వేదవేత్తలైన
వానితో సాటిరారు భూవలయమునను.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. గ్రంథపాతములు లేవు.

శ్రీరామస్తుత్యాత్మకములయిన పది సీసపద్యము లివి ; వీని రచయిత పేరు తెలియఁబడదు.

(*f*) దశసీసములు.

DAŚASĪSAMULU.

Foll. 26*a*—27*b*.

This consists of ten stanzas in the Sisa metre composed in praise of God Viṣṇu. The name of the author is not known.

Complete.

Beginning:

సీ. పాలమున్నీటిలో ఫణిరాజశయ్య పై
యోగనిద్రాసక్తి నున్నవాని
కోటిసూర్యప్రభ మేటికిరీటముల్
వేయుమస్తకముల వెలయువాని
కౌస్తుభమణియును గర్ణకుండలములు
కమలనేత్రంబులు గలుగువాని
సిరియును భూదేవి చరణంబులొత్తంగఁ
గరుణారసము చాలఁ గలుగువాని

తలఁతు నుతియింతు ధ్యానింతుఁ దగ భజింతు
నన్నుఁ గృపతోడఁ బ్రోవు మనాథనాథ
శ్రీమనోనాథ మాధవ శ్రీయనంత
పద్మనాభ దయానిధీ పరమపురుష.

End:

సీ. విన్నపం బవధారు విశ్వేశ యీపది
సీసముల్ చెప్పితిఁ జిత్తగించు
ఇవి కడుభక్తితో నేప్రొద్దునుతిసేయు
పఠనసేయు మహానుభావులకును
ఆయురైశ్వర్యంబులతిశుభప్రదములు
విష్ణుకీర్తనములువినుటబుద్ధి
కోరినకోరికల్ కొనసాగఁగాఁజేసి
ధనధాన్య పుత్త్రపౌత్త్రాభివృద్ధి.

సకల సంపత్కరంబులు సౌఖ్యములును
గలుగఁజేయు దృఢాంగులఁగానొనర్పు
శ్రీమనోనాథ మాధవ శ్రీయనంత
పద్మనాభ దయానిధీ పరమపురుష.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. గ్రంథపాతములు లేవు.

"శ్రీమనోనాథ . . . . . పరమపురుష" అనుమకుటము గలిగి విష్ణుస్తుత్యాత్మకములగు పది సీసపద్యము లివి. వీని రచయిత యెవ్వరో.

R. No. 448.

Palm-leaf. 15 × 1¼ inches. Foll. 15 Lines, 6 on a page. Mode of writing, good and correct. Good.

Purchased in the year 1917–18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru, Vizagapatam.

బ్రహ్మాండవచనము.

BRAHMĀṆḌAVACANAMU.

This is a prose work in which the mode of creation of the universe is described. The name of the author is not known.

Complete.

Beginning:

దేవా శివుండు పార్వతీదేవికి సకలలోక పరిభ్రమాణ రహస్యంబుఁ జెప్పిన తెఱంగు నీకు చాతుర్థ్లత్రగ్రంథసంకీర్తననామోచ్చారణంబు సేయుచునుండి మీకు విన్నపంబు సేయుచున్నవాఁడను. దేవా శివుండు కైలాసోపరిభాగంబున సుఖాసీనుండై పేరోలగంబుననున్న సమయంబునఁ బార్వతీదేవి సాష్టాంగదండప్రణామంబులాచరించి కరకమలంబులు మొగిడ్చి దేవా సకలజీవదయాపరుండవు. ఉత్పత్తిలయంబులకుఁ గారణకర్తవైన :—

End:

శౌనకాదిమహామునులకు సూతుండెఱింగించెనని యీ మహావ్యాఖ్యానంబు అఖిలపురాణసారంబని వేదవ్యాసుండు నిర్దేశించెనని మహాకులాచలసాగరద్వీపసోమసూర్యులుగలంతకాలంబు విద్యాభాగవతరసాయనంబై వర్ధిల్లుచుందురు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇందు బ్రహ్మాండసృష్టిక్రమము వర్ణింపఁబడినది. కర్తయెవ్వరో!

R. No. 449.

Palm-leaf. 18 × 1⅜ inches. Foll. 42. Lines, 10 in a page. Mode of writing, good but not quite correct. Injured.

Purchased in the year 1917–18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

సత్యభామాసాంత్వనము.

SATYABHÂMÂSÂNTVANAMU.

An erotic poem narrating the story of how Kṛṣṇa consoled his passionate spouse Satyabhāma. It was composed by Kāmēśvara Kavi, and was dedicated to Muddaḻagari, who was the brother of Cokkanātha, the king of Madura, and who reigned at Tanjore for a short period. As the MS. is in an injured condition the genealogy and other particulars of the patron are not extracted here.

Breaks off in the fourth Âśvâsa.

(వి-వి.)—

మొదటినుండి నాల్గవయాశ్వాసమునఁ గొంతవఱకుఁ గలదు. వ్రాఁత చక్కనిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములంతగా లేవు.

సత్యభామాసాంత్వనమను నీ నాల్గాశ్వాసముల శృంగారప్రబంధమున శ్రీకృష్ణుఁడు సత్యభామనూఱార్చుకథ వర్ణింపఁబడినది. గ్రంథకర్త కామేశ్వరకవి. మధురరాజగు చొక్కనాథనాయని సోదరుఁడును, గొలఁదికాలము తంజావూరి రాజ్యమునకుఁ బాలకుఁడునునైన ముద్దళగిరి కీకృతియాంకితము సేయఁబడినది. పుస్తక శైథిల్యముచేఁ గృతిపతి వంశవృత్తాంతమిక్కడ నుదాహరింపరాదయ్యె.

R. No. 450.

Palm-leaf. 17½ × 1¼ inches. Foll. 48. Lines, 6 on a page. Mode of writing, not good and not correct. Injured.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

వీరశైవాచారసంగ్రహము.

VÎRAŚAIVÂCÂRASAṄGRAHAMU.

This is a Telugu rendering in 3 Âśvāsas of the Sanskrit Śaṅkarasaṁhitā of the Skāndapurāṇa. Śivarāmaliṅgakavi, pupil of Sōmaśekharadēva, chief of the Gōkarṇa mutt, composed this work and gives in a stanza the date of its composition which is —

Sunday, the third day in the dark fortnight of the month of Âśvija in the year Pramādīca corresponding to the Śaka year 1655.

Beginning:

క. శ్రీపార్వతీశ మాధవ
తాపసహృదయాబ్జ భృంగధనదార్చితవి
ద్యోపాయనిలయనిర్మల
శ్రీపతిచిత్తాంతరంగ శ్రీగురులింగా!

సీ. గీ. పరమశివతత్త్వశాస్త్ర మేర్పడ వెలుంగు
నరయఁగాస్కాందమను పురాణాంతరమునఁ
ఘనులుశంకరసంహితాఖ్యాన మనఁగ
నది తెనుంగున రచియింతు నభినవముగ.

End:

సీ. చనినట్టిశాలివాహన శకాబ్దంబులు
పాటింపవేయునార్నూటిమీఁద
నిరవందఁగానేఁబదేనుప్రమాదీచ
విమలవత్సరమునాశ్వీజమందు
బహుళతృతీయలోభానువాసరమున
రచియించినట్టిసిర్ణయచరిత్ర
వీరశైవులసదాచారసంగ్రహతదాఁ
ఖరిపూర్ణమయ్యెఁబ్రబంధరీతి

సముచితాచారనిష్ఠులుసాధుజనులు
నంతరింద్రియబాహ్యేంద్రియాంమలెల్ల
నాత్మలింగాభిమానసాధ్యానుభవులు
శివసమర్పకులైయభ్యసింపవలయు.

* * * *

Colophon:

ఇది శ్రీమదఖండ సచ్చిదానందనిత్యపూర్ణైక లింగైక్యనిష్ఠాపరవీర మాహేశ్వరసందోహాచరణ కమలఖండమకరంద పానమత్తద్విరేఫాయ మానమానసతావక్షోకర్ణమఠాధీశ్వరపంచవర్ణిగయతిరాయపట్టభద్రశ్రీ సోమశేఖరదేవ దివ్యశ్రీపాదారవిందభృంభరుండైన శ్రీనందికేశ్వరకరసిరజగర్భోదవుండైన శివరామలింగప్రణీతంబైన స్కాందపురాణోత్తర శంకరసంహితాఖ్యానంబన వీరశైవాచారసంగ్రహంబునఁ దృతీయాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత మంచిదికాదు. తప్పులు కలవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు.

స్కాందపురాణమందలి శంకరసంహితకిది తెలుఁగు. కర్త శివరామలింగకవి. గోకర్ణమఠాధీశ్వరుఁడయిన సోమశేఖరదేవునిశిష్యుఁడు. ఇయ్యది శకవర్షము 1655 లకు సరియైన ప్రమాదీచ సంవత్సరాశ్వీజ బహుళ తృతీయ భానువారమున రచియింపఁబడెనఁట.

R. No 451.

Palm-leaf. 12⅝ × 1⅝ inches. Foll 46. Lines, 5 on a page Mode of writing, fair but in correct. Slightly injured. Laves are irregularly arranged.

Purchased in the year 1917–18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

మైరావణచరిత్రము.

MAIRĀVAṆACARITRAMU.

This work is written in stanzas of various metres—such as Dvipada, Mañjari, Kanda etc—and in prose bits. The story contained herein is the same as the one described under R. No. 141(c, *ante*. The author's name is not known.

Complete.

Beginning:

శ్రీకాంతహృదయేశ ! శ్రితమనోల్లాస
వైకుంఠనాయక వైభవాకార
కాకుత్థ్సకులవీర కలుషసంహార
లోకేశవరభక్త, లోకసంహార
నిగమాంత సర్వేశ నిర్గుణాకార
రామాభిరామ నిర్జరవైరిభీమ.

* * * *

End:

నటుమీఁదట రామభద్రుండు హనుమత్సీతాలక్ష్మణభరతశత్రుఘ్నపరివారంబుగా గొల్వ సకలజనంబులానందంబుగా నిష్టానుగ్రహ దుష్టనిగ్రహంబుగా రాజ్యభారంబు శాయుచూ నెనపుడు.

(ఓ-ఓ.)—

సమగ్రము. ప్రాంతయొకటిరుననున్నది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములంతగా లేవు. పత్రములు తాటఃమాటుగానున్నవి.

ఇందలికథ ఆర్. నెం 141(c) యున వర్ణింపఁబడినదే. కర్తయెవ్వరో తెలియదు. ఇందు ద్విపద, మంజరి, కందము మొదలగువృత్తములు, వచనములు గలవు.

R. No **452**.

Palm-leaf $15\frac{1}{8} \times 1\frac{1}{8}$ inches. Foll 101. Lines, 5 on a page. Mode of writing, good but incorrect. Good.

Purchased in the year 1917–18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

తాళలక్షణటీక (సమూలము).

TĀLALAKṢAṆAṬĪKA (WITH TEXT)

Foll. 1*a*—23*b*

The Sanskrit text Tālalaksaṇa described under No. 12992 of the Descriptive Catalogue of Sanskrit MSS. together with the Telugu meaning thereof.

A list of additional matter found from fol. 21*a* to end is given below in the Telugu remarks.

Incomplete.

Beginning:

కళ్యాణగుణసంపన్నం కర్ణాంతాయతలోచనమ్
కౌసల్యాతనయం రామం కలయే కమలాపతిమ్.

ఇహాఖలుసకలభరతమండితమండలాఖండలసకలభరతప్రవర్తకశిఖామణిః కోహలాచార్యనామకః పరమకారుణికః కశ్చిద్విపశ్చిత్సకలలోకోపకారాయ . . . తాళస్వరూపంసప్రపంచంప్రతిపాదయితుకామ . . . సర్వేశ్వరనమస్కారాత్మక మంగళాచరణపూర్వకంతి క్లిష్టంప్రతిజానీతే విఘ్నమితి :—

టీక. ఈ అవతారికకు అర్థము :—ఈలోకమందు సకల . . . . . . తాళస్వరూపమును తెన్నగా ప్రతిపాదించెదనని ప్రతిజ్ఞ సేయుచున్నాడు.

శ్లో. విష్ణుం లోకగురుం ప్రణమ్య శిరసా మత్కార్గసందర్భకం
కీర్తిప్రీతికరంజనస్యలఘునా కాలేనకామప్రదమ్
సేవ్యంసద్వతిభిర్ధ్రువతప్లుతపదంన్యాసాంతలోకత్రయం
తాళానాంకథయామి లక్షణ మహం పూర్వోక్తశాస్త్రక్రమాత్.

అథప్రస్తారః.

End:

శ్లో. ప్రస్తారేస్మిన్ విజానీయాదల్పాంప్రత్యధికంమహత్
ఇచ్ఛాతాళంలిఖేత్పూర్వం దక్షిణాద్యమ ? గామినమ్.

టీక. తనమనస్సునకువచ్చినతాళంతాళగతమైన అంగం మొదటవ్రాసి ఈ ప్రస్తారమునందు అధికంప్రతి . . . . అల్పమైన అంగం మహత్తుగాఁజేసుకొని ప్రస్తారంవృద్ధిపొందించబడ్డది భవేత్ - అవుతున్నది. కడపట " ఈతాళాధ్యాయం సంపూర్ణంగా వ్యాఖ్యానపూర్వకంగా . . . . అలవెల్లి అన్నప్పవ్రాసినాడు " అనికలదు.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత చిన్నది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది సంస్కృతము డిస్క్రిప్టివు క్యాటలాగు నె 12992 రున వర్ణితమగు గ్రంథమునకే తెలుఁగుటీక. సంస్కృతమూలముకూడ నున్నది. సంస్కృతగ్రంథము కోహళాచార్యకృతమట ! ఇందు, తాళలక్షణము చెప్పఁబడినది.

మఱి యీ పుస్తకమునందీ క్రింది విషయములుగూడ సంస్కృతశ్లోకములు తెలుఁగుటీకయుఁగాఁ గలసియున్నవి.

1. సూళాదిసాటాలక్రతాళాల ప్రకరణము.
2. రత్నాకరప్రకారము (సంగీతరత్నాకరమందలి విధము ?)
3. మద్దెలగాని లక్షణము.
4. డోలు లక్షణము.
5. భరతశాస్త్రప్రవర్తకులు.
6. పేరణలక్షణము (తెలుఁగుపద్యాలు).
7. నళలక్షణము (తెలుఁగుపద్యాలు).

8. సప్తతాళాలకు అలంకారము.
9. అక్షరకాలసప్తతాళ నిర్ణయము.
10. ఆదిభరతము.
11. తాళాధ్యాయం దరువులుమిశ్రితం.
12. భావాధ్యాయము.

గ్రంథముఖపత్త్రముల నీవిధమున వ్రాఁతకలదు:—ఇది చెప్పిన వారు కోహళాచార్యులవారు కళావిలాసంవారి మతం యీశాస్త్రం, ఆంజనేయులవారిమతం 1 ప్రకారం చింతామణిమతం 1 ప్రకారం.

1. తాళకళావిలాసం.
2. సంగీతవిద్యావినోదం,
3 సంగీతమణిదర్పణం.
4. చతురసభావిలాసం.
5. కాత్యాయనీమతం.
6. ఆంజనేయమతం.
7. జైనమతం.
8. శార్ఙ్గదేవునిమతం.

ఈ శాస్త్రం శార్ఙ్గదేవునిమతం.

భరతభాష్యవ్యాఖ్యానకర్తలు.

1. భట్టులవారు.
2. లోలటులవారు.
3. త్రిశంఖులవారు
4. కపర్దులవారు.
5. కోహళాచార్యులవారు.

R. No. **453**.

Palm-leaf. 15¾ × 1¼ inches. Foll. 36. Lines, 6 on a page. Mode of writing, fair but contains plenty of errors. In fairly good condition.

Purchased in the year 1917–18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(*a*) గంగావివాహము.

GAṄGĀVIVĀHAMU.

Foll. 1*a*—19*b*.

A poem composed in a form of the Mañjarī metre and describing the story of God Siva's marriage with Gaṅgādēvi. The plot here is not of Purāṇic origin and is original. The name of the author is Gaṅgadharayya.

Complete.

Beginning :

శ్రీకంఠసత్పుత్ర . . . . .
కాకోదరస్తోత్ర కాళికాపుత్ర.

* * *

విద్యలమొదలైన విఘ్నేశనీకు
కడియపుటట్లు కమ్మనుండ్రాళ్లు
మంచి తేనెయు మంచి పంచదారయును
అరటిపండ్లునుకరియాపులజున్ను
నల్లని చెఱకులు తెల్ల చెఱకులును,

* * * *

End :

ఈపుణ్యచారిత్ర మీశ్వరుపేర
శిరువకోటూర్పుర క్షేత్రనివాసి
రామేశ్వరునిపేర . . . .
కరమర్థినర్పించె గంగాధరయ్య

* * * *

ఈగంగకళ్యాణ మెవ్వరుగాని
చదివిన విన్నను సర్వేశుకృపను

* * * *

వ్రాసినవారికి వైభవోన్నతులు
శ్రీయును నెన్నాళ్లు శివుడు నెన్నాళ్లు.

(వి-వి)—

సమగ్రము. వ్రాఁత చిన్నదిదే. తప్పులు మెండు. శైథిల్యము పాతములు లేవు.

గంగావివాహమను పేరుగల మంజరీవికారమనఁదగు నీ పదమున శివుఁడు గంగాదేవిం వివాహమాడు కథ క్రొత్తగా వర్ణింపఁబడినది. గ్రంథకర్త పేరు గంగాధరయ్య.

(*b*) రుద్రాక్షమాహాత్మ్యము.

RUDRĀKṢAMĀHĀTMYAMU.

Foll. 20*a*—36*a*. 36*b*. is left blank.

A poem, describing the greatness and sanctity of the Rudrākṣa bead. It was composed by Parvatamantri Liṅganāmātya in the Dvipada metre.

Complete.

Beginning :

ద్విపద. శ్రీవిశ్వనాథుండు శ్రితశంకరుండు
దేవాదిదేవుండు దేవపుంగవుండు
ప్రత్యక్షవరదుండు పద్మార్చితుండు

* * *

నేయెడఁ జూచిన నెల్లరుద్రాక్ష
ఫలమహత్త్వంబది ప్రబలమైయుండు
పొలుపారనవియెట్లు భువినుద్భవించె
నదలకధరియించు వారికిఫలము.

End :

ఖండేందుధర శక్తికామ్యాంతరంగ
శివకృపాంచితగాత్ర శ్రీవత్సగోత్ర
ప్రవిమలనిగమోక్త భవ్యచారిత్ర

* * * *

లీలపర్వతమంత్రి లింగనామాత్య
విరచితముగ సర్వ వేదోక్తమగుచు
శ్రీరమ్యమై సర్వ సేవ్యమైయొప్పు
వీరమాహేశ్వరాచారసంగ్రహణ
మందులోనొప్పు రుద్రాక్షమాహాత్మ్య
మందమైయొప్పును నఖిలలోకముల
ధరణినినాచంద్ర తారార్కముగను.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చిన్నదిదే తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

రుద్రాక్షమాహాత్మ్యమను పేరుగల యీ ద్విపద గ్రంథమున, రుద్రాక్షఫలము మహిమ వర్ణింపఁబడినది. గ్రంథకర్త పర్వతమంత్రి లింగనామాత్యుఁడు.

R. No. 454.

Palm-leaf. $13\frac{3}{8} \times 1\frac{1}{8}$ inches. Foll. 147. Lines, 5 or 6 on a page. Mode of writing, good but containing mistakes. Good.

Purchased in the year 1917-18 from M.R.Ry Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(*a*) శారదారామాయణము.

ŚĀRADĀRĀMĀYAṆAMU.

Foll. 1*a*—55*b*.

A work intended to be sung and narrating the story of the Rāmāyaṇa. The name of the author is not known.

Complete.

Beginning:

ఎంచివిఘ్నేశ్వరుని ముందుఁబూజించి
శారదాంబనేర్పడ బ్రస్తుతించి
సతతగురువుల నెల్లను వ నసుననుంచి
రాముడవతరించినవద్దనుంచి
చెప్పఁదొడఁగెదను గుణచర్యలెంచి

End:

అంబు, ఇది శారదరామాయణంబు
విన్నవారలకుఁ జాలఁబుణ్యంబు
మేలైనట్టి రామనామంబు
మధురమైనట్టి యమృతసారంబు
వేంకటేశ్వరునిపాలిదైవంబు
చేసినాడయ్య యీపురాణంబు
రామచంద్రులమూర్తిమంతంబు

* * *

దొరికినంతలోసకల పుణ్యంబు
భాగ్యవంతులుసారవంతంబు
పాపనాశంబు, బహుపూజితంబు
అపుశారదా ? కరుణానిధీ ?

(వి-వి.)—

సమగ్రము వ్రాఁత మంచిది తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

శారదారామాయణమను పేరుగల యీగేయప్రబంధమున రామాయణ కథ వర్ణింపఁబడినది. కర్తపేరు తెలియదు.

(*b*) ధర్మాంగదచరిత్రము.

DHARMĀṄGADACARITRAMU.

Foll. 56*a*—124*b*

This is a poem in the Dvipada metre dealing with the story of the celebrated "snake song" in Telugu (vide R. No. 417), by Bommaganṭi Narasiṁhakavi.

Complete.

Beginning:

ద్విపద. శ్రీరుక్మిణీశ రాజితకీర్తిసాంద్ర
సారసదళనేత్ర సజ్జనాధార
ధారాధరశ్యామ ధర్మసంచార
చారుమంజులభావ జగదేకపాల
పాలితామరసత్య భామసుల్లోల
లోలమానససుర లోకమందార

* * * *

చేసితి ధర్మాంగ చరితంబు నేను
వాసిగాఁగవు లెల్ల వర్ణనచేయ

చారుమదీయవంశం బెట్లనిన :—

సరసంబుగా యజుశ్శాఖయనంగ
గురుతైనకౌండిన్య గోత్రంబునందు,
కరమర్థి శ్రీబొమ్మకంటివంశాబ్ధి
పరచంద్రుఁడగు మాధవాఖ్యుండనంగ
పరమవైష్ణవమూర్తి భవ్యసద్వృత్తి
ఆతనిపత్ని సర్వాంబను సాధ్వి
అరయంగ నరసింహుఁ డందురునన్ను
విరచింతునీకథ విఖ్యాతిగాను

End:

ఘనమైన తత్కథాక్రమ మెట్టిదనిన.
ఘనముగా శ్రీబొమ్మ కంటినరసింహుఁ

దరయంగ శ్రీకృష్ణు కర్పితంబుగను
సిరియునాయువుగల్గ సిద్ధంబు భువిని.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ధర్మాంగదచరిత్ర మను పేరుగల యీ ద్విపదకృతియందు "పాము పాట" కథ వర్ణింపబడినది. గ్రంథకర్త బొమ్మకంటి నరసింహాకవి.

(e) భారతసావిత్రి.

BHÂRATASÂVITRI.

Foll. 125a—147b

This is the same work as the one described under R. No. 447 (d) *ante.*

Complete.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది రై). ఆర్. 447(d) రున వర్ణింపబడినదే.

R. No 455.

Palm-leaf. 17½ × 1¼ inches. Foll 65 Lines, 6 on a page. Mode of writing, good and apparently correct. Good

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

జాతకదర్పణము.

JÂTAKADARPANAMU.

This is a Telugu poetical rendering of an astrological work of the same name in Sanskrit by Yellumahanti Nārasiṁhapātra, apparently of Siṣṭu-Karaṇa caste. The subject matter dealt with in the work may be known from the author's colophon itself which is given below.

Complete, but without introduction.

Beginning:

క. సకలసతభక్తవత్సలు
నకునళినీపతికి సూర్యనారాయణమూ
ర్తికి సర్వవేదమృదుభా
షికి సంతతమఖిలదివిచింతామణికిన్.

వ. అంకితంబుగా నారచియింపంబూనియున్న సకలజన మహో
పకరణంబగు జాతక దర్పణంబునకు భావప్రకరణంబులెట్టివనిన.

End:

స్రగ్విణి.

ఆదినారాయ ! లోకైకదేవాగ్రణీ
వేదవేదాంతసంవేద్యపారీణుఁడీ
నాదబిందుప్రధానప్రభాతీతుఁడీ
నేఁదలంతున్ సదా నెమ్మితో భాస్కరా.

Colophon.

ఇది శ్రీసూర్యనారాయణవరప్రసాదలబ్ధకవితా మాధుర్యప్రభావశ్రీ
మత్కోరుకొండభట్టరు కొండమాచార్యగురువరప్రసాదపాత్రసుకవిజనమి
త్ర నాగేశ్వరగోత్ర యల్లుమహంతి పరశురామపాత్ర పౌత్ర గోపాలకృష్ణ
పాత్రపుత్త్ర నారసింహపాత్ర ప్రణీతంబైన జ్యోతిశ్శాస్త్రంబున జాతకద
ర్పణంబను మహాకావ్యంబునందు సంజ్ఞాప్రకరణంబును, ఆయుర్భావప్రక
రణంబును, తనుభావప్రకరణంబును, ధనభావప్రకరణంబును, సహజభావ
ప్రకరణంబును, వాహనభావప్రకరణంబును, పుత్త్రభావప్రకరణంబును,
షష్ఠభావప్రకరణంబును, కళత్రభావప్రకరణంబును భాగ్యభావప్రకరణం
బును, రాజ్యభావప్రకరణంబును, లాభభావ ప్రకరణంబును, వ్యయభావ
ప్రకరణంబును నను నీ పదుమూఁడు ప్రకరణంబులుగల సర్గంబును
నేకాశ్వాసము.

(వి-వి.)---

కృత్యవతరణిక తక్కఁదక్కిన గ్రంథమెల్లఁగలదు. వ్రాఁత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

జాతకదర్పణమను పేర సంస్కృతమునఁగల జ్యోతిషగ్రంథమునకిది తెలుఁగుసేఁత. ఇందుఁగల విషయములమీఁద నుదాహరింపఁబడిన గద్యమునఁ జూడనగును. గ్రంథకర్త యెల్లుమహంతి నారసింహపాత్రుఁడు. పేష్కరణమగును.

R. No. 456.

Palm-leaf. 10¾ × 1 inches Foll. 190. Lines, 6 on a page. Mode of writing fair but incorrect. In fairly good condition

Purchased in the year 1917–18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(a) కృష్ణవిలాసము.

KṚṢṆAVILĀSAMU.

Fol 1a—49b.

A collection of stanzas and passages from various Prabandhas and dealing with the amorous sports of Śrī-Kṛṣṇa. The compiler is Kumāra Acyuta Rāmarāja. There are quotations from works like Manucaritra of Peddanāmātya, etc. The latest of the authors quoted is Kūcimañci Timmakavi.

Contains the first three Āśvāsas.

Beginning:

ఉ. శ్రీలకుఁ దానకంబగుచుఁ జెన్నలరారెడు నాడి కొండపై
మేలికడానిడాల్ హాయలుమెఱెడు జాబిలివాలమేడలో
వేలుపుఁ తేఁడునల్వయును వెన్నుడుఁ గోల్వఁగమంచుకొండతా
మాలిని గూడివేడుకలఁ జొక్కెడు లేనెల తాల్పుఁగొల్పెదన్.

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన సకలశృంగార ప్రబంధసార శ్రీకృష్ణలీలా విలాసంబను నత్యంతశృంగార ప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన :—

End:

మ. దళితారాతి నికేటభాసురవియద్గంగా జటాజూటమం
జులరాజార్ధకిరీట ఘోరసమరక్షోణీనిరాఘాటని
స్తులవేదత్రయ ఘోటపాటితమహాదోషాటవీఘాటని
ర్మలశైలాచలకూట ...... గ్రామ్యత్పరోద్ఘాటనా.

Colophon:

ఇది శ్రీమదుభయభాషాకవిమిత్రాల్లసాని పెద్దనామాత్యకూచిమంచి తిమ్మరాజాదిసకలసుకవిసార్వభౌమప్రణీతానేక శృంగార ప్రబంధసార శ్రీకుమారాచ్యుతరామరాజ ప్రయత్నసంధానిత శ్రీకృష్ణవిలాసంబను నత్యంతశృంగార ప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

(వి-వి.)—

మూఁడా శ్వాసములున్నవి. వ్రాతచక్కనిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

అల్లసాని పెద్దనామాత్యుని మనుచరిత్రము మొదలగు శృంగారప్రబంధములనుండి రసవంతములగు శృంగారపద్యముల నేర్చి శ్రీకృష్ణుని శృంగార విలాసముల వర్ణనము వచ్చునట్టుగా నిట్టి గ్రంథమును కుమారాచ్యుతనామ రాజు కూర్చినాఁడు. ఈ రాజు విషయమేమియుఁ దెలియరాదు. ఇందుఁ గూచిమంచి తిమ్మకవిప్రభృతులపద్యములుగూడఁ గూర్పఁబడినవి.

(*b*) నీలాసుందరీపరిణయము.

NĪLĀSUNDARĪPARIṆAYAMU.

Foll. 50*a*—106*b*.

This is the same work as the one described under R. No. 62(b) *ante*. By Kūcimañci Timmakavi.

Complete.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. శైథిల్యముగలదు. గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నె 62(*b*) రున వర్ణింపఁబడినదే.

(*c*) పారిజాతాపహరణము.

PĀRIJĀTĀPAHARAṆAMU.

Foll 107*a*—190*b*.

This is the same work as the one described under R. No. 185(*a*) *ante*. By Nandi Timmakavi.

Incomplete.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతమంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నె 185(*a*) రున వర్ణితమైన గ్రంథమే.

R. No. 457.

Palm-leaf 17 × 1¼ jnches. Foll. 76 Lines, 6 on a page Mode of writing, fair but containing mistakes. In fairly good condition.

Purchased in the year 1917-18 from M.R Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

శ్రీనివాసవిలాసము.

ŚRĪNIVĀSAVILĀSAMU.

A composition in the Yaksagāna form narrating the story of the marriage of God Śrīnivasa worshipped at Tirupati with a Ceñcu girl. The name of the author is not knowu. When the main work is fiuished a portion of the story is again written in an expanded and developed form.

Contains neither the beginning nor the end.

Beginning:

ద్విపద. నారాయణుఁడు జగన్నాథుఁ డచ్యుతుఁడు
జగములు రక్షించుసంసక్తిఁ జిత్త
మిగురొత్తనచ్చట నెలమి వసించి
ఆనరసద్భక్త బృందము కెల్ల నెపుడు
తనరూపనామసందర్శనస్మరణ
మునఁ జేసియొసఁగు నిమ్ములనభీష్టముల.

* * * *

క. పంకరుహపరిమళాంతర
కుంకుమగంధాంకుర ద్విగుణమృగనాభీ
పంకాంచితవాసితమై
పంకజముఖిపొలుపు దెలుపు పవనము వీచెన్.

గీ. అతఁడవ్వాతజాత సంకేతమరసి
ఖ్యాతిగాఁ బద్మినీ జాతినాతిరీతి
గరిమతోఁ దెల్పుచున్నది గంధవహము
నొంటుగాదని యావంకనొనర నేఁగి.

* * * *

End:

దరువు కాంభోది.

ఏమనియనవచ్చు నావిభునడకలకింతి నేఁడూ, అయిన
నే ముందునోచిననోముగాకవాని నేమనందూ

అందఱు మాడగానధమంపు సవతిపోరందనాయె
ఓ యిందువదన వాఁడు ఎగ్గుసిగ్గు రెండెఱుఁగడాయె.

యేమందునమ్మ యి దేమందుగుణమో! మున్నింత లేదే,
యింత కాముకుఁడని ముందు దెలిసితేఁగట్టిగాదె.
ఈ రీతినడకలునడచేటివారలు ఎందతెందఱుందురే,
కొమ్మంవారలునిటువలె నన్నింటికి తోడుకో వచ్చినారటే.

వ. అయ్యవసరంబున :—

(*b*) **Beginning:**

శ్రీకరంబుగను మా చెంగువారెల్ల
జోకతోనుండేటి చోటుబుధవినుము
శ్రీగిరిరాజ్యంబు సింహాచలంబు
బాగొప్పునరుణాద్రివట్టిసాచలము.

* * * *

మాకులంబునఁగల్గుమర్యాదలెల్ల
శ్రీకరంబుగమీకుఁ జెప్పెదవినుము
సరవితోనోబలసామినిదకర-
గురిచేసి యితరులఁ గొలువంగరాదు
బంగారు సొమ్ము లేర్పడనెన్నియున్న
సంగతినెమిలిపింఛములూనవలయు.

End:

* * * *

దర్వు అటతాళం వరాళిరాగం.

* * * *

అందంపు పెఱావితేనెలానిముద్దుగొనుచున్న
సందిట బిగియంగబట్టిసకియవిడియమొసగ. సంతోష.

* * * *

కలికిసిగ్గేలనాతో బలుకుమనిమనసుదీర
వలరాజకేళిలోనకళలంటి నెమ్మిమీఱ.

(వి-వి.)—

కృత్యారంభమును సమాప్తియును లేవు. వ్రాఁత కొంత తిన్ననిది. కొంత తిన్ననిదికాదు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

శ్రీనివాసవిలాసము పేరుగలరసవంతమయిన యీ యక్షగానము నరహరుపతి శ్రీనివాసమూర్తి చెంచుఁగన్నియను బెండ్లాడుకథవర్ణింపఁబడి నది. కర్తపేరు తెలియదు. ఈ పుస్తకమున ముందీగ్రంథరచన మొక విధముగా ముగిసినతర్వాత నందునడిమి కొంతభాగముమరలఁ గొంత భేదముతో విషయమువిస్తృతముగా వ్రాయఁబడియున్నది. దానికి(b) సంజ్ఞతో నాద్యంతములు చూపఁబడెను.

R. No. 458.

Paper. $8\frac{3}{4} \times 6\frac{1}{4}$ inches. Foll. 26. Lines, 28 on a page. Mode of writing bad and incorrect. Slightly injured

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

రుక్మిణీపరిణయము.

RUKMINĪPARIṆAYAMU.

A composition in the form of Yaksagāna describing the story of the marriage of Śrī-Krṣṇa with Rukmiṇī. The author is Caudari Rāmadāsakavi, son of Gurvappa of Kolucunūḷḷa gōtra.

Complete, but the first fol. is wanting.

Beginning :

కోరికొలుచునూళ్లగోత్రోద్భవుండు
వెలయుము త్తనధీరువేంకమాంబకును
నలువొందనుదయించెనాయఁడుపుణ్య
గరిమనాతనిపత్నిగంగమాంబకును
వరతనూజుండగు వన్నెమీఱంగ
గురుతరపుణ్యుండు గుర్వప్పసుగుణి
అరయనాతనిపత్ని కాయరుంధతికి.

* * *

కోరిసన్నుతి సేయఁగోనమాంబకును
వారికిద్దఱికిని వరకుమారుండు
రమణతోనుదయించెరాయప్పఘనుఁడు
అమరంగనతనికినను జుండనేను
తనరిచౌదరిరామదాసుఁడనువాఁడ
వసరశ్రీరఘురాముపరమునఁ జేసి.

* * *

సిరిమించికబ్బమ్ము చెప్పఁగా నేర్తు
పరగసంగీతంబు పాడఁగా నేర్తు
వరుసఁ జిత్రంబుగ వ్రాయఁగా నేర్తు
సరవిఁ బ్రబంధముల్ చదువఁగా నేర్తు.

* * *

నిరుపమంబగురుక్మిణీవిలాసంబు
గరిమమించినయక్షగానంబుగాఁగ
వినిపింతునాకథావిధ మెట్టిదనిన.

End:

ధరను జౌదరి రామదాసాహ్వయుండ
కరుణించరయ్యసత్కృపులైనవారు
వారిధియెన్నాళ్లు వసుధయెన్నాళ్లు
మేరువు నెన్నాళ్లు మిన్ను నెన్నాళ్లు
శ్రీవిష్ణుఁ డెన్నాళ్లు సిరియు నెన్నాళ్లు.

* * *

వాసిగా నన్నాళ్లు వసుధలోపలను
నాచంద్రతారార్కమైయుండుఁగాత.

(వి-వి).—

సమగ్రము. మొదటిపత్రము పోయినది. వ్రాఁత మంచిదిగాదు తప్పులున్నవి. శైథిల్యమున్నది. గ్రంథపాతము లల్పముగాఁ గలవు.

శ్రీకృష్ణుఁడు రుక్మిణిని బెండ్లాడుకథను చౌదరి రామదాసకవి యక్షగానముగా రచియించినాఁడు. కవిశూద్రుఁడు; కొలిచుమాళ్లగోత్రుఁడు; గుర్వప్పకొడుకు.

R. No. 459.

Palm-leaf. 13¼ × 1¼ inches Foll. 360 Lines, 6 or 7 on a page. Mode of writing, good but incorrect.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

స్కాందపురాణము (శివరహస్యఖండము).

SKĀNDAPURĀṆAMU (ŚIVARAHASYAKHAṆḌAMU).

This is the same work as the one described under No. 322 of the Descriptive Catalogue of Telugu MSS, Vol. I.

Contains up to the end of the 4th Kāṇḍa (Yuddhakāṇḍa).

(వి-వి.)—

మొదటినుండి యుద్ధకాండాంతమువఱకుఁ గలదు. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది డిస్క్రిప్టివు క్యాటలాగు నె 322 రున వర్ణితమయిన గ్రంథమే.

R No. 460.

Paper $8\frac{1}{8} \times 7$ inches. Foll. 23 Lines, 23 on a page. Mode of writing bad and incorrect. Injured.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

కళాశాస్త్రము (వచనము).

KALĀŚĀSTRAMU (PROSE).

A treatise in Telugu prose dealing with certain erotical topics collected from Sanskrit works like Ratirahasya of Kokkōka, etc. By Allūri Purusōttamakavi.

Incomplete.

Beginning:

శ్రీశైలము భీమకాళేశము మహేంద్రగిరియను నీ మూడు స్థలంబులు లింగాధిష్ఠానంబులు గావున నిట్టి లింగస్థలంబులకు మూటికి నంతర్భూతంబగు దేశంబు త్రిలింగదేశం బనంబరగునట్టి త్రిలింగదేశంబునందలి దగు విశాఖపట్టణమండలాగ్రేసరంబునకు నాయకరత్నంబగుచు కీర్తిమయమగు శ్వేతముఖులచే కీర్తనీయంబై వెలయు విజయనగరపట్టణాగ్రేసరంబునందు వసియించియున్న శ్రీరాజవేణుగోపాలునకు నంకితంబుగనే జేయంబోవు కళాశాస్త్రంబునకు కథాక్రమం బెట్టిదనిన ;—

End:

గాఢచుంబనముచేతను నేత్రములయందుండుకళను ద్రవింపజేయవలయును. పంచాంగుళముచేతను మూర్ధకళను ద్రవింపజేయునది

(వి.-వి).—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. శైథిల్యముకలదు.

కొక్కోక రతిరహస్యాదులనుండి కామశాస్త్రవిషయముల నేర్చి తెలుఁగుమాటలుగా నీగ్రంథమును అల్లూరి పురుషోత్తమనామధేయుఁడు రూర్చెనట.

R No 461.

Paper. $10\frac{3}{4} \times 7\frac{1}{2}$ inches. Foll. 42. Lines, 25 on a page. Mode of writing fair but contains mistakes. In fairly good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(a) మిత్రవిందాపరిణయము.

MITRAVINDĀPARIṆAYAMU.

Foll. 1—30 and 30-b is left blank.

A Prabandha in four Āśvāsas describing the story of Śrī Kṛṣṇa's marriage with Mitravinda (one of his chief consorts); composed by Janārdana Raṅgarāya, (son of Rāyaḍappa Raṅgarāya, the author of the Saṅkalpasūryōdaya) both of them being Rajas of Bobbili.

Complete.

Beginning:

శా. శ్రీసీతోజ్జ్వలచంద్రికాన్వితుఁడగ్రశ్రేణీమనోభీకరుం
డాసన్నాంచితసద్గణావనుఁడు దివ్యత్యాగుఁడుద్యత్కళా
వాసుండభ్రవిభాసుఁడత్యమలసర్వజ్ఞావతంసుండు[శ్రీ(?)]
భాసూనాస్త్రిఁడు రామచంద్రుఁ డనుకంపన్ మమ్ము బ్రోచు
[తన్.

* * * *

క. హరిచరణాబ్జంబున ని
ర్జరఝరితో వెలమవారు జనియించిరి యా
దొరలందు రావువారలు
ధరయేలిరి రిపులు కుధరదరులను జారన్.

గీ. వారిలోపల నె(న)న పోత వసుమతీశ
మౌళిపూర్వమహీశులఁ బోలి రాజ్య
మేలుకొని పాకడలిని శేషుఁ గటిన
కరణి సర్వజ్ఞుఁ డనుపుత్త్రకుఁ గనె నతండు

సీ-గీ. తెనరె సర్వజ్ఞనృపతి యాతనియనంత
రమున మహిఁ యేలె లింగపరంగరాయ
ధరణిపతి శత్రురాజులు తల్లడిల్ల
సకలబాంధవమిత్రులు సంతసిల్ల.

ఇటు గ్రంథపాఠముగలదు.

గీ. ఆర్యులుసుతింపఁదనరుమదగ్రజన్ము
రాణి వేంకటరమణాంబ రమణఁదలఁతు.

End:

మాలిని. రఘుకులకలశాంభోరాశిసంపూర్ణచంద్రా!
మఘభుఁహితభూభృన్మండలీనిర్జరేంద్రా!
మఘవగజసుధారుజ్ఞాన్యసత్కీర్తిసాంద్రా!
యఘతిమిరదినేంద్రా హరిశ్రీరామచంద్రా!

Colophon;

ఇది శ్రీమైథిలీమనోహర కరుణాకటాక్షవీక్షణ పరిలబ్ధభాస్వదైశ్వర్య మృదుమధురోభయకవితావిచిత్ర రావుకుల సుధాశరధిసంపూర్ణయామినీ కళత్ర సకలవిద్వజ్జనవినుతసచ్చరిత్ర రేచర్లగోత్రపవిత్ర శ్రీమదన్నారాయ పౌత్రరాయరాహుత్తేశ్యాభుజంగసర్వజ్ఞాదిమహాబిరుదాధేయ రాజాధిరాజరాజతేజోనిధి మహారాజశ్రీ రాజారాయడప్పరంగారాయపుత్త్రశ్రీ నిజబాంధవోద్యానవనచైత్ర కాంచనపటీత్సంచయసమంచితగాత్ర భండనాఖండదోర్దండసముద్దండ మండలాగ్రక్రూరధారా ఖండితామిత్ర బుధజనవిధేయసమరాజేయ పోషితసత్కవినికాయ దానగుణరాధేయ గాంభీర్యకరుణాదిసద్గుణకౌసలేయ శ్రీమద్రాజాధిరాజరాజకందర్పరాజతేజోనిధిమహారాజశ్రీరాజాజనార్దనరంగారాయనామధేయప్రణీతం బైనమిత్రవిందాపరిణయం బనుమహాప్రబంధంబునందు సర్వంబును జతుర్థాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యంత మంచిదిగాదు, శైథిల్యము లేదు. గంథపాతములు కలవు.

శ్రీకృష్ణుఁడు మిత్రవిందను బెండ్లాడుకథను, బొబ్బిలిపురాధీశ్వరుఁడగు జనార్దనరంగారాయప్రభువు మిత్రవిందాపరిణయ మను పేర నాల్గాశ్వాసముల గ్రంథముగా నిట్లు రచియించినాఁడు. ఈ కవి సంకల్పసూర్యోదయకర్తయగు రాయడప్ప రంగారాయప్రభువు కుమారుఁడు

(b) రామప్రభుశతకము.

RĀMAPRABHUŚATAKAMU.

Foll. 31*a*—42*a*. Foll. 42 (*b*) is left blank.

This is the same work as the one described under R. No. 179. *ante*.

Contains 111 stanzas.

(ని-ని).—

సమగ్రము. ౧౧౧ పద్యములున్నవి. వ్రాంత మంచిది కాదు. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నె 179 రున వర్ణింపఁబడినదే.

R. No. 462.

Paper. 8 × 6½ inches. Foll. 103. Lines, 23 on a page. Mode of writing fair but incorrect. Good.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

శైవాగమశిఖామణి.

ŚAIVĀGAMAŚIKHĀMAṆI.

A treatise in Vīraśaiva religion dealing with the sanctity and greatness of Vibhūti (sacred ash), Rudraksa beads, Liṅga (phallic emblem of worship), Śivapūja, etc The author is Neppalle Appanārya, son of Brahmaliṅgārya and disciple of Ivvaṭūri Rāmanārādhya.

Complete in 5 Āśvāsas

Beginning:

శా. శ్రీశైలేశుని మల్లికార్జునుని దిక్చేలుఁ శివానాయకుఁ
నీశానీ(?)భవరోగభేషజుని లోకైకాధినాథుఁ వియ
త్కేశుఁ అవ్యయలోకభక్తవరదుఁ గీర్వాణసంసేవితుఁ
దాశరదప్రదదుఁ నిరంతరముసద్భక్తిఁ బ్రశంసించెదఁ. ?

* * * *

గీ. అనఘునివటూరివంశమహాబ్ధిశశిని
వీరనార్యాత్మజుని సారవినుతయశుని
సకలపరవాదిమత్తేభశస్త్రహారిని
రామనారాధ్యమద్గురుస్వామిగొల్తు.

End:

మాలిని. తరుణశశికలాపా తాపసాధీశ . . పా
సురరిపుమదభంగా శుభ్రగంగోత్తమాంగా
శరనిధిఘనతూణా శార్ఙ్గహస్తప్రమాణా
ధరణిధరనివేశా దక్షయాగప్రకాశా!

Colophon:

ఇది శ్రీమదివ్వటూరి రామనారాధ్యచరణాంబుజసేవాధురీణ శైవశాస్త్రార్థపారీణ సరసకవితాచాతుర్య అనవరతగాంభీర్య వీరమాహేశ్వరాచారనిరత సకలసద్గుణభరిత కౌండిన్యసగోత్రపవిత్ర బ్రహ్మలింగార్యసుపుత్ర నెప్పల్లె అప్పనార్యప్రణీతం బైనశైవాగమశిఖామణి యనుప్రబంధంబునందుఁ బంచమాశ్వాసంబు సర్వంబు సంపూర్ణము.

(వి-వి).—

సమగ్రము. (అయిదాశ్వాసములు). వ్రాఁత యంత మంచిది కాదు. తప్పులు మెండు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

భస్మరుద్రాక్ష శివలింగమాహాత్మ్యములును, దద్ధారణమువలన ఫలములును, మఱియు శివపూజాదుల మాహాత్మ్యములును ఇందుఁ జెప్పఁబడినవి. గ్రంథకర్త నెప్పల్లె అప్పనార్యుఁడు. ఇవ్వటూరి రామనారాధ్యుని శిష్యుఁడు. కౌండిన్యగోత్రుఁడు. బ్రహ్మలింగార్యుని కొడుకు.

R. No. 463.

Paper. 7¾ × 6½ inches. Foll. 47. Lines, 21 on a page. Mode of writing, fair but not quite incorrect. Good.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

రాఘవచరిత్రము.

RĀGHAVACARITRAMU.

This is the same work as the one described under R. No 421 *ante* By Kavirāyani Rāmabhadrakavi.

Complete.

(వి-వి).—

సమగ్రము. వ్రాఁతయంత మంచిదికాదు. తప్పులంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నె 421 రున వర్ణింపఁబడినదే.

R. No. 464.

Paper. 8¼ × 6⅞ inches. Foll. 28. Lines, 18 on a page. Mode of writing good but incorrect. Good.

Purchased in 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

బసవకళ్యాణము.

BASAVAKALYĀṆAMU.

A Yakṣagāna composition giving an account of the life of Basaveśvara. The author is Anumōda Sanyāsikavi.

Complete in one Āśvāsa.

Beginning:

శ్లో. శ్రీగంగానందకందాయ చిదానందస్వరూపిణే
వందితామరబృందాయ వృషభాయ నమోనమః.

చ. శ్రీలలితంపువీరవ్రతసింధు సుధాకరు లౌపురాతనుల్
లాలితరుద్రులున్ ప్రమదలక్షణవంతులనేకకోటులన్
జాలనుతించెదన్ మహితసౌఖ్యముతో బసవాదిముఖ్యసం
స్ఫాలన పాదపద్మములు భక్తిని మ్రొక్కి నుతించి కొల్చెదన్.

End:

మాలినీ. సకలభువనపాలా సర్వదేవానుకూలా
ప్రకటనిగమలోలా ప్రాణికోట్యానుమూలా
ప్రకటితకరశూలాం పాపసంహారశీలా
సుకరశరణజాలా సూర్యబింబానుకూలా.

Colophon:

ఇది శ్రీభక్తమాహేశ్వర పాదారవిందమకరందపానానందమిళింద మానస శ్రీమద్గిరిమఠమల్లియభాగి చంద్రశేఖరాహ్వయహస్తాంబుజసంభూతభక్తుల యెలుకాహ్వయకరుణాకటాక్షవీక్షణ అనుమోదసన్యాసి నామప్రణీతంబైన శ్రీబసవకళ్యాణయక్షగాన ప్రబంధంబునందు సర్వంబును నేకాశ్వాసము సంపూర్ణము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

బసవకళ్యాణమను పేరుగల యీయక్షగానమున బసవేశ్వరుని చరిత్రము వర్ణింపబడినది. గ్రంథకర్త అనుమోదసన్యాసికవి.

R. No. 465.

Paper. 8⅝ × 7 inches. Foll. 39. Lines, 22 on a page. Mode of writing bad and incorrect. Good.

Purchased in 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

తారకబ్రహ్మరాజీయము.

TĀRAKABRAHMARĀJĪYAMU.

This is the same work as the one described under R. No. 347 *ante.*

By Rādhāmādhavakavi.

Contains the 1st and the 2nd Aśvāsas.

(వి-వి.)—

ప్రథమద్వితీయాశ్వాసములు మాత్రమున్నవి. వ్రాఁతయంత తిన్నఁగా లేదు. తప్పులున్నవి శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నె 347 రున వర్ణితమే.

R. No. 466.

Paper. 8¼ × 7 inches. Foll. 35. Lines, 22 on a page. Mode of writing fair but incorrect. Good.

Purchased in 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

సకలలక్షణసారసంగ్రహచింతామణి.

SAKALALAKṢAṆASĀRASAṄGRAHACINTĀMAṆI.

A treatise on prosody by Uppulūr Veṅkatareḍḍi of Āpastambasūtra and Kāśyapa gōtra. It is mostly a compilation from Āppakavīyamu and other works.

Complete in 3 Paricchēdas.

Beginning:

క. శ్రీశైలకన్యకాప్రా
ణేశ వియత్కేశ యోగిహృదయనివేశా
కాశపవనాశనేశా
కాశధునీనిభయశఃప్రకాశ మహేశా!

గీ. వసుధనుప్పులూరి వంశాంబునిధి చంద్రుఁ
డైతనర్చు వేంకటార్యమణికి

ప్రియతనూభవుండు వెంకటరెడ్డినాఁ
బరగినాఁడ దేవ పార్వతీశ!

సీ. అవధరింపుము దేవతాగ్రణిదశవిధ
చ్ఛందముల్ శోధించి యందులోన
రాజిల్లు పద్యసమాజంబు లిఖియించి
నాకవిత్వంబొకింతయు రచించి
సకలలక్షణసార సంగ్రహచింతామ
ణియనంగఁ బేరిడి ప్రియమెసంగ
నీకర్పణము నర్తుఁ బ్రాకటకారుణ్య
దృష్టిచేఁ గనుఁగొని దీనియందు
తప్పులున్న నుతుమియించి యొప్పుగాఁబ
రిగ్రహించిధరాస్థలి వృద్ధిఁబొందఁ
జేయు నీపాదజలజాత సేవకుండ
భక్తహృదయాంబుజనివేశ పార్వతీశ!

End:

మత్తకోకిల. వారణాసురబాహుగర్వనివారణా శుభకారణా
తారకాచలవాసపోషితదాసమేరు శరాసనా
సారవేద   మయసజ్జన ప్రకరక్రియా
సారశైవలినీజటాగ్ర యశస్సమస్త సురాగ్రణీ!

Colophon:

ఇది శ్రీమదుమామహేశ్వర చరణారవిందధ్యానానంద కందళిత హృదయసరసీరుహ చందనకుంద మందాకినీకీర్తి ప్రకాశ సకలదిగ్దేశ ధరణీశపూజిత సలలితాపస్తంబసూత్ర కాశ్యపసగోత్రపవిత్ర ఉప్పలూరి కులకలశపారావారరాకాసుధాకర వేంకటార్యమణిపుత్ర సుకవిబుధ విధేయ వేంకటరెడ్డి నామధేయ ప్రణీతంబైన సకలలక్షణసారసంగ్రహ చింతామణియను మహాలక్షణ గ్రంథంబున సర్వంబును దృతీయ పరిచ్ఛేదము.

(బి-బి.)—

సమగ్రము. మూఁడు పరిచ్ఛేదములు. వ్రాఁత చెడ్డదిగాదు. తప్పలున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది యొకలక్షణ గ్రంథము. గణవృత్త లక్షణములు యతిప్రాస లక్షణములు తద్భవాది లక్షణములు ఇందుఁగలవు. లక్షణకవీయాది

ప్రసిద్ధలక్షణ గ్రంథము లందలి విషయములే మార్చి యిందున్నవిగాని క్రొత్తవిశేషము లేమియు లేవు. గ్రంథకర్త ఉప్పులూరి వేంకటరెడ్డి. ఆపస్తంబ సూత్రుఁడు, కాశ్యపగోత్రుడు.

R. No. 467.

Paper. $13\frac{1}{4} \times 8\frac{1}{2}$ inches. Foll. 7. Lines, 58 on a page. Mode of writing good but not quite incorrect. Much injured.

Purchased in 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

ఇందుమతీపరిణయము.

INDUMATĪPARIṆAYAMU.

By Pantula Brahmadēvakavi. As the MS. contains many omissions and injuries on account of its injured condition extracts are not given here.

Breaks off in the 3rd Āśvāsa.

(వి-వి.)—

మొదటినుండి తృతీయాశ్వాసమున గొంతవఱకుఁగలదు. వ్రాఁత చక్కనిది కానిజీర్ణమై యిఱుకుగానున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పుస్తక శైథిల్యముచే గ్రంథవిషయ మిక్కడ వివరింపరాదయ్యె. ఈ గ్రంథమును రచించిన యాతఁడు పంతుల బ్రహ్మదేవకవి.

R. No. 468.

Palm-leaf. 10 × 1 inches. Foll. 154. Lines, 5 on a page. Mode of writing, fair but not quite correct Good.

Purchased in 1917-18 from M.RR.y. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(a) సీతావిజయము.

SĪTĀVIJAYAMU.

Foll 1*a*—63 *a* and 63 *b*. is left blank.

A poem narrating the story of the destruction of Śatakantharāvaṇa by Sīta, by Penumalli Bāpayāmātya, son of Kōnayāmātya. There is a reference here to the sacred place called Viṣṇusamvēdyamu which is said to be on the bank of the river Kauśiki, a branch of the Godāvari. This work is also called Viṣṇusamvēdyamāhātmyamu.

Beginning:

క. శ్రీపార్వతీమనోహర
యాపద్మభవాది దేవతార్చితవరచి
ద్రూపజగన్మయ భూతివి
లేపనధవళాంగ రామలింగమహేశా.

వ. దేవా యవధరింపుము రోమశమహామునింగని ధర్మరాజు వినయంబున మ్రొక్కి సీతావిజయ కథాశ్రవణ కుతూహలుండై శతానన వధ ప్రకారంబు వినవలతుం జెప్పవే యన.

End:

మాలిని. నిగమనిచయఘోటా నీరజారిందుజూటా
నగపతివరచాపా నవ్యధావళ్యరూపా
(?)సుగుణమ గజహారా సుందరీమానచోరా
యగణితబలశీలా యద్రిజామానలోలా.

Colophon:

ఇది శ్రీరామేశ్వర చరణారవిందభజనానంద ఫలవరప్రసాదలబ్ధకవితారచనవిశేషచారిత్ర పెనుమల్లి కోనయామాత్యసత్పుత్త్రబాపయామాత్య ప్రణీతంబైన శ్రీవిష్ణుసంవేద్యమాహాత్మ్యంబునందు సీతావిజయంబున సర్వంబు నేకాశ్వాసము.

(వి-వి.)

కృత్యవతరణిక తక్కఁ దక్కిన గ్రంథమెల్లఁగలదు. వ్రాఁత తిన్ననిదిగాదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

సీతావిజయమను నామాంతరముగల యీ విష్ణు సంవేద్య మాహాత్మ్యమున, సీతాదేవి శతకంఠరావణుని జంపుట మొదలగు కథ వర్ణింపఁబడినది. విష్ణు సంవేద్యమను పుణ్యక్షేత్రము (కౌశికీ తీరమునఁగలదట) ప్రస్తావమిందుఁగలదు. గ్రంథకర్త పెనుమల్లి బాపయామాత్యుఁడు. కోనయామాత్యుని కొడుకు.

जगन्नाथाष्टकादि.

JAGANNĀTHĀṢṬAKĀDI.

Foll. 64*a*—154.

See the Sanskrit part of the Triennial Catalogue of MSS.

R. No. 469.

Paper. $8\frac{3}{8} \times 6\frac{1}{8}$ inches. Foll. 19. Lines, 32 on a page. Mode of writing, good and correct. Good.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

సంకల్పసూర్యోదయము.

SAṄKALPASŪRYŌDAYAMU.

By Rāja Rāyaḍapparaṅgārāya, Raja of Bobbili. This is the same work as the one described under R. No. 428 *ante*.

Contains the first Āśvāsa complete, and the second incomplete.

(బి-బి.)—

మొదటినుండి ద్వితీయాశ్వాసమునఁ గొంతవఱకుఁగలదు. వ్రాఁత చక్కనిది. తప్పులు. లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నెం 428 దున వర్ణింపఁబడినదే.

R. No. 470.

Paper $8 \times 6\frac{5}{8}$ inches. Foll. 32. Lines, 21 on a page. Mode of writing good but fairly correct. Good.

Purchased in 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

వీరభద్రవిజయదండకము.

VĪRABHADRAVIJAYADAṆḌAKAMU.

A composition in the Daṇḍaka metre and in praise of God Śivā who is described here as having destroyed Daksa's sacrifice. The author is Śaṅkhula Cōḍayakavi, son of Liṅgaya.

Complete.

Beginning :

శ్రీమన్మహాభద్రకాళీ ముఖాంభోజహేళీ లసచ్చంద్రమౌళీ చరద్భైరవోదగ్రజాగ్రన్మహాయుద్ధకేళీ నటద్బాహుజంఝామరుద్ఘూర్ణితోద్యన్మహామోఘమేఘావళీపూర్వగీర్వాణ దోర్గర్వసర్వంసహాభృద్ధరాఖర్వదంభోళిఘ్నాంపాహి గాంభీర్యసంపత్సముద్రా సదాఘోరరౌద్రా జగద్భద్రనిర్నిద్రకారుణ్య శిష్టార్యకోట్యర్కసంకాశరుద్రా మహావీరభద్రా భవత్కోమలాబ్జోపమానాంఘ్రియుగ్మంబునా చిత్తమందుంచి ధ్యానించిపూజించి పూదండగానుండగానిండుగా దండకంబొప్పఁగాఁజెప్పి యర్పించెదన్ నీక డెల్లన్న:—నయ్యాదిదేవుండు.

End:

మహావీరభద్రుండు సర్వేశ్వరానుగ్రహప్రాప్తుఁడై యుండె దేవావళుల్ సంతసంబొందుచుం శంభునిం గొల్చుచుం దార్శిజస్థానముం జేరి రాదక్షుఁడుం శంభునిం గొల్చియుండెం భువిం నిత్యకళ్యాణసంయుక్తిగాఁ బూర్ణమైనట్టి యీ దండకంబాత్మసంసిద్ధిచే వీరభద్రార్పణంబై వెలుంగం రచించెం వదించంగ విశ్వేశ్వరానుగ్రహప్రాప్త ధారాకవిత్వామృత శ్రీసమేతుండు మాహేశ్వర శ్రీపదాంభోజ భక్తుండు లింగయ్య పుత్త్రుండు శ్రీశంఖులఖ్యాత సద్వంశుఁడుం జోడయాఖ్యుండు సన్మార్గుఁడీ సచ్చిదానంద కళ్యాణకృద్దండకంబెవ్వరైనన్ ప్రియంబొందఁగాఁ బాఠముం జేసినన్ వ్రాసినన్ జూచినన్ బుద్ధినేర్పొప్పఁగాఁ జెప్పి విన్పించినన్ విన్నవారిన్ మహావీరభద్రుండు శ్రీమంతులం జేయు ధీమంతులం జేయు వాక్సిద్ధిఁ బొందించు సత్పుత్త్రపౌత్త్రాయురారోగ్యభాగ్యంబు లొందించు నైర్మల్య మద్వాక్యముల్ సత్యముల్ చేయుమీ విశ్వనాథా! సదాపూరితానందబోధా జయశ్రీసనాథా నమస్తే నమస్తే నమః.

(వి.వి.)—

సమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

వీరభద్ర విజయదండకమను పేరుగల యీ దండకమున దక్షయజ్ఞము, సతీమృతి, పార్వతీజననము, మొదలు మన్మథపునరావిర్భావము, దక్షపునర్యాగము, వీరభద్రోత్పత్తి, దక్షయాగనాశనము, వీరభద్ర విజయము, శివస్తుతి, యనువిషయములు గలవు. గ్రంథకర్త శంఖులచోడయ కవి, లింగయ్యపుత్త్రుఁడు.

R. No. 471.

Paper. $7\frac{3}{4} \times 6\frac{1}{2}$ inches. Foll. 66. Lines, 22 on a page. Mode of writing bad and incorrect. Fair.

Purchased in the year 1917–18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

మదనసాయకావిలాసము.

MADANASĀYAKĀVILĀSAMU.

An amorous Prabandha dealing with the story of the marriage of Ṛtudhvaja (a king of the solar race) with Madanasāyakā, daugh-

ter of a Gandharva named Tumburu. The author of the work is Caduvulā Sōmaliṅgakavi, son of Vēnkatācalamayya and Annapūrṇa and grandson of Guruliṅga and Nannamāmba. The work is dedicated to God Mallikārjuna worshipped at Śrīśaila.

Breaks off in the fourth Āśvāsa.

Beginning:

క. శ్రీగిరిజాసతురుచలి
ప్తాగురుకాశ్మీరచందనాంకితవక్షో
భాగప్రాగల్భ్యుండగు
శ్రీగిరిమల్లేశు నాత్మఁ జింతింతునొగిన్.

* * * *

ఉ. అందముమీఱ! నాగిరికి నబ్బురముప్పఁగ నేఁగుదెంచినా
యందునభక్తిచేతను నయంబలరారెడు నూఱుకందముల్
పొందుగఁబుష్పమాలవలెఁ బూన్చితివందుకు సంతసంబునే
నొందినవాఁడనైతిఁదగనుర్విని షట్స్థలరాజవంశజా!

గీ. కావునను నీవునొనఁగూర్చు కావ్యమధిక
భక్తితోమాకొసంగినఁబరమమాని
గణనమగునైహికాముష్మికములుగల్గు
సురుచిరసమాఖ్య చదువులసోమయాఖ్య.

గీ. అనినిరాకారమందిన యంతనేను
మల్లికార్జునదేవుఁడమందకృపను
వచ్చికృతివేఁడుటకు మదిమెచ్చిపూర్వ
పుణ్యసంపత్ఫలంబులుపొందెననుచు.

Colophon:

ఇది శ్రీమద్గురులింగజంగమచరణ కరుణాకలితసదభ్యాసోచిత నవరసాలంకారకవితాధురంధర ఘనయశోబంధురగారుత్మతద్యుతి గోత్రపవిత్ర సకలలింగాంగసంఘస్తవనీయ చదువులవంశామృతపారావారపూర్ణచంద్రోదయ గురులింగనన్నమాంబాసుపుత్త్రి వేంకటచలమయాన్నపూర్ణాంబికా గర్భశుక్తిముక్తాఫల సోమలింగాహ్వయ ప్రణీతంబైన మదనసాయకా విలాసంబను శృంగార ప్రబంధంబునందుఁద్వితీయాశ్వాసము.

End:

సీ. త్రిదివరాజ్యాధిపతి నికాయ్యసాన్నిధ్య
శుభవారిజాతప్రసూనమనఁగ

ప్రాచీమదేభకుంభాభ్యంతరాళశుం
భత్ప్రభాంకితవజ్రపట్టమనఁగ
తారాపథాంబుజాతద్యుగాంచెలి? కర
సంభృతసితసారసంబునంగ
వారిదస్వాస్థానమంటపాంతరవజ్ర
పంజరస్థితసితపక్షమనఁగ
తిమిరఫలభుక్ఖేచర స్థిరతభూత
హారణకృతాళికమలాక్షకరవిభాస
చక్రమనఁదగి తోఁచె నిర్వక్రుఁడగుచు
సుందరకరుండు నానిండుచందురుండు.

(వి-వి.)—

మొదటినుండి నాల్గవయాశ్వాసమునఁ గొంతవఱకుఁగలదు. వ్రాఁత మంచిదికాదు. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

మదనసాయకావిలాసమను పేరుగల యీ శృంగార ప్రబంధము చదువుల సోమలింగ కవిచే రచియింపఁబడినది. ఈతఁడు వేంకటాచలముకొడుకు. ఈ కృతి శ్రీశైల మల్లికార్జునున కంకితము సేయఁబడినది.

R. No. **472.**

Paper. 8 × 6½ inches. Foll. 99. Lines, 22 on a page. Mode of writing fair but not quite incorrect. Fair.

Purchased in 1917-18 from M.R.Ry. Niḍadavolu Sundaram Pantulu Garu of Vizagapatam.

బ్రహ్మోత్తరఖండము.

BRAHMŌTTARAKHAṆḌAMU.

This is the same work as the one described under No. 33 of the D. Cat. of Telugu MSS., Vol. I, but with full colophon which gives the author's name as Paṭṭametṭa Sōmanātha Sōmayājin.

Complete, but without the prefatory portion.

Beginning:

క. శ్రీమల్లింగారాధ్య
స్వామికటాక్షప్తసకలవైభవయెల్ల
క్ష్మామండలేంద్రనుమనో
ధామా వేశునకు సిద్ధరామేశునకున్.

వ. నిశ్చితాంతఃకరణభక్తి సమన్వితంబుగా నారచియింపఁబూనిన బ్రహ్మోత్తరఖండంబను మహాఖ్యానంబునకుఁ గథావిధానం బెట్టిదనిన.

End:

శా. కారుణ్యాకరబిక్కనోలి వసుధాకాంతావతంసేంద్రకా
మారెడ్డిక్షితిపానుసంభవ జగన్మాన్యప్రభావాఢ్యమ
ల్లారెడ్డిప్రభుశేఖరాంఘ్రిభవయెల్లారెడ్డిభూపాలచే
తోరాజీవనివైక్యభావన సుధాతుష్టద్విరేఫార్భకా!

* * * *

క. ఎల్లారెడ్డినృపార్చిత
ఫుల్లాంబుజహల్లకౌఘపూజాసంభా
రోల్లాసజాతకుండలి
హల్లీసకముఖ్యతాండవార్భటిలోలా!

Colophon:

ఇది శ్రీభవానీశంకరకింకరతాఖిలప్రియాకర కవితాపట్టభద్ర పట్టమట్టవేంకటామాత్యపుత్త్ర హరితసగోత్ర ఆపస్తంబసూత్ర సాధుమేధావిరాజి సోమనాథసోమయాజి ప్రణీతంబైన బ్రహ్మోత్తరఖండంబను మహాప్రబంధంబునందుఁ బంచాక్షరీప్రభావంబును మహాశివరాత్రిమాహాత్మ్యంబును కృష్ణచతుర్దశీ మహిమంబును ఉభయత్రయోదశీ ప్రదోషకాలపూజావిధానంబును సోమవారవ్రతవిశేషంబును సీమంతినీప్రభావంబునునందు జిత్రకథయును విభూతిమాహాత్మ్యంబును రుద్రాక్షమాహాత్మ్యంబును శ్రద్ధాభక్తివిశేషంబును ఉమామహేశ్వరవ్రతలక్షణంబునునందు జిత్రకథయును ననుకథలుగల సర్వంబును బంచమాశ్వాసము.

(వి-వి.)—

కృత్యవతరణిక తక్కఁదక్కిన గ్రంథ మెల్లఁగలదు. వ్రాఁతమంచిది తప్పులంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది తెలుఁగు డిస్క్రిప్టివు క్యా నెం 33 రున వర్ణింపఁబడినదే. గ్రంథకర్తృ విషయాదిక మిక్కడ స్పష్టముగాఁ దెలియవచ్చుచు నక్కడ వ్రాయఁబడిన విషయవివరణము సిద్ధాంతపఱుచుచున్నది. సూతసంహితయీ పట్టమెట్టసోమనాథకవి కృత్యంతరము. సూతసంహితారచనానంతరము సోమయాజియై యీ కృతిని రచియించినాఁడు.

R. No. 473.

Palm-leaf. 15 × 1½ inches. Foll. 275 Lines, 6 on a page. Mode of writing, fair but not quite incorrect. Much injured.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(a) భార్గవపురాణము.

BHĀRGAVAPURĀṆAMU.

Foll. 1—210b.

This is a Telugu rendering in 7 Āśvāsas of the Sanskrit Bhārgavapurāṇa in which is given an account of the Tamil Śrī-Vaiṣṇava saints called Āḻvārs and Divyasūris. The author's name is Kāṇḍūri Vēṅkaṭa dāsakavi, son of Lakṣmaṇācārya of Bhāradvājagōtra and disciple of Tirumala Tātācārya. Information regarding the genealogy of the poet is found in the Telugu extracts given below.

Complete.

Beginning:

శా. శ్రీసమ్యక్సదనోరువక్షము విరాజిల్లంగ సచ్చందన
శ్రీసమ్మేళిత సుందరాంగమమరన్ శిష్టాగ్రణీస్తుత్యులౌ
శ్రీసేనేశసుపర్ణశేషముఖు లర్థింగొల్వ సానందుఁడౌ
శ్రీసింహాచలనారసింహు మదిలో సేవింతు నెల్లప్పుడున్.

* * * *

గీ. నూతన గ్రంథరచనావినోది వగుట
గానుపించెను గానభార్గవ పురాణ
మాంధ్రముగఁజేయు లోకవిఖ్యాతి వెలయ
వేంకటాచార్య నామాట విని ముదమున.

మ. ధరలోనన్ మునుయజ్ఞమూర్తి యన సిద్ధఖ్యాతిచే మించి యం
తరహీన్ భాష్యకృదంఘ్రిపూజనకళా ధౌరేయుఁడౌ దేవరా
డ్గురు రాజేంద్రుఁడు జ్ఞానసారముఖ సద్గోప్యంబులంగూర్చి శాం
డురివంశాగ్రణియాచుభాసిలెగుణాఢ్యుల్ మెచ్చఁగూటస్థుఁడై.

శా. * * * * ల

శ్రీరమ్యుండునహోబలార్యమణిసత్కీర్తింజెలంగెన్ భువిన్.

గీ. అమ్మహాత్ముని తనుజాతుఁ డఘవిదారుఁ
డుభయవేదాంతధర్మ మహోన్నతుండు

భాష్యకారమతావనోద్భాసిసత్య
సంగరార్యుఁడు సింగరాచార్యుఁ డలరు.

గీ. కనియె నాతఁడు నలువురఘనసుతులను
దనరు లక్ష్మమ్మయనెడు సతీకాంతయందు.

సీ. వేదవేదాంతార్థ విజ్ఞానబోధకుం
డగుచుశోభిల్లె ననంత గురుఁడు
ప్రతివాదితిమిరమార్తాండుఁడై తనరారె
సద్గుణివల్లభాచార్యమౌళి
సకల దాసస్తోమసారథరాజమై
కడుఁగీర్తి నొప్పె వేంకటగురుండు
రామానుజమతాబ్ధిరాజబింబం బన
నలరారె రామానుజార్య ఘనుఁడు.
ఇట్లు వెలసిరి నలువురు నిద్ధమహిమ
సుందవ్యూహ ! ముఃన౯దులోన
నతుల వేంకటగురుఁడు రామానుజార్యుఁ
డును జిరాయువులైయుండి రనఘగతిని.

* * * *

గీ. అంతశ్శృంగార లక్ష్మీనారాయణార్య
తనయ వినయాదిసుగుణ వితానయగుచు
వరలు వల్లమయనెడి సద్వనితఁ బరిణ
యంబు నొందెను రామానుజార్య గురుఁడు.

వ. అమ్మహాపతివ్రతాతిలకమ్మునందు.

శా. శ్రీరాంభోనిధిచంద్రుఁగన్నకరణిన్ శ్రీసింగరాచార్యునిన్
శ్రీరామానుజ పాదపద్మయుగళీసేవారతున్ దాసమం
దారంబౌహరితత్త్వపాలనమహోదారున్ గృపాధారునిన్
శ్రీరామానుజదేశికుండు గనియెన్ శిష్టుల్ ముదంబందఁగన్.

శా. శ్రీమత్సింగరదేశికుండుగనె లక్ష్మీతుల్యబుచ్చమ్మనే
భామారత్నమునందు నార్యజనసంభావ్యున్ శతారాతివా
చామాధుర్యకథార్థముల్ తెలుపుదాసస్తోమ రక్షాపరున్
రామగ్రంథమహార్థదానచతురున్ రామానుజార్యుందగన్.

సంస్కృతమునఁగల భార్గవపురాణమున కిది తెలుఁగు. ఇందు దివ్యసూరులనఁబడు నాళ్వార్ల చరిత్రము వర్ణింపఁబడినది. పదాశ్వాసములు గల యీ గ్రంథమును గాండూరి వేంకటదాసకవి రచియించెను. ఈతఁడు కాండూరి లక్ష్మణాచార్యుని కొడుకు, తిరుమల తాతాచార్యుల శిష్యుఁడు, భారద్వాజగోత్రుఁడు. ఉదాహృతపద్యములఁబట్టి కవి వంశవృత్తాంతాదివిషయము తెలుఁగఁదగును.

(b) तारकब्रह्ममाहात्यम्.

TĀRAKABRAHMAMĀHĀTMYAM.

Foll. 211a—275b.

See Sanskrit part of this Catalogue.

R. No. 474.

Paper. 8½ × 6¾ inches. Foll. 41. Lines, 31 on a page. Mode of writing, good and correct. Good. Written only on one side of the paper.

Purchased in the year 1917-18 from M.R.Ry Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(a) పురుషోత్తమచరిత్రము.

PURUṢŌTTAMACARITRAMU.

Foll. 1—32a. 32b is left blank.

This prose work gives an account of how Purusōttama, son of Pamiḍipāti Paṭṭābhirāmayya, a Brahmin resident of Isukapalli (of the Māṇikkārao Zamin), became a great magician. The author is Allūri Lakṣmīnṛsiṁhakavi, son of Puṇḍarīkākṣāmātya of Bhāradvājagōtra.

Complete.

Beginning:

శా. శ్రీకాంతాత్మజు నబ్జనేత్రుసభవుఁ సృష్టిఁ స్థితిన్నాశముఁ
పీకంజేయననుగ్రహించి వివిధానీకంబుదుస్తాఘముఁ
శ్రీకైవల్యపదంబుఁ జేరఁగభృశా త్రిన్బొందఁగాఁ జేయునా
త్మారామప్రదసింహ వక్త్రియిడు సౌఖ్యప్రాప్తి మాకెప్పుడుఁ.

*　　*　　*　　*

గీ. ఆమిథునమున కుద్భవమైతిమేము
ముగురమగ్రజు లతితపోమూర్తులుపురు
షోత్తముఁడు రాజరాజేశ్వరోత్తుఁడుదద
నుజుఁడ లక్ష్మీనృసింహాఖ్యనుతచరితుఁడ
: . . జన్మపావన మనితలంచి.

క. ప్రత్యంగిరకుఁ ద్రినేత్రకు
సత్యాకారకుఁ ద్రిలోకసాక్షికి భవకున్
ప్రత్యూషారుణ వర్ణకు
నత్యధ్యక్షకుజగాది మానురతతికిన్.

గీ. అర్పణంబుగనాజగదంబ పాద
రానుకంపాతిశయమున నేను జేయు
నట్టి పురుషోత్తమచరిత్రయనెడుగద్య
కావ్యమున కెట్టులనఁగను గథ తెఱంగు.

వ. శ్రీమద్వసుంధరామండలమండనాయమానంబును విచిత్రచిత్రిత ద్వారతోరణవేదికా . . .

End:

పిమ్మటఁ బంచవాసరంబులు జరుగుడుఁ బురుషోత్తముండు సహధర్మిణీసహితుండై యతివిచిత్రమహిమలజనుల నానందితులఁ జేయుచు సత్కారంబులఁ గావించుచు నఖిలేశ్వరిఁ బూజించుచు నధిక కాలంబు సుఖంబునం బరగె.

* * * *

మాలిని. చలితదనుజధైర్యా శంకరస్తుత్యచర్యా
దళితకలుషజాలా ధర్మరక్షాసుశీలా
కలితకమలవాణీ కాలజీమూతవేణీ
లలితగుణకలాపా లక్షసూర్యప్రతాపా.

Colophon:

ఇది శ్రీబాలాత్రిపురసుందరీ కరుణాకటాక్షవీక్షణసంలబ్ధ సరసకవితాధురంధర అల్లూర్యు పాహ్వాయబంధుర భారద్వాజసగోత్రపవిత్ర పుండరీకాక్షామాత్యపుత్త్ర బుధజనవిధేయ లక్ష్మీనృసింహనామధేయ ప్రణీతంబగు పురుషోత్తమచరిత్రంబను గద్యకావ్యంబున సర్వంబు నేకాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము వ్రాఁతమంచిది. తప్పులు లేవు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

జంగన్నారావు మాణిక్యారావుగారి జమీనులోని యినుకపల్లె యను గ్రామమునఁగల వమిడిపాటి పట్టాభిరామయయను బ్రాహ్మణునకుఁ

కుమారుఁడగు పురుషోత్తమాఖ్యుఁడు నానాదేశములఁదిరిగి మహామంత్రి కుఁడయిన చరిత్రాంశ మీవచనప్రబంధమున వర్ణింపఁబడినది. దీనికిఁ గర్త యల్లూరి లక్ష్మీనృసింహుఁడు.

(b) అపరోక్షానుభూతి.

APARŌKṢĀNUBHŪTI.

Foll. 33 *a*—41 *b*.

A versified translation of the Sanskrit philosophical work called Aparōksānubhūti of Śaṅkarācārya (described under No. 4540 of the Des. Catalogue of Sanskrit MSS. Vol. IX). The translator's name is not given.

Incomplete

Beginning:

మ. పటురౌద్రంబున విశ్వరూపమలరన్ బ్రహ్మాండభాండంబుల
న్నిటనాకుఁబ్మడి నాశమేర్పడమహా నేత్రాగ్నిచే దగ్ధమా
నటుగావించిన నిష్ప్రపంచముగ నన్యంబెచ్చటన్ లేని పి
మ్మట శేషించిరి ముఖ్యకారణులు ధీమంతుండుదానిద్ధలున్.

End:

వ. . . . . . పరమాత్మయన తానన వేఱులేక యేకం బై నిస్సంశయంబై యొప్పునని సంకల్పప్రవృత్తి ప్రకరణం బితిహాస మార్గంబుగా వినిపించిన విని యజ్ఞవర్యుం డత్యంతామోదభరితమాన సుండై మఱియును.

అసమగ్రము వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

అపరోక్షానుభూతి యను సంస్కృతవేదాంతగ్రంథమునకుఁ దెలుఁగుపద్యములు. కర్త యెవ్వరో ?

R. No. 475.

Paper. $12\frac{7}{8} \times 8\frac{3}{8}$ inches. Foll. 138. Lines, 35 on a page. Mode of writing, good. Fair.

Purchased in 1917–18 from M.R.Ry., Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

రామకథాసుధార్ణవము.

RĀMAKATHĀSUDHĀRṆAVAMU.

A Prabandha in 7 Taraṅgas narrating the story of the Rāmāyaṇa, by Tumurāḍa Pāpakavi. It is based on the Telugu prose work called Vicitra-rāmāyaṇa, which was a translation by Gōpīnātha from an Oriya work of the same name by Siddhēndrayōgi. The author composed the Prabandha at the instance of one Pakki Lakṣmīnṛsiṁhaṁ who belonged to Śiṣṭukaraṇa class and who was the daughter's son of Gōpīnātha referred to above.

Complete

Beginning:

క. శ్రీమజ్జననీజనకుల
కోమలపాదాంబుజములకుఁ మ్రొక్కి గురు
స్వామి వినుతించి నెమ్మదిఁ
బ్రేమాతిశయంబు చాలఁ బెనఁగొనుచుండన్.

సీ-గీ. అట్టిలక్ష్మీనృసింహసమాహ్వయుండు
పక్కికులవార్ధి చంద్రుండు పరగుచుండు.

* * *

క. ధీరునిఁ దుమురాడకుల
క్షీరాంబుధిపూర్ణచంద్రు శ్రీరామకృపా
సారజనితోరుకవితా
హారవిభూషణునిఁ బాపనాఖ్యునినన్నున్.

సీ-గీ. గోకనకవస్త్రకన్యాద్యనేకదాన
ములను విప్రులకనుదినమును నొసంగి
నతఁడు భూకల్పకంబన నలరుచుండె
గోపినాథుండు సత్కీర్తిదీపితుండు.

వ. మఱియు నతండు వినుము.

గీ. మున్ను సిద్ధేంద్రయోగియన్మునివరుండు
సకలకథలను బొందుగా సంఘటించి

పరగరచియించెనుతర్కశభాషచేత
నదియుఁదనరె విచిత్రరామాయణమన.

క. అదియామూలాగ్రంబుగఁ
జదివితదద్భుతకథాప్రసంగములను దా
మదిమెచ్చి గోపినాథుఁడు
విదితంబుగఁ దెలుఁగువచనవిధముగఁజేసెన్.

గీ. దానిలోపలికథలు సంధానపటిమ
బెనిరామకథాసుధార్ణవమనంగఁ
గృతిని జేయింపునాకునంకితముగాను
మానితశుభావ్యాపకిర్లక్ష్మీనృసింహా!

End:

క. సిద్ధేంద్రుండుతర్కశవా
గృద్ధముగరచించిదీనిఁబఠియించినవా
రిద్ధరనిఖిలైశ్వర్యస
మృద్ధింగనియుండుదురనుమీయనిపలికెన్.

మాలిని.—శయగరసకలార్థార్థమ్మాసురార్థార్జితార్థా
. . యుతకరచాపాత్మాళితానేకపాపా
వియదుపమితకాయా వేదవేదాంతగేయా
నయముఖగుణలగ్నానారసింహావనేత్మా!

Colophon:

ఇది శ్రీరామచంద్రకరుణాకటాక్షలబ్ధోభయభాషాకవితావిచిత్ర భారద్వాజగోత్రపవిత్ర బుచ్చనార్యపుత్ర పాపయకవి ప్రణీతంబైన రామకథాసుధార్ణవంబునందు సర్వంబును సప్తమతరంగము.

(వి.వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

రామకథాసుధార్ణవమను పేరుతో నేడుతరంగములుగా విభక్తమైన యీ ప్రబంధమున రామాయణకథ వర్ణింపఁబడినది. గ్రంథకర్త రుమా

రాడ పాపకవి. ఓఢ్రభాషలో సిద్ధేంద్రయోగి రచించిన విచిత్రరామాయణమునుబట్టి తెలుఁగున గోపీనాథుఁడు రచించిన వచనగ్రంథమును జూచి యీ పద్యగ్రంథము నీకవి రచించినాఁడు. పకిర లక్ష్మీనృసింహమను శిష్టుకరణమీకవి నీగ్రంథము రచియింపఁ బురికొల్పెను. గోపీనాథుఁ డీలక్ష్మీనృసింహునకు మాతామహుఁడు.

R. No. 476.

Paper. $8\frac{1}{8} \times 6\frac{1}{8}$ inches. Foll. 86. Lines, 22 on a page. Mode of writing good but incorrect. Good.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(a) ప్రబోధచంద్రోదయము.

PRABŌDHACANDRŌDAYAMU.

Foll 1a—75b.

A Telugu rendering in the Prabandha form of the Sanskrit Prabōdhacandrōdaya which is an allegorical drama by Kṛṣṇamiśra. embodying the philosophical tenets of the Advaita Vēdānta. The author of the Telugu work is Koṭikalapūḍi Vēṅkaṭakṛṣṇa Sōmayājikavi, son of Veṅkaṭarāma of Haritasagōtra. He wrote other works such as Dilīpacaritra, etc., Koṭikalapūḍi Kōdaṇḍarāmakavi is the son of this poet.

Complete in three Āśvāsas.

Beginning:

శా. మృగతృష్ణాసలిలంబువోలె సతతం బేతత్త్వమం దజ్ఞతన్
జగమున్మీలితమా నిమీలితమగున్ స్రగ్భోగిభోగోపమం
బగునీవిశ్వముక్రమ్మఱన్ బుధులకజ్ఞాతానసనాద్యర్చితం
బగుతత్తత్త్వముఁగొల్చెదన్ నిరుపమానానందసౌఖ్యార్థినై.

మ. భ్రమదంతర్గతనాడికానియమితప్రాణోద్ధృత (?) బ్రహ్మరం
ధ్రమునిర్గత్సరమానసాబ్జనిహితానందంబుయోగీశ్వరో
త్తమపూజ్యంబుచెలంగుగాత శివప్రత్యగ్జ్యోతిలాలాటనే
త్రముభంగిన్ బ్రకటీకృతంబయి జగద్వ్యాపిత్వమార్గించుచున్.

వ. నాంద్యంతమున సూత్రధారుం డిట్లనియె.

దివ్యాస్త్రములతాకుదెబ్బనేకడతేరి
కొలువున్నలాగునేకూలిరారథులు
రథులుసారథుల్పైరథులమీదగుర్రాలు
వారిమీదరథాలుకూలెవింతగను
పదులు నూరులు వేలు బహులక్ష బహుకోట్లు
ఒక్కొక్క దెబ్బనే యుర్విగూలిరిగా.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదికాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములుగలవు.

బాణాసురుని కూఁతురగు నుషను, అనిరుద్ధుఁడు పెండ్లియాడు కథను సీసవికారమనఁదగు పదమున నడిమింటి రామజోగియనుకవి యిట్లు చక్కఁగా వర్ణించినాఁడు.

(*b*) తారకబ్రహ్మము.

TĀRAKABRAHMAMU.

Foll. 39*a*—56*b*.

A work in verse describing the greatness of Rāma. The author is Koṭikalapūḍi Vēṅkaṭakṛṣṇa Sōmayāji Kavi.

Contains a portion of the 4th Āśvāsa and the 5th Āśvāsa complete.

Beginning:

గీ. రత్నములు గొంటకైననురాష్ట్రమాత్ర
మించుటకునైనరణమొనరించలేదు
బాలలేకున్నజనమునీజోలిరాను
సమరమొనరించితేనినీజంపువాఁడ !

క. రామా ! విను విను రణమున
భీమగతింద్రుంచి విజయభేరీధ్వనులు
ద్దామాకృతిఁదివిఁగ్రమ్మఁగ
మామకనగరమునకేఁగిమతియామీఁదన్.

End:

చ. ధరణిరహస్యతంత్రమగుతారకమంత్రమహత్త్వమెల్లమీ
కెఱుకపడంగఁజెప్పితినిదివ్యరుభక్తినివిందురల్లవా

రురుపుగఁబుత్త్రపౌత్త్రధనయోగముగల్గిచిరాయువొందిశ్రీ
హరిపురికంతమందుఁజనియందువసింతురునిత్యభూతితోఁ.

సీ. ఇదివినువారును జదువువారును వ్రాయు
వారును బహురత్నవసుమతీతి
లాన్నదానఫలంబు యజ్ఞకోటిఫలంబు
సకలతీర్థోదకస్నానఫలము
గురుమంత్రశతపురశ్చరణఫలంబును
గాంతురు కనకార్ధకాంచనంబు.

(వి-వి.)—

నాల్గవయాశ్వాసము గొంతనుండి యైదవయాశ్వాసము తుదదాఁకఁ గలదు. వ్రాఁత తిన్ననిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములుగలవు.

ఇందు రామమాహాత్మ్యము వర్ణింపఁబడినది. ఈ గ్రంథైకదేశమునుబట్టి యింతకంటె నెఱుఁగరాదు. కర్త కోటికలపూఁడి వేంకటకృష్ణసోమయాజికవి.

(*c*) విశ్వనాథశతకము.

VIŚVANĀTHAŚATAKAMU.

Foll. *57a*—*62b*.

A centum of stanzas in different kinds of metre in praise of God Śiva. The author's name is not known.

Contains 1 to 97 stanzas.

Beginning:

శా. శ్రీకళ్యాణగుణౌఘశీలహిమధాత్రీభృత్సుతాలోల వా
ణీకాంతాధిపనారదప్రముఖమౌనీంద్రావళీదేవతా
నేకార్యాశ్రితపాలవైభవ సుఖానీకోల్లసత్కాశికా
భూకైలాసపురీంద్రశైలశివశంభూ ! విశ్వనాథప్రభూ !

End:

మ. పలుకేటంగరువాయెనేపిలిచితే బాగాయెఁగాకేమిహా
తెలిసెఁగా నీగుణమెల్ల నేటికి జగద్విఖ్యాతిగానిట్లు కే

విలభక్తిఁ నిను వేఁడుకొన్న వరమివ్వంజూడ వేమందునీ
చెలి మింతేకద నమ్మినందుకును గాశీవిశ్వనాథప్రభూ !

శా. రాయా నీమనసేమియుం గరుగదేరా దీనసంరక్షణో
పాయంబుం . . . నీ ప్రాపేమదిఁ నమ్మితిం
నాయంబేననుఁ బ్రోవనీకు . . . నాయందుఁ గార్పణ్యముం
బాయం జేలు నెభక్తరక్షణ . . . విశ్వనాథప్రభూ !

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములుగలవు.

"విశ్వనాథప్రభూ" అను మకుటముగల యీ శతకము శివస్తుత్యాత్మకము. కర్త యెవ్వరో !

R. No. 478.

Paper. 7⅞ × 6 inches. Foll. 70. Lines, 25 on a page. Mode of writing good and correct. Good.

Purchased in the year 1917–18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

వీరరాఘవకృతులు.

VĪRARĀGHAVAKṚTULU.

A collection of songs composed in praise of Gods Rāma and Kṛṣṇa by Tōlēṭi Vīrarāghavakavi, a follower of the Suklayajuśśākhā and of Bhāradvāja Gōtra.

Complete.

Beginning :

ఉ. శ్రీమహిజాకళత్ర సరసీరుహనేత్ర పవిత్రగాత్ర సు
త్రామముఖాఖిలామరవితానకృతస్తుతిపాత్ర పాతక
స్తోమలతాలవిత్ర ఖరదూషణకాననవీతిహోత్ర పూ
ర్వామరజైత్ర చక్రజితవైరిమహోఘ [హ] వవీరరాఘవా !

తే-గీ. వీరరాఘవనీ పేర వేడ్క మీఱ
నంకితంబుగ సత్కృతులాచరింతు

సకలకవివర్యులెల్లను సంస్తుతింప
నవనినాచంద్రతారారకమై వెలుంగ.

* * * *

కళ్యాణిరాగము - ఏకతాళము.

స్వాహావధూనాయకా, సకలాదిత్యసమితిసత్ఫలదాయకా,

పల్లవి॥

దేహధారులెల్ల దేవదేవనీకుజోహారుగావించిశుభములుగాంతురు॥ స్వాహా॥

* * * *

కరుణవీరరాఘవ, దాసునికృతులు, చరితార్థముగఁజేయవా,
యరయగబరమార్థసరణికైనినుఁగోరి స్మరియించెదనునన్నాదరలీలరక్షించు॥

End:

వసుదేవదేవకీవనితాత్మజాతశ్రీవాసుదేవకృష్ణా మేలుకో!
అసురారులెల్లనిన్నాసతోఁజూడంగ నరుదెంచియున్నారు మేలుకో!

* * * *

తొలికోడికూసెను జలజమిత్రుఁడుపొడుపు, మలయందుఁబొడమెను మేలుకో సలలితతోలేటికులవీరరాఘవా, మలకృతులనాలింప మేలుకో!

* * * *

ఈకృతుల్ నిరతంబు నెగడినభక్తిఁ
గైకొనిచదివినఁగలిగించుముక్తి
పూనిపఠించినఁబొందుగావిన్న

* * *

భాగ్యభోగ్యాయురారోగ్యముల్ కూర్చి
యోగ్యులఁగాఁజేయుముర్విలోఁజేర్చి.

Colophon:

ఇది శ్రీమద్వీరరాఘవేశ్వర వరప్రసాదలబ్ధ కవితామాధుర్యధుర్య శ్రీశుక్లయజుశ్శాఖ భారద్వాజగోత్రోద్భవతోలేటివంశపయఃపారావార రాకాసుధాకర శ్రీకృష్ణమాభిఖ్య శ్రీవేంకమాంబాతపఃఫలజనితసుకవిజనవిధేయ శ్రీవీరరాఘవనామధేయప్రణీతంబైన శ్రీవీరరాఘవకృతులు సమాప్తము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననైనది. తప్పులు లేవు. శైథిల్యగ్రంథ పాతములు లేవు.

రామ, కృష్ణస్తుత్యాత్మకమగు గేయము లిందుఁ గలవు. గ్రంథకర్త గోలేటి వీరరాఘవకవి. శుక్లయజుశ్శాఖాబ్రాహ్మణుఁడు. భారద్వాజ గోత్రుఁడు.

R. No. **479.**

Paper. 11 × 8¾ inches. Foll. 38. Lines, 20 on a page. Mode of writing, good and apparently correct. In good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru, of Vizagapatam.

గౌరీసంవాదము.

GAURĪSAṀVĀDAMU.

A poem narrating the story of the marriage of God Śiva with Gaṅga (the Ganges) and the quarrel between Gaṅga and Gaurī, the wives of God Śiva. The author is Rāmacandra, son of Sāntamahanti of Nāgēndra Gōtra and belongs to the caste of people known as Śiṣṭukaraṇa.

Complete.

Beginning:

శా. శ్రీమత్తేఁసరిభూధరప్రభువరాంఘ్రిద్వంద్వమస్మన్మన
స్సీమన్ నిల్పుచుఁ దత్ప్రసాదమహిమన్ జెన్నొందిధన్యస్థితిన్
భీమబ్రహ్మలవేఁడి శ్రీసతిభవానీవాణులం దొల్చి సు
త్రామాదిస్తుతమూర్తి కంతిముఖు విద్యావార్ధిఁ బ్రార్థించెదన్.

గీ. దేవభాషాకవులవి మతించి తెనుఁగు
కవుల నెమ్మదిఁ బొగడి కుకవులఁ దెగడి
ఘనుని శ్రీవత్సగోత్రపావనునిఁ దిరుమ
లార్యమద్గురుసద్భక్తినలరఁ బ్రొక్కి.

క. వాయవ్యపురాణోద్భవ
మైయలగౌరీవివాదమనుకథ గలదే

నాయతమతినగుచునునది
యీయెడఁదెనిఁగింతుహరిగిరీశునికరుణన్

క. వనజభవుఁడాత్మకల్పిత
మునునైనెగడొందువిశ్వమున్బరిశీలిం
పనుమదిఁగోరి నిజాలో
కనములఁబుట్టించెసృష్టికరణములనాగిన్.

సీ. ఆసృష్టికరణాన్వయశ్రేష్ఠుఁడనఁదగు
రామనతత్సూతిరామకృష్ణుఁ
డారామకృష్ణునకాత్మజన్ములుసాంత
మయశేఖరుఁడుకూర్మనయుననఁగ
నందగ్రజునకుసాంతమకుపాపమనాఁగ
దనరినసాధ్వికిఁ దనయుఁడనఁగ
ప్రబలినవాఁడనురామనాభిఖ్యుండ
నాశైశవాదిసింహావనీధ్ర
వరహనగహారిదివ్యాంఘ్రివనజయుగళి
తతమతింగొల్చితత్ప్రసాదప్రభావ
మునఁ గవిత్వంబు రచియింప బూనినాఁడ
ఘనధరాధరగోత్రపావనుఁడ భువిని.

క. గౌరీసంవాదంబను
భూరిచరిత్రంబుచెప్పఁబూనితిఁగరుణా
సారమునాయెడఁగూర్చియు
జారుమతిందిద్దరయ్యసత్కవులారా !

End:

మాలిని. శతదళనిభనేత్రా చారునీలాభ్రగాత్రా
పతగవరతురంగా భక్తచేతోబ్జభృంగా
అతులితగుణధామా యాగభృత్సార్వభౌమా
జితదితిసుతయూథా సింహశైలాధినాథా !

Colophon:

ఇది శ్రీమద్వరాహనృసింహవరప్రసాదలబ్ధకవితావినోద సకలసుకవి
నా నుమోద నాగేంద్రగోత్రపవిత్రసాంతమహాంతిపుత్ర చతురమృదుపద

సంధానరామచంద్రాభిధానప్రణీతంబైన గౌరీసంవాదంబనుకథను సర్వం బునేకాశ్వాసము.

గ్రంథాంతమందీపద్యమున్నది :—

క. అంగజజనకునికృపను ప్ల
వంగాబ్దాశ్వీజబహుళప్రతిపదసరికిన్
గొంగాళరామచంద్రుఁడు
గంగాగౌరీవివాదకథ వ్రాసెమహిన్.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

గౌరీసంవాదమను నీప్రబంధమున, శివుఁడు గంగను బెండ్లియాడు టయు, గంగాగౌరీ సంవాదమును వర్ణింపఁబడినది. గ్రంథకర్త సాంత మహాంతి రామచంద్రకవి. శిష్టుకరణకులుఁడు.

R. No. **480**.

Paper. 85/8 × 7 inches. Foll. 35. Lines, 24 on a page. Mode of writing, not good and not correct. Contains many omissions. Injured.

Purchased in the year 1917-18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(*a*) మేఘసందేశము.

MĒGHASANDĒŚAMU.

Foll. 1*a*—9*b*.

A Telugu rendering of the Sanskrit Mēghasandēśa of Kālidāsa by Kotikalapūḍi Vēṅkaṭakṛṣṇa kavi.

Contains the second Sarga only.

Beginning:

క. శ్రీవైదేహీలోచన
జీవంజీ వానవరత సేవితరాకా
జైవాతృక సన్నిభవద
నావిర్భూతస్మితేక్షణావితభక్తా.

వ. అవధరింపుము క్రమ్మఱ నమ్మేఘునకు యక్షుండిట్లనియె.

మ. చపలాన్వీతుని సేంద్రచాపుని సగర్జానాదునిన్ సాంబున
ప్రభవదస్థున్ నిను సాటి చేసికొను తత్ప్రాసాదముల్ శీతరు
గ్లపనల్ చిత్రరుచుల్ మృదంగనినదోల్లాసంబు రత్నస్థలుల్
విపులౌన్నత్యము గల్గిత త్తదుచితావిర్భూత లీలాగతిన్.

చ. కరమున మంజులాబ్జ మలకంబున ఫుల్లనవీనమల్లికో
త్కరము ముఖంబునం ధవళితం దగు లోధ్రరజంబు కొప్పునన్
గురువకమున్ జెవిన్ దళుకు గుల్కుశిరీషముపావటన్ భవ
త్తరుణ జనించునీప మొగిదాల్చి చెలంగుదు రింతురప్పురిన్

End :

వ. ఆహితుండంచునైనఁ గృపనైన వియుక్తుండటంచునైన లో
నతిశయబుద్ధి మానుచు మదర్థము దౌత్య మొనర్చి ప్రా
ర్జితరుచి నిష్టదేశములఁ ద్రిమ్మరింపు తటిద్వియోగమీ
గతిఁద్రుటియైన నీకు ననఘాలభియింపకయుండుఁగావుతన్.

. . . .

క. ఖండిత ఫాలాంబకకో
దండధ్వని చకితమేరు ధరణీధరదే
ఖోండాధీశ్వర రఘుకుల
మండన వాల్మీకి వినుతమహితచరిత్రా.

Colophon :

ఇది శ్రీ జానకీరమణ చరణసమర్పితమనశ్శతపత్ర హారితసగోత్ర కొటికలపూఁడికుల పవిత్ర శివరామయపౌత్త్ర వేంకటరామయ పుత్త్ర విద్వజ్జన విధేయ వేంకటకృష్ణ నామధేయ ప్రణీతంబైన మేఘసందేశంబను మహాకావ్యంబునందు సర్వంబు ద్వితీయాశ్వాసము.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదికాదు. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

ఇది కాళిదాసుని మేఘసందేశమునకుఁ దెనుఁగు. మొదటి సర్గమునకుఁ దెనుఁగుపద్యము లీ ప్రతిలో లేవు. ద్వితీయసర్గము పద్యములున్నవి. గ్రంథకర్త కొటికలపూఁడి వేంకటకృష్ణకవి.

(b) ప్రబోధచంద్రోదయము.

PRABŌDHACANDRŌDAYAMU.

Foll. 10a—24b.

This contains the prefatory portion by Koṭikalapūḍi Vēṅkaṭakṛṣṇa Sōmayāji for the Prabandha called Prabōdhacandrōdaya of the same author.

Incomplete.

Beginning:

శా. శ్రీసీతాపినుతుండ హీనగుణుఁడా జిష్ణుత్యుఁడధ్యాత్మవి
ద్యాసంపత్ప్రదుఁడబ్జలోచనుఁ డహల్యాపావనఖ్యాతుఁ డ
త్యాసన్నాప్తగణార్చితుండచల ధర్మాధారుఁడ ర్యాన్వితుం
డీ సత్కావ్యవధూటిఁ దానతులసాహిత్య స్పృహంబ్రోవుతన్.

* * * *

క. వేదాంతజ్ఞుం డనఘు జ
నాదరణీయుండు మామకాచార్యుండా
కోదండరామతీర్థుల
పాదాబ్జంబులకు మ్రొక్కి ప్రస్తుతిసేతున్.

ఉ. విప్రకులాగ్రగణ్యుఁడు పవిత్రచరిత్రుఁడ నేకవేదశా
స్త్రప్రతిభాప్రవీణుఁడు విశాలయశోదళి తాంధకారుఁ డా
ర్యప్రియుఁడన్న దానపరుఁడై తగు కృష్ణకవిన్ మదీయవృ
ద్ధప్రపితామహున్ మతిఁబితామహసన్నిభు సన్నుతించెదన్.

End:

మ. క్షితిలో సర్వధరాధినాయక శిరశ్ఛేదక్రమం బేకవిం
శతిపర్యాయముగా నొనర్చి బహుయజ్ఞంబుల్ ప్రయాగాదిస
న్నుతదేశంబులఁజేసి కశ్యపునకత్యుద్రంబుగా . . . .
ప్రదతభూమండల మిచ్చి పూనెముని వృత్తిన్ భార్గవుఁ . . .

(వి-వి)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులు లేవు. శైథి
ల్యము గ్రంథపాతములు గలవు.

కోటికలపూఁడి వేంకటకృష్ణ సోమయాజి రచియించిన ప్రబోధ
చంద్రోదయ ప్రబంధమున కిది కృత్యవతరణిక.

(c) శార్దూలశతకము.

ŚĀRDŪLAŚATAKAMU.

Foll. 25*a*—35*a*. Fol 35*b* is left blank.

The author Vikkirala Raṅgācārya here in condemns the Zamindar Rājagōpāla of Veṅkatagiri.

(వి-వి.)—

నూఱు పద్యములు, వ్రాఁత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

శార్దూల శతకమను పేరుగల యీ శార్దూల వృత్త శతకమునకుఁ కర్త వికిర్రాల రంగాచార్యుఁడు. ఈతఁడు వేంకటగిర్యధీశ్వరుఁడగు రాజగోపాల నృపాలుని యెడ ద్వేషించి యాయన దోషము లెన్నుచు నిందుఁదూషించినాఁడు. ఆద్యంతము లుదాహరింపరానివి.

R. No. 481.

Palm-leaf. 18 × 1¼ inches. Foll. 27. Lines, 6 on a page. Mode of writing, not good and incorrect. Injured.

Purchased in 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam

గొల్లకలాపము.

GOLLAKALĀPAMU.

Similar to the work described under R No. **429**.

Incomplete.

Beginning:

క. దంతిని భయానవినుమా
కాంతను గవగూడి వేఱు గాఁ జూచియు నా
కాంతుండీయెడలను నా
చెంతకు రాడాయె నేమిసేతునె కొమ్మా.

End:

దరువు. మధుకరాలకనాదు మగనితోడితేవే
బుధవారపు సొమ్ములిత్తునే.

(వి-వి.)—

ఆద్యంతములందు శైథిల్యమెక్కువ. వ్రాఁత చిక్కుగానున్నది. తప్పులున్నవి. గ్రంథపాతములున్నవి.

ఈ యక్షగానమున శ్రీకృష్ణునిపారిజాతాపహరణ కథ వర్ణింపఁబడినది. ఇది ఆర్. నెం 429 రున వర్ణింపఁబడినదాని వంటిదే. కర్త పేరు తెలియదు.

R. No. 482.

Palm-leaf. 16½ × 1¼ inches. Foll. 41. Lines, 6 on a page. Mode of writing, fair but incorrect. Injured.

Purchased in 1917–18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

హయలక్షణవిలాసము.

HAYALAKṢANAVILĀSAMU.

This is the same work as the one described under R. Nos. 105 (*a*) and 395 *ante*; but the arrangement of stanzas here differs from that found in those MSS. and the work is also divided into Adhikāras. In the last few leaves, certain prescriptions for the treatment the diseases of horses are given.

Incomplete.

Beginning:

క. శ్రీరమణీముఖపద్మ
స్మేరాసితమధురసాను సేవానిపుణో
దారభ్రమణవిహార
స్ఫారుఁడు కృతిపతికి నిత్యసంపదలొసఁగున్.

End:

ఉ. గాయక సత్కవీంద్ర బుధకల్ప మహీరుహమైన దొడ్డ భూ
నాయకు కీర్తియెంత సురనాగమహ . . . . కృతిన్
దోయధి సప్తకావృతచతుర్దిశభూమి వెలుంగుచుండ బ్ర
హ్మాయువు శ్రీయునయ్యెడు మహామహిమోత్తమగండభూవరా.

క. కరివరదునిఁ గమలాసను
నిరుగురువుల విద్య శిక్ష యిచ్చిన . .
నాగిఁ[?]గ్రియ విద్యకు
గరకలితాబ్జములు మోడ్చి కామయఁ గొల్తున్.

(వి-వి.) —

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథ పాతములుగలవు.

ఇందు మనుమంచి భట్టారకుఁడు సాళువకంప భూపతి కంకితముగా రచియించిన హాయ లక్షణవిలాసము కొంతవఱకుఁగలదు. ౨౩ వ పత్రము నుండి కల గ్రంథభాగము మీఁదఁ బేర్కొన్న హాయలక్షణ విలాసాంతర్గతముగాఁ దోఁపదు. ఈ తర్వాతి గ్రంథభాగమున "సూర్యవంశోద్భవుఁడా! ఉత్తమగండభూవరా! భీమతనూజా! ఎలదాయ సింహామా!" అని సంభోధనములున్నవి. ఇవి సాళువకంప భూపతికి సంబంధించినవి కావు. గ్రంథాంతపద్యమున దొడ్డ భూపతి నామమున్నది. ఈ గ్రంథభాగముఁగూడ నశ్వములమంచి చెడ్డలు రోగములు ఔషధములు మొదలగునవి చెప్పఁబడినవి. ఈ గ్రంథభాగమునకుఁ గర్త యెవ్వరో ఈ యుత్తమగండ భూపతి యెవ్వరో తెలియరాలేదు.

R. No. 483.

Paper. 12¾ × 8 inches. Foll. 61. Lines, 36 on a page. Mode of writing good and apparently correct. Good.

Purchased in 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

సహస్రకంధరరామాయణము.

SAHASRAKANDHARARĀMĀYAṆAMU.

A poetical work describing the destruction by Rāma of the demon Sahasrakanṭha (thousand-headed) Rāvaṇa and Rāma's departure to the celestial world The author of the work is Muddu Lakṣmīnārāyaṇakavi, son of Vēṅkaṭēśvara of Kauśikagōtra and a disciple of Maṇḍapāka Kāmakavi. The undermentioned poets are herein commended:—Maṇḍapāka Pārvatīśvarakavi, Kollūri Brahmasūri, Kollūri Kāmā Śāstri, Pantula Brahmakavi, Dvivēdi Narasiṁhabudha, Cellapiḻḻa Narasiṁhasvāmi and Dūsi Vēṅkaṭarāmabudha.

Complete in six Āśvāsas.

Beginning:

శా. శ్రీమంగాసతి గబ్బిగుబ్బలపయిన్ శ్రీ గంధముంబూసి త
త్సీమన్ప్రేమ నఖక్షతంబులునుపన్ జిత్తంబునం బ్రీతితో
సామిన్నవ్వుచుఁ బెళుకుఁగన్నుఁగవచేఁ జకచ్చంగనీక్షింపఁద
ద్భామనొగిటఁ జేర్చు వేంకటపతిన్ ధ్యానింతు నశ్రాంతమున్.

ఉ. పాయనిభక్తిఁ గొల్చెద నపార కృపాయుతరమ్య దృష్టి ఛా
ళాయతచంద్రికా ప్రముదితాశ్రిత శిష్యచకోరు మాయుపా
ధ్యాయుని మండపాకకుల జాంచితకామయ పండితేంద్రునిన్
ధీయుతు సాహితీవిభవ దీపితు సత్కవితాధురంధరున్.

కం. ముదమున మద్గురుపుత్త్రున్
మృదుల మధురసుకవితాధురీణువరకళా
స్పదు మండపాకకులజుని
విదితయశునిఁ బార్వతీశు వినుతి యొనర్తున్.

కం. అతులితసుకవిత్వాలం
కృతసురుచిరసాహితీ పరిస్ఫుటవిద్యా
న్వితుమజ్జననీభగినీ
సుతుని న్గొల్లూరి బ్రహ్మసూరిం గొల్తున్.

గీ. కావ్యనాటకలసదలంకారసహిత
సాహితీయుతు న్యాయశాస్త్రప్రవీణు
మహితుమన్మాతృభగినీకుమారు సుకవి
ననఘుఁ గొల్లూరు కామశాస్త్రినిభజింతు.

చ. సరస కవీంద్ర వందితవిశంకట సత్కవితావిభాసితున్
గురు తరధీయుతున్ నృపతి కుంజరరంజిత వాగ్విరాజితున్
సురుచిరసాహితీ విభవశోభిత దీప్త గుణప్రజాంచితున్.
బరమకళాసమున్నతునిఁ బంతుల బ్రహ్మకవిన్నుతించెదన్.

క. ప్రకటాలంకార విలా
సకరోభయసాహితీ విశారదు మత్స్యా
లకు సద్ద్వివేదినరసిం
హాకళాధరు సత్త్వగుణ సమంచితు నెంతున్.

శా. ఆయుర్వేద విశారదుండు సుకవిత్వాలంకృతాత్మాసము
ద్భ్రాయుం డన్వహ వేంకటేశ్వర పదాంచద్ధ్యాన సక్తాత్ముఁడున్
ధీయుక్తుండు మదీయమిత్త్రుఁడు సముద్దీప్యత్ప్రభాభూషితుం
డైయింపొందిన చెళ్లపిళ్ల నరసింహస్వామినే నెంచెదన్.

క. సలలితవాగ్వ్రజనిర్జిత
బలభిద్గురు మద్గురున్సుభద్రగుణధరున్

గొలిచెదఁ గళాభిరాముఁ
విలసత్కవిసోము దూసి వేంకటరాముఁ.

క. కాకరపర్తి కులాబ్ధిని
శాకరు గురు మత్పితృవ్యజామాత మదు
త్సేకకరు లక్ష్మణాఖ్యసు
ధాకరు విద్యానిధిం గృపాంచితు నెంతుఁ.

సీ. గీ. కార్యఘటనాసమర్థుఁ డవార్యదాన
జనిత కీర్తి సురాపగా సలిలధౌత
బహుళమార్గణ దారిద్ర్య పంకనిచయుఁ
డెసఁగుఁ బసుమర్తి కనకమల్లేశ్వరుండు.

End :

మాలిని.—

సదమలగుణ శీలా సత్య సంకల్పశీలా
విదళితరిపుజాలా విశ్రుతానందలోలా
మదన శతశుభాంగా మౌని బృందాఘభంగా
పదనమదమరేంద్రా పన్నగాద్రీంద్రచంద్రా.

Colophon :

ఇది శ్రీమద్వేంకటేశ్వరవరప్రసాదలబ్ధకవితావిచిత్ర కౌశికసగోత్ర పవిత్ర ముద్దు వంశకలశపారావారరాకాసుధాకర వేంకటేశ్వర పుత్త్రి శ్రీరామచంద్ర చరణకమలధ్యాన పరాయణ లక్ష్మీనారాయణ కావ్యంబునందు సర్వంబును షష్ఠాశ్వాసము.

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లంతగాలేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇందు శ్రీరాముని సహస్రకంఠ రావణవధాది వృత్తాంతమును గడపట సరయూస్నాన మొనర్చి వైకుంఠమున కరుగుటయు వర్ణింపఁబడినది. గ్రంథకర్త ముద్దులక్ష్మీ నారాయణకవి. మండపాక కామకవి శిష్యుఁడు. కౌశికసగోత్రుఁడు. మండపాక పార్వతీశ్వరకవి, కొల్లూరి బ్రహ్మసూరి, కొల్లూరుకామశాస్త్రి, వంతుల బ్రహ్మకవి, ద్వివేది నరసింహబుధుఁడు, చెళ్లపిళ్ల నరసింహస్వామి, దూసి వేంకటరామబుధుఁడు, కాకరపర్తి లక్ష్మణబుధుఁడు, నను కవులు ప్రశంసింపఁబడిరి.

R. No. 484.

Paper. $7\frac{7}{8} \times 6\frac{3}{8}$ inches. Foll. 26. Lines, 17 on a page. Mode of writing bad but not quite incorrect. Good.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

వ్యాసభుజస్తంభము.

VYĀSABHUJASTAṀBHAMU.

This work describes the story of how Vyāsa's arm lifted for pronouncing a curse on Benares, was stopped by God Śiva and how eventually the former was driven out of the same Kṣētra. The author is Bobbi Vīrabhadruḍu, son of Rāmaliṅga of Dāsumayagōtra.

Complete in two Āśvāsas.

Beginning:

క. శ్రీజామిపురవిహారసు
ధీజనమందారపార్వ తీసతిహృదయాం
భోజవిహారపరాత్పర
రాజితరాజితగిరీవరమలవిహారా !

సీ. భువనంబులన్నియుఁ బుట్టింపఁబోషింప
నణఁగింపనితరుల కలవియగునె
కాలునిసణఁగించి గ్రక్కునఁ బోషింప
నీవెగాకొరులట్లు ప్రోవనగునె
మృత్యువునణఁగించి మృత్యుంజయుండన
నీవెగాకన్యుల నెన్నునగునె
ముల్లోకములబ్రోవఁ బూనినవిభుమును
నీవెగాకన్యులు నిలుపఁగలరె
నీప్రభావంబు వర్ణింప నీరజాస
నాహిభర్తలకైనను నలవియగునె
నేననఁగ నెంతవాఁడ నహీనచరిత
యస్మదాభీష్టమొనరింపు మభవ ! యీశ !

Colophon:

ఇది శ్రీమత్సకలజనానుగ్రహపాత్రదాసుమయగోత్రపవిత్రసాహిబు వర్యపౌత్రి రామలింగార్య పుత్ర వీరభద్రప్రణతంబైన వ్యాసభుజస్తంభంబను గ్రంథంబున సర్వంబును ద్వితీయాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చక్కనిదికాదు. తప్పు లంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

శివుఁడు వ్యాసునిభుజమును స్తంభింపఁజేసినకథ యిందు వర్ణింపఁబడినది కర్తరొబ్బి వీరభద్రుఁడు.

R. No. 485.

Palm-leaf. 8¼ × 1⅛ inches. Foll. 47. Lines, 5 on a page. Mode of writting, bad and incorrect. Fair.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

గొల్లకలాపము.

GOLLAKALĀPAMU.

This is similar to the work described under R. Nos. 429 *ante*.

Incomplete.

Beginning:

క. ఘనులార! ధీరవిద్వ
జ్జనులార! సమస్తసభలఁ జాతురిమెరయన్
వినరయ్య గొల్లకథయన
తన రేడునాత్రేయపురపుఁ దమ్మయకవితన్.

End:

క. లోకేశ నీకుమిక్కిలి
లోకములో నలవిగాని విషమదిపుట్టెన్
లోకములు నిలువరింపుము
నాకంబులుగూడి బ్రహ్మస్తుతిగావించిర్. (?)

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత జిలుగై చదువరాకయున్నది. శైథిల్యము గ్రంథపాతములు హెచ్చు. తప్పులు మెండు.

ఇది ఆర్. నె 429 రు వర్ణితమగుదానివంటిది. సముద్ర మథన కథ యిందుఁగలదు. కర్త ఆత్రేయపురపు తమ్మయ.

R. No. 486.

Palm-leaf. $18\frac{3}{4} \times 1\frac{1}{2}$ inches. Foll. 187. Lines, 6 on a page. Mode of writing, good but not quite correct Injured.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(a) నాగరఖండము (వచనము).

NĀGARAKHAṆḌAMU (PROSE).

Foll. 1a—45a. and Fol 45b is left blank

This is a Telugu prose rendering of the Sanskrit Nāgarakhaṇḍa of the Skānda Purāṇa and a poetical version of the same is described under R. No. 294 *ante*. The work was written by Pullambhaṭla Narasiṁha Śāstri at the instance of Maṇḍa Vīranna, a gold-smith of Vizagapatam

Complete.

Beginning:

వారు యెవరు యెవరు అంటే వశిష్టుఁడున్ను, ఋష్యశృంగులున్న విశ్వామిత్రులు, అత్రి గౌతములు, భృగువు, జమదగ్ని, భరద్వాజులు మొదలయినవారు తపస్సుచేసుకొంచూవుండగా ఆ నైమిశారణ్యమునకు వ్యాసశిష్యులైన సూతులువచ్చిరి.

End:

ఈలాగున బదరికాశ్రమమందు కుమారస్వామి ముఖతావిన్నవారై ఆ కుమారస్వామిని చాలా స్తోత్రంచేసి నీమహిమలోకోత్కృష్టమైనది. దేవతాసేనాధిపతివి. అందఱికి నానందకరుఁడవు. నీమహిమ అవాఙ్మానసగోచరమని మన్నిచేసి మహర్షులు వెళ్లినవారైరి.

ఇది శ్రీ స్కాందపురాణంలో నాగరఖండం విశ్వకర్మమాహాత్మ్యం. ఉమామహేశ్వరకళ్యాణం పదమూడో అధ్యాయం తెనుగున చెప్ప వచనకావ్యం సంపూర్ణం.

ద్విపద. శ్రీ మీఱఁగలుములు చెన్నొందుచున్న
బాగొప్పువైశాఖ పట్టంబునందు
విశ్వకర్మకులుండు విబుధులుమెచ్చ
మండవీరన్ననే మహితోత్సవుండు
నాగరఖండంబు నయమార్గమునను
అర్థంబుతెనుగున ననుమతితోడ
సెలవియ్యవలెనని శరణనిపలుక

పుల్లభట్లాన్వయ పుణ్యాత్ముండు
నరసింహశాస్త్రులు నయతత్త్వవేత్త
కళ్యాణగరిమను కవులు మెలనఁగ
దెనుగునవచియింపఁ దెల్లంబుగాను
నిమిషకవి వెంకన్న నిండైనభక్తి
పరమేశ్వరునియందుఁ బాయకనిలిపి
వ్రాసియర్పణజేసె వ్రాఁతతప్పునిన
దయచేసిక్షమియుంచి దాక్షిణ్యబుద్ధి
నన్నుమన్నించఁడీ నయవేత్తలార
ధరణిపైనాచంద్ర తారార్కముగను
వర్ధిల్లవలెఁగృతి వైఖవంబలర.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము కలదు. పాతములు లేవు.

ఇందలి విషయములు త్రై-క్యా. ఆర్ నె 294 రున వర్ణించిన గ్రంథమందలిదే. సంస్కృత నాగరఖండమునకిది తెనుఁగువచనము. విశేషములకుదాహృతభాగముఁగనునది.

(b) మూలస్తంభము.

MŪLASTAMBHAMU.

Foll. 46a—103a.

This is a Telugu prose version of the Sanskrit work described under R. No. 2791 of the Sanskrit Part, Vol. III, of this catalogue.

Beginning:

శ్రీసదాశివుండు సుఖాసీనుండై ఉన్న సమయంబున జగన్మాతయగు పార్వతీదేవి సాష్టాంగదండప్రణామంబుగావించి, కరకమలంబులు మొగిచి దేవా సకల జగదుత్పత్తిస్థితిలయంబులకు కారణకర్తవై మూర్తిత్రయంబును దదీయాంతర్గంబైన మూఁడులోకంబులు, చతుర్భువనంబులవరుసయును స్థావరజంగమాంతకంబైన యెశ్వలయపంచరంబును (?), ప్రళయకాలంబును నేవిధంబునం గలిగియుండు నమృతం బెట్లువుట్టెనంతయుందెలియ నానతియిమ్మనిన

End:

వాయువువలన సమానాది వాయుపంచకమాయెను. ఆకాశమువలన నంతఃకరణపంచకమాయెను. ఈవిధంబుగా వేదంబు చెప్పుచున్నది.

(వి-వి)—

వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు. ఇందు విశ్వకర్మవిషయమే వర్ణింపఁబడినది.

(*c*) पुष्पबाणविलासः.

PUṢPABĀṆAVILĀSAḤ.

Foll. 104*a*—105*b*

See the Sanskrit Part of this Catalogue.

(*d*) पुष्पबाणविलासव्याख्या.

PUṢPABĀṆAVILĀSAVYĀKHYĀ.

Foll, 106*a*—136*a* Fol 136*b* is left blank.

See the Sanskrit Part of this Catalogue.

(*e*) वास्तुशास्त्रम्—सान्ध्रटीकम्.

VĀSTUŚĀSTRAM (WITH TELUGU MEANING).

Foll. 137*a*—160*a* Fol 160*b* is left blank.

See the Sanskrit Part of this Catalogue.

(*f*) ఆంధ్రనామసంగ్రహము.

ĀNDHRANĀMASAṄGRAHAMU.

Foll. 161*a*—180*a*.

This is the same work as the one described under R. No. 4 (*a*) *ante*

Breaks off in the Nānārthavarga.

(వి-వి.)—

నానార్థవర్గమునఁ గొంతవఱకుఁ గలదు. వ్రాఁత యంత మేలైనది కాదు. తప్పులు కలవు. శైథిల్యము కలదు.

ఇది ఆర్. నె 4 (*a*) రున వర్ణింపఁబడినదే.

(*g*) స్వర్ణకారకులాచారవిషయము.

SVARṆAKĀRAKULĀCĀRAVIṢAYAMU.

Foll. 181*a*—187 *b*.

Deals with the eligibility of the five industrial castes for Vedic sacraments as described under R. No. 186 *ante*, Vol II.
Probably complete.

Beginning:

శ్రీవిశ్వకర్మవంశజులైన పాంచాననంవారి చతుర్వేదాధ్యాయమూలం మంత్రాలుఁ విశ్వకర్మ ఋషీశ్వరుఁడు. విశ్వకర్మదేవతయని ఆశ్వలాయన అనుక్రమణికయందు చెప్పినది. "విష్ణుర్యోనింకల్పయేత్" అనే మంత్రానకు త్వష్టఋషీశ్వరుఁడు త్వష్టదేవతయని ఆశ్వలాయన అనుక్రమణికయందు మఱిన్ని చెప్పినది.

End:

ఈలాగున సమస్తమైన వేదశాస్త్ర)శ్రౌతస్మృతీతిహాసపురాణాలయందు బ్రహ్మవిద్వాంసులు పరిశీలనచేయఁగా విశ్వకర్మ సమస్తమైన లోకములను పుట్టించినాడని దేవతలను మనుష్యులను పుట్టించినాఁడనిన్ని సృష్టిస్థితి సంహారకర్తయనిన్ని, దేవత్వము, దేవతాశ్రేష్ఠత్వము. దేవర్షిత్వము. దేవ పురోహితత్వము? దేవవర్ధచెతు(కి)?త్వము కద్దు అనిన్ని వడ్రం, కమ్మరం, కంచర, కాశి, కంసాలపనిచేసే పంచాననంవారి వంశకర్త అనిన్ని. వీరికి ఉపనయనం, వేదం, ఆధానం, యజ్ఞంకద్దు అని వ్రాయించిన ధర్మశాసననిర్ణయం.

(వి-వి.)—

సమగ్రమే. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్య మించుక కలదు.

ఇందుఁ గంసాలివారికి యజ్ఞాదివైదికకర్మము లాచరించుటకుయోగ్యతకలదనుట మున్నగు విషయములు చెప్పఁబడినవి. కర్త యెవ్వరో?

R. No. **487**.

Palm-leaf. 11¼ × 1¼ inches. Foll. 32. Lines, 5 on a page. Mode of writing, good but incorrect. Injured.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

గొల్లకలాపము.

GOLLAKALĀPAMU.

A work similar in composition to the work described under R. No. 429.

This deals with the story of the churning of the milky ocean. The author is Vēṅkaṭadāsa.

Incomplete.

Beginning:

గొల్లభామవచ్చెను, చల్లోయని, గొల్లభామ వచ్చెను;
గొల్లభామవచ్చె మెల్ల మెల్లనపాల, వెల్లిబుట్టుపాలు చల్లపెరుగుదెచ్చి
గొల్లభామవచ్చెను.

End:

మ అమరవ్రాతములోనఁజొచ్చిదివిజుండై రాహువీయూనపా
నము సేయంగను జంద్రభాస్కరులు నారాయణుం
డమరారాతిశిరంబు చక్రహతిఁద్రుంచెన్ సుధాశక్తిమై
నమరత్వంబునఁబొందెమూర్ధము తదీయాంగంబు నేలంబడన్.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

గొల్ల కలాపమను పేరుగల యీ వీథినాటకమున సముద్ర మథనకథ వర్ణింపఁబడినది. కర్త వేంకటదాసుఁడు.

R. No 488.

Palm-leaf. 1¼ × 11¼ inches. Foll. 92. Lines, 5 on a page. Mode of writing, good but incorrect Good.

Purchased in the year 1917–18 from M.R.Ry Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(*a*) లక్ష్మణమూర్ఛ.

LAKṢMAṆAMŪRCHA.

Foll 1*a*—61*a* Fol. 61*b* is left blank.

Similar to the work described under R. No. 252 *ante*. The author is Cāpa Gōpāla. This work also is composed in the form of songs.

Complete.

Beginning:

శివుని కేశవునైన చిత్తమునదలచితే
శివలోకవైకుంఠపురమొకటిగలదు
కాలకంఠకుసుతుఁడుఘనవిద్యలకు గురువు
కంఠమునబైలెల్లుగణనాయకుండ
ఏకదంతుఁడనీవుమాకుసహాయముకమ్మీ
లోకగణనాథుఁడావాకునారమ్మీ
మూడుకన్నులవేల్పుముద్దుకుమారుఁడా
మూషకావాహనా మొక్కెదనునీకు

ఆచంద్రతారకముగ అయోధ్యరామకథ
చాపగోపాలుడును తెలిగించిచెప్పె.

మరుగుచొచ్చినవానిమరికొన్నిబోధించి
అకడొకపర్వతముహస్తమునబట్టి
అకడొకపర్వతముహస్తమునఁబట్టుకొని
రావణునిపైలగువుయేసెసుగ్రీవు.

End:

శీఘ్రమున తొల్లియుండియుండినచోట
ద్రోణాద్రిపర్వతము యేర్పాటుగాను
యెప్పటిరూపమున యేర్పాటుగానిలిపి
మహావేగమునమళ్లిరమ్మిహన్మంతా.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నె 252 రున వర్ణింపఁబడిన దానికన్న వేఱయినది. కర్త చాప ! గోపాలుఁడఁట. పాటగానే రచియింపఁబడినది.

(*b*) బాణాసురయుద్ధము.

BĀṆASURAYUDDHAMU.

Foll. 62a—83b.

The fight between Lord Kṛṣṇa and Bāṇāsura is herein described in the form of songs.

Complete.

Beginning:

అహ్లాదమునలేచియసురేంద్రుఁడున్నట్టి
పట్ణంబుచేరువను బాగుగానిలచె
సాలుపైనయొకవింత పూఁతోటలలోన
నలతనున్నపౌజు యేలాముదీర్చి
తీరైనహొంబట్టు డేరాలలోపలను
నీలవర్ణుఁడుదా నిలిచెనంతటను

End:

ఏమిచెప్పఁగవచ్చు . . . బు
భక్తుఁడైపోరాడి పరవశుండయ్యె
ఆనందమునఁబొంది యాదివిష్ణుండంత
శంఖంబుపూరించె జనులుమెచ్చగను
. . శేతనబలంబులనెల్లమేలుకొల్పెనుశౌరి
మేలుకొల్పెనుశౌరిమేలుగానపుఁడు

(వి-వి)—

సమగ్రమే. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములుగలవు

ఇందుకృష్ణబాణాసురయుద్ధముగేయరూపమున వర్ణింపఁబడినది. కర్త తెలియరాదు.

नीतिशास्त्रम्—आन्ध्रटीकासहितम्.

NĪTIŚĀSTRAM. (with Telugu meaning).

Foll. 84*a*--92*a*. Foll 92*b* is left blank.

See the Sanskrit Part of the Triennial Catalogue of MSS.

* * * *

R. No. 489.

Paper $10\frac{7}{8} \times 9\frac{1}{4}$ inches. Foll 52. Lines, 20 on a page. Mode of writing, good and apparently correct. Injured.

Transcribed in the year 1917-18 from a MS. of M.R.Ry. Boḍḍapāṭi Vēṅkaṭēśvara Rao Gāru of Ramaṇapūḍi, Guḍivāḍa taluk, Kistna district.

వేదాంతవిచారణము.

VĒDĀNTAVĪCĀRAṆAMU.

Foll. 1*a*—48*b*. Foll. 49*a*—52*a* deal with certain Vēdāntic topics.

This prose work deals with certain aspects of the Advaita Vēdānta in a popular manner.

Complete.

Beginning

ఓం వేమనసద్గురవేనమః గురుబ్రహ్మపాదపద్మములు నమ్మిన వారు శివరామదీక్షితులవారి అచలబోధను తుర్యాతీతం ప్రతిపాదించేమార్గం :—

నిశ్శబ్దపూర్ణానందబోధగురు తెలిసితే శరీరం యేమిలేదు. కోటి మాటలకు ఇదేజ్ఞాపకము. అంతకంటెయెక్కువలేదు గనుక ఇదిమరవ వద్దు. కలలోశరీరం మెలుకుంటే యేమిలేదు అనినిశ్చయంవున్నట్టు వుండవలెను. ఈలాగైతే భ్రాంతిరహితం. మూలములేని యీగురుతెరిగితే శరీరముతోటియేమియున్నదని ఆశపడ్డ భ్రాంతిరహితంకాదు. ఏమీ లేని మూలములేని గురుతెరిగె శరీరం వున్నన్న భ్రాంతి రజ్జుసర్పభ్రాంతి.

End:

ఈ ఉత్తబట్టబయలువలన వేదాలు భగవద్గీతలు పుట్టనేలేదు. ఈ ఉత్తబట్టబయలుకు జ్ఞానాజ్ఞానాలు విద్యావిద్యలు సదసత్తులు పుట్టనేలేదు. అత్యంతవిలక్షణం ఈ ఉత్తబట్టబయలు మునుపేవున్నది. ఈ వాక్యం సంతతంమరవకయుండవలెను వుంటే యేమితోచదు. అక్షరం పాపం. క్షరంపాపమే. ఈ ఉత్తబట్టబయలే నిరాకారంనిర్గుణం నిర్వికారం నిరంజనం. " నిర్గుణోऽప్రక్రియోనిత్యోనిత్యముక్తోస్మినిర్మలః, అవర్ణస్థూలమహ్రస్వమదీర్ఘమజమవ్యయమ్ ; అరూపగుణవర్ణాఖ్యంతద్బ్రహ్మేత్యేవ ధారయేత్. " బ్రహ్మట మహేశ్వరుడట ఛీఛీ ! లోకులమాటలు, కాకులకూతలు ఛీఛీ ! తనకుతానే స్వతస్సిద్ధం.

Colophon:

శ్రీమద్గురుశివరామ దీక్షితప్రభావే వేదాంతవిచారణే ఉత్తరభాగే అమృతరసప్రకరణం చతుర్థోధ్యాయః.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత మంచిది. తప్పులు దిద్దంబడినవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

వచనరూపమునను్న యీ వేదాంత గ్రంథము అచలబ్రహ్మమును బ్రతిపాదించుచున్నది. కర్తపేరు తెలియరాదు. గద్యమందున్న శివరామదీక్షితనామము గ్రంథకర్తగురునిదైయుండఁదగును.

గ్రంథాంతమున అయిదుపుటలపై అష్టపాశములు పంచక్లేశములు అవస్థాత్రయము వివరింపఁబడినవి.

R. No. 490.

Paper. 100 × 9¼ inches. Foll. 16. Lines, 20 on a page. Mode of writing, good and correct. In fairly good condition.

Transcribed in the year 1917–18 from a Ms. of M. R. Ry. Jayanti Jōganna Gāru of Haṁsavaram, Tuni taluk, Godavari district.

మాధవరాజీయము.

MĀDHAVARĀJĪYAMU.

A treatise in astrology dealing with the influence of planets on the fortune of a person as made out from the relative position they occupy in his horoscope. This appears to be the Telugu rendering of the Sanskrit work of this name, a copy of which is described under R. No. 2469(*a*) of the Sanskrit part.

Incomplete. The name of the scribe and the date of transcription are given below in the Telugu extracts.

Beginning.

లాభాధిపతి భాగ్యమందు భాగ్యాధిపతిలాభమందున్న భాగ్యలాభాధిపతులకు సంబంధంవున్నా సరేవే. ధనాధిపతి పంచమమందు పంచమాధిపతి ధనమందువుండవలెను. ధనాధిపతిలాభమందు లాభాధిపతిధనమందు పంచమాధిపతిపంచమమందు భాగ్యాధిపతిలాభమందు వుంటే విశేషధనమున్నూ భాగ్యమున్నువుంచుంది.

End:

కర్మాధిపతికి రవికుజులతోటి సంబంధంవుంటే క్షత్రియమూలమైన ధనాగమంవస్తుంది. పంచమాధిపతిన్ని గురుడున్ను ఉచ్చస్థులైవుంటే పుత్రులు భాగ్యవంతులనిచెప్పవలెను. మిథునలగ్నానకులాభమందు వుంటే భ్రాతృవులతోటి బహువిరోధంవుంచుంది.

గ్రంథాంతమందిట్లున్నది:—

శ్రీ భక్రుత్సం మాఘ బ ౧౩ శుక్రవారం జయంతి వెంకటాచలంగారికి శ్రీపాదవెంకటరాయడు మాధవరాజియ్యం యనమండవెంకట రెడ్డి వ్రాసిన ప్రతినున్నక్రమాసను వ్రాసి శ్రీరామార్పణంగా యిచ్చెను.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది యొకజ్యోతిషగ్రంథము, ఇందుద్వాదశభావఫలములు చెప్పఁబడినవి. ఇది మాధవరాజీయమను సంస్కృతగ్రంథమునకుఁ డీకయయి యుండును.

R. No. 491.

Paper $10\frac{7}{8} \times 9\frac{3}{4}$ inches. Foli. 36 Lines, 20 on a page Mode of writing, not good and not correct Good

Transcribed in the year 1917–18 from a MS. obtained through the Sub-Magistrate of Kovvur, Kistna district.

యాజ్ఞవల్కిచరిత్రము.

YĀJNAVALKICARITRAMU.

This Prabandha in three Āśvāsas describes the origin of the sage Yājñavalkya and the incidents that led to the study of the white Yajurvēda as distinct from the black Yajurvēda. Gaṭṭuprabhu, the author of this work, was the son of Yellanāmātya and dedicated it to Uddaṇḍa Liṅgāmātya. The stanzas describing the genealogy of the patron are left out in this MS. The author also wrote Kucēlōpākhyāna, Rambhārāvaṇasamvāda and Surābhāṇḍēśvara.

Complete.

Beginning:

శా. శ్రీమత్పర్వతకన్యకాకుచయుగ శ్రీగంధకాశ్మీరచం
ద్రామోదాతి విశాలవక్షుఁడు మహాద్యత్రాపతకోటావ్యయ
గ్రామాధీశుఁడు శేషభూషుఁడు దయాగంభీరుఁడుద్దండలిం
గామాత్యాగ్రణికిచ్చుఁగాత సుతపాత్రానేక సౌభాగ్యముల్.

* * * *

మ. అనఘోద్దండకులావతంసుఁడగు లింగామాత్యునాశీర్వచ
స్స్వనదివ్యామృతభవ్యసూక్తిశివునిన్ వాక్రుచ్చి గంగానదీ
కనదుత్తుంగతరంగఘుంఘుమితవాక్ప్రౌఢిన్ విజృంభించిత
ద్ఘనవంశంబు దిగంతరాళములఁ బ్రఖ్యాతంబుగా నెన్నఁగన్ (న్నె
దన్ ?).

వ. తత్ప్రకారం బెట్టిదనిన :—

(వంశవర్ణనపద్యములు వ్రాయఁబడియుండలేదు.)

వ . . . . . శుక్లయజుర్వేదపారాయణులైన ప్రథమశాఖాన్వయ ప్రభుశిఖామణులు ఒకనాఁడు సూర్యోపరాగ పుణ్యకాలమందు సప్తనదీసంగమేశ్వరమందిరప్రాకారగోపురద్వారంబున సుఖాసీనులై యిష్టగోష్ఠీవినోదంబులఁ బ్రొద్దు పుచ్చుచుండి స్వశాఖాయుక్తుండగు మంజుభాషణుండను పౌరాణికునిఁ గనుంగొని యిట్లనిరి.

క. మనవంశమునకుఁ గర్తగు
మునివరుఁడౌ యాజ్ఞవల్క్యముఖ్యచరిత్రం
బనుక్రమమున విరచింపుము
వినవలతుము సకలలోకవిఖ్యాతముగన్.

వ. అనిన మహాత్ములారా! మీరడిగిన యాఖ్యానంబు స్కాందపురాణంబున శౌనకాదిమహామునులకు సూతునిచేత వక్కాణింపఁబడియె నందుఁ బూర్వంబున శ్రీమన్నారాయణుని నాభికమలంబునం బు . . . . బ్రహ్మరాతితేజంబు సునందగర్భంబునఁ బంచవర్షంబు లుండుటయు నంత గర్భస్థుఁడైన యర్భకునకు వైకుంఠుఁడు వచ్చి బ్రహ్మోపదేశంబు చేయుటయు నంత . . లుండు మాతృగర్భంబున వెడలుటయు, నాతనికిఁ గణ్వమార్కండేయ గౌతమవసిష్ఠాది మహామునులు యాజ్ఞవల్క్యయను నామధేయంబొసంగుటయు; నమ్మహామహ . . . తజ్జనకుండు చౌలోపనయనాదులు చేయుటయు, వేదాది విద్యాభ్యాసంబు గావించుటయు సాత్యవతేయుండు భూప్రదక్షిణంబరుగుటయు . . . టయు నమ్మాణవకుఁడు వైశంపాయనునివద్దఁ జదువుటయు వైశంపాయనునకు బ్రహ్మహత్య సంభవించుటయుఁ, దద్బ్రహ్మహత్య . . . సునందానందనుండు పరిహరించుటయుఁ, దత్ప్రభావంబునకందఱు సహింపకుండుటయు, నతఁడు జనకచక్రవర్తిపురంబునకుఁ జని మంత్రాక్షతస్పర్శనమాత్రంబున సభాస్తంభంబులఁ బల్లవింపఁజేయుటయుఁ, దద్బ్రహ్మరాతిసుతుం

డుగురువాక్యోల్లంఘనంబు సేయుటయు, వేదంబుమఱలంగ్రక్కుటయుఁ, దద్వేదంబాప . . . బాది పరమపురుషులు బాదరాయణునను మతంబునభక్షించుటయు, నిట్లుయాజ్ఞవల్క్యుఁడుగాయత్రీ మహాదేవి నారాధించుటయు, నాశక్తిసూర్యునిరథసమీపంబున శుక్లయజుస్సు నభ్యసించుటయు, నతండుగంధర్వుని శాస్త్రవాదంబునం గెలిచి నిజాశ్రమంబునకువచ్చుటయుఁ, గాత్యాయనియను దానినివివాహంబగుటయు, దత్కాలంబున జనకుండధ్వరంబు సేయుటయు, నచ . . . . , యమిసభామధ్యంబున సహస్రబ్రహ్మాంబని స్వర్ణధేనువుదానంబు ప్రథమతః అందుటయు, దత్కారణంబుననమునులు విరోధించుటయు, నమ్మహాత్ముండు చండాలు . . . . . చ్చిపిదపఁ బరిగ్రహించిననిర్జీవకాంచన గోగణంబులనపహరింపఁజేయుటయుఁ దత్ప్రకారంబున భంగపడి మహర్షులందఱునరవిందసంభవుపాలికింజనుటయుఁ దత్పితామహుండు గార్గియనుదానింగల్పించియతనిఁ బరిభవంబునొందించుమనుటయు నమ్మహాభాగవతియతనితోడం బ్రతిఘటింపక కూడివర్తించుటయు నుద్దాలకుండు కలహించుటయు, శాకల్యుడు తత్ప్రసాదంబున సాకల్యంబుగావర్తింపఁ జేయనేరక పరమారుణమంత్రంబునఁగుశఘాతంబునఁ బ్రాణంబువిడుచుటయు, మహర్షులప్రార్థనంబున నతనిమగుడం బ్రతికించుటయు, భారద్వాజ శాండిల్య కశ్యపప్రముఖులైన తాపసులు పుత్త్రిభావంబున యాజ్ఞవల్క్యుఁ దాము ప్రథమశాఖాన్వయానుగుణులైనడచుటయు దీనిని సవిస్తరంబుగా . . . . చ్చెదనని సభాస్థితులకుం మంజుభాషణుం డిట్లనియె.

End:

భుజంగప్రయాతము.

సమస్తావనీనాథ సంస్తూయమానా
హిమక్షీరభాకీర్తి హేలానిదానా
విమాలిన్యవిజ్ఞాన(?)విద్యావిధానా
ప్రమాదాదిహీనప్రభావప్రధానా.

Colophon:

ఇది శ్రీమద్భ్రమరాంబికావర ప్రసాదలబ్ధకవితాధురంధర పూర్వకవి ప్రయోగశబ్దానుబంధబంధుర సరసకవిమిత్ర యెల్లనామాత్య పుత్త్రఘట్టుప్రభునామధేయ ప్రణీతంబైనయాజ్ఞవల్క్యచరిత్రంబను మహాకావ్యంబునందు సర్వంబును దృతీయాశ్వాసము సంపూర్ణము.

గ్రంథాంతమందిట్లున్నది :—

శుక్లవత్సర చైత్రశుక్లే ౧౧ గురువాసరే దక్షిణదేశే ఆరణిగ్రామే యాజ్ఞవలేఁనగామనాథేన అనుముకొండసంప్రదాయ విశిష్టేన దత్తమిదం పుస్తకమ్ కూచిమంచ్యాగ్నిమన్నారు శాస్త్రిణః.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతము లక్కడక్కడగలవు.

మూఁడాశ్వాసముల యీప్రబంధమున శుక్లయజుర్వేదశాఖా ప్రవర్తకుఁడగు యాజ్ఞవల్క్యమహర్షి చరిత్రమువర్ణింపఁబడినది. కర్త గట్టుప్రభువు. ఈతఁడే కుచేలోపాఖ్యాన రంభారావణసంవాదములకును గర్త. కృతిపతియుద్దండలింగామాత్యుఁడు. ఆతనివంశవర్ణనపద్యములు పుస్తకమున విడువఁబడుటచేనాతనిఁ గూర్చియిందేమియుఁ దెలుపరాదయ్యె.

R. No. 492.

Paper. $10\frac{7}{8} \times 9\frac{3}{4}$ inches. Foll. 10. Lines, 20 on a page. Mode of writing, bad and correct. In good condition.

Transcribed in the year 1917–18 from a MS. of M.R.Ry. Boḍḍapāṭi Vēṅkaṭēśvara Rao Gāru, Ramaṇapūḍi, Guḍivāḍa Taluk.

అపరోక్షానుభూతి.

APARŌKṢĀNUBHŪTI.

Foll. 1*a*—9*a*. Foll. 9*b* and 10 are left blank.

Deals with the realization of the Brahman as conceived in accordance with the Advaita Vēdānta. The work is written in the form of an allegorical story like the Prabōdhacandrōdaya.

A fragmentary portion without the beginning or the end

Beginning:

మ. పటురౌద్రంబున రుద్రరూపమలరన్ బ్రహ్మాండభాండంబుల
న్నిటినొక్కుమ్మడినాశమేర్పడ మహానేత్రాగ్ని చేదగ్ధమౌ
నటుగావించిన నిష్ప్రపంచముగ నన్యం బెచ్చటన్ లేనిపి
మ్మట శేషించిరి ముఖ్యకారణులు ధీమంతుండు తానిద్దఱున్.

క. అయ్యోడధీమంతునితో
నెయ్యంబుననిట్టులనియె నేఁబుట్టినచో
టెయ్యది నామర్మవిధం
బెయ్యది వివరంబుననరనికఁ దెలియపలెఁ.

End.

నావివాదంబులసందడిఁలోఁజిక్కి చిక్కాకై వితర్కకుతర్కంబుల కోర్వక యలసి వేసరి పూర్వదుఃఖంబు స్మరించుచు ఘనతరదావంబున బరమాయాసంబుంబొంది తెప్పిరిలుచు.

వి-వి.)—

ఆద్యంతములు లేవు. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ముఖపత్త్రమున నపరోక్షానుభూతి యనుపేరున్నది. కాని యిక్కడగ్రంథము భాగమాత్రమేయుండుటచే గ్రంథనామము కర్తృనామము మొదలగునవి యెఱుఁగరాదయ్యె. ఇందు అద్వైతవేదాంతసిద్ధాంతముచొప్పున నపరోక్షానుభూతి ప్రకారము కథారూపమునఁ జెప్పఁబడినది.

R. No. 493

Paper 10⅞ × 9⅜ inches. Foll. 80. Lines, 20 on a page. Mode of writing good but contains mistakes. In good condition.

Transcribed in the year 1917-18 from the MS. acquired through the Sub-Magistrate of Kovvur.

యాజ్ఞవల్క్యవిజయము (ద్విపద).
YĀJÑAVALKYAVIJAYAMU (DVIPADA).

This is a Prabandha in 6 Kāṇḍās narrating the story of Yājñavalkya, by Calla Guravayya, son of Pērayya belonging to the white Yajurvēda. The author bears the title " Bālasarasvati ' and composed the work at the instigation of Kṛṣṇāpātruni Vēṅkaṭamantri who also belonged to the class of the white Yajurvēda Brahmins. Particulars regarding the patron are given in the extracts.

Incomplete.

Beginning:

ద్విపద. అగ్రభాగంబున నతిమోదమునను
సుగ్రీవుఁడునువాలి సుతుఁడునుగొల్వ
విక్రమస్ఫూర్తిచే విల్లసిల్లిభూమి
చక్రంబుపాలించు స్వామినిహృదయ
కమలంబులోపల ఘనయోగమార్గ
విమలుండనైభక్తి వివరంబుతోడఁ
గనుఁగొనికీర్తించి ఘనతగ్రమొక్కి
వినుతవిక్రమమహా విశ్వేశుఁడైన
పరమేశునభవుని బ్రహ్మాండమయుని

<u>వైభవంబునయాజ్ఞ వల్క్యవిజయము</u>
ప్రాభవంబునఁజెప్పఁ బరగి మోదమున
సలలితంబైనట్టి జన్మకాండయును
విలసిల్లుచుండెడు వేదకాండయును,
ధృతిమహనీయమైత్రేయకాండయును
బ్రతిభనుండెడు పరబ్రహ్మకాండయును
నారూఢితోడుత యజ్ఞకాండయును
శ్రీరమ్యమగువిశ్వ జితా ండయనఁగ
సమరషట్కాండంబు లంచితస్ఫురణ
విమలతతోడుత వివరింతునిపుడు
వరలబ్ధమగు <u>యాజ్ఞవల్క్యవిజయము</u>
సిరులురంజిల్లగ శ్రీరామచంద్రు
నకునంకితంబుగా నవరసంబులును

దుర్గావరప్రసాదుఁడవుకవిత్వ
మార్గమెఱింగిన మహితపుణ్యుఁడవు
బాలసరస్వతిప్రౌఢనామమున
ధీలలితుండవై దిక్కులమించి
తనిగారవించిన నద్దిఁగైకొనుచు
ఘనతరసంతోషకలితచిత్తమున

విలసితంబగుకొండవీటికిఁగలుగు
స్థలకరణంబును సజ్జనగుణుఁడు
వెలయుకృష్ణాపాత్రు వేంకటమంత్రి
తిలకునివంశంబు తెలుఁగువర్ణంతు
గురుతరమైనట్టి కొచ్చెర్లకోట
వరమంత్రియమరాఖ్యవనితలక్ష్మమ్మ
కునునుదయించెను గోత్రవర్ధనుఁడు
ఘనుఁడుమాదనమంత్రి గంభీరగుణుఁడు
అతనికిసతితిర్మలమ్మయనంగ
వితతవిఖ్యాతిచే విలసిల్లి రెలమి
నావధూవరులకు నాత్మజుఁడైన
కేవలపుణ్యుండు కేసప్రధాను
కతనికి భార్యతిప్పమ్మయనఁగ
నుతికెక్కి రెలమి మనోవిలాసమున
నాపుణ్యులకుఁగల్గె నతిధర్మశాలి
శ్రీపతిపదపద్మసేవాధురీణు

తనరంగనాచంద్రతారార్కముగను
ఘనముగఁబెండ్లిసుంకములుమాన్పించి
వినుతికెక్కినకీర్తి విజయుండనంగ
నైహామహాపాత్రుఁడెలమిజన్మించె

అతనికిగోపమ్మయను సాధ్వి చెలఁగ
ఆదంపతులకును నధికవిక్రముఁడు

సర్వజ్ఞగుణుఁడుకృష్ణామహాపాత్రు

జనియించెసంపూర్ణచంద్రునిమాడ్కి
నొనరంగనతనికినుత్తమాంగనయు
ననుపమగుణశీలయమ్మమాంబనఁగ
మంజులవాక్కలమద్వంశసగణి
గరిమతోవర్ణింతుఁగ్రమముననిపుడు
సిరులురంజిల్లెడు శ్రీకొండపల్లి
పురముననుండెడు భూసురవరుఁడు
చల్లయనంతయసాధ్వియజ్ఞమ్మ
సలలితంబుగఁదాను సత్పుత్రిఁగనియె
దిప్పయమంత్రి వర్ధితయశోధనుని
నొప్పుగనతఁడు దానొగిఁ బెండ్లియయ్యె
వీరమాంబను విమలాంగియనంగ
నారూఢినిద్దఱకత్యంతప్రేమఁ
దనయులు పేరప్రధానిమల్లాఖ్యుఁ
డొనరఁగూనయమంత్రియునుగల్గిరపుడు
నాపేరమంత్రికినర్ధాంగలక్ష్మి

ఎల్లమాంబయనంగనింపువహించె
నిరువురకునుగల్గిరనయంగసుతులు
గురవయాఖ్యుండును గురువాహ్వయుండు
సొగసైనమల్లికార్జునుఁడనఁబరగె
మగఁటిమితోరాజమాన్యులైనట్టి
యనఘులు గలిగిరి యందగ్రజుఁడను
వలనైనశ్రీయాజ్ఞవల్క్యవంశజుఁడఁ
గొలఁదిగఁగౌండిన్య గోత్రచరిత్రుఁడను

End:

కొలఁదిమీఱినయట్టి కోటియజ్ఞముల
ఫలము గల్గును మహాపంచపాతకులకు
గురుతరంబుగనైదుకోటులఫలము
వరుసనిర్వదియొకకులవంశంబువారు
కరమర్థితోడ స్వర్గారూఢులగుచు

ఉందురుమనములనుల్లాసులగుచు
సః సంతతోదభోజనముఁ గావించి

* * *

ఇరువురకుదయించిరీప్సితమతిని
బరగంగ నెఱ్ఱయపాత్రుండనంగ
బ్రేమంబుమీఱంగఁ బాపమంత్రియును
నమితసుందరుఁడెల్ల నార్యుండుదనరె
సరసమూర్తివిలాసచతురుఁడైనట్టి
వరయశోధనుఁడుగుర్వయమంత్రిఘనుఁడు
నలుగురుగలిగిరినవగుణోజ్జ్వలులు

ధీగౌరవంబువర్తిల్లినయట్టి
యాగుర్వమంత్రికినతిపుణ్యశీల
కొండమాఁబయనంగఁ గోమరువహించె
దండిగ సతతాన్నదానంబులొసఁగి
యాయిద్దఱకుఁగూర్మియైననందనుఁడు
ధీయుతగుణుఁడు మంత్రియుగంధరుండు

* *

ఆరూఢిరాయసింహాసనంబైన
విలసితంబగుకొండవీటికిఁగలుగు
స్థలకరణంబును సజ్జనగుణుఁడు
శ్రీవేంకటేశ్వరాంచితవరలబ్ధ
పావనశీలుండుపరగజన్మించి
వేంకటమంత్రిప్రావీణ్యంబు మెఱసి

* * *

అతనికిఁబ్రియభార్యలైదుగురగుచు

* * *

అలఘువైవాహంబుననగ్రభామినికి
నానరనిద్దఱుతనయులుగల్గిరెలమి

రామచంద్రుండును రసికుండైనట్టి
యామహామహుండెల్లనామాత్యవరుండు
ఇద్దఱు తనయులైయెపుమీఱుచును
దద్దయు వేంకటాధన్యుండు తనరెఁ
జతురత శ్రీరామచంద్రుని పుగను

* *

(వి-వి.)—

మొదటి నాల్గు కాండములు సమగ్రముగాను, నయిదవ కాండము సమగ్రముగాను గలదు. వ్రాఁత చక్కనిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములున్నవి.

యాజ్ఞవల్క్యవిజయమను పేరుగల యీ ద్విపదగ్రంథ మైదు కాండములు గలది. ఇందు యాజ్ఞవల్క్యమహర్షి చరిత్రము వర్ణింపఁబడినది. గ్రంథకర్త వల్లి గురువయ్య; పేరయ్య కొడుకు. శుక్లయజుశ్శాఖబ్రాహ్మణుఁడు; బాలసరస్వతియను బిరుదనామముగలవాఁడు. కృతిప్రేరకుఁడు కృష్ణాపాత్రుని వేంకటమంత్రి. ఈతఁడును శుక్లయజుశ్శాఖబ్రాహ్మణుఁడే. ఈతనింగూర్చి విశేషముల కుదాహృతగ్రంథభాగమును జూచునది.

R. No. 494.

Paper. $10\frac{7}{8} \times 9\frac{3}{4}$ inches Foll. 64. Lines, 20 on a page. Mode of writing, good but incorrect. In good condition.

Transcribed in the year 1917–18 from a MS. of M.R.Ry. Rāyavarapu Narasayya Garu, Kottapalli, Godavari district.

వాస్తుసారసంగ్రహలక్షణము. (సటీకము).

VĀSTUSĀRASAṄGRAHALAKṢAṆAMU. (WITH MEANING).

A treatise in architecture dealing mainly with the construction of dwelling houses. The author is Pērusōmala Gaṇapayāmātya, son of Maṅgamāmbā and Vēṅgalāmātya, and grandson of Gaṇapayāmātya of Vāsiṣṭhagōtra and Āśvalāyanasūtra.

Complete.

Beginning :

శా. శ్రీమహిళామనోవిభుఁడు చిన్మయమూర్తి సమస్తదేవతా
గ్రామణి వారిజాసనశుక స్తవనీయ పదారవిందుఁడు

ద్ధామయశోధురంధరుఁడు తామరసాక్షుఁడు పేరుసోమల
గ్రామనివాసుఁడాశ్రితశరణ్యుఁడు కృష్ణుఁడుమమ్ముఁబ్రోవుతన్.

*   *   *   *

క. నిరతమువిద్వత్సంగతిఁ
దిరముగఁదద్గ్రంథమహిమ తెలియుటకతనన్
విరచింతుఁబద్యఫణితుల
సరసంబగువాస్తుసారసంగ్రహమవనిన్.

సీ. శ్రీకృష్ణపదపద్మసేవాధురంధర
వాసిష్ఠగోత్రసంభవుఁడుఘనుఁడు
ననుపమానాశ్వలాయనసూత్రుండు
విద్వత్కవీశ్వరవినయపరుఁడు
శ్రీమంతుడగుపేరుసోమలశివరాజ
వంశవార్ధికినిశైవాత్మకుండు
కమనీయగుణకీర్తిగణపరాజయమంత్రి
పౌత్రుఁడౌపరమపవిత్రచరిత

మల్లమకువేంకనామాత్యమణికిసుతుఁడు
సకలసిద్ధాంతగణితశాస్త్రజ్ఞులెంచ
వాస్తుశాస్త్రంబుగావించివార్తగాంచి
మహిని జెలువొందుగణపయామాత్యకవిని.

క. వాస్తుగతుల్ బహువిధములు
విస్తారమొనర్పఁగ్రంథవిస్తారములన్
ప్రస్తావనకొలఁదినిగృహ
వాస్తువుమాత్రంబొనర్తువసుధం దెలియన్.

End:

కంచములుతొల్చిచల్లినఫలము.

సీ. ఎలమిభుజియించుకంచముల్ తొలిచిచల్లు
దిశలఫలమెత్తుసురపతిదిక్కుమొదలు
గాఁగఁ గల్మియు మానభంగంబు మృతియు
కొదులు పిరియును భగయు ఘాతియునుగృష్ణ.

Colophon :

ఇది శ్రీమదనగోపాలస్వామి కృపాకటాక్షవీక్షణ ప్రసాదాసాదిత సకలగణితగుణితప్రశస్తవాస్తు విస్తారశాస్త్రాంబురాశి ప్రమథనమందరాచలాయమానబుధజనావేశశ్యానవ్యాద్యచరిత్ర మహాశ్వలాయనసూత్ర వసిష్ఠగోత్రపవిత్ర పేరుసోమలగణపయామాత్యపౌత్త్రి వేంగళామాత్యమంగమాంబికాగర్భశుక్తిముక్తాఫలవిరాజమాన సూరిజనవిధేయ గణపయామాత్యప్రణీతంబైన వాస్తుసారసంగ్రహాలక్షణంబనెడిది సర్వంబును నేకాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇండ్లుకట్టుటకు శుభాశుభస్థితులు మొదలగునవియిందువర్ణింపఁబడినవి. కర్త పేరుసోమల గణపయామాత్యుఁడు. ఆశ్వలాయనసూత్రుఁడు. విశేషముల కుదాహృతగద్యముఁజూచునది. ఇందుఁబద్యములకుఁ టీకయుఁ గలదు.

R. No. **495**.

Paper. 10¾ × 9¾ inches Foll. 182. Lines, 20 on a page. Mode of writing, good but incorrect. In good condition.

Transcribed in the year 1917–18 from the MS obtained through M.R.Ry V. Prabhākara Śāstri Gāru, Telugu Pandit, Government Oriental MSS. Library, Madras.

సాంబోపాఖ్యానము.

SĀṀBŌPĀKHYĀNAMU

A Prabandha describing the incidents leading to the marriage of Sāṁba (son of Śrī-Kṛṣṇa) and Lakṣaṇā (daughter of Duryōdhana); by Mōcarla Nannaya, son of Mādhavāmātya of Bhāradvājagōtra. For other particulars refer to the extracts given below.

Complete in 5 Āśvāsas.

Beginning :

శా. శ్రీమద్గోపనితంబినీహృదయ రాజీవాంతరోల్లాసలీ
లామోదభ్రమరాయమాణమహిత శ్లాఘ్యప్రభావుండుసు

క్షేమానందమెలర్ప నాసులఁగటాక్షించుఁ గృపాలోలుఁడై
శ్రీమోచర్లపురాధివాసుఁడధిక శ్రీలుల్లసిల్లన్ దయన్.

క. అస్మద్దేశికవరుల న
తిస్మితులగు చక్రవర్తితిరుమలగురులన్
విస్మయమొప్పఁగనేను స
దాస్మరణ మొనర్చువాఁడఁ దాత్పర్యమునన్.

* * * *

సీ. ధరనాంధ్రకవితాపితామహునన్నయ
భట్టుసద్భక్తితోఁ బ్రణుతిచేసి
భారతసాగరోత్తారణనిపుణుఁ ది
క్కనసోమయాజుల వినుతిచేసి
హరివంశభారతాఖ్యానావధాన స
జ్జనను నెఱ్ఱప్రెగ్గడనుభజించి
ప్రేమమదీయమాతామహవంశభి
హీరుఁ బింగళిసూరపార్యుఁదలఁచి.

గీ. వెలయశ్రీనాథ భట్టారకులకుఁ బోత
రాజకవివర్యునకు మ్రొక్కి రామలింగ
పెద్దనార్యులఁ గొనియాడి బిరుదులైన
వర్తమానకవీంద్రుల నరసిఁదలఁచి.

* * * *

గీ. అట్టియన్నపరాజుపుణ్యములమూల
కందమైనట్టి పార్వతినందముగను
బెండ్లియైపుత్త్రికులఁగాంచెఁ బృథివిజనులు
మేలుమేలనిపొగడ భూమీశులలర.

వ. వారెవ్వరంటేని

క. మన్ననతో నాగేంద్రుఁడు
చెన్నొందఁగనారదుండు శ్రీకంఠులనన్
సన్నుతకీర్తిపవిత్ర తు
ళోన్నతితో వెలసిరంచితోన్నతగరిమన్.

* * * *

గీ. అట్టివీరమ్మవలన నెయ్యంబుమీఱ
సుతులఁగాంచెను నాగేంద్రుఁ డతులభాగ్య

రాశిమైనట్టి యన్నపరాజవరుని
ప్రథితబలశాలి శ్రీరామభద్రుఁడనఁగ.

గీ. సరవిషట్సహస్రశాఖాభిమాన ప్ర
యత్నమున నియోగిరత్నమనఁగ
సకలజనులు మెచ్చ జగతిపైనాగేంద్రు
నన్నపార్యుఁడొప్పె నాల్గుదిశల.

క. క్షేమాంకూరుఁడు తుమ్మిడిఁ
గామించె రాజధానిగా స్థలపతియై
సేమముతో వీరమ యను
భామన్ వరియించెఁ గాంచెఁ భాగ్యయశంబుల్.

* * * *

సీ. గీ దొరసిపుట్టిరి వేదచతుష్టయంబు
ఖాలిగాన్పింప వీరమాంబకును నన్న
పార్యునకు సంభ్రమోచిత కార్యులగుచు
ధరణినెన్నంగ నాదిమధాతలనఁగ.

వ వారిలోన.

* * * *

క. ఓజను బింగళిసీతమ
రాజతనూజాతనూబ్బురంబు గనిష్ఠన్
రాజసమున మాధవుఁడతి
తేజంబునఁ గొనియెఁ దనసతిగ సింగమ్మన్.

క. ఆసింగమాంబ మాధవుఁ
డక్రాంతప్రౌఢిమీఱననురాగమునన్
ఖేశని భాస్యులసుతులఁ బ
రాశరమునిసముల ముప్వురం గని రెలమిన్.

వ. వారెవ్వరంటేని

ఉ. శ్రీమహితుండు బంధుసరసీజదినేశుఁడు సూరమంత్రి శ్రీ
రామకటాక్షవీక్షణపరంపరయుక్తుఁడు వీరరాఘవుం
డామహితాత్ములిద్దఱు మదగ్రజులైనను గారవింపనా
నామము పెద్దలెన్నుదురు నన్నపరాజనుచున్ ప్రియంబునన్.

శా. కాశీఖండము వేడ్క-తోద్విపదగా గావించి నేనిచ్చితిన్
వాసిన్ మీఱునరాంకితంబుగనుదానన్ లాభమేమంచు ను
ల్లాసంబొప్పఁగ సర్వలక్షణములన్ లక్షించి సాంబోదయం
బాసర్వేశ్వరు కంకితంబుగను జేయంబూనియున్నట్టిచోన్.

End:

పంచ. పరాపరేశ్వరా ప్రపన్నభవ్యమానసోజ్జ్వలా
క్షరాక్షరస్వరూపతత్త్వసారశౌనకార్చితా
ధరాధరిత్రినాయకప్రధానయుక్తజాలకా
మురాసురప్రధానదైత్యభూరిగర్వభంజనా.

Colophon:

ఇది శ్రీమద్బాలగోపాలవరప్రసాదలబ్ధ కవిత్వచాతుర్యధుర్య మోచర్లాన్వయపయఃపారావారసుధాకరాపస్తంబసూత్ర భారద్వాజసగోత్ర పవిత్ర మాధవామాత్యపుత్త్ర సుజనానందవిధేయ నన్నయనామధేయ ప్రణీతంబైన సాంబోపాఖ్యానంబను మహాప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాసము

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

అయిదాశ్వాసముల యీ ప్రబంధమున సాంబుఁడు లక్షణను బెండ్లాడు కథ వర్ణింపఁబడినది. గ్రంథకర్త మోచర్ల నన్నయ, మాధవామాత్యునికొడుకు, భారద్వాజగోత్రుఁడు. విశేషములకుదాహృతగ్రంథభాగముఁజూచునది.

R. No. 496.

Paper. $10\frac{7}{8} \times 9\frac{3}{4}$ inches. Foll. 68. Lines, 20 on a page. Mode of writing, good but incorrect. In good condition.

Transcribed in the year 1917-18 from a MS of M.R.Ry. Bhaṭlapenumarti Tāṇḍava Kṛṣṇayya Gāru of Bhaṭlapenumarti, Divi taluk, Kistna district.

వల్లభాభ్యుదయము.

VALLABHĀBHYUDAYAMU.

Foll. 1*a*—67*a* **Foll. 67*b* and 68 are left blank.**

A Prabandha in four Āśvāsas describing the sanctity and holiness of Śrīkākuḷakṣētra on the bank of the river Kistna. The work is a Telugu rendering of the story occurring in the Sanskrit Brahmāṇḍapurāṇa by Bhaṭlapenumarti Kōdaṇḍarāmakavi of Haritasagōtra and a disciple of Tirumala Tātācārya.

At the end of the MS. there is a stanza giving the date of the completion of the work and the name of the poet which stanza is extracted below.

Complete.

Beginning:

శా. శ్రీమత్కాకుళనాథు మాధవు విరించిప్రార్థనాధీను సు
త్రామాశ్మోపమ మేచకాంగు నతమాభా(?) ర్యాసువర్యాశ్వ ని
త్యామర్త్యాపచితాబ్జపద్ద్వయు సరోజాక్షుణ్ జగద్వల్లభ
స్వామిన్ సద్గుణు నాశ్రయించెదనభీష్టప్రాప్తికిన్నిష్ఠతోన్.

శా. శ్రీపత్యంఘ్రిసరోజసంశ్రితజనాశీర్వాదలబ్ధప్రతి
ష్ఠాపర్యాప్తిత (?)నాంధ్రకావ్యరచనాసామర్థ్యదైవజ్ఞవ
ర్యాపస్తంబసుసూత్రపాత్రపరిచర్యాభట్లపెన్మర్తిస
ద్గోపామాత్యతనూజసాధుహృదయాకోదండరామాహ్వయా!

End:

స్రగ్విణి. శ్రీరమావల్లభా క్షీరవారాశిసం
చారఘోరాభిసంసారరత్నాకరో
త్తారపాదారవిందాన తానీకమం
దారబృందారకాధార నారాయణా!

Colophon:

ఇది శ్రీమత్తిరుమలతాతాచార్యగురుచరణారుణాబ్జయుగళ సమాశ్రయణదురితలతాలవిత్ర హారితసగోత్రపవిత్ర భట్లపెనుమర్తికులోద్భవ గోపాలసచివతనూభవ విద్వజ్జనవినుతాభిరామ కోదండరామ ప్రణీతంబయిన బ్రహ్మాండపురాణోత్తరఖండంబున శ్రీవల్లభాభ్యుదయంబను శ్రీకాకుళక్షేత్రమాహాత్మ్యంబునందు సర్వంబును జతుర్థాశ్వాసము.

గ్రంథాంతమందీపద్యమున్నది :

గీ. విక్రమాఖ్యాబ్ద కార్తిక విశదపక్ష!
పూర్ణమాసికి వల్లభాభ్యుదయమెల్ల!
పూర్తిగావించె భట్లపెన్మర్తివంశ!
రత్నమీభువిఁ గోదండరామసుకవి.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

నాల్గాశ్వాసముల యీప్రబంధమునఁ గృష్ణాతీరమందుఁగల శ్రీకాకుళక్షేత్ర మాహాత్మ్యము వర్ణింపఁబడినది. సంస్కృతబ్రహ్మాండపురాణాంతర్గతముగానున్న సంస్కృతగ్రంథమునకిది తెలుఁగుసేఁత. గ్రంథకర్త భట్లపెనుమర్తి కోదండరామకవి హరితసగోత్రుఁడు తిరుమల తాతాచార్యుల శిష్యుఁడు. విశేషములకుదాహృతగ్రంథభాగమును గాంచునది.

R. No. **497**.

Paper. $10\frac{7}{8} \times 9\frac{1}{4}$ inches. Foll. 38. Lines, 20 on a page. Mode of writing, good but incorrect. In good condition.

Transcribed in the year 1917–18 from a MS. of M.R.Ry. Caduvula Rāmaliṅgayya Gāru of Narasāpuram, Kistna district.

చిఱుతొండభక్తకథానిధానము.

CIṚUTOṆḌABHAKTAKATHĀNIDHĀNAMU.

This work is in the form of a Yakṣagāna, and treats of the story of a Śaiva devotee called Ciṛutoṇḍa. The author is Vāle Kōṭayakavi, son of Rācayya.

Another work based on this story appears under R No. 278 *ante*.

Complete.

Beginning:

శా. శ్రీకాంచీపురమధ్యగేహవిలసత్సింహాసనాధ్యాసియై
పాకారిప్రముఖామరార్చితపదద్వంద్వుండునై యొప్పు నా
యేకామ్రేశ్వర లింగమూర్తి సకలాభీష్టంబులిచ్చుం గృపా
సేకంబింపఁగ మంచికంటికులజశ్రీనాగలింగయ్యకున్.

Ends:

క. అనిసూతుఁడు శౌనకముఖ
మునివర్యులకిట్లుపలికె మోదంబలరన్
మునుకొనియట్లురచించితి
ఘనచిరుతొండకథ యక్షగానముగాఁగన్.

Colophon:

ఇది శ్రీమద్గురుమహాదేవవరప్రసాదలబ్ధనిగమాగమోక్తవీరశైవాచార సిద్ధాంతప్రవీణ వాలెవంశసుధాపయోనిధి శీతకిరణ ఉచ్చయాభిధాన పౌత్ర రాచయ్యపుత్త్ర పట్టసలపల్లింగావధాన ఇష్టప్రాణభావైక్యసుఖానూన గురులింగజంగమభక్తిప్రధాన కోటయ్యాభిధాన విరచితంబైన బసవపురాణోక్తచిఱుతొండభక్తకథానిధానం బనుయక్షగానంబు సర్వంబును సంపూర్ణము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

చిఱుతొండభక్తకథానిధాన మనునీయక్షగానమునఁ జిఱుతొండ భక్తుని చరిత్రము వర్ణింపఁబడినది. గ్రంథకర్త వాలెకోటయకవి.

R. No. **498**.

Paper. 10$\frac{7}{8}$ × 9$\frac{3}{4}$ inches. Foll 22. Lines, 20 on a page. Mode of writing, bad and full of mistakes. In good condition with many omissions.

Transcribed in the year 1917–18 from a MS. of M.R.Ry. Śaraṇyācārlu of Rāghavapuram.

నవరాత్రచరిత్రము.

NAVARĀTRACARITRAMU.

A poem describing the grandeur of the Dasara festivals as celebrated by a king called Varigoṇḍa Ramana. The author is Kumāra Śaraṇyārya, son of Śaraṇyārya of Kauśikagōtra.

Complete.

Beginning:

ఉ. శ్రీమిథిలావనీశసుత చెన్నగు వామనిజాంకసీమ ను
ద్దామవిభూషణావళులు దాల్చి వసింపఁగఁ దేజమొందు శ్రీ

రామునిపాదపద్మమకరందము గ్రోలి విశుద్ధబుద్ధినై
కోమలవాఙ్మనిబద్ధరసగుంభితవాక్యకథాచమత్కృతిన్.

క. వరిగొండరమణధరణీ
వరునవరాత్రోత్సవ. . వాహ్యాళిలస
చ్చరితంబూహించిసవి
స్తరముగనుతియింతుఁదద్విధంబెట్లనినన్.

End:

మాలిని. సకలగుణనివేశా సర్వలోకప్రకాశా
సుకవివినుతమూర్తీ శోభనోల్లాసకీర్తీ
అకలుషసుచరిత్రా యాజిభూమీశపుత్త్రా
ప్రకటసమరకేళీ రామభూపాలమౌళీ.

Colophon:

ఇది శ్రీమద్విద్వజ్జనానుగ్రహపాత్ర కౌశికగోత్రపవిత్ర శరణ్యార్యపుత్త్రకుమారశరణ్యనామధేయప్రణీతంబైన నవరాత్రచరిత్రంబను చాటుప్రబంధంబునందు సర్వంబునేకాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది కాదు. తప్పులు మెండు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు గలవు.

వరిగొండరమణుఁడెవరో తెలియరాలేదు. ఆయనచేసిన శరన్నవరాత్రోత్సవమందలి వైభవమిందు వర్ణింపఁబడినది. గ్రంథకర్త కుమారశరణ్యార్యుఁడు. కౌశికగోత్రుఁడు. శరణ్యార్యుని కుమారుఁడు.

R. No. 499.

Paper. 10⅞ × 9¼ inches. Foll. 76. Lines, 20 on a page. Mode of writing, not good and not correct. In good condition.

Transcribed in the year 1917–18 from a MS. of M.R.Ry. Munnang Lakṣmīnṛsiṁha Śarma Gāru, Ellore, Kistna district.

కాళిందీపరిణయము.

KĀḶINDĪPARIṆAYAMU.

A Prabandha describing the story of the marriage between Śrī-Kṛṣṇa and Kālindī, (one of his eight chief consorts). The author is Cāmarti

Śēṣagirirāyakavi, son of Vēṅkaṭamantrin and grandson of Pāpayāmātya of Kaṇvagōtra.

Fol. 74 is left blank, and in foll 75 and 76 the prefatory portion of this work is copied instead of in the beginning.

Complete in five Āśvāsas.

Beginning.

ఉ. శ్రీకమలాక్షి జగ్గునను జెక్కులు ముద్దిడితమ్ములంపు డా
లాకలకంఠి బోనడవనల్లననవ్వెన నట్లసేయు త
త్తోరకకుచంగవుంగిటను గూర్చితదాప్తిదొలంగఁజేయు సం
శ్లోకుఁడు రుక్మిణీవిభుఁడు సొంపుగనింపుగ మమ్ముఁబ్రోవుతన్.

* * * *

ఉ. శ్రీగిరిజామనోహరుని చిన్నిమిటారపుటోరచూపు నా
పైఁగలుగన్ సమస్తజనవర్ణనశీలుఁడనై చరింతు భూ
భాగమునందు స్వస్తవముఃఖ్యాప్యముగాదని పల్కఁజాల స
ద్రాగవిరాగ శేషగిరిరాట్కవిచంద్రుఁడఁ గీర్తిసాంద్రుఁడన్.

End:

మ. ఇదిబ్రహ్మాక్యవిశేషశాస్త్రకథనాహేలామనోలోలితా
స్పదసంభావితధీరశిష్యపరిచేతస్తుష్టసన్నిష్ఠసా
ఖ్యదచామర్తికులీనశేషగిరిరాయామాత్యకృతంబైతగిం
పాదవాశ్వాసము భానుజాపరిణయంబున్ బంచసంఖ్యాకమై.

Colophon:

ఇది శ్రీమదుమారమణకరుణాకటాక్షవీక్షాసుధారసపరిలబ్ధసరస కవితాభినందిత రసికజనసముదయసకలరాజసభాంతరాళజేగీయమాన అఘటనఘటనచాతురీసామర్థ్యసమారంభితయుక్తకార్యనిర్వాహక సదయహృదయ నిరంతరానుష్ఠితతైలధారావదవిచ్ఛిన్న శుద్ధబుద్ధ బ్రహ్మతత్త్వసాక్షాత్కార విద్వజ్జనవిధేయ చామర్తివంశపయఃపారావార సంపూర్ణపూర్ణిమాత్రేయ పాపయామాత్యపౌత్ర వేంకటమంత్రిపుత్త్ర కణ్వసగోత్రపవిత్ర విబుధమిత్త్ర సుందర శేషగిరిరాయ కవిపురందర ప్రణీతంబైన కాళిందీపరిణయంబను మహాప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చకరనిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

కాళిందీపరిణయమను పేరుగల యైదాశ్వాసముల యాశ్శృంగార ప్రబంధమున శ్రీకృష్ణుఁడు కాళిందిని వివాహమాడు కథ వర్ణింపఁబడినది. ఇందయిదాశ్వాసములు మాత్రముగలవు. గ్రంథకర్త చామర్తి సుందర శేషగిరిరాయకవి. కణ్వగోత్రుఁడు. వేంకటమంత్రికొడుకు.

75, 76 పత్రములందు గ్రంథావతరణికా పద్యములు వ్రాయఁబడినవి.

R No. 500.

Paper. 10⅜ × 9¼ inches. Foll. 28. Lines, 20 on a page. Mode of writing, good and correct. In good condition.

Transcribed in the year 1917-18 from a MS. of M.R.Ry Munnangi Laksmīnrsimha Śarma of Ellore, Kistna district.

(*a*) నమశ్శివాయశతకము.

NAMAŚŚIVĀYAŚATAKAMU.

Foll. 1 *a*–11 *b*. Fol. 12 is left blank.

A centum of stanzas in Gītā metre in praise of God Śiva etc., by Cāmarti Śēṣagirikavi.

Complete in 108 stanzas.

Beginning:

గీ. శ్రీమదఖిలజగజ్జాలజీవనాయ
భక్తజనహృదయాంభోజభాస్కరాయ
నిన్ను సతతంబు మదిలోన నిల్పనాయ
మథితగజదనుజాయ నమశ్శివాయ.

గీ. గురువు లేక నరుండెట్లు పరమసుఖము
గాంచు ; నెట్లన్న నదినీఁదఁగాఁదలంచు
వానికిఁబ్లవంబు లేకున్న వశమె చెప్పుమ
మథితగజదనుజాయ నమశ్శివాయ.

End:

గీ. విమలకణ్వసగోత్రుండ వేంకటాఖ్య
మంత్రిరాట్తనయుండఁజామర్తి శేష

గిరిక పీంద్రుండ నిదిచి త్తగింపవయ్య
మథితగజదనుజాయ నమశ్శివాయ.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులు దిద్దఁబడినవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

"మథితగజ దనుజాయ నమశ్శివాయ" యను మకుటముతో ముగియు నీ శతకమున లోకనీతులు, ఈశ్వరస్తుతి, మొదలగు విషయములు ప్రతిపాదింపఁబడినవి. కర్త చామర్తి శేషగిరి కవి.

(*b*) రామకథాసుధాలహరి.

RĀMAKATHĀSUDHĀLAHARI.

Foll. 13*a*—26 *a*. Fol. 27 contains 5 stanzas in praise of Nīlakaṇṭhaguru. Foll. 26*b* and 28 are left blank.

A poem in 100 stanzas of different kinds of metre dealing with the story of the Rāmāyaṇa. The author is Cāmarti Śēṣagirirāyakavi.

The date of the completion of the composition of this work is śaka 1796.

Complete in one Āśvāsa.

Beginning:

ఉ. శ్రీవరనీలలోహితవిరించనులట్టె ముదమొప్ప నెంతు స
ద్భావలయాధిపత్యము విభూతిచిరాయువుఁ గోరియుండిరా
ర్యావచనాబ్జనేత్రలరయంబునఁ గొల్చెద భార్గవశ్యవా
చావిభవాప్తి వేఁడి గిరిజానుతు నెంతు నిజాభివృద్ధికై.

గీ. వ్యాసవాల్మీకిశుకగంధవహజకాళి
దాసభాస్కరవాగనుశాసనాది
కవివరుల నెంచి నే రామకథవచింతుఁ
బద్యశతకంబుగా నతి హృద్యఫణితి.

End:

సీ. అనినుతింపఁగ మోదమందివారలఁదమ
తమలోకములకంపి తరణితనయ
ముఖ్యవానరులకుఁ బుణ్యజనాధిపు
లకు బహుమానము ల్ప్రకటితముగ

సల్పి పావని భవిష్యద్బ్రహ్మగా వర
మిచ్చి నిషాదుల నెచ్చు చేసి
స్వనివాసములకుఁ బోవఁగ నాజ్ఞయొసఁగి దా
రాజ్యంబు పాలించె రామవిభుఁడు.
ముఖ్యకథలఁ జెలంగునీ సౌఖ్యదాయి
లలిత రామకథాసుధాలహరి యనెడి
చరిత మెవ్వరైన నిరతంబు చదివిరేని
గరిమ సకలార్థసిద్ధులు గలుగకున్నె.

Colophon:

ఇది శ్రీమదుమాగమణకరుణాకటాక్షవీక్షాసుధారసపరిలబ్ధ సరస కవితానందితరసికజననికాయ చామర్తివంశపయఃపారావార సంపూర్ణ పూర్ణిమాత్రేయ పాపయామాత్యపౌత్ర వేంకటమంత్రిపుత్త్రి విబుధమిత్ర సుందరశేషగిరిరాయ కవిపురందర ప్రణీతంబైన రామకథాసుధాలహరి యను పుణ్యప్రబంధంబు సర్వంబు నేకాశ్వాసము.

శాలివాహనశకం ౧౭౯౭ యువనామసం॥ మార్గశిర శు x భాను వారం వరకు సంపూర్ణముగా చెప్పబడినది.

R. No. **501**.

Paper. $10\frac{7}{8} \times 9\frac{1}{4}$ inches. Foll. 12. Lines, 20 on a page. Mode of writing, good and correct. In good condition.

Transcribed in the year 1917-18 from a MS. of M.R.Ry , Sātulūr Kṛṣṇamācāryulu Gāru of Taṇuku, Kistna district.

రామానుజశతకము.

RĀMĀNUJAŚATAKAMU.

A centum of stanzas in praise of Rāmānujācārya, the well known propounder of the Viśiṣṭādvaita Vēdānta; by Śāntalūri Tirumalakavi, son of Gōpālācārya.

Complete.

Beginning:

శా. శ్రీవేదార్థవిచారనిశ్చితమహాశేషాహిపర్యంక ల
క్ష్మీవాసాభిధమూలతత్త్వముమదిం జింతించి తన్మూర్తి యా
దేవాధీడ్గురుపాదసంశ్రయముచే దీపించు మాతండ్రి వో
రావే కావవె నీవె యేలవె సుగుణా రామానుజార్యాగ్రణీ!

శా. శేషీభూతసమస్తశేషివగుచున్ శేషావతారుండవై
దోషాకారుఁడనైన నన్నుఁ బరిశుద్ధుం జేయవే చేసితా
పాషండాదిసమస్తదుష్టనివహప్రధ్వంసదీక్షానిస
ర్గా షాడ్గుణ్యసుపూర్ణదివ్యహృదయం ! రామానుజార్యాగ్రణీ !

End

శా. భారద్వాజుఁడఁ దిర్మలాఖ్యుఁడను గోపాలార్యపుత్రుండ స
త్సారప్రాభవశాంతలూరికులసంజాతుండ యుష్మద్గుణ
శ్రీరంజిల్లఁగ భక్తిఁబద్యశతముం జెల్వొప్పనర్పింతు మ
త్ప్రారంభంబు ఫలింపఁ జేకొనుదయన్ రామానుజార్యాగ్రణీ !

(వి-వి.)—

సమగ్రము. ౧౦౮ పద్యములున్నవి. వ్రాఁతచక్కనిది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

"రామానుజార్యాగ్రణీ" యను మకుటముతో ముగియు నీ శతకమున విశిష్టాద్వైతమతప్రవర్తకుఁడగు రామానుజాచార్యుఁడు స్తుతింపఁబడెను. కర్త శాంతలూరి తిరుమలకవి. గోపాలాచార్యుల కొడుకు.

R. No. **502**.

Paper $10\frac{7}{8} \times 9\frac{1}{4}$ inches. Foll. 46. Lines, 20 on a page. Mode of writing, not good and contains mistakes. In good condition.

Transcribed in the year 1917–18 from a MS. of M.R.Ry., Caduvula Rāmaliṅgayya Gāru of Narasāpuram, Kistna district.

శివతత్త్వసారము.

ŚIVATATTVASĀRAMU.

This work which is composed in stanzas of the Kanda metre treats of the superiority of Śiva over all other gods and of the greatness of the devotees of God Śiva, etc. The name of the work is not found in it, but from the 388th stanza the author is known to be Mallikārjuna Paṇḍitārādhya. There is reference in the work to Śrīpati Paṇḍitārādhya, Baṇḍāru Basavanna etc.

Incomplete; contains 491 stanzas.

Beginning :

క. శ్రీపతివాక్పతిముఖ్యమ
హాపురుషులు నెఱుఁగఁజాలరతివాఙ్మనస
వ్యాపారమైన నీనిజ
రూపము నేనెట్టిదని నిరూపింతుశివా !

క. ఒందంగ శివునితత్త్వం
బందఁగ విజ్ఞానమేకమజమణుచరమా
నందంబని యెడుఁగానియ
నిందితముగ నిట్టిదనఁగ నేరవుశ్రుతులుࡤ.

క. వాదేమియనంతావై
వేదాయను వేదములును వివిధవిధములࡤ (?)
వాదిడివెదకెడినన్నమ
హాదేవా ! నిన్నెఱుంగ నన్యులకలమే.

* * * *

క. ఒందేమి మల్లికార్జున
పండితుఁడన నుండుకంటెఁ బ్రమథులలో నె
న్నండొకొనీయాజ్ఞోన్నతి
నుండంగాంతునని కోరుచుండుదు రుద్రా !

* * * *

క. ఒకరుఁడె దైవము శివుఁడని
నికరము సేయుటకుముడిచె నిష్ఫలుచీరࡤ
బ్రకరక శ్రీపతిపండితుఁ
డకరజముగ విజయవాడ నలజమ్మిశివా !

End :

క. స్నానములకు దానములకు
మానములకు హోమములకు మదిఁజేకొనఁడీ
శానుఁడు నమ్మినభక్తిࡤ
మానక . . . . .

(వి-వి.)—

అసమగ్రము. ౪౯ ౧ పద్యములున్నవి. వ్రాఁత యంతమంచిది కాదు. తప్పులు మిక్కిలి యెకువ. గ్రంథపాతములు లేవు. శైథిల్యము లేదు.

శివతత్త్వసారమను పేరి గ్రంథము ముఖపత్త్రమున నున్న దేగాని గ్రంథమునం గానరాదు. ఇందలి పద్యములన్నియుఁ గందములే. శివపారమ్యము, గణాడంబరము, శివభక్తమాహాత్మ్యము, మొదలగు విషయము లిందు వివరింపఁబడినవి. గ్రంథకర్త వీరశైవమతప్రవర్తకులలోఁ బ్రధానుఁడగు మల్లికార్జున పండితారాధ్యుఁడు. ఈ విషయము ౩౮౮ పద్యమునఁ జెప్పఁబడినది. శ్రీపతి పండితారాధ్యుఁడు, బండారు బసవన్న, ప్రభృతులగు వీరశైవులు మఱికొందఱుకూడ నిందుఁ బేర్కొనఁబడినారు. మల్లికార్జున పండితారాధ్యునకుఁ గొంతతర్వాతికాలమందున్న పాల్కురికి సోమనారాధ్యుఁడు, "శివతత్త్వ సారగద్యపద్యసమితిశివుని। మహిమఁ దెలిపినట్టి మల్లికార్జున పండి। తయ్యగారిఁ దలఁతు ననుదినంబు" అని శివతత్త్వసారము, మల్లికార్జున పండితారాధ్యకృతముగా ననుభవసారమునఁ బ్రస్తుతించినాఁడు. పాల్కురికి సోమనారాధ్యుఁడీ మల్లికార్జున పండితారాధ్యుల చరిత్రమునే "పండితారాధ్యచరిత్ర" మను పేర ద్విపదకృతిగా రచియించుటయేకాక యందు, అద్వైతాది మతాంతరనిరాసముపట్టున నీ శివతత్త్వసారమందున్న పద్యములనే కొన్నింటిని గొంచెముమార్చి కూర్చుకొన్నాఁడు.

R. No. 503.

Paper. $10\frac{7}{8} \times 9\frac{3}{4}$ inches. Foll. 38. Lines, 20 on a page. Mode of writing, not good and not correct. In good condition.

Transcribed in the year 1917-18 from a MS. of M R.Ry. Prativādibhayaṅkaram Aṇṇan Vēṅkaṭarāghavācāryulu Gāru, Gūṭāla, Godavari district.

యతిరాజశేఖరవచనములు.

YATIRĀJAŚĒKHARAVACANAMULU.

One hundred and eight prose passages in praise of Rāmānuja, also called Yatirāja. It explains the principles of the Viśiṣṭādvaita Vēdānta. The author's name is not given, but he is said to be the son of Paravastu Vēṅkaṭācārya

Complete.

Beginning:

శ్రీగార్గ్యవేంకటాచార్యశ్రీపాదకమలాశ్రయమ్ ।
జ్ఞానవైరాగ్యసంపన్నం రామానుజగురుం భజే ॥

శ్రీవైకుంఠనాథహృదయస్వరూపా గుణానంత్యంబులచేత ననంతుండవనియును, ప్రకృష్టజ్ఞానబలసంపన్నతనివాసశయ్యాసనపాదుకాంశుకోపధానవర్షాతపవారణాది శరీరభేదంబుల శ్రియఃపతికిఁ దత్తదవసరోచిత శేషశేషిభావంబులందిన కతంబున శేషుఁడనియును, ప్రఖ్యాతిగాంచిన నిత్య

సూరివర్య మండితుండనవలసి, యశేష ప్రాచీన దేశికాశయ నిశ్చయ క్రమంబున జ్ఞానిత్వాత్మైవమే మతమిత్యుక్త స్థలజ్ఞానిశబ్దంబున కర్థంబు నీవేయాటచేత భగవదర్చనంబులెల్లఁ దదనంతరాత్మభూతభవత్పర్యంతంబు పర్యవసానంబులయెఁగావున సతతోత్సవంబులు సంతత మంగళంబు లును దేవరవారికే ఘటించె. మేలుమేలు మత్మేలు శేషనగరాధినాథ రామానుజ నమోనమో యతిరాజశేఖరా !

End:

. . . . అట్లనేను బాలుండను, నీవు పరవస్తు విఖ్యాతినొందిన వేంకటాచార్య రూపంబమరి నన్నుఁ గన్నవాఁడవు. రక్షించుతండ్రివి పోషించుతల్లివి మెచ్చుదొరవు ఇచ్చుదాతవు తోడగుబంధుండవు జోడగు మిత్రుండవు అఖిలంబులున్నీవె నన్ను నీ కారుణ్యశీతల కటాక్షామృత ధారాపరంపరలఁగన్ను నీ హృదయంబు నా కళిముఖంబుగానిమ్ము కైంకర్య విరోధుల భంజింపుము. నీ యాడికంబులు చేయుటకు అనుమతిచ్చి కైకొమ్ము. కైకొని ప్రసన్నుఁడవుగమ్ము. శేషనగరాధినాథ రామానుజ నమోనమో యతిరాజశేఖరా !

(కు-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిదిగాదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

“రామానుజనమో యతిరాజశేఖరా” యను మకుటముగల యీ నూటయెనిమిది వచనములందు, విశిష్టాద్వైత సిద్ధాంతములు తెలుపఁబడినవి. రామానుజ యతిరాజు స్తుతింపఁబడినాఁడు. గ్రంథకర్త పేరు తెలియదు. పరవస్తు వేంకటాచార్యుల కొడుకట.

R. No. 504.

Paper. $10\frac{1}{8} \times 9\frac{3}{8}$ inches. Foll. 11. Lines, 20 on a page. Mode of writing, not bad. Good.

Transcribed in 1917-18 from M.R.Ry. Boḍḍapāṭi Vēnkaṭēśvara Rao Gāru, Karnam, Ramaṇapūḍi, Gudivāḍa taluk

నిగమాంతసమగ్రవాగ్రసాయనము.

NIGAMĀNTASAMAGRAVĀGRASĀYANAMU.

This is a Telugu poetical work on Advaita Vēdānta in the form of a conversation between Nārada and Purūravas. The name of the author of the work is not known.

Incomplete.

Beginning:

ఉ దేహమువాయుసంచలనదీపిక ; పుత్త్రకళత్రమిత్ర సం
దోహము స్వప్నకాలమునఁజూచినసందడి ; రాజ్యభోగ స
న్నాహముజంత్రపుం బ్రతిమనాట్యము; సంపదయింద్రజాల ; మీ
య్యైహికసౌఖ్యమేమి సుఖమంచుఁదలంపుదుమయ్యనారదా !

సీ కామరోషాదిదుష్టారిశత్రువర్గ ప్ర
తాపప్రధానసాధనము ధనము
సకలావగుణపుంజ సంశ్రయాశాపాశ
దారుణనిగళబంధనము ధనము
జన్మపరంపరాసంపాదనానేక
ఘనకర్మజాలవర్ధనము ధనము
కైవల్యసంప్రాప్తి కారణంబైన వైరాగ్య
ధర్మమార్గావరోధనము ధనము
కలిగి గర్వంబు తగిలి దుఃఖంబు మదికి
పెనుచునజ్ఞానపావకేంధనము ధనము
స్వప్నలబ్ధపదార్థంబుచందమునను
దలఁచిచూడంగవట్టిదంధనము ధనము.

End:

శా. ప్రారబ్ధంబునమేనమే ననుభవంబౌచున్నఁదత్సాక్షి వై
యారూఢస్థితిసర్వకాలములసర్వావస్థలంజిత్సుధా
ధారాపానసుఖాప్తిసర్వగతశుద్ధబ్రహ్మమేనంచుశం
కారాహిత్యమునొందుమీయదియెమోక్షప్రాప్తిభూవల్లభా.

సీ. ఆసక్తిలేకయత్నాయత్నతఘటించు
ననిషిద్ధసుఖముల ననుభవించు
ప్రారబ్ధవశతనాపదసంపదలువచ్చు
వగపునుబ్బునుమదిఁగలుగనీకు
కర్తవుగాకకార్యములుశాస్త్రీయంబు
— — ్యము

(వి-వి.)—

ఆద్యంతములు లేక నడుమ నొకపట్టుమాత్రమున్నది. వ్రాఁత చెడ్డది కాదు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ముఖపత్రమున "నిగమాంతసమగ్రవాగ్రసాయనము, (అను) నారదపురూరువస్సంవాదమని యీగ్రంథము పేరువ్రాయఁబడియున్నది. కర్త తెలియరాఁడు. ఇందు అద్వైతవేదాంత విషయము తెలుపఁబడియున్నది.

R. No. 505.

Paper. $10\frac{3}{8} \times 8\frac{1}{8}$ inches. Foll. 24. Lines, 23 on a page. Mode of writing, fair and not quite correct. In good condition.

The arrangement of the pages is not in proper order.

Presented in the year 1917–18 by M.R.Ry. Tōlēṭi Dakṣiṇāmūrti Gāru of Pēkēru, Taṇuku taluk, Kistna district.

పావులూరిగణితము.

PĀVULŪRIGAṆITAMU

A Telugu poetical rendering of Mahāvīrācāryās Ganitasārasaṅgraha in Sanskrit, by Pāvulūri Mallana Kavi, son of Gaurama and Śivvana of Gārgya Gōtra and Āpastambasūtra, and a chieftain of Pāvulūru in Kammanāḍu. The author's grandfather who was also named Mallana, received as a grant the village called Navakhaṇḍavāḍa near Pīṭhapura (Pittapuram) from Rājarājabhūpāla, an Andhra king.

Incomplete.

Fol. 9a contains the **Beginning**:

శా. శ్రీకంఠం సగుణం సమస్తజగతాం కర్తారమీశం గురుం
భూతోయానలచంద్రసూర్యపవనవ్యోమారభ మూర్తిం విభుమ్
నిత్యానందమయోఽపి యో గిరిజయా సాకం ప్రజావృద్ధయే
మాయాయోగముపైతి తం శివకరం వందే శివం శ్రేయసే.

క. ప్రణమిల్లి శివునకీక్రియ
నణిమాదిగుణాస్పదునకు నభినవసంఖ్యా
మణిదీప్తి సారసంగ్రహ
గణితసముద్రంబుఁదఱువఁ గడగితిఁ బ్రీతిన్

* * * *

క. కావునగణితము తెనుఁగునఁ
గావింపంగణఁగితిని సుకవిమల్లుఁడగా

రీవల్లభ చరణసరో
జావాసితచిత్త మధుకరాత్ముఁడజగతిన్.
క. ఇలఁగమ్మనాటిలోపల
విలసిల్లినపావులూరి విభుఁడనుసూత్రా
కలితాపస్తంబద్విజ
కులతిలకుఁడవినుతగార్గ్య గోత్రోద్భవుఁడన్.

ఉ. శ్రీలలనేశుఁడంధ్ర నృపశేఖరుఁడై చనురాజరాజ భూ
పాలకుచేతఁ బీఠపురిపార్శ్వమునన్ నవఖండవాడయన్
ప్రోలువిభూతితోఁబడసి భూరిజనస్తుతుఁడైన సత్కళా
శీలుఁడురాజపూజితుఁడు శివ్వనపుత్త్రుఁడు మల్లఁడున్నతిన్.

ఉ. శ్రీశిలయుండు శివ్వనయుఁ జిమ్మనయున్ గుణసూర్యదేవుఁడున్
ధీనిధిప్రోల నార్యుఁడును దేజమునన్ రవితుల్యులైన యా
సూనులనల్వురంబడసె సూరిజనస్తుత సత్యభారతీ
జ్ఞానులఁ బద్మగర్భువదనంబులు నాలుగుఁబోల వారిలోన్.
క. గోత్రపవిత్రుఁడు సద్గుణ
పాత్రుండగు శివ్వనకును ఇతిహితశుభ చా
రిత్రారుంధతి గౌరమ
ధాత్రీ సతికిద్దఱకును దనయుఁడజగతిన్.

Fol. 23a contains the **Colophon**:

ఇది శ్రీవీరాచార్యకృతి పావులూరి మల్లనామాత్య విరచితంబైన సారసంగ్రహగణిత శాస్త్రంబునందు ద్వితీయభాగహారం సంపూర్ణము.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁతయంత మంచిదిగాదు. శైథిల్యము గ్రంథ పాతములు లేవు. పత్రములు తాఱుమాఱుగానున్నవి.

ఇది గణితశాస్త్రి గ్రంథము. సంస్కృతమున, మహావీరాచార్యుఁడు రచియించిన సారసంగ్రహగణితమున కిది తెలుఁగు. దీనికర్త పావులూరి మల్లనకవి. గార్గ్యగోత్రుఁడు. ఆపస్తంబ సూత్రుఁడు. గౌరమకును శివ్వనకును గొడుకు. కమ్మనాటిలోనిదగు పావులూరికి విభుఁడు. ఈతని తాత పేరుగూడ మల్లనయే. అతఁడు అంధ్రరాజగు రాజరాజ భూపాలకుచేతఁ బీఠపుర (పిఠాపురం) పార్శ్వమున నవఖండ-

వాడయను గ్రామమును బడసినాఁడు. మీఁదఁ జెప్పఁబడిన రాజరాజ భూపాలుఁడు రాజమహేంద్రపురము రాజధానిగాఁ దెలుఁగుదేశ మేలిన చాళుక్యరాజగు రాజరాజు కాఁడగును.

R. No. 506.

Paper. $13\frac{3}{8} \times 8\frac{1}{4}$ inches. Foll. 543. Lines, 29 on a page. Mode of writing, good and fairly correct. In good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

విచిత్రరామాయణము (పద్యకావ్యము).

VICITRARĀMĀYAṆAMU (POETRY).

This is a poetical version of the Vacanavicitrarāmāyaṇa of Gōpīnātha which work is a Telugu prose rendering of Siddhēśvaradāsa's Rāmāyana in the Oriya language. The author of the poetical work is Kommāji Sōmanāthaśilpācārya, son of Vīrēśvaraśilpācārya of Kāśyapasagōtra and disciple of Lakṣmaṇārya. He was under the patronage of Dhanañjaya Dhātrāja, chief of Pārvatīpura and was presented with a palanquin by Vikramadēva Gajapati, king of Nandāpura (Jeypore).

Complete in 3 Khaṇḍas.

Beginning:

శా. శ్రీకైవల్యపదార్థ సిద్ధికొఱకై సేవింతు సద్భక్తితోఁ
బాకారి ప్రముఖాఖిలామరశిరోభాగాగ్రకోటీర ర
త్నాకోద్భాసితరుద్ధ గద్ధగిత దీప్తోత్కృష్ట సత్పాదనా
ళీకద్వంద్వను గబ్జభక్తజనపాళీ శూలి నశ్రాంతమున్.

* * * *

గీ. తెనుఁగు కవులగు నన్నయ తిక్కయజ్వ
పోతనామాత్యముఖ్యుల పుణ్యయశుల
నామనంబునఁ గీర్తింతు నయవినయవి
హీనులయిన కుకవులఁ దృణీకరింతు.

క. కారణగురు ఘనచరణాం
భోరుహయుగళంబు హృదయపుటమున నిడి సొం
పారఁగ మదక్షరాభ్యా
సారంభాచార్య లక్ష్మణార్యుఁ దలఁతున్.

వ. అట్టి శిల్పిప్రజాపతి వంశంబునందుఁ గాశ్యపసగోత్రంబును, నాపస్తంబసూత్రంబును, నథర్వణశాఖయుఁ, దత్పురుషప్రవరయుంగలిగి.

* * * *

గీ. అట్టిగుర్వాంబ పీరనాఖ్యావ హులకు
బ్రథమముననొకరు పుత్త్రుఁడుద్భవము నొంది
బాల్యమున మృతుఁడైన పిమ్మటననేక
దినములనపత్యచింతచేదిగులునొంది

* * * *

వ. . . . . అంత నాసోమేశ్వరవరప్రసాదంబువలన నాదంపతులకేను తనయుండనై రామయ గురునాథాహ్వయులకగ్రజుండనై జననంబునొంది సోమనాథ నామధేయంబునం దనరి గురువిబుధజన శిక్షితాభ్యాస శిల్ప కవిత్వ ప్రముఖ నిఖిల విద్యావిశారదుండనై గణాధిపప్రసాదాతిశయభాసురుండనై యొకనాఁడు మదీయాంతరంగంబున.

సీ. పృథులసాలగ్రామ పీఠశోభితమైన
చారునందాపుర స్థానమందు
శ్రీశంకరాన్వయ క్షీరవారిధి శశి
ఝాడ్ఖండ పాదుషా సకలరాజ
మకుట మాణిక్యరుఙ్మండిత చరణుఁడౌ
శ్రీవిక్రమాహ్వయదేవ గజప
తీంద్రుచే మెప్పువహించి మేల్ శాయిమా
న్యాలకీ మొదలగు బహుమతీలు
గాంచితినిసప్త శతిజపియించితఖిల
దైవతోపాస్తి సలిపితిదానధర్మ
వ్రతతపోధ్యయనముల వరత మెనర్చి
తఖిలవిద్యలెఱింగితినైనమతియు.

* * * *

సీ. తొలిమహాయుగమునందున బ్రహ్మసంభవుం
డైన వాల్మీకిసంయమివరుండు
శతకోటిసద్గ్రంథ సంహితగారామ
చరితంబొనర్చెఁ దచ్చరితము బహు

చరితంబులయ్యె నందిరవా విచిత్ర రా
మాయణమవని కన్యాత్మజులకుఁ
జదివించె నవ్వవ చరితముత్తరభూ ని
వాసి సిద్ధేశ్వరదాసుఁడనెడు
విప్రవరుఁడోఘ్రి భాషఁగావించెనదియుఁ
జిత్రగుప్తకులోద్భవ శ్రేష్ఠుఁడైన
గోపీనాథుండు వచనంబు గూర్చె దాని
గద్యపద్యాత్మకముఁ జేయఁగడఁగినాఁడ.

* * * *

సీ. శ్రీరామభద్రుచరిత్రమా నీమహా
కావ్యంబు నిర్మింపఁగాఁగడంగె
వింధ్యాచలప్రాంత విపినభూప్రాగ్భాగ
లాంగలీనామ తరంగణికిని
బశ్చిమదిశయందుఁ బద్మమందిరకుని
వాసమైబుధజనోల్లాస మగుచు
సకలవిశిష్టవంశజులచే విలసిల్లి
వివిధయశస్స్ఫూర్తి వినుతికెక్కి
శ్రీధనంజయధాత్రీరాజ శేఖరుండు
రమణభావింపనుచితవర్త నలసద్వి
భూతిఁజెలువొందు పార్వతీపురవరాగ్ర
నలినవన హేళి శ్రీసోమనాథసుకవి.

శా. రాజీవాసనముఖ్యదివ్యులకుఁజేరన్ రానికైవల్య వి
భ్రాజత్సౌఖ్యముఁగోరి శంభుఁగృతికర్తంగా రచించెన్ వచ
శ్శ్రీఁజెల్వారఁగజానకీరమణుచారిత్రంబు సద్భక్తిఁగో
న్మాజీవంశపయోధి సోముఁడగు సోమాభిఖ్యుఁడు క్ష్మాస్థలిన్.

* * * *

ఉ. పాండునృపాలనందనులు పారదహీరపటీర చంద్రికా
పాండురపద్మచందన విభాసితకీర్తివిహారు లున్నతా
ఖండలవైభవోజ్జ్వలు లఖండితశౌర్యయుతుల్సమస్త భూ
మండలనాథసేవితులమానుషసత్యగుణాఢ్యు లెంతయున్.

End :

క. వర్గచతుష్టయలసదప
వర్గఫలప్రదసుభక్త వర్గావనవ
ద్వర్గవిదూరదురంహో
వర్గధ్వంసన విదర్భవర్తనమూర్తీ.

Colophon:

ఇది శ్రీమదుమామహేశ్వరదివ్యచరణారవిందధ్యానానందకందళిత స్వాంతనిశాంత కాశ్యపసగోత్రపవిత్ర వీరేశ్వరశిల్పాచార్యపుత్ర నిఖిల శిల్పవిద్యావిజ్ఞానకళాధౌరంధర్య సోమనాథశిల్పాచార్య ప్రణీతంబైన శ్రీమద్విచిత్రరామాయణంబను మహాకావ్యంబునందుత్తరఖండంబునందుఁ దృతీయాశ్వాసము సంపూర్ణము.

(వి-వి.)—

సమగ్రము. పూర్వ, ద్వితీయోత్తరఖండములని మూఁడుఖండములును వరుసగ నొక్కొక ఖండమునను 8, 13, 3 ఆశ్వాసములును గలవు. వ్రాఁత తిన్ననిది. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు రామాయణకథ చిత్రకథలతో వర్ణింపఁబడినది. ఓఢ్రదేశవాసియైన సిద్ధేశ్వరదాసనునతఁడు దీనిని తొలుత నోఢ్రభాషను రచించెను. దానిని గొని శిష్టుకరణమగు గోపీనాథుఁడు వచనరూపమునఁ దెలిఁగించెను. ఈ ప్రకృతగ్రంథమద్దానికిఁబద్యాత్మకము. దీనిరచయిత కొమ్మాజీ సోమనాథ శిల్పాచార్యుఁడు. వీరేశ్వరశిల్పాచార్యుని పుత్త్రుఁడు. కాశ్యపసగోత్రుఁడు. లాంగలీనది సమీపమునను౦డు పార్వతీపురాధిపతియగు ధనంజయధాత్రరాజు ప్రాపువడసినవాఁడు. నందాపుర (జయపుర) రాజ్యాధీశుఁడగు విక్రమదేవ గజపతివలనఁ బాలకిమున్నగువానిని బహుమతిగాఁబడసినవాఁడు. ఈతనిగురువు లక్ష్మణార్యుఁడు.

R. No. 507.

Palm-leaf. $17\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Foll. 140. Lines, 6 on a page. Mode of writing, fair but incorrect. Slightly injured.

Purchased in the year 1917–18 from M.R.Ry. Nidadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

వరాహపురాణము.

VARĀHAPURĀṆAMU.

This is the same work as the one described under R. No. 411 ante. By Haribhaṭṭa. A stanza in the Sīsa metre showing the date and the name of the scribe is given below.

Complete.

(వి-వి).—

సమగ్రము. వ్రాఁతయంత మంచిదికాదు. తప్పులు లేకపోలేదు. శైథిల్యము కలదు. గ్రంథపాతకములు లేవు.

గ్రంథాంతమున—

" సీ. శాలివాహనశక సంవత్సరంబులు
చంద్రర్తుగిరిచంద్ర (1761) సంఖ్యదనర
వలనొప్పఁగ వికారి వత్సరశ్రావణ
శుద్ధతృతీయను సోమవాస
రమునవరాహపురాణంబు ప్రతినున్న
క్రమముగబుధజన ప్రతతియలర
బుగతవంశోద్భవుఁడగు నరసప్పకు
తనయుఁడౌసింహాద్రి వినయమునను
సాంతముగవ్రాసెనీకృతి చదువువారి
కఖిలసంపచ్చిరాయుఃపుత్రవనియుండుఁ
గలుగుపరలోకసౌఖ్యము లెల్లయుచుండు
నిందిరేశునిసత్కృపా దృష్టివలన." అని యున్నది.

R. No. 508.

Paper. 8 × 6½ inches. Foll. 87. Lines, 24 on a page. Mode of writing not good and not correct. In good condition.

Purchased in the year 1917-18 from M.R.Ry. Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

గణచతుర్థ్యుపాఖ్యానము.

GAṆACATURTHYUPĀKHYĀNAMU.

Foll. 1a—8b. Foll. 9a—87b are left blank.

Similar in subject matter to the Gaṇanāthābhyudaya described under R. No. 35 2(a) *ante.*

The author is Nāgavarapu Rāmacandrakavi, son of Nṛsiṁhārya and grandson of Candra of Ātrēyagōtra.

Complete.

Beginning :

క. కరములు మోడ్చినుతించెద
నిరతము ధరణీశమౌళి నిస్తులమణిరు
గ్వరశోభిత సత్పదవం
కరుహుండగు వేంకటేశు ఘనగురువర్యున్.

* * *

చ. భువనహితంబుగాఁగ శివపుత్త్రిని సచ్చరితంబు వేడ్కనా
గవరపు రామచంద్రకవి గారవమొప్పరచించెగాన స
త్కవివరులార మీరలదితప్పులు గల్గినదిద్దిచక్కగా
సవరణచేయఁగోరెద రసజ్ఞులు మెచ్చ సభాంతరంబునన్.

* * * *

క. చందురుఁజూచిన నిందం
జెందంగతమేమి యేమిచేసెను శశియున్
ముందెవరివలన శాపము
జెందెనో తద్వృత్తమంత చెప్పుమనుటయున్.

End :

మ. ఘనుఁడాకంసవిభంజనుండు కమలాకాంతామనోహారుఁడీ
ఘనరత్నంబును దెచ్చియిచ్చు కథనాకర్ణించినం జెప్పినన్
వనజారాతినిజూచుదోషమున నిందంబొందరెన్నండు పా
వనులై చెందెదు రెల్లభోగములు సద్వైకుంఠధామంబునన్.

Colophon :

ఇది శ్రీరామచంద్రకరుణాకటాక్షలబ్ధకవిత్వవైభవ సుకవిజనమిత్ర యాత్రేయగోత్రపవిత్ర చంద్రాహ్వయపౌత్ర నృసింహవిశ్వంభరామరార్యపుత్త్రాచలధైర్య నాగవరపుసద్వంశవారాశి చంద్రరామచంద్రవిరచితంబైన గణచతుర్థ్యుపాఖ్యానంబను గ్రంథంబు సర్వంబు నేకాశ్వాసము.

(వి-వి)—

సమగ్రము. వ్రాఁత మంచిదికాదు. తప్పు లున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు గణనాథుని జననాదికము, శ్యమంతకోపాఖ్యానము వర్ణింపఁబడినది. కర్త నాగవరపు రామచంద్రకవి. నృసింహాచార్యుని పుత్త్రుఁడు.

R. No. 509.

Paper. 11 × 9¾ inches. Foll. 40. Lines, 20 on a page. Mode of writing, fair but incorrect. In good condition.

Transcribed in the year 1917-18 from a MS. of M.R.Ry. Boḍḍapāti Vēṅkaṭēśvara Rao Gāru of Ramaṇapūdi, Gudivada taluk, Kistna district.

(*a*) प्रणवसारम्—सान्ध्रतात्पर्यम्.

PRAṆAVASĀRAM WITH TELUGU MEANING.

Foll. 1*a*—24*a*. Fol. 24*b* is left blank.

See the Sanskrit part of the Catalogue.

(*b*) షట్స్థలదర్పణము.

ṢAṬSTHALADARPAṆAMU.

Foll. 25*a*—30*b*.

A treatise in Vīra Śaiva religion by Siddhanātha. It is written in the form of Tārāvali which consists of 27 stanzas.

Complete in 29 Sīsa padyas.

Beginning:

సీ. శ్రీరాజయోగప్రసిద్ధి కేమూర్తివి
    స్వార్తియంగళికస్యసుఖకరంబు
నయనాగ్రచంద్రమండలవీథి కేమూర్తి
    పరమాణుసదృశరూపప్రదంబు
స్ఫటికభాండస్థదీపముగితి సతీర్త్తి
    దేహమందేమూర్తి తేజరిల్లు
జలకుంభసముదాయజలజమిత్రునిమాడ్కి
    పెక్కువైయేమూర్తి పికరిల్లు
నట్టిశివలింగమూర్తి నశ్రాంతసరణి
ధరణిఁబ్రార్థించి షట్స్థలదర్పణంబు
లీలనొకసీస తారావళియు రచింతు
భక్తహృత్పద్మభృంగశ్రీ (గురు) బ్రహ్మలింగ !

End

సీ. ప్రణుతవేదాంతసారములైన శ్రీవీర
శైవశాస్త్రార్థముల్ సంగ్రహించి
సిద్ధనాథసమాఖ్యఁ జెంది నేనిరతంబు
షట్స్థలదర్పణం బనఁగఁగవిత
నూతనమృదువచోగతిననవింశతి
సీసపద్యములుల్లసిల్లఁ జేసి
యాద్యంతములకుఁ బద్యద్వయంబు లొనర్చి
క్రమ్మఱ నాద్యంతగణుతిఁగూర్చి
సీసతారావళిని రచించితి ధరిత్రి
గుఱుతు మీఱంగ దీనితర్కువలుదీర్చి
ధీరులీస్వానుభావంబుఁ దెలియవలయు
భక్తహృత్పద్మభృంగ శ్రీబ్రహ్మలింగ !

(వి-వి.)—

సమగ్రము. ఇర్వది తొమ్మిది సీసపద్యములు. వ్రాఁత మంచిది కాదు. తప్పులు మెండు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇది యొక తారావళి. ఇందు శైవవేదాంతము ప్రతిపాదింపఁబడినది. గ్రంథకర్త సిద్ధనాథుఁడు.

(*c*) అష్టావక్రగీతలు.

ASṬĀVAKRAGĪTALU.

Foll. 31*a*—36*b*.

This is based apparently on the Sanskrit Aṣṭāvakragītā and treats of the means of emancipation of the soul according to the Advaita Vēdānta.

Beginning;

క. విపరీతజ్ఞానంబున
జపలతసుఖుగూడిబుధుఁడు సత్త్వరజితుఁడై (?)
యెపుడును గామమె కోరుచు(ను) (!)
నిపుణుండది తృణముగాఁగ నెమ్మదిఁదలఁచుఁ.

End:

గీ. ఎఱుక లేమిఁగాదె యీరీతి నారక
కర్మనిషసల్పఁగడఁగు టెల్ల
దానిగోడవదేల తత్త్వవేద్యు నెఱింగి
యొకట సాఖ్యవృత్తి నున్నవాఁడ.

(వి-వి).—

౫౨ గీతములు కందములు. వ్రాఁత మంచిది కాదు. తప్పులు మెండు. శైథిల్యగ్రంథపాతములు కలవు.

ఇందద్వైతవేదాంతము ప్రతిపాదింపఁబడినది. కర్త యెవ్వరో తెలియరాదు.

(*d*) అండపిండబ్రహ్మాండవివరము.

ANḌAPIṆḌABRAHMĀṆḌAVIVARAMU.

Foll 37*a*—40. Fol. 40*b* is left blank.

Explains the nature of the universe and the things therein from the Vedantic standpoint.

Beginning:

బాహ్యానకు అండాండమనఁగా భూచక్రము, పిండాండమనఁగా స్థావరములు, పర్వతములు, తరువులు మొదలగు చరాచరములెల్లను. బ్రహ్మాండమనఁగా ఆకాశము. అంతరానకు, అండాండమనఁగా గుడ్డు. పిండాండమనఁగా బిందువ. అనేదే పాప. బ్రహ్మాండమనఁగా మహాపాప మధ్యమున వెలింగెడు కళ.

End:

ఈ క్రమమున బ్రహ్మమందు మనము లీనముచేసిన దన్మయమును బొంది మనస్సు అనేది నిర్విషయమైయుండునుగాన నప్పుడస్మహాత్ములు బ్రహ్మైవాహామనియు అనెడి న్యాయముచే బ్రహ్మమును దానని తెలియవలయును. ఈ ప్రకారం అనుభవముచే వాక్యార్థాలకు భావము చేసుకొని యనుభవము కావలెను.

(వి-వి.)—

వ్రాఁత మంచిదికాదు. తప్పులున్నవి. శైథిల్యము లేదు.

ఇందును వేదాంత విషయమే చెప్పఁబడినది. కర్త యెవ్వరో తెలియరాదు.

R. No. 510.

Paper. 11 × 10⅝ inches. Foll. 27. Lines, 20 on a page. Mode of writing good but incorrect. In good condition.

Transcribed in the year 1917-18 from a MS. of M.R.Ry. Boḍḍapāṭi Vēṅkaṭēśvara Rao Gāru of Ramaṇapūḍi, Gudivāda taluk, Kistna district.

కపిలగోసంవాదము.

KAPILAGŌSAṀVĀDAMU.

This is the same work as the one described under R. No. 309 *ante* By Koṇḍubhaṭṭa

Contains apparently the fourth Āśvāsa incomplete.

(ఇం-ఇం.)—

నాల్గవయాశ్వాసమునందలి కొంతభాగము కావచ్చును. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇది త్రై.క్యా. ఆర్. నె 309 దున వర్ణింపఁబడిన గ్రంథమే.

R. No. 511.

Paper. 8¼ × 5¼ inches. Foll. 44. Lines, 22 on a page. Mode of writing not good and not correct. In fair condition.

Purchased in the year 1917-18 from M.R Ry Niḍadavōlu Sundaram Pantulu Gāru of Vizagapatam.

(*a*) పురుషోత్తమశతకము.

PURUṢOTTAMAŚATAKAMU.

Foll. 1*a*—8*b*. Fol. 8*b* is left blank.

A centum of stanzas in praise of Puruṣōttama. By Puṇḍarikākṣa. Complete.

Beginning:

ఉ. ధాతను సృష్టికిఁ స్థితికి దైత్యవిభేదిని సంహారక్రియఁ
భూతపతిఁ సృజించి వలుపోకలఁబోయెడి నీదుమాయ నా
థా ! తవపాదభక్తులను దప్పక ప్రోచునుగానిదుష్టమా
నీతలుచేయదెప్పుడును శ్రీపురుషోత్తమ దేశికోత్తమా.

End:

ఉ. మోక్షఫలప్రదాతవని మ్రొక్కులు వేయుమ్రొక్కి యాకృతిన్
మోక్షముకోరి నీకొసఁగి పుణ్యుఁడనైతిని నేను బుండరీ
కాక్షుఁడ నేటిదాసుఁడను ఘన్నగునర్చయమంత్రిపుత్త్రుఁడన్
శిక్షకుఁడన్ భవత్కృపను శ్రీపురుషోత్తమదేశికోత్తమా.

ఉ. శ్రీకరబ్రహ్మవిష్ణుశశిశేఖరముక్తిప్రదాకరాకరా
నాకనివాసశత్రుగణనాశకరాఘనచంద్రశేఖరా
ప్రాకటపాదభక్తిభవబంధవిమోచకరాగుణాకరా
శ్రీకనకాద్రిధీరస్థిర శ్రీపురుషోత్తమదేశికోత్తమా.

(వి-వి.)—

సమగ్రము. జిల్గువ్రాఁత. తప్పులున్నవి. శైథిల్యము కలదు. గ్రంథపాతము లేదు.

శివస్తుత్యాత్మకమగు నీ వృత్తపద్యశతకమును బుండరీకాక్షుఁడను నాతఁడు రచియించెను.

(*b*) పావులూరిగణితము.

PĀVULŪRIGAṆITAMU.

Foll. 9*a*—35*b*.

The leaves are of different size.

This is the same work as the one described under R. No. 505. By Pāvulūri Mallanna.

Contains the 3rd, 4th, 6th, 7th and 9th Vyavahāras. Foll 35*b*—44*b* contain mathematical problems composed apparently by a different author.

(వి-వి.)—

అసమగ్రము. తృతీయప్రకీర్ణకము, చతుర్థత్రైరాశికము, షష్ఠక్షేత్రగణితము, సప్తమఖాతగణితము, నవమసువర్ణగణితము—ఇవి మాత్రము గలవు. తృతీయప్రకీర్ణకగణితము మొదలు నవమసువర్ణగణితమునకుఁ బైఁబడి కొంతగ్రంథము గలదు. వ్రాఁత మంచిదే. తప్పులున్నవి. శైథిల్యపాతములు కలవు.

ఇది డి. క్యా. ఆర్. నె. 505 రున వర్ణింపఁబడినది. ఇందుఁ గడ పటఁ గొన్ని గణితవిషయములను దెలుపు పద్యములు. "సీ. శ్రీధాన్య పురనాథ ! శృంగారసాగర ! విన్నపంబవధారు విభవచంద్ర !" ఇత్యాది సంబోధనలుగల యవి యుండుటచే నిందు భిన్నరచనముగూడ కొంత చేరినట్లు తోఁచుచున్నది.

R. No. **512**.

Palm-leaf. 16 × 1⅝ inches. Foll. 265. Lines, 6 on a page. Mode of writing, fair but contains mistakes. In good condition.

Presented in 1917-18 by M.R.Ry. Nellūri Subrahmaṇya Śāstri Gāru, Andraṅgi, Kistna district.

(*a*) मूलस्तम्भपुराणम्—आन्ध्रटीकासहितम्.

MŪLASTAMBHAPURĀṆAM with Telugu meaning.

Foll. 1*a*—103*a*. Fol. 103*b* is left blank.

See the Sanskrit part of the catalogue.

(*b*) విశ్వకర్మపురాణము (వచనము).

VIŚVAKARMAPURĀṆAMU. (Prose).

Foll. 104*a*—265*a*. Fol. 265*b* is left blank.

A treatise written in colloquial prose and dealing with the origin and account of Viśvakarma as found in the Nāgara khaṇḍa (R. No. 291) of the Skānda Purāṇa. The name of the author is not known.

Complete.

Beginning:

శ్రీ మహాదేవుండగు మహాదేవుని వామ్యాదయంబున జగన్మాతగు పార్వతీసాష్టాంగదండప్రణామంబు గావించి లేచి కరంబులు మొగిడ్చి వికసితవదనారవిందయై కాలంబులకు కారణకర్తలైన మూర్తిత్రయంబును, దదీయాంతర్గతంబైన యీ విశ్వప్రపంచంబును ప్రళయకాలంబును నేవిధంబునం గలిగియుండె నమ్మతం బెట్లు పుట్టె నంతయుం దెలియ నానతియవలయునని విన్నవించిన నద్దేవుండు.

End:

యీ మహావచనకావ్యంబు లోకశ్లాఘ్యంబై
పంచముఖ జనితులైన పంచాననద్విజుల కులాచారవిస్తారవర్ణిత శైవాచార

సంపన్నత్వంబును గలిగి, విశ్వప్రపంచకర్తృత్వంబుగలిగెరి. యిది వేద శ్రుతివాక్యంబులు తథ్యంబని మార్కండేయమునివరుల కానతిచ్చిన కథాక్రమంసంపూర్ణము.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాఁత యొకతరబడిగానున్నది. తప్పులున్నవి. గ్రంథపాతశైథిల్యములు లేవు.

ఇందు విశ్వకర్మ జననాదిచారిత్రమిట్లు వచనరూపమున వర్ణింపఁబడినది. (ఆర్. నె 294 రు చూ.) కర్తఎవ్వరో ? వ్యావహారికభాష.

R. No. 513.

Paper. 10¾ × 9¼ inches. Foll. 157. Lines, 20 on a page. Mode of writing, good and fairly correct. In good condition.

Transcribed in the year 1918-19 from a Ms. of M.R.Ry. Gurujāḍa Vēṇkaṭarāmadās Pantulu Gāru of Vizianagaram, Vizagapatam district.

(c) సీమంతినీ పరిణయము.

SĪMANTINĪPARIṆAYAMU.

This Prabandha is composed with a view to point out of the efficacy of observing certain vows on Mondays in a specified month and is based on the story found in the Brahmōttarakhaṇḍa of the Skānda Purāṇa. The author is Penumalla Sōmanāmātya, son of Nīlayamantrin of Bhāradvājagōtra and disciple of Ellanārādhya. He was a minister of the prince Pūsapāṭi Tammabhūpāla. He states that he was induced to write this work by the eulogy of some of his learned friends who described his genealogy, and stated that he was a descendent of Pillalamarri Pinavīrabhadra, author of the Jaiminībhārata, etc. It is further stated that the Pillalamarri family lived at Penumerlla and was therefore called after the latter name.

Complete in 5 Āśvāsas excepting a few stanzas in the prefatory portion.

Beginning:

. . . . ను
త్తమవటుంబు గృహంబు చేసిన జగత్కల్యాణపుంధాత్రిని
త్యమహేంద్రాది సువర్ణ సర్వ శుభదోదంచత్కృపాతారక
యాగమవాక్యస్తుత లక్ష్మితోడగును మత్కార్యక్రియాసిద్ధికిన్.

సీ. కౌండిన్యగోత్రజు ఘనుఁడైన కేదార
గురు పౌత్త్రు నయగారికుల పవిత్రుఁ
పార్వతీహృదయేశ పదపద్మపూజనా
పరుఁడైన విశ్వేశగురుని పుత్త్రుఁ
బరమ పాతివ్రత్యభవ్యసద్గుణ కదం
బకు నారమాంబకుఁ బ్రాణనాథుఁ
వినయభూషణుఁడైన వీరభద్రగురుండు
శాశ్వతకీర్తి విశ్వేశ్వరుండు
ననఘ కేదారగురుఁడు లింగనయు ననఁగ
వెలయు పుత్త్రులు సేవింప నలరుచున్న
శైవశాస్త్రరహస్య విజ్ఞానచతురుఁ
బ్రస్తుతించెద నెల్లనారాధ్యవరుని.

* * * *

ఉ. నన్నయభట్టుఁ గావ్యరచనాచణుఁ దిక్కన సోమయాజి వి
ద్వన్నుతు నెఱ్ఱప్రెగ్గడను ధన్యుని నాచనసోముఁ గీర్తి సం
పన్ను హుళిక్కి భాస్కరుని బమ్మెర పోతకవీంద్రశేఖరున్
సన్నుతిసేతు వారికగుణామహిమంబు లభించు కోరికన్.

* * * *

సీ. వినుత భరద్వాజమునిరాజగోత్రశే
ఖరుఁడను పిల్లలమఱ్ఱి గాదిరాజు
పినవీరు నన్వయంబున జనించిన గుణో
న్నతుఁడు నీలయమంత్రి నందనుఁ డనఁ
జిరపుణ్యసాధన శ్రీశైలమందిర
భ్రమరాంబికావధూప్రాణనాథు
మల్లేశ్వరస్వామి మహనీయ కరుణావ
లోకంబు గాంచిన లోకనుతుఁడు.
సకల సుకవిజనానందజనకమధుర
నవ్యతర కావ్యకల్పనా నల్పయోగ
సర్వసర్వంసహాధిపాస్థానచిరయ
శోఘనుఁడ సోమమంత్రీంద్ర సుకవి నేను.

* * * *

సీ. గీ. మోహానుండు భారద్వాజమునివరుండు.

* * * *

సీ. కవివర్ణనీయుఁ డాగాదిరాజు వివేక
ఘనుఁడు పిల్లలమఱ్ఱియను పురమున
నధివసించుటఁ జేసి యాపేర విఖ్యాత
మై ప్రకాశించె నయ్యన్వయంబు
మహనీయకీర్తి నమ్మంత్రిశేఖరుఁ డంతఁ
దన ధర్మసతియందుఁ దగినయట్టి
సంతతి లేదన్న చింతాభరముఁబూని
యతి ధైర్యసంపన్నుఁడౌటకతన
శివునిఁగూర్చి తపంబు నేఁజేసి పుత్త్రి
రత్నములఁ గాంతునన్నట్టి యత్నమూఁగని
యాత్మగృహమున నన్నదానాది కార్య
భరము సోదరవర్గముపాలనుంచి.

* * * *

సీ. గీ. ఇక్కడికి దక్షిణంబున నొక్కశైల
గుహ దనరు నందులోపల మహిమమూర్తిఁ
దేజరిల్లెడు భారతీతీర్థులన్న
యతివరుం డాశ్రితవ్రాతహితకరుండు॥

సీ. ఆ యతీంద్రునకు సహస్ర వర్షములపై
నెనమనూఱబ్దంబు లిచటఁ జనియె
మతిమంతులయినట్టి మనుజోత్తములకైన
నొనరింపఁడతఁడు మంత్రోపదేశ
మతనిసన్నిధికి నీవఱిగి సాష్టాంగప్ర
ణామంబు చేసి నానావిధములఁ
ప్రార్థించి యమ్మహాబాహు చిత్తమునందుఁ
గరుణపుట్టించి యేకరణినైన
మంత్రముపదేశమైవచ్చి మాగృహమున
భద్రకాళీయుతంబుగాఁ బ్రమదమొప్పు
నున్న నన్ను విలోకించి యుచితరీతి
నియమయుక్తిఁ బ్రపత్తిచే నిలిచితేని.

* * * *

క. ఆ గాదిరాజు వనిత మ
హాగుణవతి పరమసాధ్వి యన విశ్రుతయా

నాగాంబరూపలీలా
భోగాఢ్యులఁ గవలవారిఁ బుత్త్రులఁ గాంచెన్.

క ఘనుఁ డందులోన రెండవ
తనయుఁడు వీరేశ్వరుఁడు తాన యగుటచే
జనియించు సమయముననే
జను లెల్ల నుతింప నొకకుజడ ధరియించెన్.

సీ. అతిలాలితాకారు లాకుమారులు పెద
    వీరభద్రుఁడు పినవీరభద్రుఁ
డన్న నామములచే నధిక ప్రసిద్ధులై
    యభివృద్ధి గాంచి రనంతరమునఁ
బెదవీరభద్రుఁడు పృథివీశనుతకార్య
    దక్షుఁడై కర్ణాటధరణి కరిగి
వాసిగా రాయసింహాసనమ్మున నుండి
    యధికులౌ రాయదాయాదులకును
మఱియు డెబ్బదివేల సామంతులకును
    బానెయధికారియై మహాస్థానులందు
సకల మంత్రి వరేణ్యులు సన్నుతింప
భూనుతంబైన కీర్తి విస్ఫూర్తిఁ గనియె.

సీ మహనీయ పిల్లలమఱ్ఱివంశభవుండు
    గాదిరాజసుతుండు ఘన యశుండు
వీరేశ్వరుని యవతారమే యితఁడంచు
    జను లెన్నఁదగిన సౌజన్యశాలి
పినవీరభద్రుండు పిన్నప్రాయము నందు
    నఖిలశాస్త్రంబులు నభ్యసించెఁ
గాళిదాసాది సత్కవులకు హెచ్చుగా
    బహుకావ్యవిరచన ప్రౌఢిఁ గాంచె
వాణి యిల్లాలుగాఁ గవిశ్రేణి కెల్లఁ
బృథుతరాశ్చర్యకరమైన బిరుదుపూనెఁ
దుహిన గిరిరాజ రామసేతువులనడుమ
నితని కెనయైన కవివరుం డెందుఁ గలఁడు.

సీ. అవతారదర్పణం బన్న కావ్యముఁ జేసె
    నారూఢి నారదీయంబు పలికె

మహనీయమగు మాఘమాహాత్మ్యము రచించె
శాకుంతలము చెప్పె సరసఫణితి
నొక్కరాతిరియందు నొనరించె మధురవా
క్ప్రౌఢిచే జైమినిభారతంబు
లలితమా మానసోల్లాస సారంబన్న
కబ్బంబు భాషించె నబ్బురముగ
మఱియు బహురూపకావ్య నిర్మాణనిపుణుఁ
డగుచు నుతిగాంచె సకలదిగంతరములఁ
గు కవిజనగర్వ తిమిర సంకోచకృత్ప్ర
భాతరవియైన పినవీరభద్రసుకవి.

గీ. భాగ్యనిధియైన పినవీరభద్ర సుకవి
కాత్మజులు సంభవించి రుదారమతులు
ఘనుఁడు వీరన్నయును జగద్గణ్యపుణ్య
ధనుడుఁ మల్లేశ్వరుండన్న ధర్మపరులు.

సీ. మహనీయతేజుఁడా మల్లేశ్వరుం డంతఁ
దన కార్యదక్షతాఘనతఁ జూచి
మెచ్చి యాకటకేంద్రుఁ డిచ్చిన పెనుమళ్ల
యన్న గ్రామమునందు నధివసించె
నాఁటనుండి తదీయ నామంబుచేత న
య్యన్వయంబు ప్రకాశమందుచుండె
నట్టి మల్లేశ్వరుం డనవద్యసుగుణసం
పన్నుఁడైనట్టి వీరన్నమంత్రి
రూపమదనుండు సోమేశ్వరుండు నన్న
సుతులనిద్దఱ భువనవిశ్రుతులఁగాంచె
వారలిరువురు సౌభ్రాత్రవర్తనమున
నుత్తమచరిత్రమునఁ గీర్తినొందిరందు.

సీ. అగ్రజుండైన వీరన్నవంశమున సం
భవమందె సర్వనామాత్యమౌళి
యమ్మంత్రివరుఁడు పెద్దాంబాఖ్యయౌ ధర్మ
సతియందు నల్గురు సుతులఁగాంచెఁ

పెదబసవయ్యయుఁ జినబసవయ్యయు
నమ్మన తిమ్మన యన్నవారి
నా నలుగురిలోన నతిగుణాఢ్యుఁడు సోమ
నామాత్యమౌళి భావమ్మకాంత
యందు ఘనుఁడైన నర్సనామాఖ్యుఁగాంచె
నతఁడు మతిశాలియనెడు(నైన) వెంకాంబయనెడు
వెలఁదినుద్వాహమై యభివృద్ధిఁగాంచు

* * * *

సీ. జయవాటికాపురాశ్రయాన్మైన దుర్గాంబ
కృపఁగాంచెనే నృపాగ్రేసరుండు
మాధవవర్మతీమాధవో తమవంశ
భూషణుండయ్యెనే భూభుజుండు
కరినారిహృదయభీకర మన్నెసులాను
బిరుదంబు పూనె నే నరవరుఁడు
సకలయాచకుల యాశాపూర్తినొనరించు
నతిదానశూరుఁడే యవనినేత
భువనవర్ణితుఁడైన యాపూసపాటి
తమ్మభూపాలకుని సమ్ముఖమ్మునందు
మంత్రివై తద్దయాసుధామయకటాక్ష
మహిమఁ గాంచితివయ్య సోమప్రధాన.

* * * *

క. అనుచు సభాసదులందఱు
వినయంబునఁ బలుకునట్టి విశదోక్తులచే
మనమున నత్యానందముఁ
గని యిట్లువచించితిఁ బ్రకాశితబుద్ధిఁ.

సీ. మును నామనంబున జనియించె నొక నవ్య
కావ్యంబు రచియించు కౌతుకంబు
సరసులైనట్టి యీసభ్యులు పలుకు వా
క్యముల చందంబును నట్టిదయ్యె
స్కాండపురాణంబునందు బ్రహ్మోత్తర
ఖండంబునందు విఖ్యాతమైన

సీమంతినీనామ సీమంతినీమణి
చారిత్ర మంథ్రభామనురచించి
యాప్రబంధంబు శ్రీ పర్వతాగ్రభూమి
యందు భ్రమరాంబతోఁగూడ నలరుచున్న
యట్టిమల్లేశ్వరునకు సమర్పణంబుఁ
జేసినసమస్తశుభములుచెందుననుచు.

End:

వనమయూరము. నీలగళనీరనిధి నిశ్చలనిషంగా
కాలశశిమౌళి కరభావితకురంగా
శూలధరకుండలిత సుందరభుజంగా
హాలహాలభోజన వృషాధిపతురంగా.

Colophon:

ఇది శ్రీశైలనివాస భ్రమరాంబాసమేత మల్లేశ్వర కృపాపాత్ర భారద్వాజగోత్రపవిత్ర సకలసుకవిస్తుత్య సోమనామాత్య ప్రణీతంబైన సీమంతినీకల్యాణంబను మహాప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము సంపూర్ణము.

గ్రంథాంతమున నీక్రింది పద్యములున్నవి :—

సీ. అచలాత్మజామనోహారియౌ శృంగారి
పరమోత్తమాంగుఁడై పరగుబాణ
కంజాతనేత్రుఁడై కడునొప్పు దేవుండు
హారిదంబరాభిఖ్య నలరు భోగి
ఘనగోత్రధర్మంబు కరమువాయని శూరుఁ
డాగ్యాభిపూజ్యుఁడైనట్టి మేటి
శుచి వసుదాకారగశోభగల్గు మహాత్ముఁ
డఖిలజగద్వంద్యుఁడైన ఘనుఁడు
అమ్మహాదేవుఁ డీశ్వరుండైన రాముఁ
డఖిల శుభములొసంగ బెంపలరు ధరణిఁ
బూతసద్గుణపేటి శ్రీ పూసపాటి
గోత్రజాచ్యుతరామ రాట్కుంజరుండు.

శా. కల్యాణాస్పదమౌ తదాజ్ఞఁ గడువేడ్కన్ వ్రాసెఁ బెంపొప్పఁగా
సల్యాసూను కృపావిభూతిని దుదాశ్వాసంబు సీమంతినీ

కల్యాణంబునఁ గాళ్లకూరికులుఁ డాఖ్యన్ సూరనార్యుండు మాం
గల్యాధిక్యత మార్గశీర్ష సితపక్ష ద్వాదశిన్ శార్వరిన్.

(వి-వి.)—

కృత్యారంభ పద్యభాగము కొంత కొఱఁతగా గ్రంథమెల్లఁ గలదు. వ్రాఁత చక్కనిది. తప్పులంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

సీమంతినీకళ్యాణమను పేరుగల యయిదాశ్వాసముల యీ ప్రబంధమున సోమవాసర వ్రత మాహాత్మ్యము వర్ణింపఁబడినది. గ్రంథకర్త పెనుమళ్ల సోమకవి. నీలయమంత్రి కొడుకు. భాగద్వాజ గోత్రుడు ఎల్లనారాధ్యుని శిష్యుఁడు. పూసపాటి తమ్మభూపాలుని యొద్ద మంత్రిగా నుండినవాఁడు. ఆప్తులగు విద్వాంసులు కృతి రచింపఁ దన్నుత్సాహపెట్టి వంశాదివర్ణనము చేయఁగాఁ దాను గృతి రచించినట్లీతఁడు చెప్పుకొన్నాఁడు. జైమినీభారతాది కృతికర్తయగు పిల్లలమఱ్ఱి పినవీరన యీతని వంశమునకుఁ బూర్వుఁడని యిందుఁగలదు. పిల్లలమఱ్ఱివారే పెనుమళ్లలో వసించుటచేతఁ బెనుమళ్లవారనఁ బరగిరట! ఇందలి వంశవర్ణనమునుబట్టిచూడ నీగ్రంథకర్త యీ పినవీరనకుఁ బెక్కుతరములు తర్వాతివాఁడగుచున్నాఁడు. శృంగార శాకుంతలమునందుఁ బిల్లలమఱ్ఱి వీరన కాశ్యపగోత్రుఁడని స్పష్టముగాఁ జెప్పఁబడియున్నది. భారద్వాజ గోత్రుఁడగు నీతఁడా పినవీరన వంశమువాఁడగుననుట విశ్వాస్యము గాకున్నది. మఱియు, డిస్క్రిప్టివు క్యాటలాగు నె 14 రు నఁ గల ప్రాఁత తాటియాకు పుస్తకము ముఖపత్రమున వ్రాయఁబడిన గాదిరాజు వంశక్రమముతో నిది సరిరాకయున్నది.

ఈ ప్రతికి మాతృక పూసపాటి అచ్యుతరామరాజుగారి యాజ్ఞ చొప్పునఁ గాళ్లకూరి సూరనార్యునిచే వ్రాయఁబడినది. ప్రత్యాశ్వాసాంతమునను నాతఁడా యచ్యుతరామరాజుగారిని బొగడుచుఁ బద్యములను రచించి చేర్చియున్నాఁడు.

R. No. 514.

Palm-leaf. $14\frac{3}{4} \times 1\frac{3}{8}$ inches. Foll. 161. Lines, 5 on a page. Mode of writing, not good and not correct. In good condition.

Purchased in 1918-19 from M.R.Ry. Tennēṭi Nārāyaṇa Śāstri Gāru of Nandabalaga, Vizagapatam district.

* * * *

నీలకుంతలావిలాసము.

NĪLAKUNTALAVILĀSAMU.

Foll. 1—130 *a* Fol 130 *b* left blank.

A Prabandha narrating the story of Nīlakuntalā who was married to Rāmarāja. He is said to have become a Śaiva devotee but his unfaithful wife accused a Śaiva devotee named Munnūri Chikkaya of misconduct. Her wickedness was however exposed at the end but all attained salvation by the grace of God Śiva. The author is Tunagāla Nīlakaṇṭha kavi, son of Nīlaya and Mallanna.

Complete in three Āśvāsas.

Beginning :

సీ. . . . . . .
కాయల రుచులతోఁ గలసి పెనఁగ
సురభిపికస్వరస్ఫూర్తి వీణారవ
లీల . . . నల్లికలు గాఁగ
కెంపుల పనుల ముక్కెఱ సొంపు కెమ్మోవి
పసల మాటు . . పల్బసలు సేయ
తాటంకముల ధగద్ధగలు చెకుఱుల జగా
జిగికి నచ్చికలు బుచ్చికలుపడఁగ
గీ. నలఘువేణి ఘుమంఘుమితానురాగ
పుష్పగంధేచ్ఛ దాసాన పుష్పలిడ్వ
తానగానానుకూల వీణాను మోద
వాదనాస్వాదయా వాణి నేఁ దలంతు.

* * * *

End :

చ. గగనధునీతరంగవాంత కంకణలోల జటాకటాహజి
హ్మగకులరాట్కళాభరణ వార్ధినిషంగ వృషారుహాధగ
ద్ధగితసుధాంగ నిర్మలసుధాకరఖండకలాప హైమవ
న్నగతనయాప్రసన్నవదనాబ్జ నభోమణి దేవతాగ్రణీ.

* * * *

కరకమలకురంగా గర్వితానంగభంగా
పరిహృతసురబాధా భైరవస్వామినాథా !

Colophon :

ఇది శ్రీమన్మహేశ్వర కరుణాకలి[తాష్టద్రసోచిత] కవితాసామ్రాజ్య
గురులింగజంగమారాధన తునగాల నీలయాహ్వాయ సుపుత్త్ర మల

మాంఖాగర్భ పేటికారత్న స్వరూప నీలకంఠ నామధేయ ప్రణీతంబైన నీలకుంతలావిలాసంబను మహాశృంగార ప్రబంధంబునందుఁ ద్వితీయాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదికాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథ పాతములు లేవు.

నీలకుంతలావిలాసమను మూఁడాశ్వాసముల యీ శృంగార ప్రబంధమున రామరాజను నాతఁడు నీలకుంతలయను నొక రాజస్త్రీని వివాహమాడుటయు, నొక శివయోగిచే నాతఁడు శైవదీక్షఁగొని తలారి రామయ్యయను పేరఁ బరగుటయు, నతనిభార్యయగు నా నీలకుంతల దుశ్చారిత్రమువలన మున్నూరి చికరాయయనునాతని శివభక్తి మాహాత్మ్యము వెల్లడి యగుటయు, నంతమున నందఱు శివలోకప్రాప్తులగుటయు నను కథలు వర్ణింపఁబడినవి. కర్త తునగాల నీలకంఠకవి. తండ్రి నీలయ.

(*b*) శ్రీ ముఖలింగశతకము.

ŚRĪMUKHALIṄGAŚATAKAMU.

Foll. 131*a*—14*th* 2 *b*.

A centum of stanzas in the Kanda metre eulogizing God Śiva worshipped as Śrīmukhaliṅga; by Amalāpurapu Sanyāsi kavi.

Complete in 108 stanzas.

Beginning:

క. శ్రీకర కపర్దనిహిత ని
శాకర సుగుణాకరా నిషంగీకృత ర
త్నాకర సన్మునిలోక వ
శీకర కరుణాంతరంగ శ్రీ ముఖలింగా! ౧.

క. అసమప్రజ్ఞుఁడ కవివ
ర్యసమాజహితుండ భాస్వదమలాపురవం
శ సముద్భూతుఁడ సన్న్యా
సి సమాఖ్యుఁడ నన్నుఁ బ్రోవు శ్రీ ముఖలింగా. ౨.

End:

క. చిందములఁ గుందముల నర
నిందములన్ నగు యశమున వెలసిన దొర నా
డెందమలరింపు మదవద
రిందమ కౌతుకమెసంగ శ్రీముఖలింగా!

క. శ్రీ శ్రీముఖలింగాభిధ
శతకము పెంకెకులవార్ధి శశి మురుమళ్లా
ఖ్యతనూజుఁడు రామస్వా
మి తగం బఠియించె బుధులు మేలని పొగడన్.

అని యిట్లు గ్రంథాంతమునఁ గలదు.

(వి-వి.)—

సమగ్రము. ౧౦౮ కందపద్యములు. వ్రాఁత మంచిదికాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

శివస్తుత్యాత్మకమగు నీశతక మమలాపురపు సన్న్యాసికవిచే రచియింపఁబడినది.

(*c*) పంచముఖేశశతకము.

PAÑCAMUKHĒŚAŚATAKAMU.

Foll. 143*a*—151*b*.

A centum of stanzas in the Kanda metre eulogizing God Siva worshipped in the sacred Shrine at Sālūr. The author is Amalāpurapu Sannyāsi kavi.

Complete.

Beginning:

క. శ్రీరమ్యగిరికుమారీ
నారీమణిచిత్తచోర నాగాధిప కే
యూరా జగదాధార య
పార కృపారసనివేశ పంచముఖేశా! ౧.

క. పురశాసన సాలూరి
పురసంతతఖేల సకలబుధలోలా నూ
పురహాతకృతదర్వీకర
పరమకృపారసనివేశ పంచముఖేశా! ౨.

End.

క. పురణింపఁగ మహాదమలా
పురకుల సన్న్యాసిరచిత భూరిశతకముఁగ
స్ఫురణన్ గైకొను కరుణన్
పరమకృపారసనివేశ ! పంచముఖేశా !

(వి-వి.)—

సమగ్రము. ౧౦౨ పద్యములు. వ్రాఁత మంచిదికాదు. శైథిల్య పాతములు లేవు. తప్పులున్నవి.

"పరమకృపారసనివేశ పంచ ముఖేశా" యను మకుటముగల యీ శతకమున సాలూరున నెలకొన్న యీశ్వరుఁడు స్తుతింపబడియెను. కర్త అమలాపురపు సన్న్యాసికవి.

(*d*) గౌరీరమణశతకము.

GAURĪRAMAṆAŚATAKAMU.

Foll. 152*a*—161*a*. Fol. 161(*b*) is left blank.

A centum of stanzas in the Kanda metre in praise of God Śiva. The author's name is not known.

Complete in 101 stanzas.

Beginning:

క. శ్రీ లక్ష్మీనాథప్రియ
హాలాహాలభక్ష దేవతారివిపక్షా
బాలశశాంకకళాధర
శైలాసనగేంద్రరమణ గౌరీరమణా. ౧.

End:

క. కాళియరిపుసఖ లాలా
జాలముగా నీదుకథలు చదువు జనములన్
హాలాహలావన మొనరింతురు ?
శైలాసనగేంద్రశరణ గౌరీరమణా. ౧౦౧.

(వి-వి.)—

సమగ్రము. ౧౦౧ పద్యములు. వ్రాఁత మంచిదికాదు. తప్పులున్నవి. శైథిల్యపాతములు లేవు.

ఈ కందపద్యశతకము శివస్తుత్యాత్మకము. కర్త యెవ్వరో ?

R. No. 515.

Paper. 11 × 8¾ inches. Foll. 119. Lines, 20 on a page. Mode of writing good but not quite correct. In good condition.

Transcribed in 1918-19 from the Ms. of His Highness Sītala Rāmasubba of Wadwan.

శాకుంతలము.

ŚĀKUNTALAMU.

This Prabandha narrates the story of the marriage of Śakuntalā with Dusyanta as found in the Mahābhārata and Kāḷidāsa's Śākuntala. The author is Pillalamarri Pinavīrabhadra, son of Gādayāmātya of Kāśyapagōtra The work was dedicated to Cillara Vennāmātya. The work is also called Śrngāraśākuntala. His other works are Avatāra darpaṇamu, Nāradīyamu, Māghamāhātmya, Mānasōllāsasāra, Jaiminī-bhārata.

Complete in 4 Āśvāsas.

Beginning:

శా. శ్రీవత్సాంకుఁడు భక్తవత్సలుఁడు లక్ష్మీప్రాణనాథుండు రా
జీవాక్షుండు సమస్తభూతభువన క్షేమంకరానేకరూ
పావిర్భావుఁడు వాసుదేవుఁ డనుకంపావాసుఁడై దాన వి
ద్యావిఖ్యాతుని మంత్రివెన్నని నితాంత శ్రీయుతుం జేయుతన్.

సీ. గీ. పృథివి కవతంసమణియైన చిత్రగుంట
తానకంబుగ నవతారమైనవాఁడు
భైరవస్వామి సకలసంపదల నొసఁగి
మనుచుఁ జిల్లర వెన్నయామాత్యవరుని.

*　　　　*

క. ఇట్టులమగుమతి భారత
ఘట్టమునకు నడవ యచ్చుఁగట్టిన కవితా
పట్టాభిషిక్తు నన్నయ
భట్టోపాధ్యాయుఁ దలఁచి పరమప్రీతిన్.

గీ. ఉభయకవిమిత్రు నత్యంతశుభచరిత్రుఁ
ఘానుసమతేజుఁ గొమ్మయప్రభు తనూజు

సుకృతవిభ్రాజిఁ దిక్కనసోమయాజిఁ
బ్రణుతబహుదేశకవిరాజిఁ బ్రస్తుతించి.

సీ. నన్నపార్యుఁడు (ని?) ప్రబంధప్రౌఢవాసనా
సంపత్తి సొంపు పుట్టింప నేర్చుఁ
దిక్కనయజ్వ వాక్సూక్తికామోదంబు
చెలువుఁ గర్ణముల వాసింప నేర్చు
నాచిరాజుని సోము వాచామహత్త్వంబు
సౌరభంబులు వెదచల్ల నేర్చు
శ్రీనాథభట్టు భాషానిగుభంబుల
పరిమళంబులఁ గూడఁ బఱచ నేర్చు
మహితగుణశాలి పిల్లలమఱ్ఱివీర
నార్యుఁ; డాయింటఁ బైతామహంబగుచును
వెలయుచున్నది నేఁడు కవిత్వలక్ష్మి
యఖిలసత్కవినికరంబు నాదరింప॥

క. ఆ సుకవిచేత శివభజ
నాసకునిచేతఁ గాశ్యపాన్వయుచేతన్
భాసురనవకవితాల
క్ష్మీసదనునిచేత వలయుఁ గృతిచెప్పింపన్.

మ. అని సాధ్వీమణి నాగమాంబకును విద్యాభారతీజాని గా
దనకుం బుత్రుని వీరభద్రపదపద్మధ్యానశుద్ధాంతరం
గుని నన్నుం బిలిపించి లోనఁ దనకోర్కుల్సందడింపంగ మ
న్ననదైవారఁగ గారవించిపలికెన్ గంభీరవాక్ప్రౌఢిమన్.

సీ. రచియించినాఁడవు రమణీయవాగ్రీతి
నవతారదర్పణం బభినవముగఁ
బలికినాఁడవు తేటపడఁ జేసి నారదీ
యము సత్కవిశ్రేణి యాదరింపఁ
జెప్పినాఁడవు శేముషీ విశేషంబున
మాఘమాహాత్మ్యంబు మంజుభణితిఁ
గావించినాఁడవు ఘనబుద్ధి మానసో
ల్లాససారము సముల్లసితశయ్య

భారతీతీర్థయతిసార్వభౌమగురు కృ
పాతిశయలబ్ధ కవితావిభూతి గల్గి
గారవముగాంచినాఁడవు కవులచేత
విమల వాటూకి నిర్నిద్ర ! వీరభద్ర !

గీ. కలదు చాలంగఁ బ్రేమ నీవలన నాకు
వేడ్కనడిగెదఁ గవులెల్ల వేడ్కపడఁగ
షట్సహస్రకులోద్భవసచివులందు
సుకృతిఁగాఁ జేయు నాకొక సుకృతిఁ జేసి ॥

* * * *

సీ గీ. భారతప్రోక్తకథ మూలకారణముగఁ
గాళిదాసుని నాటకక్రమము గొంత
తావకోక్తికి నభినవ శ్రీవహింపఁ
గూర్చిఁ గృతిసేయు నాకు శాకుంతలంబు.

* * * *

సీ. పంటనృపకౌసుభములకుఁ బాలవెల్లి
కదనజయలక్ష్మి తొలుచూలు గన్నతల్లి
విపులభుజదర్పగర్విత విమతరాజ
రాజి హృద్భల్లి ధర సోమరాజుపల్లి

క. ఆ నగరము పైతామహ
మైన నిజస్థానముగ సమంచితలక్ష్మీ
దానొంది మంత్రిమేడన
జానుగ భజియించె సప్తసంతానములన్.

క. అ మేడన మంత్రికి సా
ధ్వీమణి మాచాంబకును శ్రుతిత్రయముగతిన్
రామత్రయంబు పోలిక
నాముష్యాయణులు గలిగిరనుపమ తేజుల్.

* * * *

(చిల్లర యెఱ్ఱయ, వెన్నయ, నాగరాజు).

క. ఆ నాగసచివధీమణి
శ్రీనాయకుఁ డిందిరను వరించిన కరణిన్

మానవతీతిలకముఁ బ్ర
ధీవినుతగతిఁ బోతమాంబ వివహంబయ్యెన్.

ఉ. ఆ పురుషావతంసమున కాసుచరిత్రున కుద్భవించి రు
ద్దీపితకీర్తి వెన్నయయు ధీనిధి మేడనయున్ సమస్తవి
ద్యాపరమేష్ఠి యాదెనయు ధార్మికుఁ డెల్లనయున్ సుధానుస
ల్లాపుఁడు వీరభద్రుఁడును లాలిత నీతికళాధురంధరుల్.

* * * *

సీ. విలసితంబైన కావలి వెన్నమారాధ్య
మణిదత్తమగు శైవమంత్రశక్తి
సమధికస్ఫూర్తితో శాశ్వతైశ్వర్యబీ
జంబైన శంభుపూజాఫలంబు
ప్రమథాధిపతిఁగూర్చి భక్తితోఁగావించు
సోమవారవ్రతసుకృతగరిమ
యన్నమాంబిక కంధరాంతరంబునఁ జాల
శోభిల్లు మంగళసూత్రలక్ష్మి
సకలసౌభాగ్యములకును సాధనములుఁ
గారణంబులుఁ దగు బోధకములుగాఁగ
సచివసంఘంబులోనఁ బ్రశస్తిగాంచె
విశ్వనుతకీర్తి చిల్లర వెన్నమంత్రి.

* * * *

క. కౌండిన్యగోత్రునకు ను
ద్దండాహితసచివమతి లతాదాత్రునకున్
ఖండితచింతామణికిఁ బ్ర
చండ వచోవిభవ విష్ణుశయ్యాఫణికిన్.

క. అన్నాంబికాసమంచిత
హృన్నలినాదిత్యునకు మహీదివిజానీ
కౌన్నత్యునకును జిల్లర
వెన్నామాత్యునకు సతతవిస్తుత్యునకున్.

End:

సతతసుకృతభాజా సంతత శ్రీబిడౌజా
క్షితిజనసురభూజా చింతితత్యాగభోజా
ప్రతినవరవితేజా ! భవ్యభాషాపరాజా
హతవిమతసమాజా యన్నమాంబామనోజా !

Colophon:

ఇది శ్రీభారతీతీర్థగురుచరణకరుణాలబ్ధ సిద్ధసారస్వత పవిత్ర గాదయామాత్యపుత్ర యారాధితామరవీరభద్ర పిల్లలమఱ్ఱి పినవీరభద్ర ప్రణీతంబైన శాకుంతలశృంగారకావ్యంబునందు సర్వంబును జతుర్థాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పులంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

శృంగార శాకుంతలమను పేరుగల యీ నాల్గాశ్వాసముల రసోత్తర ప్రబంధము భారతాభిజ్ఞాన శాకుంతలములనుబట్టి రచియింపఁబడినది. ఇందు శకుంతలాదుష్యంతుల చరిత్రము వర్ణితము. గ్రంథకర్త పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి. గాదయామాత్యుని కొడుకు. కాశ్యపగోత్రుఁడు. కృతిపతి చిల్లర వెన్నామాత్యుఁడు. విశేషముల కుదాహృత పద్యములఁ జూచునది. ఇతని యితరకృతులు అవతారదర్పణము, నారదీయము, మాఘమాహాత్మ్యము, మానసోల్లాససారము, జైమినీ భారతము.

R No. 516.

Paper. $8\frac{1}{4} \times 5\frac{3}{8}$ inches. Foll. 83. Lines, 28 on a page. Mode of writing, fair but not quite correct. In good condition.

Purchased in the year 1918-19 from M R Ry Peṇḍyāla Vēṅkaṭasubrahmaṇya Śāstri Gāru of Masulipatam, Kistna district.

భానుమతీపరిణయము.

BHĀNUMATĪPARIṆAYAMU.

This Prabandha in four Āśvāsas relates the story of the marriage between Sahadēva, the younger brother of Yudhisṭhira, and Bhānumatī, daughter of Śrī-Kṛṣṇa's paternal uncle. The author of the work is Reṇṭūri Raṅgarāja, son of Cinaraṅganāmātya of Śrīvatsagōtra.

Complete; but some stranzas in the prefatory portion are wanting.

Beginning:

ఉ. శ్రీమహితాత్మహస్తసరసీజగతంబగు వెన్నచే మనః
కోమలరీతిచేతనులకున్ దగఁజూపి రటత్కటీతటీ

సీమ సువర్ణఘంటికలచేఁ బ్రకటంబుగఁ జాటునట్టి నా
స్వామిని బాలకృష్ణుఁ గడుఁ జక్కని ముద్దులతండ్రిఁ గొల్చెదన్.

* * * *

End:

శా. ఆశాగూఢతరప్రతాప నృపరాజస్థాపనాచార్య పూ
ర్వాశాధీశ్వరభోగమాధవ తదీయారాధనాకల్ప త
ద్గోశుంభద్ఘనకీర్తి రాజిత మహాక్రూరారిసంహార భూ
మీశాశాసితలోకసారసమ సామ్రాజ్యశేషోల్లస . . .

Colophon:

ఇది శ్రీరామచంద్రసాంద్రకృపారసపరిపాకలబ్ధ కవితామాధురీధురీణ శ్రీవత్సగోత్రపవిత్ర రెంటూరిచినరంగనామాత్యపుత్ర సౌజన్యవిధేయ రంగరాజనామధేయ ప్రణీతంబైన భానుమతీపరిణయంబను మహాప్రబంధంబునందు సర్వంబును జతుర్థాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము; కాని యవతారికయందుఁ గొంతభాగము లేదు. వ్రాఁత యొకతీరుగా నున్నది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

నాల్గాశ్వాసముల యీ ప్రబంధమున శ్రీకృష్ణుని పిన తండ్రి కూఁతురగు భానుమతికిని యుధిష్ఠిరసోదరుఁడగు సహదేవునకును జరిగిన వివాహకథ వర్ణింపఁబడినది. కర్త రెంటూరి రంగరాజు. చినరంగనామాత్యుని పుత్త్రుఁడు. శ్రీవత్సగోత్రుఁడు.

R. No. 517.

Paper. 10¾ × 9¼ inches. Foll. 36. Lines, 20 on a page. Mode of writing, fair but incorrect. In good condition.

Transcribed in the year 1918–19 from the Ms. of M.R.Ry. Vaḍḍādi Vēnugōpālabhūpati Gāru of Māḍugu'a, Vizagapatam district.

తుపాకిశాస్త్రము.

TUPĀKIŚĀSTRAMU.

A treatise dealing with the Mantras to be repeated and the medicines to be used in discharging the gun effectively. The herbs required for treating certain diseases chiefly connected with the humour, technically known as Vāta, are also mentioned.

Complete.

Beginning:

కోవెలచెక్క వర్ణావాలతో రోటవేసి కుమ్మి మరగబెట్టి నాళంలో పోసి ఘుడియవుంచి వెలిపివేసి ఆపిప్పి పొగవేసేది। ఈ తుపాకిని దుప్పిని వేసినా, గొఱ్ఱెనువేసినా నెమలినివేసినా మసరుబడితే యీ కడుగు కడిగితేతీర్పు.

End:

పైత్యకుష్ఠు బగ్గెలువున్నవాళ్లకు అవుషధం బావంచులు నీళ్లనూరి గచ్చకాయలంతేసి మాత్రలు ఇచ్చేది. పైని గేదెచల్లరాసి నూరి నాన బెట్టి రాసేది. కుదురును.

తంటెపువిత్తులు చల్లతోనూరి లోపలికి యిచ్చేది. పైకి గాడిద గణపవేళ్లు పల్లేరువేళ్లు నూరి రాసేది. నీళ్లతో మర్దనా ఇచ్చా

తుపాకివిద్య సంపూర్ణం.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత యొకతీరుగానున్నది. తప్పులున్నవి. శైథిల్యము లేదు.

ఇందు, తుపాకిప్రేల్చుటకు సాధకబాధకములగు మందులు మంత్రాలు పెకుర్కొలిందున్నవి. కడపట వాతాదిరోగములకుఁగొన్ని మూలికల క్రియలు వ్రాయఁబడియున్నవి.

R. No. 518.

Paper. 10¾ × 9¼ inches. Foll. 37. Lines, 20 on a page. Mode of writing, good but not correct. In good condition.

Transcribed in the year 1918–19 from a Ms. of M.R Ry. S. Vēnkaṭasubrahmaṇyam Gāru of Dvārakatirumala, Ellore, Kistna district

గుత్తెనదీవిరామాయణము.

GUTTENADĪVIRĀMĀYAṆAMU.

The story of the Rāmāyaṇa is herein described in the form of songs. The author's name is not known. This was dedicated to Āñjanēya (monkey warrior) worshipped in the shrine at Guttenadīvi.

Complete.

Beginning :

కాంభోజి రాగము—ఆదితాళము.

శరణుశరణుదేవా మహానుభావా శరణు.

పరమాత్మా ఓ పరమదయాకర కరుణించవేమమ్ము

కారుణ్యసాగర ॥ శరణు ॥

౧ జనలోకమునకును వే చనుదెంచిమీరు ఘనుఁడౌ దశరథుని గర్భమునందు జనియించి మీకోరిక జయమందఁగాను చనియారావణ్ణి జంపుదునన్న మీకు ॥ శరణు

౨ రావణ కుంభకర్ణాదులు మించి దేవతలనుబట్టి తెచ్చి బంధించి వేవేలవిధముల వేఁడిన మించి ఆ విధమున సురలకానతిచ్చినమీకు ॥ శరణు

౩ అని యిట్లు దివిజులు అందఱు మీరు వనచారులై రావలెనన్నారు పరఁగ శేషుని సోదరుఁ గమ్మన్నారు హరుని గుత్తైనదీవి హనుమంతుఁ గమ్మన్న మీకు॥ శరణు శరణు ॥

End :

శంకరాభరణము.

౧ దశకంఠుఁడనిలోన ధరనుగూలఁగఁజూచి దిశలెల్లఁ గొనియాడఁగా—దశరథతనయుఁడు ధనువు ఎక్కుడించి విశదంబుగా నిలిచెఁగా.

౨ హతశేషులైన దానవులెల్ల రావణుని సతిఁగాంచి రావేళను—చతురుఁడైన రాఘవులచే నీపతి మృతినొందె నీవేళనూ.

* * * *

౪౯ తెగువతో అగ్నిహోత్రుఁడు వచ్చి స్వామితో
తగదయ్య రఘునాయకా !
ముదితేశా డగ్నిలో మంతురాకృపలేక (?)
ముందువెనుక చూడకా.

౫౦ అతివేగమున దశరథుఁడొగి సుతునితో
హితవుగా దనిపలికెనూ !
వెతబొందుచున్నభూసుత నేలుకొ ఁటేను
హితవుమాకనిపలికెను.

౫౧ అంతాపుష్పకమెక్కి అవనిజతో స్వామి
యెంతోవేడుకగాను

అంతా గుత్తెనదీవి హనుమంతుగోలువగా
సంతోషమునఁ దర్లెను.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చక్కనిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

గేయరూపముగా నిందు రామాయణకథ యెల్ల వర్ణింపఁబడినది. కర్తపేరు తెలియదు. ఈ గ్రంథము గుత్తెనదీవి హనుమంతునకంకితము చేయఁబడినది.

R. No. 519.

Paper. 11 × $10\frac{1}{8}$ inches. Foll. 187. Lines, 20 on a page. Mode of writing, fair but incorrect. In good condition.

Transcribed in the year 1918-19 from a MS. of M.R.Ry. Koṭikalapūḍi Cina Kōdaṇḍarāmayya Gāru, Bobbili, Vizagapatam district.

శ్రీరంగమహామాత్మ్యము.

ŚRĪRAṄGAMĀHĀTMYAMU.

This is the same work as the one described under R. No. 418 *ante*. By Katta Varadarājakavi.

Complete.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చెడ్డదికాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు

ఇది ఆర్. నెం 418 రున వర్ణితమైన గ్రంథమే.

R. No 520.

Paper. 8 × $6\frac{1}{4}$ inches. Foll. 158. Lines, 21 on a page. Mode of writing, good but not correct. In good condition.

Presented in the year 1918-19 by M.R.Ry. A. Raṅgasvāmi sarasvati Gāru, Triplicane, Madras.

(*a*) శకుంతలాపరిణయము.

ŚAKUNTALĀPARIṆAYAMU.

Foll. 1*a*-76*b*.

This is the same work as the one described under R. No. 140 *ante*. By Rēvaṇūri Vēṅkaṭārya.

Complete.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చక్కనిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది ట్రై. క్యా. ఆర్. నె 140 రున వర్ణితమగు గ్రంథమే.

(b) హరిశ్చంద్రోపాఖ్యానము.

HARIŚCANDRŌPĀKHYĀNAMU.

Foll. 77*a*—158*b*.

This is a Prabandha in five Āśvāsas describing the story of Hariścandra, who became famous for his adherence to truth in spite of severe trials. The author is Śaṅkarakavi, son of Rēcanāmātya of Kauṇḍinyagōtra. As the work here is imperfect, extract will be given in the Des. Cat. of Tel. MSS

Complete.

Except without the few stanzas in the prefatory portion.

(వి-వి.)—

గ్రంథారంభపద్యములు కొన్ని కొఱతగా గ్రంథమెల్లఁగలదు. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది శంకరకవి రచియించిన హరిశ్చంద్రోపాఖ్యానము.

R. No. **521.**

Palm-leaf. 14⅝ × 1⅜ inches. Foll. 77 Lines, 7 on a page. Mode of writing, good and correct In good condition.

Purchased in the year 1918-19 from M.R.Ry. Ballamūḍi Dakṣiṇāmūrti Śāstri Gāru, Chicacole, Ganjam district.

కవిజనాంజనము.

KAVIJANĀÑJANAMU

This is a commentary on the grammatical treatise Āndhraśabda cintāmani of Nannayabhaṭṭāraka. The author is Kimmūri Narasiṁharāju, son of Bucciraju and Sannamāṁba of Parāśaragōtra. The commentator states that Bālasarasvati's commentary is brief and proposes to write exhaustive comments. He also refers to Ahōbalapaṇḍita, another commentator on the Āndhraśabdacintāmaṇi.

Complete.

Beginning:

శా. శ్రీసీతాసతివామభాగమున సంశ్లేషించి యుండంగఁదా
నాసాకేతపురీవరంబునను బ్రాసాదాచలాగ్రంబు పై
నాసీనుండయి చంచలాసహిత కాలాంభోధరం బోయనన్
భాసిల్లుం బతినావయిన్ ఘనకృపావర్షక్రియంజూపుతన్.

శా. శ్రీకిమ్మూరికులాబ్ధిచంద్రుఁడను బుచ్చిక్ష్మేంద్రపుత్త్రుండ వా
ణీకారుణ్యకటాక్షలబ్ధ కవితానిర్యత్ప్రకాశుండ న
స్తోకాంధ్రామర వాగ్విదుండ నరసక్ష్మోణీశుఁడన్ సన్నమాం
బాకుక్షిప్రభవుండ రాఘవపదాబ్జాతార్చనాసక్తుఁడన్.

* * * *

గీ. ప్రాస్వముగఁ డీక బాలసారస్వతుండు
చేసెదానికి నేను విశేషముగను
గవిజనోక్తులు లక్ష్యము ల్గాఁగఁజేతుఁ
గవిజనాంజన మనెడి వ్యాఖ్యానమొకటి.

* * * *

శ్లో. విశ్వశ్రేయః కావ్యం తదదోషౌ పరిశ్కృతౌ చ వాగర్థౌ
సా వాగ్యా రసవృత్తిః సార్థో హి రసో యథాతథం కవిభిః॥

టీక. కావ్యమ్. కావ్యము, విశ్వశ్రేయః = సర్వధర్మములలో శ్రేష్ఠము, 'నానృషిః కురుతే కావ్య' మన్నాఁడుగనుక, 'యతేర్ద్వష్టిః కవేర్వచః' అన్నాఁడు గనుకనున్ను పవిత్రమును.

End:

శ్లో. అత్వాదితత్సమానామివ దేశ్యానాం క్రియాపదానాం స్యాత్ ।
వర్ణాగమో విశేషః పురుషేష్వశేషు చాపి వచనేషు ॥

టీక దేశ్యానాం = దేశ్యములైనటువంటి, క్రియాపదానాం = క్రియాపదములకు, తత్సమానామివ, తత్సమక్రియలకువలెను, అత్వాది = అత్వము మొదలయిన కార్యము, స్యాత్ = అవును, ప్రోచుచున్నాఁడు ప్రోవఁగలఁడు ప్రోచెన్—చూచెను, చూడఁడు, చూచును ఇత్యాది బహువచనములయందును విశేషవర్ణాగమము చూచేది.

Colophon.

ఇది శ్రీరామచంద్రపాదారవిందపూజాపవిత్ర శ్రీమత్పరాశర గోత్ర శ్రీసన్నమాంబా బుచ్చిధరాధిపపుత్త్ర బలారిగజ సింహశ్రీనరసిం

హ రాజసింహ విరచితంబైన కవిజనాంజనంబను నాంధ్రశబ్దచింతామణి వ్యాఖ్యానంబునందు క్రియాపరిచ్ఛేదము సంపూర్ణము.

గ్రంథాంతమందిట్లున్నది :—

“ ఈ యాంధ్ర వ్యాకరణము కాళయుక్తి సం॥ శ్రావణ బహుళ బుధవారం సరికి వల్లముడి వెంకన్న ఆత్మార్థం వ్రాసితి నేను ”

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

కవిజనాంజనమను పేరుగల యీ యాంధ్రశబ్దచింతామణి వ్యాఖ్యానమునకుఁ గర్త కిమ్మూరి నరసింహరాజు. బుచ్చిరాజు కొడుకు. బాలసరస్వతి కృత వ్యాఖ్యానము చిన్నదిగానున్నదని యీతఁడీ వ్యాఖ్యను విరివిగా రచించెనట! ఈతఁడ మోయాఖల పండితునిఁ జేరొ్కను చున్నాఁడు.

R. No. 522.

Paper. 11½ × 1⅝ inches. Foll 63. Lines, 20 on a page. Mode of writing, fair but in correct In good condition.

Transcribed in the year 1918-19 from a MS. of M.R.Ry. C. Subrahmaṇya Śāstri Gāru of Vizagapatam.

గౌతమీమాహాత్మ్యము.

GAUTAMĪMĀHĀTMYAMU.

This Prabandha describing the religious importance and holiness of the river Gōdāvarī is a Telugu rendering of the six Adhyāyas of the Sanskrit Gautamīmāhātmya occurring in the Brahmāṇḍa Purāna. The author is Tādūri Kṛṣna Śāstri, son of Rāmacandrārya of Parāśaragōtra. The work was dedicated to Pālatēṭi Appayamantri.

Complete in three Āśvāsās.

Beginning:

ఉ. శ్రీరమణీపతిప్రియుఁడు శీతధరాధరకన్యకోరు వ
క్షోరుహమండలీమహితకుంకుమయుక్తభుజాంతరుండు నీ
హారకరావతంసుఁడఖిలామరసన్నుతుఁడీశుఁ డెప్పుడుం
గూరిమి పాలతేటికులకోవిదునప్పయమంత్రి నేలుతన్.

సీ. గీ. సరసచెలువొంద వైశాఖపురమునంద
మితధిషణుఁడు మద్గురుఁడు సన్నుతబుధుండు
మంగళగిరివంశాబ్ధిహిమాంశుఁడైన
నారసింహార్యునకు వందనములొనర్తు.

గీ. సంస్కృతాంధ్రప్రబంధాదిసరసకవిత
రచితభవ్యహృదయుఁడురురమ్యశిష్య
నలినలేశుఁడు (?) కవిరాడ్జనార్దనాఖ్యు
డౌమదగ్రజునకు వందనము లొనర్తు.

సీ. శ్రీపరాశరగోత్ర సింధుసుధాకర
సర్వవిద్యాపారచారుహార
చిత్రగుప్తకుల పవిత్రత్రయార్షి ప్ర
వరహారమందారశరశరచ్ఛ
రదదరతారతారకపురందరకరి
వరయశస్సారభూవరసభాని
రంకుశ తాడూరి రామచంద్రార్య స
త్పుత్త్ర పండితకవి మిత్రభాను
రాంధ్రగీర్వాణభాషారహస్యవేద్య
సకలవిద్వత్కవీశ్వరస్వాంతరంజ
నైకకవనాఢ్య శ్రీరమణాంఘ్రిపద్మ
మధుకరా కృష్ణశాస్త్రి విబుధవరేణ్య !

*   *   *

సీ. శ్రీరాజసింహుల శీతాంశువంశ్యుల
సఖ్యము చేసెనే సత్యసంధు
డభవవంశస్థులై యలరుశ్రీవిక్రమ
దేవుకార్యములలోఁ దేజరిల్లె
నేమంత్రి శేఖరుండెన లేని భాగ్యభో
గ్యాయుతుండయ్యె నేఘనగుణుండు
శ్రీబెలగాంపురీ క్షితినాథునకు జమీ
దెచ్చియిచ్చిన మంత్రిధీరుఁడెవ్వఁ

డతఁడు సర్వకళాతతి హితవిధుండు
వీరవిశ్వంభరావనీవిభునిమంత్రి
వడఁడు ఘనతరపార్వతీపురనివాసుఁ
డలరెనప్పయమంత్రీంద్రుఁడనఁగ మఱియు.

* * * *

క. అలఘాయమాంబవలన స
లలితతనూజులను ముప్పురను గనికుతుకం
బలరవిలసిల్లెనప్పయ
ఫలితంబగు కల్పతరువు భంగిధరిత్రిన్.

End:

సీ. గౌతమీజననము గౌతమాహల్యవి
లాసము చంద్రకల్మషహరణము
శ్రమణికి మోక్షప్రదమహత్త్వమును గశ్య
ప బ్రహ్మచరితము బ్రాహ్మణుఁడగు
వృద్ధుని సుతుఁడయి వెలయుసుమిత్రుని
మాతృసంగమనాఘ మండలహర
మునుజదివించిన వినిన వ్రాసినఁజది
వినజనులకు మహాపృజినహరము
గౌతమీస్నాన ఫలము స్వర్గానుభవము
కల్గుహరిహరబ్రహ్మలోకములు గల్గు
దివ్యమణిమయ సౌధముల్ దీప్యమాన
మైన భాగ్యముల్ గలును మానిచంద్ర !

Colophon:

ఇది శ్రీమద్బ్రహ్మశ్రీబగళాముఖీకరుణానిరీక్షణసంలబ్ధ సరస కవితాసామ్రాజ్యధురంధర ఘనయశోబంధుర గీర్వాణాంధ్రాద్యష్ట భాషాకవిత్వమందిర పరాశరగోత్రపవిత్ర తాడూరు రామచంద్రార్య పుత్త్రి బుధజనమిత్ర కృష్ణశాస్త్రినామధేయ ప్రణీతంబైన గౌతమీ మాహాత్మ్యంబను పుణ్యచరిత్రంబునందుఁ దృతీయాశ్వాసము.

సీ. భాసుగశ్రీకంచిభట్ల శేషయహస్త
కమలదత్త మహిత గౌతమీ మ
హత్త్వసంహిత విధాత్రిండపురాణ సం
సితసౌరభాషాల సితవిశేష

ఫలితషడధ్యాయములు ధన కనకా_ప్త
వైశాఖపట్టణ వరమునందు
సారస్వతులు వరుసగఁ గాన్యకుబ్జులు
మైథిలులుత్కళులు మఱియు గౌడు
లనెడి గౌడద్విజులలో విలసితచిత్ర
గు_ప్తకులజుఁడు పాలేటికులపవిత్రుఁ
డప్పయామాత్యుఁడొసఁగిన నాంధ్రకృతిని
జేసెఁదాడూరు కృష్ణశాస్త్రి కవిచంద్ర (?)

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతయంత మంచిదికాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

గౌతమీ మాహాత్మ్యమను పేరుగల మూఁడాశ్వాసముల యీ ప్రబంధమున గంగయే గౌతమియనియు, భాగీరథియనియు ద్విధావిభాగముఁ జెందుటయునందు మొదటి భాగమగు గౌతమీగంగ గౌతమమునిమూలమున భూమిపయిఁ బొటుటయు మొదలగు వృత్తాంతమును, దన్మాహాత్మ్యమును నిందువర్ణింపఁబడినవి. ఇది బ్రహ్మాండపురాణమందలి యాఱధ్యాయముల సంస్కృతగ్రంథమునకుఁ దెలుఁగుసేఁత. కర్త దాడూరి కృష్ణశాస్త్రికవి. కృతిపతి శిష్టు కరణమగు పాలేటి యప్పయమంత్రి. ఉదాహృత గ్రంథ భాగముఁజూచునది.

R. No. 523.

Paper.—$10\frac{7}{8} \times 9\frac{1}{4}$ inches. Foll. 24. Lines, 20 on a page. Mode of writing, good and correct. In good condition.

Transcribed in the year 1918–19 from the printed book obtained through M.R.Ry. A. Rangaswāmi Sarasvati Gāru of Triplicane, Madras.

సోమదేవరాజీయము.

SOMADĒVARĀJĪYAMU.

A historical poem describing the incidents relating to the kings of the Kākatīya dynasty including Pratāparudra. The author is Kūcimañci Jagga kavi, the brother of Timmakavi. This was composed and

dedicated to God Śrī Kṛṣṇa at the instance of Mandapāṭi Nārāyaṇarāju who is stated in the work to be a descendant of Pratāparudra. The author's other works are Candrarēkhāvilāpa and Subhadrāpariṇaya.

Breaks off in the 2nd Āśvāsa and wants the prefatory portion

Beginning:

సీ. శ్రీశైలమునకుదీచిప్రదేశమునఁ గృ
ష్ణాగౌతమీమధ్యభాగమునను
దండకారణ్యంబు దనరు నప్పుణ్యవ
నాభ్యంతరమున మహర్షిసేవి
తంబై హిడింబాశ్రయంబు గన్పట్టు న
కఁడికి నీశాన్యభాగంబునందు
హనుమద్గిరియనంగ నచలేంద్రమొకఁటి
తనరారు దేవగంధర్వయక్ష
సిద్ధవిద్యాధరాది ప్రసిద్ధదివిజ
గణవిహారస్థలంబై యఖర్వలీలఁ
జెలఁగి తన్మధ్యమున సిద్ధసేవ్యుఁడగుచు
నెలమి నలరొందు సిద్ధేశ్వరేశ్వరుండు.

Colcphon:

మందపాటి నా
రాయణధారుణీవర నిరంతరపూజిత పాదపంకజా !

* * * *

ఇది శ్రీమజ్జగన్నాథదేవ దివ్యకృపాలబ్ధ సారసారస్వతవైభవ కూచి మంచి గంగనామాత్యతనూభవ సమగ్రకవితాకళామేదుర తిమ్మకవీంద్ర సోదర నిఖిలవిద్వజ్జనవిధేయ జగన్నాథనామధేయ ప్రణీతంబైన సోమ దేవరాజీయంబను మహారాజచరిత్రంబునందుఁ బ్రథమాశ్వాసము సమా ప్తము.

Beginning: (of the second Aśvāsa.)

క. శ్రీకాకతిరుద్రాన్వయ
నాకాధిప మందపాటి నారాయణ ధా
త్రీకాంత హృదయకమల
ప్రాకారనివేశ సత్యభామాధీశా.

End:

మ. అని వారించిన రాజపుత్త్రులపుడత్యంతత్వరంబోయి యా
జననాథాగ్రణిఁ గాంచి యిట్టులనిరో సర్వంసహాధీశ ! చో
రునిరానీయక వెస్రఁ జేసికొని ధీరుల్ గుండబ్రహ్మయ్యగా
రనివార్యస్థితినున్నవార లిపు డాహా సాహసప్రక్రియన్.

వ. అని విన్నవించినవిని యారాజు గుండబ్రహ్మయ్యగారనిరా
వించి చోరునిమ్మని యడిగిన వార లా . . . .

(వి-వి.)—

అసమగ్రము. కృత్యవతరణిక లేదు. కథారంభమునుండి ద్వి
తీయాశ్వాసమునఁ గొంతదాఁక గలదు. వ్రాఁత చకఁనిది. తప్పులు
లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

సోమదేవరాజీయమను పేరుగల యీ చరిత్రగ్రంథమునఁ గాకతిప్ర
తాపరుద్రవంశము వర్ణింపఁబడినది. కృతికర్త కూచిమంచి జగ్గకవి.
కూచిమంచి తిమ్మకవి తమ్ముఁడు. చంద్రరేఖావిలాప సుభద్రాపరిణయ
ములకుఁ గర్త. మందపాటి నారాయణరాజుగారి ప్రేరణమున నీకృతి
కృష్ణున కంకితము చేయఁబడినది. ఆ నారాయణరాజుగారు కాకతి
ప్రతాపరుద్రునివంశమువాఁడుగా నిందుఁ జెప్పఁబడినాఁడు.

R. No. 524.

Paper. $10\frac{7}{8} \times 9\frac{1}{4}$ inches. Foll. 21. Lines, 20 on a page. Mode of writing, fair but incorrect In good condition.

Transcribed in the year 1918-19 from a MS. of M.R.Ry. Paravastu Vēṅkaṭaraṅganāthācārya Swāmi Ayyavārlu Gāru of Vizagapatam.

సుధాతరంగము.

SUDHĀTARAṄGAMU.

Herein is contained a Telugu commentary on the last two stanzas of the Gaṇitapāda of Āryabhaṭa's mathematical work in Sanskrit, dealing with Kuṭṭikāra or proportionate division. The commentator, Koṭikalapūḍi Kōdaṇḍarāmakavi puts 24 questions and then answers them with quotations from the Līlāvati, the Bhaṭapradīpikā, etc. Probably the author commented on the whole of the Āryabhaṭīya. The date of he commentary is given as Śaka 1766.

Beginning:

అథద్వాత్రింశత్త్రియత్రింశత్సూత్రాభ్యాంకుట్టీకారగణితమాహ.

ఆర్యాద్వయమ్ :—

అధికాగ్రభాగహారం ఛింద్యాదూనాగ్రభాగహారేణ
శేషపరస్పరభక్తంమతిగుణ మగ్రాంతరేక్షిప్తమ్
అథఉపరిగుణమంత్య యుగూనాగ్రభాజితే శేషమ్
అధికాగ్రఛేదగుణం ద్విచ్ఛేదాగ్రమధికాగ్రయుతమ్.

టీకా. ఈ కుట్టీకారగణితమందుఁబడ్డ ప్రశ్నలు. ౧ ప్రశ్న. యీ మూలసూత్రానకు వ్యాఖ్యానం యేలాగు! ౨ వ ప్రశ్న. యెంతోగాని అజ్ఞాతమైన విభాజ్యరాశిని ౨౯ చేత పాలుకొనంగాను అగ్ర ౧౨ ఉన్నది. ఆ విభాజ్యరాశినె ౩×౨ చేత పాలుకొనంగాను అగ్ర అనగా శేషం ౧౦ ఉన్నది. ఆ యజ్ఞాతమయిన యవి భాజ్యరాశియెంతో ఆసంగతమున్ను గుణలబ్ధులప్రకారమున్ను సమవల్లీకుట్టకంమీద చెప్పవలసినది.

End:

౨౪ యిరవైనాలుగో ప్రశ్నకు ఉత్తరం. ఈ కుట్టకారశబ్దానకు అర్థం యేమంటే అంటే "కుట" ధాతువకు "ఛేదనం" అర్థం కాబట్టి అటువంటి ఛేదమును చేసేది కనుక కుట్టకారమని అనిపించుకుంటుంది.

*

Colophon:

ఇతి కొటికలపూఁడి కోదండరామ విరచితాయాం సుధాతరంగాఖ్యార్యభటీయాంధ్రభాషాకృత వ్యాఖ్యాయాంగణిత పాదస్సంపూర్ణః.

"శాలివాహనశకం ౧౭౮౮" అని కలదు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యొకతీరుగానున్నది. తప్పు లున్నవి.

ఇందార్యభటీయగణితమందలి కుట్టీకారగణితమును దెలుపు రెండార్యావృత్తములకు దెనుఁగు వ్యాఖ్యానము, ఆగణితసంబంధములైన యిరువదినాల్గు ప్రశ్నములును వాని కుత్తరములును గలవు. లీలావతి, భటప్రదీపిక మున్నగు సంస్కృతగణితగ్రంథములనుండి ప్రకరణానుసారముగా నుదాహరణములు చూపఁబడినవి. దీని రచయిత కొటికలపూఁడి కోదండరామకవి. వీరినిగురించి ఆర్ నె 532,533 రులు చూచునది. ఈతఁడార్యభటీయమునకంతయునిట్లు వ్యాఖ్యానముచియించెనట.

R. No. 525.

Palm-leaf 15¾ × 1¼ inches. Foll 54. Lines, 8 on a page. Mode of writing, good but incorrect. slightly injured.

Presented in 1918-19 by M.R.Ry. Daṇḍemrāju Sūryabhagavānulu Pantulu Gāru, Vizianagaram.

మత్స్యపురాణము.

MATSYAPURĀṆAMU.

A Telugu rendering in the Prabandha form of the Viṣṇudharmōttarakhaṇḍa of the Matsyapurāṇa by Haribhaṭṭāraka, son of Timmamāmba and Rāmavidvānmaṇi of Bhāradvāja gōtra. This work was dedicated to God Śrīraṅganātha. A reference may also be made to R. No. 411 regarding the poet.

Breaks off in the 5th Āśvāsa.

Beginning :

ఉ. శ్రీకమనీయ గండయుగచిత్రిత కుంకుమపత్రవల్లికా
లోకన హర్షసంయుత విలోచను నబ్జభవాదిదేవతా
నీక కిరీటదివ్యమణినిర్మలకాంతి పరీతపాదభూ
షాకలితుఁ రమావరుని సన్నుతిసేతు ననేకభంగులన్.

గీ. సకలవైష్ణవధర్మప్రశస్తముగుచు
నంధ్రభాషను విరచితంబైనయట్టి
విష్ణుధర్మోత్తరము లోకవిశ్రుతముగఁ
బ్రేమతోడుత హరికి నర్పింపఁబూని.

* * * *

శా. భారద్వాజసగోత్రసంభవుఁడ నాపస్తంబుఁడన్ దిమ్మమాం
బారాజద్వరగర్భసంభవుఁడ రామబ్రహ్మసురానేక జ
న్మారూఢాధిక పుణ్యలబ్ధహరినామాంకాత్తసత్పుత్త్రుఁడన్
శ్రీరామావర పాదపద్మయుగళీ-చింతాసమాయుక్తుఁడన్.

క. ఈరీతి గోత్రనామాం
కారూఢుఁడ నయిన యేను యత్నముతోడన్
శ్రీరంగపతిఁ గృతీశ్వరుఁ
గా రయమునఁ బాదుకొల్పి కౌతుకమొదవన్.

సీ. ఆయురారోగ్య నిత్యైశ్వర్యములు గలి
విభవంబుతో ధాత్రి వెలయుకొఱకు
ధనమునకై నరాధముల సన్నుతి సేయఁ
బొడమిన పాపముల్ చెడుటకొఱకు
హృదయంబు లక్ష్మీశు పదపంకజములందు
నిశ్చలభక్తితో నిల్చుకొఱకు
రౌరవాదులఁ బాసి రయమున వైకుంఠ
సదనంబునకు వేడ్కఁ జనెడుకొఱకు

బరమవైష్ణవజనులెల్లఁ బ్రస్తుతింప
మత్కృతంబయ్యె హరికథామాన్యమగుచు
నుత్తమంబగు విష్ణుధర్మోత్తరంబు
రంగనాథున కర్పింతు రాణమెఱసి.

Colophon:

ఇది శ్రీహనుమత్కటాక్షలబ్ధ వరప్రసాద సహజసారస్వత చంద్రనామాంకరామ విద్వన్మణికుమార అష్టఘంటావధాన పరమేశ్వరహరిభట్టారక విరచితంబైన మత్స్యపురాణ ఖండంబగు విష్ణుధర్మోత్తరంబునందుఁ జతుర్థాశ్వాసము.

End.

గీ. నేఁటి కుపవసించి నీగృహంబున నిల్చి
పుండరీకనయనుఁ బూజసేసి
పారసందు వేడ్కఁ ఫలరూపపారణ
చేసి చనెడువాఁడు సేమమలర॥

వ. అని విప్రవరుండు పలికిన విని వనితాలలామ యిట్లనియె.

క. ధరణీసురేంద్ర మాకుం
గురువవు దయచేసి నీవు గోచరముగ శ్రీ
హరివాసర వ్రతక్రమ
మురవడి వినుతింపవలయు నొదవిన వేడ్కన్.

వ. అని సవినయంబుగాఁ బలికిన సుగం . . . .

(వి-వి.)—

ఆదినుండి యయిదవయాశ్వాసమునఁ గొందాక గలదు. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. ఎలుకకాటుచేఁ గొంత శైథిల్యమేర్పడినది. గ్రంథపాతములు గలవు.

మత్స్యపురాణమందలి దగు విష్ణుధర్మోత్తరఖండమునకిది తెలుఁగు. కర్త హరిభట్టారకుఁడు. భారద్వాజగోత్రుడు. తిమ్మమాంబా రామవిద్వన్మణులకుఁ గుమారుఁడు. ఈకృతి శ్రీరంగనాథస్వామి కర్పింపఁబడినది. ఈ కవినిగూర్చి ఆర్. నెం 411 దు చూచునది.

R. No. 526.

Palm-leaf. 14¾ × 1¼ inches. Foll. 36, Lines, 6 in a page. Mode of writing, good and fairly correct. Slightly injured.

Purchased in 1918-19 from M.R.Ry. Tennēṭi Peda Sannyāsi Śarma of Nandabalaga, Vizagapatam District.

కాళిందీకల్యాణము

KĀLINDĪKALYĀṆAMU.

This is the same work as the one described under R No. 443 *ante.* By Tumurāḍa Pāpakavi.

Complete.

(వి-వి)—

సమగ్రము. వ్రాఁత బాగుగానున్నది. తప్పులంతగా లేవు. శైథిల్యమించుకగలదు. గ్రంథపాతములు లేవు. ఇది ఆర్. నెం 443 దున వర్ణితమైన గ్రంథమే.

R. No. 527.

Palm-leaf. 10 × 1¼ inches. Foll. 93. Lines, 6 on a page. Mode of writing fair and fairly correct. In fair condition

Purchased in 1918--19 from M.R.Ry. Tennēti Peda Sannyāsi Śarma Gāru of Nandabalaga, Vizagapatam District.

లక్ష్మీనృసింహచరిత్రము.

LAKṢMĪNṚSIṀHACARITRAMU.

A Prabandha narrating the story of the incarnation of God Viṣṇu as Narasiṁha (man-lion) and the greatness of four of the shrines wherein Nṛsiṁha is worshipped, viz., Ahōbala, Haraṁpāpa, Kṛtasauca and

Simhasaila. The autnor is Kaṭṭamūri Kāmēśvarakavi of Kāśyapasa gōtra, son of Sāmbamūrti. The work was dedicated to God Śiva.

Breaks off in the third Āśvāsa and wants a few stanzas in the begininng of the first Āśvāsa.

Beginning.

. . . . రార్థసం
హరణధురీణతా నిపుణులై ఘనవృత్తిసురీతిహీనులై
సరసవచోవిలాసగతి సంగతు లేవియు లేక సత్కృతిన్
విరతులెఱుంగ కేని కుకవిప్రకరంబులఁ జెప్ప నేటికిన్.

సీ. ఎవ్వాని జనకుఁ డద్రీశజాధిప పదా
    లంబనాతిస్ఫూర్తి సాంబమూర్తి
ఎవ్వానిమాత వాగిందిరాగిరిసుతా
    ఖండగుణాలంబ కొండమాంబ
భ్రాత లెవ్వానికి రామలక్ష్మణసముల్
    రామలక్ష్మణ లక్షణాఢ్యలాఖ్య
లెవ్వానిఘనగోత్రమిలఁ గాశ్యపము సుప
    విత్ర మాపస్తంబ సూత్రయుతము
నట్టి శంకరదివ్యపాదారవింద
వందనానంద సేవనానందవృత్తిఁ
గట్టమూరికులుండ సత్కవిహితుండ
మహితకామేశ్వరాఖ్యా సమంచితుండ.

*   *   *   *

మ. హరిభక్తాగ్రణియైన ధీరమతి ప్రహ్లాదప్రకారంబు శం
    కర వాణీశులు శ్రీనృసింహుని సుదీక్షాయుక్తిఁ బూజించుటల్
    నరసింహుండిలఁ గుప్తుఁడై మరల లీలారీతిఁ గన్పట్టని
    ర్జరసన్మాన్య పురూరవాఃచరిత పూజాపద్ధతుల్ సెప్పుమా.

Colophon:

ఇది శ్రీమదుమామహేశ్వర పాదారవింద నిష్యందమాణ మరందల హరీసమాస్వాదన రోలంబాయమానమానసవైభవ సాంబశివ తనూభవ సకలసుకవీశ్వరవిధేయ కామేశ్వరనామధేయ ప్రణీతంబైన లక్ష్మీనృసింహ చరిత్రంబునందు ద్వితీయాశ్వాసము.

End:

మ. లలినిర్మాల్యము లూడ్చి దేవనిలయాలంకారముల్ జేసి ని
శ్చలుఁడై శ్రీహరిముందటన్ నిలిచి భాస్వన్మంత్రరాజంబు ను
జ్జ్వలరీతిన్ జపియించి పంచకలశస్థాపనంబుం గావించి ది
క్కులబంధించి మహాపక్షియుతలసత్కుంభస్థ తోయంబులన్.

(వి-వి.)—

తొలిఁపద్యములుకొన్నితప్ప మూఁడవ యాశ్వాసమునఁ గొంతదను కఁగలదు. వ్రాఁత యొకతీరుగానున్నది. తప్పులు మెండుగాలేవు. శైథిల్యగ్రంథపాతము లంతగాలేవు.

ఇందు నృసింహావతారచరిత్రమును, క్షేత్రమాహాత్మ్యమును వర్ణింపఁబడినది. కర్త కట్టమూరి కామేశ్వరకవి, కాశ్యపసగోత్రుఁడు. ఇతని తండ్రిసాంబమూర్తి, ఈ గ్రంథము శివాంకితము.

R. No. 528.

Palm-leaf. 13⅞ × 1¼ inches. Foll. 233 Lines, 6 on a page. Mode of writing, fair but not quite correct. In good condition.

Purchased in the year 1918-19 from M R Ry M Sītārāma Śāstrulu Gāru of Bobbili, Vizagapatam District

అధ్యాత్మరామాయణము.

ADHYĀTMARĀMĀYAṆAMU.

A rendering in Telugu of the Sanskrit work of the same name which forms part of the Uttarakhaṇḍa of the Brahmāndapurāna. It narrates the story of the Rāmāyana with special attention to the Vēdānatic significance. The author of the work is Kōṭamarāju Nāgayamātya, son of Śāyamāmba and Bhāskaramantri of Kāśyapagōtra.

Contains the first 5 Kāṇdas.

Beginning:

శా. శ్రీవైకుంఠము రంగమందిరముగా శ్రీభూసతుల్గొల్వ న
క్కావేరీతటమందు శేషఫణిభోగంబూనితా యోగని
ద్రావిభ్రాజితుఁడైన పుణ్యపురుషున్ రాజీవనేత్రున్ మహా
త్సేవాప్రీతు మహానుభావుఁ గొలుతున్ శ్రీరంగనాథున్ విభున్.

* * * *

గీ. రహిఁ జెలంగెడు కోటమరాజు భాస్క-
రాఖ్యమంత్రికిఁ దద్భార్యయైన శాయ
మాంబకును గూర్మిసుతుఁడఁ గాశ్యపసగోత్ర
జనితుఁడను నాగయామాత్యుఁ డనెడువాఁడ.

క. క్షేమముగనుభయకావే
రీమధ్యతలంబునందు శ్రీభూనీళా
భామలడుగులొత్తఁగ ని
ద్రాముద్రాకలితుఁడైన రంగేశునకున్.

చ. ఎవఁడుధరాభరంబు హరియింప సురాళినుతింపఁజిన్మయుం
డవనిఁబయోరుహాప్తకులమందు జనించి దశాస్యముఖ్యదా
నవులనడంచి పాపహాననంబగుకీర్తి భూమిఁగప్పి జెం
ది వెలుఁగుబ్రహ్మమాద్యము నుతించెదనాజనకాత్మజావిభున్.

End:

క. అనిశివుఁడంబికకెఱిఁగిం
చినగతి విధి నారదునకుఁజెప్పిన వ్యాసుం
డునునాకుఁ బల్కె వినుఁడం
చనియెను సూతుండు శౌనకాదిమునులకున్.

పంచచామరము.

దిగంతసంతతప్రకీర్ణ దివ్యకీర్తిశోభితా!
ఖగేంద్రవాహ సర్వలోక కంటకాసురాపహా
జగత్త్రయైకపోషణాను సార్యమానసద్గుణా
దృగంతభక్తభాగధేయ ధీరరంగనాయకా!

Colophon:

ఇది శ్రీ మోరుతోటముక్తీశ్వర ప్రసాదలబ్ధ కవితాపవిత్ర కోటమరాజుభాస్కరమంత్రిపుత్ర నాగయామాత్య ప్రణీతంబైన శ్రీమదధ్యాత్మరామాయణంబను మహాకావ్యంబునందు సుందరకాండము నేకాశ్వాసము.

గ్రంథాంతమున :—

"రుధిరోద్గారినామ సం॥ అ॥ శ్రావణ బ ౨ స్థిరవారంవరకు . . . చేదులకామయ్య వ్రాశెను" అనియున్నది.

(వి-వి.)—

అసమగ్రము. సుందరకాండమువఱకుఁగలదు. వ్రాతయొకతరబడిగా నున్నది. తప్పులంతగా లేవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇది సంస్కృతాధ్యాత్మరామాయణమునకుఁ దెలుఁగుసేఁత. కర్త కోటమరాజు నాగయామాత్యుఁడు. భాస్కరమంత్రి పుత్త్రుఁడు. కాశ్యపసగోత్రుఁడు. ఇతని తల్లి శాయమాంబ.

R. No. 529.

Palm-leaf. 15¼ × 1⅛ inches. Foll. 33. Lines 5 on a page. Mode of writing bad and incorrect In fair condition.

Presented in 1918-19 by M R.Ry. Pakīru Rāju Gāru of Pachipenta, Vizagapatam District.

గౌరీసంవాదము.

GAURĪSAṀVĀDAMU.

This is the same work as the one described under R. No. 479 *ante.*

Complete, but the leaves are not properly arranged.

(కై-వి.)—

సమగ్రము. వ్రాఁతమంచిదికాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములంతగా లేవు. పత్రములు తారుమారుగానున్నవి.

ఇది ఆర్. నె ౪౭౯ రున వర్ణింపబడిన గ్రంథమే.

R. No. 530.

Paper 10¼ × 9¾ inches. Foll. 68. Lines, 20 on a page Mode of writing, not good but correct. In good condition.

Transcribed in 1918-19 from a MS. obtained from the Mahārājah's Sanskrit Library, Vizianagram.

అనంతచ్ఛందము.

ANANTACCHANDAMU

This is the same work as the one described under R. No. 169 (c) *ante.*

Complete in four Āśvāsas.

(ఐ-ఐ.)—

సమగ్రము. నాల్గాశ్వాసములు. వ్రాఁత మంచిది కాదు. తప్పులు లేవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నెం 169 (సి) రున వర్ణింపబడిన గ్రంథమే.

R. No. 531

Paper. $10\frac{1}{4} \times 6\frac{3}{4}$ inches. Foll. 41. Lines 26 on a page. Mode of writing not good and contains mistakes. In good condition.

Purchased in the year 1918-19 from M.R.Ry. Peṇḍyāla Vēṅkaṭasubrahmanya Śāstri Gāru of Masulipatam Kistna District.

రంభానలకూబరవిలాసము.

RAMBHĀNALAKŪBARAVILĀSAMU.

This is a Prabandha describing the amorous sports of Rambhā the celestial courtezan and Nalakūbara son of Kubera. By Bandi Vēnkaṭasvāmi son of Ceṅgalvarāya. The work was dedicated to God Vēṅkatēsa The author states that he also wrote Sundōpasundōpākhyāna.

Complete in five Āśvāsas which are in disorder.

Beginning:

శా. శ్రీవామాక్షికుచస్థలీమృగమదశ్రీయుక్తవత్సాంచిత
శ్రీవత్సోరునిజాంగకాంతిసహితశ్రీకౌస్తుభాఖిల శో
భావిద్యోతనవ్యమేఘమనువిభ్రాంతిందిగం జేయు రా
జీవాక్షుండగు వేంకటాద్రిపతి రక్షించుఁ గృపాదృష్టిచేఁ.

క. హరిపదజకులవరంపర
మరహరభక్తుండు బంకిముత్యాలయసుం
దరలీలజననమొందెను
(?)హరశరర్ధిజచంద్రుఁడుఁ దయన్నై తగుమాడ్కిన్.

* * * *

శా. ఆ ముత్యాలయరంగమాందర మహాబాద్యద్వార్ధిశీతాంశుడై
శ్రీమద్వేంగనధీరుఁడన్నయయును జెంగల్వరాయండు న
త్యామోదంబెసఁగంగఁ బుట్టరననూయాదేవికిఁ గ్రమమా
మోముందమ్ములనుద్భవిల్లిన లసన్మూర్తి త్రయంబుంబలెన్.

* * * * *

గీ. రమ్యగుణుఁడైన చెంగల్వరాయనికిని
నార్థణాంబకుసుతుఁడనై నయముమీఱ
వేంకటస్వామియనుపేర వెలసినాఁడ
బుధజనవిధేయుఁడనుచును బుడమియందు.

* * * *

వ. సద్భక్తిసమర్పితంబుగా నాయొనర్పంబూనిన రంభానలకూబర విలాసంబను మహాప్రబంధంబునకుఁగథాక్రమం బెట్టిదనిన.

మ. విలసద్గోపురచుంబిగోపురములన్ విద్యావళిన్ గుట్టిమం
బులనుద్యానవనంబులన్ వనములన్ బొల్పొందు ఖేయమ్ములన్
జలసూత్రమ్ములసౌధయూధముల మించన్ జంద్రశాలాళిచే
నలకాపట్టణమొప్పు సంతతముఁ గల్యాణమ్ములం జెందుచున్.

End:

క. ఈ రంభానలకూబర
హారివిలాస ప్రబంధమశ్రాంతంబున్
గూరిమివినియెడిచదివెడి
వారికిసౌఖ్యంబులబ్బు వసుధాస లిలోన్

పంచచామరము.

లసద్వియన్నటత్పతంగరాట్తరంగసంగభూ
వసత్కనత్తపస్విచిత్తవాగ్జభృంగవారిభూ
హసన్మహార్ఘునావతంసహంససంసదర్పితా
భసస్ఫురద్వపుఃప్రతాపభాగ్యస్పృశ్రీభంజనా.

Colophon:

ఇది శ్రీవేంకటేశ్వర పాదారవిందసేవారత శ్రీమద్భండివంశపయః పారావారరాకాసుధాకర చెంగల్వరాయపుత్ర సుచరిత్ర సుందోపసుందోపాఖ్యాన ప్రబంధరచనాచాతుర్యధుర్య బుధజనవిధేయ వేంకటస్వామి నామధేయప్రణీతంబైన రంభానలకూబరవిలాసంబను మహాప్రబంధంబునందుఁబంచమాశ్వాసము.

(వి.వి.)—

సమగ్రము. ఆశ్వాసములు తార్మారుగావ్రాయఁబడినవి. వ్రాఁత బాగుగా లేదు తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఐదాశ్వాసముల యీ ప్రౌఢశృంగార ప్రబంధమున రంభానలకూబరుల శృంగారవిహారాదులు వర్ణింపఁబడినవి. కర్త బండి వేంకటస్వామి. చెంగల్వరాయనిపుత్త్రుఁడు. సుందోపసుందోపాఖ్యానమను వేఱొక ప్రబంధమునుగూడ నీతఁడురచియించెనట. ఇది వేంకటేశ్వరునకు నంకితముసేయఁబడినది.

R. No 532

Paper. 10¼ × 9¾ inches. Foll. 48. Lines, 20 on a page. Mode of writing, fair and with mistakes corrected. In good condition.

Transcribed in 1918–19 from a MS. of M R.Ry. Koṭikalapūḍi Kōdaṇḍarāmayya Gāru of Bobbili Vizagapatam district.

జానకీరామశతకము.

JĀNAKĪRĀMA ŚATAKAMU

Three centums of stanzas in the Sīsa metre and in praise of Śri Rāma who is addressed as Jānakīrāma in every stanza. By Koṭikalapūḍi Kōdaṇḍarāmakavi of Haritasāgōtra son of Veṅku Sōmidēvī and Vēṅkaṭakṛṣna Sōmayājī, who composed of the Śvētācala māhātmya. The author is said to have been born in the year Prabhava, Śaka 1729 (expired). It is stated that he wrote 38 Sanskrit and Telugu works.

Complete in three Aṅkas, each containing 101 stanzas.

Beginning:

సీ. శ్రీరామ కాకుత్థ్స సీతాపతిఖరారి
రాఘవ మనువంశ రామభద్ర
కౌసలేయదశాస్య ఖండన మారీచ
మర్దన దశరథాత్మజ మహేశ
కుంభకర్ణాంతక కుంభజవరద కో
దండపాణి సురేంద్రమథన
తాటకాంతక సప్త తంతుపాలక భర
తాగ్రజ పద్మాక్షయాంజనేయ
సేవ్యమాన కపీంద్ర సంభావ్య తాళ
సప్తకచ్ఛేది సాకేతసద్మ దండ
కాటవీపుణ్యకర లవణాబ్ధిభయద
జానకీరామ దేవతాసార్వభౌమ.

Foll. 32 *b*.

సీ. హారితసగోత్రజుం డష్టోతరత్రింశ
దాంధ్రగీర్వాణకావ్యఘటకుండు

. . . . .

. . జ్యోతి
షాగమాచార్యుఁడు సర్వవేదాంతమతిసూక్తి
సిద్ధాంతవిదుఁడు సద్బుద్ధియగుచుఁ
జెలఁగుకోదండరామాఖ్యుచేత.

End:

సీ. కొటికలపూఁడి సత్కులముననవనేత్ర
మునిశశికవర్షములుచనంగఁ
బ్రభవసంవత్సర శ్రావణాసితహరి
దినముననదితిభాంతిమపదమునఁ
గర్కటకాఖ్యలగ్నమున వేంకటకృష్ణ
సోమయాజికి వెంకు సోమిదేవి
కినిజనియించినీ కృపఁగన్నకోదండ
రామాఖ్యభూసురప్రవరుచేత
నీవుచేయించినట్టి యీనిఖిలసీస
పద్యముల్విను వారికి భద్రమొసఁగి
వేడుకనుబ్రోతువనినిన్ను వేఁడుకొంటి
జానకీరామ దేవతాసార్వభౌమ !

(వి-వి.)—

౩౦౩ సీసపద్యములు. నూటొకటిపద్యమున కొకయంకము చొప్పున మూఁడంకములుగా విభజింపబడినవి. వ్రాఁతయంత మంచిది కాదు. తప్పులు దిద్దబడినవి. శైథిల్యము గ్రంథపాతము లేదు.

"జానకీరామ ! దేవతాసార్వభౌమ" అను మకుటముగల యీ ప్రౌఢసీసపద్యశతకమున శ్రీరామచంద్రుఁడు స్తుతింపఁబడినాఁడు. కర్త కొటికలపూఁడి కోదండరామకవి. శ్వేతాచలమాహాత్మ్య కర్తయగు వేంకటకృష్ణసోమయాజికిని, వేంకు సోమిదేవికిని బుత్త్రుఁడు. ఇతడు శాలివాహనశకము ౧౭౭౯ కి సరియగు ప్రభవసంవత్సరమున జన్మించె నట. మఱియు నతఁడు ౩౮ సంస్కృతాంధ్రకావ్యములను రచియించి నట్లు చెప్పుకొన్నాఁడు.

R. No. **533**.

Paper. $10\frac{1}{2} \times 9\frac{3}{4}$ inches. Foll. 22. Lines, 20 on a page. Mode of writing, fair and fairly correct. In good condition.

Restored in the year 1918-19 from a Ms. of the Library.

ఆనందరంగచ్ఛందస్సు.

ĀNANDARAṄGACCHANDASSU.

By Kastūriraṅgakavi. This MS. gives the preface to the work described under R. No. 159(*b*). It contains valuable historical details about the events and persons at the time of Dupleix under whom Ānanda Raṅga, the patron of this work was a Dubash. The patron is said to be a descendant of Rāmarāya of Candragiri who was the brother of Kṛṣṇadēvarāya of Vijayanagar

Beginning :

శా. శ్రీవత్సస్థలిముద్దుగులుకుచును ధాత్రీదేవినీలాసతుల్
గ్రైవేయంబుల నొప్పనిర్జరవధూటీకోటిసద్భక్తిచే
సేవల్సేయఁగ హర్షరీతిఁగొలువై చెల్వొందు లోకేశ్వరుం
డావిష్ణుండొగిఁ బ్రోచుఁగాతదయతో నానందరంగాధిపుౕ.

క. యావనజనపావనఘన
పావన గుణశాలికి సముపార్జితభాస్వ
ద్భావిజయ శ్రీవిజయ
శ్రీవిజయానందరంగనృపచంద్రునకుౕ.

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పింపంబూనిన లక్షణ చూడామణియైన యానందరంగచ్ఛందం బను పేరఁ జెలువొందు లక్షణ గ్రంథంబున గవితాలక్షణప్రకరణంబునకుం గలిగిన మార్గంబులన్నియు విశదంబుగా వించెద.

(వి-వి.)—

గ్రంథావతరిక మాత్రము. వ్రాఁత యొకతీరుగా నున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నె 159(b) రున వర్ణింపబడిన గ్రంథముయొక్క కృత్యవతరణిక. కృతిపతియగు నానందరంగరాజు శ్రీకృష్ణదేవరాయల యన్నయుఁ జంద్రగిరి దుర్గాధిపతి యునైన రామదేవరాయలవంశములోని

వాఁడట. ఇతనియొక్కయు, నితని పూర్వులయొక్కయు విజయాదికములను, విలువచారిత్రములను దెలుపు భాగమత్యధికముగుటచే నిట నుదాహరింపఁబడదయ్యెను.

R. No. 534.

Palm-leaf. 15⅜ × 1¼ inches. Foll. 51. Lines, 5 on a page. Mode of writing, good and fairly correct. In good condition.

Purchased in 1918-19 from M.R.Ry Kāsibhaṭla Kriṣṇarāya Śāstri Gāru of Sālur, Vizagapatam district.

రుద్రాక్షమాహాత్మ్యము.

RUDRĀKṢA MĀHĀTMYAMU.

This is the same work as the one described under R. No 412 *ante*. By Amalāpurapu Sannyāsi kavi.

Complete.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పు లంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నె 412 రున వర్ణింపఁబడినదే.

R. No 535.

Paper. 10 × 9¾ inches. Foll. 41. Lines, 20 on a page. Mode of writing, bad and incorrect. In good condition

Transcribed in 1917-18 from a MS. of M.R Ry. Caduvula Rāmaliṅgayya Gāru of Narasapur, Kistna district.

కల్యాణమాహాత్మ్యము.

KALYĀṆAMĀHĀTMYAMU.

Foll. 1*a*—37*b*.

A composition written in colloquial prose describing the greatness and sanctity of a place named Kalyānapuram probably Bangalore. Every passage is here addressed to Vīrasōmaguruliṅgaprabhu.

Complete.

Beginning :

శ్రీశైలమునులకు కల్యాణ . . . మ అల్లమాప్రభువు చెప్పు చున్నాఁడు. వినరోయీ మునులారా ! స్వస్తి. సమస్తమైన కల్యాణ పురం మహిమ మేరువగిరి అద్దంలో చూచినట్లు లోకులకు సంక్షేపముగా చెప్పెదను. ద్వితీయశంభుమూర్తియైన బసవన్న ఉండే కల్యాణపురం మహిమ యెటువంటిదంటేను.

పదునాల్గు భువనములకు కు(క)లిశంవంటిది
బ్రహ్మాండాలకు ముఖదర్పణంవంటిది.

End :

గురువుశరణునికి తల్లిదండ్రి లింగశరణునికి బిడ్డుఁడుగాబట్టి లింగ మేశాయనలయును శరణుడు లింగమానకు ఆధారనకే శేదేధర్మం శరణు నకు.(?)

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత బాగైనదికాదు. తప్పులు కుప్పలు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇందు బసవేశ్వరనివాసమగు కల్యాణపురమహిమ వర్ణింపఁబడినది. ఇది వ్యావహారికవచనములు ప్రతివచనము కడపట "వీరసోమగురులింగ ప్రభువే" యను మకుటము గలదు.

పత్రము 38-41*a* వరకు "విమలాంగ సిద్ధలింగ" యను మకుట ము గలిగి శైవమాహాత్మ్యమును ప్రతిపాదించు సీసపద్యములు ౧౦ కలవు. కర్త తెలియదు.

R. No. 536.

Paper. 10¾ × 9¾ inches. Foll. 16. Lines, 20 on a page. Mode of writing, fair and fairly correct. In good condition.

Transcribed in 1918–19 from a MS. of M.R.Ry. Kōṭi Rāmamūrti Śāstri Gāru of Pōtanapūḍi agraharam, Vaḍḍādi Post.

ఆంధ్రశబ్దచింతామణి సవ్యాఖ్యము.

ĀNDHRAŚABDACINTĀMAṆI WITH COMMENTARY.

The text is the same as that described under R. No. 85 *ante* and the commentary herein added is the same as what is printed under the name Ahōbalapaṇḍitīya.

Contains the first and the second Paricchēdas incomplete.

Beginning :

"విశ్వశ్రేయఃకావ్యమ్."

కీర్త్యాదిసమస్తశ్రేయస్సాధనం కావ్యం శుద్ధసారోపలక్షణతయాఽవ్య భిచారేణకావ్యనిష్పాదకత్వంధ్వన్యతే, కవయతేవర్ణయతీతికవిః. సచ ||

సతుర్కలీనశ్శుచిర్దక్ష శ్ఛందోవ్యాకరణాదివిత్,
ప్రశాంతస్సుభగాకారో దైవజ్ఞశ్చకవిర్భవేత్.

ఇత్యాదివచనోక్తగుణసంపన్నః. సచ, వివేకి, వాచిక, రౌచికా, ర్థిక శిల్పిక, భూషణార్థి మార్దవానుగతాఖ్యాభిః సప్తవిధః, గుణదోష విభాగజ్ఞోవివేకీపరికీర్తితః.

End :

వాక్యంచాత్రపాదఏవ, సీసాదిషుప్రతిపాదంవాక్యమ్, వృత్తాదిషు పూర్వార్థముత్తరార్థంచ వాక్యద్వయమ్, క్వచిత్పద్యఖేదేనైవలుక్, పద్య ఖేదావసానేషు శిష్టతావశ్యంకర్తవ్యత ఇతి తేనైవోక్తత్వాత్; ఏతాదృశగు ణగణసంఖ్యా.

(వి-వి.)—

అసమగ్రము. మొదటి రెండు పరిచ్ఛేదములు నసమగ్రములుగ గలవు. వ్రాంత యొకతరబడిగానున్నది. తప్పులంతగా లేవు. శైథి ల్యగ్రంథపాతములు లేవు.

ఇందాధ్రశబ్దచింతామణి సూత్రములును, వానికి వ్యాఖ్యయుఁ గలదు.

R. No. **537**.

Palm-leaf. 15×1¼ inches. Foll. 48. Lines, 5 on a page. Mode of writing, fair but fairly correct. In good condition.

Purchased in 1918-19 from M.R.Ry. Tennēṭi Pēdasannyāsi Śarma Gāru of Nandabalaga, Vizagapatam district.

(*a*) త్రిస్తబకరామశతకము.

TRISTABAKARĀMAŚATAKAMU.

Foll. 1*a*—9*b*.

A centum of stanzas in the Kanda metre in praise of God Śrī Rāma by Krōlēṭi Jōgayārya. Every stanza contains three rhyming attributes and this probably accounts for the name of the work.

Complete in 110 stanzas.

Beginning:

క. శ్రీ మత్సూర్యకులాంబుధి
సోమా! సోమాద్య శేషసురగణ్య గుణ
గ్రామా! పరభీమా! పర
భామా చరమాస్య! జగదుపాస్యా! రామా!

End:

క. క్రోలేటిజోగయార్యుని
పాలింపుచు నాదరించి భరియింపు కృతిన్
శ్రీలా లితమాలా వృత
నీలాసితగాత్ర కనక నేత్రా! రామా.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత యోగ్యతకబడిగానున్నది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు

"రామా" యను మకుటముగలిగి ౧౧౦ కందపద్యములుగల యీ శతకము రామస్తుత్యాత్మకము కర్త క్రోలేటి జోగయ.

(b) హైమవతీసతీపతిచత్వారింశతి.

HAIMAVATĪ SATĪPATICATVĀRIṀŚATI.

Foll. 10a—15a. Foll. 15b—26b are left blank.

Forty stanzas in praise of God Śiva the husband of Pārvatī daughter of the Himālayas. The author's name is not given.

Complete.

Beginning:

ఉ. శ్రీకర భక్తమానస వశీకర సర్వ సుపర్వరత్నా ర
త్నాకర సృష్టి రక్షణలయ ప్రముఖాఖిల సద్గుణాకరా
స్వీకృతయామి నీకర నవీనక రాభరణైక శేవధ
రీకరమస్తక స్థితసరిద్రతి హైమవతీసతీపతీ.

End:

చ. తనువిఁక నిత్యమౌనెయని తత్పరవృత్తియు మానెసత్కథల్
వినుటకు లోనెనిన్నెపుడు వేడ్కఁదలంపుచుఁ జిత్తమౌనెసా
ధనమయినే నెతెత్తునమృతంబనిశే ముషిభక్తిఁబూనెనే
మనినను బ్రోవరావు జగదాకృతి హైమవతీసతీపతీ.

(వి-వి.)—

నలువది పద్యములు వ్రాఁత యొక్క తీరుగనున్నది. తప్పులు మెండుగాఁ లేవు.

ఇందు శివస్తుతి చేయఁబడినది. కర్త తెలియరాదు.

(*c*) సూర్యనారాయణశతకము.

SŪRYANĀRĀYAṆA ŚATAKAMU.

Foll. 27*a*—42*b*.

A centum of stanzas in praise of God Sūrya(Sun), by Varāhanṛsimha kavi of Bhāradvaja gōtra.

Complete in 108 stanzas.

Beginning:

శా. శ్రీమత్సర్వ సుపర్వసేవితములై క్షేమాంకలక్ష్యంబులై
ధామధ్వస్త సమస్తలోకనిబిడధ్వాంతంబులై మించునీ
రామాంఘ్రుల్ గొనియాడివృత్త శతకగ్రంథంబునీ కింపుగాఁ
బ్రేమన్ గూర్చెదఁ జిత్తగింపుమెలమిన్ శ్రీసూర్యనారాయణా! ౧.

శా. భారద్వాజ పవిత్రగోత్రజుఁడ విప్రశ్రేష్ఠవంశ్యుండ వి
ద్యారక్తుండ వరాహవేంకటనృసింహాఖ్యుండసద్భక్తినిం
పారం గొల్చుచునీకు వృత్తశతకంబర్పింతు వాగ్దోషముల్
చేరంజూచి కృపన్ సహింపుమదిలో శ్రీసూర్యనారాయణా!

End:

శా. ఈమీఁదన్ భవదీయభూరిదయనే నెంతే సుఖశ్రేణిచే
నామోదించి నిరామయప్రకృతినై హర్షింపుచున్ భావచిం
తా ముక్తింగనిముక్తికాంతమదిలో స్తంభింపనీపాదముల్
వేమాఱెంచి భజింపుచున్ దిరిగెదన్ శ్రీసూర్యనారాయణా!

౧౦౮.

(వి-వి.)—

౧౨౮ పద్యములు. వ్రాఁత యొక్క తీరుననున్నది. తప్పు లంతగా లేవు.

ఇది సూర్యస్తుత్యాత్మకమయిన వృత్తశతకము. కర్త వరాహ వేంకట నృసింహకవి. భారద్వాజగోత్రుఁడు.

R. No. **538.**

Paper. $10\frac{3}{8}$ × 10 inches. Foll 127. Lines, 20 on a page. Mode of writing, fair but incorrect. In good condition.

Transcribed in 1918-19 from a MS. of Vāsireḍḍi Candra Mauḷīśvaraprasāda Bahadur, Zamindar, Muktyāla, Kistna district.

శివరాత్రిమాహాత్మ్యము.

ŚIVARĀTRIMĀHĀTMYAMU.

A Prabandha in five Āśvāsas describing the sacredness of the Śivarātri day. By Akkanārya son of Mṛtyuñjayabrahma of Viśvajña-gōtra. The author belongs to the Viśvakarma caste and dedicates the work to God Mallikārjuna worshipped at Śrīśaila.

Complete without the colophon of the last Āśvāsa.

Beginning:

శా. శ్రీభూభృత్తనయా వివాహవసరశ్రీభారతుల్ యెత్తుకో
శోభావ్యక్తిగ జీరకట్టగుడవిస్ఫూర్తి న్విమర్దింపఁగా
నాభాగీరథి తోయమందు నిజబింబాలోకన న్యాంగనం
చుఁ భావించఁగఁ జంద్రమండనముఁ బూన్చుఁ శంభుమంబ్రోవు
[తఁ.

* * * *

క. ఆదంపతులకు నీశ్వరు
నాదరకరుణా కటాక్షణాలోకనచే
గాదిలి తనయులమైయా
వాఁదము గానకఱ్ఱవల్లి రాముఁడనంతుల్.

వ. అందునగ్రజుండనైనయేనును అకఱ్ఱపల్లినామధే
యుండనంబరఁగి . . .

ఉ. లాలిత మోహదీక్ష శివరాత్రి మహాత్త్వముఁ జెప్పఁబూని శ్రీ
శైలపు మల్లికార్జున విశాలయశస్స్వవిశేషవైభవో
ద్వేలిత శ్రీమహామహిమ దివ్యము విశ్రుతమొప్పనాదిగన్
వేళమె చెప్పఁగావలదు వచ్చుఁబునర్జన నంబుదప్పగన్.

Colophon:

శ్రీమత్పరబ్రహ్మప్రతిభ నిశ్శంక నిరంకుశ శ్లిష్టయిష్టప్రాణభావైక ప్రసాదనిష్ఠాగరిష్ఠ లబ్ధకవితా విశేష విశ్వజ్ఞ గోత్రపవిత్ర మృత్యుంజయ బ్రహ్మసత్పుత్ర అకలినార్య ప్రణీతంబైన శివరాత్రి మాహాత్మ్యంబను పురాణకథయందు . . . .

అన్నది చతుర్థాశ్వాసము.

End:

(?) క దుర్జనహృదయవివర్జన
గర్జితరిపు ఘోరపాప భర్జితచరణా
నిర్జరవరసురపూజిత
సజ్జన శ్రీశైల (నిలయ?) మల్లికార్జునరామా.

(వి-వి.)—

సమగ్రమే కాని గ్రంథాంత గద్యమాత్రము లేదు. అయిదాశ్వాసములు. వ్రాఁత యంత మంచిదికాదు. తప్పులకుప్ప. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఈ ప్రబంధమున శివరాత్రి మాహాత్మ్యము వర్ణింపఁబడినది. రచయిత అకలినార్యుఁడు. మృత్యుంజయ బ్రహ్మకుమారుఁడు. విశ్వజ్ఞగోత్రుఁడు. విశ్వకర్మ కులజుఁడు. ఇది శ్రీశైల మల్లికార్జునస్వామికిఁ గృతియీఁబడినది.

R. No. 539.

Paper. 11⅞ × 10 inches. Foll. 190 Lines, 20 on a page Mode of writing, fair and not correct. In good condition.

Transcribed in 1918-19 from a Ms. of Vāsireḍḍi Candramaulīśvaraprasāda Bahadur, Zamindar of Muktyāla, Kistna district.

శరభరాజీయము.

ŚARABHARĀJĪYAMU.

A treatise in medicine describing the nature of various diseases, their diagnosis, the manner of treatment, and the preparation of medicines, etc.

The first fourteen Paddhatis comprising, three Āśvāsas were written by Tuṇṭūri Śarabharājakavi, son of Vīranārya of Śrīvatsagōtra. He is said to have been a descendant of Śivadēvaya, the chief minister in the court of Pratāparudramahārāja and a resident of Ōrugallu warangal. The author dedicated the work to God Āñjanēya worshipped in the shrine at Kumarapūdi. His other works are noted in the Telugu remarks below. The remaining Paddhatis were written by his son Mādhava at the instance of his father and were dedicated to God Kōṭīśvara.

Contains 29 Paddhatis.

Beginning :

శా. శ్రీకరమైన మద్ధృదయ సీమనొకప్పుడుఁ బాయకుండి వి
ద్యాకలితానిభూతు లనయంబును నిచ్చి కృతార్థుఁ జేయునా
ళీకభవాచ్యుతాది సురలీలలఁ గల్పనమాటి మాటికిన్
జేకొను శంభుపాదసరసీజము లేను నుతింతు వేడుకన్.

గీ. కరము ప్రత్యక్షమయ్యుముందఱను నిలిచి
మృదులహస్తము సాచి నామేను నివిరి
శరభరాజాహ్వయుని పిల్చి సరభసమునఁ
బటుదయాశక్తి నిట్లని పలికెనతఁడు.

సీ. శయ్యాచమత్కార సరసతఁ గూర్చితి
మహిని శృంగారసుధార్ణవంబు
పాకభేదముల నేర్పడఁ గల్పితి వినుతి
సేయఁ బ్రజ్ఞావతీగాయభార
మవలీలరచియించి తౌనన లవలీవి
వాహంబు కవిరాజవర్ణితముగ
సరసులు పొంగఁగా సమకూర్చి తేదభా
గవతాభ్యుదయ మను కావ్యమొకటి

పలికితిని వేడ్కఁ గాళిందిపరిణయంబు
పార్వతీనాథ విష్ణులఁబ్రస్తుతించి
శతకముల్పెక్కుకూర్చితి శరభరాజ.
యెన్నసామాన్య కవివెకవీంద్రమౌళి.

* * * *

సీ. కార్మణభేషజకల్ప వాహటాది
వైద్యశాస్త్రములు గీర్వాణభాష
నార్యులుచెప్పిరి అందులనర్థంబుఁ
ప్రాకృతులకు బోధపడదుగాన
పద్యంబులు తెలుంగుబాస నేర్పుఱచిన
కలజనులకు మోదకరముగాఁగ
సర్వవైద్య గ్రంథసారంబుదీసిభవ ?
తాకావ్యంబులోనుంచి శ్రావ్యముగను
శరభరాజీయమను పేరశాస్త్రమొకటి
కల్పనముఁ జేసి మతకృతిగాఁగఁదలఁచి
యొసఁగు శుభములునీకగునుర్విలోన
సాధుసంతాన శరభరాజప్రధాన!

* * * *

సీ. శ్రీమదష్టాంగ ప్రసిద్ధయోగాభ్యాసి
ధరనోరుగంటి సత్పుర వాసి

* * * *

అమల శ్రీవత్ససంయమి గోత్రపావని

* * * *

అనఁగనుతి కెక్కుశివదేవుఁడనెడుయోగి
నాయకుండు సదామోక్షదాయకుండు.

చ. అతఁడు ప్రతాపరుద్ర వసుధాధిపుచేత నవాగ్రహారముల్
హితమతి నందినిత్యసచివేశ్వర సంతతికెల్లమేటియై
యతులిత సంస్కృతాంధ్రకవితా వలికెల్లఁబితామహుండనన్
సతతము వన్నెకెక్కు బుధసంఘములోన మహాప్రసిద్ధుఁడై.

క. ఆ విభువంశంబునఁ గల
పావనుఁడై పుట్టెసర్వపార్యుఁడు బుధసం

సేవితుండై సుతికెక్కెన్న
భావజ సంహారుని కృపను బ్రభువుల సభలన్.

క. ఆరసి కామాత్యుండు తు
ళ్లూరు మిరాసిగన్నుఁగొనుట నుర్విన్ఖ్యాతిలిందు
ళ్ళూరు వారనుచుం గొందఱు
నూరు లనిరి నాంటనుండి శుభ మిగురింపన్.

* * * *

గీ. అగ్రజుండ నేను శరభరాజాహ్వయుండ
తమ్ముండమ్మయ్య విజ్ఞాన తత్త్వవేది
తదనుజన్ముండు బుచ్చయ్య ధర్మమూర్తి
పిన్నతమ్ముని వియ్యన్న నెన్నందరమె.

సీ. . . . .
శివదేవకుల సుధార్ణవహిమాంశుండను
వీరనార్యసుతుండ విమలమతిని
సతతలింగార్చనా సక్తచారుహృదయు
. . . .
నధిక కవితను శరభలింగాహ్వయుండ

క. శ్రీమంతున కరిసంహార
ధీమంతున కనుపమాన దీపితహరిరాట్
సామంతునకును శుభవిభ
వామిత శ్రీకొమిరపూండి హనుమంతునకున్.

* * * *

గ్రంథావతారిక :—

సీ. నాడీనిదానమెన్నంగ ద్రవ్యశుద్ధులు
భస్మీకరణమూరములు బహువిధంబు
లైన రసంబులు నఖిలరోగములకు
ఘృతరసాయన లేహ్యతతులువటుక
చూర్ణతైలములు సంపూర్ణమానేళ్ళ్యాట
యాంబదియాఱు రోగాహ్వయములు!
జననలక్షణ చికిత్సలు కషాయంబులు
పదిరెండు పద్ధతులుకు దురుపటిని

RESEARCH INSTITUTE,
84, R.H. ROAD, MADRAS-4

రమణబాహాట సారసంగ్రహములాది
గాని విమర్శించి పద్యములగా నొనర్తు
బుధులు గణుతింపఁ గడు బాలబోధగాను
అవనినాచంద్ర తారార్క మగుచు వెలయ.

Colophon:

Foll. 81(*a*).

ఇది శ్రీ వేణుగోపాలవరప్రసాదలబ్ధ కవిత్వవైభవ విరాజతుల్లూరు శరభరాజ ప్రణీతంబైన శరభరాజీయంబను వైద్యశాస్త్రంబునందు వాత ప్రకరణంబును, దోషజ్వరప్రకరణంబును, సన్నిపాత ప్రకరణంబును, జ్వర ప్రకరణంబును గలతృతీయాశ్వాసము.

Fol. 82*a*.

శా. శ్రీమన్నారదజైమినిప్రముఖసంసేవ్యుండు వేదాంత వి
ద్యామాధుర్యరసానుభావగణరాట్తాత్పర్యసంధానని
త్యానందస్మిత చారువాఙ్నిపుణుఁడా త్మానందముప్పొంగఁగా
హేమాద్రీశ్వగచాపధారుఁడగు కోటీశుండు నన్ బ్రోవుతన్.

* * * *

సీ. మామకజనకుండు మదనారిసదృశుఁడా
శరభాహ్వయుండు నీ శాస్త్రమందు
పదునాల్గు పద్ధతుల్బాగుగా విరచించి
యొకనాఁడు ననుఁ జూచి యో పుత్ర
మాధవాహ్వయ యిక మర్త్యసుఖంబొల్ల
భూతేశుఁ జేరఁగాఁ బోదు నీవు
కడమపద్ధతులను నుడువు కోటీశ్వరు
కరుణచే నీకబ్బు కవితఁ జెప్పు
శక్తి యనుచు నతులసత్కృపఁ బోధించి
కాలకాల ధృతకపాల శర్వ
శివ మహేశ శూలి శ్రీకంఠ యనుచును
దనువు విడిచి శివపదంబుఁ జేరె.

* * * *

క. గిరిజారమణుని పలుకులు
వరకావ్య శ్రేణిమృదుల వాక్యంబులనే

నరయనొకటయ్యెఁగావున
విరచింతును వైద్యశాస్త్రవిషయములనుచుఁ.

* * * *

End:

భావనహరీతకీప్రకరణము.

సీ. కలిలోను సేనూఱుకరకకాయలుపోసి
యారంగ మున్నాళ్లకొక్కసారి.

* * * *

కరమరు తృష్ణ హీనాకములగొట్టి
క్రమమునడిపించు భావనకరకకాయ.

* * * *

ఇది శ్రీశరభరాజీయంబను వైద్యశాస్త్రమునందు భావనక్రియా విశేషములన్నది యిరువదితొమ్మిదవ పద్ధతి.

(వి-వి.)—

౨౯ పద్ధతులుకలవు. వ్రాఁత యంత మంచిది కాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది యొక వైద్యగ్రంథము. ఇందు రోగములు వానిని గుర్తించు పద్ధతులు, తత్తద్రోగ నివారణౌషధములు, తత్తదౌషధయోగములు, తత్ఫలములు మున్నగు విషయములుకలవు. ఆశ్వాసత్రయపరిమితములైన పదనాల్గుపద్ధతుల గ్రంథమునకుఁగర్త తుళ్లూరిశరభరాజకవి. వీరనార్యునిపుత్త్రుఁడు. శ్రీవత్సగోత్రుఁడు. ఓరుగంటినివాసియు, ప్రతాపరుద్ర మహారాజునకు మంత్రియైయతనిచేతనవాగ్రహారము బడసినశివదేవయ్య యనుమహామహునివంశములోనివాఁడు. తక్కిన ౧౫ పద్ధతులకుఁగర్త యితనిపుత్త్రుఁడగుమాధవకవి. శరభరాజకవి తనమరణసమయమునఁబుత్త్రుఁడగుతన్నుమిగిలిన భాగమునురచింపఁగోరఁగా నితఁడు రచియించెనట. తండ్రి తానురచించినభాగమును గోమిరెపూఁడియందలియాంజనేయస్వామికిని, పుత్త్రుఁడు తానుజెప్పినభాగమును గోటీశ్వరస్వామికిని కృతినిచ్చెను. శరభరాజకవియితరకృతులు: శృంగారసుధార్ణవము, ప్రజ్ఞావతీ రాయభారము, లవలీవివాహము, భాగవతాభ్యుదయము కాళిందీ పరిణయము. హరి, హరస్తుత్యాత్మకములగుననేకశతకములు.

పే. 1 మొదలు 34 వఱకు నీగ్రంథభాగమే పెక్కు-పాఠములతోఁ కలదు. గ్రంథాంతమున పే. 331 మొదలు చివరవఱకు విషయసూచి వ్రాయఁబడియున్నది

R. No. 540.

Paper. 11×7¾ inches. Foll. 35. Lines, 4 on a page. Mode of writing, fair and correct. In good condition.

Presented in 1918-19 by M.R.Ry. Dannemrāju Sūrya-bhagavânudu Pantulu Gāru, Vizianagaram, Vizagapatam district.

రాజారాణీవిలాసము.

RĀJĀRAṆĪVILĀSAMU.

A musical composition with songs written in Sanskrit, Telugu and Hindi languages and describing the love scenes of a king and his queen. Every song contains at the end the name of Narasiṁha Appala Vijaya Rāmabhūpati (probably of Vizianagaram). The author's name is not known.

Incomplete.

Beginning:

శ్రీరాగము-మటితాళము.

శ్రీ హిమశైలతనుజే సార్వభౌమే-ఉమే గిరీశరమణి జగజ్జనని-శంకర
హృదయాంబుజాత మకరందరసానుభవనానుషంగమదభృంగమణి, శ్రీ
జంభశాసన జృంభవిదళన శుంభమహిష నిశుంభసు దంభావనిజ
మదకుభి శర్వాణి, ఘనవేణి, శుకవాణి, మృదుపాణి శ్రీ.

పల్లవారుణ సల్లలితసంఫుల్లవనజ సముల్లసదంఘ్రిసమాశ్రిత మనో-
వరకల్పతరువ . . . వమల్లికుసుమాంగి ౨. శ్రీ.

శ్రోతృజనసంభూత దురితవిధూత నంకురుమాత రనంతసుతాయు(?)
రైశ్వర్యమారోగ్య సౌభాగ్యపరిపాలనం గౌరి ౩. శ్రీ.

జనరసింహాప్పలవిజయ రామభూపకృపాహృద్యయే సతి పాలయాస్తా
ననంతాయురైశ్వర్యసుఖభాగినోదేవి ౪. శ్రీ.

దీనిలో స్వరము.

నీసనిప। పానిపమ। మాపమరి। రిగరిసా। ససరిరిరిమ। మ్మమప।
ప్పపరి। మరిమప। నిసారి। నిసపని। షపమ। పనిమపమ। మపరి
గరి। సరిస। సనిపమ। రిగరిస। రిరిమ.

భజనశహానారాగ్ త్రితాళ్.

దేవికళ్యాణి జయదుర్గభవాని మాతేబుద్ధిస్సిద్ధిసఖదేవభవానీ.

. . నకెఖరదానికళ్యాణిమాతే అం.

సజలజలదరు . . . వేణి శంకర కెమహారాణి శర్వాణి।

జలజవిలోచనకె నిజసోదరితులసిదాసబరదాని కల్యాణిమాతే. దేవి.

End:

మంగళకౌశిక—ఆదితాళం.

జగదీశ్వరికిని మంగళం-శంకరురాణికి మంగళం నలువమొదలుదివిజులు పదజలజము లలముచు వినతులు సలుపంగను-చెలంగి మునులు నుతిసే యంగ భాసిల్లు లలితాంబకు జయమంగళమ్.

* * * *

వేయువిధంబిది వెలయంగంజేసిన
విదితుంకును వినువారికి
ఆయురారోగ్య పుత్రాదిసంపద
లందంజేయుజగదంబకు
శంకరురాణికి మంగళమ్

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత యంత శిన్నదికాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది యొకట యక్షగానప్రబంధము. ఇందు శృంగార గేయములు సంస్కృతమునను తెనుంగునను, హిందిభాషనుగలవు. ప్రతిగేయముయొకట-యంత చరణమున శ్రీనరసింహాప్పల విజయరామ భూపతి ప్రశంసకలదు. కర్త ఎవ్వరో తెలియదు.

R. No 541.

Paper. $10\frac{5}{8} \times 9\frac{1}{4}$ inches. Foll. 23. Lines, 2n on a page. Mode of writing, good and fairly correct. In good condition.

Transcribed in 1918-19 from a MS. of M.R.Ry M. Rāmacandra Śāstri Gāru of Vizagapatam.

(*a*) హనుమచ్ఛతకము.

HANUMACCHATAKAMU

Foll 1*a*—21*b*.

This is the same work as the one described under R. No. 298 *ante*. It is stated to have been composed by Sistu Kṛṣṇamūrti Śāstri at the instance of Kākarlapūḍi Vijaya Nṛsiṁhabhūvibhu.

Contains 101 stanzas.

సీ. శ్రీకవితోత్తమ కాకర్లపూఁడిగో
పాలనిధిదానచంద్ర
రామచంద్రావనీరమణ జగన్నాథ
రాజన్య నీలాద్రిరాజ పద్మ
నాభసుంధరానాయకానుజుఁడగు
విజయనృసింహ భూవిభుఁడు శిష్ట
గోత్ర సర్వజ్ఞసత్కృత్తిరిఁ గృష్ణమూ
ర్తి సమాహ్వయుని నన్ను సరళోక్తి
బహుమతియుతంబుగా జగత్ప్రాణనంద
నాహ్వయాంకిత శతక మత్యనుపమముగఁ
గూర్పుమనఁ గూర్చినాఁడ నా నేర్చినట్లు
వారిరుహబంధుసుతమిత్ర వాయుపుత్ర.

(వి-వి.)—

౧౦౧ పద్యములు. వ్రాఁత తిన్ననిది. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

శిష్టు కృష్ణమూర్తిశాస్త్రి దీనిని గాఁకర్లపూఁడి విజయనృసింహ భూవిభుని ప్రోత్సాహమున రచియించినట్లు చెప్పుకొన్నాఁడు. ఇది ఆర్. నె 298 రున వర్ణింపఁబడినదే.

(*b*) హనుమద్దండకము.

HANUMADDAṆḌAKAMU.

Foll. 22 *a*—23 and Fol. 23 *b* is left blank.

Similar to the above. This is written in the Daṇḍaka metre. The author may be the same as that of the previous work.

Complete.

Beginning:

శ్లో. శ్రీమద్విజయనృసింహ
క్షితిపతి మతికర్ణవర్ణితవితీర్ణి
రభ్యర్ణమేత్యహనుమా
న్పూర్ణం స్వర్ణాదిభిః క్రియాత్పూర్ణమ్.

శ్రీవాయుసూనో! ప్రతాపప్రభానిర్జితోద్యద్బృహద్భానుభానో!—

End:

త్వదన్యం సమస్తార్థవిస్తారయుక్తాండితీభోగభాగ్యాతియోగ్య త్వ సంధాయినం నైవపశ్యామ్యహశ్యాం తదద్యైవ మాంపాహి మాంపాహి మాంపాహి.

(శి-వి).—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

హనూమత్సత్యాత్మకమగు నీదండకమును శిష్టు కృష్ణమూర్తి శాస్త్రియే రచియించియుండవచ్చును.

R. No. **542**.

Paper. $10\frac{1}{4} \times 9\frac{5}{8}$ inches. Foll. 9. Lines, 20 on a page. Mode of writing, good and fairly correct. In good condition.

Transcribed in 1918–19 from a Ms. of M.R.Ry Kōṭi Rāmamūrti Śāstrulu Gāru of Pātanapūḍi Agrahāram, Vīravalli taluk, Vizagapatam district

దశావతార పద్యములు—సటీకములు.

DAŚĀVATĀRAPADYAMULU—SAṬĪKAMULU.

Ten stanzas in praise of the ten incarnations of God Viṣṇu, each stanza describing one Avatāra. These stanzas form part of the Pāṇḍuraṅgavijaya composed by Tenāli Rāmaliṅgakavi. The text is accompanied by a commentary written by Kṛṣṇamācārya, son of Kōdaṇḍarāmācārya of Śrīvatsagōtra and a disciple of Raghunāthabhaṭṭarācārya.

Complete.

Beginning:

శా. సాధీయోముఖపూరితోద్వమిత తా సత్యోర్ధ్వగోదన్వద
ర్ణోధారాంత నటత్తిమింగిలగిలప్రోద్ధాననిధ్యానల
బ్ధాధీశ ప్రభుతాప్రభాగహరణార్థాయాయినాథానుజ
ప్రాధాన్యాతివిలోల వాగ్ధృగబటబ్రహ్మాంస్తుమంస్త్వామనుః.

టీక. సాధీయ ఇతి. సర్వాణపద్యాన్యైకైక సమసా నీతిప్రత్యేకం వేదితవ్యం.

సాధీయః సాధుతరమైనట్టువంటి, ముఖ = ముఖముచేతను, పూరితోద్వమితతా = పూరించి వెళ్లగాయఁబడుటచేత.

End:

తాత్పర్యము—

తనయొక్క దీర్ఘబాహులయందున్న రెండుపట్టాకత్తులచేతను త్రుంచివేయఁబడ్డ కంఠముగల తురుష్కసైనికులచేతను, ఊర్ధ్వలోకానకు లేచిపోయేటప్పుడు చేయఁబడ్డ సూర్యమండలమధ్యరంధ్రాకాశమే హేతువుగాఁ గనపడడం కలిగినటువంటి బహువిధరక్తోదక ప్రవాహముచేతను కొట్టబడి భూమికి నాకాశగంగయన్నభ్రమను జేయుచున్న భూమిగలవాఁడా! అత్రభ్రాంతిమదలంకారః. స్ఫుటమ్.

ఇతి శ్రీవత్సగోత్రపవిత్ర శ్రీమదాపస్తంబసూత్ర శ్రీమద్రఘునాథభట్టరాచార్య కృపాపాత్ర శ్రీమత్కోదండరామాచార్యవర్యపుత్త్ర దుర్వాదిగర్వలతాలవిత్ర, శ్రీమద్భాష్యాదిగ్రంథప్రబంధాధ్యయనాధ్యాపనవిచిత కృష్ణమాచార్యగోత్ర విరచితాఖండపండితమండలదుర్విజేయ తాత్పర్యపర్యాయపిచండిల పాండురంగవిజయప్రబంధమధ్యనిధేయ హృద్యతమ దశావతారపద్యమాలికా టీకా నిగూఢార్థచంద్రికా శరద్రాకాసమాప్తా.

(వి-వి.)—

సమగ్రము వ్రాత తిన్ననిదే. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు తెనాలి రామలింగకవి కృత పాండురంగవిజయమందలి దశావతారపద్యములు, వానికి కృష్ణమాచార్యకృత ప్రతిపదార్థ టీకా తాత్పర్యములు గలవు. ఈ వ్యాఖ్యాత కోదండరామాచార్యుని పుత్త్రుఁడు. శ్రీవత్సగోత్రుడు. రఘునాథభట్టరాచార్యుని శిష్యుఁడు.

R. No. 543.

Paper $10\frac{3}{4} \times 10$ inches. Foll. 227. Lines, 20 on a page. Mode of writing, good and fairly correct. In good condition.

Transcribed in 1918-19 from a MS. of M.R.Ry. V. A. G. Sūrya-nārāyaṇaswāmi Gāru of Pāltēru, Kistna district.

సేతుఖండము.

SĒTUKHAṆḌAMU.

This Prabandha is a Telugu rendering of the Sanskrit Sētukhaṇḍa of the Skānda Purāṇa and explains the sanctity of the shrine at

Rāmēśwaram and the holy waters in that place. The author is Dāmera Vēṅkaṭarāyakavi, son of Pāpāmba and Veṅkāya of Inakāla-gōtra and belonging to the Padmanāyaka caste. He was the disciple of Niḍādūr Śrīnivasācārya and was honoured by Rao Śvētācalapati Raṅga Rao, the chieftain of Bobbili. The work was dedicated to God Kṛṣṇa.

Complete in 5 Āśvāsas.

Beginning:

ఉ. శ్రీవెలయంగ భోజనృపశేఖరపుత్త్రి వివాహవేళ ము
క్తావిసరంబుఁ దోయిటను గైకొని యాదలనింపుచుండ వ
ర్షావసరోద్గతాచ్ఛకరకావళిచేఁ దగు నీలశైలమో
నా విలసిల్లుచున్న యదునాథుఁడు మాకు శుభంబు లీవుతన్.

*   *   *   *

ఉ. సారతరాగమాంతముఖశాస్త్రవిచక్షణు భవ్యవైష్ణవా
చారవిధిజ్ఞు విష్ణుపదసారససక్తమనస్కు శ్రీనిడా
దూరికులామృతాంబుధివిధుం బుధవర్ణితచర్యు సద్యశ
శ్శ్రీరతు శ్రీనివాసగురుశేఖరుఁ బ్రస్తుతిఁ జేతు వేడుకన్.

*   *   *   *

వ. . . . . . శ్రీమద్రాజాధిరాజరాజబిడౌజమహారాజ శ్రీ
రాజా శ్వేతాచలపతి రంగారాయ ప్రతిష్ఠితుండును బొబ్బిలిపుర ని
వాసుండును నగు గోపాలదేవుం దర్శించి.

సీ. గీ. మాతృపితృభక్తి బాంధవమైత్త్రి గలిగి
ధరఁ బ్రసిద్ధి వహింపుచుఁ దనరితీవ
దామెరాన్వయజలధిచంద్రమ సుగుణని
కాయ వేంకటరాయసత్కవివిధేయ.

గీ. భువి సమస్తపురాణముల్ పూర్వకవుల
చేతఁ దెనిఁగింపఁబడియెను సేతుఖండ
మొకటి మాపుణ్యవశమున నుండె దాని
మృదువచోరీతిఁ దెనిఁగింపు మిద్ధచరిత.

*   *   *

సీ. గీ అట్టి॥ రావు శ్వేతాచలపతి భూరమణవరుని
బాల్యమాదిగ ననుఁదన భవనమందు

గలిపి సంపదలిచ్చి మన్నించినఘను
నిఁ దగురీతిని దర్శించి నెమ్మిమీఱ.

* * * *

సీ. విమలాత్ముఁడైన యా వెంకయ్యా పాపమాం
బికయందుఁ . . . . . .
. . . భూసురభక్తిసంపన్ను వేం
కటరాయనామవిఖ్యాతు నన్ను
. . . గనుఁగొని . . జెలఁగ.

* * * *

గీ. రామసేతుపవిత్రితమై మహిస్థ
లమున రామేశ్వరాభిధానమునఁ బరగి
క్షేత్రమొకటి చెన్నారు శ్రేష్ఠమగుచు
సుమహితక్షేత్ర తీర్థసంఘములలోన.

End:

క. అని యతఁడు వారిపీడ్కొని
చనె రాజితగిరికిఁ బిదప శౌనకముఖ్యుల్
దినదినముఁ జదువఁదొడఁగిరి
మనముల హర్షించి సేతుమాహాత్మ్యంబున్.

స్రగ్విణీవృత్తము —

సుందరాకార ! భూసుందరీరత్నహృ
న్మందిరా గోపికామందహాసప్రదా !
నందజాసంతతానంద యుఙ్మానసా
నందితాశేట్ఛతానందముఖ్యామరా !

Colophon:

ఇది శ్రీవేణుగోపాల కృపాలబ్ధ మేధామంథానమథితసాహితీవా
హినీశసముద్భూతసరసకవితామృతతోషితవిబుధాంతః కరణ, నిఖిల
సుగుణగణాభరణ రణాంగణ విహరణచణ వైరిభూరమణ ప్రాణహరణధురీ
ణ, దామెరాన్వయ పరిపూర్ణసుధాకిరణ, శ్రీమదినకాలగోత్రపవిత్రానూ
నయశోనిధాన, తిమ్మయాభిధాన పౌత్రసకలజనవినుతవినయ వేంకయా
హ్వయపుత్ర బుధజనవిధేయ వేంకటరాయనామధేయ పద్మనాయక
మౌళి ప్రణీతంబైన స్కాందపురాణస్థంబగు సేతుమాహాత్మ్యంబునందు
సర్వంబును బంచమాశ్వాసము.

(వి.వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

అయిదాశ్వాసములుగల యీ గ్రంథము స్కాందపురాణమునందలి సేతుఖండమునకుఁ దెలుఁగు. రామేశ్వర, సేతుమాహాత్మ్యము లిందువర్ణింపఁబడినవి. కర్త దామెర వేంకటరాయకవి. వేంకయ పాపాంబలకుఁ బుత్రుఁడు. ఇనఁగాల గోత్రజుఁడు. పద్మ నాయకుఁడు. బొబ్బిలి సంస్థానాధిపతియగు రావు శ్వేతాచలపతి రంగారావుచే సన్మానింపఁబడినవాఁడు. నిడాదూరి శ్రీనివాసాచార్యుల శిష్యుఁడు.

R. No. 544.

Paper. 10⅝ × 10 inches. Foll. 107 Lines, 20 on a page. Mode of writing, good and fairly correct. In good condition.

Transcribed in 1918-19 from a MS. of M.R Ry. Dāmera Vēṅkaṭa rāja Gōpāla Sūryanārāyanaswāmi Gāru, Pālteru, Vizagapatam.

వేంకటాచలమాహాత్మ్యము.

VĒṄKAṬĀCALAMĀHĀTMYAMU.

A Prabandha in three Āśvāsas being a Telugu rendering of the sanskrit Vēṅkaṭācalamāhātmya found in the Varāhapurāṇa; by Dāmera Cina Vēṅkaṭarāya, brother of Dāmera Vēṅkaṭarāya (author of the Sētukhaṇḍa R. No. 543), and disciple of Māḍabhūsi Jagannāthācārya.

Complete.

Beginning:

శా. శ్రీభూజాత్మజ కేశపాశమున నాశీర్వాదసంయుక్తవా
ణీభర్త్రాత్మజ దత్తకల్పకముఁ బాణిం జేర్చి సంధించి త
చ్ఛోభాభోద్భూత విశేషసుందరతకున్ జోడైనిజామోదమెం
తో భాతిన్ మొగమందుఁదోఁపరస సిద్ధుండౌ హరింగొల్చెదన్.

*   *   *   *

క. అభినవ రామానుజుఁడన
సభలం గొనియాడఁబడిన సారగుణాఢ్యున్
శుభ మాడభూషివంశ
ప్రభవు జగన్నాథగురుని భక్తిం దలఁతున్.

క పరమగురు నుభయవేదాం
తరహస్యజ్ఞానసార తాత్త్వికవరు శ్రీ
నరసింహార్యుని సాహి
త్యరసోత్కర వాక్యధుర్యు నాత్మఁదలంతున్.

క. శిశుకు సకలకళౌఘ
ప్రక్షాళిత నిత్తమండ సాకకులజుభూ
రిక్షాంతి నిధిని గామా
ఖ్యక్షితిసుర గురుఁదలంతు దృఢతరభక్తిన్.

* * * *

సీ. ఒకనాఁడుకర్ణ వేధోత్సవకాలసం
దర్శనాసక్తుఁడై దయితతోడఁ
జనుదెంచియుత్సవం బనువొప్పఁగాంచి
యిష్టగోష్ఠివినోదేచ్ఛనుండి
నాయభిప్రాయంబు నయమొప్పవినిపింప
వినిదామెరాన్వయ వనధిపూర్ణ
సోముండుసద్గుణ స్తోముండువేంకట
రాయండుమధ్వాశ్రిత రమణఁబలికె
సేతుమహాత్మ్యమేనున జెప్పుచుంటి
నీవు శ్రీవేంకటాచల దేవుమహిమ
నావలెనుదేవకీసుతు నాథుఁజేసి
యాంధ్రభాషను గద్య పద్యములు సేయు.

* * * *

గీ. సర్వభూతిప్రదంబును సర్వవిస్మ
యాఢ్యమఁపవిత్రమా యవ్యమతులపుణ్య
దంబగు వరాహకల్ప వృత్తముని శేష
శేషగిర్యాశ్రయంబు నేఁ జెప్పువాఁడ !

End:

క. పారాశర్య కృపన్నా
కారయ సర్వంబుఁదెలిసి నంతియకానీ
భూరిగిరి మహిమఁదెలుపం
గారాదహి విభుసహస్ర కంబునకైనన్.

మాలిని. ఖరరిపుమణినీలా పాలితాజాండగోళా
ఖలవిమతవిశాలా కాంతిమద్ధర్మచేలా
కలుషహరణశీలా కంసదైత్యేంద్రకాలా
సలలితగుణజాలా సత్యభామానుకూలా.

Colophon:

ఇది శ్రీ సకలసుకవినికరాంగీకృత కవితాపాత్ర దామెరాన్వయపయఃపారావార రాకావిభావరీ కళత్ర, తిమ్మరాయపౌత్ర పెదవేంకయాఖ్యపుత్ర, సుజనవినుత చారిత్ర శ్రీ మాడభూషి జగన్నాథాచార్యచ్ఛాత్ర, శ్రీ రామానుజ మతపూతగాత్ర నిరతహృదయ స్థిత శ్రీ కృష్ణ భాగధేయ, ధరామరవిధేయ చిన వేంకటరాయనామ ప్రణీతంబైన శ్రీ. వరాహపురాణ క్షేత్రకాండస్థ వేంకటాచలమాహాత్మ్యంబునందు సర్వంబును ద్వితీయాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతతిన్నది. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

మూండాశ్వాసముల యీ ప్రబంధము సంస్కృత పురాణాంతర్గత వేంకటాచల మాహాత్మ్యమునకు దామెరచిన వేంకటరాయకవి తెలుంగుసేంత. ఇతడు సేతు ఖండ (ఆర్. నె 543 రు) కర్తకుం దమ్ముండు. మాడభూషి జగన్నాథాచార్యుల శిష్యుడు. విశేషాంశములకుదాహృత భాగమును జూచునది.

R. No. 545.

Paper. $10\frac{1}{8} \times 10$ inches. Foll. 84. Lines, 20 on a page. Mode of writing, fair but not quite correct. In good condition.

Transcribed in 1918--19 from a MS of M R.Ry Bahadur Mṛtyuñjaya Nissanka, Zamindar. Mrutyunjayanagaram Parvatipuram Post.

తారకబ్రహ్మమంత్ర మాహాత్మ్యము.

TĀRAKABRAHMAMANTRAMĀHĀTMYAMU.

This Prabandha narrates the story of Rāma and describes the greatness of the Tārakamantra The author is Anumañci Jagannādhakavi, son of Subbayāmātya and grandson of Narasiṁhārya of Agastya gōtra and disciple of Mantripragaḍa Subbayāmātya.

Complete in 3 Āśvāsas.

Beginning :

శా. శ్రీమద్భూతనుజాత మంగళమహా శ్రీవేళతత్రత్యది
వ్యామేయస్ఫుట రత్నవేదిక నిజాస్యాలోకముం జేయుత
ద్రామాస్వాంత మెఱింగి మంగళవిధిం దత్పుష్పపీఠస్థుఁడౌ
రామస్వామి కృపాసముద్రుఁడు ననున్ రక్షించు నెల్లప్పుడున్.

సీ. గీ. అట్టిమంత్రిప్రగడ సత్కులాంబురాశి
సత్కులీనుని సత్కవిస్తుత్యచరితు
నమలగుణఖని మద్దేశికాగ్రగణ్యు
సుబ్బయామాత్యు నెపుడు సంస్తుతి యొనర్తు.

ఉ. శౌనక! తెల్పెదన్వినుము చక్కఁగఁ దారక మంత్రరూపకం
బైనమహాత్మ్యసచ్చరిత మంతయు నైహిక పారలౌకికా
నూనఫలప్రదంబనుచు నొప్పగ ధర్మజుతోడ నారదుం
డానతి యిచ్చులాగు మును వ్యాసులచేతను విన్నదంతయున్.

End :

గీ పరమభక్తితోడఁ బఠియించె నేనియు
విన్న నేనివారు విగతపాపు
లగుచు నంతమందు నారాము సాయుజ్య
మందఁగలరు నిర్మలాత్ములగుచు.

* * * *

మాలిని. జలధరనిభగాత్రా సంయమిస్తోత్రపాత్రా
జలజదళనిభాక్షా సర్వగీర్వాణపక్షా
లలితవిమలశీలా రమ్యసౌవర్ణచేలా
జలధిసమగభీరా క్ష్మాసుతాచిత్తచోరా.

Colophon :

ఇది శ్రీ సీతారామచంద్ర కరుణాకటాక్ష లబ్ధకవిత్వ వైభవాగస్త్యస గోత్రపవిత్రానుమంచి వంశపయః పారావారరాకానిశాకళత్ర, నరసింహార్య పౌత్ర సుబ్బయామాత్య పుత్ర సకలసుకవిజన విధేయ జగన్నాథనామధేయ ప్రణీతంబైన తారకబ్రహ్మమంత్ర మాహాత్మ్యంబునందు సర్వంబును దృతీయాశ్వాసము.

(బి-బి.)—

సమగ్రము. వ్రాఁతమంచిదే. తప్పులు గలవు. శైథిల్య గ్రంథ పాతములు లేవు.

ఇందుఁ దారక బ్రహ్మమంత్ర మాహాత్మ్యకథ వర్ణింపఁబడినది. అనుమంచి సుబ్బయామాత్యుని పుత్త్రుఁడు జగన్నాథకవి మూఁడాశ్వాసముల ప్రబంధముగ దీనిని రచియించెను. ఇతఁడు అగస్త్యసగోత్రుఁడు. మంత్రిప్రగడ సుబ్బయామాత్యుని శిష్యుఁడు. నరసింహామాత్యుఁడీతని తాత.

R. No. 546.

Paper. $10\frac{7}{8} \times 10$ inches. Foll. 182. Lines, 20 on a page. Mode of writing, fair and contains mistakes. In good condition.

Transcribed in 1918-19 from a MS. of H.H. Sītārāni Saheb of Wadhvan, Vizagapatam district

This was compared with a MS. of M R.Ry. Vajjhala Cina Sītārāmaswami Śāstri Gāru of Vizianagaram, Vizagapatam district.

నలచరిత్రము.

NALACARITRAMU.

This Prabandha describes the story of the marriage of Nala and his adventures. The author is Behara Rāmakrṣṇakavi. For further particulars regarding the author see. R. No. 435 *ante*.

Complete in two parts.

Beginning:

శా. శ్రీవిఘ్నుఁ గొల్చి శంకరు భజించి పితామహు సంస్మరించి త
ద్దేవుల నిందిరాశివసతీధవళాంగుల మ్రొక్కి సత్కవీం
ద్రావళులన్ బురాతనుల నాథుని కాంధ్ర నిబంధనక్రియా
కోవిదులం దలంతు సమకూరిన భక్తి విశేషసంపదన్.

* * * *

సీ. గీ. అఖిలశాస్త్రపురాణేతిహాసభాస
మానమానవజనముఖ్య మాననీయ
ఘనుఁడు కుప్పిలికృష్ణ సత్కవియనుజ్ఞఁ
గొని రచించెద సుకవీంద్రు లనుమతింప.

* * * *

క. శ్రీరామ కటాక్ష సుధా
సారమున వ(ర)ించు నలుని చారిత్రములా
సూరమ్యాగాంకముగాఁ గవి
వారసభా స్థలములందు వర్ధిలుచుండన్.

End:

మాలిని. పవిధరనుతలీలా భద్రకార్యానుకూలా
యవిరళగుణజాలా యాశ్రితాత్మానుకేలా
ప్రవిమలశ్రుతిమూలా పాపసంహారలోలా
సవినయజనపాలా సత్యసంకల్పశీలా!

Colophon:

ఆర్. నెం. 435 రు చూచునది.

(వి-వి.)—

సమగ్రము. పూర్వోత్తర భాగములు. వ్రాఁత తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది బెహరా రామకృష్ణకవి విరచితమైన నలచరిత్రము. ఈ కవిని గూర్చి ఆర్. నెం. 435 రున జూచునది.

R. No. 547.

Paper. $10\frac{7}{8} \times 9\frac{3}{4}$ inches. Foll. 378. Lines, 20 on a page. Mode of writing, fair and fairly correct. In good condition. Bound in two volumes

Transcribed in 1918–19 from a MS. obtained from the Maharajāh's Sanskrit Library, Bobbili.

నారదీయపురాణము

NĀRADĪYAPURĀṆAMU.

This is the same work as that described under R. No. 416 *ante*.
Complete.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతము లేవు.

ఇది ఆర్. నెం. 416 రున వర్ణింపఁబడిన గ్రంథమే.

R. No. 549.

Paper. $107\frac{7}{8} \times 9\frac{3}{8}$ inches. Foll. 94 Lines, 20 on a page. Mode of writing, fair and fairly correct. In good condition.

Transcribed in the year 1918-19 from a MS. of M.R.Ry. Bulusu Pāpayya Śāstri Gāru, Anakapalli, Vizagapatam district

రుక్మవతీపరిణయము.

RUKMAVATĪPARINAYAMU.

A Prabandha in five Āśvāsas narrating the story relating to the marriage of Rukmavatī with Pradyumna, son of Śrī-Kṛṣna, by Rōkapalli Sōmanātha, son of Sūryanārāyanakavi. He praises God Rāma worshipped at Puspagiri, near Lakkavaram. The work is dedicated to Kākarlapūḍi Gōpālarāya, son of Jagannātharāju of Vāsiṣṭhagōtra and a descendant of the solar race of kings One of the ancestors of the patron named Rāmabhadraraja is said to have composed Padminīpārinaya, Nīlagirināthaśataka, etc.

Complete, but a small portion at the end of the preface and in the beginning of the work proper is wanting.

Beginning

శా. శ్రీవైదేహీశుభావహాంకభర శ్రీకృష్ణవేణీఘన
ప్రావీణ్యాత్తకరారవిందకలనన్ బ్రహ్మార్థ్యగాఁ జేసి సం
భావోల్లాసముపూను పుష్పగిరిరామబ్రహ్మము ద్వేల శో
భావిద్యావిభవంబు లీవుతను గోపాలక్ష్మాజానికిన్.

వ. . . . . వసబిరుదురగండాకుండును, శ్రీసాతోడా, బేహారా, మహాపాత్రవిఖ్యాతజైత్రబిరుదవినుతచరిత్రుండును, శ్రీవసిష్ఠగోత్రపవిత్ర కాకర్లపూఁడివంశాంబుధికైరవమిత్రుండును, శ్రీకృష్ణలీలాసుధారససరసకృతిప్రముఖసప్తసంతాననిరంతరీకృతసంతోషస్వాంతుండును . . . శ్రీ జగన్నాథరాజసమంచితపుంజీకృతానేకపుణ్యఫలుండును, ఇంద్రమాంబాగర్భశుక్తిముక్తాఫలుండును నగు శ్రీ గోపాలరాయమహీమండలాఖండలుం డొకనాఁడు.
. . . . . అనవద్యహృద్యప్రబంధకథాప్రసంగ సంగతి నంగీకరించుచు.

మ. తనకత్యంతము నవ్యసారకృతినందన్ వాంఛ డెందంబునన్
దనరన్ స్వాత్మకసాహితీరససముద్యత్ప్రౌఢవాగ్గుంభనం
బునిరాఘాటముగా నెఱింగి నను సామ్ముఖ్యంబునం జేరరా
నను మోదించుచు సోమనాథసుకవీంద్రా రమ్మటంచున్ వెసన్.

*   *   *   *

సీ. పద్మినీపరిణయప్రథితసత్కృతిఁ జేసెఁ
ప్రతిభానుభావసమ్మతముగాఁ
రతినీలగిరినాథశతకంబుఁ గావించె
సుప్రసాదమహత్త్వదీప్రముగను
నవలేఖినీలేఖ్యకవితానవద్యత
వెలయించె ననురూపవృత్తిఁ దనర
సతతచాటునిబంధసరసోక్తులలరించె
సహృదయహృదయైకసరణిమీఱ.
ననుచుఁ గవులు నుతింతు రెవ్వని నతండు
సంగరాభీలశరజాలశమితవిమత
దవహుతాశుఁడు రామభద్రక్షితీశ
ఘనుఁడు భువనధురంధరఖ్యాతిఁ దనరె.

End:

క. శ్రీమెఱయు నిఖిలవిబుధ
గ్రామాభీష్టధనదానరాజితయై యు
ద్దామశుచివర్ణకీర్తిన్
మామకకృతికల్పవల్లి మహిమఁ దనర్చున్.

*   *   *   *

మాలిని. సదయశుభకటాక్షా సాధులోకైకరక్షా
విదళితరిపుజాలా విశ్వవిఖ్యాతలీలా
మదనలలితరూపా మాన్యవిద్యాకలాపా
సకమలగుణచర్యా సర్వసామ్రాజ్యధుర్యా.

Colophon:

ఇది శ్రీలకవరసుమనోగిరిధామ రామచంద్రచరణారవింద మగం దాస్వాదసమాసాదితనిరవద్యసాహితీరస విభావి కవితాతిరేక రేకపల్లి సూర్యనారాయణతనూభవ, సకలవిద్వత్కవిజనానుగ్రహసనాథ సోమనాథ ప్రణీతంబైన రుక్మవతీపరిణయాభిధాన ప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. ఇందు కృతిపతి వంశవృత్తాంతమునఁ గొంతభాగము నుండి కథాప్రారంభమునఁ బట్టణవర్ణనమువఱకు లేదు. వ్రాఁత తిన్ననిదే. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు.

ఇది రుక్మికూఁతురగు రుక్మవతియను కన్యకను, శ్రీకృష్ణుని కుమారుఁడగు ప్రద్యుమ్నునకును నైన వివాహవృత్తాంతముగల మైదాశ్వాసముల ప్రబంధము. కర్త రేకపల్లి సూర్యనారాయణకవి పుత్త్రుఁడగు సోమనాథకవి. ఇందు లక్కవరపు పుష్పగిరి రామచంద్రస్వామి ప్రశంస కలదు. ఇది కాకర్లపూఁడి గోపాలరాయప్రభువున కంకితముగా రచియింపఁబడినది. ఇతఁడు జగన్నాథరాజు పుత్త్రుఁడు. వాసిష్ఠగోత్రుఁడు. సూర్యవంశపు సంతతివాఁడట. ఇతని పూర్వులలో నొకఁడగు రామభద్రక్షితీశుఁడు పద్మినీపరిణయము, నీలగిరినాథశతకము మున్నగు గ్రంథములను రచియించినాఁడఁట.

R. No. **550.**

Paper. $10\frac{7}{8} \times 9\frac{7}{8}$ inches. Foll. 106 Lines, 20 on a page. Mode of writing, fair but not quite correct In good condition.

Transcribed in the year 1918-19 from a MS. of M.R.Ry. Nidamatti Basavarāju Gāru of Chicacole, Ganjām.

శైవసిద్ధాంతశిఖామణి.

ŚAIVASIDDHĀNTAŚIKHĀMAṆI.

A treatise dealing with the principles of the Vīra-Śaiva religion: by Cennapragaḍa Nāgēśvarakavi, son of Vīrabhadra of Ātrēyagōtra and disciple of Mallamapalli Rāmaliṅgārādhya.

Complete in four Āśvāsas.

Beginning:

శ్రీగురుమల్లేశ చిన్మయోల్లాస
యోగిమానసపూర యుక్తవిచార
అకలంకగుణధుర్య యమితసౌందర్య
ప్రకటితోదార సద్భక్తమందార.

* * *

వరచెన్నప్రగ్గడాన్వయపయోరాశి
హరిణాంకుఁడగు గోపనార్యుండు గంగ

అట్టి పుత్త్రులలోన నధిక తేజస్వి
పట్టస . . . వీరభద్రుఁడాతనికి

ధర్మపత్నియనంగఁదగు గురువాంబ
వారికిద్దఱకను వరనందనుఁడును
ఆరూఢి నాగేశ్వరాభిధానుండు
గురుతరాత్రేయసద్గోత్రసంభవుడు
వీరశైవాచారవిస్తారమార్గంబు (?)
కలిత సిద్ధాంతశిఖామణియనఁగ,
గలదది తెలిఁగించగలవేని . .

* * * *

శ్రీరామ లింగదేశిక సార్వభౌమ

* * * *

అవధారు దేవసిద్ధాంత శైవంబు
వివరించి తెనుఁగున విన్నవించెదను

End:

అసమానమగు నిమ్మహాశివజ్ఞాన
రసపూర్ణమైన శాస్త్రము భక్తివలన
నెవ్వరుచదివిన నెవ్వరువిన్న
నెవ్వరువ్రాసిన నీప్సితార్థములు
సమకూరు భవరోగసంతాపముడుగు
విమలజీవన్ముక్తివిభవంబు గాంచు

* * * *

. . చెన్నప్రగడ నాగేశ్వరరచిత
సదమల శ్రీ వీరశైవసిద్ధాంత
ఘనతరతంత్రశిఖామణియందు.

* * * *

నంతయునది చతుర్థాశ్వాసమయ్యె.

(వి-వి.)—

సమగ్రము. నాల్గాశ్వాసములు. వ్రాఁత యొక తరబడి గానున్నది. తప్పు లంతగా లేవు. గ్రంథశైథిల్యంథపాములు లేవు.

ఇది యొక శైవమత వేదాంతప్రతిపాదకమైన ద్విపదగ్రంథము.

